
GRK
ECONOMY
material

# కమిటీలు - కమీషన్లు

| కమిటీ | అధ్యక్షుడు/చైర్మన్ | పరిశీలనాంశం |
|---|---|---|
| 1. సచార్ కమిటీ(2005) | జస్టిస్ రాజేందర్ సచార్ | దేశంలోని ముస్లింల ఆర్థిక సామాజిక, విద్యా, ఉపాధి స్థాయిలపై అధ్యయనం |
| 2. సెట్టర్ కమిటీ (2004) | ఎస్.సెట్టర్ | చరిత్ర పుస్తకాల్లో మతతత్వ అంశాలు, ఇతర లోపాలను పరిశీలించడం |
| 3. తేజేందర్ ఖన్నా కమిటీ | తేజిందర్ ఖన్నా | ఢిల్లీలో అక్రమ కట్టడాలు, నిర్మాణాలు |
| 4. సయీద్ హమీద్ కమిటీ | సయీద్ హమీద్ | అండమాన్‌లోని జరవా తెగ అంతరించిపోయే ప్రమాదం వుంది. దీని బాగోగులపై అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవడానికి నియమించారు |
| 5. వరదరాజన్ కమిటీ | వరదరాజన్ | తాజ్‌మహల్ పరిసరాల్లో కాలుష్య స్థాయిని లెక్కించడానికి |
| 6. గుప్తా కమిటీ(1998) | ఇంద్రజిత్ గుప్తా | రాజకీయ పార్టీల ఎన్నికల వ్యయం, ఫండ్స్‌ను పరిశీలించడానికి |
| 7. మషేల్కర్ కమిటీ | ఆర్.ఎ.మషేల్కర్ | మేథో సంపత్తి హక్కుల అధ్యయనానికి |
| 8. ఖుస్రో కమిటీ | ఎ.ఎం. ఖుస్రో | వ్యవసాయ రుణాలపై సమీక్షకు |
| 9. యశ్‌పాల్ కమిటీ | ప్రొఫెసర్ యశ్‌పాల్ | ఉన్నత పాఠశాల పాఠ్య పుస్తకాలలో మతతత్వ అంశాలపై |
| 10. రాజమన్నార్ కమిటీ | జస్టిస్ రాజమన్నార్ | కేంద్ర, రాష్ట్ర సంబంధాల పరిశీలన |
| 11. కె.ఎస్. రాజ్‌కమిటీ | కె.ఎస్.రాజ్ | వ్యవసాయ ఆదాయంపై పన్ను సూచించిన కమిటీ |
| 12. బెనర్జీ కమిటీ | ఉమేష్ చంద్ర బెనర్జీ | గోద్రా రైలు దుర్ఘటన పరిశీలనకు |
| 13. సుబ్రహ్మణ్యం కమిటీ(1999) | సుబ్రహ్మణ్యం | కార్గిల్ యుద్ధానికి దారితీసిన పరిస్థితుల పరిశీలనకు |

| | | |
|---|---|---|
| 14. దినేష్ గోస్వామి కమిటీ | దినేష్ గోస్వామి | ఎన్నికల సంస్కరణల కోసం |
| 15. నరసింహం కమిటీ | నరసింహం | ఆర్థిక రంగ సంస్కరణల కోసం |
| 16. మోహన్ కమిటీ | జస్టిస్ మోహన్ | ప్రభుత్వరంగ సంస్థల స్థితిగతులపై |
| 17. ఎంపీ లాండ్స్ కమిటీ | వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ | ఎంపీలాండ్స్ అవకతవకల విచారణకు |
| 18. ముఖర్జీ కమిటీ | ముఖర్జీ | కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని సమీక్షించడం |
| 19. మల్హోత్ర కమిటీ | ఆర్.ఎస్. మల్హోత్ర | బీమారంగ సంస్కరణల సమీక్ష కోసం |
| 20. లింగ్డో కమిటీ | జె.ఎం.లింగ్డో | విద్యార్థి సంఘ ఎన్నికల సక్రమ నిర్వాహణకు సంబంధించింది |
| 21. జీవన్‌రెడ్డి కమిటీ | జస్టీస్ జీవన్‌రెడ్డి | మణిపూర్ సాయుధ దళాల ప్రత్యేక హక్కుల చట్టం ఉపసంహరణను పరిశీలించడానికి |
| 22. నరేష్ చంద్ర కమిటీ | నరేష్ చంద్ర | విమానయాన రంగం ప్రైవేటీకరణ పరిశీలనకు వేసిన కమిటీ. 49 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టు బడులు విమానయాన సంస్థల్లో అనుమతించాలని సూచించింది. |
| 23. ఎల్.పి. గుప్తా కమిటీ | ఎల్.పి.గుప్తా | భారత మూలధర మార్కెట్‌పై సిఫార్సులు చేసింది. |
| 24. ఇక్బాల్ అహ్మద్ కమిటీ | ఇక్బాల్ అహ్మద్ | లాభదాయక పదవుల అంశంపై |
| 25. జెఠ్మలానీ కమిటీ | జెఠ్మలానీ | జమ్మూకాశ్మీర్‌లో శాంతి నెలకొల్పడానికి అవసరమైన చర్యలు సూచించడానికీ |
| 26. కె.జి.షా.కమిటీ | కె.జి.షా | గోద్రారైలు దుర్ఘటన అనంతరం చెలరేగిన హింసపై |
| 27. అశోక్ చందా కమిటీ | అశోక్ చందా | అకాశవాణి, దూరదర్శన్‌లకు స్వయం ప్రతిపత్తి కల్పించే అంశం పరిశీలనకు |

| | | |
|---|---|---|
| 28. సోమశేఖర కమిటీ | సోమశేఖర | ఏలేరు రిజర్వాయర్‌లో భూసేకరణ, అవకతవకలకు సంబంధించింది. |
| 29. ఖోస్లా కమిటీ | కె.ఎన్.ఖోస్లా | నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని సూచించడానికి |
| 30. లిబర్‌హాన్ కమిటీ | జస్టిస్ లిబర్‌హాన్ | బాబ్రీ మసీదు కూల్చివేతపై విచారణకు |
| 31. వాల్మికి ప్రసాద్ కమిటీ | వాల్మికి ప్రసాద్ | ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల వారికి రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని పరిశీలించేందుకు |
| 32. జె.ఎఫ్.రబీరే కమిటీ | జె.ఎఫ్ రబీరే | పోలీస్ వ్యవస్థలో సంస్కరణల కోసం |
| 33. సతీష్ చంద్ర కమిటీ | సతీష్ చంద్ర | యుపిఎస్‌సి పరీక్షా పద్ధతిని సమీక్షించడానికి వేశారు |
| 34. మోహన్ కందా కమిటీ | మోహన్ కందా | సహకార రంగంలో సంస్కరణలు సూచించడానికి |
| 35. బలవంతరాయ్ మెహతా కమిటీ | బలవంతరాయ్ మెహతా | మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సూచించింది |
| 36. అశోక్‌మెహతా కమిటీ | అశోక్ మెహతా | రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫార్స్ చేసింది.(1977-79) |
| 37. రాకేశ్ మోహన్ కమిటీ | రాకేశ్ మోహన్ | మౌళిక సదుపాయాల కల్పనపై |
| 38. లక్డావాలా కమిటీ | లక్డావాలా | పేదవారినిగుర్తించడానికి ప్రాతిపదికలను ఎంపిక చేయడానికి నియమించారు |
| 39. ఆబిద్ హుస్సేన్ కమిటీ | ఆబిద్ హుస్సేన్ | చిన్నతరహా పరిశ్రమల స్థితి గతులపై |
| 40. ఉషాథోరాట్ కమిటీ | ఉషాథోరాట్ | బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్‌బిఎఫ్‌సి) రంగంలో నియంత్రణకు సంబంధించినఅంశాలఅధ్యయనంకోసం |
| 41. మాలెగామ్ కమిటీ | వై.హెచ్.మాలేగామ్ | సూక్ష్మరుణ సంస్థల (మైక్రోఫైనాన్స్)లకు సంబంధించిన అంశాలపై అధ్యయనం |

| | | |
|---|---|---|
| 42. వై.వి.రెడ్డి కమిటీ | డా. వై.వి.రెడ్డి | చిన్న మొత్తాల పొదుపులు, సంస్కరణలు |
| 43. రంగరాజన్ కమిటీ | డా. సి. రంగరాజన్ | ప్రతిపాదిత జాతీయ భద్రతా బిల్లుపై జాతీయ సలహా మండలి |
| 44. త్యాగి కమిటీ | ఆర్. కె. త్యాగి | ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణంపై విచారణకు |
| 45. స్పెషల్ కమిటీ ఆన్ క్రాప్ హాలిడే | మోహన్ కందా | ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాల్లో పంట విరామంపై పరిశీలనకు |
| 46. శ్రీ కృష్ణ కమిటీ | జస్టిస్ శ్రీకృష్ణ | ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై సూచనలు చేయడానికి |

## కమీషన్లు

| కమీషన్ | అధ్యక్షుడు | అంశం |
|---|---|---|
| 1. హంటర్ కమీషన్(1919) | హంటర్ | జలియన్ వాలాబాగ్ దురంతంపై |
| 2. శ్రీ కృష్ణ కమీషన్(1993) | జస్టిస్ శ్రీకృష్ణ | ముంబాయి అల్లర్ల పరిశీనకు. ఈ నివేదిక ముస్లింలకు అనుకూలమైందిగా వివిధ పార్టీలు విమర్శించాయి |
| 3. మండల కమీషన్(1978) | జస్టిస్ బి.పి. మండల్ | వెనుకబడిన తరగతులు, మహిళలకు రిజర్వేషన్లను సిఫార్స్ చేసింది. |
| 4. ఫజల్ ఆలీ కమీషన్(1953) | జస్టిస్ ఫజల్ ఆలీ | భాషా ప్రయుక్త రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణను పరిశీలించడానికి |
| 5. కొఠారి కమీషన్(1964–68) | దౌలత్‌సింగ్ కొఠారి | ఉన్నత విద్యా ప్రమాణాలను సూచించడానికి |
| 6. సర్కారియా కమీషన్(1983) | జస్టిస్ ఆర్.ఎస్.సర్కారియా | కేంద్ర, రాష్ట్ర సంబంధాలను పరిశీంచడానికి |
| 7. జైన్ కమీషన్ | జైన్ | రాజీవ్‌గాంధీ హత్యకు దారితీసిన పరిస్థితుల పరిశీలనకు వేశారు |

| | | |
|---|---|---|
| 8. అన్సారీ కమీషన్ | అన్సారీ | రాజీవ్ గాంధీ హత్యానంతరం దారి తీసిన అల్లర్లపై |
| 9. బరూచా కమీషన్ | బరూచా | ఆంధ్ర రాష్ట్రంలో నక్సలైట్ల అణచివేతపై నియమించారు |
| 10. ఎరాడి కమీషన్ | ఎరాడి | రావి, బియాస్ నదీ జలాల (పంపిణీ)కు సంబంధించి వేశారు |
| 11. పుఖాన్ కమీషన్ | పుఖాన్ | తెహల్కా ఉదంతంపై విచారణకు |
| 12. రాజ్యాంగ సమీక్ష కమీషన్ | ఎం.ఎన్. వెంకటాచలయ్య | భారత రాజ్యాంగాన్ని సమీక్షించడానికి |
| 13. నానాపతి కమీషన్ | జస్టిస్ నానాపతి | గుజరాత్ అల్లర్లపై విచారణకు |
| 14. పునర్విభజన కమీషన్ | జస్టిస్ కుల్దిప్ సింగ్ | అసెంబ్లీ,లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకై నియమించారు. 2008లో తన నివేదిక ఇచ్చింది |
| 15. రామచంద్రరాజు కమీషన్ | జస్టిస్ రామచంద్రరాజు | ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణకు నియమించిన కమీషన్ |

RAMAKRISHNA

# ఆర్థిక రంగం - కమిటీలు

దేశంలోని ఆర్థిక రంగంలో భిన్నమైన సమస్యలు ఉన్నాయి. ప్రధానంగా వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో, పారిశ్రామిక లైసెన్సింగ్, వర్తక వాణిజ్య విధానాల్లో అనేక సమస్యలు ఉన్నాయి. వీటికి పరిష్కారాన్ని సూచించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేకంగా కమిటీలను నియమించాయి. ఈ కమిటీలు సంబంధిత రంగాల్లోని పరిస్థితులను అధ్యయనం చేసి తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాయి.ప్రభుత్వం ఈ సిఫారసుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటుంది.

**భారతదేశంలో ఆర్థిక రంగానికి సంబంధించి ప్రభుత్వాలు నియమించిన కమిటీలు, వాటి చైర్మన్లు:**

1. **బంగారం దిగుమతులపై ఆర్‌బీఐ వేసింది** - కె.యు.బి. రావు కమిటీ
2. **భారత్‌లో వాల్‌మార్ట్ పైరవీలపై దర్యాప్తు జరిపింది** - ముకుల్ ముద్గల్ కమిటీ
3. **బీపీఎల్ కుటుంబాల గుర్తింపు కోసం ప్రణాళికా సంఘం నియమించింది** - ప్రొఫెసర్ హాషీం కమిటీ
4. **అవస్థాపన రంగంలో పెట్టుబడుల ఆకర్షణ కోసం ఉద్దేశించింది** - దీపక్ పరేఖ్ కమిటీ
5. **పెట్రోలియం సబ్సిడీలు** - కేల్కర్ కమిటీ
6. **చక్కెర రంగం** - రంగరాజన్ కమిటీ
7. **పీఎస్‌యూల స్థితిగతులు** - మోహన్ కమిటీ
8. **వ్యవసాయ కమతాల పన్ను** - రాజ్ కమిటీ

9. సంయుక్త రంగం ప్రతిపాదించింది - దత్ కమిటీ

10. లీడ్ బ్యాంకును సిఫారసు చేసింది - నారీమన్ కమిటీ (1969)

11. పన్నుల సంస్కరణలపై నియమించింది - రాజా చెల్లయ్య కమిటీ

12. వ్యవసాయ ఆదాయంపై పన్ను - రాజ్ కమిటీ (1972)

13. వ్యాట్‌ను ప్రతిపాదించింది - రాజా చెల్లయ్య కమిటీ

14. ఆర్ఆర్‌బీలను సిఫారసు చేసింది - సరయు కమిటీ

15. క్యాపిటల్ అకౌంట్ కన్వర్టబిలిటీ - తారాపోర్

16. చక్కెర ధరల డీరెగ్యులేషన్ - మహాజన్ కమిటీ

17. బీమా సంస్కరణలు - మల్హోత్రా కమిటీ

18. ఐఆర్‌డీఏ ఏర్పాటు - మల్హోత్రా కమిటీ

19. బ్యాంకింగ్ రంగం - నరసింహం కమిటీ

20. బొగ్గు రంగం - చారి కమిటీ

21. సహకార రంగం - బ్రహ్మప్రకాష్ కమిటీ

22. జనాభా సమస్య - కరుణాకరన్

23. మౌలిక సదుపాయాలు - రాకేష్ మోహన్

24. చిన్నతరహా పరిశ్రమలు - అబిద్ హుస్సేన్ కమిటీ

25. పారిశ్రామిక ఖాయిలా - మాలెగావ్ కమిటీ

26. నేషనల్ షిప్పింగ్ పాలసీ - పింటో

27. డిస్ఇన్వెస్ట్‌మెంట్ కమిటీ - రంగరాజన్ (1992)

28. డిస్ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ - జి.వి.రామకృష్ణ (1996)

29. పరోక్ష పన్నులపై కమిటీ - రేఖీ కమిటీ

30. **రైల్వేల ఆధునికీకరణ** - శ్యాం పిట్రోడా
31. **ఎఫ్‌డీఐ పరిమితులు** - అరవింద్ మయారాం
32. **పట్టణ రవాణా** - శ్రీధరన్ కమిటీ
33. **పీడీఎస్ ప్రక్షాళన** - నందన్ నీలేకని కమిటీ
34. **సంస్థాగత వ్యవసాయ రుణాలు** - సారంగి కమిటీ
35. **రైల్వే భద్రత** - అనిల్ కకోద్కర్ కమిటీ
36. **అటవీ సంరక్షణ** - బి.ఎన్. కృపాల్ కమిటీ (2003)
37. **ఎంజీఎన్‌ఆర్‌ఈజీపీ ప్రాధాన్యతల మార్పు** - మిహిర్ షా కమిటీ
38. **ఆధార్‌తో చెల్లింపులు** - నందన్ నీలేకని కమిటీ
39. **వ్యవసాయ రుణ విధానం** - ఆర్.వి. గుప్తా
40. **చక్కెర పరిశ్రమ పునరుజ్జీవ పథకంపై కమిటీ** - ఎస్.కె. టుటేజా
41. **సంపద పన్ను సిఫారసు** - కాల్డర్
42. **వ్యయం పన్ను** - కాల్డర్, కృష్ణమాచారి
43. **పౌర విమానయానం** - నరేష్ చంద్ర
44. **వ్యవసాయ పరపతి** - ఖుస్రో (1986)
45. **దిగుమతి సుంకాల సంస్కరణలపై కమిటీ** - వీరమణి
46. **చమురు కంపెనీల పునర్‌వ్యవస్థీకరణ** - వి.కృష్ణమూర్తి
47. **ఎంఓయూ** - అర్జున్‌సేన్ గుప్తా
48. **బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు** - వాసుదేవన్ (1998)
49. **జౌళి-చేనేత రంగం** - సత్యం కమిటీ
50. **కార్పొరేషన్ టాక్స్** - జాన్ మతాయ్ (1953 54)

51. సేవా పన్ను - రాజా చెల్లయ్య కమిటీ (1991)
52. పరోక్ష పన్నులు - ఎల్.కె.ఝా
53. స్పాన్సర్డ్ బ్యాంకుల్లో ఆర్ఆర్బీల విలీనం - ఖుస్రో, బండారి
54. నాబార్డ్‌ను సిఫారసు చేసింది - శివరామన్ (1982)
55. ప్రభుత్వ ఆహారధాన్యాల వ్యాపారం - అశోక్ మెహతా
56. వ్యవసాయ ధరల కమిషన్ - ఎల్.కె. ఝా (196465)
57. పారిశ్రామిక లైసెన్సింగ్ (IDA - 1951)పై నియమించింది - హజారే కమిటీ
58. ఎంఆర్టీపీ యాక్ట్ (1969) - దత్ కమిటీ
59. ఎంఆర్టీపీ కమిషన్ - దత్ కమిటీ
60. పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం (1970)- దత్ కమిటీ
61. కాంపిటీషన్ చట్టం (2002) - రాఘవన్ కమిటీ
62. ఆర్థిక స్థోమత కేంద్రీకరణ - మహలనోబిస్ (1960)
63. పన్ను విధానాల ఆధునికీకరణ - భూతలింగం (1967)
64. ప్రత్యక్ష పన్నులు - వాంచూ (1970)
65. విద్యుత్ సంస్థల ఆదాయాల మదింపు - షుంగ్లు
66. కమ్యూనిటీ కాలేజీల ఏర్పాటు - అర్చనా చిట్నీస్
67. సేవారంగం - పన్ను సమస్యలు - రస్తోగి కమిటీ
68. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు - నాదకర్ణి కమిటీ
69. స్టాక్ ఎక్స్ఛేంజీల పనితీరు - ఎల్.సి. గుప్తా
70. రక్షణ రంగ ప్రక్షాళన - సుబ్రమణ్యం
71. ఉన్నత విద్యలో కార్పొరేట్ రంగం భాగస్వామ్యం - నారాయణమూర్తి

GRK



SmartPrep

72. **మల్టీబ్రాండ్‌లో ఎఫ్‌డీఐలు** - ఎ.కె. సేథ్

73. **పోస్టాఫీసుల్లో చిన్న మొత్తాలు** - శ్యామలా గోపీనాథ్

74. **నల్ల ధనం** - జీవన్‌రెడ్డి

75. **పశ్చిమ కనుమల్లో పర్యావరణ రక్షణ** - మాధవ్ గాడ్గిల్

76. **శక్తి రంగం** - పులోక్ ఛటర్జీ

77. **జాతీయ గణాంక సంస్థకు చట్ట హోదాను సూచించింది**- యాదవ్ మీనన్ కమిటీ

78. **కేసీసీ నూతన మార్గదర్శకాలు** - టి.ఎం. బాసిన్

79. **పేదరికం నిర్ధారణ** - సురేష్ టెండుల్కర్

80. **సురేష్ టెండుల్కర్ కమిటీ సిఫారసుల సమీక్ష** - రంగరాజన్

81. **వ్యవసాయ రుణాలపై సమీక్ష** - ఖుస్రో కమిటీ

82. **యూనివర్సల్ బ్యాంకింగ్** - జస్టిస్ ఖాన్ కమిటీ

83. **ఆక్ట్రాయ్‌పై సిఫారసులు** - బసు కమిటీ

84. **వ్యవసాయ రంగానికి పారిశ్రామిక హోదాను సిఫారసు చేసింది** -
భానుప్రతాప్‌సింగ్

85. **సెక్యూరిటీల కుంభకోణం** - జానకీ రామన్

86. **ఎగుమతుల వ్యూహం** - టాండన్

87. **కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధాలు** - రాజమన్నార్

88. **బహుమతి పన్ను** - కాల్డర్

89. **ప్రాధాన్యత రంగాల వర్గీకరణ** - ఎం.వి. నాయర్

90. **ఖాయిలా పరిశ్రమల చట్టం (1985)** - తివారీ

91. **సమాజ అభివృద్ధి కమిటీ** - కృష్ణమాచారి

SmartPrep

92. **14 బ్యాంకుల జాతీయీకరణ (1969)** - హజారే కమిటీ

93. **సెబీ (1988)** - షేర్వానీ కమిటీ

94. **చిన్న తరహా పరిశ్రమలపై కమిటీలు:**

1) కార్వే కమిటీ (1955)

2) పి.ఆర్. రాయ్ (1991)

3) అబిద్ హుస్సేన్ (1997)

4) నాయక్ కమిటీ (1991)

5) ఎస్.ఎల్. కపూర్ (1997)

6) ఎస్.పి. గుప్తా (1999)

95. **ఆర్థిక రంగంలో చట్ట సంస్కరణలు** - బి.ఎన్. శ్రీకృష్ణ కమిషన్

96. **ఐటీ రంగ పన్నుల సమస్యలపై వేసింది** - రంగాచారి కమిటీ

97. **మౌలిక రంగంపై పెట్టుబడుల పెంపు** - దీపక్ పరేఖ్

98. **కనీస ధరలపై నియమించిన కమిటీలు:**

1) సీహెచ్ హనుమంతరావు (1990)

2) అలఘ్ (2003)

99. **మైక్రో ఫైనాన్స్ సంస్థల అంశాలపై ఆర్‌బీఐ నియమించింది** - మాలెగావ్ కమిటీ

100. **ఉమ్మడి ట్యాక్స్ కోడ్ సాధ్యాసాధ్యాలు** - ఎం.కె. గుప్తా

SmartPrep

101. **వ్యవసాయ రంగం - వర్తక నిబంధనలు**- కల్వన్ కమిటీ

102. **ఎరువుల ధరలు, క్రమబద్ధీకరణ** - హనుమంతరావు

103. **ఖాయిలా పరిశ్రమలు** - ఓంకార్ గోస్వామి

104. **బ్యాంకుల ప్రాధాన్యత రంగం** - సుఖమయ్ చక్రవర్తి కమిటీ

105. **టోకు ధరల సూచీ సవరణ** - అభిజిత్ సేన్

106. **కంపెనీల చట్టం సంస్కరణలు** - ఇరానీ కమిటీ

SmartPrep.in



SmartPrep

# MODEL PAPER

## ఆంధ్రప్రదేశ్ సేవారంగం - ప్రజా పంపిణీ వ్యవస్థ

1. స్థిర ధరలలో 2010-11 అడ్వాన్స్‌డ్ అంచనాలలో రాష్ట్ర ఆదాయం సేవారంగం అందించేవాటా
   1. సుమారు 50 శాతం
   2. సుమారు 54 శాతం
   3. సుమారు 58 శాతం
   4. సుమారు 48 శాతం
2. ఆంధ్రప్రదేశ్ రోడ్డు అభివృద్ధి కార్పోరేషన్ (Andhra Pradesh Road development Corporation) ఏ సం॥లో స్థాపించబడెను.
   1. 1965 2. 1998
   3. 1988 4. 1999
3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (APSRTC) గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు (Guinness Book of World Record)లో పేరు నమోదు చేసుకున్న సంవత్సరం.
   1. 2000 2. 1999
   3. 1997 4. 1996
4. Rawa Port (రావా పోర్ట్) ఏ జిల్లాలో వుంది.
   1. శ్రీకాకుళం 2. తూర్పుగోదావరి
   3. పశ్చిమగోదావరి 4. కృష్ణా
5. జాతీయ ఐటి ఎగుమతులలో రాష్ట్ర ఐటి ఎగుమతుల శాతం.
   1. 10 శాతం 2. 15 శాతం
   3. 20 శాతం 4. 25 శాతం
6. 2009-10 సంవత్సరానికి రాష్ట్ర ఐటి ఎగుమతుల విలువ (కోట్లలో)
   1. 18,582 2. 26,122
   3. 32,509 4. 33,482
7. ఐటి రంగంలో 2వ శ్రేణి నగరంగా గుర్తించబడినది ఏది?
   1. విశాఖపట్టణం 2. విజయవాడ
   3. తిరుపతి 4. పైవన్నీ
8. అనంతపురం జిల్లాలో ఏకపంటగా (Mono Crop) పండించేది.
   1. వేరుశనగ (Ground Nut) 2. పొద్దుతిరుగుడు
   3. పత్తి 4. మినుములు
9. విస్తీర్ణం, ఉత్పత్తిలో రాగులు ప్రథమ స్థానంలో గల జిల్లా
   1. శ్రీకాకుళం 2. విజయనగరం
   3. విశాఖపట్నం 4. తూర్పుగోదావరి
10. 2010 నవంబర్ నాటికీ రాష్ట్రంలో చౌకధరల దుకాణాల (fair price shops) సంఖ్య
    1. 44,498 2. 48,500
    3. 6,500 4. 37,500
11. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తెల్లరేషన్‌కార్డులు జారీ చేసేందుకు కుటుంబ వార్షిక ఆదాయం
    1. 60,000 & 75,000
    2. 60,000 & 70,000
    3. 55,000 & 70,000
    4. 60,000 & 80,000
12. 2010-11 సంవత్సరానికి వరి "A" గ్రేడ్ రకానికి ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర
    1. 1000 రూ॥ లు 2. 1030 రూ॥ లు
    3. 1050 రూ॥ లు 4. 2000 రూ॥ లు
13. రాష్ట్రంలో చట్టబద్ధమైన కనీసధరను ఈ పంటకు చెల్లిస్తున్నారు
    1. వరి 2. చెఱకు
    3. పత్తి 4. పైమూడు
14. “ఐరీష్ బయో మెట్రిక్ టెక్నాలజీ విధానాన్ని” బోగస్ రేషన్‌కార్డులు తొలగించేందుకు ప్రవేశపెట్టబడిన సంవత్సరం
    1. 2005 2. 2008
    3. 2009 4. 2003
15. క్రింది వానిలో తప్పుగా చెప్పబడింది
    1. PPP - Public Private Patnership
    2. SAFAR - Safety Always for All Roads
    3. LTPBMC - Long Term Performance Budget Management Contract
    4. MRTS - Mono Rail
16. VANPIC ప్రాజెక్టు సంయుక్తంగా ఈ జిల్లాలకు చెందినది
    1. ప్రకాశం, నెల్లూరు
    2. కృష్ణా, గుంటూరు
    3. నెల్లూరు, గుంటూరు
    4. గుంటూరు, ప్రకాశం

17. 2010 సెప్టెంబర్ నాటికి మన రాష్ట్రంలో బ్యాంకులు ప్రాధాన్యతా రంగాలకు ఇచ్చిన ఋణాల శాతం
   1. RBI నిర్ణయించిన నిబంధనల కంటే ఎక్కువగా వుంది
   2. RBI నిర్ణయించిన నిబంధనల కంటే తక్కువగా వుంది
   3. RBI నిర్ణయించిన నిబంధనల కంటే సమానంగా వుంది
   4. RBI నిర్ణయించిన నిబంధనల కంటే రెట్టింపుగా వుంది
18. క్రింది వానిలో ICT విధానాన్ని ప్రకటించని సంవత్సరం ఏది.
   1. 2010-15 2. 2005-10
   3. 2000-05 4. 1999
19. రాష్ట్రంలో ప్రతి లక్ష జనాభాకు గల జాతీయ రహదార్ల సాంద్రత
   1. 6.2 2. 17.19
   3. 7.05 4. 21.47
20. 'శీతల హంస' (Seethala Hamsa) బస్సు సేవలు వీరికి ఉద్దేశించబడినవి
   1. గ్రామీణ ప్రయాణకులకు
   2. పట్టణ ప్రయాణీకులకు
   3. Ghat ప్రయాణికులకు
   4. దూరప్రాంత ప్రయాణికులకు
21. APTDC కార్యకలాపాలలో లేనిది
   1. పర్యాటక రంగంలో అవస్థాపనా సదుపాయాల అభివృద్ధి
   2. Sound and lightshows ఏర్పాటు చేయుట
   3. Hotels and Catering Units ఏర్పాటు
   4. ఉపాధి అవకాశాలు కల్పించుట
22. దేశ ఐటి సామర్థ్యంలో ఆంధ్రప్రదేశ్ స్థానం
   1. 2వ స్థానం 2. 3వ స్థానం
   3. 4వ స్థానం 4. 5వ స్థానం
23. రాష్ట్రంలో ఐటి రంగం
   1. రాష్ట్ర మొత్తం ఎగుమతుల్లో 49 శాతం ఐటి రంగం నుంచే
   2. 2009-10 సంవత్సరానికి 2.64 లక్షల మందికి ఉపాధిని అందిస్తుంది
   3. ఐటి రంగంలో ఒకరికి ప్రత్యక్ష ఉపాధిని అందిస్తే అది నలుగురికి పరోక్ష ఉపాధిని అందించెను
   4. పైవన్నియు
24. రాష్ట్రంలో మొక్కజొన్న ఉత్పత్తి ఏ ప్రాంతంలో ఎక్కువగా వుంది
   1. రాయలసీమ 2. ఉత్తరకోస్తా
   3. ఉత్తర తెలంగాణా 4. దక్షిణ కోస్తా
25. రాష్ట్రంలో వరి పంటకు సంబంధించి సరికానిది
   1. రాష్ట్రంలో వరిసాగు విస్తీర్ణం, ఉత్పత్తి రెండూ పెరుగుచున్నవి
   2. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో వరి శాతం 69
   3. వరి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రథమ స్థానంలో వుంది
   4. గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతం వరి పంటకు ప్రసిద్ధి చెందినది
26. రాష్ట్రంలో పంటల ఉత్పత్తి స్వరూపంలో వచ్చే మార్పుకి చెంది సరియైనది
   A. వరి పంట ఉత్పత్తి, విస్తీర్ణం పెరుగుచున్నది
   B. జొన్నలు, సజ్జలు విస్తీర్ణం, ఉత్పత్తులలో తగ్గుచున్నవి
   C. పప్పుధాన్యాల విస్తీర్ణం, ఉత్పత్తిలో శనగలు ప్రథమ స్థానంలో ఉన్నది
   D. పెసలు, మినుముల విస్తీర్ణం, ఉత్పత్తులు పెరుగుచున్నవి
   1. a, b మరియు c 2. b, c మరియు d
   3. a, c మరియు d 4. పైవన్నియు
27. 'లక్ష్యిత ప్రజాపంపిణి వ్యవస్థ' (TPDS) కు సంబంధించి సరియైనదేది
   1. 1997 నుంచి TPDS ను అమలు పర్చెను
   2. BPL వారికి ఒక ధరకు, APL వారికి వేరే ధరకు ద్వంద్వ ధరల విధానాన్ని ప్రవేశపెట్టెను
   3. వృద్ధాప్య ఫించను లభించని పేద వృద్ధులకు ఉచితంగా ఆహారధాన్యాలు అందించుట
   4. 1 మరియు 2
28. "SMART" Government Slogan Stands for
   1. Single, Medium, Act, Rural, Transparency
   2. Single, Medium, Accountable, Responsive, Transparent
   3. Single, Moral, Accountable, Regular, Transparent
   4. None of these
29. స్థిరధరలలో రాష్ట్ర సేవారంగంలో గల ఉపరంగాలు GSDP కి అవి అందించే వాటాలను బట్టి అవరోహణ క్రమంలో వరుసగా
   A. వర్తకం, హోటళ్ళు, రెస్టారెంట్లు
   B. రవాణా, నిల్వ, సమాచారం
   C. బ్యాంకింగ్, బీమా, రియల్ ఎస్టేట్, ఇతర సేవలు
   D. సామాజిక కమ్యూనిటీ సేవలు
   1. D-B-A-C 2. B-A-C-D
   3. C-A-B-D 4. C-A-D-B

30. హైదరాబాద్‌లో నిర్మించబడ్డ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వీరి సంయుక్త భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడెను

A. GMR Group

B. Malaysia Airports holding berhad

C. Govt of Andhra Pradesh

D. Airport authority of India

1. a, b మరియు c
2. a, c మరియు d
3. a, b మరియు d
4. a, b,c మరియు d

31. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి సంబంధించి క్రిందివానిలో సరికానిది

1. 1976లో ఆంధ్రప్రదేశ్ ప్రయాణ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఏర్పాటుచేయబడెను
2. HARITHA హోటల్స్‌ను APTDC వారే నిర్మించిరి
3. పర్యాటకులకు ఆయుర్వేద వైద్యాన్ని అందించేందుకు కర్నాటకకు చెందిన 'శాంతిగిరి' ఆయుర్వేదిక క్లినిక్‌తో P వ్యూహాత్మక
ఒప్పందం చేసుకొనెను
4. Volvo Coach (వోల్వొ బస్సు)లను APTDC వారు మొదటగా ప్రవేశపెట్టారు.

32. ఐటి పరిశ్రమ క్రింది చట్టాల పర్యవేక్షణ నుంచి మినహాయింపు పొందుతుంది.

A. The Factories Act 1948

B. The Maternity Benefit Act 1961

C. The Minimum Wages Act 1948

1. a and b
2. b and c
3. a only
4. a, b and c

33. జవహార్ విజ్ఞాన కేంద్రాలు (JKC - Jawhar Knowledge Centres)కు సంబంధించి సరికానిదేది.

1. ఇది మానవ వనరుల అభివృద్ధికి సంబంధించినది
2. దీన్ని 2006లో ప్రారంభించెను
3. దీన్ని ఐటి పరిశ్రమ, ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎలక్ట్రానిక్ గవర్నెన్స్‌వారు నిర్వహిస్తున్నారు
4. ఇది వినుట ద్వారా అభ్యసనంతో పాటు చేయుట ద్వారా అభ్యసనను (learning by doing) అందిస్తుంది

34. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన e – సేకరణ (e - Procurement) కార్యక్రమానికి రాని అవార్డు

1. Industry facilitation Award
2. Golden Icon Award
3. Prime ministers Award for Exellence in Public Administration
4. NASSCOM's best IT user Award

35. ఎవరి సంయుక్త భాగస్వామ్యంతో "HITEC-CITY" ని నిర్మించెను

1. APIDC మరియు L & T
2. NASSCOM and APIIC
3. APIIC and L & T
4. L & T and APSFC

36. రాష్ట్ర ఆదాయంలో సేవారంగానికి సంబందించి సరియైనది.

A. 1960–61లో 10% ఉండేది

B. 2010–11(A) నాటికి సగంకంటే ఎక్కువ ఆదాయం లభిస్తుంది

C. విజన్ 2020లో సేవారంగంవాటా 60% కి పెంచాలని లక్ష్యం

1. A &B
2. B & C
3. A & C
4. A, B & C

37. క్రింది వానిలో సరియైనది ఏది?

1. 1956–57 నుంచి 1988–89 వరకు బ్యాంకింగ్ భీమా రంగాలు అధికవృద్ధిని నమోదు చేసుకున్నవి
2. 1989–90 నుంచి 2005–06 వరకు సమాచార రంగం అధిక వృద్ధిని నమోదు చేసుకుంది
3. 2006–07 నుంచి 2008–09 మధ్య బ్యాంకింగ్ భీమా అధిక వృద్ధిని నమోదు చేసుకుంది
4. పైవన్నీయు

38. క్రింది వానిలో Supra Regional Sector కానిది ఏది?

1. రైల్వేలు
2. బ్యాంకింగ్, భీమా
3. సమాచారం
4. రియల్ ఎస్టేట్

39. క్రింది వానిలో సరియైనది?
A) విజన్ 2020లో సేవారంగంలో వార్షిక వృద్ధిరేటును 12%కి పెంచాలి
B) సాధారణంగా GSDP వృద్ధిరేటు కంటే, సేవారంగం వృద్ధి రేటు తక్కువుంటుంది
1. A మాత్రమే
2. B మాత్రమే
3. A & B
4. A కాదు B కాదు

40. రాష్ట్ర ఆదాయంలో రవాణా, కమ్యునికేషన్ల వాటా ఈ విధంగా ఉంది.
1. 8 నుంచి 9%
2. 7 నుంచి 8%
3. 9 నుంచి 10%
4. 2 నుంచి 3%

41. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో రవాణారంగ ప్రాధాన్యతను తెల్పేది.
1. శ్రామిక గమన శీలతను పెంచును
2. ముడిసరుకును చేరవేసి, ఉత్పత్తికి మార్కెట్‌ను అందించును.
3. పర్యాటక రంగ అభివృద్ధికి దోహద పడును
4. పైవన్నియు

42. రాష్ట్రంలో మొదటి రైల్వేలైను వీనిమధ్య గలదు.
1. రెడ్డిపల్లి - రేణిగుంట
2. రెడ్డిపల్లి - కడప
3. పుత్తురు - రెడ్డిపల్లి
4. పుత్తురు- రేణిగుంట

43. రాష్ట్ర రైల్వే వ్యవస్థకు సంబంధించి జత చేయండి.

| | |
|---|---|
| 1. చెన్నై-గూడూరు మార్గం | A) దక్షిణ మధ్య రైల్వే |
| 2. శ్రీకాకుళం-విశాఖమార్గం | B) దక్షిణ రైల్వే |
| 3. పోడవైన రైల్వేనిడివి | C) ఈస్టుకోస్ట్ రైల్వే |
| 4. ఖమ్మం-విజయవాడ లైన్ | D) మొదటి విద్యుదీకరణ |

1) B, C, D, A
2) B, C, A, D
3) C, B, D, A
4) D, A, B, C

44. క్రిందివానిలో సరికానిది ఏది?
1. అత్యధిక RRB లు అనంతపురంలో గలవు
2. సహకార కిసాన్ క్రెడిట్ కార్డులు APCOB మొదటి పంపిణి చేసింది
3. 2010 సెప్టెంబర్ నాటికి A.P. లో ప్రాధాన్యతా రంగాలకిచ్చిన రుణాలు 48%
4. ఆంధ్ర ప్రాంతంలో మొదటి భీమా సంస్థను దుగ్గిరాల గోపాలకృష్ణయ్య స్థాపించెను.

45. 2011-12 సీజన్‌లో ఖరీఫ్ పంటలకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకి చెంది సరికానిది ఏది?
1. వరి 'ఏ' గ్రేడ్ రకానికి 1110 రూ॥
2. మొక్కజొన్నకు 980/-
3. కందిపప్పు మద్దతు ధర 4200/-
4. వేరుశెనగ మద్దతు ధర 2700/-

46. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను పంపిణి చేయుటకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే ధర?
1. కనీస మద్దతు ధర
2. చట్టబద్దమైన ధర
3. జారీ ధర
4. పాలిత ధర

47. రాష్ట్రంలో కిలో రెండురూపాయిల పథకం ఈ తేదీనుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది?
1. 2007 ఎప్రియల్ 1
2. 2009 ఎప్రియల్ 9
3. 2008 ఎప్రియల్ 9
4. 2009 ఎప్రియల్ 1

48. 2010-11 సంవత్సరానికి రాష్ట్రంలో రేషన్ షాపులకు సంబంధించి సరియైనది?
A 44, 498 రేషన్ షాపులు గలవు
B. గ్రామాల్లో 85% గలవు
C. సగటున 635 కార్డులకు ఒక రేషన్ షాపు గలదు
D. ప్రతి 1965 మందికి ఒక రేషన్ షాపు గలదు
1) A, B & C
2) B, C & D
3) A, B & D
4) A, B, C & D

49. రాష్ట్రంలో అత్యధిక రేషన్ షాపులుగల ప్రాంతం?
   1. తెలంగాణా
   2. దక్షిణ కోస్తా
   3. ఉత్తర కోస్తా
   4. రాయలసీమ

50. క్రింది వానిలో తప్పుగా చెప్పబడినది?
   1. అత్యధిక రేషన్ షాపులు – చిత్తూరు
   2. అత్యధిక రేషన్ కార్డులు– తూర్పు గోదావరి
   3. తక్కువ రేషన్ షాపులు– హైదరాబాద్
   4. తక్కువ రేషన్ కార్డులు– ఆదిలాబాద్

51. రాష్ట్రంలో ఆధార్ కార్డ్లు జారీ బాధ్యతలు నిర్వహించేది?
   1. రెవెన్యూ శాఖ
   2. పౌర సరఫరాల శాఖ
   3. రిజిస్ట్రేషన్ శాఖ
   4. పోలీస్ శాఖ

52. 2010–11 సం॥నికి రాష్ట్రంలో రేషన్ కార్డులకు సంబంధించి సరికానిది?
   1. 225.6 లక్షల రేషన్ కార్డులు గలవు
   2. 3/5 వంతు తెల్ల రేషన్ కార్డులే
   3. అన్నపూర్ణ కార్డులు 93,200 గలవు
   4. 2009–10తో పోలిస్తే, రేషన్ కార్డుల సంఖ్య తగ్గెను.

53. క్రింది వానిలో
   A జన కిరోసిన్ పరియోజన 2005 నుండి అమలౌతుంది
   B. హైదరాబాద్, ప్రకాశం మినహా 21 జిల్లాలలో అమలౌతుంది
   సరియైనది ఏది?
   1) A మాత్రమే  2) B మాత్రమే
   3) A & B  4) A కాదు B కాదు

54. మార్కెట్ జోక్యం పథకం వినికి చెందినది?
   1. సౌకర్య వస్తువులు ధరలు పెరిగితే ప్రభుత్వ జోక్యం
   2. నిత్యవసర వస్తు ధరలు పెరిగితే ప్రభుత్వ జోక్యం
   3. నిత్యవసర వస్తు ధరలు పెరిగితే, రేషన్ షాపులు, రైతు బజార్లు ద్వారా ప్రభుత్వం జోక్యం చేసుకొనుట
   4. డిమాండ్ సప్లయిలకు అనుగుణంగా మార్కెట్లో ధరలు నిర్ణయం

55. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు పొందడానికి గల వార్షికదాయంనకు సంబందించి సరియైనది?
   A గ్రామాల్లో రూ॥ 60,000/– కంటె తక్కువ
   B. పట్టణాల్లో రూ॥ 1,00,000/– కంటె తక్కువ
   1) A మాత్రమే  2) B మాత్రమే
   3) A & B  4) A కాదు B కాదు

## KEY

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) 2 | 9) 3 | 17) 1 | 25) 3 | 33) 2 | 41) 4 | 49) 1 |
| 2) 2 | 10) 1 | 18) 3 | 26) 1 | 34) 1 | 42) 4 | 50) 4 |
| 3) 2 | 11) 1 | 19) 1 | 27) 4 | 35) 3 | 43) 2 | 51) 2 |
| 4) 2 | 12) 2 | 20) 2 | 28) 4 | 36) 2 | 44) 4 | 52) 2 |
| 5) 2 | 13) 2 | 21) 4 | 29) 4 | 37) 4 | 45) 3 | 53) 3 |
| 6) 4 | 14) 1 | 22) 3 | 30) 4 | 38) 4 | 46) 3 | 54) 3 |
| 7) 4 | 15) 3 | 23) 4 | 31) 3 | 39) 1 | 47) 3 | 55) 1 |
| 8) 1 | 16) 4 | 24) 3 | 32) 4 | 40) 1 | 48) 3 | |

# భారతదేశ ఆర్థికాభివృద్ధి

## రెండో హరిత విప్లవం

హరిత విప్లవ ప్రభావం ప్రధానంగా 1966-72 మొదటి దశ, 1973-80 రెండో దశ, 1981-90 మధ్య మూడో దశలో కనిపిస్తుంది. అయితే నూతన ఆర్థిక సంస్కరణల తదుపరి రెండో హరిత విప్లవం ప్రభావం మనం గమనించవచ్చు.

★ జనవరి 2004 లో భారత ప్రభుత్వం Major Agricultural Programme లో భాగంగా రూ. 50,000 కోట్లు ప్రకటించింది. దీనికి అనుగుణంగా 2004 లో డా. ఎం.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ఒక జాతీయ కమిషన్ (NCF - National Commission on Farmers) ను నియమించింది. ఇది వ్యవసాయ పునరుద్ధరణ కార్యాచరణ ప్రణాళిక (Agricultural Renewal Action Plan) ప్రకారం అయిదు ప్రధాన సిఫారసులు చేసింది.

★ దీనికి అదనంగా రెండింటిని చేరుస్తూ, నాటి ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ 2006 జూన్ 3 న భారత సైన్స్ కాంగ్రెస్ ప్రారంభ సమయంలో 'రెండో హరిత విప్లవానికి' పిలుపునిచ్చారు. తదుపరి పదకొండో పంచవర్ష ప్రణాళికలో భాగంగా జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటాను 4% పెంచడానికి దీన్ని పదకొండో పంచవర్ష ప్రణాళిక అప్రోచ్ పేపర్‌లో పొందుపరిచారు.

### సిఫారసులు

★ డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ అయిదు సిఫారసులు, డా. మన్మోహన్‌సింగ్ రెండు సిఫారసులు చేశారు. అవి:

ఎ) భూమి ఉత్పాదకతను పెంచడానికి చర్యలు తీసుకోవాలి. మెట్ట ప్రాంత వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

బి) సాగునీటి సప్లయ్ పెంచుతూ, నీటి డిమాండ్ నిర్వహణను మెరుగుపరుస్తూ, వర్షపు నీటి నిల్వను వృద్ధి చేయాలి.

సి) పంట రుణాలపై వడ్డీరేటును 4% కి తగ్గించాలి. వ్యవసాయ నష్ట భయ నిధిని ఏర్పాటు చేసి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులను ఆదుకోవాలి.

డి) ఉత్పత్తి, వినియోగం, వాణిజ్యాలను అనుసంధానిస్తూ, మార్కెట్ సంస్కరణలను ప్రవేశపెట్టాలి.

★ శాస్త్రవేత్తలు కొత్త వంగడాలు, సాంకేతిక పద్ధతుల వల్ల నికర దిగుబడులు ఎలా పెరుగుతాయో వివరించి ఉత్పత్తి, కోత సమయంలో వినియోగించే సాంకేతిక పద్ధతులను సమన్వయం చేయాలి.

ఎఫ్) విత్తనాల నాణ్యత వృద్ధికి, హెర్బల్, ఇతర మొక్కల వినియోగానికి విజ్ఞాన శాస్త్రాన్ని, బయోటెక్నాలజీని ఉపయోగించుకోవాలి.

జి) పశుగణాల ఉత్పాదకతను పెంచడానికి విజ్ఞానశాస్త్రాన్ని ఉపయోగించాలి.

పై సిఫారసులకు అనుగుణంగా ప్రభుత్వం 2006 జూన్ 1 న 2006-07 సంవత్సరాన్ని వ్యవసాయ పునరుద్ధరణ సంవత్సరంగా ప్రకటించింది.

★ రెండో హరిత విప్లవం ప్రధానంగా చిన్న, ఉపాంత రైతులపై దృష్టి కేంద్రీకరించింది. మొదటి హరిత విప్లవంలో భూస్వాములు, పెద్ద రైతులు ప్రయోజనం పొందారు.

★ స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా భూమిలేని వ్యవసాయ కూలీలు, కౌలుదార్లు, సన్నకారు, ఉపాంత రైతులు, పెద్ద భూకమతాలు ఉన్న రైతులు, పశుపోషణలో పని చేస్తున్న రైతులు, ఇతర అనుబంధ వృత్తులు చేపట్టిన రైతులందరినీ రైతు (Farmer) గా పరిగణించాలని ప్రభుత్వం నిర్దేశించింది.

★ ముఖ్యంగా తూర్పు భారతదేశంలో పంటల ఉత్పాదకతను పెంచడానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రీయ కృషి వికాస్ యోజనలో భాగంగా 2010-11లో BGREIను ప్రారంభించారు (Bringing Green Revolution in Eastern India). దీని కోసం 2013-14 లో రూ. 1000 కోట్లు కేటాయించారు.

★ తూర్పు భారతదేశంలో 7 రాష్ట్రాలైన అసోం, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, తూర్పు ఉత్తర్ ప్రదేశ్ ప్రాంతం, పశ్చిమ్‌బంగలో వరి ఆధారిత పంటల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇచ్చారు.

★ రెండో హరిత విప్లవ ప్రభావంతో వ్యవసాయోత్పత్తి పెరిగి, ఆహార భద్రత పథకం ప్రారంభానికి నాంది పడింది.



R-27-1-16

www.eenadupratibha.net

### రెయిన్‌బో విప్లవం

నూతన వ్యవసాయక విధానం, హరిత విప్లవంతో పాటు శ్వేత విప్లవం, నీలి విప్లవం లాంటి వాటిని కూడా సాధించడాన్ని లక్ష్యంగా నిర్దేశించారు. వీటన్నింటిని కలిపి రెయిన్‌బో విప్లవంగా పేర్కొంటున్నారు.

### త్రివర్ణ విప్లవం

ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన ఈ విప్లవంలో కింది విషయాలను ప్రతిపాదించారు.

a) 'Saffron energy' విప్లవం - 'సౌరశక్తి'ని తగిన స్థాయిలో ఉపయోగించుకోవడం

b) శ్వేత విప్లవం (White Revolution) లో భాగంగా పశుగణాభివృద్ధిని, సంక్షేమాన్ని సాధించడం

c) నీలి విప్లవం (Blue Revolution) లో భాగంగా మత్స్యకారుల సంక్షేమం, నదీ జలాల ప్రక్షాళన, వాననీటి సంరక్షణ చేపట్టడం.

| విప్లవం పేరు | సంబంధిత రంగం |
|---|---|
| ★ హరిత విప్లవం | వ్యవసాయం (ఆహార ఉత్పత్తులు) |
| ★ శ్వేత విప్లవం | పాలు |
| ★ నీలి విప్లవం | చేపల పెంపకం (మత్స్య పరిశ్రమ) |
| ★ పసుపు విప్లవం | నూనె గింజల ఉత్పత్తి |
| ★ పింక్ విప్లవం | రొయ్యల పెంపకం |
| ★ స్వర్ణ విప్లవం | పండ్లు/ apple |
| ★ వెండి విప్లవం | గుడ్ల పరిశ్రమ |
| ★ గ్రే విప్లవం | ఎరువుల ఉత్పత్తి |

### ఎవర్‌గ్రీన్ విప్లవం

**భారత హరిత విప్లవ పితామహుడు, జాతీయ వ్యవసాయ కమిషన్ (NCF) అధ్యక్షుడైన ఎం.ఎస్. స్వామినాథన్ ఎవర్‌గ్రీన్ విప్లవానికి పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆహార ధాన్యాల ఉత్పత్తిని 210 మిలియన్ టన్నుల నుంచి 420 మిలియన్ టన్నులకు పెంచాలని నిర్ణయించారు. శాస్త్రీయ, సాంకేతిక వ్యవసాయ పద్ధతులతోపాటు సేంద్రియ (organic) వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టడం దీని ఉద్దేశం. ఇందులో ప్రధానంగా 4 అంశాలను సిఫారసు చేశారు. అవి :**

**ఎ) భూసారాన్ని పెంచడం**

**బి) 'Lab to Land' ఫలితాలను మెరుగుపరచడం**

**సి) వాన నీటి నిల్వను సంరక్షించడం**

**డి) రైతులకు తగిన పరపతిని కల్పించడం**

## మాదిరి ప్రశ్నలు

**1.** భారతదేశ జనాభాలో నేటికీ ఎంత శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు?

1) 51% 2) 52% 3) 53% 4) 54%

**2.** ప్రచ్ఛన్న నిరుద్యోగిత (Disguised un-employment) కింది ఏ రంగంలో కనిపిస్తుంది?

1) వ్యవసాయ రంగం 2) పారిశ్రామిక రంగం

3) సేవల రంగం 4) విదేశీ వ్యాపార రంగం

www.eenadupratibha.net

**3.** 2015-16 ఆర్థిక సర్వే ప్రకారం మన జాతీయాదాయం (GDP) లో వ్యవసాయ రంగం వాటా ఎంత?

1) 17.4% 2) 18.5% 3) 19.6% 4) 20.7%

**4.** 2013-14 లో వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటు ఎంత?

1) 3.2% 2) 4.2% 3) 5.2% 4) 6.2%

**5.** 2011-12 నాటికి మొత్తం ఎగుమతుల్లో వ్యవసాయ ఉత్పత్తుల వాటా ఎంత శాతంగా ఉంది?

1) 8.1% 2) 9.2% 3) 11.3% 4) 12.3%

**6.** 2015-16 ఆర్థిక సర్వే ప్రకారం 2015-16 నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎంత? (మిలియన్ టన్నుల్లో)

1) 257.1 2) 265 3) 252 4) 253.2

**7.** పన్నెండో పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఆశించిన వృద్ధిరేటు ఎంత?

1) 2% 2) 3% 3) 4% 4) 5%

**8.** 'హరిత విప్లవం' అనే పదాన్ని మొట్టమొదటగా ఉపయోగించింది ఎవరు?

1) డాక్టర్ విలియం గాండ్ 2) ప్రొఫెసర్ నార్మన్ బోర్లాగ్

3) వర్గీస్ కురియన్ 4) డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్

**9.** ప్రపంచ హరిత విప్లవ పితామహుడు ఎవరు?

1) డాక్టర్ విలియం గాండ్ 2) ప్రొఫెసర్ నార్మన్ బోర్లాగ్

3) సి. సుబ్రహ్మణ్యం 4) డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్

**10.** భారత హరిత విప్లవ పితామహుడు ఎవరు?

1) సి. సుబ్రహ్మణ్యం 2) డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్

3) వర్గీస్ కురియన్ 4) అమోల్ పాలేకర్

**11.** భారత హరిత విప్లవానికి నాంది పలికింది ఎవరు? (ఈయన అప్పటి కేంద్ర వ్యవసాయ మంత్రి కూడా).

1) శరద్ పవార్ 2) అర్జున్ సింగ్ 3) సి. సుబ్రహ్మణ్యం 4) జార్జ్ ఫెర్నాండెజ్

**12.** వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ నార్మన్ బోర్లాగ్, ఆయన అనుచరులు అధిక దిగుబడి గోధుమ వంగడాలను ఏ దేశంలో సృష్టించారు?

1) ఫిలిప్పీన్స్ 2) న్యూజిలాండ్ 3) అర్జెంటీనా 4) మెక్సికో

**13.** సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకం (IADP) భారత్‌లో ఎప్పుడు ప్రారంభమైంది?

1) 1960 2) 1961 3) 1964 4) 1965

**14.** సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకానికి ఎంపికైన జిల్లా ఏది?

1) తూర్పు గోదావరి 2) పశ్చిమ గోదావరి 3) కృష్ణా 4) నెల్లూరు

**15.** సాంద్ర వ్యవసాయ ప్రాంతాల పథకం (IAAP) భారత్‌లో ఎప్పుడు ప్రారంభమైంది?

1) 1963 2) 1964 3) 1965 4) 1966

**16.** నూతన వ్యవసాయ వ్యూహంలో భాగంగా అధిక దిగుబడి వంగడాల (HYVP) పథకాన్ని ఉపయోగిస్తూ భారత్‌లో హరిత విప్లవాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1962-63 2) 1963-64 3) 1964-65 4) 1965-66

**17.** Lerma Rojo, Sonara - 64 అనే అధిక దిగుబడి వంగడాలు (HYV) కిందివాటిలో ఏ ఆహార పంటకు సంబంధించినవి?

1) గోధుమ 2) వరి 3) చిరుధాన్యాలు 4) చెరకు

**18.** 'IR-8' అనే అధిక దిగుబడి వంగడం ఏ ఆహార పంటకు సంబంధించింది?

1) చెరకు 2) గోధుమ 3) వరి 4) చిరుధాన్యాలు

**19.** 'హరిత విప్లవం' ప్రధానంగా కింది ఆహార పంటల్లో దేనిపై దృష్టి కేంద్రీకరించింది?

1) గోధుమ 2) వరి 3) మొక్కజొన్న 4) పైవన్నీ

**20.** 'భారత ఆహార సంస్థ' ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?

1) 1963 2) 1964 3) 1965 4) 1966

**21.** 'జాతీయ రైతుల కమిషన్' (National Commission on Farmers - NCF) ను ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు?

1) అమోల్ పాలేకర్ 2) ఎస్. మహేంద్రదేవ్

3) చెరుకూరి వీరయ్య 4) డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్

**22.** 2006 జూన్ 3 న రెండో హరిత విప్లవానికి పిలుపునిచ్చింది ఎవరు?

1) సోనియా గాంధీ 2) రాహుల్ గాంధీ

3) డాక్టర్ మన్మోహన్ సింగ్ 4) పి. చిదంబరం

**23.** కిందివాటిలో భారత ప్రభుత్వం 'వ్యవసాయ పునరుద్ధరణ' సంవత్సరంగా దేన్ని ప్రకటించింది?

1) 2006-07 2) 2007-08 3) 2008-09 4) 2009-10

**24.** రెండో హరిత విప్లవం దేనిపై దృష్టి కేంద్రీకరించింది?

1) పెద్ద కమతాలు 2) వాణిజ్య పంటలు

3) చిన్న, ఉపాంత రైతులు 4) పైవన్నీ

**25.** తూర్పు భారతదేశంలో రెండో హరిత విప్లవాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2010-11 2) 2011-12 3) 2009-10 4) 2008-09

**జవాబులు**

**1-3; 2-1; 3-1; 4-2; 5-4; 6-4; 7-3; 8-1; 9-2; 10-2; 11-3; 12-4; 13-1; 14-2; 15-3; 16-4; 17-1; 18-3; 19-4; 20-3; 21-4; 22-3; 23-1; 24-3; 25-1.**

**రచయిత: దాడి నారాయణరావు**

www.eenadupratibha.net

# పారిశ్రామిక రంగం



ఆధునిక సమాజం అభివృద్ధిలో పారిశ్రామిక రంగానిది కీలక పాత్ర. వాస్తవానికి భారతదేశంలో స్వాతంత్ర్యం తర్వాత మాత్రమే నిజమైన పారిశ్రామికాభివృద్ధి ప్రారంభమైందని చెప్పొచ్చు. స్వాతంత్ర్యానంతరం దేశ పారిశ్రామిక అభివృద్ధిలో ప్రభుత్వ రంగ సంస్థలు కీలక పాత్ర పోషించాయి. 1956లో రూపొందించిన పారిశ్రామిక విధాన పత్రాన్ని దేశ పారిశ్రామిక అభివృద్ధికి బ్లూప్రింట్‌గా వర్ణించవచ్చు. సరళీకృత ఆర్థిక విధానాల నేపథ్యంలో 1990వ దశకంలో సరికొత్త హంగులతో నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో భాగంగా ప్రైవేటు రంగానికి పెద్దపీట వేశారు.

సాధారణంగా పారిశ్రామిక ఉనికి, అభివృద్ధి ప్రధానంగా కొన్ని అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి..

- **ముడి సరుకుల లభ్యత**
- **మార్కెట్ల లభ్యత**
- **పెట్టుబడి**
- **సాంకేతిక పరిజ్ఞానం**
- **రవాణా సౌకర్యాలు**
- **విద్యుత్ లభ్యత**
- **బ్యాంకింగ్ -ఆర్థిక వ్యవస్థల అభివృద్ధి**
- **ప్రభుత్వ విధానాలు.**

భారతదేశంలో పారిశ్రామిక అభివృద్ధికి వ్యవసాయాధారిత పరిశ్రమలు ఎంతో కీలకం. చక్కెర, నూలు వస్త్రాల తయారీ, జనపనార పరిశ్రమలు 1950, 60 దశకాల్లో దేశ ఆర్థికాభివృద్ధిని నడిపించాయని చెప్పొచ్చు. సిమెంట్, ఇనుము, ఉక్కు, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ పరిశ్రమలు ప్రధానంగా ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చెందాయి. అయితే ఈ పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతీయ విస్తరణలో అసమానతలు స్పష్టంగా గోచరిస్తాయి. దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు పారిశ్రామిక అభివృద్ధిలో ముందున్నాయని చెప్పొచ్చు. రాష్ట్రాలవారీగా పరిశీలిస్తే మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, తమిళనాడు పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధిని సాధించాయి. దేశంలోని మధ్య, ఉత్తర, ఈశాన్య ప్రాంతాలు పారిశ్రామికంగా బాగా వెనుకబడి ఉన్నాయి.

### పరిశ్రమల ఏర్పాటుకు ప్రామాణికాలు:

స్థూల ముడిసరుకుల ఆధారిత పరిశ్రమల్ని.. సాధారణంగా ముడిసరుకుల ఉత్పత్తి ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు. దీనివల్ల రవాణా వ్యయం తగ్గుతుంది. స్వచ్ఛమైన ముడిసరుకుల ఆధారిత పరిశ్రమలు సాధారణంగా మార్కెట్ల సమీపంలో కేంద్రీకృతమవుతాయి. వలస పాలకులు తమ ఆర్థిక విధానాలకు అనుగుణంగా ముంబై, కోల్‌కత, చెన్నై రేవు పట్టణాలను అభివృద్ధి చేశారు. ఈ నగరాల్లో అవస్థాపన సౌకర్యాలకు పెద్దపీట వేశారు. అందువల్ల స్వాతంత్ర్యానంతరం ఈ మూడు నగరాలు పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాలుగా రూపొందాయి. ఈ మెట్రోపాలిటన్ నగరాల చుట్టుపక్కలే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతమై పారిశ్రామిక మండలాలు ఏర్పడ్డాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్, జపాన్ దేశాల్లోని నగరాల పారిశ్రామిక మండలాలతో పోల్చితే మన దేశంలో ఉన్న పారిశ్రామిక మండలాలు చాలా చిన్నవి. ఒక్క చోటానాగ్‌పూర్ పారిశ్రామిక మండలాన్ని మినహాయిస్తే మిగతా పారిశ్రామిక మండలాలన్నిటికీ వ్యవసాయాధారిత పరిశ్రమలే ఆధారం. చోటానాగ్‌పూర్ మండలం అభివృద్ధిలో సిమెంటు, ఇంజనీరింగ్, ఇనుము, ఉక్కు వంటి ఖనిజాధార పరిశ్రమలే ప్రధాన పాత్ర పోషించాయి. కోల్‌కత కేంద్రంగా అభివృద్ధి చెందిన హుగ్లీ బేసిన్ పారిశ్రామిక మండలానికి జనపనార పరిశ్రమలు వెన్నెముకగా పేర్కొనవచ్చు. ఢిల్లీ-ఆగ్రా-మధుర, ముంబై-పుణే, అహ్మదాబాద్-వడోదరా, చెన్నై-మదురై, కోయంబత్తూరు పారిశ్రామిక మండలాలకు నూలు వస్త్ర పరిశ్రమ ప్రధానం.

పోటీ పరీక్షార్థులు పరిశ్రమలకు సంబంధించిన అంశాలపై క్షుణ్నమైన అవగాహన పెంచుకోవాలి. పరిశ్రమల విభాగంలో ఏ పరిశ్రమ ఎక్కడుందో తెలుసుకోవడం వరకే పరిమితం కావద్దు. విస్తృత అధ్యయనానికి ప్రాధాన్యతనివ్వాలి. పారిశ్రామిక ఉనికిని ప్రభావితం చేస్తున్న అంశాలు, పారిశ్రామిక విధానం, ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థలు, పారిశ్రామిక మండలాలు, ప్రత్యేక ఆర్థికమండళ్లు వంటి అంశాలపై ప్రశ్నలడిగే అవకాశం ఉంది.

### నమూనా ప్రశ్నలు

1. జత పరచండి?

| | |
|---|---|
| అ) నూలు వస్త్రాలు | 1) రసాయనిక పరిశ్రమ |
| ఆ) కాగితం | 2) అటవీ ఆధారిత పరిశ్రమ |
| ఇ) చమురుశుద్ధి | 3) ఖనిజాధారిత పరిశ్రమ |
| ఈ) సిమెంట్ | 4) వ్యవసాయాధారిత పరిశ్రమ |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| ఎ) | 4 | 1 | 2 | 3 |
| బి) | 4 | 2 | 1 | 3 |

SAKSHI

| | | | | |
|---|---|---|---|---|
| సి) | 2 | 4 | 3 | 1 |
| డి) | 2 | 4 | 1 | 3 |

2. కింది వాటిలో భారతదేశంలో మార్కెట్ నియంత్రిత ఉనికిని కలిగిన పరిశ్రమలను గుర్తించండి?
   1) జనపనార
   2) ఉన్ని వస్త్ర పరిశ్రమ
   3) చక్కెర పరిశ్రమ
   ఎ) 1, 2　　బి) 2, 3
   సి) 2 మాత్రమే　　డి) పైవన్నీ
3. హైదరాబాద్ నగరంలో లేని ప్రభుత్వరంగ సంస్థలు?
   1) HAL　　2) IDPL
   3) NFC　　4) HMT
   ఎ) 1, 2　　బి) 2, 4
   సి) 3 మాత్రమే　　డి) పైవేవీకావు
4. జతపరచండి?
   అ) HMT　　1) కాలమస్సేరి
   ఆ) BEML　　2) మైసూర్
   ఇ) ITI　　3) మానిక్‌పూర్
   ఈ) IDPL　　4) రిషికేష్

| | A | B | C | D |
|---|---|---|---|---|
| ఎ) | 2 | 3 | 1 | 4 |
| బి) | 3 | 1 | 4 | 2 |
| సి) | 3 | 2 | 1 | 4 |
| డి) | 1 | 2 | 3 | 4 |

5. భారతదేశంలో చక్కెర కర్మాగారాలను ఏ ప్రాంతాల్లో స్థాపించారు?
   ఎ) మార్కెట్లకు సమీపంలో
   బి) చెరకు పండించే ప్రాంతాల్లో
   సి)అధిక వర్షపాతం సంభవించే ప్రాంతాల్లో
   డి) పైవన్నీ
6. కిర్కి పారిశ్రామిక పట్టణం ఏ పారిశ్రామిక మండలంలో ఉంది?
   ఎ) చోటానాగ్‌పూర్　　బి) హుగ్లీ బేసిన్
   సి) ఢిల్లీ-ఆగ్రా　　డి) ముంబై-పుణే
7. తప్పుగా ఉన్న జంటను గుర్తించండి?
   ఎ) విక్రోలి- కాగితపు పరిశ్రమ
   బి) నాగథానే-పెట్రో రసాయనాలు
   సి) రాంచీ- భారీ ఇంజనీరింగ్
   డి) పైవేవీకావు
8. **BHEL** కర్మాగారం లేని ప్రాంతమేది?
   1) తిరుచునాపల్లి　　2) భోపాల్
   3) హరిద్వార్　　4) పింజోర్
   ఎ) 2 మాత్రమే　　బి) 3 మాత్రమే
   సి) 4 మాత్రమే　　డి) పైవేవీకావు
9. భారతదేశంలో జనపనార మిల్లులు ప్రధానంగా ఏ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉన్నాయి?
   ఎ) హుగ్లీ డెల్టా　　బి) గంగాడెల్టా
   సి) హుగ్లీనదికి ఇరువైపుల　　డి) డార్జిలింగ్ ప్రాంతం
10. జబల్‌పూర్-వారణాసి రైలు మార్గానికి ఇరువైపుల అభివృద్ధి చెందిన పరిశ్రమ?
   ఎ) కాగితం పరిశ్రమ　　బి) సిమెంట్ పరిశ్రమ
   సి) నూలువస్త్ర పరిశ్రమ　　డి) చక్కెర పరిశ్రమ
11. మహాజన్ కమిటీ ఏ పరిశ్రమను అధ్యయనం చేసింది?
   ఎ) భారీ యంత్ర సామాగ్రి　　బి) నూలు వస్త్ర పరిశ్రమ
   సి) సిమెంట్ పరిశ్రమ　　డి) ఇనుము- ఉక్కు పరిశ్రమ
12. జతపరచండి?
   అ) షాదారా　　1) పుణే
   ఆ) హడప్సర్　　2) ఢిల్లీ
   ఇ) వాగ్దా　　3) బెంగళూరు
   ఈ) పీన్యా　　4) గ్వాలియర్

| | A | B | C | D |
|---|---|---|---|---|
| ఎ) | 2 | 1 | 4 | 3 |
| బి) | 1 | 2 | 3 | 4 |
| సి) | 1 | 2 | 4 | 3 |
| డి) | 2 | 1 | 3 | 4 |

13. గంగా-యమునా డోబ్ ప్రాంతంలో ఏ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది?
   ఎ) చక్కెర పరిశ్రమ　　బి) నూలు పరిశ్రమ
   సి) కాగితం పరిశ్రమ　　డి) ఉన్ని పరిశ్రమ
14. భారతదేశంలో మొట్టమొదటి ఉన్ని వస్త్ర కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
   ఎ) జైపూర్　　బి) శ్రీనగర్
   సి) ధారివాల్　　డి) ముంబై
15. ముంబైలో స్వాతంత్ర్యానికి పూర్వం నూలు వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి పెట్టుబడి పెట్టిందెవరు?
   ఎ) బ్రిటిష్ (లాంకషైర్) నూలు మిల్లుల యజమానులు
   బి) ఫ్రెంచ్ పారిశ్రామిక వేత్తలు
   సి) స్థానిక పార్శీ, భాటియా వ్యాపారస్తులు
   డి) ఈస్టిండియా కంపెనీ
16. ఎఫ్‌సీఐకు చెందిన ఏ ఎరువుల కర్మాగారం పునఃప్రారంభానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి?
   ఎ) రామగుండం　　బి) సింద్రీ
   సి) గోరఖ్‌పూర్　　డి)పూల్‌పుర్
17. మారుతి ఉద్యోగ్ లిమిటెడ్ కంపెనీకి చెందిన కార్లతయారీ ప్లాంటు ఎక్కడుంది?
   ఎ) ఘజియాబాద్　　బి) గుర్గావ్
   సి) నోయిడా　　డి) మీరట్

18. సింగూర్ నుండి నానో కార్ల తయారీ ప్లాంటును టాటా సంస్థ ఎక్కడకు తరలించింది?

ఎ) భుజ్ బి) అహ్మదాబాద్

సి) రాజ్‌కోట్ డి) సనంద్

19. నవీ ముంబైలో నిర్మాణంలో ఉన్న ప్రత్యేక ఆర్థిక మండలి ఏ సంస్థకు చెందింది?

ఎ) టాటా బి) బిర్లా

సి) రిలయన్స్ డి) బజాజ్

20. ఏ సమీకృత ఇనుము-ఉక్కు కర్మాగారాన్ని యూకే సాంకేతిక సహకారంతో నిర్మించారు?

ఎ) భిలాయ్ బి) దుర్గాపూర్

సి) రుర్కెలా డి) బొకారో

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | సి | 3 | డి |
| 4 | డి | 5 | బి | 6 | డి |
| 7 | డి | 8 | సి | 9 | సి |
| 10 | బి | 11 | సి | 12 | ఎ |
| 13 | ఎ | 14 | సి | 15 | సి |
| 16 | ఎ | 17 | బి | 18 | డి |
| 19 | సి | 20 | బి | | |

SAKSHI

ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికాభివృద్ధి పాత్ర కీలకం. 19, 20 శతాబ్దాలలో ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామికాభివృద్ధి ప్రారంభమైంది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి ద్వారా సమకాలీన పారిశ్రామికాభివృద్ధి సాధ్యమైంది.పారిశ్రామిక ఉనికి, అభివృద్ధి, విస్తరణలు ప్రధానంగా ముడి సరుకుల లభ్యత, మార్కెట్ల లభ్యత, పెట్టుబడి, అవస్థాపనా సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ విధానాలపై ఆధారపడతాయి.

## ప్రపంచ పారిశ్రామికీకరణ:

ప్రపంచవ్యాప్తంగా నూలువస్త్ర పరిశ్రమ మొట్టమొదట అభివృద్ధి చెందింది ఇంగ్లండ్‌లోని లాంకషైర్ ప్రాంతంలో. ఈ ప్రాంతంలోని మాంచెస్టర్ నగరాన్ని ప్రపంచ నూలు వస్త్ర పరిశ్రమ కేంద్రంగా అభివర్ణిస్తారు. ఇంగ్లండ్‌లోని పారిశ్రామిక మండలాలన్నీ బొగ్గు క్షేత్రాల మధ్యనే అభివృద్ధి చెందాయి. ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్ నగరం ఇనుము- ఉక్కు కర్మాగారాలు, ఇంజనీరింగ్ పరిశ్రమలకు కేంద్రం. లీడ్స్ నగరంలో దుస్తుల తయారీ పరిశ్రమ అభివృద్ధి చెందింది. జర్మనీలో రుర్-సార్ లోయల ప్రాంతాల్లో పారిశ్రామిక మండలాలు విస్తరించాయి.

జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నగరం ఇంజనీరింగ్, రవాణా యంత్ర పరిశ్రమలకు కేంద్రం. తూర్పు జర్మనీలోని లీప్ జిగ్, జేనాలు ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలు. ఫ్రాన్స్‌లోని 'లోరెయిన్' హరివాణంలో విస్తృతంగా లభ్యమవుతున్న హెమటైట్ గ్రేడ్‌కు చెందిన ఇనుప ధాతువు పారిశ్రామికాభివృద్ధికి దారితీసింది. నాన్సీ నగరంలో ఇనుము-ఉక్కు కర్మాగారాలు అభివృద్ధి చెందాయి. పారిస్ మెట్రోపాలిటిన్ నగరంలో వివిధ రకాల ఇంజనీరింగ్ పరిశ్రమలకు కేంద్రం. ఇటలీలో పారిశ్రామికాభివృద్ధి ప్రధానంగా దక్షిణ ప్రాంతంలో కేంద్రీకృతమైంది. నేపుల్, రోమ్, మిలన్ ముఖ్య పారిశ్రామిక పట్టణాలు. యూఎస్ఏలో పారిశ్రామికాభివృద్ధి మొట్టమొదట ఈశాన్య యూఎస్ఏలోని రాష్ట్రాల్లో ప్రారంభమైంది. తర్వాత క్రమంగా తూర్పు తీరప్రాంతం, మహాసరస్సు ప్రాంతం, పశ్చిమ తీర ప్రాంతాలకు పారిశ్రామికాభివృద్ధి వ్యాప్తి చెందింది. బోస్టన్, ఫిలడెల్ఫియా, అట్లాంటా, హ్యూస్టన్, చికాగో మొదలైనవి ముఖ్య పారిశ్రామిక కేంద్రాలు. పిట్స్‌బర్గ్ నగరం ప్రపంచ ఇనుము-ఉక్కు పరిశ్రమ రాజధానిగా అభివృద్ధి చెందింది. మహా సరస్సుల ప్రాంతంలోని డెట్రాయిట్ నగరంలో ఆటోమొబైల్ పరిశ్రమ కేంద్రీకృతమైంది. యూఎస్ఏ పశ్చిమ తీరంలోని సియాటిల్ నగరం విమాన తయారీ పరిశ్రమకు ప్రసిద్ధి. కెనడాలోని పారిశ్రామికాభివృద్ధి ప్రధానంగా తూర్పు భాగంలోని మహాసరస్సుల, సెయింట్ లారెన్స్ నదీ హరివాణంలో కేంద్రీకృతమైంది. రష్యాలో పారిశ్రామికాభివృద్ధి ప్రధానంగా యూరల్ ప్రాంతం, వోల్గాబేసిన్ పశ్చిమ సైబీరియాలో కేంద్రీకృతమైంది. తూలా నగరంలో లిగ్నైట్ బొగ్గుక్షేత్రాలు ఆధారంగా



ఇనుము-ఉక్కు పరిశ్రమ అభివృద్ధి చెందింది. యూరల్ పర్వత శ్రేణుల్లోని మాగ్ని టూగార్స్క్, ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్, కజికిస్థాన్‌లోని కారగండా నగరాలు కూడా ఇనుము-ఉక్కు పరిశ్రమ కేంద్రాలు. సైబీరియాలో బ్రాట్స్క్, ఒమస్క్ నగరాలలో అల్యూమినియం పరిశ్రమలు అభివృద్ధి చెందాయి.

## భారతదేశంలో..

భారతదేశంలో ప్రధానంగా అయిదు పారిశ్రామిక మండలాలను గుర్తించవచ్చు. అవి

1. ముంబై-పుణే పారిశ్రామిక మండలం
2. ఢిల్లీ-ఆగ్రా-మధుర పారిశ్రామిక మండలం
3. చెన్నై-కోయంబత్తూర్-మదురై పారిశ్రామిక మండలం
4. ఛోటానాగపూర్ పారిశ్రామిక మండలం
5. అహ్మదాబాద్ – వడోదర పారిశ్రామిక మండలం

వీటిలో చోటానాగపూర్ పరిశ్రమ మాత్రమే ఖనిజ ఆధార పరిశ్రమ అభివృద్ధిపై ఆధారపడింది. మిగిలిన అన్ని పారిశ్రామిక మండలాలకు వ్యవసాయాధారిత పరిశ్రమలే కీలకం. హుగ్లీ బేసిన్‌లో పారిశ్రామికాభివృద్ధికి జనపనార పరిశ్రమ వెన్నెముకగా పేర్కొనవచ్చు. భారతదేశంలో నూలు వస్త్ర పరిశ్రమను మొట్టమొదట అభివృద్ధి చెందిన పరిశ్రమగా పేర్కొనవచ్చు. ఇవి మొదటగా ముంబై, సూరత్, అహ్మదాబాద్‌లలో ప్రారంభమయ్యాయి. తర్వాత క్రమంగా మహారాష్ట్ర, గుజరాత్ అంతటా వ్యాప్తి చెందాయి. జనపనార పరిశ్రమ బ్రిటిష్ కాలంలో మొదటగా హుగ్లీ బేసిన్‌లో అభివృద్ధి చెందింది. పశ్చిమ బెంగాల్‌లో 'రిస్రా'లో మొదటి జనపనార పరిశ్రమ స్థాపించారు. హుగ్లీనది వెంబడి అనేక జనపనార మిల్లులు స్థాపన జరిగింది. ఉన్ని వస్త్ర మిల్లులు ముఖ్యంగా మార్కెట్ల వద్ద కేంద్రీకృతమైనాయి. ఉదాహరణకు పంజాబ్‌లోని ధారివాల్, రాజస్థాన్‌లోని చురు, జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్.

బొగ్గు ఇనుపధాతువు, సున్నపురాయి వంటి ముడిసరుకుల లభ్యత ఇనుము-ఉక్కు కర్మాగారాల ఉనికిని నియంత్రిస్తుంది. భారీ సమీకృత ఇనుము- ఉక్కు కర్మాగారాలు ప్రధానంగా ప్రభుత్వరంగ

SAKSHI

సంస్థల రూపంలో ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికే పశ్చిమ బెంగాల్‌లోని బర్న్‌పూర్, జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్, కర్ణాటకలోని భద్రావతిలలో ఇనుము-ఉక్కు కర్మాగారాలు స్థాపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అధునిక సమీకృత ఇనుము-ఉక్కు కర్మాగారాలు స్థాపించారు. యూకే సాంకేతిక పరిజ్ఞానంతో దుర్గాపూర్ (పశ్చిమబెంగాల్), పశ్చిమ జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో రూర్కెలా(ఒరిస్సా), సోవియట్ రష్యా పరిజ్ఞానంతో బొకారో(జార్ఖండ్), భిలాయ్(ఛత్తీస్‌గఢ్)లలో భారీ ఒనుము -ఉక్కు కర్మాగారాలు నెలకొల్పారు. దాదాపుగా స్వదేశీ పరిజ్ఞానంతో ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్నంలో మరొక ఇనుము-ఉక్కు కర్మాగారం స్థాపించారు. తమిళనాడులోని సేలం ప్రత్యేక తరహాకి చెందిన అల్లాయి స్టీల్ కర్మాగారం స్థాపించారు. ఇటీవల ప్రైవేట్ రంగంలో రెండో ఉక్కుకర్మాగారాన్ని జిందాల్ కంపెనీ కర్ణాటకలోని తోరంగల్‌లో నెలకొల్పింది. గత దశాబ్దకాలంగా ప్రపంచ మార్కెట్‌లో పెరుగుతున్న ఉక్కు డిమాండ్, ఉక్కు ధరలను దృష్టిలో ఉంచుకొని భారతదేశంలో అపారంగా లభిస్తున్న నాణ్యమైన ఇనుప ధాతువు ఆధారంగా భారీ ఉక్కు కర్మాగారాల స్థాపనకు ప్రైవేట్ పెట్టుబడిదారులు ఉత్సాహం చూపుతున్నారు.

ముఖ్యంగా ఒడిషాలోని పారదీప్‌లో దక్షిణకొరియాకు చెందిన posco (పోహాంగ్ స్టీల్ కంపెనీ), జగత్‌సింగ్‌పూర్‌లో టాటా కంపెనీ (tisco) భారీ ఉక్కు కర్మాగారాల స్థాపనకు ముందుకొచ్చారు. బ్రిటన్‌కు చెందిన మిట్టల్ స్టీల్స్ సంస్థకూడా ఒడిషా, జార్ఖండ్‌లలో భారీ పెట్టుబడులు పెట్టడానికి యోచిస్తోంది. కాగితం కర్మాగారాలు ప్రధానంగా కలప లభించే అటవీ ప్రాంతాలకు సమీపంగా స్థాపించారు. ఉదాహరణకు హోషంగాబాద్ నేపానగర్ (మధ్యప్రదేశ్), టిటాగఢ్ (పశ్చిమబెంగాల్), దండేలి (కర్ణాటక), సిర్పూర్ కాగజ్‌నగర్ (ఆంధ్ర ప్రదేశ్).

ఎరువుల కర్మాగారాలు మార్కెట్లకు సమీపంలోనే కాకుండా బొగ్గు సహజవాయువు వంటి ముడిసరుకులు లభించే ప్రాంతాల వద్ద కూడా ఈ కర్మాగారాలు అభివృద్ధి చెందాయి. ఉదాహరణకు: పానిపట్ (హర్యానా), కాకినాడ, విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్), హజీరా(గుజరాత్).

## నమూనా ప్రశ్నలు

1. మాంచెస్టర్ ఆఫ్ జపాన్‌గా ఏనగరాన్ని పిలుస్తారు?
   ఎ) టోక్యో　బి) క్యోటో
   సి) ఒసాకా　డి) కావసాకి
2. మాంచెస్టర్ పారిశ్రామిక నగరానికి సేవ లందించే రేవు పట్టణం?
   ఎ) లివర్‌పూల్　బి) గ్రీనూక్
   సి) లీడ్స్　డి) గ్లాస్గో
3. బోయింగ్ విమానాల తయారీ కేంద్రం ఎక్కడ ఉంది?
   ఎ) న్యూయార్క్　బి) శాన్‌ఫ్రాన్సిస్కో
   సి) బోస్టన్　డి) సియాటిల్
4. జపాన్‌లోని ఏ ప్రాంతం పారిశ్రామికంగా విస్తృతంగా అభివృద్ధి చెందింది?
   ఎ) క్వాంటోమైదానం　బి) దక్షిణ హోకయిడో
   సి) క్యూషూ　డి) పైవేవీకావు
5. భారతదేశంలోని చోటానాగపూర్ పీఠభూమి ప్రాంతాన్ని ఐరోపాలోని ఏ ప్రాంతంతో పోలుస్తారు?
   ఎ) బొహేమియా　బి) లోరైన్
   సి) రుర్‌బేసిన్　డి) వాలోమియా
6. సాక్చి అని పిలిచే చిన్నగ్రామం క్రమంగా భారతదేశంలో ఏ పారిశ్రామిక పట్టణంగా అభివృద్ధి చెందింది?
   ఎ) ముంబై　బి) భద్రావతి
   సి) కోయంబత్తూరు　డి) జంషెడ్‌పూర్
7. జతపరచండి?
   A. సనంద్　1. పశ్చిమబెంగాల్
   B. నందిగ్రామ్　2. గుజరాత్
   C. సూరజ్‌పూర్　3. మహారాష్ట్ర
   D. హడప్సర్　4. ఉత్తరప్రదేశ్

| | A | B | C | D |
|---|---|---|---|---|
| ఎ) | 2 | 1 | 3 | 4 |
| బి) | 2 | 1 | 4 | 3 |
| సి) | 1 | 2 | 3 | 4 |
| డి) | 1 | 2 | 4 | 3 |

8. ఏ ప్రతిపాదిత ప్రత్యేక ఆర్థిక మండలి ప్రాంతం (SEZ) పర్యావరణ అంశాల రీత్యా వివాదస్పదమైంది?
   ఎ) కొల్హాపూర్　బి) ముంద్రా
   సి) కాకినాడ　డి) దుర్గాపూర్
9. సరైన జంటలను గుర్తించండి?
   1) రిస్రా–జనపనార　2) కపుర్తలా– రైలింజన్ల తయారీ
   3) బరేని– చమురుశుద్ధి
   ఎ) 1, 3　బి) 1, 2
   సి) 2, 3　డి) పైవన్నీ
10. మారుతీకార్ల తయారీ కర్మాగారం ఎక్కడుంది?
   ఎ) నోయిడా　బి) ముంబై
   సి) గుర్‌గావ్　డి) పుణే
11. దేశంలో సహకార రంగంలో మొదటి చెక్కర కార్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
   ఎ) కోటనందూరు　బి) సహ్రాన్‌పూర్
   సి) పుణే　డి) ఏటికొప్పాక
12. విశాఖ ఉక్కు కర్మాగారానికి ఇనుపధాతువు ఎక్కడ నుంచి సరఫరా అవుతుంది?
   ఎ) సింగ్‌భూమ్　బి) గరివిడి
   సి) గురమ్‌హసాని　డి) బైలడిల్లా
13. ఏ దేశ సాంకేతిక సహకారంతో రూర్కెలా ఉక్కు కర్మాగారాన్ని

నిర్మించారు?

ఎ) బ్రిటన్ బి) పశ్చిమ జర్మనీ

సి) సోవియట్ రష్యా డి) అమెరికా

14. దేశంలో న్యూస్ ప్రింట్ రకం కాగితం కర్మాగారాన్ని మొదట ఎక్కడ స్థాపించారు?

ఎ) నేపానగర్ బి) నాసిక్

సి) హోషంగాబాద్ డి) టిటాగఢ్

15. కింద ప్రభుత్వ రంగ సంస్థల్లో హైదరాబాద్‌లో లేనిది?

ఎ) BDL బి) BEML

సి) IDPL డి) HAL

16. రాష్ట్రంలో భారజలాన్ని తయారు చేసే కర్మాగారం ఎక్కడ ఉంది?

ఎ) కొత్తగూడెం బి) పాల్వంచ

సి) మణుగూరు డి) భద్రాచలం

17.కిందివాటిలో సరిగా జతపరచని అంశం ఏది?

ఎ) సింగ్రౌలి- బొగ్గు ఆధారిత విద్యుచ్ఛక్తి కేంద్రం

బి) అంతా - జల విద్యుచ్ఛక్తి కేంద్రం

సి) రిహాంద్- సహజ వాయువు ఆధారిత విద్యుచ్ఛక్తి కేంద్రం

డి) రాంచీ - బొగ్గు ఆధారిత విద్యుచ్ఛక్తి కేంద్రం

**సమాధానాలు**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | సి | 2 | ఎ | 3 | డి | 4 | ఎ |
| 5 | సి | 6 | డి | 7 | బి | 8 | బి |
| 9 | ఎ | 10 | సి | 11 | డి | 12 | డి |
| 13 | బి | 14 | ఎ | 15 | బి | 16 | సి |
| 17 | ఎ | | | | | | |

SAKSHI

# భారతదేశం.. పారిశ్రామిక మండలాలు

**ఏ దేశ ఆర్థికాభివృద్ధిలో అయినా పారిశ్రామిక మండలాలు కీలక పాత్ర పోషిస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలు ప్రగతి పథంలో దూసుకెళ్లటానికి వీటి తోడ్పాటు ఎంతో ఉంది. ఇటీవలి కాలంలో భారత్‌లాంటి అభివృద్ధి చెందుతోన్న దేశాలు సైతం పారిశ్రామిక మండలాల ఆవశ్యకతను గుర్తించాయి. ఒకరకంగా చెప్పాలంటే... స్వాతంత్ర్యానికి పూర్వమే నూలు వస్త్ర పరిశ్రమల స్థాపనతో మన దేశంలో పారిశ్రామిక మండలాలకు అంకురార్పణ జరిగింది.**

పారిశ్రామిక కార్యకలాపాలు పెద్దమొత్తంలో కేంద్రీకృతమైన భౌగోళిక ప్రాంతాన్నే పారిశ్రామిక మండలంగా వ్యవహరిస్తారు. పారిశ్రామిక ముడి సరుకులు, మార్కెట్లు, అవస్థాపనా సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో పారిశ్రామిక కార్యకలాపాలు కొన్ని ప్రాంతాల్లో కేంద్రీకృతమై పారిశ్రామిక మండలాలు ఏర్పడతాయి. ఐరోపా, ఉత్తర అమెరికా, జపాన్‌లలో పారిశ్రామిక మం డలాలు విశేషంగా అభివృద్ధి చెందాయి. ఉదాహరణకు యూఎస్ ఏలోని ఈశాన్య ప్రాంతం, మహా సరస్సుల ప్రాంతాల్లో విస్తారమైన పారిశ్రామిక మండలాలు రూపొందాయి. అదేవిధంగా అభివృద్ధి చెందుతోన్న చైనా, ఇండియా, బ్రెజిల్ దేశాల్లో కూడా ఇటీవల పారిశ్రామిక మండలాల అభివృద్ధిని గమనించవచ్చు.

ఒక భౌగోళిక ప్రాంతంలో ఉత్పత్తి అవుతున్న పారిశ్రామిక వస్తువుల విలువ, వసూలవుతున్న కార్పొరేట్ సుంకాల విలువ, వినియోగమవుతున్న విద్యుచ్ఛక్తి, పారిశ్రామిక ఉపాధి పరి మాణం మొదలైన సూచికల ఆధారంగా... పారిశ్రామిక మండ లాలను గుర్తించవచ్చు. భారతదేశంలో ఆరు మండలాలను ప్రధాన పారిశ్రామిక మండలాలుగా పేర్కొన్నారు. అవి:

- ముంబయి-పుణె మండలం
- హుగ్లీ బేసిన్ మండలం
- చోటా నాగపూర్ మండలం
- ఢిల్లీ-ఆగ్రా-మధుర మండలం
- అహ్మదాబాద్-వడోదర మండలం
- చెన్నై-మధురై-కోయంబత్తూరు మండలం

### ☞ ముంబయి-పుణె మండలం

వీటిలో చోటానాగపూర్ మినహా.. మిగిలినవన్నీ వ్యవసాయా ధారిత పరిశ్రమల మాతృకగా ఏర్పడినవే. చోటానాగపూర్ మండలం అభివృద్ధికి మాత్రం ఖనిజాధారిత పరిశ్రమలు మూలం. ఇందులో ముంబయి-పుణె, హుగ్లీ బేసిన్ మండలాలు స్వాతంత్ర్యానికి పూర్వమే అభివృద్ధి చెందాయి. మిగిలిన నాలుగు మండలాలు ప్రధానంగా స్వాతంత్ర్యానంతరం అభివృద్ధి చెందినవి. మహారాష్ట్రలో విస్తరించిన ముంబయి-పుణె మండలం మన దేశంలో అతిపెద్ద, అత్యాధునిక పారిశ్రామిక మండలం.

స్వాతంత్ర్యానికి పూర్వమే నూలు వస్త్ర పరిశ్రమ స్థాపనతో ఈ పారిశ్రామిక మండల అభివృద్ధికి అంకురార్పణ జరిగింది. ఇప్పటికీ నూలు వస్త్ర పరిశ్రమ ఈ మండలానికి వెన్నెముకగా ఉంది. అయితే స్వాతంత్ర్యానంతరం ఈ మండలంలో పారిశ్రామిక వైవిధ్యత సంభవించింది. ఆటోమొబైల్, చమురు శుద్ధి, కాగితం, ఇంజినీరింగ్, రసాయనాలు మొదలైన అనేక పరి శ్రమలు ఇక్కడ అభివృద్ధి చెందాయి. ముంబయి మెట్రోపాలిటన్ నగరం (బాంద్ర, కుర్ల, ఘట్‌కోపర్, కొలాబా, విక్రోలి) ఈ పారిశ్రామిక మండలానికి కేంద్రకం. కళ్యాణ్, పుణె, కొల్హాపూర్, ఉలాస్‌పూర్, థానే, నాగాథానే, ట్రాంబే మొదలైన పారిశ్రామిక పట్టణాలు ఈ మండలం కిందకు వస్తాయి.

ముంబయి రేవుపట్టణం, సహ్యాద్రి కొండల్లోని జల విద్యుచ్ఛక్తి సామర్థ్యం, పటిష్టమైన రోడ్డు/రైలు రవాణా వ్యవస్థ, పరిపుష్టి బ్యాంకింగ్ రంగం, స్థానిక పెట్టుబడి సామర్థ్యత, రాష్ట్ర ప్రభుత్వ ఉదారవాద విధానాలు...వంటివి ఈ పారిశ్రామిక మండల అభివృద్ధికి దోహదపడుతున్న అనుకూలాంశాలు. అలాగే విపరీతంగా పెరుగుతున్న భూమి ధరలు, కాలుష్యం ఈ పారిశ్రామిక మండల అభివృద్ధికి ప్రతిబంధకాలు.

### ☞ హుగ్లీ బేసిన్ మండలం

స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీషు వారి పెట్టుబడితో కలకత్తా నగర పరిసర ప్రాంతాల్లో హుగ్లీ బేసిన్ పారిశ్రామిక మండలం అభివృద్ధి ప్రారంభమైంది. కలకత్తా నదీరేవు పట్టణం. ఈ పారిశ్రామిక మండల అభివృద్ధి ప్రాథమిక దశలో కీలక పాత్ర పోషించింది. మొట్టమొదటగా జనపనార పరిశ్రమ అభివృద్ధితో ప్రారంభించి క్రమంగా.. ఆటోమొబైల్, భారీ యంత్ర పరిక రాలు, వినిమయ వస్తువులు, రసాయనాలు, కాగితం, పెట్రో రసాయన పరిశ్రమలు ఏర్పడ్డాయి. హౌరా, డమ్‌డమ్, సాల్ట్ లేక్ సిటీ, రిస్రా, ఆగర్‌పారా, సెరామ్‌పూర్, చందర్ నాగోర్, ఫోర్ట్‌గ్లాస్టర్, లీలూ, బడ్జ్ బడ్జ్ ఆసన్‌సోల్, హల్దియా మొదలైనవి హుగ్లీ బేసిన్‌లో ముఖ్య పారిశ్రామిక పట్టణాలు.

భారతదేశంలో మొదటి జనపనార కర్మాగారం రిస్రాలో స్థాపించారు. సమీపంలోని ఝరియా, రాణిగంజ్ బొగ్గు క్షేత్రాలు, జల రవాణా వ్యవస్థలు, అధిక జనసాంద్రతలు, కలకత్తా రేవుపట్టణం ఈ పారిశ్రామిక మండల అభివృద్ధికి దోహదపడ్డాయి. కలకత్తా రేవుపట్టణంలో పూడిక సమస్య, తీవ్రమైన పారిశ్రామిక వివాదాలు, అతివాద ట్రేడ్ యూనియన్ ధోరణులు ఈ పారిశ్రామిక మండల అభివృద్ధికి

SAKSHI

ఇటీవల ప్రధాన అడ్డంకులుగా మారాయి. దీంతో ఈ పారిశ్రామిక మండల అభివృద్ధి కుంటుపడింది.

## ☞ చోటానాగపూర్ మండలం

భారతదేశంలోని ఏకైక ఖనిజాధారిత పారిశ్రామిక మండలం ఇది. చోటానాగపూర్ పీఠభూమిలో విస్తారంగా పారిశ్రామిక ఖనిజ నిల్వలు కేంద్రీకృతమై ఉన్నాయి. దామోదర్ నదీలోయ లోని బొగ్గు క్షేత్రాలు (బొకారో, గిర్ధి, ఝరియా), హజారీబాగ్- సింగ్‌భమ్ ప్రాంతాల్లోని ఇనుము, బాక్సైటు, రాగి మొదలైన లోహ ఖనిజాలు ఈ ప్రాంతంలో పరిశ్రమలను ఆకర్షించాయి. గనుల తవ్వకం ఈ మండలంలో ఒక పెద్ద పరిశ్రమగా రూపొం దింది. భారత ప్రభుత్వం స్థాపించిన వివిధ భారీ ప్రభుత్వ రంగ కర్మాగారాలు ఈ పారిశ్రామిక మండల అభివృద్ధి లో ప్రధాన పాత్ర పోషించాయి. ఉదాహరణకు.. రాంచీలోని హెవీ ఇంజి నీరింగ్ కార్పొరేషన్ (HEC), సింద్రీలోని ఎరువుల కర్మాగారం (FCI), బరేనీలో చమురు శుద్ధి కర్మాగారాలు మొదలైనవి. ఇవేకాకుం డా సిమెంటు కర్మాగారాలు (చేబాసా), ఇనుము- ఉక్కు కర్మాగారాలు (బొకారో, జంషెడ్‌పూర్) ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందాయి. అయితే పటిష్టమైన రోడ్డు, రైలు రవాణా వ్యవస్థలు లేకపోవటం ఈ మండలం అభివృద్ధికి ఒక ప్రధాన సమస్య. ఈ పారిశ్రామిక మండలం లోని భారీ ప్రభుత్వ రంగ సంస్థలకు అనుసంధానాలు (Forward and Backward Linkages) లేకపోవటం వల్ల స్థానిక పారిశ్రా మిక పట్టణాలు సమగ్ర ప్రాంతీయాభివృద్ధికి ఉపకరించటంలో విఫల మయ్యాయి. పారిశ్రామికాభివృద్ధి స్థానికులకు ఉపాధి చూపించలేక పోయింది.

## ☞ ఢిల్లీ-ఆగ్రా-మధుర మండలం

ఢిల్లీ మెట్రోపాలిటన్ నగరం కేంద్రకంగా పారిశ్రామికాభివృద్ధి 1970వ దశకం నుంచి ప్రారంభమైనట్లుగా చెప్పవచ్చు. ప్రధాన రైలు మార్గాలు, జాతీయ రహదారులు ఢిల్లీ నగరంలో అభిసరణం చెందటం, విస్తారమైన స్థానిక మార్కెట్, సమీపంలో సారవంతమైన వ్యవసాయ ప్రాంతం ఈ మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. వ్యవసాయాధార పరిశ్రమలైన చక్కెర, నూలు వస్త్రాల తయారీతో ప్రారంభమై.. క్రమంగా పారిశ్రామిక వైవిధ్యత ఏర్పడింది. ఢిల్లీ మెట్రోపాలిటన్ నగరంలో కాల్కా, షాదారా, నోయిడా, గుర్‌గావ్ ప్రాంతాల్లో ఆటోమొబైల్, ఇంజినీరింగ్, వినిమయ వస్తువుల తయారీ కేంద్రీకృతమై ఉంది. ఆగ్రా, మధుర, ఘజియాబాద్, యమునానగర్ మొదలైనవి ఇతర పారిశ్రామిక కేంద్రాలు.

## ☞ అహ్మదాబాద్-వడోదర మండలం

గుజరాత్‌లోని అహ్మదాబాద్-వడోదర మండలంలో పారిశ్రామి కాభి వృద్ధి 1970వ దశకం నుంచి శరవేగంతో సాగింది. అహ్మదా బాద్, వడోదర, సూరత్, రాజ్‌కోట్, జామ్‌నగర్, వల్సాస్, ఆనంద్, భారోచ్ ఈ ప్రాంతంలోని పారిశ్రామిక పట్టణాలు. నూలు వస్త్రాలు, చమురు శుద్ధి, పెట్రో రసాయనాలు, ఇంజినీరింగ్, సిమెంట్ మొదలైన పరిశ్ర మలు ఇక్కడ ఉన్నాయి. 'వడోదర'ను భారతదేశ పెట్రో రసాయనాల రాజధానిగా అభివర్ణిస్తారు. కంబత్ సింధు శాఖలో బయల్పడిన చమురు, సహజ వాయువు నిక్షేపాలు, సారవంతమైన కథియావాడ్ వ్యవసాయ ప్రాంతం, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఈ పారిశ్రామిక మండల అభివృద్ధికి దోహదపడ్డాయి.

## ☞ చెన్నై-మధురై-కోయంబత్తూరు మండలం

దక్షిణ భారతదేశంలోని తమిళనాడులో పారిశ్రామికాభివృద్ధి మొదట చెన్నై పరిసర ప్రాంతాల్లో ప్రారంభమైంది. దీనికి చెన్నై రేవుపట్టణ సౌకర్యం ఎంతగానో ఉపయోగపడింది. మెట్టూరు, శివ సముద్రాల్లో జల విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యాల అభివృద్ధి, నైపుణ్యం గల శ్రామి కుల లభ్యత ఈ మండలానికి అనుకూలించే అంశాలు. కోయంబత్తూ రులో నూలు వస్త్ర పరిశ్రమలు విశేషంగా కేంద్రీకృతమవటంతో ఈ నగరం 'దక్షిణ భారత మాంచెస్టర్'గా అవతరించింది. ఇక్కడ ఇంజినీ రింగ్, సిమెంటు పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాయి. మధురై, ఇరోడ్, తిరుప్పూర్, సేలం మొదలైనవి ఇతర పారిశ్రామిక పట్టణాలు.

SAKSHI

భారతదేశంలో ఆధునిక పారిశ్రామికాభివృద్ధికి అంకురార్పణ బ్రిటీష్ పాలనలో జరిగిందని చెప్ప వచ్చు. అయితే పటిష్టమైన పారిశ్రామికాభివృద్ధి మాత్రం స్వాతంత్ర్యానంతరం ప్రణాళిక యుగంలో జరిగింది. వ్యవసాయాధారిత పరిశ్ర మలతో ప్రారంభమై క్రమంగా ఖనిజాధారిత, ఆధునిక ఇంజినీరింగ్ పరిశ్రమలకు విస్తరించింది. 1948, 1956లలో ప్రవేశ పెట్టిన పారిశ్రామిక విధానం, 1990 లో వచ్చిన నూతన పారిశ్రామిక విధానం దేశ పారిశ్రామికా భివృద్ధిని వేగవంతం చేసింది.

స్థూల ముడిసరుకు ఆధారిత పరిశ్రమలను సాధారణంగా ముడి సరుకులు లభ్యమయ్యే ప్రాంతాల్లో, వినిమయ కేంద్రాల వద్ద స్థాపిస్తారు. దీనివల్ల రవాణా వ్యయం తగ్గుతుంది. నూతన ఆర్థిక విధానంలో భాగంగా ప్రవేశ పెట్టిన ప్రత్యేక ఆర్థిక మండళ్ల విధానం వచ్చే దశాబ్దంలో దేశ పారిశ్రామికాభివృద్ధిని విశేషంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. పోటీ పరీక్షల్లో పరిశ్రమలకు సంబంధించి సాధారణంగా కింది అంశాల నుంచి ప్రశ్నలు అడగొచ్చు.

- వివిధ పరిశ్రమలు–ఉనికి–విస్తరణ
- పరిశ్రమల సమస్యలు
- పారిశ్రామిక విధానం
- ప్రముఖ ప్రభుత్వరంగ సంస్థలు– కేంద్రాలు

## నమూనా ప్రశ్నలు:

1) కిందివాటిలో వ్యవసాయాధారిత పరిశ్రమకానిది?
ఎ) జనపనార బి) చెరకు
సి) నూలు వస్త్రాలు డి) ఉన్ని వస్త్రాలు

2) చక్కెర పరిశ్రమలు సాధారణంగా ఏ ప్రాంతాల్లో కేంద్రీకృతమవుతాయి?
ఎ) పట్టణాలు, నగరాలు
బి) చెరకుపండించే ప్రాంతాలు
సి) సాగునీటి లభ్యత ఉన్న ప్రాంతాలు
డి) పైవేవీకావు

3) ఉన్ని వస్త్ర తయారీ కర్మాగారాలు ప్రధానంగా ఏ ప్రాంతాల్లో ఏర్పాటవుతాయి?
ఎ) ముడి ఉన్ని ఉత్పత్తి ప్రాంతాలు
బి) మెట్రోపాలిటిన్ నగరాలు
సి) రేవు పట్టణాలు
డి) వినిమయ కేంద్రాలు

4) మిథాపూర్ ఏ పరిశ్రమకు ప్రసిద్ధి?
ఎ) సాధారణ ఉప్పు తయారీ బి) ఆటోమొబైల్స్
సి) చక్కెర డి) సిమెంట్

5) కృష్ణా నది ఒడ్డున ఉన్న కృష్ణా-గుంటూరు-నల్గొండ జిల్లాల్లో ఏ పరిశ్రమ కేంద్రీకృతమైంది?
ఎ) చక్కెర బి) నూలు వస్త్ర తయారీ
సి) సిమెంట్ డి) కుటీర పరిశ్రమలు

6) అస్సాంలో 'నేగావ్' ఏ పరిశ్రమకు ప్రసిద్ధి?
ఎ) కాగితం తయారీ బి) నూనెశుద్ధి
సి) కుటీరపరిశ్రమలు డి) గనుల తవ్వకం

7) పశ్చిమబెంగాల్‌లో వివాదాస్పద 'నందిగ్రామ్ ప్రత్యేక ఆర్థిక మండలి' ఏ రంగానికి సంబంధించింది?
ఎ) ఆటోమొబైల్ బి) ఉక్కు
సి) రసాయన డి) సాఫ్ట్‌వేర్

8) దేశంలో ఏ నగరాన్ని పెట్రోరసాయనాల కేంద్రంగా అభివర్ధిస్తారు?
ఎ) హాల్దియా బి) అహ్మదాబాద్
సి)వడోదర డి) మధుర

9) 'మాంచెస్టర్ ఆఫ్ ఇండియా' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
ఎ)ముంబై బి) అహ్మదాబాద్
సి) సూరత్ డి) వడోదర

10) దక్షిణ భారతదేశ మాంచెస్టర్‌గా ఏ నగరాన్ని అభివర్ణిస్తారు?
ఎ) చెన్నై బి) చీరాల
సి) కోయంబత్తూరు డి) మదురై

11) దేశంలో జనపనార పరిశ్రమ ఏ ప్రాంతంలో కేంద్రీకృతమైంది?
ఎ) చోటానాగపూర్ పీఠభూమి
బి) హుగ్లీ నదీ హరివాణం
సి) బ్రహ్మపుత్ర నదీ హరివాణం
డి) కావేరి నదీ హరివాణం

12) పశ్చిమబెంగాల్‌లోని 'నానో' ప్లాంట్ ఎక్కడికి తరలించారు?
ఎ) సూరజ్‌పూర్ బి) అహ్మదాబాద్
సి) సనంద్ డి) వడోదర

13) కిందివాటిలో సరిగా జతపరచని అంశం ఏది?
ఎ) మోడీనగర్ – నూలు వస్త్రపరిశ్రమ
బి) ఇరుంగటుకొట్టయి – ఆటోమొబైల్
సి) కట్ని – సిమెంట్
డి) సాత్నా – కాగితం

14) దేశంలో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) టిటాగఢ్ బి) రిస్రా
సి) నైని డి) నైహతి

15) కింది వాటిలో ఎక్కడ సమగ్ర భారీ ఉక్కు కర్మాగారం లేదు?
ఎ) బొకారో బి) భిలాయ్
సి) సేలం డి) విశాఖపట్నం

16) కింది వాటిలో **BHEL** కర్మాగారం లేని నగరం?
ఎ)హైదరాబాద్ బి) భోపాల్
సి) తిరుచురాపల్లి డి) రాంచీ

17) తీర ప్రాంత పర్యావరణాన్ని ఏ ప్రత్యేక ఆర్థిక మండలిని దెబ్బతీస్తుందని పర్యావరణవేత్తల అభిప్రాయం?
ఎ) శ్రీ పెరంబుదూర్ బి) నవీముంబై
సి) కాకినాడ డి) ముంద్రా

18) ఆంధ్రప్రదేశ్‌లో అపాచీ కంపెనీ ప్రత్యేక ఆర్థిక మండలి ఎక్కడ

SAKSHI

ప్రారంభించింది?

ఎ) నెల్లూరు  బి) తడ
సి) కావలి  డి) రాజమండ్రి

19) రాష్ట్రంలో NTPC సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ఎక్కడ ఉంది?

ఎ) విజయవాడ  బి) కొత్తగూడెం
సి) ముద్దనూరు  డి) రామగుండం

20) దేశంలో మొదటి ఉన్ని వస్త్రాల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?

ఎ) ధారివాల్  బి) లోనావాలా
సి) శ్రీనగర్  డి) లూథియానా

21) చోటానాగాపూర్ పీఠభూమి ఏ పరిశ్రమకు ప్రసిద్ధి?

ఎ) వ్యవసాయాధారిత  బి) ఖనిజాధారిత
సి) అటవీ ఆధారిత  డి) రసాయన సంబంధ

22) హుగ్లీ బేసిన్‌లో జనపనార పరిశ్రమ కేంద్రీకృతమవటానికి దోహదం చేసిన అంశం?

1) సమీపంలోని రాణిగంజ్ బొగ్గు గనులు
2) కోల్‌కతా రేవు పట్టణం
3) హుగ్లీ నది ద్వారా నౌకాయానం
4) ప్రాథమిక దశలో బ్రిటీష్ ప్రభుత్వ పెట్టుబడి

ఎ) 1,2  బి)1,2,3  సి) 2,3  డి) పైవన్నీ

23) ఉత్తరప్రదేశ్‌లోని గంగ-యమున డోబ్ ప్రాంతంలో ఏ పరిశ్రమ అభివృద్ధి చెందింది?

ఎ) చక్కెర  బి) నూలు వస్త్ర
సి) కాగితం  డి) పైవన్నీ

24) రాష్ట్రంలో కింద సూచించిన ఏ ప్రాంతంలో కాగితం పరిశ్రమ లేదు?

ఎ) భద్రాచలం  బి) రాజమండ్రి
సి) సిర్పూర్  డి) చిలంకూర్

25) దక్షిణ భారతదేశంలో నూలు వస్త్ర పరిశ్రమ ఏ విభాగంలో అభివృద్ధి చెందింది?

ఎ) జిన్నింగ్  బి) స్పిన్నింగ్
సి) వీవింగ్  డి) రెడీమేడ్

26) సిమెంట్ కర్మాగారాల ఉనికిని ప్రభావితం చేసే ముఖ్య అంశం?

ఎ) బొగ్గులభ్యత  బి) సున్నపురాయి లభ్యత
సి) విద్యుత్ లభ్యత  డి) మార్కెటింగ్ సౌకర్యం

27) దేశంలో మొదటి సిమెంట్ కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?

ఎ) పోర్‌బందర్  బి) కట్నీ
సి) మద్రాసు  డి) సాత్నా

28) రాష్ట్రంలో ఏ ప్రదేశంలో సహజవాయువు ఆధారిత విద్యుత్ కేంద్రం ఉంది?

ఎ) జేగురుపాడు  బి) విశాఖపట్నం
సి) కాకినాడ  డి) విజయవాడ

29) దేశంలో మొదటి సారిగా విదేశీ పెట్టుబడితో ప్రైవేటు రంగంలో స్థాపించిన 'ఎన్రాన్ విద్యుచ్ఛక్తి కేంద్రం' ఎక్కడ ఉంది?

ఎ) థానే  బి) పుణే
సి) ధాబోల్  డి)అకోలా

30) తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ మరమగ్గాలు కేంద్రీకృతమైన పట్టణం?

ఎ) గద్వాల్  బి) సిరిసిల్ల
సి) పోచంపల్లి  డి) మహబూబాబాద్

31) దేశంలో సహకార రంగంలో మొదటి చెక్కర కార్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?

ఎ) కోటనందూరు  బి) సహ్రాన్‌పూర్
సి) పుణే  డి) ఏటికొప్పాక

32) విశాఖ ఉక్కు కర్మాగారానికి ఇనుపధాతువు ఎక్కడ నుంచి సరఫరా అవుతుంది?

ఎ) సింగ్‌భూమ్  బి) గరివిడి
సి) గురమ్‌హసాని  డి) బైలడిల్లా

33) ఏ దేశ సాంకేతిక సహకారంతో రూర్కెలా ఉక్కు కర్మాగారాన్ని నిర్మించారు?

ఎ) బ్రిటన్  బి) పశ్చిమ జర్మనీ
సి) సోవియట్ రష్యా  డి) అమెరికా

34) దేశంలో న్యూస్ ప్రింట్ రకం కాగితం కర్మాగారాన్ని మొదట ఎక్కడ స్థాపించారు?

ఎ) నేపానగర్  బి) నాసిక్
సి) హోషంగాబాద్  డి) టిటాగఢ్

35) కింద ప్రభుత్వ రంగ సంస్థల్లో హైదరాబాద్‌లో లేనిది?

ఎ) BDL  బి) BEML
సి) IDPL  డి) HAL

36) రాష్ట్రంలో భారజలాన్ని తయారు చేసే కర్మాగారం ఎక్కడ ఉంది?

ఎ) కొత్తగూడెం  బి) పాల్వంచ
సి) మణుగూరు  డి) భద్రాచలం

37) కిందివాటిలో సరిగా జతపరచని అంశం ఏది?

ఎ) సింగ్రౌలి – బొగ్గు ఆధారిత విద్యుచ్ఛక్తి కేంద్రం
బి) అంతా – జల విద్యుచ్ఛక్తి కేంద్రం
సి) రిహాంద్ – సహజ వాయువు ఆధారిత విద్యుచ్ఛక్తి కేంద్రం
డి)రాంచీ – బొగ్గు ఆధారిత విద్యుచ్ఛక్తి కేంద్రం

38) దేశంలో ముడి వజ్రాలను సానబెట్టె పరిశ్రమ ఎక్కడ అభివృద్ధి చెందింది?

ఎ) పన్నా
బి) సూరత్
సి) వడోదర
డి) అహ్మదాబాద్

**సమాధానాలు**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | డి | 2 | బి | 3 | డి | 4 | ఎ |
| 5 | సి | 6 | ఎ | 7 | సి | 8 | సి |
| 9 | ఎ | 10 | సి | 11 | బి | 12 | సి |
| 13 | డి | 14 | బి | 15 | సి | 16 | డి |
| 17 | డి | 18 | బి | 19 | డి | 20 | ఎ |
| 21 | బి | 22 | డి | 23 | ఎ | 24 | డి |
| 25 | బి | 26 | బి | 27 | సి | 28 | ఎ |
| 29 | సి | 30 | బి | 31 | డి | 32 | డి |
| 33 | బి | 34 | ఎ | 35 | బి | 36 | సి |
| 37 | ఎ | 38 | బి | | | | |

SAKSHI

# పేదరికం

- కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితి ఉండే పేదరికం? **- నిరపేక్ష**
- 2009-10లో రాష్ట్రంలో గ్రామీణ పేదరికం? **- 22.8 శాతం**
- 2009-10లో రాష్ట్రంలో పట్టణ పేదరికం? **- 17.7 శాతం**
- 2009-10 లో రాష్ట్రంలో మొత్తం పేదరికం? **- 21.1 శాతం**
- రాజీవ్ యువకిరణాల కింద ఇప్పటివరకు ఎంత మందికి ఉద్యోగాలు కల్పించారు? **- 2.75 లక్షలు**
- పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రాధాన్యం ఇచ్చిన ప్రణాళిక? **- 6**
- గ్రామీణ ప్రాంతాల్లో నెలసరి ఆదాయం ఎంతకంటే తక్కువ ఉన్న వారిని పేదవారిగా ప్రకటిస్తారు? **- 328 రూపాయలు**
- బాల కార్మికుల నిర్మూలన పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు? **- 1994**
- దారిద్ర్య రేఖను ఏ ప్రమాణాల ఆధారంగా నిర్వచించారు? **- పౌష్టికాహారం ఆధారంగా**
- ప్రణాళిక సంఘం అంచనా ప్రకారం 2011- 12లో పేదరిక జనాభా? **-21.9 శాతం**
- ప్రణాళిక సంఘం అంచనా ప్రకారం 2011- 12 లో గ్రామీణ పేదరిక జనాభా? **-25.7 శాతం**
- ప్రణాళిక సంఘం అంచనా ప్రకారం 2011- 12లో పట్టణ పేదరిక జనాభా? **-13.7 శాతం**
- దేశంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి శాతం? **-24.4 శాతం**
- నిరుద్యోగం అంటే? **- సామర్థ్యం ఉండికూడా అందుకు తగ్గ పని లభించని స్థితి**
- లింగ వివక్షతకు గురైన మహిళలు, వితంతువులకు బతుకుతెరువు కల్పించే పథకం? **- జెండర్**
- ఇందిరా క్రాంతి పథాన్ని అమలు జరిపే సొసైటీ? **- సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్)**
- గరీబీ హటావో అనే నినాదాన్ని ఎవరు ఇచ్చారు? **- ఇందిరా గాంధీ**
- గ్రామీణ పేదరికం నిర్ణయించడానికి పరిగణించే కనీస పోషక విలువ స్థాయి? **- 2400 కేలరీలు**
- పట్టణ పేదరికం నిర్ణయించడానికి పరిగణించే కనీస పోషక విలువ స్థాయి? **- 2100 కేలరీలు**
- దేశంలో అత్యధిక మురికివాడలు గల రాష్ట్రం? **- ఆంధ్రప్రదేశ్**

www.sakshieducation.com

## నీతి అయోగ్

- 2015 ,Jan 1. న ప్రణాళిక సంఘం స్థానంలో 'నీతి అయోగ్' పేరుతో కొత్త వ్యవస్థను ప్రధాన మంత్రి మోడి ప్రకటించారు.
- NITI అనగా National Inistitute for Transforming India.
- 2014, Aug 3 వ తేదిన కేంద్రమంత్రి మండలి తీర్మానం ద్వారా అవతరించింది.
- 2014, Aug లో ప్రణాళిక సంఘం రద్దుకు కేంద్ర క్యాబినెట్ సిఫారసు చేసింది.
- నీతి అయోగ్‌కు అధ్యక్షుడు –ప్రధానమంత్రి (ఎక్స్ అఫిషియో ఛైర్మన్(Ex. Efficio))
- ఉపాధ్యక్షుడు / వైస్ ఛైర్మన్ – అరవింద్‌పనగారియా
- ఇద్దరు శాశ్వత సభ్యులు (Full Time Member)

  1) బిబెక్ ధెబ్రాయ్

  2) V.K. సారస్వత్
- 4గురు కేంద్రమంత్రులు/(Ex-Efficio Members)

  1) రాజ్ నాథ్ సింగ్ (Home శాఖ)

  2) అరురోజైట్లి ( ఆర్థిక శాఖ)

  3) సురేష్ ప్రభు(Railway మంత్రి)

  4) రాధా మోహన్ సింగ్ ( వ్యవసాయ మంత్రి)
- నీతి అయోగ్‌కు C.E.O –సిందూ శ్రీకుల్లార్

  **ప్రత్యేక ఆహ్వానితులు**

  1) నీతిన్ గడ్కారీ

  2) తవార్‌చంద్ గెహ్లాట్ (ధావర్ చందర్‌గెహ్లాట్'

  3) స్మృతి జుబిన్ ఇరాని
- నీతి అయోగ్ మొదటి సమావేశం –Feb.6-2015.
- నీతి అయోగ్ పాలక మండలి సమావేశంFeb.8,2015 (గవర్నింగ్ కౌన్సిల్).

**Note:** పాలక మండలి సమావేశంనకు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్‌లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రుల బృంధాన్ని Team India గా పేర్కొన్నారు.

- పనగారియా తాజాపుస్తకం ఇండియా ద ఎమర్జింగ్ జాయింట్ 2008. ఆక్స్‌ఫర్డ్‌యూనివర్సిటి విడుదల చేసింది.
- నీతి అయోగ్ కార్యాలయం: **న్యూఢిల్లీ.**
- **నీతి అయోగ్ నినాదం:** సబ్‌కా సాత్ – సబ్‌కా వికాస్ (అందరితో కలిసి–అందరికి వికాసం).

www.Govtstatus.com

RAMAKRISHNA

# రాష్ట్రంలో ఉపాధి.. వ్యవసాయరంగం తోడ్పాటు

రాష్ట్రంలో వ్యవసాయరంగం 60 శాతానికి పైగా జనాభాకు ఉపాధిని కల్పిస్తోంది. వ్యవసాయ రంగ అభివృద్ధి రేటు పెంచడానికి 2001 నుంచి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే జల

పట్టిక: 1

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగ పనివారు (లక్షల్లో)

| సంవత్సరం | వ్యవసాయ రైతులు | వ్యవసాయ కూలీలు | మొత్తం |
|---|---|---|---|
| 1961 | 74.87 | 53.36 | 128.23 |
| 1971 | 57.95 | 68.28 | 126.23 |
| 1981 | 74.08 | 83.25 | 157.33 |
| 1991 | 78.91 | 116.25 | 195.16 |
| 2001 | 78.60 | 138.32 | 216.92 |

మూలం: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక గణాంక శాఖ, హైదరాబాద్

యజ్ఞం, నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారా చర్యలు ప్రారంభించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (CMIE) ఇటీవల ప్రకటించిన సమాచారం ప్రకారం రాష్ట్ర జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 2008 నాటికి 24 శాతంగా ఉంది. భారతదేశ ధాన్యాగారంగా ప్రసిద్ధిగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో చెరుకు, నూనెగింజలు, బీన్స్, పప్పుధాన్యాల్లో అధిక ఉత్పత్తులు సాధిస్తూ జనాభాలో 60 శాతానికి పైగా ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయరంగానికి అనుబంధంగా ఉన్న డెయిరీ, పౌల్ట్రీ (Poultry), మత్స్య పరిశ్రమలు, ఉద్యానవన /అటవీ ఉత్పత్తులు, సెరికల్చర్ మొదలైనవి కూడా మన రాష్ట్ర ప్రజలకు ఆదాయాన్ని, ఉద్యోగితను కల్పిస్తున్నాయి. వ్యవసాయ రంగం బాహ్యంగా, అంతర్గతంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. టెక్నాలజీలో వస్తున్న భారీ మార్పులు, వ్యవసాయ ఉత్పత్తి కారకాల ధరలు పెరగడం, వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తగ్గడం లాంటి కారణాల వల్ల వ్యవసాయ ఉత్పత్తుల్లో తగ్గుముఖం చోటుచేసుకుంది.

వ్యవసాయరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రణాళికలు చేపట్టినప్పటికీ ఈ రంగం ద్వారా రాష్ట్ర ఆదాయానికి, ప్రజల ఉపాధికి లభించిన తోడ్పాటు సంతృప్తికరంగా లేదు. వ్యవసాయరంగం మీద ఆధారపడి జీవనోపాధి పొందే గ్రామీణుల తలసరి ఆదాయంలో కూడా తగ్గుదల కనిపిస్తోంది. తత్ఫలితంగా గ్రామీణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాల ద్వారా అధిక దిగుబడులు సాధించడానికి గ్రామీణ ప్రజల ఉపాధి – ఆదాయాలను పెంచడానికి కృషి చేయాలి.

### వ్యవసాయ రంగం ద్వారా జీవనోపాధి:

పట్టిక 1 లో పేర్కొన్న విధంగా కేవలం వ్యవసాయం మీద ఆధారపడిన వారు రాష్ట్రంలో 1961లో 128.23 లక్షలుండగా, 2001 నాటికి సుమారు 217 లక్షలకు పెరిగారు. 1961 మొత్తం జనాభాలో 35.6 శాతం ఉండగా, 2001 జనాభా లెక్కల ప్రకారం 28.5 శాతానికి పడిపోయింది. 1961–71ల మధ్య వ్యవసాయదారుల సంఖ్య 74.9 లక్షల నుంచి 58 లక్షలకు తగ్గింది. భూమి లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన భూసంస్కరణలు, ఇతర సంక్షేమ కార్యక్రమాల ఫలితంగా చిన్న భూకమతాలు పెరిగి వ్యవసాయదారుల సంఖ్య 2001 నాటికి 78.6 లక్షలకు పెరిగింది. జనాభా పెరుగుదల, పరిశ్రమల రంగంలో తక్కువ ఉద్యోగిత కారణాల వల్ల వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ కూలీల సంఖ్య 1961–2001ల మధ్య 80 శాతానికి పైగా పెరిగింది. మొత్తం దేశంలో పని చేసే వారిలో వ్యవసాయ కూలీల సంఖ్య 62 శాతం పైగా ఉంది.

### రాష్ట్ర స్థూల ఉత్పత్తికి, ఆదాయానికి వ్యవసాయ రంగం తోడ్పాటు:

రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 1999 – 2000లో వ్యవసాయరంగం వాటా రూ.40,718 కోట్లు ఉండగా, 2007–08 నాటికి (నిలకడ ధరల్లో) వ్యవసాయ రంగానికి రూ.64,817 కోట్లు లభించింది. (పట్టిక – 2)

శాతంపరంగా చూస్తే మొత్తం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 1999–2000లో 31.5 శాతం నుంచి 2007–08 నాటికి 28.2కు తగ్గింది.

పట్టిక: 2

వ్యవసాయ రంగం నుంచి రాష్ట్ర స్థూల ఉత్పత్తికి అందుతున్న వాటా (నిలకడ ధరల్లో) (రూ. కోట్లలో)

| క్రమ సంఖ్య | అంశం | 1999–2000 | 2006–07 | 2007–08 |
|---|---|---|---|---|
| 1.1 A | అగ్రికల్చర్ – ఫారెస్ట్ | 24296 | 30573 | 33655 |
| 1.1B | పశువుల పెంపకం | 8234 | 14576 | 15526 |
| 1.2 | అడవుల ఉత్పత్తులు | 1408 | 1474 | 1506 |
| 1.3 | షిప్పింగ్ | 3189 | 4854 | 5106 |
| | మొత్తం | 40718 | 59053 | 64817 |

మూలం: ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ సర్వే 2007–08

పట్టిక: 3

ప్రస్తుత ధరల్లో వ్యవసాయరంగం నుంచి రాష్ట్రానికి అందిన ఆదాయం (రూ॥లు కోట్లలో)

| సంవత్సరం | వ్యవసాయ రంగం నుంచి వచ్చిన ఆదాయం | మొత్తం రాష్ట్ర స్థూల ఆదాయంలో వ్యవసాయ ఆదాయ శాతం |
|---|---|---|
| 1960–61 | 658 | 48 |
| 1980–81 | 3713 | 40 |
| 2003–04 | 51245 | 27 |
| 2007–08 | 77546 | 25 |

మూలం: ఆర్థిక గణాంక శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

**పట్టిక: 4**

**వ్యవసాయ రంగంలో ఉపాధి (2001 జనాభా లెక్కల ప్రకారం)**

| క్రమ సంఖ్య | జిల్లాలు | వ్యవసాయ రంగంలో పని చేస్తున్న మొత్తం గ్రామికులు (%) |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 68.54 |
| 2. | విజయనగరం | 68.41 |
| 3. | విశాఖపట్నం | 53.37 |
| 4. | తూర్పుగోదావరి | 62.10 |
| 5. | పశ్చిమ గోదావరి | 69.16 |
| 6. | కృష్ణా | 59.01 |
| 7. | గుంటూరు | 66.81 |
| 8. | ప్రకాశం | 68.39 |
| 9. | నెల్లూరు | 62.33 |
| 10. | చిత్తూరు | 66.06 |
| 11. | కడప | 63.32 |
| 12. | అనంతపురం | 67.52 |
| 13. | కర్నూలు | 68.16 |
| 14. | మహబూబ్‌నగర్ | 73.18 |
| 15. | రంగారెడ్డి | 40.48 |
| 16. | హైదరాబాద్ | 1.66 |
| 17. | మెదక్ | 67.70 |
| 18. | నిజామాబాద్ | 56.97 |
| 19. | అదిలాబాద్ | 60.96 |
| 20. | కరీంనగర్ | 58.66 |
| 21. | వరంగల్ | 68.07 |
| 22. | ఖమ్మం | 72.10 |
| 23. | నల్గొండ | 67.58 |
| | **ఆంధ్రప్రదేశ్** | **62.16** |

మూలం: ఆర్థిక గణాంకశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

రంగాలవారీగా చూస్తే వ్యవసాయ రంగం నుంచి 1960-61 (ప్రస్తుత ధరల్లో) రాష్ట్రానికి లభించిన ఆదాయం రూ.658 కోట్లు ఉండగా, 2007-08 నాటికి రూ.77546 కోట్లకు చేరింది. అయితే శాతం పరంగా చూస్తే రాష్ట్ర స్థూల ఆదాయంలో 1960-61లో 48 శాతం వ్యవసాయం నుంచే లభించింది. కాని అది 2007-08 నాటికి 25 శాతానికి క్షీణించింది.

మన రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు అత్యధికంగా ఉన్న మొదటి మూడు స్థానాల్లో ర్యాంకుల వారీగా మహబూబ్‌నగర్, ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉన్నాయి. (పట్టిక : 4)

వ్యవసాయరంగం ద్వారా సంతృప్తికరమైన ఆదాయం, ఉపాధి సాధిస్తేనే గ్రామీణ భారతం ఆర్థికంగా బలోపేతం అవుతుంది. దీని కోసం కనీసం వ్యవసాయ రంగంలో 6 శాతం వార్షిక అభివృద్ధి రేటును సాధించాలి అని యం.ఎస్. స్వామినాధన్ పేర్కొన్నారు.

### మాదిరి ప్రశ్నలు

1. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా?
(APPSC 2008)
ఎ) వ్యవసాయ రంగం బి) అప్రధాన రంగం
సి) సేవల రంగం డి) ఎగుమతులకు అనుకూలంగా ఉండే

2. 2001 జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ మొత్తంలో ప్రధానంగా పనిచేసే వారిలో వ్యవసాయ కూలీల వాటా సుమారు ఎంత శాతం?
ఎ) 25 బి) 33 సి) 62 డి) 50

3. 2001 నాటికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం మీద ఎన్ని లక్షలమంది ఆధారపడ్డారు?
ఎ) 217 బి) 128 సి) 100 డి) 110

4. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికులు అత్యధి కంగా ఉన్న జిల్లా?
ఎ) ఖమ్మం బి) మహబూబ్‌నగర్
సి) పశ్చిమ గోదావరి డి) వైజాగ్

5. వ్యవసాయ రంగం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థూల ఉత్పత్తికి అందుతున్న వాటా విలువ 2007-08 నాటికి (నిలకడ ధరల్లో) ఎన్ని కోట్లు?
ఎ) రూ. 64,817 బి) రూ. 59,000
సి) రూ. 40,718 డి) రూ. 32,006

## సమాధానాలు

1-ఎ 2-సి 3-సి 4-ఎ 5-బి

# భారత ఆర్థిక వ్యవస్థ - ప్రధాన రంగాలు

ఒక దేశ ఆర్థికవ్యవస్థ అభివృద్ధి ఆ దేశంలో వివిధ రంగాల నుంచి తయారయ్యే ఉత్పత్తుల విలువపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాల్లో వచ్చే నిర్మాణాత్మక మార్పులను ఆ దేశ ఉత్పత్తుల్లో (స్థూల దేశీయోత్పత్తులు లేదా జీడీపీ) గమనించవచ్చు. ఉత్పత్తులు ప్రసాదించే రంగాలు ప్రధానంగా మూడు.

### ప్రాథమిక రంగం

ప్రకృతి ప్రభావం అధికంగా ఉండే ఉత్పత్తి కార్యకలాపాలు ఈ రంగానికి సంబంధించినవి. వీటిలో ముఖ్యమైనవి వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు. గనులు, తవ్వకాలను ప్రాథమిక రంగంలో లెక్కిస్తారు. అడవులు, పశుసంపద, కోళ్లు, చేపలు, పందులు, పాడి పరిశ్రమలు వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందినవి. ప్రాథమిక రంగంలో వ్యవసాయ రంగం వాటా వేగంగా క్షీణిస్తూ ఉండగా, చేపలు, అడవుల ఉత్పత్తుల్లో వృద్ధి నిలకడగా ఉంది. గనుల తవ్వకాల ఉత్పత్తుల్లో కూడా వృద్ధి కనపడుతోంది. (సి.ఎస్.ఓ. గణాంకాలు)

### ద్వితీయరంగం

దీనిలో ప్రధానమైనవి పరిశ్రమలు, నిర్మాణం, విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా. ఈ రంగం ఉత్పత్తుల్లో పరిశ్రమలు, నిర్మాణాల శాతం ఎక్కువగా ఉంది.

### తృతీయ లేదా సేవల రంగం

మొదటి రెండు రంగాలు భౌతిక వస్తువులను, తృతీయ రంగం అభౌతిక అంటే సేవలను ఉత్పత్తి చేస్తుంది. ఈ రంగంలో ఆరు ఉపభాగాలున్నాయి. వర్తక వాణిజ్యం, రవాణా, సమా చారం, హోటళ్లు, రెస్టారెంట్లు, రియల్ ఎస్టేట్స్, బ్యాంకింగ్, భీమా సర్వీసులు, రక్షణ, ప్రభుత్వ పరిపాలన, వృత్తిపరమైన సేవలు మొదలైనవి.

వృద్ధి పంథాలో మొదట ప్రాథమిక రంగం వాటా తగ్గి పరిశ్రమల వాటా పెరుగుతుంది. తర్వాత అభివృద్ధి దశలో తిరిగి ప్రాథమిక వాటా తగ్గి, ద్వితీయ, తృతీయ రంగాల వాటాలు పెరుగుతాయి. ద్వితీయరంగం కంటే తృతీయరంగం శీఘ్రంగా వృద్ధి చెంది అగ్రస్థానానికి చేరుకొంటుంది. ఈ మార్పులు రంగాల వారీ జాతీయోత్పత్తి, మొత్తం ఉద్యోగితలో అంటే రెండింటిలో ఏర్పడతాయి. దీని ఆధారంగా భారత ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకొన్న మార్పులను పట్టిక 1లో చూడొచ్చు. అయిదున్నర దశాబ్దాల కాలంలో జీడీపీలో ప్రాథమిక రంగం వాటా 50లో 56.5 శాతం నుంచి 1998 – 99 నాటికి 26.2, మరింత గణనీయంగా 2006-07 నాటికి 18.5 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ద్వితీయ, తృతీయ రంగాల వాటాలు పెరిగాయి. 1980-81 వరకు, ఉత్పత్తి ఆదాయాలకు వ్యవసాయ రంగం ప్రధాన ఆధారం. ఆ తర్వాత కాలంలో సేవల రంగం మొత్తం జాతీయ ఉత్పత్తిలో 55.1 శాతంతో ఆదాయాల వృద్ధికి తోడ్పడుతోంది. ప్రపంచంలో సర్వీసుల ఉత్పత్తుల్లో భారత్‌ది 15వ స్థానం, ఉద్యోగితలో 23 శాతం ఈ రంగం ద్వారానే సమకూర్చబడుతుంది.

పట్టిక 2ను పరిశీలిస్తే 10వ ప్రణాళిక జీడీపీలో అత్యధిక వృద్ధిరేటు సాధించిన రంగాలు రవాణా, కమ్యూనికేషన్స్(15.3 శాతం), నిర్మాణం (12.9 శాతం), ఉత్పత్తి రంగం 8.6 శాతం. దేశ ఆర్థిక వృద్ధికి ఈ రంగాల ప్రగతి ఎంతో దోహదం చేస్తోంది. 10వ ప్రణాళికలో వ్యవసాయరంగ వృద్ధిరేటు జీడీపీలో అన్ని రంగాల కంటే అత్యల్పంగా ఉంది.

### జీడీపీ.. ఇటీవల పరిణామాలు

2006-07లో 9 శాతం, 2007-08లో 7.4%, 2008-09లో 6.7% (ఆశించింది 8.7%), జీడీపీలో వృద్ధిరేటు సాధిస్తే, 2009-10లో ఆర్థిక మాంద్య సంవత్సరంలో కనీసం 7.2 శాతం సాధించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.

భారత్ 5.5 శాతం వృద్ధిరేటును సాధించగలదని బర్క్లే క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్... అంచనా. ఇటీవల భారత్‌లో తిరిగి పెరిగిన కొనుగోలు శక్తి వల్ల 7.2 శాతం వృద్ధి సాధ్యమేనని చెప్పింది. ప్రస్తుత ప్రపంచ దేశాల సగటు జీడీపీ వృద్ధిరేటు 5.5 శాతం ఉండగా, ఆర్థిక మాంద్య పరిస్థితుల్లో కూడా అంతకంటే ఎక్కువ వృద్ధిరేటును భారత్ సాధించడం గమనార్హం. ఇదే తరహాలో భారత జీడీపీ వృద్ధి చెందితే 2050 నాటికి చైనా తర్వాత (రెండో స్థానం) అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం అవతరించగలదని విశ్లేషకుల అంచనా.

### జీడీపీ, బడ్జెట్ మేనేజ్‌మెంట్

కేంద్ర ప్రభుత్వం జూలై 5, 2004న అమల్లోకి తెచ్చిన విత్త బాధ్యత, ద్రవ్య నిర్వహణ (FRBM Act) చట్టం ప్రకారం మార్చి 2009 నాటికి లోటు లేకుండా రెవెన్యూ సర్ప్లస్ (Revenue Surplus) సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2001 నుంచి లెక్కించుకొని ప్రతీ ఆర్థిక సంవత్సరాంతానికి జీడీపీ 0.5 శాతం లేదా అంతకంటే ఎక్కువ శాతానికి సమానమైన మొత్తాన్ని రెవెన్యూ లోటులో తగ్గించుకుంటూ కొనసాగాలని నిర్ణయించారు.

అదే విధంగా ఫిస్కల్ లోటును జీడీపీలో 2 శాతం విలువకు సమానంగా అయిదేళ్ల కాలంలో మార్చి 2006 నాటికి తగ్గించాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల వద్ద నుంచి సేకరించిన రుణాల (Public Debt) విలువ ఏప్రిల్ 2001 నుంచి మార్చి 2011ల మధ్య జీడీపీ విలువలో 50 శాతానికి మించకుండా ప్రభుత్వం విత్త బాధ్య

| పట్టిక 2<br>ఇటీవల రంగాల వారీగా జీడీపీలో వృద్ధిరేటు<br>(1999 – 2000 ధరలలో) (%) | | |
|---|---|---|
| రంగం | 9వ ప్రణాళిక | 10వ ప్రణాళిక |
| **ప్రాథమిక రంగం** | | |
| వ్యవసాయం, అనుబంధ రంగాలు | 2.5 | 2.5 |
| మైనింగ్ | 4.0 | 6.1 |
| **ద్వితీయ రంగం** | | |
| ఉత్పత్తి రంగం | 3.3 | 8.6 |
| విద్యుత్ | 4.8 | 5.6 |
| నిర్మాణం | 7.1 | 12.9 |
| **తృతీయ (సేవల) రంగం** | | |
| వాణిజ్యం, హోటళ్లు | 7.5 | 8.5 |
| రవాణా, కమ్యూనికేషన్లు | 8.9 | 15.3 |
| రియల్ ఎస్టేట్, హౌసింగ్ | 8.0 | 9.5 |
| కమ్యూనిటీ సర్వీసులు | 7.7 | 6.1 |
| జీడీపీ సగటు వృద్ధి | 5.5 | 7.8 |
| **మూలం:** కేంద్ర గణాంకాల సంస్థ (CSO) | | |

| పట్టిక : 1<br>భారత ఆర్థిక వ్యవస్థలో రంగాలవారీ జీడీపీ సాపేక్ష వాటాలు | | | | |
|---|---|---|---|---|
| సంవత్సరం | ప్రాథమిక రంగం | ద్వితీయ రంగం | తృతీయ రంగం | మొత్తం |
| 1950 – 51 (1980 – 81 ధరల్లో) | 56.5 | 15.0 | 28.5 | 100% (రూ. 49,000 కోట్లు) |
| 1997 – 98 (1980 – 81 ధరల్లో) | 26.2 | 29.5 | 44.3 | 100% (రూ. 3,12,000) |
| 2006 – 07 (1999 – 00 ధరల్లో) | 18.5 | 26.4 | 55.1 | 100% (రూ. 25,30,495) |

తను నెరవేర్చుకోవాలని FRBM చట్టం నిర్దేశిస్తుంది.

2009లో కనీసం 7 శాతం జీడీపీలో వృద్ధి సాధించి, తర్వాత మూడేళ్లలో 9 శాతం వృద్ధిరేటును సాధించగలమని ప్రధాని మన్‌మోహన్ సింగ్ ఇటీవల లోక్‌సభలో ధీమా వ్యక్తం చేశారు. మన దేశంలో ఉద్యోగిత(Employment)లో ఒక శాతం అభివృద్ధి సాధించడానికి జీడీపీలో పెరుగుదల రేటు కనీసం 10 శాతం ఉండాలని ఆర్థికవేత్తలంటున్నారు.

## మోడల్‌ప్రశ్నలు

**1. ప్రాథమిక రంగానికి సంబంధించి ఏది సరైంది కాదు?**

ఎ) వ్యవసాయరంగం వాటా జాతీయాదాయంలో పెరుగుతుంది

బి) వ్యవసాయ రంగం వాటా జీడీపీలో 42 శాతం

సి) వ్యవసాయరంగం అంటే అడవులు, గనులు, చేపలు

డి) ఏదీ కాదు

**2. నీటి సరఫరా ఏ రంగంలోంది?**

ఎ) ప్రాథమిక బి) ద్వితీయ

సి) సేవల డి) ఎ, బి

**3. 1951 నాటికి జీడీపీలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?**

ఎ) 56.5 బి) 76.2 సి) 60 డి) 33

**4. ఇటీవల వ్యవసాయరంగం వాటా జీడీపీలో ఎంత స్థాయికి తగ్గింది?**

ఎ) 22 బి) 18.5 సి) 16.3 డి) 25

**5. జీడీపీలో ప్రాథమిక రంగం వాటా తగ్గడా నికి లేదా సేవల రంగం, పరిశ్రమల రంగం వాటాలు పెరగడానికి ప్రధాన కారణం?**

ఎ) ప్రాథమిక రంగం పట్ల ప్రభుత్వ అనాసక్తి

బి) ఆర్థిక వ్యవస్థలో వచ్చిన నిర్మాణాత్మక మార్పులు

సి) పరిశ్రమల రంగంలో ప్రగతి

డి) బి, సి

**6. ఆర్థికంగా ముందు వరుసలో ఉన్న దేశాల్లో ఏ రంగం ఎక్కువగా అభివృద్ధి చెంది ఉంటుంది?**

ఎ) ప్రాథమిక బి) ద్వితీయ

సి) సేవల డి) ఎ, బి

**7. 10వ ప్రణాళికలో జీడీపీలో అత్యధిక వృద్ధిరేటు సాధించిన రంగాలు?**

ఎ) రవాణా, కమ్యూనికేషన్స్

బి) ఉత్పత్తి సి) నిర్మాణ డి) బి, సి

**8. 10వ ప్రణాళికలో జీడీపీలో అన్ని రంగాల కంటే అత్యల్ప వృద్ధిరేటు నమోదైన రంగం?**

ఎ) పరిశ్రమల బి) వ్యవసాయ

సి) నిర్మాణ డి) సేవల

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 బి | 2 బి | 3 ఎ | 4 బి | 5 డి |
| 6 బి | 7 ఎ | 8 బి | | |

RAMAKRISHNA

# GDP, GNPల మధ్య తేడా

### జాతీయాదాయ భావనలు

**మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి**($GDP_{MP}$) దేశంలో ఒక ఏడాదిలో ఉత్పత్తయిన అంతిమ వస్తుసేవల మొత్తం విలువే స్థూల దేశీయోత్పత్తి (GDP) మార్కెట్ ధరల్లో, GDPలో పరోక్ష పన్నులు కలిసి ఉంటాయి. సబ్సిడీలను మినహాయిస్తారు. మార్కెట్ ధరల్లో GDP నుంచి పరోక్ష పన్నులను తీసివేసి, సబ్సిడీలను కలిపితే ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి ($GDP_{FC}$) వస్తుంది.

ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి = మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి – పరోక్ష పన్నులు + సబ్సిడీలు

$GDP_{FC} = GDP_{MP} – IT+ S$

**2. మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి** ($GNP_{MP}$):

ఒక ఏడాదిలో ఆ దేశ జాతీయులు ఉత్పత్తి చేసిన అంతిమ వస్తు సేవల మార్కెట్ విలువను స్థూల జాతీయోత్పత్తి అంటారు. దీనిలో నికర విదేశీ కారక ఆదాయం కలిసి ఉంటుంది. మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తిలో నుంచి పరోక్ష పన్నులు తీసివేసి, సబ్సిడీలను కలిపితే వచ్చేదే ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి.

ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి = మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి – పరోక్ష పన్నులు + సబ్సిడీలు

$GNP_{FC} = GNP_{MP} – IT + S$

**3.మార్కెట్ ధరల్లో నికర దేశీయోత్పత్తి**($NDP_{MP}$):

ఉత్పత్తి ప్రక్రియలో యంత్రపరికరాలు ఉపయోగించినపుడు తరుగుదలకు గురి అవుతాయి. మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి నుంచి తరుగుదలను తీసివేస్తే నికర దేశీయోత్పత్తి వస్తుంది.

NDP = GDP – D

మార్కెట్ ధరల దృష్ట్యా నికర దేశీయోత్పత్తి నుంచి పరోక్ష పన్నులు తీసివేసి, సబ్సిడీలను కలిపితే ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర దేశీయోత్పత్తి వస్తుంది.

$NDP_{FC} = NDP_{MP} – IT + S$

**4. మార్కెట్ ధరల్లో నికర జాతీయోత్పత్తి** ($NNP_{MP}$):

మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి నుంచి తరుగుదలను తీసివేస్తే నికర జాతీయోత్పత్తి వస్తుంది.

NNP = GNP – D

మార్కెట్ ధరల దృష్ట్యా నికర జాతీయోత్పత్తి నుంచి పరోక్ష పన్నులను తీసివేసి, సబ్సిడీలను కలిపితే వచ్చేదే ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర జాతీయోత్పత్తి ($NNP_{FC}$)

$NNP_{FC} = NNP_{MP} – IT + S$

ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి ($NNP_{FC}$)నే జాతీయాదాయం అంటారు.

### వ్యష్టి ఆదాయం

సంవత్సరంలో దేశంలోని వ్యక్తులకు, సంస్థలకు లభించిన మొత్తం ఆదాయాన్ని వ్యష్టి ఆదాయం అంటారు. జాతీయాదాయం.. వ్యక్తులు ఆర్జించిన మొత్తం ఆదాయాన్ని తెలపగా, వ్యష్టి ఆదాయం వ్యక్తులకు వచ్చిన ఆదాయాన్ని తెలుపుతుంది. ఆర్జించిన ఆదాయమంతా వ్యక్తులకు చెందదు. కార్పొరేట్ పన్నులు, పంచిపెట్టని పన్నులు, సాంఘిక సంక్షేమ విరాళాలు మినహాయించగా, మిగిలిన జాతీయాదాయం వ్యక్తులకు చెందుతుంది. అయితే వ్యక్తులకు అందిన ఆదాయంలో కొంత భాగం ఉత్పత్తిలో పాల్గొనకుండానే బదిలీ చెల్లింపుల రూపంలో వస్తుంది. ఈ బదిలీ చెల్లింపులను వ్యష్టి ఆదాయంలో చేర్చుతాం కానీ జాతీయాదాయంలో చేర్చకూడదు.

వ్యష్టి ఆదాయం = జాతీయాదాయం – కార్పొరేట్ పన్నులు, సాంఘిక సంక్షేమ విరాళాలు, పంచిపెట్టనిలాభాలు + బదిలీ చెల్లింపులు

నిరుద్యోగ భృతి, పెన్షన్లు, ప్రభుత్వ రుణాలపై చెల్లించే వడ్డీ, విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, శరణార్థులకు చేసే సహాయం మొదలైన వాటిని బదిలీ చెల్లింపులుగా చెప్పవచ్చు. జాతీయాదాయాన్ని లెక్కించేటపుడు వీటిని మినహాయిస్తారు.

**GNP, GDPల మధ్య తేడా**

| GDP | GNP |
|---|---|
| 1. ఇది దేశీయ భూభాగానికి చెందింది. | 1. ఇది ఆ దేశ పౌరులకు చెందింది. |
| 2. ఇది దేశంలో జరిగిన ఉత్పత్తిని తెలుపుతుంది. | 2. ఇది ప్రపంచంలో ఎక్కడైనా ఆ దేశ పౌరులు చేసే ఉత్పత్తిని తెలుపుతుంది. |
| 3. ఇది సంకుచితమైన భావన | 3. ఇది విశాలమైన భావన. |
| 4. GDP = GNP – NFIA | 4. GNP = GDP + NFIA |
| 5. NFIA రుణాత్మకమైతే GDP > GNP | 5. NFIA విలువ ధనాత్మకమైతే GNP > GDP |

### వ్యయార్హ ఆదాయం (Disposable Income)

వ్యక్తులకు వచ్చిన ఆదాయమంతా ఖర్చుపెట్టడానికి వీలుండదు. వ్యక్తులకు వచ్చిన ఆదాయంలో కొంతభాగం ఆదాయం పన్నులుగా, ఆస్తిపన్నులుగా ప్రభుత్వానికి చెల్లిస్తారు. ఈ విధమైన వ్యష్టి పన్నులు పోగా మిగిలినదానిని వ్యయార్హ ఆదాయం అని అంటారు.

వ్యయార్హ ఆదాయం = వ్యష్టి ఆదాయం – వ్యష్టి పన్నులు
వ్యయార్హ ఆదాయంలో కొంతభాగం వినియోగం చేయగా మిగిలిన ఆదాయం పొదుపు అవుతుంది. ఇంకో విధంగా చెప్పాలంటే
వ్యయార్హ ఆదాయం = వినియోగ వ్యయం + పొదుపులు

## తలసరి ఆదాయం (Per Capita Income):

జాతీయాదాయాన్ని దేశంలో ఉన్న జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం వస్తుంది. ఇది ప్రజల జీవన ప్రమాణాన్ని సూచిస్తుంది.

$$\text{తలసరి ఆదాయం} = \frac{\text{జాతీయాదాయం}}{\text{జనాభా}}$$

వాస్తవిక జాతీయాదాయాన్ని జనాభాతో భాగిస్తే వాస్తవిక తలసరి ఆదాయం వస్తుంది.
తలసరి ఆదాయ వృద్ధిరేటు = జాతీయాదాయ వృద్ధిరేటు – జనాభా వృద్ధిరేటు

**ఉదాహరణ** :
జాతీయాదాయ వృద్ధిరేటు 5%, జనాభా వృద్ధిరేటు 2% అయితే తలసరి ఆదాయ వృద్ధిరేటు?
తలసరి ఆదాయ వృద్ధిరేటు = 5% – 2% = 3%

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. మార్కెట్ ధరల్లో జాతీయాదాయానికి, సబ్సిడీలు కలిపి, పన్నులు తీసివేస్తే అది దేనికి సమానం? (JL 2007)
   ఎ) ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీయాదాయం ($GNP_{FC}$)
   బి) మార్కెట్ ధరల్లో స్థూల జాతీయాదాయం ($GNP_{MP}$)
   సి) ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర జాతీయాదాయం ($NNP_{FC}$)
   డి) మార్కెట్ ధరల్లో నికర జాతీయాదాయం ($NNP_{MP}$)
2. జాతీయాదాయం, దేశీయ ఆదాయాల మధ్య వ్యత్యాసమంటే? (JL 2007)
   ఎ) విదేశాల నుంచి నికర ఆదాయం
   బి) విదేశాల నుంచి నికర అదృశ్యాలు
   సి) విదేశాల నుంచి స్థూల ఆదాయం
   డి) విదేశాల నుంచి స్థూల అదృశ్యాలు
3. వ్యయార్హ ఆదాయం దేనికి సమానం?
   ఎ) వ్యష్టి ఆదాయం – ప్రత్యక్ష పన్నులు
   బి) వ్యష్టి ఆదాయం – పరోక్ష పన్నులు
   సి) వ్యష్టి ఆదాయం – బీమా చెల్లింపులు
   డి) వ్యష్టి ఆదాయం + బదిలీ ఖర్చులు
4. GNP అనేది GDP కంటే అధికంగా ఉన్నప్పుడు? (DL 2007)
   ఎ) విదేశీ కారక నికర ఆదాయం శూన్యం
   బి) విదేశీ కారక నికర ఆదాయం రుణాత్మకం
   సి) విదేశీ కారక నికర ఆదాయం ధనాత్మకం
   డి) నియమిత ఉప ఆర్థిక వ్యవస్థ కాబట్టి దేశాల మధ్య ఉత్పత్తి కారకాలకు గమన శీలత లేదు
5. మార్కెట్ ధరల్లో GNP రూ. 200 కోట్లు అయితే, నికర విదేశీ కారక ఆదాయం 20 కోట్లు, పరోక్ష పన్నులు 20 కోట్లు, సబ్సిడీలు 10 కోట్లు అయితే ఉత్పత్తి కారకాల వ్యయం వద్ద GDP ఎంత? (JL 2000)
   ఎ) 170 బి) 180 సి) 190 డి) 250
6. GDP, GNPల మధ్య వ్యత్యాసం దేనికి సమానం? (JL2001)
   ఎ) స్థూల విదేశీ పెట్టుబడి
   బి) నికర విదేశీ కారక ఆదాయం
   సి) నికర ఎగుమతులు డి) నికర విదేశీ పెట్టుబడి
7. దేనివల్ల GNP, NNPను అధిగమిస్తుంది? (UPSC 2000)
   ఎ) మొత్తం పన్నులు బి బదిలీ చెల్లింపులు
   సి) ప్రభుత్వ వ్యయం
   డి) స్థూల, నికర పెట్టుబడుల మధ్య తేడా
8. వ్యష్టి ఆదాయం దేనికి సమానం?
   ఎ) GNP – తరుగుదల బి) NNP – పన్నులు
   సి) NI + బదిలీ చెల్లింపులు + పంచి పెట్టని లాభాలు, కార్పొరేటు పన్ను
   డి) NI + బదిలీ చెల్లింపులు – పంచి పెట్టని లాభాలు, కార్పొరేటు పన్ను
9. GNP అంటే?
   ఎ) NNP + ప్రత్యక్ష పన్నులు బి) NNP + ఎగుమతులు
   సి) NNP + పరోక్ష పన్నులు డి) NNP + తరుగుదల

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | C | A | A | C | A | B | D | D | D |

# జీడీపీలో ఉద్యోగిత వాటాలు

దేశ ఆర్థిక వ్యవస్థ వివిధ రంగాల్లో త్వరితగతిన అభివృద్ధి చెందినప్పుడే ఆయా రంగాల ఉద్యోగితా రేటు కూడా పెరుగుతుంది. దేశీయ స్థూల ఉత్పత్తిలో స్థిర మూలధన శాతం, స్థూల దేశీయ పొదుపు మొత్తాల శాతం అధికంగా ఉండాలి. అప్పుడే అర్థ శాస్త్రవేత్త కీన్స్ చెప్పిన ప్రకారం ప్రభావిత డిమాండ్ (ఎఫెక్టివ్ డిమాండ్) అధికమవుతుంది. దానివల్ల ఉత్పత్తులు పెరిగి పరిశ్రమల అభివృద్ధికి దారితీస్తాయి. ఇవి ఉద్యోగావకాశాలు పెరగ డానికి దోహదపడతాయి. దేశ జనాభాలో క్రమేణా పెరుగుతున్న శ్రామిక శక్తి(లేబర్ ఫోర్స్)ని వివిధ రంగాల్లో సర్దుబాటు చేయాల్సిన అవసరం ఉంది.

## వ్యవస్థీకృత రంగం (ఆర్గనైజ్‌డ్ సెక్టార్)లో ఉద్యోగిత

1983-94 సంవత్సరాల మధ్య ఉద్యోగ కల్పన పబ్లిక్ సెక్టారులో వార్షిక వృద్ధి శాతం 1.53 ఉండగా ఇది 1994-2005 మధ్య 0.70 శాతానికి తగ్గింది. అదే ప్రైవేటు రంగంలో 1983-94 మధ్య వార్షిక ఉద్యోగితా వృద్ధి శాతం 0.44 ఉండగా 1994-2005 నాటికి 0.58 శాతానికి పెరిగింది.

1983-84, 1994ల మధ్య ఉద్యోగితలో వార్షిక వృద్ధిరేటు 2.04 శాతం. 1999-00కు 0.98 శాతానికి పడిపోయింది. 90వ దశకంలో 'ఉద్యోగాలు కల్పించలేని ఆర్థిక వ్యవస్థ భారత్' అనే విమర్శను దేశం ఎదుర్కొనాల్సి వచ్చింది.

వ్యవసాయ రంగంలో (పట్టిక) ఉద్యోగాల కల్పనలో 1983 నుంచి 1993-94లో వృద్ధిరేటు 1.51గా ఉండి 1994-00 సరళీకరణ (పోస్ట్-ఎకనామిక్ రీఫార్మ్ పీరియడ్) దశలో -0.34 శాతానికి పడిపోయింది. ఉత్పత్తి రంగంలో 1993 - 94 నుంచి 1999-2000 మధ్య కొద్దిపాటి వృద్ధి 2.05 శాతంగా నమోదైంది. నిర్మాణ రంగంలో 1983-94 మధ్య 5.32 వృద్ధిశాతం 1994-00 నాటికి 7.09 అత్యధిక వృద్ధిరేటు సాధ్యమైంది.

తృతీయ రంగమైన సేవల రంగం 1994-00ల మధ్య ఆర్థిక సేవల్లో 6.20 శాతం వార్షిక వృద్ధిరేటుతో మొదటి స్థానంలో ఉంది. ఇక రవాణా, కమ్యూనికేషన్స్ 6.04 శాతంతో ద్వితీయ స్థానంలో ఉండగా వ్యాపార సేవలు, హోటళ్లు 5.04 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

1991లో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన తరువాత వ్యవసాయ రంగంలో ఉత్పత్తులు తగ్గడంతో పాటు ఉద్యోగిత తగ్గడం గమనార్హం. 2004-05లో కేంద్ర గణాంక సంస్థ తాజా లెక్కల ప్రకారం, పట్టణ ప్రాంతంలో, వ్యాపార, హోటళ్లు, రెస్టారెంట్లు మొత్తం శ్రామికుల్లో 28 శాతం పురుష శ్రామికులుండగా, ఉత్పత్తి, ఇతర సర్వీసుల్లో 24, 21 శాతం పురుష శ్రామికులున్నారు. పట్టణ ప్రాంతాలలో సర్వీసెస్ రంగంలో మొత్తం ఉద్యోగుల్లో 36 శాతం మంది, ఉత్పత్తి రంగంలో 28 శాతం, వ్యవసాయంలో 18 శాతం స్త్రీ శ్రామికులే ఉన్నారు.

11వ ప్రణాళికలో ఉద్యోగావకాశాలు అధిక సంఖ్యలో కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ రంగంలో ఉన్న అధిక శ్రామిక శక్తిని (సర్‌ప్లస్ లేబర్), ఎక్కువ వేతనాలు ఆర్జించే వ్యవసాయేతర రంగాల వైపు మళ్లించాలనే వ్యూహాన్ని సిద్ధం చేశారు. 11వ ప్రణాళికలో వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలకు మాత్రమే కాకుండా, ఉత్పత్తి రంగం (మ్యానుఫాక్చరింగ్)లో 4 శాతం; నిర్మాణాలలో 8.2 శాతం; రవాణా, కమ్యూనికేషన్లలో 7.6 శాతం వృద్ధి చెందించే లక్ష్యాలు పెట్టుకున్నారు. మొత్తం 11వ ప్రణాళికలో దేశంలో శ్రామికశక్తి 45 మిలియన్లు ఉంటుందని, అయితే 58 మిలియన్ల ఉద్యోగ అవకా శాలు కల్పించాలని నిర్ణయించారు. ఇది సాధ్యమైతే దేశంలో నిరుద్యోగ స్థాయికి చేరుకుంటుందని భావిస్తున్నారు.

- తాజా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతాలలో సేవారంగంలో 36 శాతం, ఉత్పత్తిరంగంలో 28 శాతం, వ్యవసాయరంగంలో 18 శాతం మహిళా కార్మికులున్నారు.
- 1994-2005లో ప్రైవేటు సెక్టార్ రంగంలో ఉద్యోగాల కల్పన 0.58 శాతంగా నమోదైంది. అంతకుముందు పదేళ్ళ కాలంలో ఆ శాతం 0.44 ఉంది.

**పట్టిక**

**జీడీపీ రంగాల వారీగా ఉద్యోగిత**

| రంగం | ఉద్యోగాలు పొందినవారు (మిలియన్లు) | | | వార్షిక వృద్ధి రేటు (%) | |
|---|---|---|---|---|---|
| | 1983 | 1993-94 | 1999-00 | 1983-94 | 1994-00 |
| **ప్రాథమిక రంగం** | 208.99(69.0) | 245.16(65.5) | 239.83(60.4) | 1.60 | -0.34 |
| 1. వ్యవసాయం | 207.33(68.4) | 242.46(64.8) | 237.56(59.8) | 1.51 | -0.34 |
| 2. గనులు | 1.76(0.6) | 2.70(0.7) | 2.27(0.6) | 4.61 | -2.85 |
| **ద్వితీయ రంగం** | 41.66(13.8) | 55.53(14.8) | 66.91(16.8) | 2.90 | 3.14 |
| 3. ఉత్పత్తి రంగం | 34.03(11.2) | 42.50(11.3) | 48.01(12.1) | 2.14 | 2.05 |
| 4. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా | 0.85 (0.3) | 1.35 (0.4) | 1.28 (0.3) | 4.50 | -0.88 |
| 5. నిర్మాణాలు | 6.78 (2.2) | 11.68 (3.1) | 17.62 (4.4) | 5.32 | 7.09 |
| **తృతీయ రంగం** | 52.11 (11.2) | 73.76 (19.7) | 90.26 (22.7) | 3.53 | 2.42 |
| 6. వ్యాపారాలు | 19.22 (6.3) | 27.78 (7.4) | 37.32 (9.4) | 3.57 | 5.04 |
| 7. రవాణా, స్టోరేజి, కమ్యూనికేషన్లు | 7.39 (2.4) | 10.33 (2.8) | 14.69 (3.7) | 3.24 | 6.04 |
| 8. ఆర్థిక సేవలు | 1.70 (0.6) | 3.52 (0.9) | 5.08 (1.3) | 7.18 | 6.20 |
| 9. కమ్యూనిటీ, సామాజిక సర్వీసులు | 23.80 (7.9) | 32.13 (8.6) | 33.20 (8.4) | 2.90 | 0.55 |
| మొత్తం ఉద్యోగాలు | 302.76(100.0) | 374.45(100.0) | 397.00(100.0) | 2.04 | 0.98 |

మూలం : ప్లానింగ్ కమిషన్ టాస్క్‌ఫోర్సు రిపోర్టు 2001

నోట్ : బ్రాకెట్లలో ఉన్న సంఖ్యలు మొత్తం ఉద్యోగితలో ఆయా రంగాల శాతం

# ఆంధ్రప్రదేశ్ స్థూల ఉత్పత్తి - ఇటీవల పరిణామాలు

జాతీయ స్థాయిలో మాదిరిగానే వివిధ రంగాల నుంచి వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర స్థాయిలో కూడా లెక్కిస్తారు. ఆర్థిక వ్యవస్థకు ప్రధానంగా ఆదాయాన్ని సమకూర్చే కీలక రంగాలైన ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల పాత్రను రాష్ట్ర స్థూలోత్పత్తిలో అవి సాధించిన శాతాలను బట్టి విశ్లేషించవచ్చు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని కొలవడానికి రాష్ట్ర స్థూల ఉత్పత్తి(జీఎస్‌డీపీ) ముఖ్యమైన సూచికగా ఉపయోగపడుతుంది. ఆర్థిక వ్యవస్థలో కొన్ని రంగాలు అభివృద్ధి చెందడానికి లేదా వెనుకబడటానికి గల కారణాలను తెలుసుకోవడానికి జీఎస్‌డీపీ దోహదపడుతుంది.

2007-08 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 28.2 శాతం ఉత్పత్తులు ప్రాథమిక (వ్యవసాయ) రంగం నుంచి, 20.4 శాతం ఉత్పత్తులు పరిశ్రమలు (ద్వితీయ) రంగం నుంచి, 51.4 శాతం సేవల రంగం నుంచి లభించింది. వ్యవసాయ రంగం వాటా 1999-2000లో 31.5 శాతం నుంచి 2007-08 నాటికి 28.2 శాతానికి జీఎస్‌డీపీలో తగ్గింది. అదే కాలం (1999-2007)లో పరిశ్రమల రంగం వాటా 20 నుంచి 21 శాతాల మధ్య స్థిరంగా ఉండగా, తృతీయ రంగం వాటా 47.2 శాతం నుంచి 51.4 శాతానికి పెరిగింది (ప్రస్తుత ధరల్లో). 1999-2000తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2007-08 నాటికి 77.32 శాతం వృద్ధి చెందింది. (పట్టిక 1 చూడండి).

వివిధ రంగాల అభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలు, బడ్జెట్ అంచనాల తయారీ, హేతుబద్ధమైన విత్త విధానం అమలు, నిధుల సమీకరణకు పెంపొందించాల్సిన పన్నుల వసూళ్ల సమర్థత లాంటి విషయాల్లో రాష్ట్ర స్థూల ఉత్పత్తుల రంగాల వారీ అంచనాలు ఎంతగానో ఉపయోగపడతాయి.

ప్రస్తుత ధరల లేదా నిలకడ ధరల ప్రకారం ఏ విధంగా చూసినా రాష్ట్ర స్థూల ఉత్పత్తుల్లో అభివృద్ధి రేటు జాతీయ స్థాయి రేట్ల కంటే అధికంగా ఉండటం గమనార్హం. 2000-2007ల మధ్య ఏపీ జీఎస్‌డీపీ వృద్ధిరేటు నిలకడ ధరల్లో 12.12 నుంచి 15.82 శాతాల మధ్య (ప్రస్తుత ధరల్లో) ఉండగా, జాతీయ స్థాయిలో 7.75 నుంచి 13.01 శాతాల మధ్య మొత్తం మీద నిలకడగా వృద్ధి చెందింది. 2007-08లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కూడా స్థూల ఉత్పత్తుల వృద్ధిరేట్లలో కొంత వరకు తగ్గుదల కన్పించింది. (పట్టిక : 1)

రాష్ట్ర జీడీపీలో 2005-06 నుంచి పరిశీలిస్తే, వృద్ధిరేటు క్రమేపీ వృద్ధి చెందింది. సకాలంలో కురిసిన వర్షాల వల్ల వ్యవసాయం దాని అనుబంధ రంగాలు రాష్ట్ర జీడీపీలో 28 శాతం పైగా ఆదాయాన్ని, ఉత్పత్తులను సమకూర్చాయి. వ్యవసాయ రంగంలో 3-4 శాతం వృద్ధి సాధించడమే కష్టంగా భావించగా 5.7 శాతం వృద్ధి ప్రాథమిక రంగంలో సాధ్యమైంది. పారిశ్రామిక రంగంలో 6.2 శాతం, సేవా రంగంలో 9 శాతం పైగా అభివృద్ధి సాధించడంతో మొత్తంగా జీఎస్‌డీపీలో ఎక్కువ వృద్ధి సాధించినట్లయింది.

ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయంలో వృద్ధిరేటు జాతీయ తలసరి ఆదాయ రేట్ల కంటే ఎక్కువగా ఉంది. ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ. 33,970లు ఉండగా, దేశ స్థాయిలో రూ. 33,131లుగా ఉంది. స్థిర ధరల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 24,969 ఉండగా, జాతీయ స్థాయిలో రూ. 24,256గా ఉంది. 2007-08లో స్థిర ధరల వద్ద ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధిరేటు 14.83 శాతం, జాతీయ స్థాయిలో 11.8 శాతంగా ఉంది. అంటే 3.03 శాతం ఎక్కువ వృద్ధిరేటు రాష్ట్ర తలసరి ఆదాయంలో కన్పించింది.

తలసరి ఆదాయాల అంచనాల ద్వారా వివిధ రాష్ట్రాల మధ్య అభివృద్ధిలో తారతమ్యాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని ఎంత మేరకు అందించాలో నిర్ణయిస్తారు. రాష్ట్రాల తలసరి ఆదాయ స్థాయిని బట్టి కేంద్ర ప్రభుత్వ పన్నుల ఆదాయాన్ని ఎంత మేరకు రాష్ట్రాలకు ఇవ్వాలో ఫైనాన్స్ కమిషన్ సూచిస్తుంది. ప్రజల జీవన ప్రమాణాల గురించి తెలియజేసేది తలసరి ఆదాయమే. 1960-61లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం రూ. 345గా ఉండగా నేడు అది అనేక రెట్లు పెరిగింది. (పట్టిక : 2) ప్రస్తుత ధరల ప్రకారం పశ్చిమ బెంగాల్ కాంపౌండ్ వృద్ధిరేటులో 9.7 శాతంతో ప్రథమ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 9.6 శాతంతో రెండో స్థానంలో ఉన్నాయి.

## ప్రాంతాల వారీగా రాష్ట్ర తలసరి ఆదాయం:

జిల్లాల వారీగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల తలసరి ఆదాయాన్ని పరిశీలిస్తే దక్షిణ తెలంగాణా ప్రజల తలసరి ఆదాయం ఉత్తర తెలంగాణా ప్రాంతం కంటే ఆధిక్యతలో ఉంది. కోస్తా ప్రాంతాన్ని పరిశీలిస్తే మిగతా కోస్తా జిల్లాల కంటే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉంది. తరచూ కరవుకు గురయ్యే రాయలసీమ ప్రాంతంలో మిగతా ప్రాంతాలతో పోలిస్తే సహజంగానే తలసరి ఆదాయం తక్కువ. తలసరి ఆదాయంలో విశాఖపట్నం ప్రథమ స్థానంలో, హైదరాబాద్ రెండు, మూడో స్థానంలో తూర్పుగోదావరి, నాల్గో స్థానంలో పశ్చిమ గోదావరి, మహబూబ్‌నగర్ 2006-07 నాటికి తలసరి ఆదాయం రూ. 15,176తో చివరి స్థానంలో ఉన్నాయి.

2007-08లో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి జాతీయ వృద్ధిరేటును అధిగమించింది. జాతీయ స్థాయిలో ఆర్థికాభివృద్ధి రేటు 8.9 శాతం కాగా ఆంధ్రప్రదేశ్ 9.83 శాతం వృద్ధిరేటు సాధించింది.

### మాదిరి ప్రశ్నలు

1. ప్రస్తుత ధరల ప్రకారం ప్రాథమిక రంగంలో అత్యధిక కాంపౌండ్

పట్టిక : 1

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) (రూ. కోట్లలో)

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | | | | ఆలిండియా | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | ప్రస్తుత ధరల్లో | వృద్ధి రేటు | నిలకడ ధరల్లో (1999–2000 ధరల్లో) | వృద్ధి రేటు | ప్రస్తుత ధరల్లో | వృద్ధి రేటు | నిలకడ ధరలు | వృద్ధి రేటు |
| 1999 – 2000 | 129403 | – | 129403 | – | 1589672 | – | 1589672 | – |
| 2000 – 2001 | 145090 | 12.12 | 139680 | 7.94 | 1925017 | 7.75 | 18,64300 | 4.35 |
| 2001 – 2002 | 157150 | 8.31 | 145543 | 4.20 | 2097726 | 8.97 | 19,72606 | 5.81 |
| 2002 – 2003 | 168143 | 7.00 | 150281 | 3.26 | 2261415 | 7.80 | 2048287 | 3.84 |
| 2003 – 2004 | 190880 | 13.52 | 164213 | 9.27 | 2538171 | 12.24 | 2222758 | 8.52 |
| 2004 – 2005(R) | 210449 | 10.25 | 175641 | 6.96 | 2877706 | 13.38 | 2388384 | 7.45 |
| 2005 – 2006(P) | 236034 | 12.16 | 190957 | 8.72 | 3275670 | 13.83 | 2612849 | 9.40 |
| 2006 – 2007(Q) | 269173 | 14.04 | 207904 | 8.87 | 3790063 | 15.70 | 2864310 | 9.62 |
| 2007 – 2008(A) | 311752 | 15.82 | 229461 | 10.37 | 4283040 | 13.01 | 3114452 | 8.73 |

మూలం: డైరక్టరేట్ ఆఫ్ స్టాటిస్టిక్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007-08.

నోట్స్ : R = సవరించిన అంచనాలు P = తాత్కాలిక అంచనాలు Q = సత్వర అంచనాలు
A = ముందస్తు అంచనాలు

పట్టిక : 2

రాష్ట్ర తలసరి ఆదాయం – జాతీయ తలసరి ఆదాయం

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | | | | ఆలిండియా | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | ప్రస్తుత ధరల్లో | వృద్ధి రేటు | నిలకడ ధరల్లో | వృద్ధి రేటు | ప్రస్తుత ధరల్లో | వృద్ధి రేటు | నిలకడ ధరలు | వృద్ధి రేటు |
| 1999 – 2000 | 15507 | – | 15507 | – | 15881 | – | 15881 | – |
| 2000 – 2001 | 17243 | 11.19 | 16622 | 7.19 | 16688 | 5.08 | 16172 | 1.83 |
| 2001 – 2002 | 18630 | 8.05 | 17260 | 3.84 | 17782 | 6.56 | 16764 | 3.66 |
| 2002 – 2003 | 19568 | 5.04 | 17486 | 1.31 | 18885 | 6.20 | 17101 | 2.01 |
| 2003 – 2004 | 22041 | 12.63 | 18961 | 8.44 | 20895 | 10.64 | 18317 | 7.11 |
| 2004 – 2005(R) | 23755 | 7.78 | 19871 | 4.80 | 23199 | 11.03 | 10325 | 5.50 |
| 2005 – 2006(P) | 26226 | 10.40 | 21334 | 7.36 | 25956 | 11.88 | 20858 | 7.95 |
| 2006 – 2007(Q) | 29582 | 12.80 | 22835 | 7.04 | 29642 | 14.20 | 22553 | 8.13 |
| 2007 – 2008(A) | 33970 | 14.83 | 24969 | 9.35 | 33131 | 11.77 | 24256 | 7.55 |

మూలం: డైరక్టరేట్ ఆఫ్ స్టాటిస్టిక్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007-08.

అభివృద్ధి రేటు సాధించిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ది ఎన్నవ స్థానం?

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

2. రాష్ట్రంలో జీఎస్‌డీపీ అంచనా వేసే సంస్థ?

ఎ) రాష్ట్ర ప్రణాళిక బోర్డ్

బి) రాష్ట్ర ఆర్థిక, గణాంకాల శాఖ

సి) ప్లానింగ్ కమిషన్ డి) ఎ, సి

3. ఆర్థిక వ్యవస్థ వాస్తవ వృద్ధిని సూచించేది?

ఎ) నికర రాష్ట్ర ఉత్పత్తి (ఎన్ఎస్‌డీపీ)

బి) జీఎస్‌డీపీ

సి) విదేశీ ఆదాయం

డి) ఏదీ కాదు

4. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ సామర్థ్యం నేటికీ ఎక్కువగా ఆధారపడి ఉన్న రంగం?

ఎ) వ్యవసాయం బి) సేవలు

సి) పరిశ్రమలు డి) విద్యుత్

5. ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక రంగంలో వ్యవసాయ రంగం నుంచి జీఎస్ డీపీకి అందుతున్న వాటా శాతం?

ఎ) 16 బి) 14 సి) 12 డి) 20

6. కింది వాటిని జతపరచండి?

ఎ) రాష్ట్ర తలసరి ఆదాయం 1) రూ. 33,131

బి) జాతీయ తలసరి ఆదాయం 2) రూ. 33,970

సి) నిలకడ ధరలు 3) 1999–2000

ఎ) ఎ–2, బి–1, సి–3

బి) సి–1, బి–2, ఎ–3

సి) సి–3, బి–1, ఎ–2

డి) ఎ–3, బి–2, సి–3

**సమాధానాలు**

1 బి | 2 బి | 3 ఎ | 4 ఎ | 5 బి | 6 ఎ

# మానవాభివృద్ధికి సూచీ... హెచ్‌డీఐ

ఆర్థికవృద్ధిని దేశ జాతీయాదాయంలో వచ్చే పెరుగుదలతో మాపనం చేయవచ్చు. జాతీయాదాయం పెరుగుతూ ఉంటే ఆర్థికవృద్ధి జరుగుతున్నట్లే. తర్వాత కాలంలో జాతీయాదాయానికి బదులు తలసరి ఆదాయాన్ని ఆర్థికవృద్ధికి మాపనంగా ఎక్కువ మంది ఆర్థికవేత్తలు పరిగణనలోనికి తీసుకున్నారు. ఆర్థికాభివృద్ధి అనేది బహుముఖమైన ప్రక్రియ. దీనిని ఏ ఒక్క కొలమానంతో గణించలేం. 1960లలో స్థూల జాతీయోత్పత్తిని, తలసరి ఆదాయాన్ని మాపనాలుగా వాడినప్పటికీ తర్వాత సరికొత్త సూచికలను రూపొందించారు.

### ఎ) వాస్తవిక స్థూల జాతీయోత్పత్తి:

ఆర్థికాభివృద్ధి కొలమానంగా వాస్తవ స్థూలజాతీయోత్పత్తిని తీసుకోవచ్చని ''సైమన్ కుజ్‌నెట్స్'', మీడ్ వీనర్ లాంటి ఆర్థికవేత్తలు సమర్థించారు. అయితే జనాభా పెరగటం వల్ల జాతీయోత్పత్తి పెరగవచ్చు. జనాభా పెరుగుదల అనే ప్రభావాన్ని ఇది పరిగణించదు.

### బి) తలసరి ఆదాయం:

జాతీయోత్పత్తి కంటే వాస్తవిక తలసరి ఆదాయమే ఉత్తమ సూచిక అని ''లూయిస్, లైబిన్‌స్టిన్'' వంటి ఆర్థికవేత్తలు భావించారు. అయితే ఏ కొద్ది మంది తలసరి ఆదాయమో పెరిగి, మిగతా వారి తలసరి ఆదాయం మారకపోవచ్చు లేదా తగ్గవచ్చు. అంటే ఆదాయ పంపిణీ స్వభావాన్ని ఇది పరిగణించదు.

### సి) నికర ఆర్థిక సంక్షేమ సూచీ:

విలియం నర్థవుస్, జేమ్స్ టోబిన్‌లు ఆదాయం సూచీని మెరుగుపరిచి ఆర్థిక సంక్షేమ కొలమానంగా రూపొందించారు. 'పాల్ శ్యాముల్‌సన్' దీనిని కొద్ది గా మార్చి 'నికర ఆర్థిక సంక్షేమం' (Net Econo-mic Welfare)(NEW) అని పేరు పెట్టారు. నికర ఆర్థిక సంక్షేమ సూచీ = వాస్తవ స్థూల జాతీయోత్పత్తి + విశ్రాంతి సమయం + మార్కెటేతర కార్యకలాపాలు-పర్యావరణ కాలుష్యానికి అయ్యే వ్యయం.

### డి) భౌతిక జీవన ప్రమాణ సూచీ (Physical Quality of Life Index)(PQLI):

ఆదాయ కొలమానాలపై విమర్శలు రావడం వల్ల 1979లో ''మోరిస్ డేవిడ్ మోరిస్'' మూడు ఆదాయేతర అంశాల సహాయంతో PQLIని రూపొందించారు. అవి: -ప్రజల ఆయుర్దాయం, శిశు మరణాల రేటు, అక్షరాస్యత

తక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలలో తక్కువ భౌతిక జీవన ప్రమాణ సూచీని, ఎక్కువ తలసరి ఆదాయం గల దేశాలలో ఎక్కువ PQLIని కనుగొన్నప్పటికీ.. ఆదాయానికీ, PQLIకి మధ్య గణనీయమైన సహసంబంధం లేదని వెల్లడించారు. కొన్ని దేశాలలో తలసరి ఆదాయం అధికంగా ఉన్నప్పటికీ PQLI అల్పంగానూ, మరికొన్ని దేశాలలో తలసరి ఆదాయం తక్కువగా ఉన్నప్పటికీ PQLI అధికంగా ఉందని పేర్కొంది.

### ఇ) సమగ్ర అభివృద్ధి సూచీ:

వాస్తవిక జాతీయాదాయం, తలసరి ఆదాయాలు అభివృద్ధి కొలమానాలుగా కొన్ని పరిమితులను కలిగి ఉండటం వల్ల వీటికి ప్రత్యామ్నాయ కొలమానాలను నిర్మించడానికి ప్రయత్నించారు. 11 కొలమానాలతో (ఉదా: ఆరోగ్యం, విద్య, ఉద్యోగిత, పట్టణీకరణ మొదలైనవి) E.E.Hagen (హెగెన్), 14 కొలమానాలతో డోనాల్డ్ మ్యారోస్కి సమగ్ర సూచీని నిర్మించారు. సామాజిక అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితికి చెందిన పరిశోధనా సంస్థ (UNRISD) సమీకృత సామాజిక అభివృద్ధి సూచీని (Composite social De velopment Index) రూపొందించింది.

### ఎఫ్) మౌలిక అవసరాల దృక్పథం (Basic Needs Approach):

పేదరికం చెడులను తొలగించడానికి PQLI సూచీ సరిపోదని 'పాల్ స్ట్రీటన్' వంటి ఆర్థికవేత్తలు మౌలిక అవసరాల దృక్పథాన్ని సమర్థించారు. ILO, UNESCO వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా దీన్ని సమర్థించాయి. తిండి, బట్ట, ఇల్లు వంటి మౌలిక అత్యవసర వస్తువులు, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య వంటి అత్యవసర ప్రజా సర్వీసులు ఎక్కువ మంది ప్రజలకు అందించాలని ఈ సూచీ తెలుపుతుంది.

### జి) మానవాభివృద్ధి సూచీ (Human Develo-pment Index) (HDI):

మానవాభివృద్ధి సూచీని 1990 నుంచి UNDP తన మానవాభివృద్ధి నివేదికలో ప్రచురిస్తూ వస్తోంది. పాకిస్థాన్‌కు చెందిన 'మహబూబ్-ఉల్-హక్' ఆధ్వర్యంలో ఇది రూపొందింది. దీనిని

- ప్రజల ఆయుర్దాయం (పుట్టినప్పటి నుంచి)
- అక్షరాస్యత (వయోజన అక్షరాస్యత, నియత విద్య)
- తలసరి ఆదాయం (US డాలర్లలో PPP ద్వారా) అనే మూడు సాంఘిక, ఆర్థిక అంశాల ఆధారంగా రూపొందిస్తారు.

2005 గణాంకాల ఆధారంగా రూపొందించిన 2007 మానవాభివృద్ధి నివేదికలో 177 దేశాలలో భారతదేశానికి 128వ ర్యాంకు లభించింది.

- ఆధునిక ఆర్థికవృద్ధికి ఎక్కువ మంది ఆమోదిస్తున్న మాపనం మానవాభివృద్ధి సూచీయే (HDI)

**హెచ్) లింగ సంబంధిత అభివృద్ధి సూచీ (Gender Related Development Index) (GDI):** UNDP, HDIని విస్తరించడమే కాక మానవాభివృద్ధికి చెందిన ఇతర సూచీలను అభివృద్ధి చేస్తూ వస్తోంది. GDIని UNDP 1995 నుంచి రూపొందిస్తోంది. HDIలోని అంశాలనే స్త్రీ, పురుషులకు వేర్వేరుగా గణిస్తారు. 157 దేశాలలో GDIలో భారతదేశానికి 113వ ర్యాంకు లభించింది.

**ఐ) లింగ సాధికారిత కొలమానం (GEM) (Gender Empowerment Measure):** పరిపాలనా, రాజకీయ, ఆర్థిక అంశాలలో స్త్రీలు ఏ మేరకు పాల్గొంటారో ఇది తెలుపుతుంది. ఉదా: 2004 సాధారణ ఎన్నికల్లో లోక్‌సభలో మహిళా ప్రాతినిధ్యం కేవలం 8 శాతం మాత్రమే. అంటే మనదేశంలో GEM విలువ తక్కువగా ఉంది. నార్వే, స్వీడన్, డెన్మార్క్ లాంటి దేశాలు స్త్రీలు పరిపాలనా, రాజకీయ కార్యకలాపాలలో పాలుపంచుకొనేందుకు మేలైన అవకాశాలు కల్పించాయి.

**జె) మానవ పేదరిక సూచీ (Human Poverty Index) ($HPI_{I\ \&\ II}$):** అభివృద్ధి చెందుతున్న దేశాలకు మానవ పేదరిక సూచీ-Iను గణిస్తారు. 108 దేశాలలో భారత HPI ర్యాంకు 62గా ఉంది. అభివృద్ధి చెందిన దేశాలకు HPI -IIను గణిస్తారు.

**కె) గ్రీన్ ఇండెక్స్ (Green Index):** ప్రపంచ బ్యాంక్ పర్యావరణ, కొనసాగించగలిగే అభివృద్ధి విభాగం దీనిని అభివృద్ధి చేసింది.

a) ఉత్పత్తి చేసిన ఆస్తులు b) సహజ వనరులు c) మానవ వనరులు అనే మూడు అంశాల సహాయంతో దీన్ని గణిస్తారు. 192 దేశాలలో భారత్ దిగువ నుంచి 20వ స్థానంలో ఉంది.

**ఎల్) ఆర్థికాభివృద్ధి సూచీ (Economic Devel-opment Index) (EDI):** దీనిని భారత్‌కు చెందిన NCAER (National Council of Applied Economic Research) అభివృద్ధి చేశారు.

a) విద్యాస్థాయి సూచిక, b) ఆరోగ్యాభివృద్ధి సూచిక, c) తలసరి ఆదాయం అనే మూడు అంశాలతో దీనిని గణిస్తారు.

ఆర్థికాభివృద్ధిని మాపనం చేయడానికి మొదట్లో ఎక్కువ మంది తలసరి ఆదాయాన్ని ఆమోదించినప్పటికీ నేడు HDIని సమగ్ర సూచీగా భావిస్తున్నారు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

1. సాధారణంగా ఆర్థికవృద్ధికి కొలమానం ఏది?
   ఎ) తలసరి ఆదాయం బి) తలసరి సంపద
   సి) జీవన విధానం డి) ఏదీకాదు

2. ఆర్థికాభివృద్ధికి సూచికగా తలసరి ఆదాయాన్ని తీసుకోవడంలో ప్రధాన పరిమితి ఏమిటి?
   ఎ) ధర దత్తాంశంలోని లోపాలు
   బి) ఉత్పత్తి దత్తాంశంలోని లోపాలు
   సి) దత్తాంశ సేకరణలో లోపాలు
   డి) జీవన విధాన నాణ్యతపై అశ్రద్ధ

3. కింది భావనలలో వరుస క్రమంలో ఏ విధంగా అభివృద్ధి చెందాయో అమర్చండి?(Civils2008)
   1) మౌలిక అవసరాల దృక్పథం
   2) తలసరి ఆదాయ దృక్పథం
   3) మానవాభివృద్ధి సూచీ దృక్పథం
   ఎ) 1 – 2 – 3 బి) 2 – 1 – 3
   సి) 2 – 3 – 1 డి) 1 – 3 – 2

4. భౌతిక జీవన ప్రమాణ సూచీ (PQLI) దేనిపై ఆధారపడి ఉంది? (Endowment E.O.2008)
   ఎ) అక్షరాస్యత శాతం, శిశుమరణ రేటు, ఆయుర్దాయం
   బి) సరిపడ ఆహార సప్లై, నీరు, వసతి, ఆరోగ్య సేవలు
   సి) పరిశుభ్రత వసతులు, విద్య, సంక్షేమ కార్యక్రమాలు
   డి) పైవన్నీ

5. ఆర్థికాభివృద్ధికి నూతన కొలమానం?
   ఎ) తలసరి ఆదాయం బి) సాంకేతిక పరిజ్ఞానం
   సి) ఎగుమతులు డి) మానవాభివృద్ధి సూచిక

6. మానవాభివృద్ధి సూచీని ఏ అంశాల ఆధారంగా నిర్మిస్తారు? (J.L.2006)
   ఎ) అక్షరాస్యత రేటు, శిశుమరణాల రేటు, ఆయుర్దాయం
   బి) అక్షరాస్యత రేటు, ఆయుర్దాయం, ఆదాయం
   సి) అక్షరాస్యత, ఆయుర్దాయం, పరిశుభ్రత
   డి) ఆయుర్దాయం, శిశుమరణ రేటు, పోషణ

7. UNDP ద్వారా 1990 నుంచి వాడుకలో ఉన్న ఆర్థికాభివృద్ధి కొలమానం ఏది? (APPSC2001)
   ఎ) మౌలిక అవసరాల సూచిక
   బి) భౌతిక జీవన ప్రమాణ సూచీ (PQLI)
   సి) మానవాభివృద్ధి సూచీ (HDI)
   డి) ఆదాయ సూచీ

8. ప్రపంచ బ్యాంకుకు చెందిన పర్యావరణ కొనసాగించగలిగే అభివృద్ధి విభాగం వారు గ్రీన్ ఇండెక్స్‌ని అభివృద్ధి చేశారు. దీనిలో భాగం కానిది ఏది? (Civils2005)
   ఎ) సహజ వనరులు బి) ఉత్పత్తైన ఆస్తులు

సి) మానవ వనరులు డి) సాంఘిక ఆస్తులు

9.మానవాభివృద్ధికి చెందిన మూడు అంశాల ఆధారంగా HDIని గణిస్తారు. కిందివాటిలో దానికి సంబంధించనిది ఏది? (Civils2004)

1) దీర్ఘకాలవంతమైన జీవనం, ఆరోగ్యం

2) విద్య, విజ్ఞానం 3) స్త్రీ, బాల్యాభివృద్ధి

4) సాంఘిక న్యాయం, సాధికారత 5) మెరుగైన జీవన ప్రమాణం

ఎ) 5 మాత్రమే బి) 3, 4

సి) 2, 3 డి) 1, 4

10. మహబూబ్-ఉల్-హక్ అభివృద్ధి చేసిన భావన?

ఎ) మూలధన కల్పన బి)మానవాభివృద్ధి సూచీ

సి) జనాభా అధ్యయన సూత్రాలు

డి) సంతులిత వృద్ధి

11.సాంఘిక అంశాలైన ఆయుర్దాయం, అక్షరాస్యత, ఆర్థిక అంశమైన తలసరి ఆదాయంతో గణించిన సూచీ ఏది? (Civils1997)

ఎ) కనీస అవసరాల సూచీ బి) కొనుగోలు శక్తి సూచీ

సి) మానవాభివృద్ధి సూచీ డి) సంక్షేమ సూచీ

12. 'నికర ఆర్థిక సంక్షేమ సూచీ'ని సూచించేది?

ఎ) జాతీయాదాయం + తలసరి ఆదాయం

బి) వాస్తవ స్థూలజాతీయోత్పత్తి + విశ్రాంతి సమయం + మార్కెటేతర కార్యకలాపాలు – పర్యావరణ కాలుష్యానికి అయ్యే వ్యయం

సి) వాస్తవ స్థూలజాతీయోత్పత్తి – విశ్రాంతి సమయం – మార్కెటేతర కార్యకలాపాలు + పర్యావరణ కాలుష్యానికి అయ్యే వ్యయం

డి) జాతీయాదాయం-జనాభా పెరుగుదల రేటు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | D | B | A | D | B | C | D | B | B | C | B |

# మానవాభివృద్ధి సూచిక - భారత్ పరిణామాలు

వివిధ ప్రత్యామ్నాయాల లభ్యత ద్వారా ఆర్థికావసరాలను తీర్చుకునే అవకాశం దేశంలోని ప్రజలకు లభించే స్థితిని బట్టి మానవాభివృద్ధిని కీలక అంశంగా పేర్కొనవచ్చు. మానవాభివృద్ధి సూచిక మూడు ప్రధాన అంశాలకు సంబంధించింది. అవి. 1) దీర్ఘకాలిక, ఆరోగ్యవంతమైన ఆయుఃప్రమాణం; 2) అక్షరాస్యత ప్రైమరీ/సెకండరీ స్థాయి పాఠశాలల్లో నమోదు శాతం 3) తలసరి జీడీపీ లెక్కింపు ఆధారంగా మంచి జీవన ప్రమాణం. ఏ ప్రణాళిక ధ్యేయమైనా చివరికి ప్రజలకు మంచి జీవన ప్రమాణాలను అందించడమే. ప్రత్యేకించి జనాభాలో అధిక శాతం ఉన్న పేద, బలహీన వర్గాల సంక్షేమం మానవ వికాస సూచీని బలపరుస్తుంది.

మానవాభివృద్ధి సూచీ (HDI) =

$$\frac{\text{సాధించిన విలువ – కనీసం సాధించాల్సిన విలువ (Actual Value – Minimum Value)}}{\text{గరిష్ఠంగా సాధించతగ్గ విలువ – కనీసం సాధించాల్సిన విలువ (Maximum Attainable Value – Minimum Value to be attained)}}$$

పై సూత్రం ప్రకారం ఆయుప్రమాణం, అక్షరాస్యత, తలసరి జీడీపీల విలువలు లెక్కించవచ్చు. మానవాభివృద్ధి సూచీ సూత్రం ప్రకారం సాధించిన విలువల మేరకు ప్రపంచ దేశాలను 3 రకాలుగా విభజించారు. 1) 0.5 పాయింట్ల కంటే తక్కువ స్కోర్ చేసిన దేశాలన్నీ అల్ప మానవాభివృద్ధి దేశాలుగా (**ఉదాహరణ:** సబ్‌సహారన్, ఆఫ్రికా దేశాలు); 2) 0.5 నుంచి 0.8 మధ్య పాయింట్లను సాధించిన దేశాలు మాధ్యమిక మానవాభివృద్ధి సాధించిన దేశాలు (**ఉదాహరణ:** చైనా, భారత్, బంగ్లాదేశ్ మొ।।నవి); 3) 0.8 పాయింట్ల కంటే అధికంగా సాధించిన దేశాలు అధిక మానవాభివృద్ధి దేశాలు (**ఉదాహరణ**: ఐస్‌లాండ్, నార్వే, అమెరికా, బ్రిటన్, జర్మనీ, రష్యా మొ।। దేశాలు)

మానవాభివృద్ధి సూచికలకు సంబంధించి భారత్ సాధించిన 2005 నాటి విలువలు – 2007 యుఎన్‌ఓ అభివృద్ధి రిపోర్టులోని వివరాలు:

ఎ) మానవ అభివృద్ధి సూచిక (2005) – 0.619

బి) పుట్టిన సమయంలో అంచనా వేసిన ఆయుఃప్రమాణం (సంవత్సరాలు) – 63.7

సి) అడల్ట్ లిటరసీ (15 సం।।, ఆ పైన) – 61.0%

డి) ప్రైమరీ, సెకండరీ, టెరిషియరీ స్థాయిలన్నింటినీ కలిపి సాధించిన విద్యార్థుల నమోదు – 63.8%

ఇ) సాధించిన తలసరి జీడీపీ (యు.ఎస్ డాలర్ పీపీపీ విలువలు) – 34,522

ఎఫ్) ఆయుఃప్రమాణం – 0.645

జి) జీడీపీ సూచిక – 0.591

భారత్‌లో సామాజిక కార్యక్రమాలపై ప్రభుత్వం ఖర్చు పెడుతున్నప్పటికీ సాధించిన ఆర్థికాభివృద్ధి ఫలితాలు మానవాభివృద్ధికి చెందిన అంశాల్లో ప్రతిబింబించడం లేదని 2007 యుఎన్‌డీపీ(UNDP) రిపోర్టులో పేర్కొనడం గమనార్హం. భారత మానవాభివృద్ధి సూచిక 2000లో 0.5777 నుంచి 2004లో 0.6111కు, 2005లో 0.619కు పెరిగింది. మొత్తం 177 దేశాలతో పోలిస్తే 128వ ర్యాంకు సాధించి మధ్యస్థ దేశాల కేటగిరిలో చేరింది. 2004లో 126వ స్థానంలో ఉండి రెండు పాయింట్లు కోల్పోయి అభివృద్ధిలో మధ్యస్థ దేశాల కేటగిరిలో చేరింది.

**మానవాభివృద్ధి లెక్కింపు విధానం**

| సూచిక | అత్యధిక విలువ | కనీస విలువ |
|---|---|---|
| పుట్టిన సమయంలో ఆశించిన ప్రమాణం | 85 | 25 |
| బడిలో పిల్లలు/వయోజనుల నమోదు శాతం | 100 | 0 |
| సాధించవలసిన తలసరి జీడీపీ (యు.ఎస్. డాలర్ PPP విలువలలో) | 40,000 | 100 |

**NOTES:**

**PPP :** పర్చేజ్ పవర్‌పారిటీ విలువ అంటే కరెన్సీల కొనుగోలు శక్తి సామర్థ్యం ఆధారంగా వస్తువుల విలువలను ప్రకటించడం.

**Source:** UNDP Report 2007

పైన పేర్కొన్న ప్రతి అంశంలోని విలువలను కింది సూత్రం ప్రకారం 0 నుంచి 1 వరకు మధ్య వచ్చే విలువగా గుర్తిస్తారు.

## మానవాభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వ ఖర్చు:

2007-08 భారత ఆర్థిక సర్వే ప్రకారం సామాజిక రంగం, గ్రామీణాభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వ ఖర్చు క్రమేపీ పెరిగింది. 2002-03తో పోలిస్తే విద్యపై జరిగిన ఖర్చులో 86.9 శాతం, ఆరోగ్యంపై 115.9 శాతం, మొత్తం సామాజిక రంగంపై 107.7 శాతం వృద్ధి 2007-08లో కనిపించింది. మొత్తం దేశీయ స్థూల ఉత్పత్తిలో సామాజికరంగంపై జరిగిన ఖర్చు శాతం 2002-03లో 5.77 శాతం ఉండగా 2007-08నాటికి 6.27 శాతానికి పెరిగింది. సామాజిక రంగం మొత్తం ఖర్చులో విద్యపై జరిగిన ఖర్చు శాతం ఎక్కువగా ఉంది. 2002-03 – 2007-08ల మధ్య జరిగిన ఖర్చు పరిశీలిస్తే ఆరోగ్య రంగం మీద జరిగిన ఖర్చు శాతం 21 నుంచి 22 శాతాల మధ్య నిలకడగా ఉంది. ఆరోగ్య రంగంలో ఇంకా ఎక్కువ నిధులు వెచ్చిస్తే తప్ప మన దేశ మానవాభివృద్ధి సూచికలో అధిక పాయింట్లు సాధించలేం. ప్రాంతీయ అసమానతలు, పేదరికం, అన్నివర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పిం

చడం, మౌలిక సౌకర్యాలు, ఆరోగ్యం, విద్య అందరికి అందుబాటులోకి తీసుకురావడం, సాంఘిక భద్రత కల్పించడం దేశంలో మానవ వికాసానికి దోహదం చేస్తాయి. మానవాభివృద్ధి ప్రణాళికలపై ఎక్కువ దృష్టి సారించాలని 11వ ప్రణాళికలో కూడా పేర్కొన్నారు.

## మాదిరి ప్రశ్నలు

**1. మానవాభివృద్ధి సూచీలో ర్యాంకుల సాధనలో ముందంజలో ఉన్న దేశాలకు సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?**

ఎ) సగటు తలసరి ఆదాయం ఎక్కువగా ఉంది

బి) భారత్ కంటే తక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలు మానవాభివృద్ధి సూచికలో ముందంజలో ఉన్నాయి

సి) ఆరోగ్యం, అక్షరాస్యత కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చిన దేశాల్లో తలసరి ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ మానవ అభివృద్ధి సూచికలో ముందంజలో ఉన్నాయి.

డి) అన్నీ సరైనవే

**2. మానవాభివృద్ధి సూచీలో ఇండియా 2005 నాటికి 128వ స్థానంలో ఉన్నదని తెలియజేసిన రిపోర్ట్?**

ఎ) 2007 యుఎన్‌డీపీ　　బి) ప్రపంచ బ్యాంక్

సి) గాట్　　డి) ఏదీ కాదు

**3. 2007 మానవాభివృద్ధి సూచీలో భారత్‌కు లభించిన పాయింట్లు?**

ఎ) 0.619　　బి) 0.743

సి) 0.555　　డి) 0.547

**4. కింది వాటిలో మానవాభివృద్ధి సూచీకి సంబంధించి ఏది సరైంది?**

ఎ) శ్రీలంక భారత్ కంటే ముందున్నది.

బి) పాకిస్థాన్, బంగ్లాదేశ్ భారత్ కంటే వెనుక ఉన్నాయి.

సి) మానవాభివృద్ధి సూచీలో భారత్ మెరుగుదల సాధించినప్పటికీ ఇతర దేశాలు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోయాయి.

డి) పైవన్నీ

**5. మానవాభివృద్ధి సూచీ - 2007లో ప్రథమ స్థానంలో ఉన్న దేశం?**

ఎ) ఐస్‌ల్యాండ్　　బి) నార్వే

సి) జపాన్　　డి) కెనడా

**6. మానవాభివృద్ధిలో ప్రథమ, చివరి స్థానాలు సాధించిన రాష్ట్రాలు?**

ఎ) కేరళ, బీహార్　　బి) కేరళ, అస్సాం

సి) ఆంధ్రప్రదేశ్, గోవా　　డి) కర్నాటక,కేరళ

**7. జాతీయ మానవాభివృద్ధి నివేదిక-2001 ప్రకారం 'బీమారు' (BIMARU)గా ఏ రాష్ట్రాలను పరిగణించారు?**

ఎ) బీహార్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, యూపీ

బి) ఒరిస్సా, పశ్చిమ బెంగాల్

సి) కర్నాటక, గోవా, గుజరాత్

డి) ఏవీ కావు

**8. స్త్రీ, పురుష సమానత్వ సూచీలో కేరళను మించిన రాష్ట్రం?**

ఎ) బీహార్　　బి) ఆంధ్రప్రదేశ్

సి) గుజరాత్　　డి) హిమాచల్ ప్రదేశ్

**9. మానవాభివృద్ధిని నిర్ణయించే ప్రాతిపదికలు?**

ఎ) విద్య　　బి) తలసరి ఆదాయం

సి) ఆయుఃప్రమాణం　　డి) అన్నీ

**10. మహబూబ్-ఉల్-హక్ ప్రత్యేకత?**

ఎ) హెచ్‌డీఐ సూచిక తయారు చేసిన వ్యక్తి

బి) నోబెల్ గ్రహీత

సి) పాకిస్తాన్ రాయబారి

డి) యుఎన్ఓ (UNO) ప్రతినిధి

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 డి | 2 ఎ | 3 ఎ | 4 డి | 5 ఎ |
| 6 ఎ | 7 ఎ | 8 డి | 9 డి | 10 సి |

# మానవాభివృద్ధి నివేదికలో భారతదేశ స్థానం..

### జనాభా ఒత్తిడి

అభివృద్ధి చెందుతున్న దేశాలు అధిక జనాభా ఒత్తిడిని ఎదుర్కొంటాయి. జనాభా పరిణామ సిద్ధాంతంలో రెండో దశలో ప్రవేశించి ఉంటాయి. భారతదేశం 1921 నుంచి జనాభా పరిణామ సిద్ధాంతం రెండో దశలో ప్రవేశించింది. 1921 పూర్వం మన దేశంలో జనన, మరణ రేట్లు రెండూ ఎక్కువగానే ఉండేవి. 1921 తర్వాత జననరేటు తగ్గుదల కంటే మరణరేటు తగ్గుదల ఎక్కువ ఉండటం వల్ల జనాభా విస్ఫోటనం సంభవించింది. అందుకే 1921ని గొప్ప విభాజక సంవత్సరంగా పిలుస్తారు. 1981 నుంచి జనాభా వృద్ధిరేటులో తగ్గుదల కనిపిస్తుంది. అందువల్ల 1981ని గ్రేట్ ఇయర్‌గా పిలుస్తారు. 1991–2001 మధ్య భారత జనాభా వృద్ధిరేటు 21.3 శాతం కాగా, వార్షిక వృద్ధిరేటు 1.93 శాతం. జనాభా పెరగటం వల్ల శ్రామిక శక్తి పెరిగి నిరుద్యోగ సమస్య ఏర్పడుతుంది.

### ప్రచ్ఛన్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉండే నిరుద్యోగిత నిర్మాణాత్మకమైంది, శాశ్వతమైంది. ఇది మూలధనం కొరత వల్ల ఏర్పడుతుంది. అమలులో ఉన్న వేతనానికి పని చేయడానికి సిద్ధపడినప్పటికీ, పని లభ్యంకాని పరిస్థితిని నిరుద్యోగిత అంటారు. మన దేశంలో నిరుద్యోగితతో పాటు వ్యవసాయరంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఎక్కువగా కనిపిస్తుంది. ఒక రంగంలో అవసరానికి మించి శ్రామికులు పని చేస్తుంటే వారిని ప్రచ్ఛన్న నిరుద్యోగులు అంటారు. వారిని తొలగించినా మొత్తం ఉత్పత్తి మారదు. అంటే వారి ఉపాంత ఉత్పత్తి '0' లేదా రుణాత్మకంగా ఉంటుంది. జనాభా ఒత్తిడి, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లేకపోవటం దీనికి కారణం. మరోవైపు పట్టణాల్లో పారిశ్రామిక, విద్యావంతుల నిరుద్యోగిత కనిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రచ్ఛన్న నిరుద్యోగితతో పాటు రుణ సంబంధ నిరుద్యోగిత కనిపిస్తుంది. 2004–05 NSSO 61వ రౌండ్ అంచనాల ప్రకారం గ్రామీణ పురుషుల్లో 8 శాతం, పట్టణ పురుషుల్లో 7.5 శాతం నిరుద్యోగిత ఉంది. గ్రామీణ స్త్రీలలో 8.7 శాతం, పట్టణ మహిళల్లో 11.6 శాతం నిరుద్యోగిత ఉంది. దేశంలో నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగితతో పాటు అల్ప ఉద్యోగిత కూడా కనిపిస్తుంది. వ్యక్తుల శక్తి సామర్థ్యాలు, అర్హతల కంటే తక్కువ స్థాయి ఉపాధిలో పాల్గొనడమే అల్ప ఉద్యోగిత.

### మూలధనం కొరత

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆదాయ స్థాయి తక్కువగా ఉండటంతో పొదుపు స్థాయి తగ్గడం, పెట్టుబడికి ప్రోత్సాహం లేకపోవడం వల్ల మూలధన కల్పన తక్కువగా ఉంటుంది. దేశంలో తలసరి మూలధన లభ్యత, మూలధన కల్పనరేటు తక్కువగానే ఉంది. అయితే ఈ మధ్యకాలంలో పొదుపు, పెట్టుబడుల స్థాయి పెరుగుతూ వస్తున్నాయి. 1950–51లో జీడీపీలో పొదుపు శాతం 8.6 శాతం కాగా, 2006–07 నాటికి 34 శాతానికి పెరిగింది. దీనిలో ఎక్కువ గృహరంగం నుంచే వస్తోంది.

2006–07 సీఎస్ఓ నివేదిక ప్రకారం స్థూల దేశీయ పొదుపు 34.8 శాతం కాగా, స్థూల మూలధన కల్పన 35.9 శాతం (జీడీపీలో శాతం).

### ఆదాయ అసమానతలు

అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆదాయ సంపదలో అసమానతలు ఎక్కువగా ఉంటాయి. ప్రపంచ అభివృద్ధి నివేదిక 2001 ప్రకారం మన దేశంలో ఆదాయంలో దిగువనున్న 40 శాతం కుటుంబాల మొత్తం కుటుంబ వ్యయంలో 20 శాతం వ్యయం చేస్తే, పైనున్న 20% కుటుంబాలు 46 శాతం వ్యయం చేస్తున్నాయి. ఆదాయ అసమానతలు గణించేందుకు లారెంజ్ రేఖను వాడతారు. ఆదాయ అసమానత స్థాయిని 'గిని గుణకం' ద్వారా కొలుస్తారు. గిని గుణకం 0–1 మధ్యలో ఉంటుంది. '0' సంపూర్ణ సమానత్వాన్ని '1' అసంపూర్ణ అసమానత్వాన్ని సూచిస్తుంది. మన దేశంలో 1994లో గిని గుణకం 0.297 కాగా, 1997లో 0.378.

అభివృద్ధి ప్రారంభంలో అసమానతలు పెరుగుతాయని తర్వాత దశలో అసమానతలు తగ్గుతాయని, దీన్ని రేఖపై చూపిస్తే తిరగేసిన 'U' (Inverted 'U' hypothesis) ఆకారం వస్తుంది. దీనిని సైమన్ కుజ్‌నెట్స్ ప్రతిపాదించారు.

### తక్కువ మానవాభివృద్ధి

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం అభివృద్ధికి ఆటంకంగా నిలుస్తుంది. మూఢనమ్మకాలు, సంప్రదాయాలు కట్టు బాట్లకు ప్రాధాన్యత ఇచ్చి, కర్మ సిద్ధాంతాన్ని నమ్మలేదు. 2001 జనాభా లెక్కల ప్రకారం మన దేశ అక్షరాస్యత 65.38 శాతం. అంటే 35 శాతం మంది నిరక్షరాస్యులే. విద్య, శిక్షణ, పరిశోధన, ఆరోగ్యంపై చేసే పెట్టుబడులే మానవ మూలధనం. 2004లో ప్రాథమిక విద్య, ఉన్నత విద్య పరిశోధన అభివృద్ధిపై ప్రభుత్వ వ్యయం జీడీపీలో కేవలం 3.3 శాతం మాత్రమే. ఆరోగ్యంపై వ్యయం కూడా కేవలం 0.9 శాతం మాత్రమే. యూఎన్‌డీపీ 2008 మానవాభివృద్ధి నివేదిక (హెచ్‌డీఐ) ప్రకారం 179 దేశాల్లో భారతదేశానికి 132వ స్థానం లభించింది. 2007 నివేదికలో 128 స్థానంలో నిలిచింది.

## తక్కువ జీవన ప్రమాణ స్థాయి

మన దేశంలో పోష్టికాహారం కొరత, తీసుకునే ఆహారంలో పప్పుధాన్యాలు, ప్రోటీన్లు, విటమిన్ల లోపం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ అభివృద్ధి సూచికల ప్రకారం 46 శాతం పిల్లలు, 60 శాతం తల్లులు పోష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం 86 శాతం కుటుంబాలు మాత్రమే సురక్షిత మంచినీటిని పొందుతున్నాయి. సురక్షిత మంచినీటి కొరత వల్ల వ్యాధులతో పోరాడే శక్తి తగ్గి, శ్రామిక సామర్థ్యం తగ్గుతుంది. 2001 లెక్కల ప్రకారం 52 శాతం కుటుంబాలు మాత్రమే శాశ్వత ఇళ్లలో నివసిస్తున్నారు. 34.5 శాతం గృహాలకు రేడియో, టీవీ, టెలిఫోన్, సైకిల్, స్కూటర్ వంటి కనీస వస్తువులు కూడా లేవు.

## జనాభా సంపద లక్షణాలు

అధిక జనసాంద్రత, అల్ప ఆయుర్దాయం, అధిక శిశు మరణాల రేటు లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్రపంచ సగటు జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 50 మంది మాత్రమే. అధిక జనాభా కలిగిన చైనా జనసాంద్రత (141) కంటే భారత జన సాంద్రత ఎక్కువ (చ.కి.మీ.కు 324). దీని వల్ల భూమి, సహజవనరులపై భారం పడుతుంది.

అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే, భారతదేశంలో పిల్లల జనాభా శాతం ఎక్కువ. అనుత్పాదక జనాభా ఎక్కువగా ఉండటం వల్ల, ఉత్పాదక జనాభాపై ఆధారపడే వారి భారం పెరుగుతుంది. అయితే మన దేశంలో పిల్లల శాతం తగ్గుతూ, పని చేసే జనాభా శాతం నెమ్మదిగా పెరుగుతోంది.

2026 నాటికి 15-64 ఏళ్ల మధ్య జనాభా శాతం 60.4 శాతానికి పెరగగలదని అంచనా. ఉత్పాదక జనాభా పెరగడాన్ని డెమోగ్రాఫిక్ డివిడెండ్ అంటారు. సగటు ఆయుర్దాయం కూడా తక్కువే (65 ఏళ్లు). 2003కి శిశు మరణాల రేటు (ప్రతి 1000 జననాలకు 60) ఎక్కువగానే ఉంది.

# MODEL QUESTIONS

1. గ్రేట్ డివైడింగ్ ఇయర్ అని పేర్కొనే సంవత్సరం?
   ఎ) 1911 బి) 1921
   సి) 1951 డి) 1981
2. ప్రస్తుతం భారత జాతీయాదాయంలో అత్యధిక శాతం వాటా ఏ రంగం నుంచి వస్తోంది?
   ఎ) వ్యవసాయం బి) పారిశ్రామిక
   సి) సేవలు డి) ప్రాథమిక
3. ఏ రకమైన నిరుద్యోగుల ఉపాంత ఉత్పాదకత శూన్యం/రుణాత్మకంగా ఉంటుంది.?
   ఎ) రుతు సంబంధిత నిరుద్యోగులు
   బి) విద్యావంతుల్లో నిరుద్యోగిత
   సి) చక్రీయ నిరుద్యోగిత
   డి) ప్రచ్ఛన్న నిరుద్యోగిత
4. NSSO 61వ రౌండ్ అంచనాల ప్రకారం గ్రామీణ పురుషుల్లో నిరుద్యోగిత శాతం?
   ఎ) 8 బి) 7.5 సి) 8.7 డి) 11.6
5. స్థూల దేశీయ పొదుపులో అత్యధిక వాటా ఏ రంగం నుంచి లభ్యమవుతోంది?
   ఎ) ప్రభుత్వ బి) కార్పొరేటు
   సి) గృహ డి) విదేశీ
6. లారెంజ్ వక్రరేఖ దేన్ని కొలవడానికి ఉప యోగపడుతుంది?
   ఎ) ఆదాయ పంపిణీ బి) దారిద్ర్యం
   సి) నిరుద్యోగిత డి) జనాభా

సమాధానాలు : 1- బి 2 - సి 3 - డి 4 - ఎ 5 - సి 6 - ఎ

**2001 జనాభా లెక్కల ప్రకారం వివిధ వయో వర్గాలలో జనాభా శాతం**

| వయో వర్గం | జనాభాలో శాతం |
|---|---|
| 0 - 14 | 33.5 |
| 15 - 64 | 61.5 |
| 65 సం॥పైన | 5.0 |

**స్థూల దేశీయ పొదుపులో భాగాలు (జీడీపీలో పొదుపు శాతం)**

| | 1950-51 | 2006-07 |
|---|---|---|
| గృహ రంగం | 5.7% | 23.8% |
| ప్రైవేటురంగం | 0.9% | 7.8% |
| ప్రభుత్వ రంగం | 2.0% | 3.2% |
| మొత్తం పొదుపు | 8.6% | 34.8% |

# మానవాభివృద్ధి సూచీలో దిగజారిన భారత్

ఆర్థికాభివృద్ధికి కొలమానంగా జాతీయ తలసరి ఆదాయాలను తీసుకోవడంలో పరిమితులు ఉండటం వల్ల 1990 నుంచి యూఎన్‌డీపీ 'మానవాభివృద్ధి సూచీ'ని గణిస్తోంది. దేశానికి నిజమైన సంపద ప్రజలే. ప్రజల స్వేచ్ఛ, ఎంపికలను విస్తృతపరచడమే ఆర్థికాభివృద్ధి ముఖ్య లక్ష్యం. మానవాభివృద్ధిని సంక్షిప్తంగా కొలిచే సాధనమే ఈ సూచిక. హెచ్‌డీఐ రూపకల్పనలో ఎక్కువ కృషిచేసిన 'మహబూబ్ ఉల్‌హక్' ''ప్రజల ఎంపికలను విస్తృతం చేయటంతో పాటు ప్రజా శ్రేయస్సును పెంపొందించే క్రమాన్ని'' మానవాభివృద్ధి అని నిర్వచించారు.

## హెచ్‌డీఐ నిర్మాణంలో తీసుకొనే అంశాలు

1) ఆయుర్దాయం (Life Expectancy Index (LEI)
2) అక్షరాస్యత (Educational Attainment Index (EAI) (వయోజన అక్షరాస్యత, ప్రాథమిక, ద్వితీయ, తృతీయ విద్యలలో ఉమ్మడి నమోదు నిష్పత్తి)
3) జీవన ప్రమాణం (Standard of Living Index (SLI) (జీవన ప్రమాణాన్ని \$PPPలో తలసరి ఆదాయం ద్వారా గణిస్తారు)

దీనిని HDI = 1/3 (LEI + EAI + SWI) అనే పద్ధతిలో గణిస్తారు. ప్రతిసూచికకు గరిష్ఠ కనిష్ఠ విలువలు ఇస్తారు. యూఎన్‌డీపీ నిర్ణయించిన గరిష్ఠ, కనిష్ఠ విలువలు ఈ విధంగా ఉన్నాయి.

ఈ విలువలను ఉపయోగించి అంశసూచీని గణిస్తారు.

$$\text{అంశసూచీ} = \frac{\text{వాస్తవిక విలువ} - \text{కనిష్ఠ విలువ}}{\text{గరిష్ఠ విలువ} - \text{కనిష్ఠ విలువ}}$$

మానవాభివృద్ధి సూచికపై ఆధారపడి ప్రపంచ దేశాలను మూడు రకాలుగా విభజిస్తారు.

ఎ) తక్కువ మానవాభివృద్ధి దేశాలు- 0.0-0.50
బి) మధ్యస్థాయి మానవాభివృద్ధి దేశాలు - 0.51 నుంచి 0.79
సి) అధిక మానవాభివృద్ధి దేశాలు-0.80 నుంచి 1.0

2005 నాటి గణాంకాల ఆధారంగా 2007 మానవాభివృద్ధి నివేదికను యూఎన్‌డీపీ 2007 నవంబరులో బ్రెజిల్ దేశంలో విడుదల చేసింది. దీనిలో 0.619 సూచీతో భారతదేశం మధ్యస్థాయి మానవాభివృద్ధి దేశాల తరగతిలో నిలిచింది. గత ఏడాది 126వ ర్యాంకు ఉండగా, ప్రస్తుతం 128కి దిగజారింది. బ్రెజిల్ (70), చైనా (81), శ్రీలంక (99), మాల్దీవులు (100), ఈజిప్టు (112) లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు మనకంటే ముందు వరుసలో ఉన్నాయి. భారతదేశ తలసరి ఆదాయం కంటే తక్కువ తలసరి ఆదాయం పొందే బోలివియా, తజికిస్థాన్, కిర్గిస్థాన్ లాంటి దేశాలు మానవాభివృద్ధిలో మనకంటే ముందు వరుసలో ఉన్నాయి. ఈ నివేదికలో ఐస్‌లాండ్ మొదటి ర్యాంక్‌ను, సియెర్రాలియోన్ 177వ ర్యాంక్‌ను పొందాయి.

## ఆర్థిక వృద్ధి-మానవాభివృద్ధి సంబంధం

ఆర్థిక వృద్ధి మానవాభివృద్ధిలో ప్రగతిని పెంచుతుందని కచ్చితంగా చెప్పలేం. **ఉదా:** మన దేశ తలసరి జీడీపీ 3530 (PPP\$)కాగా, ర్యాంకిం గ్‌లో 128వ స్థానం సాధించింది. అదే తజికిస్థాన్ తక్కువ తలసరి జీడీపీ కలిగి ఉన్నప్పటికీ (\$1370) అధిక మానవాభివృద్ధిని కలిగి (0.68) 122వ స్థానంలో ఉంది. తజికిస్తాన్ కంటే భారత్ అధిక వృద్ధిని కలిగినప్పటికీ ఆ వృద్ధి భారత్‌లో ఉత్తమ విద్య, ఆరోగ్య సౌకర్యాలు కల్పించలేకపోయిందని తెలుస్తుంది. తజికిస్థాన్ తక్కువ ఆర్థికవృద్ధితో ప్రజలకు అధిక మానవాభివృద్ధిని అందించగలిగింది.

## వివిధ రాష్ట్రాల్లో హెచ్‌డీఐ

మనదేశంలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన హెచ్‌డీఐలను ఐక్యరాజ్యసమితికి చెందిన 'జనాభా కార్యకలాపాల నిధి' (యూఎన్‌ఎఫ్‌పీఏ), మహ బూబ్ ఉల్-హక్, బిస్వజిత్ గుహలు తయారు చేశారు. యూఎన్‌ఎఫ్‌పీఏ, హక్‌ల హెచ్‌డీఐలోని అంశాలు ఇంచుమించు ఒకేలా ఉన్నాయి. హెచ్‌డీఐ నిర్మాణంలో దాదాపుగా యూఎన్‌డీపీ తీసుకొన్న అంశాలనే హక్, బిస్వజిత్ తీసుకొన్నారు. హక్ మాత్రం అక్షరాస్యత రేటులో పాఠశాల నమోదు నిష్పత్తిని విడిచిపెట్టారు. బిస్వజిత్ గుహ అదనంగా ''జీవన నాణ్యత, పేదరిక నిర్మూలన, పట్టణీకరణ'' అనే మూడు అంశాలను చేర్చి మొత్తం 6 అంశాల సహాయంతో 4 మానవాభివృద్ధి సూచి కలను తయారుచేశారు. మెథడాలజీ మాత్రం యూఎన్‌డీపీ ఉపయోగించిందే. ఆయుర్దాయం, రాష్ట్ర తలసరి ఆదాయం, అక్షరాస్యతలు అనే మూడు అంశాలతో హెచ్‌డీఐ1ని, దీనికి జీవన నాణ్యతను చేర్చి హెచ్‌డీఐ2ని, దీనికి పేదరికాన్ని చేర్చి హెచ్‌డీఐ3ని, దీనికి పట్టణీకరణను చేర్చి హెచ్‌డీఐ 4ని నిర్మించారు. ఈ నాలుగు రకాల సూచీల్లోనూ 'కేరళ' ప్రథమ స్థానంలో ఉంది.

## జాతీయ మనవాభివృద్ధి నివేదిక NHDR 2001

ప్రణాళికా సంఘం రూపొందించిన జాతీయ మానవాభివృద్ధి రిపోర్టును 2002లో ప్రచురించారు. 1981, 1991, 2001 కాలానికి

ప్రణాళిక సంఘం రాష్ట్రాల వారీగా, దేశం మొత్తంగా తయారు చేసింది. దత్తాంశం కొరత కారణంగా 15 రాష్ట్రాలకే 2001 మానవాభివృద్ధి సూచీని రూపొందించింది. యూఎన్‌డీపీ ఉపయోగించిన దీర్ఘకాల జీవనం, విద్యాసాధన, ఆర్థిక సాధనలనే ఇది కూడా ఉపయోగించినా కొద్దిపాటి వ్యత్యాసం ఉంది. ఈ సూచికలో ఆంధ్రప్రదేశ్‌ది 10వ స్థానం (0.416).

| అంశం | యూనిట్ | గరిష్ఠ విలువ | కనిష్ఠ విలువ |
|---|---|---|---|
| 1) ఆయుర్దాయం (జననం నుంచి) | సంవత్సరాల్లో | 85 | 25 |
| 2) అక్షరాస్యత | శాతంలో | 100 | 0 |
| 3) జీవన ప్రమాణం (తలసరి ఆదాయం) | కొనుగోలు శక్తి సమానతలో($PPP) | 40,000 | 100 |

భారతదేశంలో హెచ్‌డీఐ మెరుగవుతూ వస్తోంది. 1981లో 0.302, 1991లో 0.381, 2001లో 0.472కి ఈ సూచీ పెరిగింది. అయితే అంతర్జాతీయ ప్రమాణాలను ఆధారంగా తీసుకుంటే భారత హెచ్‌డీఐ విలువ 0.5 కంటే తక్కువగా ఉంటూ అల్పమానవాభివృద్ధి దేశాల స్థానంలో కనపడుతుంది. 0.638 సూచీతో కేరళ మొదటి స్థానంలో, 0.367 సూచీతో బీహార్ దిగువ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ 0.416 సూచీతో 10వ స్థానంలో ఉంది. ఆర్థికంగా మెరుగైన రాష్ట్రాలు హెచ్‌డీఐలో కూడా మెరుగైన స్థానంలో, పేద రాష్ట్రాలు హెచ్‌డీఐలో వెనుకబాటుతనాన్ని సూచిస్తున్నాయి. అయితే మధ్య ఆదాయం గల రాష్ట్రాల్లో ఆర్థికాభివృద్ధికి, హెచ్‌డీఐకి గల సంబంధం అంతస్పష్టంగా కనబడటం లేదు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డీఐ) విలువ వేటి మధ్యలో ఉంటుంది?
   ఎ) 1-100　　బి) 0-1
   సి) 100-100　　డి) పైవేవీ కావు
2. యూఎన్‌డీపీ మానవాభివృద్ధి సూచీలో భాగం కానిది?
   ఎ) తలసరి జీడీపీ
   బి) పుట్టినప్పటినుంచి ఆయుర్దాయం
   సి) ఉమ్మడి ప్రాథమిక, ద్వితీయ, తృతీయ స్థూల నమోదు నిష్పత్తి
   డి) తక్కువ బరువుతో పుట్టిన పిల్లల శాతం
3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2001 నాటి మానవాభి వృద్ధి సూచిక విలువ?
   ఎ) 0.444　　బి) 0.427
   సి) 0.513　　డి) 0.416
4. మానవాభివృద్ధి సూచిక 2001 ఆధారంగా భా రతదేశంలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం?
   ఎ) పశ్చిమ బెంగాల్　　బి) మహారాష్ట్ర
   సి) కేరళ　　డి) పంజాబ్
5. మానవాభివృద్ధి సూచీ ప్రధాన శిల్పి?
   ఎ) పి.ఆర్. బ్రహ్మానందం　　బి) మహబూబ్ ఉల్-హక్
   సి) వి.కె.ఆర్.వి. రావు　　డి) ఆర్.ఎస్. సేన్
6. యూఎన్‌డీపీ మానవాభివృద్ధి సూచీ వర్గీకరణలో భారతదేశం ఏ రకమైన విభజనలో ఉంది?
   ఎ) తక్కువ మానవాభివృద్ధి దేశం
   బి) మధ్యస్థాయి మానవాభివృద్ధి దేశం
   సి) అధిక మానవాభివృద్ధి దేశం
   డి) అత్యల్ప తక్కువ మానవాభివృద్ధి దేశం
7. బిస్వజిత్ గుహ రూపొందించిన హెచ్‌డీఐ4లో లేని అంశం?
   ఎ) జీవన నాణ్యత　　బి) పేదరిక నిర్మూలన
   సి) పట్టణీకరణ　　డి) పిల్లల్లో అల్ప బరువు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|---|
| | B | D | D | C | B | B | D |

# ఆంధ్రప్రదేశ్‌లో మానవాభివృద్ధి

దేశంలో వివిధ ప్రాంతాలు సాధించాల్సిన మానవాభివృద్ధిపై అనేక పరిశోధనలు, వ్యూహాలు పలువురు ఆర్థిక విశ్లేషకులను ఇటీవల ఆకర్షిస్తున్నాయి. జాతీయ స్థాయిలో సాధించామనుకొనే అభివృద్ధి ఫలితాలు వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలు, జిల్లా స్థాయిల్లో కూడా ప్రతిబింబించాలి. పంచవర్ష ప్రణాళికల్లో ప్రాంతాల సమన్వయ అభివృద్ధి (Balance Regional Development) ప్రధాన లక్ష్యంగా నాటి నుంచి నేటి వరకు కొనసాగుతోంది. పేదరికం నిర్మూలన, అక్షరాస్యత సాధన, ఆరోగ్య ప్రమాణాల్లో అభివృద్ధి లాంటి లక్ష్యాల్లో అనేక రాష్ట్రాలు నేటికీ వెనుకబడి మానవ వనరుల అభివృద్ధిలో తారతమ్యాలను తెలియజేస్తున్నాయి. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రక్రియ నిజానికి అసమతాల్యానికి దారితీసిందా అనే సందేహం కలుగుతోంది. వికేంద్రీకరించిన ప్రణాళిక వ్యూహాల ద్వారా వెనుకబడిన జిల్లాలను ప్రాంతాలవారీగా గుర్తించి మానవాభివృద్ధి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించింది.

యుఎన్‌డీపీ(UNDP) నిర్వచనం ప్రకారం మానవాభివృద్ధి ప్రజల కోరికలను తీర్చేందుకు ప్రత్యామ్నాయాలు(choices or substitutes) సృష్టించడంలో, ప్రజలకు విద్య, ఆరోగ్యం, జీవన ప్రమాణాలు, జాతీయ వనరుల వినియోగంలో ప్రజలందరికీ సమాన భాగస్వామ్యం కల్పించడంలో ప్రతిబింబిస్తుంది. మానవాభివృద్ధి లబ్దిదారులు ప్రజలే. యుఎన్‌డీపీ మొట్టమొదట 1990లో మానవాభివృద్ధి నివేదికలను దేశాల స్థాయిలో రూపొందించే ప్రక్రియను చేపట్టింది. అదే విధంగా దేశాల్లోని వివిధ ప్రాంతాలు లేదా రాష్ట్రాల స్థాయిలో కూడా మానవాభివృద్ధి నివేదికలను ఆయా రాష్ట్రాలు తయారు చేయాలని సూచించింది.

రాష్ట్రాల స్థాయిలో మానవాభివృద్ధి నివేదికను మొట్టమొదట మధ్యప్రదేశ్ తయారుచేసింది. ఆంధ్రప్రదేశ్ 2007లో తన మొదటి మానవాభివృద్ధి నివేదికను సెంటర్ ఫర్ ఎకనామిక్, సోషల్ స్టడీస్ సంస్థ(CESS) ద్వారా రూపొందింపజేసింది. రాష్ట్రంలోని జిల్లాల మానవాభివృద్ధి స్థాయిలను ఈ నివేదికలోపొందుపర్చారు.

భారతదేశంలో 15 ప్రధాన రాష్ట్రాల మానవాభివృద్ధి సూచీలతో పోలిస్తే, ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉంది (పట్టిక 1). మన రాష్ట్ర మానవాభివృద్ధి సూచీ విలువ 0.298 (1981) నుంచి 0.377 విలువ (1991) నాటికి, 0.416 విలువ (2001) నాటికి సాధించింది. మిగతా దక్షిణాది రాష్ట్రాలు (కర్నాటక, కేరళ, తమిళనాడు) కంటే కూడా ఆంధ్రప్రదేశ్ మానవాభివృద్ధి సూచీ వెనుకబడి ఉంది.(పట్టిక 1).

## జిల్లాల వారీగా మానవాభివృద్ధి సూచిక విలువలు

జిల్లాల వారీగా మానవాభివృద్ధి సూచికలను ఆంధ్రప్రదేశ్ HDR రిపోర్ట్-2007లో 2001 దశాబ్ద ప్రారంభ సంవత్సరాల ఆర్థిక సమాచారం ఆధారంగా తయారు చేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో 11 జిల్లాల మానవాభివృద్ధి సూచికలు రాష్ట్ర స్థాయి మానవ అభివృద్ధి సూచిక 0.537 కంటే తక్కువగా ఉన్నాయి. (పట్టిక 2)

మానవాభివృద్ధి సూచికల్లో హైదరాబాద్ 0.717 విలువతో మొదటి స్థానంలో ఉండగా కృష్ణా, రంగారెడ్డి జిల్లాలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి. (పట్టిక-2). శ్రీకాకుళం (0.453), విజయనగరం (0.402), మహబూబ్‌నగర్ (0.397) మిగతా జిల్లాల కంటే వెనుకబడి ఉన్నాయి.

## మాదిరి ప్రశ్నలు

1. దేశాల స్థాయిలో మానవాభివృద్ధి నివేదికలను తయారుచేసే ప్రక్రియను ఎప్పుడు చేపట్టారు?

ఎ) 1990 బి) 1999 సి) 2007 డి) 1995

2. భారతదేశంలో రాష్ట్రాల స్థాయిలో మానవాభివృద్ధి నివేదికను రూపొందించిన మొట్ట మొదటి రాష్ట్రం?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) మధ్యప్రదేశ్
సి) కర్నాటక డి) ఢిల్లీ

3. కింది వాటిలో ఎపీ హెచ్‌డీఐకి సంబంధించి ఏది సరైంది?

ఎ) దక్షిణాది రాష్ట్రాల్లో హెచ్.డి. ఇండెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉంది.
బి) ఉత్తరాది రాష్ట్రాల కంటే ముందంజలో ఉంది.
సి) దేశంలోనే అగ్రస్థానంలో ఉంది.
డి) ఏదీ కాదు

**పట్టిక : 1 – 15 ప్రధాన రాష్ట్రాల మానవాభివృద్ధి సూచికలు**

| రాష్ట్రం | 1981 | | 1991 | | 2001 | |
|---|---|---|---|---|---|---|
| | విలువ | ర్యాంకు | విలువ | ర్యాంకు | విలువ | ర్యాంకు |
| ఆంధ్రప్రదేశ్ | 0.298 | 9 | 0.377 | 9 | 0.416 | 10 |
| అసోం | 0.272 | 10 | 0.348 | 10 | 0.386 | 14 |
| బీహారు | 0.237 | 15 | 0.308 | 15 | 0.367 | 15 |
| గుజరాత్ | 0.360 | 4 | 0.431 | 6 | 0.479 | 6 |
| హర్యానా | 0.360 | 5 | 0.443 | 5 | 0.509 | 5 |
| కర్నాటక | 0.346 | 6 | 0.412 | 7 | 0.478 | 7 |
| కేరళ | 0.500 | 1 | 0.591 | 1 | 0.638 | 1 |
| మధ్యప్రదేశ్ | 0.245 | 14 | 0.328 | 13 | 0.394 | 12 |
| మహారాష్ట్ర | 0.363 | 3 | 0.452 | 4 | 0.523 | 4 |
| ఒరిస్సా | 0.267 | 11 | 0.345 | 12 | 0.404 | 11 |
| పంజాబ్ | 0.411 | 2 | 0.475 | 2 | 0.537 | 2 |
| రాజస్తాన్ | 0.256 | 12 | 0.347 | 11 | 0.424 | 9 |
| తమిళనాడు | 0.343 | 7 | 0.466 | 3 | 0.531 | 3 |
| ఉత్తరప్రదేశ్ | 0.255 | 13 | 0.314 | 14 | 0.388 | 13 |
| పశ్చిమ బెంగాల్ | 0.305 | 8 | 0.404 | 8 | 0.472 | 8 |
| ఇండియా | 0.302 | | 0.381 | | 0.472 | |

4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో అత్యధిక, అత్యల్ప మానవాభివృద్ధి సూచిక విలువను సాధించిన జిల్లాలు?

ఎ) హైదరాబాద్, మహబూబ్‌నగర్

బి) విజయనగరం, కృష్ణా

సి) రంగారెడ్డి, హైదరాబాద్

డి) ఆదిలాబాద్, హైదరాబాద్

## గ్రూప్ II 2008 పరీక్షలో వచ్చిన ప్రశ్నలు

5. భారత జాతీయ మానవాభివృద్ధి నివేదిక 2001 ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్ మానవాభివృద్ధి సూచిక విలువ?

ఎ) భారతదేశానికి సమానం

బి) భారతదేశ విలువ కంటే అధికం

సి) భారతదేశ విలువ కంటే తక్కువ

డి) భారత HDI సూచిక విలువలో 1/4వ భాగం

6. జాతీయాదాయంలో ఎక్కువ మొత్తం ఏ రంగం నుంచి వస్తోంది?

ఎ) ప్రభుత్వ బి) ప్రైవేటు

సి) స్థానిక డి) ఏదీ కాదు

7. మానవాభివృద్ధి సూచీలో అంశం కానిది?

ఎ) ఆయుఃప్రమాణం

బి) అక్షరాస్యత రేటు, పాఠశాల సగటు సంవత్సరాలు

సి) శిశుమరణాల రేటు

డి) తలసరి ఆదాయం/జీడీపీ

8. యుఎన్‌డీపీ నిర్మిస్తున్న మానవాభివృద్ధి సూచికలో దేనిని తలసరి ఆదాయం లెక్కలోకి తీసుకుంటారు?

ఎ) నికర జాతీయ ఉత్పత్తి (NNP) తలసరి ఆదాయం

బి) స్థూలదేశీయ ఉత్పత్తి (GDP) తలసరి ఆదాయం

సి) స్థూల దేశీయ ఉత్పత్తి (GDP) తలసరి ఆదాయాన్ని అమెరికా డాలర్‌లో కొను గోలు స్థోమత సమానత్వం ప్రకారం

డి) స్థూల దేశీయ ఉత్పత్తి (GDP) తలసరి ఆదాయాన్ని అమెరికా డాలర్లలో మార్కెట్ మారకం రేటు ప్రకారం

9. స్థిర ధరల్లో ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీలను అంచనా వేయడానికి ప్రస్తుత కాలంలో పరిగణించే ఆధారం?

ఎ) 1990-91 బి) 1993-94

సి) 1999-2000 డి) 2000-01

10. భారత జాతీయాదాయాన్ని ఏ పద్ధతి సహాయంతో లెక్కిస్తారు?

ఎ) ఆదాయ బి) ఉత్పత్తి సి) వ్యయ డి) అన్ని

11. దేశం స్థూల జాతీయోత్పత్తి స్థూల దేశీయ ఉత్పత్తి కంటే అధికమ య్యేదెప్పుడు?

ఎ) ఎగుమతులను మించి దిగుమతులుంటే

బి) ధరలు క్షీణిస్తే

సి) దిగుమతులను మించి ఎగుమతులుంటే

డి) నికర విదేశ ఆదాయం ధనాత్మకంగా ఉంటే

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఎ | 2 | బి | 3 | ఎ | 4 | ఎ | 5 | సి |
| 6 | బి | 7 | సి | 8 | సి | 9 | సి | 10 | డి |
| 11 | డి | | | | | | | | |

**పట్టిక 2**

**జిల్లాల వారీగా ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌డీఐ**

| జిల్లా పేరు | విలువ | ర్యాంకు |
|---|---|---|
| శ్రీకాకుళం | 0.453 | 21 |
| విజయనగరం | 0.402 | 22 |
| విశాఖపట్నం | 0.553 | 11 |
| తూర్పు గోదావరి | 0.586 | 6 |
| పశ్చిమ గోదావరి | 0.607 | 4 |
| కృష్ణా | 0.623 | 2 |
| గుంటూరు | 0.599 | 5 |
| ప్రకాశం | 0.532 | 14 |
| నెల్లూరు | 0.565 | 8 |
| చిత్తూరు | 0.558 | 10 |
| కడప | 0.536 | 13 |
| అనంతపురం | 0.456 | 20 |
| కర్నూలు | 0.473 | 19 |
| మహబూబ్‌నగర్ | 0.397 | 23 |
| రంగారెడ్డి | 0.610 | 3 |
| హైదరాబాద్ | 0.717 | 1 |
| మెదక్ | 0.550 | 12 |
| నిజామాబాద్ | 0.504 | 16 |
| ఆదిలాబాద్ | 0.488 | 17 |
| కరీంనగర్ | 0.573 | 7 |
| వరంగల్ | 0.514 | 15 |
| ఖమ్మం | 0.559 | 9 |
| నల్గొండ | 0.481 | 18 |
| ఆంధ్రప్రదేశ్ | 0.537 | |

మూలం: CESS సంస్థ రూపొందించిన మానవాభివృద్ధి నివేదిక- 2007 నుంచి.

# ఆంధ్రప్రదేశ్‌లో మానవాభివృద్ధి నివేదిక

ఆంధ్రప్రదేశ్ మానవాభివృద్ధి నివేదికను రూపొందించే బాధ్యత 'ఆర్థిక సామాజిక అధ్యయన సంస్థ' (CESS Centre for Economic and Social Studies) చేపట్టింది. ఆంధ్రప్రదేశ్‌లో మానవాభివృద్ధి నివేదికను (APHDR) రూపొందించటం ఇదే మొదటిసారి. జనాభా పెరుగుదలను అరికట్టడం, స్వయం సహాయక బృందాల అభివృద్ధిలో రాష్ట్రం ప్రగతిని సాధించడం వల్ల 2004-05 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్ పేదరికం 15%కి తగ్గింది. ఇది దేశ పేదరికం కంటే చాలా తక్కువ. అయితే మరోవైపు మానవాభివృద్ధి సూచికలో బాగా వెనుకబడి ఉన్న 15 రాష్ట్రాలలో 10వ స్థానంలో ఉంది. రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధించినప్పటికీ సామాజికాభివృద్ధిలో బాగా వెనుకబడి ఉంది. దేశంలో అక్షరాస్యత తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. శిశుమరణాల్లో 17 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 11వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు, బాలకార్మికులకు, బడి మానేసిన వారికి పొంతన లేదు.

ఉపాధి అవకాశాలను పరిశీలిస్తే రాష్ట్రంలో సంస్కరణల అమలుకు ముందు 1983 నుంచి 1993- 94 వరకు ఉపాధి రంగంలో అభివృద్ధి 2.7% ఉండగా, సంస్కరణల తర్వాత 1993-94 నుంచి 2004- 05 మధ్య 0.95%కి తగ్గింది. ఇది జాతీయస్థాయి ఉపాధి కంటే చాలా తక్కువ. మరో ఆందోళనకరమైన విషయమేమంటే 1993-2000లతో పోలిస్తే 1999-2005ల మధ్య నిజవేతనాలు తగ్గిపోయాయి. 2004-2005 నాటికి ఆంధ్రప్రదేశ్‌లోని కార్మికుల్లో 94% మంది అసంఘటిత రంగంలోనే ఉన్నారు. ఆర్థికాభివృద్ధి, తలసరి ఆదాయాలలో జాతీయస్థాయి సరాసరితో రాష్ట్రం దగ్గరగా ఉన్నప్పటికీ మానవాభివృద్ధి సూచికలో, ఉపాధి అవకాశాల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ బాగా వెనుకబడి ఉంది. జిల్లాలవారీగా మానవాభివృద్ధిని పరిశీలిస్తే 1993-94 కాలంలో హెచ్‌డీఐ ర్యాంకులో హైదరాబాద్ మొదటి స్థానంలో, కృష్ణా ద్వితీయస్థానంలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ 22వ స్థానంలో, విజయనగరం 23వ స్థానంలో ఉన్నాయి. 2004-05 కాలానికి పరిశీలిస్తే హైదరాబాద్, కృష్ణాలు మొదటి రెండు స్థానాల్లో ఉండగా, విజయనగరం ఒక స్థానం పైకి వెళ్లి 23 నుంచి 22కు వచ్చింది. మహబూబ్‌నగర్ ర్యాంక్ 22 నుంచి 23కి దిగజారింది. హైదరాబాద్ హెచ్‌డీఐ విలువ 0.717 కాగా మహబూబ్‌నగర్ 0.397 సూచీ విలువతో ఉన్నాయి. మానవ పేదరిక సూచీ(హెచ్‌పీఐ)లో హైదరాబాద్ మొదటి స్థానంలో, రంగారెడ్డి రెండో స్థానంలో ఉన్నాయి (2001 ర్యాంకింగ్స్). విజయనగరం 23 ర్యాంక్‌లో, మహబూబ్‌నగర్ 22 ర్యాంక్‌లో ఉన్నాయి. లింగ సంబంధ అభివృద్ధి సూచీ(జీడీఐ)లో 2001 నాటికి హైదరాబాద్, రంగారెడ్డి మొదటి రెండు స్థానాల్లో ఉండగా, మహబూబ్‌నగర్ 23వ స్థానంలో, విజయనగరం 22వ స్థానంలో ఉంది. 'లింగ సాధికారత కొలమాన సూచీ' (GEMI)లో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో, తూర్పు గోదావరి ద్వితీయ స్థానంలో ఉండగా మహబూబ్‌నగర్ 23వ స్థానంలో, వరంగల్ 22వ స్థానంలో ఉంది.

హెచ్‌డీఐ, హెచ్‌పీఐ, జీడీఐలలో హైదరాబాద్ జిల్లా మొదటి స్థానంలో ఉండగా, జీఈఎంలో మా త్రం 16వ స్థానంలో ఉంది. అంటే స్త్రీ సాధికారతను అందించడంలో వెనుకబడి ఉంది. బాలికల్లో స్త్రీ పురుష నిష్పత్తి తక్కువగా ఉండటం, మహిళలపై హింసాత్మక చర్యల వల్ల జీఈఎంఐ విలువ హైదరాబాద్‌లో తక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో శిశు మరణాల రేటు 1991లో 73 ఉండగా, 2005 నాటికి 57కి తగ్గింది. ఇదేకాలంలో కేరళలో 16 నుంచి 14కి తగ్గింది. కేరళ శిశుమరణరేటు కంటే మనరాష్ట్రంలో ఐఎంఆర్ ఎక్కువగా ఉన్నప్పటికీ జాతీయ సగటు 58 కంటే కొంచెం తక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో బాల కార్మికుల సమస్య తీవ్రంగా ఉంది. 1993-94 లో బాలకార్మికులు రాష్ట్రంలో 14.8% కాగా, 2004 -05 నాటికి 6.5%కి తగ్గింది. ఇదే కాలంలో దేశంలో 6.3% నుంచి 3.3%కి తగ్గింది. జాతీయ సగటుతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో బాల కార్మికులు రెండింతలు న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలకార్మికులు మరీ ఎక్కువ ఉన్నారు. 2001లో ప్రణాళిక సంఘం మొదటి మానవాభివృద్ధి నివేదికను రూపొందించిన తర్వాత ప్రతి రాష్ట్రం తన సొంత మానవాభివృద్ధిని వేదికలను రూపొందించుకోవాలని ప్రోత్సహిస్తోంది. దీనికి ప్రతిస్పందించి మధ్యప్రదేశ్ రాష్ట్రం మొదటిసారిగా మానవాభివృద్ధి నివేదికను తయారుచేసింది. తర్వాత పంజాబ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ మొదలైన రాష్ట్రాలు తయారుచేశాయి.

**1999-2000 ధరలలో జీఎస్‌డీపీలో ప్రాథమిక రంగం వాటా**

| రంగం | 2004-05(R) | 2007-08(A) |
|---|---|---|
| 1. వ్యవసాయం అటవీ సంపద మత్స్య సంపద | 26.13% | 24.32% |
| 1.1 ఎ) వ్యవసాయం | 15.28% | 14.67% |
| బి) పశు సంపద | 7.51% | 6.77% |
| 1.2 అటవీ సంపద | 0.81% | 0.66% |
| 1.3 చేపల పెంపకం | 2.53% | 2.22% |
| 2. మైనింగ్, క్వారీయింగ్ | 3.01% | 3.93% |
| ప్రాథమిక రంగం | 29.14% | 28.25% |

## వ్యవసాయ రంగం తోడ్పాటు

ఆంధ్రప్రదేశ్ దేశ భౌగోళిక విస్తీర్ణంలో 8.37శాతంతో దేశంలో 4వ అతిపెద్ద రాష్ట్రంగా ఉంది. 2006-07 నాటికి నికర సాగుభూమి 102.4

లక్షల హెక్టార్లతో మొత్తం రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 37% ఉంది. 2005-06లో గల 108 లక్షల హెక్టార్ల నికర సేద్య భూమి 2006-07 నాటికి తగ్గింది. రాష్ట్ర ఆదాయంలో (జీఎస్‌డీపీ) 2004-05 నాటికి ప్రాథమిక రంగం వాటా 29.14% ఉండగా 2007-08 ముందస్తు అంచనాలకు 28.2%కి తగ్గింది.

జీఎస్‌డీపీలో ప్రాథమిక రంగం వాటా 1955- 56లో 65% ఉండేది. అది తగ్గుతూ వచ్చి 2007-08 నాటికి 28%కి చేరింది. జీఎస్‌డీపీలో అధిక వాటాదారుగా ప్రస్తుతం తృతీయరంగం ఉంది. రాష్ట్ర ఆదాయానికి కేవలం వ్యవసాయ నుంచి వచ్చే వాటా సుమారు 1/4 వంతుగా ఉంది. 1970ల్లో రాష్ట్ర వరిసాగులో హరిత విప్లవం సంభవించింది. జాతీయస్థాయితో పోలిస్తే జీఎస్‌డీపీ వాటాలో, ఉపాధి వాటాలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం వాటా ఎక్కువే. 1961లో ఉపాధిలో వ్యవసాయం వాటా 69% కాగా 2001 నాటికి 59%కి తగ్గింది. అయితే రాష్ట్రంలో వ్యవసాయేతర రంగంలో ఉపాధి అవకాశాలు నెమ్మదిగా పెరుగుతున్నాయి. వ్యవసాయ పనివారిలో 60% మంది వ్యవసాయ శ్రామికులే. మిగిలినవారు వ్యవసాయ దారులు. మొత్తం వ్యవసాయ పనివారిలో వ్యవసాయదారుల శాతం ఉత్తర కోస్తా ఆంధ్రలో ఎక్కువగా ఉండగా, దక్షిణ కోస్తాలో తక్కువగా ఉన్నారు. దక్షిణ కోస్తాలో వ్యవసాయేతర రంగాలలో పనిచేసే వారి శాతం ఎక్కువ. రాష్ట్రంలో పెద్దతరహా, మధ్యతరహా భూక మతాల విస్తీర్ణం శాతం తగ్గుతూ వస్తోంది. మరోవైపు ఉపాంత చిన్న భూకమతాలు విస్తీర్ణం శాతం పెరుగుతూ వస్తోంది. 2005-06 నాటికి ఉపాంత కమతాలు 61.6% ఉండగా, ఉపాంత చిన్న కమతాలు 80%పైనే ఉన్నాయి. మనరాష్ట్రంలో వ్యవసాయదారుల అనుపాతం నిరంతరం తగ్గుతూ వస్తుంది. వ్యవసాయ శ్రామికుల అనుపాతం పెరుగుతోంది. బీహార్ తర్వాత అత్యధిక వ్యవసాయ శ్రామికులున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వివిధ జిల్లాల మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉంది. తూర్పు గోదావరిలో వ్యవసాయదా రులు 11% ఉండగా వ్యవసాయ శ్రామికులు 51%గా ఉన్నారు. కృష్ణా, గోదావరి ప్రాంతాల్లో వ్యవసాయ శ్రామికులెక్కువగా కేంద్రీకృతమై ఉన్నారు. ఇది భూమిని తిరిగి పునఃపంపిణీ చేసి, భూ సంస్కరణలు అమలు చేయాల్సిన ఆవశ్యకతను సూచిస్తుంది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. ఆంధ్రప్రదేశ్‌లో మానవాభివృద్ధి నివేదికను తయారుచేసింది?
   - ఎ) ఆర్థిక గణాంక శాఖ
   - బి) CESS　　సి) DRDO
   - డి) మానవ హక్కుల సంఘం
2. మానవాభివృద్ధి నివేదిక ప్రకారం సంస్కరణల తర్వాత ఉపాధి అవకాశాల వృద్ధి?
   - ఎ) పెరిగింది　　బి) తగ్గింది
   - సి) మార్పు రాలేదు　　డి) చెప్పలేం
3. హెచ్‌డీఐ, హెచ్‌పీఐ, జీడీఐలలో మొదటి స్థానంలో ఉన్న జిల్లా?
   - ఎ) విజయనగరం　　బి) కృష్ణా
   - సి) హైదరాబాద్　　డి) మహబూబ్‌నగర్
4. మానవాభివృద్ధి సూచీని మొదట రూపొందిం చిన రాష్ట్రం?
   - ఎ) కేరళ　　బి) ఆంధ్రప్రదేశ్
   - సి) ఉత్తరప్రదేశ్　　డి) మధ్యప్రదేశ్
5. 2004-05 నాటికి రాష్ట్ర ఉపాధిలో వ్యవసాయం వాటా?
   - ఎ) 58.5%　　బి) 52%
   - సి) 65%　　డి) 62.5%
6. 2004-05 నాటికి రాష్ట్ర ఆదాయంలో వ్యవసా య రంగం వాటా?
   - ఎ) 24.7%　　బి) 26.7%
   - సి) 28.7%　　డి) 30.7%
7. 2005 నాటికి ఆంధ్రప్రదేశ్ శిశుమరణ రేటు?
   - ఎ) 57　　బి) 58
   - సి) 14　　డి) 60
8. 'లింగ సాధికారిత కొలమాన సూచీ'లో మొదటి స్థానంలో ఉన్న జిల్లా?
   - ఎ) తూర్పు గోదావరి　　బి) వరంగల్
   - సి) హైదరాబాద్　　డి) కృష్ణా
9. 2007 యూఎన్‌డీపీ మానవాభివృద్ధి నివేదికలో భారత మానవాభివృద్ధి సూచీ ఎంత?
   - ఎ) 0.611　　బి) 0.619
   - సి) 0.472　　డి) 0.416

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | B | B | C | D | A | A | A | D | B |

# జాతీయాదాయం - అంశాలు

జాతీయాదాయమనేది ఒక ప్రవాహ చలాంకం (Flow variable). ఒక నియమిత కాలాన్ని దృష్టిలో ఉంచుకొని దీనిని చెబుతారు. ఆర్థికాభివృద్ధి జరగుతున్నదీ లేనిదీ తెలుసుకొనేందుకు, ఆర్థిక వ్యవస్థలో ఏ రంగం పాత్ర ఎంత ఉన్నదీ, వివిధ వర్గాల ప్రజల మధ్య ఆదాయ వ్యత్యాసాలను అంచనా వేసేందుకు, ఆర్థిక వ్యవస్థలో వచ్చే నిర్మాణాత్మక మార్పులు పరిశీలించేందుకు.. జాతీయాదాయ అంచనాలు ఉపయోగపడతాయి.

ఒక దేశంలో సంవత్సర కాలంలో ఉత్పత్తి చేసిన అంతిమ వస్తు సేవలను, వాటి మార్కెట్ ధరలతో గుణిస్తే వచ్చే విలువే ఆ దేశ జాతీయాదాయం.

దేశంలోని శ్రమ, మూలధనాన్ని ఉపయోగించి.. ప్రకృతి వనరుల సహాయంతో ప్రతి ఏడాది భౌతిక, అభౌతిక వస్తువులను కొంత నికర పరిమాణంలో ఉత్పత్తి చేస్తే దానిని నికర వార్షిక ఆదాయం లేదా జాతీయాదాయం అని మార్షల్ నిర్వచించాడు.

### జాతీయాదాయానికి సంబంధించిన ముఖ్య అంశాలు

జాతీయాదాయానికి సంబంధించిన వివిధ భావనలు తెలుసుకొనే ముందు ముఖ్యమైన పదాలను అర్థం చేసుకోవాలి.

### 1. స్థూల నికర విలువలు

- ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనే మూలధన వస్తువులు అరుగు, తరుగుదలకు గురవుతాయి.

  **ఉదాహరణ:** యంత్రాలు, పరికరాలు లాంటి స్థిర మూలధనం ఉపయోగించేటప్పుడు అరుగుదలకు, తరుగుదలకు గురవుతాయి. దీనినే తరుగుదల(Depreciation) అంటారు.
- స్థిర మూలధన వినియోగాన్నే (Consumption of fixed capital) తరుగుదల అంటారు.
- స్థూల విలువలో తరుగుదల కలిసి ఉంటుంది. కాబట్టి తరుగుదలను స్థూల విలువ నుంచి తీసివేస్తే నికర విలువ వస్తుంది.
- తరుగుదలను తీసేయకుండా మొత్తం ఉత్పత్తిని లెక్కిస్తే దానిని స్థూల ఉత్పత్తి అని, తరుగుదలను తీసివేసి ఉత్పత్తిని లెక్కిస్తే దానిని నికర ఉత్పత్తి అని అంటారు.

### 2. దేశీయ, జాతీయ మధ్య తేడా

- దేశ ఆర్థిక కార్యకలాపాలు ఆ దేశ భౌగోళిక ప్రాంతానికి పరిమితమై ఉంటే దానిని దేశీయ ఉత్పత్తి అంటారు. ఇది ప్రాంతానికి ప్రాధాన్యతనిస్తుంది.
- ఒక దేశ పౌరుల ద్వారా ఉత్పత్తి జరిగితే అది జాతీయ ఉత్పత్తికి చెందుతుంది. వీరు ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా ఉత్పత్తి చేయవచ్చు.
- దేశీయ అనేది ప్రాంతానికి చెందినది కాగా జాతీయ అనేది పౌరులకు చెందినది.
- దేశీయకు, జాతీయకు మధ్య తేడా నికర విదేశీ కారక ఆదాయం (Net Factor Income from Abroad)
- నికర విదేశీ కారక ఆదాయం (NFIA) = మన ఉత్పత్తి కారకాలు ఇతర దేశాలకు అందించిన సేవలకు ప్రతిఫలంగా విదేశాల నుంచి పొందిన ఆదాయం – విదేశీ కారకాలు ఉపయోగించుకున్నందుకు మనం చెల్లించే ఆదాయం (Receipts - Paym ents)
- జాతీయ = దేశీయ + నికర విదేశీ కారక ఆదాయం (NFIA)
- దేశీయ = జాతీయ – నికర విదేశీ కారక ఆదాయం (NFIA)
- దేశీయ అనేది సంకుచిత భావన, జాతీయ అనేది విశాల భావన

### 3. నామమాత్రపు, వాస్తవ (Nominal vs. Real)

ప్రస్తుత ఏడాది ధరల్లో జాతీయ ఆదాయాన్ని లెక్కిస్తే దాన్ని నామమాత్ర లేదా ద్రవ్య ఆదాయం అంటారు. స్థిరధరల్లో జాతీయాదాయాన్ని లెక్కిస్తే దాన్ని వాస్తవ జాతీయాదాయం అంటారు. వాస్తవ ఆదాయాన్ని గణించటానికి GNP Deflatorను వాడతారు.

$$\text{GNP డిఫ్లేటర్} = \frac{\text{ప్రస్తుత ధరలలో GNP}}{\text{ధరల సూచీ}} \times 100$$

వాస్తవ జాతీయాదాయం ద్వారా వివిధ కాలాల్లో జాతీయాదాయాన్ని సరి పోల్చవచ్చు.

### 4. మార్కెట్ ధరలు, ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జాతీయాదాయం

మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయమంతా ఉత్పత్తి కారకాలకు చేరదు. మార్కెట్ ధరల్లో పరోక్ష పన్నులు ఇమిడి ఉంటాయి. ఈ పన్నులు పోనూ మిగిలిన ఆదాయమే ఉత్పత్తి కారకాల మధ్య పంపిణీ అవుతుంది. అలాగే కొన్ని వస్తువుల ఉత్పత్తికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. సబ్సిడీ మేరకు మార్కెట్‌లో వస్తు ధరలు తగ్గుతాయి. అలాంటపుడు మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయం కంటే ఉత్పత్తి కారకాలకు వచ్చిన ఆదాయం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఉత్పత్తి కారకాల దృష్ట్యా ఆదాయం పొందాలంటే మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయంలో నుంచి పరోక్ష పన్నులను తీసివేసి సబ్సిడీలను కలపాలి. ఈ రెండింటికీ మధ్య వ్యత్యాసం నికర పరోక్ష పన్నులు మాత్రమే.

నికర పరోక్ష పన్నులు = పరోక్ష పన్నులు – సబ్సిడీలు

# జాతీయాదాయం-మదింపు పద్ధతులు

వస్తుసేవల ఉత్పత్తి వల్ల ఆదాయం లభిస్తుంది. ఆదాయం వల్ల వ్యయం జరుగుతుంది. వ్యయం తిరిగి ఉత్పత్తికి దారితీస్తుంది. అంటే ఆర్థిక వ్యవ స్థలో ఉత్పత్తి, ఆదాయం, వ్యయం, సమానంగా ఉంటాయి.




జాతీయాదాయాన్ని మూడు పద్ధతుల ద్వారా లెక్కించవచ్చు.

అవి: 1) ఉత్పత్తి మదింపు పద్ధతి,

2) ఆదాయ మదింపు పద్ధతి,

3) వ్యయ మదింపు పద్ధతి

## ఉత్పత్తి మదింపు పద్ధతి

సైమన్ కుజ్‌నెట్స్ దీనిని 'ఉత్పత్తి సేవా పద్ధతి' అని పిలిచారు. దీనిని ఇన్వెంటరీ పద్ధతి, విలువ చేర్చిన పద్ధతి, Industrial Origin Method అని కూడా పిలుస్తారు. ఆర్థిక వ్యవస్థలో గల ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల్లో నమోదైన అంతిమ ఉత్పత్తిని వాటి మార్కెట్ ధరలతో గుణిస్తే మొత్తం ఉత్పత్తి విలువ వస్తుంది. అయితే ఒక రంగం ఇతర రంగాల నుంచి కొన్న వస్తువులను మినహాయించాలి. స్థూలదేశీయోత్పత్తికి, విదేశీ నికర కారక ఆదాయాన్ని కలిపి, తరుగుదల తీసివేస్తే నికర జాతీయోత్పత్తి వస్తుంది. మార్కెట్ ధరలలో ఉన్న NNPకి పరోక్ష పన్నులు తీసివేసి, సబ్సిడీలు కలిపితే ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర జాతీయాదాయం వస్తుంది.

### ఉత్పత్తి మదింపు పద్ధతిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. ఒక వస్తువును రెండుసార్లు లెక్కించరాదు
2. స్థిర ధరల్లోనే జాతీయోత్పత్తిని గణించాలి
3. పాత వస్తువులను కలపరాదు
4. స్వయం వినియోగాన్ని కలపాలి
5. మధ్యంతర వస్తువులను కలపరాదు

## ఆదాయ మదింపు పద్ధతి

ఈ పద్ధతి జాతీయాదాయాన్ని పంపిణీ దృక్కోణం నుంచి తెలియజేస్తుంది. దీనిని కారకాల చెల్లింపు పద్ధతి, వాటాల పంపిణీ పద్ధతి అని అంటారు. వివిధ ఉత్పత్తి కారకాల ఆదాయాలు కలపడం ద్వారా జాతీయాదాయాన్ని పొందవచ్చు. భూమికి వచ్చే బాటకం, శ్రమకు వేతనం, మూలధనానికి వడ్డీ, వ్యవస్థాపనకు లాభాలు కలపడం ద్వారా జాతీయాదాయాన్ని పొందవచ్చు. దీనికి స్వయంఉపాధి ద్వారా వచ్చే మిశ్రమ ఆదాయాన్ని కలపాలి.

### ఆదాయ మదింపు పద్ధతిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. జాతీయాదాయాన్ని మదింపు చేసేటపుడు బదిలీ చెల్లింపులు, చట్ట వ్యతిరేక ద్రవ్యం, గాలివాటు లాభాలను, గృహ సేవలను మినహాయించాలి.
2. పాత వస్తువుల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయాన్ని తీసుకోకూడదు.

## వ్యయ మదింపు పద్ధతి

ఒక సంవత్సర కాలంలో వ్యక్తులు, సంస్థలు, ప్రభు త్వం వినియోగ వస్తువులపై కాని, ఉత్పాదక వస్తువు లపై కాని పెట్టిన మొత్తం ఖర్చును మదింపు చేస్తే జాతీయాదాయం వస్తుంది. దీనిని వినియోగం, పెట్టుబడి పద్ధతి అంటారు.

GDP = C + I + G + (x M)

∴ x-m = నికర ఎగుమతులు

దీనికి విదేశీ నికర కారక ఆదాయం కలిపి, తరుగు దల తీసివేసి, నికర పరోక్ష పన్నులు తీసివేస్తే జాతీ యాదాయం వస్తుంది.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. ప్రభుత్వం బదిలీ చెల్లింపులపై, షేర్లు, బాండ్లు కొనుగోలుపై, ముందు సంవత్సర ఉత్పత్తిపై, మధ్యంతర వస్తువులపై చేసిన వ్యయాలను కలిపి లెక్కించరాదు.

## భారతదేశంలో అవలంబించే పద్ధతులు

మన దేశంలో విశ్వసనీయ దత్తాంశాలు లేకపోవడం వల్ల ఏ ఒక్క పద్ధతిని ఉపయోగించి సంపూర్ణంగా జాతీయాదాయాన్ని లెక్కించలేం. అందువల్ల మనదేశంలో వివిధ రంగాల్లో వివిధ పద్ధతులు అవలం భిస్తున్నారు. దీనిని 'మిశ్రమ పద్ధతి' అంటారు.

## జాతీయాదాయ లెక్కింపులో సమస్యలు

1. మనదేశంలో గృహిణులు చేసే సేవలకు విలువ లెక్కించడం కష్టం. అలాగే ప్రభుత్వం అందించే సేవల వల్ల దేశంలో ఎంతమేరకు ఉత్పత్తి పెరిగిందో అంచనా వేయలేం.

2. మన దేశంలో ద్రవ్యేతర రంగం ఉండడం వల్ల మొత్తం ఉత్పత్తిని లెక్కించలేం.
3. చిన్న ఉత్పత్తిదారులు పద్దుల ప్రాధాన్యత గుర్తించక, వాటిని నిర్వహించకపోవడం వల్ల సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు.
4. వృత్తి ప్రత్యేకీకరణ లేకపోవడం, ఒకవ్యక్తి ఒకటి కంటే ఎక్కువ వృత్తులలో పనిచేయడం వల్ల అతను ఏదో ఒక వృత్తిలో సంపాదించే ఆదాయాన్నే గణాం కాలకు అందిస్తున్నాడు. దీనివల్ల ఉండాల్సిన ఆదా యం కంటే తక్కువ ఆదాయం కనిపిస్తుంది.
5. పెద్ద వ్యాపారస్తులు ఆదాయ పన్ను నుంచి తప్పించుకోవడానికి తప్పుడు లెక్కలు చూపిస్తారు.
6. చట్ట వ్యతిరేకమైన ద్రవ్యం భారత్‌లో ఎక్కువ. దీనిని జాతీయాదాయంలో లెక్కించడం కష్టం.

### ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. జాతీయాదాయం అంటే? (ASO2008)
ఎ) C + I + G (x + M)
బి) C + I + G x M
సి) C + I G + x M డి) C + I + G + x M

2. జాతీయాదాయమంటే? (ASO2008)
ఎ) ఉత్పత్తి అయిన వినియోగ వస్తువుల విలువ
బి) ఉత్పత్తి అయిన మూలధన వస్తువుల విలువ
సి) ఉత్పత్తి అయిన మధ్యంతర వస్తువుల విలువ
డి) అన్ని ఉత్పత్తి కారకాలకొచ్చిన ఆదాయం

3. జాతీయాదాయాన్ని లెక్కించేటపుడు ఏ సందర్భంలో ఒక వస్తువిలువ రెండుసార్లు లెక్కింపులోకి వస్తుంది? (ASO2008)
ఎ) వరి ధాన్యం, బియ్యం పరిగణనలోకి తీసుకున్నప్పుడు
బి) వరిధాన్యం, గోధుమను పరిగణనలోకి తీసుకున్నప్పుడు
సి) పండ్లు, గోధుమను పరిగణనలోకి తీసుకున్నప్పుడు
డి) పంచదార, మిరపను పరిగణనలోకి తీసుకున్నప్పుడు

4. నియమిత ఆర్థిక వ్యవస్థలో? (ASO2008)
ఎ) ఎగుమతులు శూన్యం దిగుమతులు సానుకూలం
బి) దిగుమతులు శూన్యం ఎగుమతులు సానుకూలం
సి) ఎగుమతులు, దిగుమతులు శూన్యం
డి) ఎగుమతులు, దిగుమతులు సానుకూలం

5. కేంద్ర గణాంక సంస్థ (CSO)ను స్థాపించిన సంవత్సరం? (గ్రూప్ 2-2000)
ఎ) 1951 బి) 1952 సి) 1947 డి) 1966

6. భారతదేశంలో జాతీయాదాయాన్ని అంచనా వేయడానికి ఉపయోగిస్తున్న పద్ధతులు? (గ్రూప్ 2-2000)
ఎ) ఉత్పత్తి ఆదాయ పద్ధతి
బి) ఉత్పత్తి, వ్యయ మదింపు పద్ధతి
సి) ఆదాయ, వ్యయ మదింపు పద్ధతి
డి) ఉత్పత్తి, ఆదాయ, వ్యయ మదింపు పద్ధతి

7. భారతదేశ జాతీయాదాయంలో అతిపెద్ద వాటా కలిగింది? (JL2007)
ఎ) సేవల రంగం బి) వ్యవసాయం
సి) పారిశ్రామిక రంగం డి) వ్యాపార రంగం

8. జాతీయాదాయం లెక్కింపులో కిందివాటిలో దేనిని మినహాయించాలి?
ఎ) విద్యార్థుల గ్రాంటు బి) ప్రధాన మంత్రి జీతం
సి) వర్తకులు సంపాదించిన లాభాలు
డి) ఇంటి తోటలో పండించిన కూరగాయలు

9. జాతీయాదాయాన్ని లెక్కించడంలో వేటిని మినహాయించాలి? (JL 2007)
ఎ) భద్రతా దళాలపై చేసే ఖర్చు
బి) గృహిణుల సేవలు
సి) బ్యాంకులు పొందే లాభాలు
డి) ఏజెంట్లు పొందే కమీషన్లు

10. జాతీయాదాయ అంచనాలలో డా. వి.కె.ఆర్.వి. రావు ఉపయోగించిన పద్ధతి? (GAZ2006)
ఎ) ఆదాయ పద్ధతి బి) ఉత్పత్తి పద్ధతి
సి) గుణించు పద్ధతి డి) ఆదాయ ఉత్పత్తి పద్ధతులు

11. కిందివాటిలో దేనిని స్థూల జాతీయోత్పత్తిలో చేర్చరు?(గ్రూప్ 2-2003)
ఎ) విదేశాల నుంచి నికర ఆదాయం
బి) బదిలీ చెల్లింపులు
సి) డివిడెండ్లు
డి) పంపిణీ చేయని కార్పొరేట్ లాభాలు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | D | D | A | C | A | D | A | A | B | D | B |

RAMAKRISHNA

# జాతీయాదాయ అంచనాల చరిత్ర

ఒక దేశంలో నిర్ణీత సమయంలో తయారైన వస్తు, సేవల అంతిమ విలువ ఆధారంగా జాతీయ ఆదాయాన్ని లెక్కిస్తారు. జాతీయ ఆదాయాన్ని నిరంతరం అభివృద్ధి చెందే ఒక 'ప్రవాహ' భావనగా (Flow Concept) వర్ణిస్తారు. జాతీయ ఆదాయం దేశ ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక శక్తిని, దేశ ప్రజల ఆర్థిక వాంఛలను తీర్చే శక్తిని తెలుపుతుంది. సీఎస్ఓ (కేంద్ర గణాంకాల సంస్థ) 2009 అంచనాల ప్రకారం దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) ట్రిలియన్ డాలర్లకు (రూ. 49,61,449 కోట్లకు) చేరింది. దాంతో జాతీయ ఆదాయంలో వృద్ధిని సాధించిన ప్రముఖ దేశాల సరసన భారత్ కూడా చేరింది.

## జాతీయాదాయ అంచనాలు

### స్వాతంత్ర్యానికి ముందు:

స్వాతంత్ర్యానికి పూర్వం పలువురు ప్రముఖులు జాతీయాదాయ అంచనా వేశారు. వీటిలో ప్రధానమైనవి.. దాదాబాయి నౌరోజీ (1868), విలియం దిగ్ బై (1899), షిండ్లే షిరాస్ (1911, 1922, 1931), షా, కంబత్తా (shaw & Khambatta): 1921, వీకేఆర్వీ రావ్ (1925 నుంచి 1931), ఆర్సీ దేశాయ్ (1931 -40). అయితే ఈ అంచనాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, కొంత వ్యవసాయేతర ఉత్పత్తుల శాతాన్ని కలిపి జాతీయ ఆదాయాన్ని లెక్కించేవారు. బ్రిటిష్ కాలంలో చేసిన ఈ అంచనాల్లో కొంత శాస్త్రీయ దృక్పథం లోపించిందనే వాదన ఉంది. డాక్టర్ వీకేఆర్వీ రావు ఉత్పత్తుల లెక్కలు (సెన్సెస్ ఆఫ్ అవుట్‌పుట్), ఆదాయ లెక్కలు (సెన్సెస్ ఆఫ్ ఇన్‌కం) పద్ధతుల ద్వారా అంచనాలు వేశారు. ఉత్పత్తి పద్ధతిలో-వ్యవసాయం, గనులు, అడవులు, చేపల పెంపకం, వేట ద్వారా వచ్చిన ఉత్పత్తులు కలిపారు. ఆదాయాల పద్ధతిలో - పరిశ్రమలు, వ్యాపారం, రవాణా, పబ్లిక్ సర్వీసులు, వివిధ వృత్తులు, ఇతర దేశీయ సర్వీసుల నుంచి వచ్చే ఆదాయం కలిసి ఉంటుందని జాతీయ ఆదాయ అంచనాల ద్వారా తెలియజేశారు. 1860-1945ల మధ్యకాలంలో భారత ఆర్థిక వ్యవస్థ తలసరి ఆదాయాభివృద్ధి రేటు 0.5 శాతంతో స్తబ్దంగా ఉండేది. తలసరి ఆదాయం తక్కువగా ఉండటంతో జాతీయాదాయం, ఉత్పత్తులు కూడా తక్కువగా ఉండేవని అంచనా వేశారు.

### స్వాతంత్ర్యానంతరం:

అధికారిక అంచనాల కోసం ప్రభుత్వం మొదటి జాతీయ ఆదాయ అంచనాల కమిటీని 1949 ఆగస్టులో నియమించింది. ఈ కమిటీలో పీసీ మహలనోబిస్, గాడ్గిల్, వీకేఆర్వీ రావు సభ్యులుగా ఉన్నారు. భారతదేశ అన్ని ఆదాయ వనరుల సమగ్ర సమాచారంతో 1954లో ఈ కమిటీ నివేదిక వెలువడింది.

- **సీఎస్ఓ అంచనా ప్రకారం 2009లో దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) ఒక ట్రిలియన్ డాలర్లు.**
- **వ్యవసాయ ఉత్పత్తులు, వ్యవసాయేతర ఉత్పత్తుల శాతాన్ని కొంతవరకు కలిపి జాతీయాదాయాన్ని స్వాతంత్ర్యానికి పూర్వం లెక్కించేవారు.**
- **స్వాతంత్ర్య అనంతరం పీసీ మహలనో బిస్, గాడ్గిల్, వీకేఆర్వీ రావు సభ్యులుగా మొదటి జాతీయదాయ అంచనాల కమిటీని ప్రభుత్వం నియమించింది.**
- **ఆర్థికంగా ఎటువంటి ఒడిదొడుకులు లేని సంవత్సరాన్ని ఆధారిత సంవత్సరంగా ఎంపిక చేస్తారు.**

ఆధారిత సంవత్సర (Base year) ధరలు, ప్రస్తుత ధరలు (current prices) ప్రకారం జాతీయ ఆదాయ అంచనాలను వేస్తారు. ఇప్పటివరకు అయిదు దఫాలుగా నేషనల్ ఇన్‌కం సిరీస్‌ను ప్రకటించారు. 1960 - 61, 1970 - 71, 1980 - 81, 1993 - 94, 1999-2000ల్లో దీనిని ప్రకటించారు. ఆర్థికంగా ఎలాంటి ఒడిదొడుకులు లేని ఏడాదిని ఆధారిత లేదా బేస్ సంవత్సరంగా ఎంపిక చేస్తారు. ఆర్థిక వ్యవస్థలో వస్తున్న నిర్మాణాత్మక మార్పుల ఆధారంగా ప్రతి అయిదేళ్లకు ఆధారిత సంవత్సరాన్ని మార్చాలని కేంద్ర గణాంకాల సంస్థ సలహా ఇచ్చింది.

## మోడల్ ప్రశ్నలు

1. **వీటిలో జాతీయ ఆదాయానికి సంబంధించి సరైంది?**
   ఎ) జాతీయ ఆదాయం దేశ ఉత్పాదక శక్తిని తెలుపుతుంది.
   బి) ప్రజల ఆర్థిక వాంఛలు తీర్చే శక్తిని తెలియజేస్తుంది.
   సి) ఎ మాత్రమే డి) ఎ, బి
2. **మన దేశంలో జాతీయ ఆదాయ అంచనాలు వేసిన మొదటి వ్యక్తి?**
   ఎ) దాదాభాయి నౌరోజి
   బి) వీకేఆర్వీ రావు
   సి) షా డి) విలియం దిగ్ బై
3. **వీటిలో సరికానిది?**
   ఎ)భారత జాతీయ ఆదాయ అంచనాల్లో శాస్త్రీయ దృక్పథం లోపించింది (స్వాతంత్ర్యానికి పూర్వం)
   బి)వ్యవసాయాధారిత ఉత్పత్తులు, కొంత వ్యవసాయేతర ఉత్పత్తుల శాతాల ఆధారంగా జాతీయ ఆదాయ అంచనాలు వేసేవారు.
   సి) విలియం దిగ్ బై 1899లో జాతీయ ఆదాయ అంచనాలు

వేశారు.

డి) వీకేఆర్‌వీ రావు తొలి జాతీయ ఆదాయ అంచనాలు వేశారు

**4. ఉత్పత్తులు, ఆదాయ గణాంకాల ద్వారా జాతీయ ఆదాయ అంచనాలను వేసిన వ్యక్తి?**

ఎ) వీకేఆర్‌వీ రావు బి) జె.ఆర్. హిక్స్

సి) ఎం. ముఖర్జీ డి) ఎస్‌కె ఘోష్

**5. బ్రిటిషర్ల కాలంలో జాతీయ ఆదాయ వృద్ధి తక్కువగా ఉండటానికి కారణం?**

ఎ) తలసరి ఆదాయంలో వృద్ధి రేటు తక్కువగా నమోదు కావడం

బి) బ్రిటిష్ ఆర్థిక దోపిడీ విధానాలు

సి) ఎ, బి డి) ఏదీ కాదు

**6. వీటిని జతపర్చండి?**

i) జాతీయ ఆదాయ అంచనాల కమిటీ

ii) వీకేఆర్‌వీ రావు జాతీయ ఆదాయ అంచనాలు

iii) జాతీయ ఆదాయ అంచనాల కమిటీ మొదటి పూర్తి స్థాయి నివేదిక

1. 1925 – 1931

2. 1949

3. 1951

ఎ) i - 2, ii - 1, iii - 3

బి) i - 1, ii - 2, iii - 3

సి) i - 3, ii - 1, iii - 2

డి) i - 2, ii - 3, iii - 1

### సమాధానాలు

1–ఎ 2–ఎ 3–డి 4–ఎ 5–సి 6–ఎ

# భారతదేశంలో జాతీయాదాయ అంచనాలు

జాతీయాదాయ అంచనాలు ప్రతి సంవత్సరం ఉత్పత్తవుతున్న వస్తుసేవల గురించి తెలియజేస్తాయి. జాతీయాదాయం పెరుగుదల.. దేశాభ్యున్నతికి సూచిక. తలసరి ఆదాయ పెరుగుదల ప్రజల జీవన ప్రమాణ స్థాయిని తెలియజేస్తుంది. వివిధ రంగాల్లో ఉత్పత్తి పోకడలు వేర్వేరుగా తెలుసుకోవడానికి వీలుంటుంది. జాతీయాదాయ లెక్కలు ఉత్పత్తి సాధనాల మధ్య ఆదాయం ఏ విధంగా పంపిణీ అయిందో తెలియజేస్తాయి. మొత్తం ఆదాయంలో వేతనాల శాతం ఎంత? లాభాల వాటా ఎంత? తెలుపుతుంది. దేశంలో జరిగే పెట్టుబడి, పొదుపు, వినియోగానికి సంబంధించిన వివరాలు లేకుండా ప్రణాళికలు తయారుచేయడం అసాధ్యం. అంటే తన ఆర్థిక విధానాలు రూపొందించుకోవడానికి జాతీయాదాయ లెక్కలు తోడ్పడతాయి.

కంబట్టా, అట్కిన్‌సన్, బారింగ్, డేవిడ్, విలియం డిగ్బీ, లార్డ్ కర్జన్, ఆర్. రిప్పన్, ఆర్. హర్న్, కె.టి.షా, వాడియా జోషి, లిప్టన్, బి.యస్. శర్మ మొదలైనవారు జాతీయాదాయాన్ని అంచనా వేశారు. అయితే వీరందరూ వ్యక్తిగతంగా లెక్కిం చడం వల్ల, నిర్ణీత ప్రాంతానికే పరిమితం కావడం వల్ల వీరి లెక్కల్లో శాస్త్రీయత లేదు. కానీ డా. వి.కె.ఆర్.వి. రావు జాతీయాదాయ అంచ నాలు ఎక్కువ శాస్త్రీయతను కలిగినవిగా చెప్పవ చ్చు. వి.కె.ఆర్.వి. రావు 1931-32కు సంబంధించి జాతీయాదాయం రూ.1689 కోట్లు గానూ, తలసరి ఆదాయం రూ.62గా అంచనా వేశారు. వి.కె.ఆర్.వి. రావు ఆర్థిక వ్యవస్థను 1) వ్యవసాయ రంగం (వ్యవసాయం, అటవీ సంపద, గనులు, పశుపోషణ, చేపల పెంపకం మొదలైనవి) 2) కార్పొరేషన్ రంగం అనే రెండు భాగాలుగా విభజించారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి మదింపు పద్ధతిని, కార్పొరేషన్ రంగంలో ఆదాయ మదింపు పద్ధతిని.. జాతీయాదాయాన్ని అంచనా వేయడానికి ఉపయోగించారు. ఈ రెండు రంగాలకు విదేశీ నికర కారక ఆదాయం కలిపితే జాతీయాదాయం వస్తుంది. వి.కె.ఆర్.వి. రావు ఉపయోగించిన పద్ధతిని నేటికి కూడా భారతదేశంలో అనుసరిస్తున్నారు. జె.ఆర్. వోక్స్, ముఖర్జీ, ఎస్.కె. గోస్‌లు 1860-1945ల మధ్య మనదేశ తలసరి ఆదాయ వృద్ధిరేటు 0.5 శాతంగా ఉందని, ఆర్థిక వ్యవస్థ స్తబ్ధతలో ఉందని పేర్కొన్నారు.

## స్వాతంత్ర్యానంతరం జాతాయాదాయ అంచనాలు

జాతీయాదాయ అంచనాల ప్రాముఖ్యత గుర్తించి భారత ప్రభుత్వం 1949లో పి.సి. మహలనోబిస్ అధ్యక్షతన డి.ఆర్. గాడ్గిల్, వి.కె.ఆర్.వి. రావులను సభ్యులుగా జాతీయాదాయం అంచనాల కమిటీని నియమించింది. దీనినే "High Powered Expert Committee" అంటారు. అప్పటికే అంతర్జాతీయ ఖ్యాతి పొందిన సైమన్ కుజ్‌నెట్స్, స్టోన్, డెర్క్‌సన్ సలహాలను ఈ కమిటీ పొందింది. మొదటిసారిగా దేశం మొత్తానికి సంబంధించిన లెక్కలను చేపట్టడం వల్ల జాతీయాదాయ చరిత్రలో దీనిని "Land Mark"గా పిలుస్తారు. 1951లో ప్రథమ నివేదికను, 1954లో తుది నివేదికను అందించింది. మొదటి నివేదికలో 1948-49 ధరల్లో తలసరి ఆదాయం 225 రూపాయలుగానూ, జాతీయా దాయం రూ. 8710 కోట్లుగాను పేర్కొన్నారు. జాతీయాదాయా న్ని శాశ్వత ప్రాతిపదికన లెక్కించ డానికి ఒక సంస్థ అవసరమని భావించి "Central Statistical Organisation" (CSO) 1951లో స్థాపించారు. అప్పటి వరకూ ఉన్న జాతీయాదాయ అంచనాల విభాగాన్ని 1954లో CSOకి అప్పగించారు. CSO జాతీయాదాయాన్ని ప్రస్తుత ధరల్లోనూ, ఆధార సంవత్సర ధరల్లోనూ లెక్కిస్తుంది. 2005 - 2006 నుంచి 1999-2000ను ఆధార సంవత్సరంగా తీసుకున్నారు. రాష్ట్ర గణాంక వివరాల సేకరణలో ఒక ఏజెన్సీకి, మరొక ఏజెన్సీకి తేడాలున్నాయని వాటిని సరిదిద్దేందుకు సి.రంగ రాజన్ అధ్యక్షతన ఒక జాతీయ గణాంక కమిషన్ (NSC)ను నియమించారు.

**నోట్:** ప్రస్తుతం జాతీయాదాయాన్ని CSO గణిస్తుంది.

## ఆర్థిక వ్యవస్థలో ముఖ్య రంగాలు

**ఎ) ప్రాథమిక రంగం:**

వ్యవసాయం, అటవీ సంపద, మత్స్య సంపద, మైనింగ్, క్వారయింగ్‌లను కలిపి ప్రాథమిక రంగంగా పిలుస్తారు. 1950-51లో జాతీయా దాయంలో దీని వాటా 58.7 శాతం ఉండేది. 2006-2007 నాటికి 20.5 శాతానికి తగ్గింది. ప్రాథమిక రంగంలో వ్యవసాయం ప్రధాన వాటాదారు. ఇదేకాలంలో దీని వాటా 50.2 శాతం నుంచి 17.5 శాతానికి తగ్గింది. మత్స్య సంపద వాటా సుమారుగా 1 శాతంగా ఉంది. ఇబ్బంది కలిగించే విషయమేమంటే అటవీ సంపద వాటా ఇదేకాలంలో 6 శాతం నుంచి ఒకటి కంటే తక్కువ శాతానికి పడిపోయింది. మొత్తం మీద పరిశీలిస్తే జాతీయాదాయంలో ప్రాథమిక రంగం వాటా తగ్గుతూ వచ్చి, నేడు మూడో స్థానంలో ఉంది.

**బి) ద్వితీయ రంగం:**

తయారీ, విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, నిర్మాణ రంగాలను ద్వితీయ రంగంగా పిలుస్తారు. 1950-51లో 13.3 శాతంగా ఉన్న ద్వితీయ రంగం వాటా 2006-07 నాటికి 24.7 శాతానికి పెరిగింది. దీనిలో తయారీ రంగం ప్రధాన రంగం. తయారీ రంగంలో గల రిజిస్టర్డ్,

అన్‌రిజిష్టర్డ్ రంగాల్లో రిజిష్టర్డ్ తయారీ రంగం వాటా అధికంగా ఉండటమే కాక 4.4 నుంచి 10 శాతానికి పైగా పెరిగింది. జాతీయాదాయంలో రెండో ప్రధాన వాటాదారుగా ఈ రంగం ఉంది.

**సి) తృతీయ రంగం**

రవాణా, సమాచారం, వర్తకం, బ్యాంకింగ్, ఇన్సూ రెన్స్, రియల్ ఎస్టేట్, కమ్యూనిటీ, వ్యక్తిగత సేవలతో కూడిన రంగాలను తృతీయ రంగం లేదా సేవారంగం అంటారు. 1950-51లో జాతీయాదా యంలో 28 శాతంగా ఉన్న దీని వాటా 2006-07 నాటికి 54.8 శాతానికి పెరిగింది. అంటే జాతీయాదాయంలో సగం కంటే ఎక్కువగా తృతీయ రంగం నుంచే లభ్యమవుతుంది. రవాణా, సమాచారం, వర్తకం వాటా 26 శాతంపై నే ఉంది.

మనదేశంలో ప్రణాళికలు ప్రారంభించిన తర్వాత ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో భాగంగా నిర్మాణాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రాథమిక రంగం వాటా బాగా తగ్గింది. సహజం గా దీనిని ద్వితీయ రంగం భర్తీ చేయాలి. కానీ మనదేశంలో ద్వితీయ రంగంలో ముఖ్యంగా తయారీ రంగంలో వృద్ధి నెమ్మదిగా సాగుతుంది. తగ్గిన ప్రాథమిక రంగం వాటాను ద్వితీయ రంగంతో కాకుండా తృతీయ రంగంతో భర్తీ చేశారు. అంటే మనదేశం వ్యవసాయ రంగ ఆర్థిక వ్యవస్థ నుంచి పారిశ్రామికీకరణ దశ చేరకుండానే దాని తరువాత దశ అయిన సేవారంగం దశకు చేరింది. కాబట్టి పారిశ్రామికీకరణను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయకుండా వ్యవసాయాధార పరిశ్రమలను స్థాపించాలి. పరిశ్రమలు వ్యవసాయ రంగానికి కావాల్సిన ఉత్పాదకాలను సరఫరా చేయాలి. అపుడే అభివృద్ధి చెందుతున్న భారతదే శం అభివృద్ధి చెందిన దేశంగా మారగలదు.

సాధారణంగా ప్రాథమిక రంగాన్ని వ్యవసా య రంగమని (ప్రాథమిక రంగంలో గల గనుల తవ్వకాన్ని మినహాయించాలి), ద్వితీయ రంగాన్ని పారిశ్రామిక రంగమని (ద్వితీయ రంగానికి గనుల తవ్వకాన్ని చేర్చాలి), తృతీయ రంగాన్ని సేవారంగం అని పిలుస్తారు.

**ప్రాక్టీస్ ప్రశ్నలు...**

1. విలువ కూర్పు/కలపడం (Value Added) అంటే? (గ్రూప్ 2-2005)
   - ఎ) స్థూల ఉత్పత్తి-ఉత్పత్తిలో వాడిన మాధ్యమిక వస్తువుల వ్యయం
   - బి) మార్కెట్ ధరల్లో ఎన్ఎన్‌పి
   - సి) వ్యష్టి ఆదాయం-పంచిపెట్టని కంపెనీ లాభాలు
   - డి) మార్కెట్ ధరలలో జిఎన్‌పి
2. కిందివాటిలో ఏది బదిలీ ఖర్చును తెలియజేస్తుంది?
   - ఎ) ఉద్యోగులకు చెల్లించే బకాయిల చెల్లింపులు
   - బి) వాటాదార్లకు చెల్లించే లాభాలు
   - సి) సంస్థలకు చెల్లించే సబ్సిడీలు
   - డి) పదవీ విరమణదారులకు చెల్లించే పెన్షన్లు
3. భారతదేశంలో జాతీయాదాయ అంచనాలు కింది సమస్యను ఎదుర్కొంటున్నాయి?
   - ఎ) ఆదాయ గణాంకాల సేకరణ సమస్య
   - బి) ఆదాయానికి సరైన నిర్వచనం ఇవ్వకపోవడం
   - సి) ద్రవ్యంతో వినిమయం కాని వ్యవహారాలు
   - డి) పైవన్నీ

| జవాబులు | 1 | 2 | 3 |
|---|---|---|---|
| | A | D | D |

# భారతదేశంలో జాతీయాదాయ అంచనాలు

### ప్రభుత్వ, ప్రైవేట్ రంగం

ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలుగా కూడా విభజించవచ్చు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జీడీపీలో ప్రభుత్వ రంగం వాటా పెరుగుతూ 1993-94 నాటికి 25.9 శాతానికి పెరిగింది. నూతన ఆర్థిక సంస్కరణలలో భాగంగా ప్రభుత్వ పెట్టుబడులు ఉపసంహరించుకోవడం వల్ల నెమ్మదిగా దీని వాటా తగ్గుతూ 2005-06 నాటికి 23 శాతానికి పడిపోయింది. ప్రభుత్వ రంగంలో నాన్‌డిపార్టుమెంట్ సంస్థల వాటా ఎక్కువగా ఉంది. జీడీపీలో ప్రైవేట్ రంగం వాటా 70 శాతం ఉంది.

### వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు

కేంద్ర గణాంక సంస్థ (CSO) నిర్వచనం ప్రకారం 'ఏదైనా చట్టం కింద రిజిస్టర్డ్ అయిన రంగం కానీ, ప్రతి సంవత్సరం ఆస్తి-అప్పుల పట్టిని తయారు చేసే సంస్థను కానీ వ్యవస్థీకృత రంగంగా పిలవవచ్చు'. 1980-81లో నికర దేశీయోత్పత్తిలో వ్యవస్థీకృత రంగం వాటా 30 శాతంగా ఉండేది. ఇది పెరుగుతూ వచ్చి 2004-05 నాటికి 42 శాతానికి పెరిగింది. మరోవైపు అవ్యవస్థీకృత రంగం వాటా 70 నుంచి 58 శాతానికి తగ్గింది. జాతీయాదాయంలో వ్యవస్థీకృత రంగం వాటా పెరుగుతూ రావడం ఆశించదగ్గ పరిణామమే అయినప్పటికీ నేటికి సగం కంటే ఎక్కువ వ్యవస్థీకృత రంగం నుంచే లభ్యమవుతుంది.

### గ్రామీణ-పట్టణ రంగాలు

1970-71లో నికర దేశీయోత్పత్తిలో గ్రామీణరంగ వాటా 62.4 శాతంగా ఉండేది. 1999-2000 నాటికి దీని వాటా 48.3 శాతానికి తగ్గింది. మరోవైపు పట్టణ రంగం వాటా 37.6 నుంచి 51.7 శాతానికి పెరిగింది.

### జాతీయ తలసరి ఆదాయ వృద్ధిరేట్లు

ప్రణాళికలు ప్రారంభించిన తర్వాత మన దేశంలో జాతీయ తలసరి ఆదాయాలు పెరుగుతూ వచ్చాయి. అయితే జాతీయాదాయంలోని పెరుగుదల కంటే తలసరి ఆదా యంలో పెరుగుదల తక్కువగా ఉంది. దీనికి కారణం జనాభా పెరుగుదలే. 2006-07 సంవత్సరా నికి జాతీయాదాయం రూ. 25,30,494 కోట్లు కాగా తలసరి ఆదాయం 22,535 రూపాయలు. 1951 నుంచి 1980-81 వరకు అంటే ప్రణాళికలు ప్రారంభించిన మొదటి మూడు దశాబ్దాల్లో జాతీయాదాయ వృద్ధిరేటు 3.4 శాతం తలసరి ఆదాయ వృద్ధిరేటు 1.2 శాతంగా ఉండేది. తక్కువగా ఉన్న ఈ వృద్ధిరేటును ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ హిందూ వృద్ధిరేటుగా వ్యాఖ్యానించారు. 1980-81 నుంచి 2000-01 మధ్య అంటే చివరి రెండు దశాబ్దాల్లో జాతీయాదాయ వృద్ధిరేటు 5.6 శాతంగా, తలసరి ఆదాయ వృద్ధిరేటు 3.2 శాతానికి పెరిగింది. అంటే మొదటి మూడు దశాబ్దాల్లో కంటే చివరి రెండు దశాబ్దాల్లో వృద్ధి ఎక్కువగా ఉంది.

మనదేశంలో అత్యధిక వృద్ధి రేట్లు నమోదైన సంవత్సరాలు

1967-68 → 8.1%
1975-76 → 9.0%
1988-89 → 10.5%
2003-04 → 8.5%
2005-06 → 9.4%
2006-07 → 9.6%
2007-08 → 8.7%

మనదేశంలో అత్యధిక వృద్ధిరేటు 1988-89లో 10.5% సాధించారు. రెండో అధిక వృద్ధిరేటు 2006-07 లో సాధించారు.

### ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. ఇప్పటి వరకు అత్యధిక జీడీపీ వృద్ధిరేటు నమోదైన సంవత్సరం
   ఎ) 2006-07 బి) 2005-06
   సి) 1988-89 డి) 2003-04
2. Double Counting అనేది? (JL2003)
   ఎ) జాతీయాదాయాన్ని తక్కువగా అంచనా వేయడం
   బి) జాతీయ ఉత్పత్తిని ఎక్కువగా అంచనా వేయడం
   సి) జాతీయ ఉత్పత్తిని Distorting చేయడం
   డి) జాతీయ ఉత్పత్తి మీద తప్పుడు ముగింపు ఇవ్వడం
3. ప్రస్తుతం మనదేశంలో జాతీయాదాయాన్ని స్థిర ధరలలో అంచనా వేయడానికి ఆధార సంవత్సరం ఏది?
   ఎ) 1993-94 బి) 1996-97
   సి) 1999-2000 డి) 2001-02
4. భారతదేశం 2003-04లో వాస్తవిక స్థూల దేశీయోత్పత్తిలో 8 శాతం కంటే ఎక్కువ వృద్ధిరేటు సాధించింది. కిందివాటిలో ఏ మూడు సంవత్సరాల్లో వాస్తవిక స్థూల దేశీ యోత్పత్తిలో 8 శాతం కంటే

ఎక్కువ వృద్ధిరేటు సాధించింది.

ఎ) 1967-68, 1975-76, 1988-89

బి) 1966-67, 1980-81, 1994-95

సి) 1955-56, 1982-84, 2001-02

డి) 1972-73, 1985-86, 1999-2000

| జవాబులు | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| | C | B | C | A |

# జాతీయాదాయం-భావనలు

## జాతీయాదాయం-నిర్వచనాలు-భావనలు

'సంవత్సర కాలంలో' 'ఒక దేశంలోని వివిధ రంగాల నుంచి ఉత్పత్తి చేసిన వస్తు, సేవల అంతిమ ద్రవ్య విలువను జాతీయాదాయం' అని ఆర్థిక వేత్తలు నిర్వచించారు. ఈ ద్రవ్య విలువను ఉత్పత్తి కారకాలైన శ్రమ, మూలధనం, భూమి, వ్యవస్థాపనల నుంచి వచ్చిన ఆదాయానికి సమానమని కూడా ఆర్థిక వేత్తలు భావిస్తారు. అదేవిధంగా ఈ మొత్తం ఆదాయం దేశంలోని వస్తు, సేవలపై పెట్టిన మొత్తం వ్యయానికి సమానంగా పరిగణిస్తారు.

దీన్నే జాతీయాదాయం = జాతీయోత్పత్తి = జాతీయ వ్యయంగా పేర్కొంటారు.

జాతీయాదాయాన్ని దేశీయ స్థూల ఉత్పత్తి (Gross Domestic Product), జాతీయ స్థూల ఉత్పత్తి (Gross National Product), నికర దేశీయ ఉత్పత్తి (Net National Product) అనే భావనలతో లెక్కిస్తారు.

దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) అంటే ఒక దేశంలో ఏడాది కాలంలో ఆ దేశ భౌగోళిక సరిహద్దుల లోపల తయారైన వస్తు, సేవల అంతిమ విలువ. విదేశాల నుంచి వచ్చే ఆదాయాల విలువ ఇందులో కలపరు. స్థూల జాతీయోత్ప త్తిలో (జీఎన్‌పీ) విదేశాల నుంచి వచ్చే లేదా వాటితో సంబంధమున్న నికర విదేశీ ఆదాయం కలిసి ఉంటుంది. ఈ నికర విదేశీ ఆదాయాన్ని జీఎన్‌పీ నుంచి తీసివేస్తే స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) లభిస్తుంది.

**జాతీయాదాయంలో ప్రస్ఫుటంగా కనిపించేవి:**

1) వినియోగం (C),
2) స్థూల దేశీయ పెట్టుబడి (GDI-I),
3) ప్రభుత్వపరంగా అయ్యే ఖర్చు (Government Expenditure – G),
4) నికర విదేశీ పెట్టుబడి (Net Foreign Investment: X–M)

### వినియోగం:

ప్రజలు తమ అవసరాలను తీర్చుకోవడానికి వస్తు, సేవలపై చేసే ఖర్చును వినియోగం అంటారు.

### స్థూల దేశీయ పెట్టుబడి:

వస్తువులను ఉత్పత్తి చేయడానికి ఉత్పాదక వస్తువులపై సంస్థలు వెచ్చించే ఖర్చును పెట్టుబడి వ్యయం అంటారు.

### ప్రభుత్వ వ్యయం:

ప్రజల సౌకర్యార్థం అనేక అవస్థాపనా సౌకర్యాలు కల్పించడం, న్యాయ పరమైన వ్యవస్థకయ్యే ఖర్చులు భరించడం, రక్షణ, విద్యకవసరమైన వ్యయం.. వంటివి ప్రభుత్వ వ్యయం పరిధిలోకి వస్తాయి.

### నికర విదేశీ పెట్టుబడి:

దేశం నుంచి ఎగుమతి, దిగుమతి అయ్యే వస్తువుల విలువలను జాతీయాదాయంలో పరిగణనలోకి తీసుకోవాలి. దిగుమతుల విలువ కంటే విదేశీ ఎగుమతులు అధికంగా ఉంటే మన దేశంలో లభించే వర్తక మిగులు (Trade Surplus) విలువను జాతీయాదాయంలో కలపాలి. అదేవిధంగా మన దిగుమతుల విలువ ఎక్కువగా ఉండి, విదేశాలకు మనం చెల్లించాల్సిన వర్తకపు లోటు(Trade Deficit)ను జాతీయాదాయం నుంచి మినహాయించాలి.

పైన పేర్కొన్న జాతీయాదాయ అంశాలను కింది సూత్రం ద్వారా వివరించవచ్చు.

$Y = C + I + G + (X–M) + (R–P)$

Y = జాతీయాదాయం;

C = జాతీయ వినియోగం;

I = జాతీయ లేదా స్థూల దేశీయ పెట్టుబడి

G = ప్రభుత్వ ఖర్చు లేదా వినియోగం

X = స్వదేశానికి వచ్చే విదేశీ చెల్లింపులు (ఎగుమతులు)

M = విదేశాలకు స్వదేశం నుంచి చెల్లించే విలువలు (దిగుమతులు)

X–M = నికర విదేశీ పెట్టుబడి

R–P = నికర ఆదాయ బదిలీల విలువ (R = భారతీయులు విదేశాల్లో ఆర్జించి, పంపిన ఆదాయ విలువ, P = విదేశీయులు మన దేశంలో ఆర్జించి, వారి దేశాలకు పంపిన ఆర్జిత విలువలు

జీడీపీ (దేశీయ స్థూల ఉత్పత్తి) = జీఎన్‌పీ (జాతీయ స్థూల ఉత్పత్తి) – నికర విదేశీ ఆదాయం

జీఎన్‌పీ = జీడీపీ + నికర విదేశీ ఆదాయం (X–M) + (R–P)

### నికర జాతీయోత్పత్తి (NNP):

స్థూల జాతీయోత్పత్తి విలువ నుంచి ఉత్పత్తుల తయారీలో ఉపయోగించిన యంత్రాలపై వచ్చిన తరుగుదలను తీసివేస్తే వచ్చే విలువే నికర జాతీయోత్పత్తి/నికర దేశీయోత్పత్తి అంటారు.

### వర్ధమాన, స్థిర ధరల్లో జాతీయాదాయం:

జాతీయాదాయానికి సంబంధించి జాతీయోత్పత్తుల విలువలు ఆధారిత సంవత్సరం(Base Year)లోని ధరలు (నిలకడ ధరలు) లేదా ప్రస్తుత ధరల్లో లెక్కిస్తారు. వర్తమాన ధరల్లో లెక్కిస్తే 'ద్రవ్యం భ్రమ' లేదా ధరల ప్రభావం ఇమిడి ఉంటుంది. దేశ ఉత్పత్తుల్లో

మార్పు లేకపోయినా ధరల్లో చోటుచేసుకునే మార్పుల వల్ల జాతీయా దాయం విలువ మారుతూ ఉంటుంది. అందువల్ల వివిధ సంవత్స రాల్లో జాతీయాదాయాన్ని పోల్చేటప్పుడు నిలకడ ధరల్లో జాతీయా దాయాన్ని లెక్కిస్తారు. ప్రస్తుతం దేశంలో జాతీయాదాయం అంచనా లకు సంబంధించి 1999-2000ను ప్రాతిపదిక సంవత్సరంగా పరిగణిస్తారు.

**తలసరి ఆదాయం:**

తలసరి ఆదాయం అంటే సగటు వ్యక్తి వార్షిక ఆదాయం. సాధార ణంగా జాతీయాదాయాన్ని, తలసరి ఆదాయాన్ని నికర జాతీయో త్పత్తి(NNP)లో ప్రకటిస్తారు. జాతీయాదాయాన్ని జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం వస్తుంది.

తలసరి ఆదాయం = నికర జాతీయాదాయం ÷ జనాభా

కేంద్ర గణాంకాల సంస్థ అంచనాల ప్రకారం 2007-08లో జాతీ యాదాయం 9.1 శాతం వార్షిక వృద్ధి సాధించి రూ. 27,60,325 కోట్లకు (నిలకడ ధరల్లో) చేరుకొంది. 2006-07లోని తలసరి ఆదాయం (రూ. 22553)తో పోలిస్తే 7.5 శాతం వృద్ధి చెంది 2007-08లో రూ. 24,256లకు చేరుకొంది. ఇటీవల ప్రస్తుత ధరల అంచనాల ప్రకారం భారత తలసరి ఆదాయం రూ. 33,000 పైగా చేరుకొంది.

**జాతీయాదాయంలో వృద్ధి - పరిణామాలు:**

భారతదేశం ప్రణాళికాయుతమైన అభివృద్ధి ప్రక్రియను 1951లో ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు అయిదున్నర దశాబ్దాలు గడిచాయి. జాతీయాదాయం 1993-94 ధరల్లో రూ. 1,32,367 కోట్ల నుంచి, 1990-91లో రూ. 6,41,000 కోట్లకు చేరింది. 1999-2000 ధరల్లో జాతీయాదాయం రూ. 15.85 లక్షల కోట్లకు చేరింది. 2009 నాటికి రూ. 49.61 లక్షల కోట్లకు భారత జాతీయాదాయం పెరిగింది. ఆరో ప్రణాళిక నుంచి ప్రణాళికా కాలాల్లో జాతీయాదాయంలో సగటు వృద్ధి ఐదు శాతం కంటే ఎక్కువ సాధించాం.

1992-1997ల మధ్య సగటు ప్రణాళిక వార్షిక సగటు వృద్ధిరేటు 6.7 శాతం నుంచి పదో ప్రణాళికా కాలంలో 7.8 శాతం అత్యధిక వృద్ధిరేటు ను సాధించాం.

సీఎస్ఓ (కేంద్ర గణాంకాల సంస్థ) జనవరి 2008లో జారీచేసిన అంచనాల ప్రకారం 2006-07లో జీడీపీ వృద్ధిరేటు 9.6 శాతానికి చేరింది. అయితే 1988-89లో సాధించిన 10.5 శాతం వార్షిక వృద్ధిరేటు ఇప్పటికీ అత్యధిక రికార్డుగా ఉంది.

జీడీపీ ప్రస్తుత ధరల్లో 2007-08లో రూ. 46,93,602 కోట్లు ఉండగా, 2009 నాటికి రూ. 49,61,449 కోట్లకు చేరిందని సీఎస్ఓ అంచనాలు తెలుపుతున్నాయి.

## మోడల్ ప్రశ్నలు

**1. స్థూల దేశీయోత్పత్తి అంటే?**

ఎ) దేశంలో తయారైన వస్తువులు, సేవల విలువ

బి) సంవత్సర కాలంలో దేశ సరిహద్దుల లోపల తయారైన వస్తు సేవల అంతిమ విలువ

సి) ఎ, బి

డి) విదేశాల నుంచి వచ్చిన ఆదాయం

**2. జాతీయ స్థూల ఉత్పత్తిలో ప్రధాన అంశం?**

ఎ) విదేశాల నుంచి భారతీయులు ఆర్జించిన ఆదాయాలు

బి) ఎగుమతి-దిగుమతుల వల్ల వచ్చే నికర ఆదాయాలు

సి) స్థూల దేశీయోత్పత్తి

డి) పైవన్నీ

**3. జాతీయాదాయం వేటికి సమానమని భావిస్తారు?**

ఎ) జాతీయోత్పత్తి

బి) జాతీయ వ్యయం

సి) ఉత్పత్తి కారకాలకు లభించే ఆదాయం

డి) పైవన్నీ

**4. జీడీపీ (దేశ స్థూల ఉత్పత్తి)కి సంబంధించి సరైన సూత్రం?**

ఎ) జీడీపీ + విదేశీ నికర ఆదాయాలు

బి) జీఎన్‌పీ + జీడీపీ

సి) జీఎన్‌పీ - విదేశీ నికర ఆదాయాలు

డి) పైవేవీ కావు

**5. నికర జాతీయోత్పత్తి (Net National Product) అంటే?**

ఎ) మొత్తం దేశంలో తయారైన వస్తు, సేవల విలువ

బి)ఉత్పత్తుల విలువ నుంచి మూలధన తరుగుదలను మినహా యించగా మిగిలిన విలువ

సి) ఎగుమతుల్లో ఆధిక్యత

డి) పైవేవీ కావు

**6. జాతీయాదాయ మదింపు పద్ధతుల్లో ప్రముఖ పద్ధతులు?**

ఎ) వ్యయాల మదింపు      బి) ఉత్పత్తి మదింపు

సి) ఆదాయాల మదింపు      డి) పైవన్నీ

**7. జాతీయాదాయానికి సంబంధించి సరైన అంశం**

ఎ) తయారీలో ఉపయోగించిన ముడిసరుకులు, మధ్యంతర వస్తువుల విలువను వేర్వేరుగా లెక్కించరాదు.

బి) పూర్తిగా తయారైన వస్తువుల విలువను మాత్రమే తీసుకోవాలి

సి) ఎ మాత్రమే      డి) ఎ, బి

**8. జాతీయాదాయంలో సగటు వృద్ధిరేటు ఎక్కువగా నమోదైన ప్రణా ళిక?**

ఎ) 10      బి) 6      సి) 5      డి) 4

**9. 2007-08లో జాతీయాదాయంలో సాధించిన వార్షిక వృద్ధిరేటు శా తం?**

ఎ) 8      బి) 7      సి) 9.1      డి) 5.9

**10.సీఎస్ఓ ప్రకారం ప్రస్తుత ధరల్లో భారత తలసరి ఆదాయం ఏస్థాయిని మించింది?**

ఎ) రూ. 25,000      బి) రూ. 33,000

సి) రూ. 29,000 డి) రూ. 30,000

**11.ఇప్పటివరకు జీడీపీలో అత్యధిక వృద్ధిరేటు సాధించిన సంవత్సరం?**

ఎ) 1988-89 (10.5%) బి) 1999-2000 (11%)

సి) 2001-02 (11%) డి) ఏదీ కాదు

**12.జాతీయ అంచనాలకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రతిపాదిత సంవత్సరం (Base Year)?**

ఎ) 2001-02 బి) 1999-2000

సి) 1993-94 డి) 1990-91

**13.నిలకడ ధరల్లో జాతీయాదాయాన్ని లెక్కించడానికి కారణం?**

ఎ) ధరల్లో చోటు చేసుకొనే మార్పుల వల్ల ఉత్పత్తుల విలువల్లో వచ్చే మార్పులు

బి) నిరంతరం పెరిగే ఉత్పత్తులు

సి) ఎ, బి డి) ఏదీ కాదు

**14.జాతీయాదాయాన్ని లెక్కించడంలో ఉన్న పరిమితులు?**

ఎ) అన్ని వస్తువులను ద్రవ్యరూపంలో లెక్కించలేం

బి) వివిధ దేశాల్లోని ధరలు ఒకే రకంగా ఉండవు

సి) జాతీయాదాయ లెక్కలు రెండు దేశాల మధ్య ఒకే విధంగా ఉండవు

డి) పైవన్నీ

**15.ప్రపంచంలో జీడీపీ అత్యధికంగా ఉన్న దేశాల్లో భారత్ స్థానం?**

ఎ) 12 బి) 10 సి) 7 డి) 5

**సమాధానాలు:**

| | | | | |
|---|---|---|---|---|
| 1) బి | 2) డి | 3) డి | 4) సి | 5) బి |
| 6) డి | 7) డి | 8) ఎ | 9) సి | 10) బి |
| 11) ఎ | 12) బి | 13) ఎ | 14) డి | 15) ఎ |

# ప్రగతికి పంచవర్ష ప్రణాళికలు

**భారత ప్రభుత్వం 1951** నుంచి పంచవర్ష ప్రణాళికలను అమలు చేస్తోంది. క్రమబద్ధమైన ప్రణాళికను అనుసరించి దేశాన్ని అభివృద్ధి పరచడానికి పంచవర్ష ప్రణాళికలు దోహదపడుతున్నాయి. ఆర్థికాభివృద్ధి అంటే దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధిని కాంక్షించడమే. ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయ ప్రణాళికా కాలానికి అనుగుణంగా రాష్ట్ర ప్రణాళికలు అమలవుతున్నాయి.

1953, అక్టోబరు 1న ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. అప్పటివరకు ఈ ప్రాంతం మద్రాస్ సంయుక్త రాష్ట్రంలో భాగంగా ఉండేది. అయితే రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రాంతానికి సంబంధించిన ప్రణాళికా వివరాలను రూపొందించారు. జాతీయ స్థాయిలో మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56) సగం పూర్తయ్యాక రాష్ట్రంలో మొదటి ప్రణాళిక అమలు మొదలైంది. రెండో పంచవర్ష ప్రణాళిక (1956-61) మొదలైన ఏడు నెలలకు ఆంధ్ర రాష్ట్రం (1956, నవంబరు 1న) ఆంధ్రప్రదేశ్‌గా అవతరించింది. అయితే, జాతీయ ప్రణాళిక కాలంతో అనుసంధానమై.. రాష్ట్రంలో అమలైన పూర్తిస్థాయి ప్రణాళిక మూడో పంచవర్ష ప్రణాళికే (1961-66).

రాష్ట్రానికి కావాల్సిన వనరుల సమీకరణ, లక్ష్యాలు, ప్రాధాన్యాలు నిర్ణయించి ప్రణాళికలను రూపొందించే బాధ్యత రాష్ట్ర ప్రణాళికా బోర్డు నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఉపఛైర్మన్‌గా ప్రస్తుతం కె. స్వామినాథన్ ఉన్నారు. ప్రణాళికల అమలుకు అవసరమైన నిధులను రాష్ట్రంలోని వనరులు, కేంద్ర ప్రభుత్వ సహాయంతో సమకూరుస్తారు. రాష్ట్ర ప్రణాళికలను కేంద్రప్రణాళికాసంఘం ఆమోదించాలి.

ప్రణాళిక వ్యయంలో గణనీయ అభివృద్ధి 8వ ప్రణాళిక నుంచి మొదలైంది. 9వ ప్రణాళిక వ్యయంతో పోలిస్తే పదో ప్రణాళిక అంతానికి వ్యయం రెట్టింపు (రూ. 28,572 కోట్ల నుంచి రూ. 60,875కు) అయింది. 1960లలో కేవలం 2 శాతం ఉన్న రాష్ట్ర వృద్ధిరేటు, తర్వాత 1980 వరకు సగటు వార్షిక పెరుగుదల రేటు 3.2 శాతంగా ఉంది. అయితే 1995-2002 మధ్య రాష్ట్ర స్థూలఉత్పత్తి సగటు రేటు జాతీయ స్థూలఉత్పత్తి సగటు రేటు కంటే తక్కువగా ఉంది. కానీ 2002-07 సంవత్సరాల మధ్య రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న సాహసోపేత విధానాల వల్ల 9వ ప్రణాళికలో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 5.47 శాతం ఉంటే అది 2007 నాటికి 7.42 శాతంగా వృద్ధి చెంది జాతీయ పెరుగుదల రేటుకు చేరువలో ఉంది.

పదో ప్రణాళికలో పరిశ్రమలు(8.37%), సేవారంగం(8.30%)లో సాధించిన గణనీయ అభివృద్ధి వల్ల ప్రగతి సాధ్యమైంది. అయితే వ్యవసాయ రంగం(ప్రాథమిక రంగం)లో 5.48 శాతం వృద్ధితో వెనుకంజలో ఉంది. 9వ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 15,585 ఉంటే, 2007 నాటికి రూ. 24,234కు చేరింది. రాష్ట్ర బడ్జెట్‌ను ప్రణాళిక సంఘం పదో ప్రణాళిక కాలానికి రూ. 46,614 కోట్లు ఆమోదించింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలయజ్ఞం, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రూ.69,511 కోట్లు తిరిగి కేటాయించారు. 9వ ప్రణాళికతో పోలిస్తే.. పదో ప్రణాళిక బడ్జెట్ కేటాయింపుల్లో 118 శాతం వృద్ధి కనిపించింది.

### ఆహారధాన్యాలు

ఆహారధాన్యాల ఉత్పత్తిలో 1956-1979ల మధ్య ఒడిదుడుకులు అధిగమించి 1980 తర్వాత క్రమేపీ వృద్ధి సాధించింది. 2002-07లో 742.4 లక్షల టన్నుల ఉత్పత్తి సాధ్యమైంది. పదో ప్రణాళిక చివరికి 141.85 లక్షల టన్నుల వార్షిక సగటు ఆహారధాన్యాల ఉత్పత్తిని సాధిస్తే, 2007-08 సంవత్సరంలో 175 లక్షల టన్నుల రికార్డు ఉత్పత్తి సాధ్యమవుతుందని అంచనా. రాష్ట్రంలో ఒక హెక్టారుకు 2088 కిలోల ఆహారధాన్యాల ఉత్పత్తి సామర్థ్యంగా అంచనా వేశారు (రాష్ట్ర ఆర్థిక సర్వే 2007-08 ప్రకారం).

### విద్యుత్ ఉత్పాదన

ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు నెరవేరాలంటే విద్యుత్ కీలకం. అందుకే ఈ రంగంపై ఎక్కువ శాతం ప్రణాళిక వ్యయాన్ని పెట్టుబడిగా పెడుతున్నారు. ప్రణాళిక వ్యయంలో 8వ పంచవర్ష ప్రణాళికా కాలంతో (రూ.3637 కోట్లు) పోలిస్తే పదో ప్రణాళిక అంతానికి 7 రెట్లు (రూ.22,582 కోట్లు) పెరిగింది.

విద్యుత్ ఉత్పాదనకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. 2009-10 నాటికి విద్యుత్ సరఫరాలో పంపిణీ నష్టాలను ప్రస్తుతం ఉన్న 19.7 శాతం నుంచి 17 శాతానికి తగ్గించాలన్నది లక్ష్యం. ప్రణాళిక కాలంలో మొత్తం మీద విశ్లేషించి చూస్తే అదనపు విద్యుత్ ఉత్పాదన ప్రతీ ప్రణాళిక కాలంలో సాధ్యమైంది. రాష్ట్రంలో చేపట్టిన విద్యుత్ సంస్కరణలు, ఉత్పాదనపై అనుకూల ప్రభావాన్ని చూపాయి. 1990లో ప్రారంభం నుంచి విద్యుత్ ఉత్పాదన 8వ ప్రణాళికలో 6768 మెగావాట్ల నుంచి 9వ ప్రణాళికలో 9055.90 మెగావాట్లకు పెరిగింది.

2007, సెప్టెంబర్ నాటికి 12,129 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే, 11వ ప్రణాళికలో 13,661 మెగావాట్ల ఉత్పత్తి సాధించవచ్చని అంచనా.

## నీటి పారుదల సౌకర్యాలు

వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఎక్కువ భూమికి సాగునీరందించేందుకు మొత్తం ప్రణాళిక వ్యయంలో అధికశాతం నిధులు వెచ్చిస్తోంది. మూడో ప్రణాళికలో కేవలం రూ. 93.61 కోట్లు నీటిపారుదల మీద ఖర్చు చేస్తే, ఏడో ప్రణాళికలో రూ. 1448 కోట్లు, పదో ప్రణాళిక కాలానికి రూ. 25663 కోట్లు ఖర్చు చేశారు. ప్రణాళికా వ్యయంలో 36.92 శాతం సాధించి కేటాయింపుల్లో ప్రథమస్థానంలో ఉంది.

పదో ప్రణాళికలో ప్రారంభమైన జలయజ్ఞం ద్వారా 41 భారీ, 25 మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టి 100 లక్షల ఎకరాల అదనపు సాగు (కొత్త ఆయకట్టు), 21.32 లక్షల ఎకరాల భూమికి సాగునీటి అందుబాటును స్థిరీకరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 2007 నాటికి గతంలో ప్రారంభించిన నీటి ప్రాజెక్టుల కింద 16 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించారు. మొత్తం మీద 2012 నాటికి రాష్ట్రంలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి, మరో 80 లక్షల ఎకరాల భూమికి అదనపు సాగునీటి సౌకర్యం కల్పించాలన్నది సంకల్పం.

రాష్ట్ర ప్రభుత్వం పదో పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి రంగాలకు అధిక కేటాయింపులు చేయడం ద్వారా ప్రాధాన్యాలను వివరించింది. 9వ ప్రణాళికతో పోలిస్తే వ్యవసాయ రంగంపై 24.6 శాతం, గ్రామీణాభివృద్ధిపై 43.76 శాతం ప్రణాళికా వ్యయాల్లో వృద్ధి కనిపించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు అవసరమైన తాగునీరు, గృహ సదుపాయాలు మొదలైన మౌలిక వసతులకు రూ. 16125.23 కోట్లు పదో ప్రణాళికలో కేటాయించారు. 9వ ప్రణాళికతో పోలిస్తే పదో ప్రణాళికలో ఈ రంగానికి 34 శాతం అధికంగా కేటాయించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పంచవర్ష ప్రణాళికల అమలు

**ఆర్థికపరమైన అనేక సవాళ్ల మధ్య భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం లభించింది. అధిక జనాభా, దేశ విభజన, వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల మధ్య అభివృద్ధి పరమైన వ్యత్యాసాలు, తక్కువ తలసరి ఆదాయం మొదలైన సమస్యలు దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో భారతదేశాన్ని ప్రణాళికా పద్ధతిలో అభివృద్ధి చేయాలని నెహ్రూ భావించారు. అందులో భాగంగా రాష్ట్రాలన్నింటిలో ఏక కాలంలో ప్రణాళికా వ్యూహాలను అమలు చేసే కార్యక్రమానికి 1951లో శ్రీకారం చుట్టారు.**

## రాష్ట్ర స్థాయి ప్లానింగ్ బోర్డు

ప్రణాళిక లక్ష్యాల సాధనలో వివిధ వనరుల సమీకరణ, ప్రాధాన్యతల (Priorities) పరంగా వ్యూహాలను రచించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి ప్లానింగ్ బోర్డును ఏర్పాటు చేసింది. ఈ బోర్డుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చైర్మన్‌గా, ప్రభుత్వం నామినేట్ చేసిన వ్యక్తి ఉపాధ్యక్షుడిగా ఉంటారు. ప్రస్తుత ఉపాధ్యక్షుడిగా కె.స్వామినాధన్ వ్యవహరిస్తున్నారు. ప్రణాళికల అమలుకు కావల్సిన ఆర్థిక సహాయం కేంద్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రాలకు లభిస్తుంది. ఈ ఆర్థిక సహాయంలో రాష్ట్రంలోని వనరులను కూడా కలుపుతారు.

## ప్రణాళికల అమలు

ఆర్థికాభివృద్ధి అంటే దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధిని కాంక్షించడమే. జాతీయ ప్రణాళికా కాలానికి అనుగుణంగా అనుసంధానించి మన రాష్ట్ర ప్రణాళికలు అమలవుతున్నాయి. 1953 అక్టోబర్ 1న ఏర్పడిన ఆంధ్రరాష్ట్రం అప్పటి మద్రాసు సంయుక్త రాష్ట్రంలో భాగంగా ఉండేది. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన ప్రణాళిక వివరాలు రూపొందించారు. దేశంలో మొదటి పంచవర్ష ప్రణాళిక(1951–56) మధ్య కాలానికి రాష్ట్ర ప్రణాళిక అమలు మొదలైంది. రెండో జాతీయ పంచవర్ష ప్రణాళిక (1956–61) మొదలైన ఏడు నెలలకు ఆంధ్రరాష్ట్రం 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్‌గా అవతరించింది. జాతీయ ప్రణాళిక కాలంతో అనుసంధానించి ఆంధ్ర ప్రదేశ్‌లో పూర్తిస్థాయిలో అమలు చేసింది మూడో పంచవర్ష ప్రణాళిక (1961–66) అనే భావించాలి.

## మొదటి ప్రణాళిక (1951–56)

ఈ ప్రణాళికలో ప్రతిపాదించిన వ్యయం (పరివ్యయం) రూ. 64.43 కోట్లుగా అప్పటి అవిభక్త మద్రాస్ రాష్ట్ర ప్రణాళిక కమిషన్ ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి నిర్ణయించింది.

హైదరాబాద్ రాష్ట్రానికి సంబంధించిన ప్రణాళికా వ్యయాన్ని కూడా దీనిలో కలిపి రూ. 96.77 కోట్లుగా నిర్ణయించారు. విద్యుత్‌కు రూ. 37 కోట్లు, నీటిపారుదలకు రూ. 21.9 కోట్లు, సామాజిక సేవలకు రూ. 20 కోట్లు ఖర్చుచేశారు. ఈ ప్రణాళికలోనే డిసెంబర్ 10, 1955లో ఆధునిక దేవాలయంగా నెహ్రూ కీర్తించిన నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం ప్రారంభమైంది. ప్రణాళిక ప్రారంభంలో 39 లక్షల టన్నులుగా ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తి ప్రణాళికాంతానికి 55 లక్షల టన్నులకు పెరిగింది. మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం ప్రారంభం కావడంతో, ప్రణాళికాంతానికి 56 మెగావోల్ట్‌ల విద్యుత్ అదనంగా ఏర్పడింది.

## రెండో ప్రణాళిక (1956–61)

ఈ ప్రణాళికలో పరివ్యయం రూ. 179.85 కోట్లుగా ప్రతిపాదించగా అసలు ప్రణాళిక వ్యయం రూ. 188.6 కోట్లు ఖర్చయింది. ఎక్కువ శాతం నిధులు నీటిపారుదల రంగానికి (రూ. 51 కోట్లు), సామాజిక రంగానికి రూ.33 కోట్లు, విద్యుచ్ఛక్తి రంగానికి రూ.31 కోట్లు కేటాయించారు. ప్రణాళిక చివరి నాటికి 1,97,000 హెక్టార్లకు అదనంగా సాగునీరు అందించి 64.21 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధించారు. ఈ ప్రణాళికా కాలంలోనే ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎఫ్‌సీ), ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ (ఏపీఐడీసీ)లను ప్రారంభించారు.

## మూడో పంచవర్ష ప్రణాళిక (1961–66)

ఈ ప్రణాళికలో రూ. 326.80 కోట్లు పరివ్యయం కాగా, వాస్తవ ఖర్చు రూ. 352.42 కోట్లు. ఈ కాలంలో కేంద్రం నుంచి రూ.220 కోట్లు ఆర్థిక సహాయం లభించింది.

## సాధించిన మైలురాళ్లు:

- వ్యవసాయాభివృద్ధికి సాంద్ర వ్యవసాయ జిల్లా పథకాన్ని పశ్చిమ గోదావరి జిల్లాలో అమలు
- 1964లో రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు
- మేలురకం విత్తనాలు నిల్వ చేయడానికి 445 చిన్న విత్తన క్షేత్రాల ఏర్పాటు
- హైదరాబాద్, విజయవాడలలో డెయిరీ పరిశ్రమ అభివృద్ధికి పాల కేంద్రాల ఏర్పాటు
- విద్యుత్ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రపంచ బ్యాంకు నుంచి 24 మిలియన్ల డాలర్ల రుణం పొందటం
- 1964లో రాజమండ్రి పేపరు మిల్లు ఆధునీకీకరణ

- ప్రణాళికాంతానికి 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి
- 1964లో హైదరాబాద్‌లో బస్ తయారీ నిర్మాణ కేంద్రం స్థాపన

మూడో ప్రణాళికలో వ్యవసాయ రంగానికి రూ. 22.37 కోట్లు, గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల రంగాలకు రూ. 150.55 కోట్లు, విద్యుత్ ఉత్పత్తికి రూ. 93.61 కోట్లు, రవాణా కమ్యూనికేషన్స్‌కు రూ. 17 కోట్లు, సామాజిక, ఆర్థిక, సాధారణ సేవలకు రూ. 53.7 కోట్లు కలిపి మొత్తం ప్రణాళికా వ్యయం రూ. 352 కోట్లు ఖర్చు చేశారు.

## వార్షిక ప్రణాళికలు (1966-69)

ఈ ప్రణాళికల అమల్లో అయిన వ్యయం రూ. 234 కోట్లు. ఈ కాలంలో ప్రారంభమైన ప్రధాన పథకాలు గొట్టపు బావుల పథకం ద్వారా చిన్న తరహా నీటిపారుదల రంగాభివృద్ధి, మత్స్య పరిశ్రమ అభివృద్ధికి నెల్లూరు, నాగార్జునసాగర్‌లో కోల్డ్ స్టోరేజీ కేంద్రాల స్థాపన, మత్స్య కార్మికుల ఆర్థిక సహకార సంస్థ స్థాపన, ఏపీ అగ్రికల్చర్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(1968) మొదలైనవి. ఈ కాలంలో అదనంగా 1.2 లక్షల హెక్టార్లకు సాగు నీరందించారు. 1969 నాటికి అదనంగా 7200 గ్రామాలకు విద్యుత్ సరఫరా, హైదరాబాద్‌కు డ్రేనేజీతో పాటు మంజీర తాగునీటి పథకాలను అభివృద్ధి చేశారు.

## నాల్గో ప్రణాళిక (1969-74)

రూ. 452 కోట్ల పరివ్యయంతో ప్రారంభమైన ఈ ప్రణాళిక రూ. 448.9 కోట్ల అసలు ఖర్చుతో ముగిసింది. ప్రణాళికలో ప్రత్యేకంగా సాధించినవి హైదరాబాద్ ప్రాంతంలో ఇక్రిశాట్ స్థాపన, క్షామ ప్రాంత అభివృద్ధి పథకం(DHDP), ఐటీడీఏ పథకాలు, సన్నకారు రైతుల పథకం, 2 లక్షల 53 వేల హెక్టార్ల భూములకు సాగునీటి కల్పన, 1969లో తెలంగాణా అభివృద్ధి బోర్డు ఏర్పాటు మొదలైనవి.

## ఐదో ప్రణాళిక (1974-79)

పేదరిక నిర్మూలన, స్వావలంబన లక్ష్యాలుగా రూ. 1444 కోట్లు ఖర్చు కాగా అనేక అంశాల్లో ప్రగతి కనిపించింది. అవి ప్రణాళికాంతానికి అదనపు విద్యుత్ సామర్థ్యం, అదనంగా 2.93 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించడం, 51 ఎత్తిపోతల పథకాల పూర్తి, నాగార్జున సాగర్ నిర్మాణం పూర్తికి చర్యలు, 1979-80 నాటికి 99 లక్షల టన్నులకు చేరిన ఆహారధాన్యాల ఉత్పత్తులు, గుంటూరులో సంగం డెయిరీ, హైదరాబాద్‌లో డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, 1976లో నాగార్జున, కాకతీయ యూనివర్సిటీల ఏర్పాటు, 1975-76లో హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ, 1977లో కేంద్ర ప్రభుత్వ లేబొరేటరీ 'సీసీఎంబీ', 1976లో హైదరాబాద్‌లో వ్యవసాయ పరిశోధన కేంద్రం మేనేజ్ (నేషనల్ అకాడెమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ అండ్ మేనేజ్‌మెంట్ (MANAGE), 1978లో చర్మకారులకు ప్రత్యేక అభివృద్ధి కార్పొరేషన్, 1975లో కేంద్రం ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు మొదలైనవి.

కేంద్రంలో జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రాష్ట్రంలో రూ. 897 కోట్ల వ్యయంతో 1978-79, 1979-80 సంవత్సరాలకు నిరంతర (వార్షిక) ప్రణాళికలను అమలు చేశారు. ఈ ప్రణాళికాంతానికి అదనంగా 2.10 లక్షల హెక్టార్లకు నీటి వసతి, 392 మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం సాధించారు.

## మాదిరి ప్రశ్నలు

**1. ఆంధ్రప్రదేశ్ ప్రణాళికలకు సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?**

ఎ) దేశంలోని మొదటి పంచవర్ష ప్రణాళిక మధ్యకాలానికి రాష్ట్ర ప్రణాళిక మొదలైంది

బి) జాతీయ రెండో పంచవర్ష ప్రణాళిక (1956-61) మొదలైన ఏడు నెలలకు ఆంధ్రరాష్ట్రం అవతరించింది.

సి) ఎ, బి డి) ఏదీ కాదు

**2. ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సారి పూర్తిస్థాయిలో అమలైన ప్రణాళిక?**

ఎ) 1వ బి) 3వ సి) 4వ డి) 6వ

**3. మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం, నాగార్జునసాగర్‌ల నిర్మాణం ఏ ప్రణాళికలో ప్రారంభమైంది?**

ఎ) 1వ బి) 2వ సి) 4వ డి) ఏదీ కాదు

**4. రెండో ప్రణాళికలో ఎక్కువ నిధులు ఏ రంగానికి కేటాయించారు?**

ఎ) వ్యవసాయ బి) పారిశ్రామిక

సి) నీటిపారుదల డి) విద్యుత్

**5. సాంద్ర వ్యవసాయ జిల్లా పథకాన్ని ఏ జిల్లాలో ఏ ప్రణాళికలో అమలు చేశారు?**

ఎ) గుంటూరు - 1వ బి) కృష్ణా- 2వ

సి) పశ్చిమగోదావరి - 3వ డి) తూర్పుగోదావరి - 4వ

**6. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 'ప్రణాళికా సెలవు కాలం'?**

ఎ) 1977-79 బి) 1979-82

సి) 1966-69 డి) 1970-72

**7. ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా బోర్డ్ చైర్మన్?**

ఎ) రాష్ట్ర ముఖ్యమంత్రి బి) కె. స్వామినాథన్

సి) అహ్లూవాలియా డి) ఎవరూ కాదు

**8. డీపీడీపీ (క్షామ ప్రాంత అభివృద్ధి పథకం), ఐడీడీఏ పథకాలు, సన్నకారు రైతు పథకాలను ఏ ప్రణాళికలో ప్రవేశపెట్టారు?**

ఎ) 4వ బి) 5వ సి) 3వ డి) 6వ

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 సి | 2 ఎ | 3 ఎ | 4 సి | 5 సి |
| 6 సి | 7 ఎ | 8 ఎ | | |

# రాష్ట్రంలో ప్రణాళికల అమలు.. ఫలితాలు

- **9వ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 15,585 గా ఉండగా, 2007 నాటికి రూ. 24,234కు చేరింది.**
- **9వ ప్రణాళికతో పోలిస్తే పదో ప్రణాళికలో బడ్జెట్ కేటాయింపుల్లో వృద్ధి 118 శాతం.**
- **8వ ప్రణాళికా కాలంలో విద్యుత్ రంగానికి 3637 కోట్ల రూపా యలు కేటాయించగా, పదో ప్రణాళికలో రూ. 22,582 కోట్లు వెచ్చించారు.**
- **2012 నాటికి మరో 80 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందిం చడం 11వ ప్రణాళిక లక్ష్యం.**

## ఆరో పంచవర్ష ప్రణాళిక (1980–85):

ఈ ప్రణాళికలో రూ. 3237 కోట్లు వ్యయం చేశారు. ఆరో ప్రణాళికలోనే 1984లో జిల్లా స్థాయిలో ప్రణాళికలు అమలు చేయడానికి కోటి రూపా యల నిధులు సమకూర్చి అభివృద్ధిపరిచే కార్యక్రమం ఆరంభమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరచడానికి వంద కు పైగా ప్రైమరీ హెల్త్ సెంటర్ల స్థాపన, బడి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, నిరుపేదలకు ఉచితంగా జనతా వస్త్రాల పంపిణీ ప్రారంభిం చారు. 1985–86 ప్రణాళికాంత సంవత్సరంలో 118.82 మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి, 120 మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం సాధించారు.

## ఏడో పంచవర్ష ప్రణాళిక (1985–90):

ఈ ప్రణాళికలో ప్రతిపాదించిన వ్యయం రూ. 5560 కోట్లు కాగా, అసలు వ్యయం రూ. 5978 కోట్లు. గత ప్రణాళికల్లో లేని విధంగా మానవ వనరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. సుమారు 32 శాతం సామాజిక సేవలకు, 25 శాతం నీటిపారుదల రంగానికి, 18 శాతం విద్యుత్ రంగానికి నిధులు కేటాయించారు. ఈ ప్రణాళికాం తానికి అదనంగా విద్యుత్ సామర్థ్యం 670 మెగావాట్లు, ఆహారధాన్యా ల ఉత్పత్తి 120 మెట్రిక్ టన్నులు.

## 1990–92 వార్షిక ప్రణాళికలు:

దేశంలో నెలకొన్న ఆర్థిక, రాజకీయ అనిశ్చితి పరిస్థితుల వల్ల 8వ ప్రణాళిక వెంటనే ప్రారంభం కాలేదు. అందుకే జాతీయస్థాయి మాదిరి గానే రాష్ట్రంలో 1990–92ల మధ్య వార్షిక ప్రణాళికలు రూ.3127 కోట్లు వ్యయంతో అమలు చేశారు. 341 మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం, అదనపు సాగునీటిని 31 వేల హెక్టార్లకు పైగా సమకూర్చ గలిగారు.

## ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక 1992–97:

ఈ ప్రణాళికలో రూ. 13,606 కోట్లు వ్యయం చేశారు. అందరికీ ప్రాథ మిక విద్య, ఆహారధాన్యాల ఉత్పత్తులు అధికం చేసి ఎగుమతుల్లో వృద్ధి సాధించడం మొదలైనవి ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు. రాష్ట్రం లో ప్రథమంగా ప్రైవేట్ రంగంలో విద్యుత్ 210 మెగావాట్లు సాధిం చారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 5.5 శాతం వృద్ధి చెందడం నూతన పరిణా మంగా పేర్కోవచ్చు.

## తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక (1997–2002):

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 6.5 శాతంగా రూ.29943 కోట్లు వ్యయంతో ప్రజా పంపిణీ వ్యవస్థ, ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలను మరింతగా మెరుగుపరిచే లక్ష్యంతో తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైంది. అత్యధిక నిధులు (25 శాతం) విద్యుత్ రంగానికి కేటాయించారు. ఈ ప్రణాళికలో వాస్తవంగా సాధించిన వృద్ధిరేటు 6.01% కాగా ప్రణాళికలో అదనపు సాగునీటిని 2.37 లక్షల హెక్టార్లకు అందించడం, ప్రణాళికాంతానికి 148 మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తులు సాధించడం కొసమెరుపుగా పేర్కోవచ్చు.

## పదో పంచవర్ష ప్రణాళిక 2002–07:

ఈ ప్రణాళికలో వృద్ధిరేటు లక్ష్యం 6.8 శాతం కాగా ఇది 7.42 శాతానికి చేరడం గమనార్హం. అదనంగా ఈ ప్రణాళికలో 3.20 లక్షల హెక్టార్లకు సాగునీటిని అందించడంతో రాష్ట్రంలో సాగునీటి వసతి ఉన్న భూమి 55.12 లక్షల హెక్టార్లకు చేరింది. 2010 నాటికి అందరికీ ప్రాథమిక విద్యనందించడం, ఆర్థిక అసమానతలను తగ్గించడం లక్ష్యాలుగా రూ. 69,511 కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రణాళికలో ప్రతిపాదిత వ్యయం రూ. 46,614 కోట్లుగా అంచనా వేసినప్పటికీ వాస్తవంగా 49% అధిక వ్యయం జరిగింది. ఈ ప్రణాళికలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 24,234కు చేరింది. తొమ్మిదో ప్రణాళికలో ఇది రూ. 15,585గా నమో దయింది. వ్యవసాయరంగంలో 4 శాతానికి పైగా వృద్ధిరేటు సాధిం చడం, ప్రాథమిక రంగం (వ్యవసాయం, అనుబంధ రంగాలు)లో 5.48 శాతం, ద్వితీయ రంగం (పరిశ్రమల రంగం)లో 8.37 శాతం, తృతీయ రంగమైన సేవల రంగంలో 8.3 శాతం అభివృద్ధి రేటు సాధించాయి.

## పదకొండో పంచవర్ష ప్రణాళిక (2007–12):

జీడీపీ, వృద్ధిరేటు లక్ష్యం 9.5 శాతంగా ఈ ప్రణాళికలో రూ. 1,47,395 కోట్లు వ్యయం చేశారు. వ్యవసాయ రంగంలో ఉపాధిని 6 శాతానికి పైగా పెంచడం, 2011–2012 నాటికి స్త్రీ, పురుష నిష్పత్తి తేడాను తగ్గించడం, 2011–2012 నాటికి అన్ని గ్రామాలకు బ్రాడ్ బ్యాండ్ సౌకర్యం, సంవత్సరానికి 12 లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించాలని ఈ ప్రణాళిక నిర్దేశించింది. ఈ ప్రణాళికలో సామాజిక రంగానికి అత్యధిక శాతం (30%) అంటే రూ. 43,111 కోట్లు, సాగు

నీటికి 23 శాతం నిధులు కేటాయించారు.

## ప్రణాళికల్లో కేటాయింపులు పరిశీలన:

పట్టికలో సూచించినట్లు 8వ ప్రణాళిక నుంచి ప్రణాళిక వ్యయంలో గణనీయంగా అభివృద్ధి కనిపిస్తోంది. 8వ ప్రణాళికతో పోలిస్తే 9వ ప్రణాళిక వ్యయంలో రెట్టింపు అభివృద్ధి జరిగింది. 9వ ప్రణాళిక వ్యయంతో పోలిస్తే పదో ప్రణాళికాంతానికి వ్యయం రెండు రెట్లకు పైగా (రూ. 28,572 కోట్ల నుంచి రూ. 60,875 కోట్లకు) పెరిగింది. 1960 దశకంలో కేవలం రెండు శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధిరేటు తర్వాత 1980 వరకు సగటు వార్షిక పెరుగుదల రేటు 3.2 శాతంగా ఉంది. అయితే 1995–2002 మధ్య రాష్ట్ర స్థూల ఉత్పత్తి సగటు రేటు జాతీయ స్థూల ఉత్పత్తి సగటు రేటు కంటే తక్కువగా ఉంది. కానీ 2002–07 మధ్య రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలతో 9వ ప్రణాళికలో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వృద్ధి 5.47 శాతం ఉండగా, 2007 నాటికి 7.42 శాతానికి చేరుకొని జాతీయ పెరుగుదల రేటుకు దగ్గరగా ఉంది.

పదో ప్రణాళికలో పరిశ్రమలు (8.37%), సేవల రంగం (8.30%) లో సాధించిన గణనీయ మైన అభివృద్ధి వల్ల మొత్తం మీద ప్రగతి సాధ్య మైంది. అయితే వ్యవసాయ రంగం (ప్రాథమిక రంగం) 5.48 శాతం వృద్ధితో వెనుకబడింది. 9వ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 15,585గా ఉండగా, 2007 నాటికి రూ. 24,234కు చేరింది. ప్రణాళిక సంఘం రాష్ట్ర బడ్జెట్‌ను 10వ ప్రణాళిక కాలానికి రూ. 46,614 కోట్లుగా ఆమోదించగా, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచుకొన్న జలయజ్ఞం, వ్యవసాయరంగ అభివృద్ధి లక్ష్యాలను ఛేదించేందుకు 69,511 కోట్ల రూపాయలుగా తిరిగి కేటాయించారు. 9వ ప్రణాళికతో పోలిస్తే బడ్జెట్ కేటాయింపులో 118 శాతం 10వ ప్రణాళిక కాలంలో వృద్ధి కనిపిస్తోంది.

ఆహారధాన్యాల ఉత్పత్తిలో 1956–1979ల మధ్య ఒడిదొడుకులు అధిగమించి 1980 తర్వాత క్రమేపి అభివృద్ధి సాధించి 2007–08లో 742.4 లక్షల టన్నుల ఉత్పత్తిని పదో ప్రణాళికలో సాధించారు. పదో ప్రణాళిక చివరి నాటికి 141.85 లక్షల టన్నుల వార్షిక సగటు ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధించింది.

## విద్యుత్ ఉత్పాదన:

ప్రణాళిక కాలం మొదటి నుంచి ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు నెరవేరాలంటే విద్యుత్ ఇంధనం అత్యంత కీలకమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ రంగంపై ఎక్కువ శాతం ప్రణాళికా వ్యయాన్ని పెట్టుబడిగా పెడుతోంది. ఈ రంగంపై జరిగిన ప్రణాళిక వ్యయం 8వ పంచవర్ష ప్రణాళికా కాలంలో 3637 కోట్ల రూపాయలుతో పోలిస్తే పదో ప్రణాళికాంతానికి రూ. 22,582 కోట్లు పెరిగింది.

జలయజ్ఞం మాదిరిగానే విద్యుత్ ఉత్పత్తిని యుద్ధ ప్రాతిపదికతో ప్రభుత్వం చేపట్టింది. 2009–10 నాటికి విద్యుత్ సరఫరాలో పంపిణీ నష్టాలను ప్రస్తుతం ఉన్న 19.7 శాతం నుంచి 17 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ప్రణాళిక కాలం మొత్తం మీద విశ్లేషిస్తే అదనపు విద్యుత్ ఉత్పాదన అన్ని ప్రణాళికల్లోనూ సాధ్యమైంది. రాష్ట్రంలో చేపట్టిన విద్యుత్ సంస్కరణలు విద్యుత్ ఉత్పాదనపై అనుకూల ప్రభావాన్ని చూపించాయనడంలో సందేహం లేదు. 1990 నుంచి విద్యుత్ ఉత్పాదన 8వ ప్రణాళికలో 6768 మెగావాట్ల నుంచి 9వ ప్రణాళికలో 9055.90 మెగావాట్లకు పెరిగింది.

సెప్టెంబర్ 2007 నాటికి 12,129 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగగా 11వ ప్రణాళికలో 13,661 మెగావాట్ల ఉత్పత్తికి చేరుకుంటామని అంచనా.

## నీటి పారుదల సౌకర్యాలు:

వ్యవసాయరంగ ఉత్పత్తుల అభివృద్ధికి రాష్ట్రంలో ఎక్కువ భూమికి సాగునీరందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రణాళిక వ్యయంలో అధిక శాతం వెచ్చిస్తోంది. పట్టిక పరిశీలిస్తే మూడో ప్రణాళికలో కేవలం రూ. 93.61 కోట్లు నీటిపారుదల మీద వ్యయం చేయగా ఏడో ప్రణాళికలో రూ. 1448 కోట్లు, పదో ప్రణాళిక కాలానికి రూ. 25,663 కోట్ల వ్యయంతో మొత్తం ప్రణాళిక వ్యయంలో 36.92 శాతంగా ఉండి కేటాయింపుల్లో ప్రథమ స్థానంలో ఉంది.

పదో ప్రణాళికలో ప్రారంభమైన జలయజ్ఞం ద్వారా 41 భారీ, 25 మధ్య తరహా నిర్మాణాలు చేపట్టి 100 లక్షల ఎకరాలకు అదనపు సాగు (ఫ్రెష్ ఆయకట్), 21.32 లక్షల ఎకరాల భూమికి నీటి అందుబాటును స్థిరీకరించడం లక్ష్యంగా పెట్టుకొన్నారు. 2007 నాటికి గతంలో ప్రారంభించిన నీటి ప్రాజెక్టుల కింద 16 లక్షల ఎకరాల భూమిని నీటి సాగు కిందకు తెచ్చారు. మొత్తం మీద 2012 నాటికి రాష్ట్రంలో పెండింగ్ నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, మరో 80 లక్షల ఎకరాల భూమికి అదనపు సాగునీటి సౌకర్యం కల్పించాలని సంకల్పించారు.

రాష్ట్ర ప్రభుత్వం పదో పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి రంగాలకు అధిక కేటాయింపులు చేసి తన ప్రాధాన్యతలను వివరించింది. 9వ ప్రణాళికతో పోలిస్తే వ్యవసాయరంగంపై 24.6 శాతం, గ్రామీణాభివృద్ధిపై 43.76 శాతం ప్రణాళికా వ్యయాల్లో వృద్ధి కనిపిస్తోంది. గతంలో ఏ ప్రభుత్వమూ కేటాయించని విధంగా సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, ఇతర వర్గాల ప్రజలకు అవసరమైన తాగునీరు, గృహ సదుపాయాలు మొదలైన అంశాలు ఇమిడి ఉన్న సామాజిక రంగానికి రూ. 16,125.23 కోట్లు 10వ ప్రణాళికలో కేటాయించారు. 9వ ప్రణాళికతో పోలిస్తే 10వ ప్రణాళికతో ఈ రంగానికి 34 శాతం అధిక కేటాయింపులు జరిగాయి.

| ఆంధ్రప్రదేశ్‌లో పంచవర్ష ప్రణాళికలు కేటాయింపులు (రూ. కోట్లలో) | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రణాళిక కాలం | బడ్జెట్ వ్యయం | | ప్రధాన రంగాలు | | | | | | | | |
| | ప్రతిపాదించిన వ్యయం | అసలు ఖర్చు | విద్యుత్ | నీటి పారుదల | సామాజిక సేవలు | వ్యవసాయ రంగం | గ్రామీణ అభివృద్ధి | పరిశ్రమలు గనులు | రవాణా కమ్యూనికేషన్ | ఆర్థిక సేవలు | సాధారణ సేవలు |
| **I :** 1951–56 | 96.78 | 97 | 37 | 21.86 | 20 | – | – | – | – | – | – |
| **II :** 1956–61 | 179.85 | 188.6 | 31 | 51 | 33 | 12.94 | 16.32 | 10.15 | 9.52 | 0.15 | 1.74 |
| **III :** 1961–66 | 352 | 352 | 93.61 | 124.49 | 53.5 | 22.37 | 26.06 | 15.19 | 17.0 | 0.19 | – |
| వార్షిక ప్రణాళికలు (1966–69) | 234 | 234 | (ప్రణాళిక సెలవు కాలంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది) | | | | | | | | |
| **IV :**1969–74 | 452 | 448.87 | 190.58 | 124.96 | 55.74 | 27.43 | 0.30 | 14.73 | 28.92 | 0.14 | 0.07 |
| **V :**1974–79 | 1353.76 | 1444.71 | 537.18 | 456.18 | 170.46 | 71.90 | 27.42 | 51.50 | 125.66 | 1.04 | 3.37 |
| **VI :** 1980–85 | 3100 | 3237 | 745.86 | 867.40 | 883.22 | 114.56 | 182.70 | 200.88 | 220.57 | 4.49 | 17.39 |
| **VII :** 1985–90 | 5560.00 | 5978.88 | 1028.03 | 1443.79 | 1743.45 | 273.17 | 504.59 | 284.92 | 609.48 | 17.44 | 72.61 |
| వార్షిక ప్రణాళికలు (1990–92) | 3127 | 3127 | (దేశంలోని ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు, రాజకీయ అస్థిరత కారణాల వల్ల రెండు సంవత్సరాలు వార్షిక ప్రణాళికలు అమలు చేశారు) | | | | | | | | |
| **VIII :** 1992–97 | 11845 | 13606 | 3637.01 | 3470.12 | 2548.54 | 362.92 | 978.05 | 540.58 | 1684.75 | 325.7 | 58.96 |
| **IX :** 1997–02 | 29943 | 28572 | 8382.01 | 5496.95 | 5958.93 | 957.17 | 1357.59 | 738.66 | 3667.23 | 1801.20 | 22.66 |
| **X :** 2002–07 | 69511.66 | 62674.81 | 7456.40 | 22169.80 | 16125.23 | 2559.53 | 4476.14 | 1297.73 | 5058.59 | 932.56 | 399.83 |
| **XI :** 2007–12 | 147395 | 147395 | 22582 | 25663 | 43111 | 7377 | 14512 | 5233 | 12629 | – | – |

మూలం: ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ సర్వే, రాష్ట్ర ప్రణాళికల వివిధ రికార్డుల నుంచి.

# ఏపీ పంచవర్ష ప్రణాళికలు

## ఎ.పి. పంచవర్ష ప్రణాళికలు

సంతులిత ప్రాంతీయాభివృద్ధి ప్రణాళిక ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. కాబట్టి కేంద్రంతో పాటు ఆయా రాష్ట్రాల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా వివిధ రాష్ట్రాలు వాటి ప్రణాళికలను రూపొందించుకోవచ్చు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షునిగా, ఆర్థిక మంత్రి, ప్రణాళికా మంత్రి, మరికొంతమంది సాంకేతిక నిపుణులు సభ్యులుగా రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో లభ్యమయ్యే వనరులు, ప్రాధాన్యాన్ని బట్టి రాష్ట్ర ప్రణాళికా బోర్డు ప్రణాళికా ముసాయిదాను తయారుచేస్తుంది. ప్రణాళికా సంఘం దీన్ని ఆమోదించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రణాళిక, అభివృద్ధి కమిటీ ప్రణాళికల అమలు తీరును నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన సూచనలతో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తుంది. జిల్లా స్థాయిలో ప్రణాళికలను అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ప్రణాళిక, అభివృద్ధి కమిటీ ఉంటుంది. కేంద్ర ప్రణాళికా లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రణాళికా లక్ష్యాలను రూపొందిస్తారు.

## మొదటి ప్రణాళిక (1951–56): (ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించింది)

మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నాటికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడలేదు. ఆంధ్ర ప్రాంతం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో భాగంగా ఉండేది. మద్రాస్ నుంచి విడిపోయి కోస్తా, రాయలసీమ ప్రాంతాలతో కూడిన 'ఆంధ్ర రాష్ట్రం' 1953 అక్టోబర్ 1న ఏర్పడింది. ఈ విభజనకు పూర్వమే మొదటి ప్రణాళిక 1951 ఏప్రిల్ 1న ప్రారంభమవడంతో, కొంత సవరించి ఆంధ్ర రాష్ట్రం కోసం రూ.64.23 కోట్లు పెట్టుబడులు కేటాయించారు. అయితే వాస్తవంగా అయిన ఖర్చు రూ.64.52 కోట్లు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో అంతర్భాగంగా ఉన్న తెలంగాణా ప్రాంతానికి చెందిన మొదటి ప్రణాళిక వివరాలు అందుబాటులో లేనందున, ఆంధ్రరాష్ట్రంలో అయిన ఖర్చులో సగభాగాన్ని (32.26 కోట్లు) కలుపుకొని, మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా వ్యయం 96.78 కోట్లని అంచనా వేశారు. మొదటి ప్రణాళికలో మొత్తం పెట్టుబడిలో అధిక భాగం విద్యుత్ రంగంపై 39%, నీటిపారుదల రంగంపై 22% పైగా ఖర్చుపెట్టారు. ప్రణాళిక ఆరంభంలో గల 39 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి 55 లక్షల టన్నులకు పెరిగింది. ఈ ప్రణాళిక కాలంలో 1952 అక్టోబర్ నుంచి సామాజికాభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. మొదటి ప్రణాళిక ఆఖరి సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం ప్రారంభమైంది.

## రెండో ప్రణాళిక (1956–61): ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించింది:

ఆంధ్రప్రదేశ్ అవతరణకు ఏడు నెలలు ముందుగానే రెండో ప్రణాళిక ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్‌లో అమల్లోకి వచ్చిన మొదటి ప్రణాళిక ఇదే. ప్రణాళిక కేటాయింపు 179 కోట్లు కాగా, వాస్తవంగా అయిన ఖర్చు 188 కోట్లు. అత్యధిక వ్యయ కేటాయింపు నీటిపారుదల రంగానిది. వ్యవసాయం అనుబంధ రంగాల్లో 10% నిధులు కేటాయించారు. దేశ వ్యాప్తంగా ప్రారంభించిన సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకం (IADP) మన రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లాలో 1960లో అమలు చేశారు. గతంలో ఏర్పడిన ఆంధ్ర స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను కలిపి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌గా(APSFC)గా ఏర్పాటు చేశారు. పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ(APIDC)ను 1960లో ఏర్పాటు చేశారు.

## మూడో ప్రణాళిక (1961–66):

సమగ్ర ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి పూర్తిస్థాయి ప్రణాళిక ఇదే. ఈ ప్రణాళికా కాలంలో రూ.326 కోట్లు కేటాయించగా రూ.352 కోట్లు ఖర్చయింది. కేటాయింపుల్లోనూ, వాస్తవంగా జరిగిన వ్యయంలోనూ నీటిపారుదల, విద్యుత్‌రంగం, ప్రథమ, ద్వితీయ స్థానాలను పొందాయి. 1965లో IADP (సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకం) విస్తరించి, IAAP (సాంద్ర వ్యవసాయ ప్రాంతాల పథకం)గా దేశంలోని 114 జిల్లాల్లో ప్రారంభించారు. మన రాష్ట్రంలో 117 పంచాయతీల్లో దీన్ని ప్రవేశపెట్టారు. రాజమండ్రి పేపర్ మిల్లును ఈ ప్రణాళికలోనే పూర్తిచేశారు. ఈ ప్రణాళికా కాలంలోనే చైనా, పాకిస్తాన్‌లతో యుద్ధాలు జరిగాయి. అందువల్ల నిధులను రక్షణరంగం వైపు మళ్లించడంతో లక్ష్యాలు నెరవేరలేదు

## వార్షిక ప్రణాళికలు (1966–69):

మూడో ప్రణాళికా కాలంలో రెండు యుద్ధాలు, కరువు కాటకాలు సంభవించడం వల్ల నాలుగో ప్రణాళికను వాయిదా వేసి మూడేళ్లు పంచవర్ష ప్రణాళికలకు విరామం ఇచ్చారు. అందువల్ల ఈ కాలాన్ని ప్రణాళికా విరామం (Plan Holiday) అంటారు. ఈ కాలంలో మూడు వార్షిక ప్రణాళికలను అమలు చేశారు. అనంతపురంలో భూసార పరిరక్షణ కేంద్రాన్ని నెలకొల్పడం, గన్నవరంలో 'బేకన్' ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తవడం, అనంతపురంలో నూనె సాంకేతిక

పరిశోధన సంస్థను నెలకొల్పడం, గూడూరులో ప్రభుత్వ గ్లాసు, పింగాణి ఫ్యాక్టరీలు స్థాపించటం ఈ కాలంలోని ముఖ్య సంఘటనలు. వార్షిక ప్రణాళికలను పిగ్మీ ప్రణాళికలంటారు. 1966లో రూపాయిని రెండోసారి మూల్యహీనీకరణ చేయడం, 1966 ఖరీఫ్ సీజన్‌లో అధిక దిగుబడినిచ్చే వంగడాల వినియోగం ద్వారా హరిత విప్లవాన్ని ఈ కాలంలోనే ప్రారంభించారు.

## నాలుగో ప్రణాళిక (1969-74):

పెట్టుబడి నిధుల కొరతను ఎదుర్కొన్న ప్రణాళిక ఇది. రాష్ట్రానికి కేంద్రం సహాయం తగ్గడం వల్ల పెట్టుబడులు కూడా తగ్గాయి. ప్రణాళికా కేటాయింపులు, వ్యయంలో మొదటి రెండు స్థానాల్లో విద్యుత్, నీటిపారుదల రంగాలు ఉన్నాయి. ప్రణాళికా కేటాయింపు రూ.452 కోట్లు కాగా వాస్తవంగా ఖర్చయింది రూ.448 కోట్లు మాత్రమే. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రణాళికా వ్యయంలో 10 శాతంతో పాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కూడా ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. 1969-70లో రాయలసీమ అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేశారు. ఈ కాలంలో కేంద్ర ప్రతిపాదిత ప్రత్యేక పథకాలైన క్షామ ప్రాంతాల అభివృద్ధి పథకం(DPAP), గిరిజన ప్రాంతాల అభివృద్ధి పథకం(ITDA), సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ(SFDA), ఉపాంత రైతుల వ్యవసాయ కూలీల పథకం(MFAL) లాంటివి ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలయ్యాయి.

## ఐదో ప్రణాళిక (1974-79/78):

ఏడాది ముందుగానే రద్దయిన ప్రణాళిక ఇది. ప్రణాళికా కేటాయింపులు 1353 కోట్లు కాగా, వాస్తవిక వ్యయం 1444 కోట్లు. ప్రణాళికా కేటాయింపుల, వ్యయంపరంగా విద్యుత్, నీటిపారుదల రంగాలు అధిక ప్రాధాన్యం పొందాయి. జాతీయ స్థాయిలో దారిద్ర్య నిర్మూలన, స్వావలంబన సాధన లక్ష్యాలుగా ఈ ప్రణాళికను ప్రారంభించారు. ఇందిరా గాంధీ ప్రకటించిన ఆరు సూత్రాల కార్యక్రమంలో భాగంగా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఐదేళ్లకు రూ.90 కోట్లు, జంట నగరాల అభివృద్ధికి రూ.5 కోట్లు కేంద్రం నుంచి అదనంగా లభించాయి. ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్యం, పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు, గ్రామీణ విద్యుద్దీకరణ, గ్రామీణ రోడ్లు, మంచినీటి సౌకర్యం లాంటివి తీర్చడానికి కనీస అవసరాల కార్యక్రమాన్ని (MNP) రాష్ట్రంలో కూడా ప్రారంభించారు.

1975లో ప్రధానమంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు చేయడానికి చర్యలు తీసుకున్నారు. 1973లో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ భూకమతాల పరిమితి చట్టం 1975 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చింది. 1976లో నాగార్జున యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలను స్థాపించారు. హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయాన్ని కూడా ఈ కాలంలోనే స్థాపించారు. గుంటూరు జిల్లా సంగం జాగర్లమూడి వద్ద పాల డైరీని ఏర్పాటు చేశారు. నిర్మాణంలో ఉన్న పెద్ద ప్రాజెక్టుల కింద ఆయకట్టును సత్వరంగా అభివృద్ధి చేయడానికి, వివిధ కార్యక్రమాల మధ్య సమన్వయానికి గాను, రాష్ట్ర స్థాయిలో నీటిపారుదల ప్రాంత అభివృద్ధి శాఖను 1974లో ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## ఆరో పంచవర్ష ప్రణాళిక (1980-85):

ఐదో పంచవర్ష ప్రణాళికను ఏడాది ముందుగానే రద్దు చేసి, Rolling Planను జనతా ప్రభుత్వం 1978లో ప్రవేశపెట్టింది. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోలింగ్ ప్రణాళికను రద్దు చేసి తిరిగి 1980లో ఆరో ప్రణాళికను ప్రారంభించింది. మొదటిసారిగా రాష్ట్రంలో ఒక ప్రాంతీయ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన ప్రణాళిక ఇది. ప్రణాళికా కేటాయింపు రూ.3100 కోట్లు కాగా, వాస్తవంగా ఖర్చయింది రూ.3237 కోట్లు. ఈ ప్రణాళికలో నిధులు కేటాయించేటపుడు నీటిపారుదల మొదటి స్థానాన్ని, విద్యుత్ రెండో స్థానాన్ని, సామాజిక కమ్యూనిటీ సేవలు మూడో స్థానాన్ని పొందాయి. కానీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ నిధులను సామాజిక రంగానికి మళ్లించింది. అందువల్ల ఆ రంగం అధిక ప్రాధాన్యం పొందింది. ఈ ప్రణాళికా కాలంలోనే ప్రణాళికా వికేంద్రీకరణ ప్రారంభమైంది. జిల్లా ప్రణాళికా మండళ్లు ఏర్పాటు చేసి వాటికి ప్రత్యేక నిధులు సమకూర్చారు. జిల్లాకు కోటి రూపాయల చొప్పున, 23 జిల్లాలకు రూ.23 కోట్లు కేటాయించారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం, జనతా వస్త్రాల పథకం ప్రారంభించారు. 1983లో నిమ్నజాతుల అభివృద్ధికి 15 సూత్రాల 'ప్రగతిపథం' ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా ప్రారంభించిన సమీకృత గ్రామీణ అభివృద్ధి పథకం (IRDP), జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (NREP), భూమి లేని గ్రామీణ పేదలకు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం (RLEGP)లు మన రాష్ట్రంలో అమలుచేశారు. డ్వాక్రా పథకాన్ని కూడా ఈ ప్రణాళికలోనే(1982) ప్రారంభించారు.

## గత పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలు

**1. ఆంధ్రప్రదేశ్ మొదటి పంచవర్ష ప్రణాళికలో అంచనా వేసిన పెట్టుబడి సుమారు?** (గ్రూప్-2 2008)

ఎ) రూ. 100 కోట్లు బి) రూ. 200 కోట్లు
సి) రూ. 250 కోట్లు డి) రూ. 300 కోట్లు

**2. ఆంధ్రప్రదేశ్ రెండో పంచవర్ష ప్రణాళిక పెట్టుబడిలో వ్యవసాయ తత్సంబంధ కలా పాల రంగం వాటా సుమారు?** (గ్రూప్-2 2008)

ఎ) 20% బి) 15% సి) 10% డి) 5%

**3. ప్రణాళికా విరామం గల కాలం?** (ఏపీపీఎస్సీ 2000)

ఎ) 1966-69 బి) 1989-1992
సి) 1956-61 డి) ఏదీ కాదు

**4. దారిద్ర్య నిర్మూలన, ఆర్థిక స్వావలంబన లక్ష్యాలుగా గల ప్రణాళిక ఏది?** (ఏపీపీఎస్సీ 2000)

ఎ) 2 బి) 4 సి) 5 డి) 6

5. కనీస అవసరాల పథకాన్ని మన రాష్ట్రంలో ఏ ప్రణాళికా కాలంలో ప్రారంభించారు? (ఏపీపీఎస్సీ 2000)

ఎ) 4 బి) 5 సి) 6 డి) 7

6. ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా ఎప్పుడు ప్రారంభించారు? (జె.ఎల్. 2007)

ఎ) 1980–81 బి) 1985–86

సి) 1982–83 డి) ఏదీ కాదు

7. నిర్ణీతకాలం కంటే ఏడాది ముందు రద్దుపరిచిన ప్రణాళిక? (జె.ఎల్. 2007)

ఎ) మొదటి ప్రణాళిక (1951–56)

బి) 6వ ప్రణాళిక (1980–85)

సి) 3వ ప్రణాళిక (1966–71)

డి) 5వ ప్రణాళిక (1974–79)

8. రోలింగ్ ప్రణాళికను ఏ కాలంలో రూపొందించారు? (ఎండోమెంట్ 2008)

ఎ) 1978–83 బి) 1980–85

సి) 1985–90 డి) 2002–07

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 ఎ | 2 సి | 3 ఎ | 4 సి | 5 బి |
| 6 సి | 7 డి | 8 ఎ | | |

# పదో ప్రణాళికలో ప్రాధాన్యం పొందిన రంగం

### ఏడో ప్రణాళిక (1985 – 90):

ఏడో పంచవర్ష ప్రణాళికా ముసాయిదా డాక్యుమెంట్ ''ఆహారం, పని, ఉత్పాదకత'' లక్ష్యంతో వెలువడింది. తక్కువ ధరతో ఎక్కువ మందికి ఆహార సరఫరా, అందరికీ ఉద్యోగ సౌకర్యాల కల్పన, ఉత్పాదకతకు సంబంధించి వ్యవస్థాగత మార్పులతో పాటు మానవ సంపద అభివృద్ధి, మహిళా సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఏడో ప్రణాళిక కేటాయింపులు రూ.5,560 కోట్లు కాగా, వాస్తవంగా ఖర్చు చేసింది రూ.5,978 కోట్లు. ప్రణాళికా పెట్టుబడుల కేటాయింపుల్లో, వాస్తవ వ్యయంలో సామాజిక కమ్యూనిటీ సేవలు మొదటి స్థానాన్ని, నీటిపారుదల ద్వితీయ స్థానాన్ని పొందాయి. రైతు రుణ అవసరాలు ఒకే చోట తీర్చడానికి సహకార బ్యాంకులకు సంబంధించి ఏకగవాక్ష విధానాన్ని (Single Window Service) అమలు చేశారు. భారీ నీటిపారుదల శాఖ కింద కొత్త పథకాలైన ఇచ్చంపల్లి, భీమా, పులిచింతల ప్రాజెక్టులు చేపట్టారు. జీవనాధారం లేని నిరుపేద మహిళలకు వివిధ వృత్తి పనుల్లో శిక్షణ ఇవ్వడానికి 'తెలుగు బాలల, మహిళల ప్రగతి ప్రాంగణాలను 1986–87లో ప్రారంభించారు.

### వార్షిక ప్రణాళికలు (1990–92):

దేశ ఆర్థిక వ్యవస్థలో రాజకీయ అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో ఏడో ప్రణాళిక పూర్తి కాగానే ఎనిమిదో ప్రణాళిక ప్రారంభించకుండా రెండేళ్లు వార్షిక ప్రణాళికలు అమలు చేశారు. 1990–91లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు అమలయ్యాయి. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల నేపథ్యంలో ప్రభుత్వరంగ పెట్టుబడుల ఉపసంహరణతో పాటు ప్రైవేట్ రంగ సారథ్యంలో ఆర్థిక వ్యవస్థ పయనించాల్సి రావడంతో ప్రణాళికలు నామమాత్రమయ్యాయి.

అందువల్ల ఎనిమిదో ప్రణాళిక నుంచి సూచనాత్మక ప్రణాళికను అమలు చేశారు. దీనిలో ప్రైవేట్‌రంగం ఏ దిశలో పయనించాలో మార్గ నిర్దేశం చేసే పాత్రకు మాత్రమే ప్రభుత్వం పరిమితమైంది. 1990–91 మొదటి వార్షిక ప్రణాళికా కాలంలో APలో రూ.1508 కోట్లు ఖర్చు కాగా, 1991–92 వార్షిక ప్రణాళికలో రూ.1674 కోట్లు ఖర్చు చేశారు. జాతీయ స్థాయిలో 1991లో రూపాయి మూల్యహీనీకరణ, పన్ను సంస్కరణలపై రాజా చెల్లయ్య, విత్త సంస్కరణలపై నరసింహం కమిటీలను ఈ కాలంలోనే నియమించారు.

### ఎనిమిదో ప్రణాళిక (1992–97):

మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రూపొందించిన మొదటి ప్రణాళిక ఇది. స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు చేపట్టిన తరువాత ప్రవేశపెట్టిన ప్రణాళిక. కేటాయింపులు రూ.11,845 కోట్లు కాగా, వాస్తవంగా అయిన ఖర్చు రూ.13,606 కోట్లు. పెట్టుబడి కేటాయింపుల్లో మొదటి స్థానం నీటి పారుదల రంగం పొందినప్పటికీ, వాస్తవిక వ్యయాన్ని పరిశీలిస్తే అధికంగా విద్యుత్‌పై జరిగింది.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం స్థూల ఆర్థిక స్థిరీకరణ విధానాలు అమలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కోశా పరమైన, విద్యుత్‌కు చెందిన పాలనా సంస్కరణలు రూపొందించి అమలు చేసింది. 1995లో విద్యుత్ సంస్కరణలపై హితెన్ భయ్యా కమిటీని ప్రభుత్వం నియమించింది. దక్షిణ కొరియా నమూనాలో 1997లో జన్మభూమి పథకాన్ని ప్రారంభించారు. ఎనిమిదో ప్రణాళిక నిర్దేశిత లక్ష్యం కంటే ఎక్కువ వృద్ధి రేటును సాధించింది.

### తొమ్మిదో ప్రణాళిక (1997–2002):

ఎనిమిదో ప్రణాళిక అనంతరం ప్రారంభించిన ఈ ప్రణాళిక పెట్టుబడి కేటాయింపులు రూ.29,943 కోట్లు కాగా, వాస్తవిక ఖర్చు రూ.28,572 కోట్లు. ప్రణాళికా కేటాయింపుల్లో, వాస్తవ ఖర్చులో విద్యుత్ రంగం అగ్రస్థానంలో ఉంది.

దీనిలో సూక్ష్మస్థాయి ప్రణాళికా రచనకు ప్రాధాన్యమిచ్చారు. 1998 లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణల చట్టం తెచ్చింది. 1999లో రాష్ట్ర విద్యుత్ బోర్డును జెన్‌కో(GENCO) ట్రాన్స్‌కో (TRANSCO)లుగా విడగొట్టింది. మరుసటి ఏడాది ప్రసార బాధ్యతల నుంచి పంపిణీ బాధ్యతలను వేరు చేసింది. స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఏడు రకాల ప్రాథమిక సేవలపై దృష్టిపెట్టాలని ఈ ప్రణాళిక నిర్ణయించింది. ఆదరణ, ముందడుగు, చైతన్యం, రోష్ని, చేయూత, దీపం, వెలుగు, నీరు–మీరు, సుఖీభవ లాంటి పథకాలు ఈ ప్రణాళికలో అమలు చేశారు.

### పదో ప్రణాళిక (2002 – 2007):

సవరణల అనంతరం ఈ ప్రణాళికలో కేటాయింపుల మొత్తం 69,511 కోట్లు కాగా, వాస్తవిక వ్యయం 62,177 కోట్లు. జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా నీటిపారుదలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తం ప్రణాళిక వ్యయంలో నీటి పారుదలపై 36 శాతం ఖర్చు చేశారు.

తరువాత స్థానాన్ని సామాజిక రంగం పొందింది. కోటి ఎకరాలకు నీటిపారుదల, 21 లక్షల ఎకరాలకు నీటిపారుదల సదుపాయాలు స్థిరీకరించడానికి 41 మేజర్, 25 మీడియం ప్రాజెక్టులు నిర్మించాలని నిర్ణయించారు.

**వివిధ ప్రణాళికలలో పెట్టుబడి కేటాయింపులు – వ్యయం – అధిక ప్రాధాన్యత పొందిన రంగాలు:-**

| | ప్రణాళిక కాలం | కేటాయింపులు (కోట్లు రూ.) | వాస్తవిక వ్యయం (కోట్లు రూ.) | వ్యయంలో అధిక ప్రాధాన్యత పొందిన రంగాలు (శాతం) |
|---|---|---|---|---|
| 1. | 1951-61 | – | 96.78 | విద్యుత్ |
| 2. | 1956-61 | 179 | 188 | నీటి పారుదల |
| 3. | 1961-66 | 326 | 352 | నీటి పారుదల |
| 4. | 1969-74 | 452 | 448 | విద్యుత్ |
| 5. | 1974-78 | 1353 | 1444 | విద్యుత్ |
| 6. | 1980-85 | 3100 | 3237 | సామాజిక సేవలు |
| 7. | 1985-90 | 5560 | 5978 | సామాజిక సేవలు |
| 8. | 1992-97 | 11845 | 13606 | విద్యుత్ |
| 9. | 1997-2002 | 29943 | 28572 | విద్యుత్ |
| 10. | 2002-2007 | 69511 | 62177 | నీటి పారుదల |
| 11. | 2007-2012 | 147395 | – | సామాజిక సేవలు |

6, 7, 11 ప్రణాళికల్లో సామాజిక సేవలకు, 2, 3, 10 ప్రణాళికల్లో నీటిపారుదలకు ఎక్కువ ఖర్చు చేశారు. మిగిలిన ప్రణాళికల్లో విద్యుత్ రంగంపై ఎక్కువ ఖర్చు పెట్టారు.

16 లక్షల ఎకరాలకు నీటిపారుదల లభ్యమయ్యేట్లు ప్రాజెక్టులు పూర్తయ్యాయి. రాజీవ్ పల్లెబాట, రాజీవ్‌నగర బాట, రాజీవ్ గృహ కల్ప, ఇందిర ప్రభ, పావలా వడ్డీ పథకం, ఇందిర క్రాంతి, రైతు చైతన్య యాత్రలు, రైతు సదస్సులు ఇందిరమ్మ Indiramma: (Integrated Novel Development in Rural Areas and Model Munic-ipal Areas] లాంటి కార్యక్రమాలు ఈ ప్రణాళికా కాలంలోనే ప్రారంభించారు. 2006 ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లా బండ్లపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం(NREGS)ని ప్రారంభించారు.

## పదకొండో ప్రణాళిక (2007–12):

2007 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన 11వ ప్రణాళిక రాష్ట్ర వ్యవసాయ రంగంలో 5%, పరిశ్రమలలో 10%, సేవారంగంలో 11%, GSDPలో 9.5% వృద్ధిని సాధించాలనే లక్ష్యాలను నిర్దేశించింది.

ఈ ప్రణాళికలో రాష్ట్రాలు సాధించాల్సిన 13 మానిటరబుల్ లక్ష్యాలను (Monitorable Targets) ప్రణాళికా సంఘం గుర్తించింది. GSDP వృద్ధి, శిశుమరణరేటును 57 నుంచి 28కి తగ్గించటం, ప్రసూతి మరణ రేటును 195 నుంచి 65కి (ప్రతి లక్ష జననాలకు) తగ్గించటం, సంతానోత్పత్తి రేటును 2.1 నుంచి 1.8కి తగ్గించటం, బాలల్లో స్త్రీ, పురుష నిష్పత్తిని 961 నుంచి 969కి పెంచటం, అక్షరాస్యతలో లింగ వ్యత్యాసాన్ని నివారించటం లాంటి 13 లక్ష్యాలను నిర్దేశించింది.

11వ ప్రణాళికలో 1,47,395 కోట్లు కేటాయించారు. దీనిలో అత్యధికంగా 30% సామాజిక సేవలదే. సామాజిక రంగంలోని అధిక భాగం నిధులు విద్యకు కేటాయించారు. 11వ ప్రణాళికలో మొదటి ఏడాదిలో రూ.30,500 కోట్లను. రెండో ఏడాదిలో రూ.44,000 కోట్లను రాష్ట్ర ప్రణాళికా పరివ్యయంగా ప్రణాళికా సంఘం ఆమోదించింది. వ్యవసాయ రంగంలో సంక్షోభాన్ని తొలగించడానికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన(RKVY), నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్(NFSM)లను భారత ప్రభుత్వం ప్రారంభించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీని 2007, ఏప్రిల్ 01 నుంచి ప్రారంభించారు.

## రాష్ట్ర ప్రణాళిక విజయాలు – అపజయాలు:

- రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుతూ వచ్చింది. ప్రస్తుత ధరలలో 2007-08 సం॥కి రాష్ట్ర తలసరి ఆదాయం 35,000/– దాటగా, దేశ తలసరి ఆదాయం 33,000/–గా ఉంది.
- జాతీయ పేదరికం కంటే రాష్ట్ర పేదరికం గణనీయంగానే తగ్గింది. NSSO వారి 61వ రౌండ్‌లో దేశ పేదరికం 28 శాతం కాగా, రాష్ట్ర పేదరికం 15 శాతంగా అంచనా వేశారు.
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవస్థాపూర్వక మార్పులు చోటు చేసుకున్నాయి. 1960-61లో 62 శాతం ఉన్న వ్యవసాయరంగం వాటా 2006-07 నాటికి శాతంకి తగ్గింది. సేవారంగం వాటా 50 శాతానికి పైగా పెరిగింది.
- ఆహార ధాన్యాల ఉత్పత్తి 1956-57లో 58 లక్షల టన్నులు కాగా, 2007-08 నాటికి 198 లక్షల టన్నులకు పెరిగింది.
- జనాభా పెరుగుదలను అరికట్టడంలో విజయవంతమైనాం. జాతీయస్థాయి దశాబ్ద జనాభా వృద్ధి రేటు 21.3 శాతం కాగా, రాష్ట్ర స్థాయి జనాభా వృద్ధి రేటు 13.86 శాతంగా ఉంది.
- రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి జరిగింది. 2005లో నిర్వహించిన ఐదు ఎకనామిక్ సెన్సెస్ ప్రకారం రాష్ట్రంలో 40.23 లక్షల ఎంటర్ ప్రైజెస్ ఉన్నాయి.
- అయినా కొన్ని రంగాలలో వైఫల్యాలు కనిపిస్తున్నాయి. జల విద్యుత్ ఉత్పాదన తగ్గడంతో భూగర్భ జలాలు అందక మెట్ట ప్రాంతాల్లో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. అవస్థాపనా సదుపాయాలు సమృద్ధిగా లేని కారణంగా ప్రైవేటు, విదేశీ పెట్టుబడులను రాష్ట్రం ఆకర్షించలేకపోతోంది. చిన్నతరహా పరిశ్రమలు ఎక్కువగా ఖాయిలా పడుతున్నాయి. మొత్తం రెవెన్యూలో ఉద్యోగుల జీతాలు,

పింఛన్లు, వడ్డీ చెల్లింపులు లాంటి ప్రణాళికేతర వ్యయానికి ఎక్కువ ఖర్చు అవుతోంది. అక్షరాస్యతలో బాగా వెనుకబడి ఉన్నాం. మానవాభివృద్ధి సూచీలలో రాష్ట్రం 10వ స్థానంలో ఉండడం అనేది సామాజిక వెనుకబాటుతనాన్ని సూచిస్తోంది.

## ప్రాక్టీస్ బిట్స్

**1.ఆంధ్రప్రదేశ్‌లో పదో పంచవర్ష ప్రణాళిక మొత్తంలో అత్యధిక కేటాయింపు ఏ రంగానిది?**

Group II 2008

ఎ) విద్యుత్ రంగం    బి) నీటి పారుదల రంగం

సి) సాంఘిక రంగం    డి) గ్రామీణాభివృద్ధి

**2.ఆంధ్రప్రదేశ్‌లో 11వ ప్రణాళికలో 'ఉపలబ్దిలు' సాధించడానికి నిర్దేశించిన మానిటరబుల్ లక్ష్యాల సంఖ్య?**

Group II 2008

ఎ) 10    బి) 13    సి) 27    డి)5

**3.2005 సం॥ ఆర్థిక సర్వే ప్రకారం (Economic Census) ఆంధ్రప్రదేశ్‌లో గల ఎంటర్ ప్రైజెస్(Enterprises)ల సంఖ్య సుమారు?**

Group II 2008

ఎ) 40 లక్షలు    బి) 30 లక్షలు

సి) 20 లక్షలు    డి) 10 లక్షలు

**Answers**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | B | 2 | B | 3 | A |

# ప్రణాళికలు.. విజయాలు, వైఫల్యాలు

సాధించిన పురోగతిని అంచనావేసేందుకు ప్రణాళిక లక్ష్యాలను ప్రాతిపదికగా తీసుకుంటారు. వీటిలో మూడు ఆర్థిక ఉద్దేశాలను మన ప్రణాళికలు దాదాపు సంతృప్తికరంగా సాధించాయని చెప్పవచ్చు. బ్రిటిష్ కాలంలో 1.2 శాతం వృద్ధి రేటున్న భారత్‌ను చలనాత్మక, ఆధునిక, పారిశ్రామికీకరణ చెందిన స్వావలంబన గల ఆర్థిక వ్యవస్థగా రూపొందించారు. మనం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించాం.

1951లో 50 మిలియన్ టన్నులు, 1999లో 203 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల దిగుబడిని సాధించాం. వృద్ధిరేటు 1970 వరకు (ఒకటి నుంచి నాలుగో ప్రణాళిక వరకు) 1/2 శాతం. దీనిని రాజ్‌కృష్ణ అనే ఆర్థిక వేత్త వ్యంగ్యంగా ''హిందూ వృద్ధిరేటు''గా పేర్కొన్నాడు. కానీ ఐదో ప్రణాళిక నుంచి ఇప్పటివరకు ప్రణాళికల సగటు కార్మిక వృద్ధిరేటు ఐదు శాతానికి తక్కువగా లేదు. 80లో సాధించిన 5.7 శాతం ఆర్థిక వృద్ధిరేటు 90 తర్వాత, ఎనిమిది, తొమ్మిదో ప్రణాళికలలో 6.1 శాతం సగటు వార్షికరేటుగా నమోదైంది. దీంతో భారత్ ప్రపంచంలో అతివేగంగా అభివృద్ధి చెందుతున్న మొదటి 10 దేశాలలో చోటు సంపాదించింది.

లక్ష్యాలకు అనుగుణంగా లేకపోయినప్పటికీ, దారిద్ర్యరేఖకు దిగువన నివసించే ప్రజల సంఖ్యలో తగ్గుదల కనిపించింది. 2000 చివరి నాటికి నాలుగు దశాబ్దాలతో పోల్చిచూస్తే, జనాభా పెరుగుదల రేటు రెండు శాతానికి తక్కువగా నమోదైంది. ఇలా నమోదవడం ఇదే మొదటిసారి. అక్షరాస్యత 52 శాతం నుంచి 65 శాతానికి (1991-2001) పెరిగింది.

## ఇవి బలహీనతలు

- ప్రధాన మౌలిక రంగాలైన ఇనుము, ఉక్కు, విద్యుత్, రవాణా, ఎరువులు వంటి రంగాల ఉత్పాదకతలో ఆశించిన వృద్ధి రేటును సాధించలేకపోయాం. చైనా ఈ రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధించి వినియోగ వస్తువులను అతితక్కువ ధరలకే అందించగలుగుతోంది. మన ఉక్కు కర్మాగారాలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల సామర్థ్యం పెరగ డానికి ఎంతో అవకాశముంది.
- సాధారణ ప్రజలు ఉపయోగించే ఆహార పదార్థాలు, వస్త్రాలు కూరగాయలు, కిరోసిన్, ఇతర వినియోగ వస్తువుల ధరలలో పెరుగుదల రేటు సంపన్న వర్గాలు వాడే విలాసవంతమైన వస్తువుల ధరల రేటు కన్నా ఎక్కువగా పెరిగింది. దీంతో జనాభాలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది ఆర్థిక పరిస్థితులు దుర్భరమయ్యాయి. ఈ జనాభాకు పైన ఉన్న మరో 20 శాతం ప్రజల తలసరి ఆదాయంలో కూడా పెద్ద మార్పులేదు. 1950-51, 1973-74ల మధ్యకాలంలో తలసరి ఆదాయం వార్షిక పెరుగుదల రేటు 1.5 శాతంగా ఉంది. నాలుగో పంచవర్ష ప్రణాళిక నివేదిక ధనిక -పేద వర్గాల ఆదాయ వ్యత్యాసాలను తగ్గించడంలో మనం విఫలమయ్యామనే విషయాన్ని అంగీకరించింది.
- మన పరిశ్రమల్లో పనిచేస్తున్న వారి సంఖ్య ఇంకా తక్కువగానే ఉంది. వృత్తిపరంగా ఎక్కువ శాతం మంది వ్యవసాయరంగం పైనే ఆధారపడి ఉన్నారు. పరిశ్రమలవైపు భారత జనాభాను మళ్ళిస్తే, పరిశ్రమల ద్వారా లభించే అధిక వేతనాల వల్ల వినియోగశక్తి పెరిగి, అధిక పెట్టుబడులతో ఆర్థికవ్యవస్థకు పరిపుష్టి సాధ్యమవుతుంది.
- మిశ్రమ ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో త్వరితగతిన ఆర్థికవ్యవస్థ పెరుగుదలరేటు మహలనోబిస్ వ్యూహం ప్రాతిపదికన ఏ విధంగా సాధించాలన్న అంశాలలో ప్రణాళిక రచయితల్లో భావ సారూప్యం లోపించింది. పారిశ్రామికీకరణకు సంబంధించి దశలవారీ పెట్టుబడులకు చెందిన కొన్ని అంశాలను విస్మరించారు. 60లో పూర్తికావలసిన భూసంస్కరణలు నేటికీ అసంపూర్తిగా ఉన్నాయి.
- మన ప్రణాళిక వ్యవస్థ ధనిక వర్గాలకే మేలు చేసింది. ప్రధానాంశాలు అయిన సామాజిక న్యాయంతో కూడిన ప్రగతిరేటు, అట్టడుగు వర్గాల అభివృద్ధి విషయాల్లో 60 ఏళ్ల మన శ్రమ ఇంకా ఆశించిన ఫలితాలు ఇవ్వలేదనే చెప్పాలి.

## పేదరిక నిర్మూలనలో వైఫల్యం

ఇందిరాగాంధి నాలుగో పంచవర్ష ప్రణాళికలో ఇచ్చిన 'గరీబీ హఠావో' నినాదానికి తర్వాతి కాలంలో సమర్థవంతమైన విధానాలు తోడై ఉంటే ఈ నాటికి దేశంలో పేదరికం సంతృప్తి స్థాయిలో తగ్గి ఉండేది. 1973-74లో 55 శాతం (ప్రొఫెసర్ లక్డావాలా నివేదిక), 1993-94లో 36 శాతం, 2004-05 నాటికి 27.5 శాతం (ప్లానింగ్ కమిషన్ అంచనా) దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభాగా పేర్కొన్నారు.

## ఆర్థికశక్తి వికేంద్రీకరణ-నల్లధనం వెలికితీతలో వైఫల్యం

పారిశ్రామిక శక్తి, సంపద కొద్దిమంది చేతిలో కేంద్రీకరణ కాకుండా ఉండేందుకు గత 50 ఏళ్లలో ప్రభుత్వం అనుసరించిన విధానాలు ఫలితాలివ్వలేదు. ఇందుకోసం ప్రభుత్వం అనుసరించిన ఫిస్కల్ విధానాలు, పురోగామి పన్నుల విధానం, (Progressive Taxation) ప్రభావం అంతంత మాత్రమే.

అయితే నల్లధనం ఎక్కువగా ధనికవర్గాలు కొనే విలాస వస్తువులైన కార్లు, మోటారుసైకిళ్ళు, ఖరీదైన గృహాలు, అర్బన్ సదుపాయాల ఉత్పత్తులపై ఖర్చు జరిగి కొంతమేరకు సాధించిన మన పారిశ్రామిక స్వరూపాలు నిలబడడానికి దోహదం చేసాయి. కానీ దీనిని మనం నిజమైన ప్రగతిగా చెప్పుకోలేం.

## అభివృద్ధి వ్యూహంలో మార్పు

కొత్త మిలీనియం ప్రారంభంతో భారత ప్రణాళికా వ్యూహాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. ''రిసోర్స్'' కోణం నుంచి కాక 'రిఫార్మ్' దృక్పథం ద్వారా దేశ ప్రణాళికలు రూపొందించాలని భావించారు.

ప్రభుత్వ పాత్రను కొన్ని కీలక, మౌలిక రంగాల అభివృద్ధికి పరిమితం చేసి ప్రైవేటు రంగానికి పెద్దపీట వేసి ఆర్థికవృద్ధి వ్యూహాలను అమలు

చేయడం పదో ప్రణాళికలో కనిపించింది. గ్రామీణ మౌలిక సదుపాయాలైన రోడ్ల విస్తరణ, కమ్యూనికేషన్ల మీద ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. అయితే ప్రభుత్వం ప్రజలకు అందాల్సిన సేవల విషయంలో పారదర్శకత, బాధ్యత విస్మరించలేదు. ప్రైవేటు సంస్థలు ఉత్పత్తి చేసే వినియోగ వస్తువుల విషయంలో ప్రభుత్వం తన నియంత్రణ అధికారాలు కొనసాగిస్తోంది.

మన ప్రణాళిక వ్యూహాలు బలమైనవి అయినప్పటికీ ఆచరణకు – విధానాలకు అంతరాలు ఏర్పడుతున్నాయి. వీటిని త్వరితగతిన సవరించాల్సిన బాధ్యతను గుర్తుచేస్తున్నాయి.

## పంచవర్ష ప్రణాళికల్లో అభివృద్ధి వ్యయాలు

(రూ.।। కోట్లలో)

| | వివరాలు | I-Plan (1951-56) | II-Plan (1956-61) | III-Plan (1961-66) | Annual Plans (1966-69) | IV-Plan (1969-74) | V-Plan (1974-79) | VI-Plan (1980-84) | VII-Plan (1985-90) | VIII-Plan (1992-97) | IX-Plan (1997-2002) | X-Plan (2002-07) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి | 290 (14.8) | 549 (11.7) | 1089 (12.7) | 1107 (16.7) | 2320 (14.7) | 15201 (12.3) | 15201 (13.9) | 28040 (12.8) | 56892 (13.1) | 126204 13.4 | 180861 (11.8) |
| 2. | ఇరిగేషన్, వరదల నియంత్రణ | 434 (22.2) | 430 (9.2) | 665 (7.8) | 471 (7.1) | 1354 8.6 | 10930 (10.0) | 10930 (10.0) | 16590 (7.6) | 39275 (9.04) | 69830 (7.4) | 103315 (6.7) |
| 3. | ఎనర్జీ (ఇంధనం) | 149 (7.6) | 452 (9.7) | 1252 (14.6) | 1212 (18.3) | 2932 (18.6) | 30751 (28.1) | 30751 (28.1) | 61689 (28.2) | 115561 (26.6) | 219243 (23.3) | 403927 (26.4) |
| 4. | చిన్న తరహా, కుటీర పరిశ్రమలు | 42 (2.1) | 187 (4.0) | 241 (2.8) | 126 (1.9) | 243 (1.5) | 1945 (1.8) | 1945 (1.8) | 3249 (1.5) | 6334 (1.5) | 8089 (0.94) | NA |
| 5. | పరిశ్రమలు, ఖనిజాలు | 55 (2.8) | 938 (20.1) | 1726 (20.1) | 1510 (22.8) | 2864 (18.2) | 15002 (13.7) | 15002 (13.7) | 25971 (13.4) | 40588 (9.34) | 57059 (6.6) | 58939 (3.8) |
| 6. | రవాణా, కమ్యూనికేషన్లు | 518 (26.4) | 1261 (27.0) | 2112 (24.6) | 1222 (18.5) | 3080 (19.5) | 17673 (16.2) | 17673 (16.2) | 37974 (13.5) | 81036 (18.7) | 236085 (27.1) | 324941 (21.2) |
| 7. | ఇతర రంగాలు | 472 (24.1) | 855 (18.3) | 1492 (17.4) | 977 (14.1) | 2986 (18.9) | 17790 (16.3) | 17790 (16.3) | 3763 (1.7) | 81694 (18.8) | 142690 (16.6) | 453652 (29.7) |

గమనిక: ఇతర రంగాల్లో సామాజిక సేవల రంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ ఉన్నాయి. బ్రాకెట్లలోని సంఖ్యలు ప్రణాళికా మొత్తం వ్యయంలో శాతాలు.

మూలం: భారత ప్రభుత్వ ఎకనామిక్ సర్వే, వివిధ డాక్యుమెంట్ల నుంచి సేకరించినవి.

# వ్యవసాయ రంగ వృద్ధి - భూకమతాల పరిమాణం

**వ్యవసాయ రంగం వృద్ధిని భూకమతాల పరిమాణం ఎంతో ప్రభావితం చేస్తుంది. ఇటీవల కాలంలో సహకార వ్యవసాయ పద్ధతి ద్వారా పెద్ద కమతాల్లో సాగు చేయాలనే ప్రభుత్వ ఆలోచనల నేపథ్యంలో.. మన రాష్ట్రంలో భూకమతాల పరిమాణానికి చెందిన అంశాలు ప్రాముఖ్యం సంతరించుకొన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో భూకమతాల పరిమాణం వివిధ సామాజిక, న్యాయపరమైన అంశాలపై ఆధారపడి ఉంది.**

## న్యాయ పరమైన అంశాలు

1975లో భూ గరిష్ట పరిమితి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ఐదు గురు సభ్యుల కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి.. భూసారం, దానికి లభించే నీటి సదుపాయం, ఏడాదికి పండే పంటల ప్రాతిపది కన భూకమతాల గరిష్ట పరిమాణ స్థాయిని నిర్ణయించారు.

ఎ) రెండు పంటలు పండే భూమి అయితే10-18 ఎకరాలు

బి) ఒకే పంట పండే భూమి అయితే 18-27 ఎకరాలు

సి) మెట్ట ప్రాంతాలైతే 27-54 ఎకరాల వరకు గరిష్ట పరిమితులు విధించారు.

ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న 5.82 లక్షల హెక్టార్ల మిగులు భూమిని 4.8 లక్షల లబ్దిదారులకు పంపిణీ చేశారు.

## భూ పంపిణీ

భూముల పంపిణీలో మరో ప్రధాన ప్రభుత్వ చర్య.. భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని కేటాయించడం. ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఏరియా ఇనాంల రద్దు చట్టం - 1950 ప్రకారం 3.51 లక్షల ఎకరాల పంపిణీ, భూ కొనుగోలు పథకం కింద 50 వేల ఎకరాల పంపిణీ (2002 వరకు), జనవరి 26, 2005న లక్ష ఎకరాలు, ఆగస్టు 21, 2005న 1,69,000 ఎకరాలు, నవంబర్ 2006లో 1.11 లక్షల ఎకరాలు, జనవరి 2008లో 1.19 లక్షల లబ్దిదారులకు 1.67 లక్షల ఎకరాలను భూమి లేని పేదలకు పంపిణీ చేశారు. ఈ భూ పంపిణీ వల్ల ఎక్కువమందికి భూమి లభించడంతో వ్యవసాయ భూముల పరిమాణంపై ఇది ప్రభావం చూపింది.

## భూ కమతాల పరిమాణం

గత 50 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో భూకమతాల పరిమాణం మార్పులను పరిశీలిస్తే.. సన్నకారు, చిన్నకారు రైతులు ఆధీనంలో భూకమతాల సంఖ్య పెరిగింది. 1956లో చిన్న, సన్న రైతుల దగ్గర మొత్తం 18.16 లక్షల ఎకరాల్లో.. 24.13 లక్షల భూకమతాలు విస్తరించి ఉండేవి. ఈ కమతాల సంఖ్య 2000-01 నాటికి 95.41 లక్షలకు చేరి, మొత్తం భూమి 68.69 లక్షల హెక్టార్లకు పెరిగింది. 1956-2000 మధ్య మధ్యతరహా భూకమతాల సంఖ్య 7.11 లక్షల నుంచి 28.55 లక్షలకు చేరి, మొత్తం 19.83 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్నాయి.

అన్నిరకాల కమతాలను పరిశీలిస్తే.. 1956లో 103.37 లక్షల హెక్టార్లలో 42.46 లక్షల భూకమతాలు ఉంటే, 2000-01 నాటికి 143.99 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 115.32 లక్షల కమతాలకు చేరాయి. పట్టికను పరిశీలిస్తే పెద్ద భూకమతాలు 1956లో 3.69 లక్షల సంఖ్యలో 39.48 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్నాయి. 2000-01 నాటికి 0.66 లక్షల సంఖ్యలో 10.8 లక్షల హెక్టార్లకు చేరడంతో సగటు భూకమతాల పరిమాణం తగ్గింది. మొత్తం మీద పరిశీలిస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో సగటు భూకమతాల సైజు 1956లో 2.43 ఉంటే.. 1995-96కు 1.36 హెక్టార్లకు, 2000-01 నాటికి 1.25 హెక్టార్ల సగటు పరిమాణానికి పడిపోయింది.

మార్జినల్ ఫార్మర్ సగటు భూకమతాల పరిమాణం రాష్ట్రంలో 2001 నాటికి 0.44 హెక్టార్లుగా ఉంది. అయితే చిన్న, సన్న రైతుల వద్ద 2001 నాటికి మొత్తంగా ఉన్న సగటు పరిమాణ భూమి 0.7 హెక్టార్లుగా ఉంది. దీనికి గ్రామీణ ప్రాంతాల్లో భూమి లేని పేదల సంఖ్యను కలిపితే నేటికీ 52.3 శాతం భూమి లేనివారున్నారు.

1970-71లో మొత్తం భూకమతాలు 54.2 లక్షలుండగా, 2000-01 నాటికి 115.31 లక్షలకు రెట్టింపు అయ్యాయి. దీనికి కారణం ఉమ్మడి కుటుంబాల స్థానంలో చిన్న కుటుంబాలు ఏర్పడి.. భూమి ఆస్తిని చిన్న భాగాలుగా విభజితం కావడమే. చిన్న కమతాల వల్ల వ్యవసాయ ఉత్పత్తి కారకాలపై ఎక్కువ ఖర్చు, యాంత్రీకరణ అవకాశం లేని స్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే చిన్న, సన్నకారు రైతులు సగటు భూ పరిమాణం తక్కువగా ఉండగా.. ఇవి ఇంకా క్షీణించే పరిస్థితులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. దీనికి సహకార వ్యవసాయ పద్ధతులే శరణ్యమా..? అనే ఆలోచన చేయాలి.

ప్రభుత్వం చేపట్టిన భూ పంపిణీ కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 1956 -2001 మధ్య చిన్న, సన్నకారు రైతుల (small and marginal farmers) వద్ద ఉన్న భూకమతాల సంఖ్య బాగా పెరిగింది. అదే సమయంలో పెద్ద కమతాల సంఖ్య తగ్గింది. మార్జినల్ ఫార్మర్స్ అంటే ఒకటి నుంచి రెండు హెక్టార్లు, మధ్యతరహా రైతులంటే.. నాలుగు

- 1956లో 42.46 లక్షల భూకమతాలుంటే 2000-01 నాటికి 115.32 లక్షల భూకమ తాలకు చేరాయి.
- చిన్న కమతాల వల్ల వ్యవసాయ ఉత్పత్తి కారకాలపై ఖర్చు పెరగడంతోపాటు, యంత్రీకరణకు అవకాశం లేని పరిస్థితులు ఏర్పడతాయి.
- 1 నుంచి 2 హెక్టార్ల భూమిని కలిగిన వారిని మార్జినల్ ఫార్మర్స్ అంటారు.
- వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి సహకార వ్యవసాయం తోడ్పడుతుంది.

## ఆంధ్రప్రదేశ్‌లో భూ కమతాల సంఖ్య, పరిమాణం

| కమతాల పరిమాణం | 1956 | | 1970-71 | | 1980-81 | | 1995-96 | | 2000-01 | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | కమతాల సంఖ్య (లక్షల్లో) | విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో) | కమతాల సంఖ్య (లక్షల్లో) | విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో) | కమతాల సంఖ్య (లక్షల్లో) | విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో) | కమతాల సంఖ్య (లక్షల్లో) | విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో) | కమతాల సంఖ్య (లక్షల్లో) | విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో) |
| ఉపాంత కమతాలు | 16.38 (38.58) | 8.16 (7.89) | 24.9 (46.00) | 10.9 (8.00) | 38.4 (51.6) | 18.9 (13.2) | 63.00 (59.4) | 29.0 (20.2) | 70.23 (60.90) | 31.04 (21.56) |
| చిన్న కమతాలు | 7.75 (18.35) | 10.00 (9.67) | 10.6 (19.60) | 15.3 (11.30) | 15.9 (21.6) | 24.1 (16.8) | 22.6 (21.3) | 32.3 (22.5) | 25.18 (21.83) | 35.65 (24.76) |
| సెమీ మీడియం | 7.53 (17.73) | 16.69 (16.69) | 9.4 (17.40) | 26.1 (19.20) | 11.7 (15.9) | 32.6 (22.8) | 14.0 (13.2) | 37.4 (26.0) | 14.24 (12.35) | 37.95 (26.36) |
| మీడియం | 7.11 (16.75) | 29.04 (28.09) | 6.9 (12.70) | 47.9 (35.20) | 6.5 (8.8) | 39.8 (27.8) | 5.6 (05.3) | 32.3 (22.5) | 5.01 (4.34) | 28.55 (19.83) |
| పెద్దవి | 3.69 (8.69) | 39.48 (38.19) | 2.4 (4.30) | 35.7 (26.30) | 1.6 (2.1) | 28.0 (19.5) | 0.8 (00.8) | 12.7 (8.9) | 0.66 (0.57) | 10.80 (17.50) |
| మొత్తం | 42.46 (100.00) | 103.27 (100.00) | 54.2 (100.00) | 135.9 (100.00) | 73.7 (100.00) | 143.33 (100.00) | 106.0 (100.00) | 143.7 (100.00) | 115.32 (100.00) | 143.99 (100.00) |
| సగటు పరిమాణం (హెక్టార్లలో) | - | 2.43 | - | 2.51 | - | 1.94 | - | 1.36 | - | 1.25 |

బ్రాకెట్లలోని విలువలు మొత్తం కమతాల్లో శాతాలు
**నోట్స్:** ఉపాంత కమతాలు (Marginal Holdings) చిన్న కమతాలు (Small Holdings)
**మూలం:** వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ వివిధ ప్రచురణల నుంచి.

నుంచి పది హెక్టార్లు ఉన్నవారు. 20 హెక్టార్ల కంటే ఎక్కువ ఉన్న వారిని పెద్ద రైతులు అంటారు.

సహకార వ్యవసాయం ద్వారా భూకమతాల పరిమాణం పెద్దవిగా చేసి వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి, చిన్న భూకమతాలను ఒకే దగ్గరికి చేర్చి లాభసాటి కమతాలుగా మార్చడానికి ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోంది. దీని ద్వారా ప్రచ్ఛన్న నిరుద్యోగం తగ్గి, కుటుంబ సభ్యులందరికి పని లభిస్తూ, ఆదాయం వృద్ధి చెందుతుంది.

### మాదిరి ప్రశ్నలు

**1. భూకమతాల పరిమాణానికి సంబంధించి వీటిలో సరైంది?**
ఎ) 2001 నాటికి రాష్ట్రంలో సగటు భూ పరిమాణం 1.25 హెక్టార్లకు పడిపోయింది
బి) కమతాల పరిమాణం తగ్గడానికి భూ సంస్కరణలు ప్రభావితం చేశాయి
సి) ఎ, బి  డి) ఏదీ కాదు

**2. 1990-2000 దశాబ్దంలో ఏ కమతాల సంఖ్య పెరిగింది?**
ఎ) పెద్ద  బి) చిన్న, పెద్ద
సి) చిన్న  డి) బి, సి

**3. సహకార వ్యవసాయ విధానం ద్వారా పెద్ద భూకమతాల ఏర్పాటుకు సిఫార్సు చేసిన మొదటి కమిషన్?**
ఎ) రాయల్  బి) కోనేరు రంగారావు
సి) గుప్తా  డి) ఏదీ కాదు

**4. 2000-01 నాటికి రాష్ట్రంలో సన్నకారు కమతాల శాతం?**
ఎ) 5.31  బి) 6.93  సి) 21.84  డి) 70

**5. మన దేశంలో కమతాల సమీకరణ (భూ సంస్కరణల్లో భాగంగా) కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమైంది?**
ఎ) 1947  బి) 1957
సి) 1950-51  డి) 1953-54

### సమాధానాలు

1) ఎ 2) సి 3) ఎ 4) సి 5) సి

# ఆంధ్రప్రదేశ్‌లో భూకమతాల స్వరూపం

వ్యవసాయ సంబంధాలు, ఎంతెంత భూమి ఎంత మంది వద్ద, ఏ పరిమాణంలో ఉంది అంటే భూకమతాల సైజు వ్యవసాయ రంగం అభివృద్ధిలో ప్రధానపాత్ర వహిస్తాయి. భూ సంస్కరణలు కూడా కొంతవరకు మన రాష్ట్రంలో భూకమతాల సైజును ప్రభావితం చేశాయని చెప్పవచ్చు.

ఈ విధంగా రాష్ట్రంలో భూకమతాల సంఖ్య, ఎంత సైజులో ఉన్నాయో తెలుసుకోవాలంటే వివిధ సామాజికా వర్గాల ప్రజలు అంటే పెద్ద భూస్వాములు, చిన్న, సన్న, మధ్యతరహా రైతులు ఎంతమంది ఉన్నారోనని అధ్యయనం చేయాలి. ప్రభుత్వ భూ పంపిణీ కార్యక్రమాల కింద ఎంతెంత భూమిని ఎంతమందికి ఏ పరిమాణంలో పంచారు, భూ సంస్కరణలు, భూ పరిమితి చట్టాల ద్వారా భూమి ఎంతవరకు పంపిణీ కోసం సిద్ధం చేయగలుగుతున్నారనే అంశాలను పరిశీలించాలి.

భూ పరిమితి చట్టం ప్రకారం అయిదుగురు సభ్యులున్న కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి భూమి సారవంతత, లభ్యమయ్యే నీటి సదుపాయం, ఏడాదికి ఎన్ని పంటలు పండుతాయనే ప్రాతిపదికన భూకమతాల గరిష్ఠ పరిమాణ స్థాయిని నిర్ణయిస్తారు.

ఎ) 10 నుంచి 18 ఎకరాల వరకు (రెండు పంటలు పండే భూమి)

బి) 18 నుంచి 27 ఎకరాల వరకు (ఒక పంట పండే భూమి )

సి) మెట్ట ప్రాంతాలైతే 27 నుంచి 54 ఎకరాల వరకు గరిష్ఠ పరిమితులు విధించారు

భూ పరిమితి చట్టం–1973 ప్రకారం 20 లక్షల ఎకరాల భూమిని సేకరించవచ్చని మొదట అంచనా వేసినప్పటికీ, కేవలం 7.9 లక్షల ఎకరాల భూమిని మాత్రమే సర్ప్లస్ ల్యాండ్‌గా ఆగస్టు, 2004 నాటికి ప్రకటించారు. దీనిలో 6.5 లక్షల ఎకరాలు ప్రభుత్వాధీనంలో ఉన్నప్పటికీ, 5.82 లక్షల ఎకరాలు 4.80 లక్షల మంది లబ్ధిదారులకు ఇచ్చారు. ఈ విధంగా 2004 నాటికి పంపిణీ చేసిన భూమి మొత్తం నికర పంట విస్తీర్ణంలో 4 శాతంగా ఉంది. లబ్ధిదారుల్లో 42 శాతం ఎస్సీలు (39 శాతం భూమి), 14 శాతం గిరిజనులు (20 శాతం భూమి) ఉన్నారు.

భూముల పంపిణీలో మరో ప్రధాన ప్రభుత్వ చర్య భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని కేటాయించడం. మొత్తం పంట భూమిలో ఇటువంటి భూమి శాతం 12.5 శాతం ఉంది. 2002 నాటికి 43.21 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని 23.98 లక్షల మంది లబ్ధిదారులకు పంచారు. వారిలో 24 శాతం షెడ్యూల్డ్ కులాల వారు, 28 శాతం షెడ్యూల్డ్ తెగల వారు ఉన్నారు.

## భూ కేంద్రీకరణ

తక్కువ సంఖ్యలో ఉన్న పెద్ద రైతుల దగ్గర ఎక్కువ శాతం భూమి, అధిక సంఖ్యలో ఉన్న సన్న, చిన్నకారు రైతుల ఆధీనంలో తక్కువ శాతం భూమి ఉంది. 1956 నుంచి 2000–01ల మధ్య చిన్న, సన్నకారు రైతులు (Small and Marginal Farmers) వద్ద ఉన్న భూ కమతాల (Land Holdings) సంఖ్య బాగా పెరిగింది. అదే సమ యంలో పెద్ద కమతాల సంఖ్య తగ్గింది. మార్జినల్ ఫార్మర్స్ అంటే ఒక హెక్టారు కంటే తక్కువ ఉన్నవారని, స్మాల్ ఫార్మర్స్ అంటే 1 నుంచి 2 హెక్టార్లు, మధ్యతరహా (Medium) రైతులంటే 4 నుంచి 10 హెక్టార్లు ఉన్నవారు, పెద్ద రైతులు అంటే 20 హెక్టార్ల కన్నా ఎక్కువ భూమి ఉన్నవారు అని అర్థం.

రాజకీయ దృక్పథంలో మార్పులు, చట్టాల అమలులో పుంజుకున్న వేగం వల్ల 70వ దశకంలో భూ సంస్కరణలు జోరందుకొన్నాయి. 1956లో 57 శాతం ఉన్న చిన్న, సన్నకారు రైతుల వద్ద ఉన్న భూకమతాలు, 2000–01 నాటికి 83 శాతానికి పెరిగాయి. మొత్తం వ్యవసాయభూముల్లో 50 శాతం భూమి 2001 నాటికి చిన్న రైతులు, సన్న రైతుల చేతిలో ఉంది. 1956లో కేవలం 20 శాతం భూమి మాత్రమే వీరి వద్ద ఉండేది. అయితే నేటికి 40 లక్షల మంది సన్నకారు రైతుల చేతులలో ఎంత భూమి ఉందో, 60 వేలమంది పెద్ద రైతుల ఆధీనంలో కూడా అంతే ఉంది.

**ఆంధ్రప్రదేశ్‌లో భూకమతాలు**

| అంశం (క్యాటగిరి) | భూకమతాల సంఖ్య (లక్షల్లో) | | భూ విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో) | |
|---|---|---|---|---|
| | 1956 | 2000 | 1956 | 2000 |
| మార్జినల్ హోల్డింగ్స్ | 16.40 | 70.23 | 8.20 | 31.00 |
| స్మాల్ హోల్డింగ్స్ | 7.80 | 25.20 | 10.00 | 35.65 |
| సెమీ మీడియం హోల్డింగ్స్ | 7.53 | 14.24 | 16.70 | 38.00 |
| మీడియం హోల్డింగ్స్ | 7.11 | 5.01 | 29.04 | 28.55 |
| లార్జ్ హోల్డింగ్స్ | 3.70 | 0.70 | 39.50 | 10.80 |

మూలం : సెన్సెస్ ఆఫ్ ల్యాండ్ హోల్డింగ్స్, గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి, 2005.

## పెద్ద కమతాలను ఏర్పాటుకు చర్యలు

పెద్దపెద్ద భూకమతాల వల్ల చైనాలో అధిక ఉత్పత్తులు సాధిస్తుంటే, భారతదేశంలో భూకమతాల సైజు క్రమేణా తగ్గి, ఉత్పాదకతలో వృద్ధి కనిపించడం లేదు. చిన్న కమతాలలో ఆధునిక వ్యవసాయ పనిముట్లు చురుకుగా ఉపయోగించే వీలు సన్నగిల్లుతుంది. చిన్న చిన్న కమతాలను ఒక సముదాయంగా ఏర్పాటు చేసి ఒక దగ్గరికి సమీకరించడం జఠిలమైన సమస్య. భూ సంస్కరణల్లో భాగంగా భారతదేశంలో కమతాల సమీకరణ కార్యక్రమం 1951–52లో ఆరంభమైంది. దీని కోసం అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను కూడా రూపొందిం

చుకున్నాయి. 1927లో రాయల్ కమిషన్ చేసిన సిఫార్సుల మేరకు మన దేశంలో సహకార వ్యవసాయ విధానాన్ని ప్రతిపాదించారు. ఆర్థిక అసమానతలు తగ్గించడంలో, ఆధునిక వ్యవసాయ పరికరాలను ఉపయోగించడానికి, సామూహిక బేరమాడే శక్తి పెరిగి వివిధ వ్యవసాయ ఉత్పత్తి కారకాల కొనుగోళ్లలో లబ్ధి పొందడం, పరపతి సౌకర్యాలు పొందడంలోనూ పెద్ద కమతాలు దోహదం చేస్తాయి. 1949లో కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల సంఘం సూచనల మేరకు చిన్న చిన్న భూకమతాలను ఒక చోట చేర్చి లాభసాటి కమతాలుగా మార్చారు. వీటివల్ల ప్రచ్ఛన్న నిరుద్యోగం (Disguised Employment) తగ్గి, కుటుంబ సభ్యులందరికీ పని లభిస్తుంది. వారి ఆదాయ, జీవన ప్రమాణాలలో వృద్ధి సాధ్యమవుతుంది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

1. కింది వాటిలో భూకమ తాల సైజును ప్రభావితం చేసేవి?
   ఎ) భూ సంస్కరణలు  బి)స్పెషల్ ఎకనమిక్ జోన్లు
   సి) ఎ, బి  డి) ఒక్కటి మాత్రమే
2. భూ పరిమితి చట్టం 1974 ప్రకారం.. ఒక కుటుంబం అంటే?
   ఎ) ఆరుగురు సభ్యులు  బి) అయిదుగురు సభ్యులు
   సి) పదిమంది సభ్యులు  డి) ఏడుగురు సభ్యులు
3. ఒక పంట మాత్రమే పండే భూముల గరిష్ట పరిమితి 18 నుంచి 27 ఎకరాల వరకు ఉన్న నిబంధన ఏ చట్టం ప్రకారం వర్తిస్తుంది?
   ఎ) కౌలుదారుల చట్టం  బి) భూ పరిమితి చట్టం
   సి) పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టం
   డి) ఏవీ కావు
4. 1990 నుంచి 2000 వరకు దశాబ్దంలో ఏ కమతాల సంఖ్య పెరిగింది?
   ఎ) పెద్ద కమతాల సంఖ్య పెరిగింది
   బి) చిన్న, పెద్ద కమతాల సంఖ్య పెరిగింది
   సి) చిన్న కమతాల సంఖ్య పెరిగింది
   డి) బి, సి
5. సహకార వ్యవసాయ విధానం ద్వారా పెద్ద భూకమతాల ఏర్పాటుకు మొట్టమొదటగా సిఫార్సు చేసిన కమిషన్?
   ఎ) సైమన్ కమిషన్  బి) రాయల్ కమిషన్
   సి) కోనేరు రంగారావు కమిషన్
   డి) ఎ, బి
6. కమతాల సమీకరణ (భూ సంస్కరణలలో భాగంగా) కార్యక్రమం మన దేశంలో ప్రారంభమైన సంవత్సరం?
   ఎ) 1947  బి) 1957
   సి) 1950-51  డి) 1953-54
7. 2000-01 నాటికి రాష్ట్రంలో చిన్నకారు కమతాల శాతం?
   ఎ) 5.31%  బి) 6.93%  సి) 21.84%  డి) 70%
8. 2000-01 నాటికి రాష్ట్రంలో సన్నకారు కమతాలు (శాతంలో)?
   ఎ) 60.91%  బి) 59%  సి) 70%  డి) 40%
9. 2001 నాటికి రాష్ట్రంలో కమతాల సంఖ్య (లక్షల్లో), కమతాల విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో)?
   ఎ) 93.01 లక్షల కమతాలు, 120.80 లక్షల హెక్టార్లు
   బి) 120.80 లక్షల కమతాలు, 93.01 లక్షల హెక్టార్లు
   సి) 90.01 లక్షల కమతాలు, 100 లక్షల హెక్టార్లు
   డి) ఏవీ కావు
10. రాష్ట్రంలో చిన్న, చిన్న కమతాలను ఒక చోట సమీకరించడం ద్వారా?
   ఎ) ఉత్పత్తిని పెంచవచ్చు
   బి)ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయో గించవచ్చు
   సి) ఎ, బి  డి) ఎ ఒక్కటే
11. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల వద్ద భూకమతాల సంఖ్య 2001 నాటికి?
   ఎ) 13.67 లక్షలు  బి) 8.62 లక్షలు
   సి) 22.29 లక్షలు  డి) 30 లక్షలు
12. 1990 నుంచి పరిశీలించగా షెడ్యూల్డ్ కులాలు, తెగలు దగ్గర ఉన్న కమతాల సంఖ్య?
   ఎ) క్రమేపీ తగ్గుతుంది  బి) క్రమేపీ పెరిగింది
   సి) స్థిరంగా ఉంది  డి) ఏదీ కాదు
13. రాష్ట్రంలో సన్నకారు, చిన్న కమతాలలో అత్యధిక భాగం ఈ వర్గాల వారే ఉన్నారు?
   ఎ) షెడ్యూల్ కులాలు, తెగలు
   బి) వెనకబడిన తరగతులు
   సి) మైనారిటీలు  డి) అగ్రవర్ణాలు

**జవాబులు**

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | B | B | C | B | C | C | A | A | C | C | B | A |

# ఆంధ్రప్రదేశ్‌లో సాగునేలలు...

జనాభా వృద్ధి రోజు రోజుకు భూమికి భారంగా మారుతోంది. జనాభా పెరుగుదల వల్ల అధిక ఆహారధాన్యాల ఉత్పత్తి అవసరమవుతుంది. కానీ స్థిరంగా ఉన్న భూమి అందుకు సహకరించదు. కాబట్టి ఉన్న భూమిలోనే వ్యవసాయానికి అనువైన భూమిని గుర్తించి అదనంగా సాగులోకి తీసుకురావడం, వ్యవసాయయోగ్యమైన భూ విస్తీర్ణం ప్రస్తుత స్థితి నుంచి ఇంకా తగ్గిపోకుండా జాగ్రత్తలు తీసుకోవడం వంటి మొదలైన చర్యల ద్వారా సాగుబడి విస్తీర్ణాన్ని పరిరక్షించుకోవాలి. భూ పరిమాణాన్ని పెంచే శక్తి మానవులకు లేకపోయినప్పటికీ, భూమి సాగు విస్తీర్ణాన్ని వీలైనంతవరకు పెంచుకొని అధిక ఉత్పాదకత విధానాల ద్వారా జనాభా అవసరాలను తీర్చవచ్చు. సాగు విస్తీర్ణాన్ని పెంచే ప్రయత్నంలో అటవీ ప్రాంతాల భూములను వ్యవసాయ భూములుగా మార్చే ప్రయత్నం చేయకూడదు.అటవీ విస్తీర్ణం తగ్గితే వర్షాభావ పరిస్థితులు ఏర్పడవచ్చు.

## ఆంధ్రప్రదేశ్‌లో భూ వినియోగం

రాష్ట్ర ఆర్థిక గణాంక శాఖ రాష్ట్రంలో ఉన్న భూమిని మూడు రకాలుగా వర్గీకరించింది.

1.వ్యవసాయానికి చేరువలో లేని భూమి (Area not available for cultivation)

2.వ్యవసాయానికి కాకుండా ఇతరత్రా అవసరాలకు పనికి వచ్చే భూమి (Area under nonagricu-ltural use)

3.వ్యవసాయ యోగ్యమైన భూమి (Erable Land)

1956-57 నుంచి 2006-07ల మధ్య రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూమి 155.9 నుంచి 157.8 లక్షల హెక్టార్ల మధ్య ఉంది. అయితే వ్యవసాయ యోగ్యమైన భూ విస్తీర్ణం 1957తో పోలిస్తే 2006-07లో 1 లక్షా 92 వేల హెక్టార్లు తగ్గింది. **వ్యవసాయేతర అవసరాలకు పనికి వచ్చే పంట భూమి కాని భూమి విస్తీర్ణం** కూడా 1956-57లో 14.7 లక్షల హెక్టార్ల నుంచి 9.54 లక్షల హెక్టార్లకు తగ్గింది.

## ఆంధ్రప్రదేశ్‌లో సాగుబడి విస్తీర్ణం

1956-57, 2006-07ల మధ్య ఆంధ్రప్రదేశ్‌లో నికరసాగు విస్తీర్ణం 113.7 లక్షల హెక్టార్ల నుంచి 107.45 లక్షల హెక్టార్లకు తగ్గింది. ఇరిగేషన్ సౌకర్యాలలో వృద్ధి కారణంగా ఇదే కాలంలో రెండోసారి, మూడోసారి పంట వేసిన భూ విస్తీర్ణం 10.7 లక్షల హెక్టార్ల నుంచి 26.2 లక్షల హెక్టార్లకు పెరిగింది. మొత్తం సాగు విస్తీర్ణం 124.4 లక్షల హెక్టార్ల నుంచి 2006-07 నాటికి 134 లక్షల హెక్టార్లలకు పెరిగింది.

దేశం మొత్తంలో భూ వాడకం 43 శాతం అయితే, ఆంధ్రప్రదేశ్‌లో 39 శాతంగా ఉంది. పంటలు పండే నేల విస్తీర్ణం 1955 నుంచి ఇంచుమించు అదే స్థాయిలో 110 లక్షల హెక్టార్లుగానే నిలిచిపోయింది. దేశవ్యాప్తంగా ఉన్న బీడుభూముల్లో ఆంధ్రప్రదేశ్‌లో 9 శాతం ఉన్నాయి.

మన రాష్ట్రంలో వ్యవసాయానికి పనికి వచ్చే సాగుభూమిలో 30 శాతాన్ని వినియోగించుకోవడం లేదా బీడు భూములుగా వదిలేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు, నీటిపారుదల లేకపోవడం ప్రతీ సంవత్సరం బీడుభూముల విస్తీర్ణాన్ని పెంచుతున్నాయి. కరవు పీడిత ప్రాంతాలలో బీడు భూమి విస్తీర్ణం పెరగడం సహజమే అయినప్పటికీ, కరవు లేని ప్రాంతాలలోనూ బీడుభూముల శాతం పెరగడం ఆందోళన కలిగిస్తుంది.

సాగు నేలలకు సంబంధించి గ్రీన్ రివల్యూషన్ ఇరిగేషన్ సౌకర్యాల వల్ల సారవంతమైన భూములకే ప్రయోజనం సమకూరింది. కానీ మెట్ట భూముల సాగు అభివృద్ధి చెందలేదు. ఎక్కువ కాలం బీడు భూములుగా ఉంటే.. భూసారం పూర్తిగా పోయే ప్రమాదం ఉంది. బీడులుగా మారుతున్న మెట్టభూములను ఎక్కువగా వినియోగంలోకి తెచ్చే దిశగా రెండో హరిత విప్లవం కొనసాగాలి.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

1. 2006-07లో రాష్ట్రంలో ఒక పర్యాయం కంటే ఎక్కువ సాగు చేసిన భూ విస్తీర్ణ శాతం?

ఎ) 9.54% బి) 11% సి) 12% డి) 8%

2. 2006-07లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణం ఉంది?

ఎ) 138 బి) 133.32 సి) 180 డి) 110

3. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో అధికంగా ఉండే మట్టి స్వభావం?

ఎ) ఒండ్రు బి) నల్లరేగడి

సి) ఎర్రనేలలు డి) ఏవీ కావు

4. బీడు భూములు ఎక్కువగా విస్తరించడానికి కారణం?

ఎ) అధిక వర్షపాతం బి) వర్షా భావం

సి) వరదలు డి) ఎక్కువ పంటలు వేయడం

5. రాష్ట్రంలో సాగు నీటిలభ్యత పొందుతున్న భూ విస్తీర్ణం (హెక్టార్లలో)?

ఎ) 60 లక్షలు బి) 59 లక్షలు

సి) 80 లక్షలు డి) 20 లక్షలు

6. కింది వాటిలో ఏది సరైనది?

ఎ) ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రనేలల విస్తరణ ఎక్కువగా ఉంది

బి) నల్లరేగడి, ఎర్ర నేలలు సమంగా విస్తరించి ఉన్నాయి

సి) తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో ఎర్రనేలలు అధికంగా ఉన్నాయి

డి) ఎ, సి

7. రాష్ట్రంలో 10 శాతం సాగు చేయదగ్గ భూమిని వేటి వల్ల కోల్పోతున్నాం?

ఎ) గాలి, నీరు  బి) పశువుల పెంపకం

సి) అడవుల పెంపకం  డి) ఏదీ కాదు

8. నేల సారం కోల్పోవడం ఎక్కువగా ఉన్న ప్రాంతం?

ఎ) కోస్తా వరదల ప్రాంతం  బి) రాయలసీమ

సి) ఉత్తర తెలంగాణ  డి) దక్షిణ కోస్తా

9. ఆంధ్రప్రదేశ్‌లో డెల్టా ప్రాంత ఒండ్రుమట్టి నేలల ప్రత్యేకత?

ఎ) తరచూ కరవుకు గురయ్యే ప్రాంతాలు

బి) అత్యంత సారవంతమైన నేలలు

సి) గోధుమ ఎక్కువ పండే నేలలు

డి) ఏదీ కాదు

10. ఆంధ్రప్రదేశ్‌లో భూమిని కింది వాటిలో ఏ విధంగా విభజించవచ్చు?

ఎ) సేద్యానికి అందుబాటులో లేని భూమి

బి) సేద్యానికి తగిన భూమి

సి) వ్యవసాయేతర కార్యక్రమాలకు ఉపయోగ పడే భూమి

డి) అన్నీ

11. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూమి (లక్షల హెక్టార్లలో)?

ఎ) 155.9  బి) 156.5

సి) 176  డి) 140

12. అడవుల కింద ఉన్న భూమిని వ్యవసాయ భూమిగా ఎందుకు మార్చకూడదు?

ఎ) పర్యావరణ సమతౌల్యం పాటించడం కోసం

బి) అడవుల ఉత్పత్తులు తగ్గుతాయి

సి) వర్షపాతం తగ్గే అవకాశం

డి) ఎ, సి

13. కింది వాటిని జతపరచండి?

| | |
|---|---|
| ఎ) లేటరైటు నేలలు | 1. జీడిమామిడి |
| బి) తీర ప్రాంత ఇసుక నేలలు | 2. చిరుధాన్యాలు |
| సి) మధ్యస్థ నల్లరేగడి నేలలు | 3. పత్తి పంటకు అనువైన నేలలు |

ఎ) ఎ-2, బి-1, సి-3

బి) బి-3, సి-1, ఎ-2

సి) ఎ-3, బి-2, సి-1

డి) ఏదీ కాదు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | B | A | B | A | D | A | B | B | D | A | D | A |

# మృత్తికలు.. సాగుకు మూలాధారం!

**నేలలు లేదా మృత్తికలు వ్యవసాయ పంటలకు, సహజ ఉద్భి సంపదకు మూలా ధారం! మృత్తికల ఆవిర్భావ ప్రక్రియ చాలా సంక్లిష్టమైంది. ఈ సహజ సిద్ధ ప్రక్రియను 'పెడోజెనెసిస్' అంటారు. ఒక సెంటీమీటరు మందంగల మృత్తిక ఏర్పడటా నికి ఐదు నుంచి పది వేల ఏళ్లు పడుతుంది!!**

వ్యవసాయానికి ఎంతో కీలకమైన మృత్తికలు క్రమేణా క్రమక్షయం చెందుతున్నాయి. ఇది ఆవరణ వ్యవస్థల సుస్థిరతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పర్యావరణ సమతౌల్యం సాధించడానికి మృత్తికా సంర క్షణ అనివార్యం.

### భారత్– మృత్తిక రకాలు:

1. ఒండ్రుమట్టి నేలలు
2. నల్లరేగడి నేలలు
3. ఎర్ర నేలలు
4. నలుపు-ఎర్ర మిశ్రమ నేలలు
5. లేటరైట్ నేలలు
6. ఎడారి నేలలు
7. అటవీ నేలలు
8. క్షార లేదా ఆమ్ల నేలలు

### ఒండ్రుమట్టి నేలలు:

ఒండ్రుమట్టి నేలలు గంగా-సింధు-బ్రహ్మపుత్ర మైదానం, తీర మైదా నాలు, డెల్టాలు, నదీ హరీవాణాల్లో విస్తరించి ఉన్నాయి. ఇవి చాలా సారవంతమైనవి. వీటిలో వ్యవసాయ దిగుబడి అధికంగా ఉంటుంది. ఒండ్రుమట్టి నేలలు రవాణా నేలల తరగతికి చెందినవి. మాతృక శిల లు వేర్వేరు ప్రాంతాలకు చెందినవి. దాంతో ఒండ్రుమట్టి నేలల్లో వివిధ స్థూల, సూక్ష్మ పోషకాలు లభిస్తాయి. అందువల్ల ఈ నేలలు అనే క రకాల పంటల సాగుకు అనువైనవి.

ఇవి లోమి(Loamy) తరగతి చెందినవి కావడం వల్ల తేమను బాగా పీల్చుకొని నిలువ ఉంచుకోగలవు. మృత్తికాకణాలు గోళాకారం లో ఉండటం వల్ల ఈ నేలలు దున్నడానికి చాలా అనువైనవి. ఒండ్రు మట్టి నేలలను తీరప్రాంత, నదీ, డెల్టా అని మూడు రకాలు విభజిం చారు. ప్రతి ఏటా శిలా పదార్థాలు నిక్షేపించడం వల్ల డెల్టా నేలలు సార వంతంగా తయారవుతాయి. సాపేక్షంగా పరిశీలిస్తే తీరప్రాంత ఒండ్రు మట్టి నేలల్లో వ్యవసాయ దిగుబడి తక్కువ.

### నల్లరేగడి నేలలు:

వింధ్యా-సాత్పూరా పర్వతశ్రేణుల నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ వరకు నల్లరేగడి మండలం విస్తరించి ఉంది. ఈ నేలలు ప్రధా నంగా గుజరాత్, మధ్యప్రదేశ్‌లకు చెందిన మాళ్వా పీఠభూమి, పశ్చి మ మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, పశ్చిమ తెలంగాణ ప్రాంతాల్లో విస్త రించి ఉన్నాయి. దక్కన్ నాపల ప్రాంతంలో బసాల్ట్ తరగతికి చెందిన అగ్నిశిలలు తీవ్ర క్రమక్షయం వల్ల నల్లరేగడి నేలలుగా ఏర్పాడ్డాయి. ఇవి తేమను పీల్చుకొని ఎక్కువ కాలం తమలో నిలువ చేసుకోగలవు. అందువల్ల ఈ నేలలు వర్షాధార వ్యవసాయానికి చాలా అనువైనవి. నీటి ముంపునకు గురైతే.. ముద్దగా తయారై సాగుకు అనువుగా ఉండ వు. అందువల్ల నల్లరేగడి నేలల్లో సాగునీటి వ్యవసాయం సాధ్యం కాదు. ఇవి పత్తిసాగుకు చాలా అనువైనవి.

### ఎర్రనేలలు:

భారత్‌లోని పీఠ భూమి ప్రాంతంలో ఎర్రనేలలు విస్తరించి ఉన్నాయి. ఇవి పోషకాల పరంగా సారవంతమైనవి. అయితే, ఎర్ర ఇసుక నేలల్లో పంటల దిగుబడి తక్కువ. తెలంగాణ, రాయలసీమ, ఒరిస్సా, జార్ఖం డ్‌ల్లోని నేలలు ఈ తరగతికి చెందినవి. గులకరాళ్లు, బండరాళ్లు పరుచు కొని ఉండటం వల్ల ఈ నేలలను సాగులోకి తేవడం చాలా వ్యయ ప్రయాసలతో కూడిన పని. ఈ నేలలను ఆంధ్రప్రదేశ్‌లో స్థానికంగా చెలకలు అంటారు. తమిళనాడులోని ఎర్రనేలలు ఎర్రబంక మన్ను నేలలు. వీటిలో పంటల దిగుబడి తక్కువ. వరుసగా పంటలు సాగు చేస్తున్నప్పుడు ఇవి త్వరగా సారాన్ని కోల్పోతాయి. సాగునీరు, ఎరువు లను వాడటం వల్ల దిగుబడిని స్థిరీకరించవచ్చు. ఎర్రనేలలు, నల్లరేగడి మండలాల మధ్య ప్రాంత నేలల్లో ఈ రెండింటి మిశ్రమ లక్షణాలు కనిపిస్తాయి.

### లేటరైట్ నేలలు:

భారతదేశంలోని కొండలు, పీఠభూమి శిఖర భాగాల్లో లేటరైట్ నేలలు ఏర్పడ్డాయి. అధిక వర్షపాతం, ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతాల్లో ఈ నేలలు ఏర్పడతాయి. ఖనిజ పోషకాలు ఈ నేలల పై పొరల నుంచి కింది పొర ల్లోకి ఇంకిపోతాయి. దీనివల్ల పైపొరల్లో కేవలం ఖనిజాలు మాత్రమే మిగులుతాయి. ఉదాహరణకు ఫెర్రస్ ఆక్సైడ్, అల్యూమినియం హైడ్రాక్సైడ్ వంటివి. అందువల్ల ఇవి వ్యవసాయ సాగుకు అంతగా అనువైనవి కావు. ఇవి ముదురు జేగురు వర్ణాన్ని కలిగి ఉంటాయి. సహ్యాద్రి, అన్నామలై, వింధ్యా పర్వతాలు, తూర్పు కనుమల శిఖరా ల్లోని నేలలు ఈ కోవకు చెందినవి.

### ఎడారి నేలలు:

ఎడారి నేలలు పశ్చిమ రాజస్థాన్, ఉత్తర గుజరాత్‌లలో విస్తరించి

ఉన్నాయి. ఈ నేలల పై పొరల్లో కఠిన లవణాలు ఉంటాయి. అందు వల్ల ఇవి వ్యవసాయానికి అనువైనవి కావు. సాగునీటి ద్వారా ఉపరి తల కఠిన పొరను తొలగిస్తే. వీటిలో పంటలు పండించే అవకాశముం టుంది. పశ్చిమ రాజస్థాన్‌లోని ఇందిరాగాంధీ కాలువ ఆయకట్టు ప్రాంతంలో సాగునీటి ద్వారా కఠిన లవణ పొరను తొలగించి పంట లను సాగు చేస్తున్నారు.

### ఆమ్ల లేదా క్షారా మృత్తికలు:

సారహీనమైన ఆమ్ల లేదా క్షారా మృత్తికలు ఒండ్రుమట్టి నేలల్లో చెదు రుమదురుగా కనిపిస్తాయి. ఈ నిస్సార మృత్తికలను స్థానికంగా కల్లార్, ఉసార్, రే నేలలు అంటారు. ఈ చౌడు నేలలను తటస్థీకరిం చడానికి సున్నం, జింక్‌లను నేలలకు కలుపుతారు. ఈ మృత్తికల్లో వ్యవసాయ పంటల దిగుబడి తక్కువ. కేరళ తీరప్రాంతంలోని కొచ్చిన్, అల్లెప్పీల సమీపంలో 'పీట్' తరగతికి చెందిన నేలలు విస్తరించి ఉన్నాయి.

### మృత్తికా సంరక్షణ చర్యలు:

మృత్తికా సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. మృత్తికా క్రమక్షయానికి వేగంగా ప్రవహించే నదులు ముఖ్య కారణం. దీన్ని తగ్గించడానికి కాంటార్ బండింగ్, సోపాన వ్యవసాయం, చెక్ డ్యాంల నిర్మాణం, వాటర్‌షెడ్ పథకాల నిర్వహణపై దృష్టి కేంద్రీకరి స్తోంది. కొండల వాలులో చెట్లు నాటడం నేలల క్రమక్షయాన్ని తగ్గించ డానికి ఉపయోగపడుతుంది. నేలల క్రమక్షయాన్ని తగ్గించడా నికి మల్చింగ్, స్ట్రిప్‌క్రాపింగ్ వంటి పద్ధతులను అనుసరిస్తున్నారు. పంట చేతికొచ్చిన తరువాత మిగిలిన రొట్టను పొలంలోనే ఉంచి దున్నడం ద్వారా నేలల సారాన్ని పెంచవచ్చు. మల్చింగ్ పద్ధతిలో రొట్టను పొలంలో పరిచి, పవనాల వల్ల నేలల క్రమక్షయాన్ని అరికట్ట డానికి ప్రయత్నిస్తారు.స్ట్రిప్‌క్రాపింగ్ పద్ధతిలో వివిధ కాల వ్యవధుల్లో పంట చేతికొచ్చే పంటలను వరుసల్లో పెంచుతారు. చంబల్- యమునా లోయ ప్రాంతంలో నేలల తీవ్ర క్రమక్షయం వల్ల గల్లీలు, రావైన్‌లు ఏర్పడి ఆ ప్రాంతమంతా 'బ్యాడ్‌లాండ్' భూస్వరూపాన్ని సంతరించు కుంది. ఈ ప్రాంతంలో భూవనరులను తిరిగి పునరుద్ధరించడానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు పరుస్తోంది. పంటల మార్పిడి పద్దతి ద్వారా కూడా నేలల సారం పెంచవచ్చు. లెగ్యూమ్ జాతికి చెందిన పంటలను మార్పిడి పంటగా వాడుతున్నారు!!

# ఆంధ్రప్రదేశ్‌లో అడవులు-విస్తరణ చర్యలు

ప్రభుత్వ అటవీ విస్తరణా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో శీఘ్రంగా పెరిగే వృక్షజాతులు, ఆర్థిక లాభాలను సముపార్జించే మొక్కలతో పాటు ఆకురాల్చే మిశ్రిత అరణ్యాల్లో టేకు, యూకలిప్టస్, బాంబూ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. అధిక దిగుబడినిచ్చే జీడిపప్పు ప్లాంటేషన్ 21,371 హెక్టార్లలో 2008-09 నాటికి విస్తరించారు (పట్టిక 1). రాష్ట్రంలో 2008-09 నాటికి 1.13 లక్షల హెక్టార్లలో టేకు, 79,770 హెక్టార్లలో యూకలిప్టస్, 29,927 హెక్టార్లలో సరు గుడు, 21,371 హెక్టార్లలో ఎర్రచందనం విస్తీర్ణాన్ని పెంచారు. కాఫీ, సాండల్‌వుడ్, బాంబూలను వేలాది ఎకరాల్లో పెంచుతున్నారు. గవర్నమెంట్ అవెన్యూ ప్లాంటేషన్ కింద రహదారుల వెంట 13,044 హెక్టార్లలో అడవులు విస్తరిస్తున్నాయి.

## ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

1975లో ఏర్పడిన ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2008-09 నాటికి 85,483 హెక్టార్లలో పారిశ్రామికావసరాలకు ఉపయోగపడే ప్రముఖ వృక్షజాతులు - అరాబికా కాఫీ, ఔషధ మొక్కలు, టేకు మొదలైన వాటి విస్తీర్ణాన్ని పెంచారు (పట్టిక 2). ఆర్థిక ప్రాముఖ్యమున్న అరాబికా కాఫీ తోటలను విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో 4010 ఎకరాల్లో విస్తరించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజల ఆదాయాలు పెరిగే అవకాశం ఏర్పడింది.

అడవుల విస్తరణ కార్యక్రమాలకు కావలసిన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూరుస్తున్నాయి. రివర్ వ్యాలీ ప్రాజెక్టు కింద నేల పరిరక్షణకు విశాఖ జిల్లాలోని మాచ్‌ఖండ్/సీలేరు బేసిన్‌లో 1975 వరకు 7,850 హెక్టార్లలో హరించిన అడవిని తిరిగి పునరుద్ధరించారు. 2009లో 48,925 హెక్టా ర్లలో అడవుల విస్తరణను చేపట్టడంతో పాటు 91,058 హెక్టార్ల వ్యవసాయ భూముల్లో నేల పరిరక్షణా పద్ధతులైన కాంటూరు బండింగ్, నదీతీర ప్రాంతాల స్థిరీకరణ మొదలైన పద్ధతులు చేపట్టారు. 2007-08లో అటవీ రంగం నుంచి రూ.80.14 కోట్లు, 2008-09లో రూ. 87.19 కోట్ల ఆదాయాన్ని మన రాష్ట్రం ఆర్జించింది.

## సామాజిక అడవుల పెంపకం

2008 వర్షాకాలంలో సామాజిక అడవుల పెంపకం పథకం కింద 39.50 కోట్ల మొక్కల విత్తనాలను అందుబాటులో ఉంచారు. 2008-09లో రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాకు వెలుపల 366 హెక్టార్లలో బ్లాక్ ప్లాంటేషన్, 218 కి.మీ పొడవున ఎవెన్యూ ప్లాంటేషన్ నిర్వహించారు. అదేవిధంగా 3.46 కోట్ల కానుగ సీడ్లింగ్‌లను సిద్ధం చేసి బయోడీజిల్ ప్లాంటేషన్ కోసం కృషి చేస్తున్నారు. వనసంరక్షణ సమితులు (వీఎస్ఎస్), సామాజిక అటవీ పథకాల కింద 8 నుంచి 9 కోట్ల కానుగ సీడ్లింగ్‌లను ప్రతి ఏటా నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా 2008-09లో 7000 హెక్టార్లలో కానుగ మొక్కలను నాటారు.

## కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్

స్థానిక ప్రజలను భాగస్వాములను చేసి అడవుల సంరక్షణ, నిర్వహణ చేపట్టాలని 1988 జాతీయ అటవీ విధానం నిర్దేశిస్తోంది. 1994-95లో ఏర్పడిన వన సంరక్షణ సమితుల సంఖ్య 133 నుంచి 2008-09 నాటికి 8499కు చేరాయి. 23.94 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని వనసంరక్షణ సమితులు నిర్వహిస్తున్నాయి. మొత్తం 15.38 లక్షల మంది (ఇందులో 7.54 లక్షల మంది స్త్రీలు, 7.84 లక్షల మంది ఎస్సీ/ఎస్టీ లబ్ధిదారులు) 6.66 లక్షల డీగ్రేడెడ్ అటవీ ప్రాంతాన్ని పునరుద్ధరించారు. వీఎస్ఎస్ పథకం అమలు కోసం ప్రపంచబ్యాంక్, ఏపీ ఫారెస్ట్రీ ప్రాజెక్ట్, ఉపాధిహామీ పథకం, ఇతర కేంద్ర పథకాల కింద నిధులు ఖర్చు చేస్తున్నారు.

## మహావీర హరిణవనస్థలి

హైదరాబాద్‌లో 1459 హెక్టార్లలో కనుమరుగువుతున్న బ్లాక్‌బక్ జింక, లేడి జంతువుల జాతులను మహావీర హరిణ వనస్థలి ప్రాజెక్టు కింద పెంచడంతో పాటు అటవీ విస్తీర్ణాన్ని చేపడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతిల్లో పెద్ద జులాజికల్ పార్కులతో పాటు మరో ఐదు నేషనల్ పార్కులు హైదరాబాద్‌లో రెండు, రంగారెడ్డి, కడప, తిరుపతిల్లో ఒక్కొక్కటి ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీ విస్తరణా కార్యక్రమాలను దృఢ దీక్షతో కొనసాగిస్తున్నప్పటికీ జాతీయ ప్రణాళికల లక్ష్యమైన ''పర్యావరణంలో 33 శాతం పచ్చదనం'' సాధించడానికి వనసంరక్షణ సమితుల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని మరింత ముమ్మరం చేయాలి.

## మాదిరి ప్రశ్నలు

1. ప్రస్తుతం రాష్ట్రంలోని వనసంరక్షణా సమితుల సంఖ్య సుమారు?
   ఎ) 8499 బి) 7000 సి) 6500 డి) 2500
2. వనసంరక్షణ సమితుల ముఖ్య ఉద్దేశం?
   ఎ) అటవీ ఉత్పత్తుల అమ్మకం
   బి) అడవుల రక్షణలో ప్రజల భాగస్వామ్యం
   సి) అటవీ విధానం రూపకల్పన
   డి) ఎ, సి
3. ఆంధ్రప్రదేశ్‌లో అడవుల రకాలు?
   ఎ) ఆకురాల్చే ఆర్ద్ర బి) ఆకురాల్చే అనార్ద్ర

పట్టిక 1
ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ జాతుల వృక్షాల కింద అటవీ విస్తీర్ణం (హెక్టార్లలో)

| జాతులు | 2006-07 | 2007-08 | 2008-09(P) |
|---|---|---|---|
| టేకు | 1,12,789 | 1,12,825 | 1,12,851 |
| యూకలిప్టస్ | 78,709 | 79,560 | 79,770 |
| సరిగుడుచెట్లు | 29,667 | 29,847 | 29,927 |
| జీడితోటలు | 21,371 | 21,371 | 21,371 |
| ఎర్రచందనం | 2,748 | 2,753 | 2,753 |
| సాండల్‌వుడ్ | 2,800 | 2,800 | 2,800 |
| బాంబూ | 53,530 | 53,843 | 54,043 |
| కాఫీ | 136 | 136 | 136 |
| ఇతరత్రా | 3,37,204 | 3,39,508 | 3,40,508 |
| ఎవెన్యూ ప్లాంటేషన్ | 12,620 | 12,882 | 13,044 |

మూలం: ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ

పట్టిక 2
ఎపీఎఫ్‌డీసీ ద్వారా అటవీ విస్తీర్ణం (2008-09)

| జాతులు | హెక్టార్లలో |
|---|---|
| యూకలిప్టస్ (సీడ్‌అరిజన్) | 27813.11 |
| యూకలిప్టస్ (క్లోనల్) | 26991.37 |
| కాష్యూ | 12409.72 |
| బాంబూ | 12112.60 |
| కాఫీ | 4010.18 |
| టేకు | 853.37 |
| ఔషధ మొక్కలు | 524.80 |
| ఇతరత్రా | 703.90 |
| మొత్తం | 85483.05 |

మూలం: ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ

సి) సముద్రతీర, ముళ్ల పొదలు డి) పైవన్నీ

**4. ఎపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఎప్పుడు స్థాపించారు?**

ఎ) 1978 బి) 1975 సి) 1980 డి) 1961

**5. ఆంధ్రప్రదేశ్ అడవుల విస్తీర్ణంలో మొదటి ఐదు ర్యాంకుల జిల్లాలు?**

ఎ) ఖమ్మం, ఆదిలాబాద్, కడప, వైజాగ్, చిత్తూరు

బి) కర్నూలు, కృష్ణా, వైజాగ్, చిత్తూరు, కడప

సి) ఆదిలాబాద్, శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, గుంటూరు

డి) ఏవీ కావు

**6. మన రాష్ట్ర అడవుల్లో ఎక్కువగా దొరికే కలప?**

ఎ) ఎర్రచందనం బి) తెల్లచందనం

సి) టేకు డి) ఏవీకావు

**7. చిట్టడవులు ఎక్కువగా ఉన్న జల్లా?**

ఎ) వికారాబాద్ (రంగారెడ్డి)

బి) ఆలేరు సి) కర్నూలు

డి) కడప

**8. రాష్ట్రంలో ప్రముఖ జాతి వృక్షాలల్లో అత్యధిక హెక్టార్లలో వేసిన అటవీ వృక్షం?**

ఎ) టేకు బి) యూకలిప్టస్

సి) సరిగుడు డి) జీడితోటలు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 ఎ | 2 బి | 3 డి | 4 బి | 5 ఎ |
| 6 ఎ | 7 ఎ | 8 ఎ | | |

# ఆంధ్రప్రదేశ్‌లో వైవిధ్య అటవీ సంపద

రాష్ట్ర ప్రాథమిక రంగంలో అటవీ సంపద ఎంతో ప్రాముఖ్యమైంది. 63,810 చ.కి.మీ. వైశాల్యంలో విస్తరించి ఉన్న ఆంధ్రప్రదేశ్ అడవుల్లో ఎంతో వైవిధ్యం ఉన్న వృక్ష, జంతు సంపద ఉంది. రాష్ట్రం మొత్తం విస్తీర్ణం (2.75 లక్షల చ.కి.మీ.)లో 23.2 శాతం అడవులు విస్తరించి ఉన్నాయి. వీటిలో రిజర్వు అడవులు 50,480 చ.కి.మీ., రక్షిత అడవులు 12,365 చ.కి.మీ., వర్గీకరించని (unclassified) అడవులు 970 చ.కి.మీ. ఉన్నాయి. మన రాష్ట్రంలో అడవుల విస్తీర్ణంలో ఖమ్మం, ఆదిలాబాద్ మొదటి రెండు స్థానాలలో ఉన్నాయి. రాష్ట్రానికి ఉత్తర, దక్షిణ, ఈశాన్య దిశలలో ప్రధాన అటవీ ప్రాంతాలు ఉన్నాయి. ఉత్తర దిశలో వరంగల్, ఖమ్మం, తూర్పు గోదావరి, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఆకురాల్చే ఉష్ణ మండల అనార్ద్ర అడవులున్నాయి. నైరుతి దిశలో చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల్లో వ్యాపించి ఉన్న పర్వత శ్రేణులు-శేషాచలం, వెలిగొండలు, నల్లమల, పాలకొండల ప్రాంతాల్లో ఆకుపచ్చని సతత హరితారణ్యాలుగా ఉన్నాయి. ఈ అడవుల నుంచి ఎంతో విలువైన ఎర్రచందనం, కలప లభిస్తున్నాయి. ఎర్రచందనం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది.

2006-07 నాటికి రాష్ట్రంలో టింబరు, వెదురు, వంటచెరకు, బీడీ ఆకులు, ఇతర అటవీ ఉత్పత్తుల విలువ రూ. 6427 లక్షలకు చేరింది. జాతీయ అటవీ విధానం 1988 ప్రకారం.. మన రాష్ట్రంలో 7245 సముద్ర అటవీ నిర్వహణ కమిటీలు, 1.9 మిలియన్ హెక్టార్ల అడవుల్ని నిర్వహిస్తున్నాయి.

అటవీ పరిరక్షణ, నిర్వహణకు అటవీశాఖ రాష్ట్రంలో 8499 వి.ఎస్.ఎస్(వన సంరక్షణ సమి తులు)లను ఏర్పాటు చేసి, సుమారు 15.4 లక్షల లబ్ధిదారులకు భాగస్వామ్యం కల్పించింది. 17.4 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని పునరుద్ధరించింది.

ఆంధ్రప్రదేశ్ సామాజిక అటవీ నిర్వహణ ప్రాజెక్ట్ ద్వారా 2006 మార్చి నాటికి 3.25 లక్షల హెక్టార్లలో టేకు, వెదురు, ఎర్రచందనం, చింత, కానుగ, వేప, ఉసిరి తదితర జాతుల మొక్కలను నాటారు. జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా.. ప్రభుత్వేతర సంస్థలు, అటవీశాఖతో కలిసి అడవుల్లో నివసించేవారి భాగస్వామ్యంతో అటవీ సంరక్షణా కార్యక్రమాలు చేపడుతున్నారు. కమ్యూనిటీ ఫారెస్టు మేనేజ్‌మెంట్(సి.ఎఫ్.ఎం.) ప్రాంతీయంగా ఉండే సామాజిక వర్గాల ఏర్పాటులో సంరక్షణ చేపడుతుంది. జెఎఫ్ఎమ్, సిఎఫ్ఎం పథకాల ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి, ఆదాయ ఉత్పత్తి చర్యలు, కొత్తగా అడవుల ఏర్పాటు, గిరిజనుల అభివృద్ధి ప్రణాళిక, పునరావాసం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.

## కలప ఆధారిత పరిశ్రమలు

నోవాపాన్ ఇండియా (పటాన్‌చెరు), హైదరాబాద్ ప్లైవుడ్స్ (వరంగల్), ఆంధ్రప్రదేశ్ రేయాన్స్ (వరం గల్), ఏ.పి. పేపర్ మిల్స్ (రాజమండ్రి), రాయలసీమ పేపర్ మిల్స్ (కర్నూలు), సిర్పూర్ పేపర్ మిల్స్ (కాగజ్‌నగర్) మొదలైన పెద్దతరహా పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. 'రూసా' అనే గడ్డి (నిజామాబాద్‌లో లభిస్తుంది) నుంచి సువాసన ఉన్న నూనె తయారీ, ఆదిలాబాద్‌లో అరుదుగా లభించే గడ్డి నుంచి కాగితం, దారాలు ఉత్పత్తి అవుతాయి.

## జంతుసంపద

రాష్ట్రంలోని ఎంతో వైవిధ్యం ఉన్న జంతుసంపదను వన్యప్రాణి (రక్షణ) చట్టం 1972 కింద పరిరక్షిస్తున్నారు. మనరాష్ట్రంలో 2007 జూలై 31 నాటికి 4 జాతీయ పార్కులు, 22 వన్యప్రాణి సంరక్షణా కేంద్రాలు ఉన్నాయి. హైదరాబాద్‌లో నెహ్రూ జంతు ప్రదర్శనశాల, పశ్చిమ గోదావరి జిల్లాలో కొల్లేరు సరస్సు, నెల్లూరు జిల్లాలో పులికాట్ సరస్సు (నెల్లూరు), పక్షుల కేంద్రాలు, నాగార్జునా సాగర్-శ్రీశైలం మధ్య టైగర్ ప్రాజెక్టు, ఆదిలాబాద్, మెదక్, తూర్పు గోదావరి జిల్లాల్లో మొసళ్ల సంరక్షణా కేంద్రాలు ఉన్నాయి.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

1. ఆంధ్రప్రదేశ్ అటవీ విస్తీర్ణంలో ఎక్కువ శాతం విస్తరించి ఉన్న అడవులు?

ఎ) రిజర్వు అడవులు  బి) రక్షిత అడవులు
సి) చిట్టడవులు  డి) ఏదీ కాదు

2. రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉన్న భూమి శాతం?

ఎ) 28 శాతం  బి) 23.2 శాతం
సి) 24 శాతం  డి) 30 శాతం

3. ఆకురాల్చే (అనార్ద్ర) అడవులు రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఉన్నాయి?

ఎ) తూర్పు గోదావరి  బి) విశాఖపట్నం
సి) ఖమ్మం  డి) అన్నీ

4. రాష్ట్రంలో ఎర్రచందనం, విలువైన కలప లభించే అటవీ ప్రాంతాలను ఏమంటారు?

ఎ) అనార్ధ్రమైన ఆకురాల్చే అడవులు
బి) ఆకురాల్చే ఆర్ద్ర అడవులు
సి) ఎ, బి  డి) ఏవీ కావు

5. ముళ్లతో కూడిన పొద అడవులు రాష్ట్రంలో ఎక్కువగా ఉన్న ప్రాంతాలు?

ఎ) అనంతపూర్ బి) చిత్తూరు

సి) నల్గొండ డి) అన్నీ

6. సామాజిక అడవుల్లో ఏ రకం మొక్కల పెంపకం చేపడతారు?

ఎ) వంటచెరకు బి) పశుగ్రాసం

సి) కలప డి) అన్నీ

7. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో అడవులశాతం ఎక్కువగా ఉంది?

ఎ) తెలంగాణ బి) కోస్తా ఆంధ్ర

సి) దక్షిణ కోస్తా డి) రాయలసీమ

8. వన సంరక్షణా సమితుల ముఖ్యోద్దేశం?

ఎ) అడవుల రక్షణకు ప్రజల భాగస్వామ్యం

బి) అటవీ ఉత్పత్తుల అమ్మకం

సి) అటవీ విధానం రూపకల్పన

డి) ఏదీ కాదు

9. మనరాష్ట్రంలో వన్యప్రాణి రక్షిత ప్రాంతం ఎక్కడ ఉంది?

ఎ) నాగార్జున సాగర్-శ్రీశైలం

బి) కర్నూలు-మహబూబ్ నగర్

సి) భద్రాచలం-సీలేరు డి) ఏదీ కాదు

10. ఉమ్మడి అటవీ యాజమాన్య నిర్వహణ (Joint forest Management) ఉద్దేశం?

ఎ) పలుచబడుతున్న అటవీ ప్రాంతాలను పున రుద్ధరించడం

బి) అటవీ విస్తరణలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సాహించడం

సి) ఎ, బి డి) ఏదీ కాదు

11. అటవీ ఉత్పత్తులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత?

ఎ) దేశంలోనే అటవీ ఉత్పత్తుల్లో ప్రథమ స్థానం

బి) పేపరు, పేపరు బోర్డును అధికంగా ఉత్పత్తి సాధించిన రాష్ట్రం

సి) తక్కువ అటవీ విస్తీర్ణం గల రాష్ట్రం డి) ఎ, సి

12. సోషల్ ఫారెస్ట్రీ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌కు సహాయం చేస్తున్న దేశం?

ఎ) ఇంగ్లాండు బి) అమెరికా

సి) కెనడా డి) జపాన్

13. 2007-08లో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో అటవీ అభివృద్ధికి ప్రతిపాదించిన వ్యయం?

ఎ) రూ.186 కోట్లు బి) రూ.108 కోట్లు

సి) రూ.102 కోట్లు డి) రూ.90 కోట్లు

14. ఏ జిల్లాలో చిట్టడవులు ఎక్కువగా ఉన్నాయి?

ఎ) రంగారెడ్డి (వికారాబాద్) బి) ఆలేరు

సి) కర్నూలు డి) కడప

15.ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్థాపించిన సంవత్సరం?

ఎ) 1978 బి) 1976 సి) 1980 డి) 1961

16. ఆంధ్రప్రదేశ్‌లో అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉన్న జిల్లాలు వరుసగా..?

ఎ) ఖమ్మం, ఆదిలాబాద్, కడప, వైజాగ్, చిత్తూరు

బి) కర్నూలు, కృష్ణా, వైజాగ్, చిత్తూరు

సి) ఆదిలాబాద్, శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు

డి) ఏవీ కావు

17. దేశవ్యాప్తంగా అటవీ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ స్థానం?

ఎ) 18 బి) 6 సి) 1 డి) 17

18. ఆంధ్రప్రదేశ్‌లోని అడవులు ఏ రకానికి చెందినవి?

ఎ) ఆకురాల్చే ఆర్ధ్ర అడవులు

బి) ఆకురాల్చే అనార్ధ్ర అడవులు

సి) సముద్రతీర అడవులు, ముళ్లపొద అడవులు

డి) అన్నీ

19. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెట్టు, రాష్ట్ర జంతువు ఏవి?

ఎ) వేపచెట్టు, కృష్ణజింక బి) రావిచెట్టు, ఏనుగు

సి) తాటిచెట్టు, నెమలి డి) ఏవీ కావు

20. దేశం మొత్తంలో కేవలం మనరాష్ట్ర అడవుల్లోనే లభించే కలప?

ఎ) ఎర్రచందనం బి) తెల్లచందనం

సి) టేకు డి) ఏవీకావు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | B | D | A | D | D | A | A | A | C | B | C | A | A | B | A | D | D | A | A |

మానవ మనుగడ, పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర వెలకట్టలేనిది. వాతావరణంలో ఎంతో ప్రతికూలంగా ఉన్న కార్బన్‌డయాక్సైడ్‌ను నివారించి ఆక్సిజన్ నింపడంలో అడవులు ఎంతో దోహదం చేస్తున్నాయి. నేల సారాన్ని కాపాడటం; గాలిలోని స్వచ్ఛతను పెంపొందించడం; నేలకోతను అరికట్టడం; నదులు, సెలయేళ్ల ప్రవాహాలను నియంత్రించడం; భూ ఉష్ణోగ్రతలను క్రమబద్ధం చేయడంలో అడవుల పాత్ర అమోఘం. ప్రత్యక్షంగా మానవ అవసరాలకు కావల్సిన అనేక అటవీ ఉత్ప త్తులు అందించడంతోపాటు, పర్యావరణ పరంగా అనేక లాభాలను అడవులు సమకూర్చుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తీర్ణం 2.75 లక్షల చ.కి.మీ.లు. ఇందులో అడవులు 23.2 శాతం అంటే 63810 చ.కి.మీ. ప్రాంతంలో విస్తరించాయి. ఆంధ్రప్రదేశ్ అడవుల్లో ఎంతో వైవిధ్యమున్న వృక్ష, జంతు సంపద ఉంది.

రాష్ట్రంలో అడవుల విస్తీర్ణంలో ఖమ్మం, ఆదిలాబాద్ మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. రిజర్వు అడవులు 50,480 చ.కి.మీ.తో మొదటి స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. రెండో స్థానంలో రక్షిత అడవులు 12,365 చ.కి.మీ., మూడో స్థానంలో వర్గీకరించని అడవులు 970 చ.కి.మీ.తో ఉన్నాయి.

మొత్తం రాష్ట్ర అటవీ విస్తీర్ణంలో 29,242 చ.కి.మీ.లు తెలంగాణా ప్రాంతంలోనూ, తర్వాత స్థానాల్లో కోస్తా ఆంధ్రా (19,563 చ.కి.మీ.), రాయలసీమ (15,009 చ.కి.మీ.లు) ఉన్నాయి. రాష్ట్రానికి ఉత్తర, దక్షిణ, ఈశాన్య దిశల్లో ప్రధాన అటవీ ప్రాంతాలు ఉన్నాయి. ఉత్తర దిశ అడవులున్న వరంగల్, ఖమ్మం, తూర్పుగోదావరి, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఆకురాల్చే ఉష్ణమండల అనార్ద్ర అడవులు న్నాయి. రాష్ట్రానికి నైరుతి దిశలో చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల్లో వ్యాపించి ఉన్న పర్వత శ్రేణులు శేషాచలం, వెలిగొండ, నల్లమల, పాలకొండల ప్రాంతాల్లో ఆకుపచ్చని సతత హరితారణ్యాలు ఉన్నాయి. ఇక్కడ నుంచి ఎంతో విలువైన ఎర్రచందనం, కలప లభిస్తున్నాయి. ఎర్ర చందనం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది.

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ రికార్డుల ప్రకారం గత ఆరు సంవత్సరాలుగా అటవీ ఉత్పత్తుల విలువ తగ్గుతూ వస్తోంది. 2003-04లో రూ. 8248 లక్షలు ఉన్న అటవీ ఉత్పత్తులు 2008 -09 నాటికి రూ. 6189 లక్షలకు తగ్గాయి. ఆంధ్రప్రదేశ్ అటవీ ఉత్పత్తుల్లో 2007-08 నాటికి మొదటి రెండు స్థానాల్లో టింబర్ (రూ. 2995 లక్షలు), వెదురు (రూ. 1409 లక్షలు) ఉన్నాయి. తర్వాత స్థానాల్లో వంట చెరుకు, బొగ్గు (ఫైర్‌వుడ్ అండ్ చార్‌కోల్), బీడీ ఆకులు, ఇతర అటవీ ఉత్పత్తులు ఉన్నాయి. అడవుల నరికివేత, క్షీణిస్తోన్న అటవీ విస్తీర్ణం కారణంగా అటవీ ఉత్పత్తులు తగ్గుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అనేక కలప ఆధారిత పరిశ్రమలు ఉన్నాయి. పేపరు, రేయాన్ గ్రేడ్ పల్ప్ మొదలైన వన్నీ అటవీ ఉత్పత్తులపై ఆధారపడినవే.

ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ఉత్పాదక శక్తి సంవత్సరానికి 101477 టన్నులతో రాజమండ్రిలోని ఎ.పి. పేపర్ మిల్స్ మొదటి స్థానంలో ఉంది. తర్వాత స్థానాల్లో భద్రాచలం పేపర్ బోర్డ్ లిమిటెడ్, సిర్పూర్, రాయలసీమ పేపర్ మిల్లులు ఉన్నాయి. రాష్ట్ర ప్రాథమిక రంగం (వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో) అటవీ ఉత్పత్తుల శాతం 2001-02లో 3.2గా ఉండగా, 2008-09 నాటికి క్రమేపీ తగ్గి 2 శాతానికి పైగా గత ఐదు సంవత్సరాలుగా స్థిరంగా ఉంది. భవిష్యత్తులో అడవుల విస్తీర్ణం పెరిగితే ఈ రంగం నుంచి రాష్ట్ర స్థూల ఉత్పత్తికి అందే శాతం పెరుగుతుంది.

### ఆంధ్రప్రదేశ్‌లో కలప ఆధారిత పరిశ్రమలు

| పరిశ్రమ పేరు | ఉత్పాదక శక్తి | ముడిసరుకు |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్స్, రాజమండ్రి | 101477 | వెదురు |
| భద్రాచలం పేపర్ బోర్డ్ | 81944 | వెదురు |
| సిర్పూర్ పేపర్ మిల్స్, కాగజ్‌నగర్ | 71000 | వెదురు |
| శ్రీ రాయలసీమ పేపర్ మిల్స్, కర్నూలు | 42000 | వెదురు |
| ఎ.పి. రేయాన్స్ లిమిటెడ్, ఏటూరు నాగారం (వరంగల్) | 26250 | హార్డ్‌వుడ్ యూకలిప్టస్ |
| నొవాపాన్ ఇండియా లిమిటెడ్, పటాన్‌చెరు | 19200 | హార్డ్‌వుడ్ |
| గోదావరి ప్లైవుడ్ (రంపచోడవరం) | 15.0 లక్షల చ.మీ. | నాన్ టేకు |
| హైదరాబాద్ ప్లైవుడ్, నాచారం | 1.6 లక్షల చ.మీ. | టింబర్ నాన్ టేకు |

ఉత్పాదక శక్తి సంవత్సరానికి టన్నుల్లో (మూలం: అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం)

## మాదిరి ప్రశ్నలు

1. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణంలో అడవుల అనుపాతం సుమారు? (గ్రూప్-2, 2008)
   ఎ) పదోవంతు బి) నాలుగో వంతు
   సి) మూడో వంతు డి) రెండో వంతు
2. ముళ్లతో కూడిన పొద అడవులు రాష్ట్రంలో ఎక్కువగా ఉన్న ప్రాంతాలు?
   ఎ) అనంతపూర్ బి) చిత్తూరు
   సి) నల్గొండ డి) అన్నీ
3. 2007-08 నాటికి రాష్ట్ర ప్రాథమిక రంగ స్థూల ఉత్పత్తుల్లో అటవీ ఉత్పత్తుల శాతం?
   ఎ) 2కు పైగా బి) 3
   సి) 4 డి) ఏదీ కాదు
4. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక ఉత్పాదక శక్తి ఉన్న వెదురు ఆధారిత పేపరు మిల్లు ఎక్కడ ఉంది?
   ఎ) ఖమ్మం బి) రాజమండ్రి
   సి) సిర్పూర్ డి) కర్నూలు
5. రాష్ట్రంలో ఎర్రచందనం లభించే అటవీ ప్రాంతాలను ఏమంటారు?
   ఎ) అనార్ద్రమైన ఆకురాల్చే అడవులు
   బి) ఆకురాల్చే ఆర్ద్ర అడవులు
   సి) ఎ, బి డి) ఏవీ కావు
6. మన రాష్ట్రంలో వన్యప్రాణి రక్షిత ప్రాంతం కింది వాటిలో ఎక్కడ ఉంది?

ఎ) నాగార్జున సాగర్ – శ్రీశైలం  బి) కర్నూలు

సి) భద్రాచలం – సీలేరు  డి) ఏదీ కాదు

**7. అటవీ ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత?**

ఎ) దేశంలోనే అటవీ ఉత్పత్తుల్లో ప్రథమ స్థానం

బి) పేపరు, పేపరు బోర్డ్‌ను అధికంగా ఉత్పత్తి సాధించిన రాష్ట్రం

సి) తక్కువ విస్తీర్ణం గల రాష్ట్రం  డి) ఎ, సి

**సమాధానాలు:**

**1. సి 2. డి 3. ఎ 4. బి 5. ఎ 6. ఎ 7. బి**

# ఆంధ్రప్రదేశ్‌లో నీటిపారుదల విస్తీర్ణం

## ఆంధ్రప్రదేశ్‌లో ఇరిగేషన్

స్వాతంత్ర్యానంతరం సాగునీటి రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచి, ఆ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నవారి ఆదాయాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ ప్రాజెక్టుల ద్వారా నీటిపారుదల సౌకర్యాలు కల్పిస్తోంది.

రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న ఇరిగేషన్ ప్రాజెక్టు మూడో దశ లక్ష్యాలు కిందివిధంగా ఉన్నాయి:

- రెండో ఏపీ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద చేపట్టిన పనులు త్వరితంగా పూర్తిచేసి వ్యవసాయ ఉత్పాదకత, గ్రామీణ ఆదాయం వృద్ధి చేయడం
- అధిక నీటి నిల్వలను సాధించడం.
- నీటి యాజమాన్య సంఘాల ద్వారా నీటి వినియోగ సామర్థ్యంలో స్థిరత్వం సాధించడం.

మన రాష్ట్రంలో మొత్తం వ్యవసాయం చేయదగ్గ భూమి 409 లక్షల హెక్టార్లలో ప్రస్తుతం 309.33 లక్షల హెక్టార్లు సాగులో ఉంది. ఇందులో 2007 నవంబర్ నాటికి 144 లక్షల హెక్టార్లకు నీటి సౌకర్యముంది. రాష్ట్రంలో 217 లక్షల ఎకరాలకు సాగునీటి సామర్థ్యాన్ని సాధించాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వముంది. ఇప్పటికే 1.14 లక్షల ఎకరాల ప్రైవేటు భూమిని ఇందుకోసం సేకరించిందని, ఇంకా 4.27 లక్షల ఎకరాల భూమిని సేకరిస్తుందని 2008లో అసెంబ్లీలో ప్రకటించింది.

నదీ వ్యవస్థ మీద ఆధారపడి 2764 టీఎంసీ జలాల్లో నీటిపారుదల రాష్ట్ర వ్యవసాయానికి అందించే అవకాశముంది. ప్రస్తుతం రాష్ట్రంలో 1765 టీఎంసీల జలాలను కాల్వల ద్వారా వినియోగిస్తుండగా, ఇంకా 1000 టీఎంసీలు సముద్రం పాలవుతున్నాయి. ఇంతవరకూ వినియోగం కాని జలాలను ఫ్రెష్ ఆయకట్టు సౌకర్యాల ద్వారా వినియోగించుకునే అవకాశముంది.

వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రణాళికల్లో నీటిపారుదల సౌకర్యాలకు అధిక మొత్తాల్లో నిధులు కేటాయిస్తున్నారు. మేజర్ ప్రాజెక్టులైన కె.సి. కెనాల్, కడెం, టి.బి.పి.హెచ్.ఎల్.సి. స్టేజ్-1, రాజోలిబండ డైవర్షన్ స్కీం, గోదావరి, ప్రకాశం బ్యారేజీల పాత ఆయకట్టుల స్థానంలో మరింత పటిష్టపరిచే నూతన నిర్మాణ పనులు, 79 ఇతర మీడియం ప్రాజెక్టులను పూర్తిచేయడానికి రూ. 34,449.99 కోట్లు మొదటి ప్రణాళిక నుంచి 10వ ప్రణాళిక వరకు (1951-52 నుంచి 2006-07) ఖర్చుచేశారు. అనేక మైనర్, మీడియం ఇరిగేషన్ స్కీంలతో పాటు 10వ ప్రణాళిక చేపట్టిన తదుపరి నాగార్జునసాగర్ (ఆధునికీకరణ), శ్రీరాంసాగర్, తెలుగుగంగ, సోమశిల, వంశధార ప్రాజెక్టుల పనులు పూర్తికావడానికి వివిధ దశల్లో ఉన్నాయి. రాష్ట్ర రెవెన్యూ రాబడిలో 1956-57లో 7.9 శాతం ఖర్చు చేస్తే, 2007-08లో అది 10.1 శాతానికి చేరింది.

పట్టిక:1 పరిశీలిస్తే రాష్ట్రంలో ఏర్పరిచిన నీటిపారుదల సామర్థ్యం (57.51 లక్షల హెక్టార్లు)లో 53.83 లక్షల హెక్టార్ల వినియోగం అంటే 98 శాతం జరిగిందని చెప్పొచ్చు. (ఇరిగేషన్ శాఖ, ఆంధ్రప్రదేశ్ గణాంకాల ప్రకారం)

కాల్వల ద్వారా సాగవుతున్న నికర భూవిస్తీర్ణం 1960-61లో 13.3 లక్షల హెక్టార్లు ఉండగా, 1989-90 నాటికి 18.9 లక్షల హెక్టార్లకు పెరిగి 2004-05 నాటికి 13.5 లక్షల హెక్టార్లకు పడి పోయింది. దీనికి కారణం కాల్వలకు నదుల ద్వారా సరఫరా, వర్షాభావ పరిస్థితుల వల్ల తగ్గిపోగా, 2005-06 నుంచి తిరిగి కాల్వల ద్వారా సాగువిస్తీర్ణం పెరగసాగింది (పట్టిక 2). చెరువుల ద్వారా సాగునీటి పారుదల 1960-61లో 11.6 లక్షల హెక్టార్లుండగా 2006-07 నాటికి 6.02 లక్షల హెక్టార్లకు తగ్గింది. వర్షపాతం తగ్గడం కారణాల వల్ల క్రమేపీ బావుల ద్వారా సాగు విస్తీర్ణం 1960-61లో 3.3 లక్షల హెక్టార్ల నుంచి 20.73 లక్షల హెక్టార్లకు పెరిగింది. మధ్యలో తగ్గినా, మొత్తం మీద 1960-61 నుంచి 2006-07ల మధ్య నికర నీటిపారుదల కింద ఉన్న భూమి 29.10 లక్షల హెక్టార్ల నుంచి 44 లక్షల హెక్టార్లకు పెరిగింది. ప్రాంతాల వారీగా చూస్తే స్థూలంగా ఇరిగేషన్ విస్తీర్ణంలో రాయలసీమ మిగతా ప్రాంతాల కంటే వెనుకబడి ఉండగా దక్షిణ కోస్తా, తెలంగాణా మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి.

**పట్టిక-1 : ఆంధ్రప్రదేశ్‌లో ఇరిగేషన్ సామర్థ్యం-వినియోగం**

(లక్షల హెక్టార్లు)

| ప్రణాళికా కాలం | సృష్టించిన నీటిపారుదల సామర్థ్యం | | | నీటిపారుదల వినియోగం | | |
|---|---|---|---|---|---|---|
| | మేజర్, మీడియం ఇరిగేషన్ | మైనర్ ఇరిగేషన్ | మొత్తం | మేజర్, మీడియం ఇరిగేషన్ | మైనర్ ఇరిగేషన్ | మొత్తం |
| 1951 నుంచి 2007 వరకు | 37.14 | 20.40 | 57.51 | 33.50 | 20.34 | 53.83 |

**పట్టిక:2 ఆంధ్రప్రదేశ్‌లో నికరంగా నీటిపారుదల కింద ఉన్న భూవిస్తీర్ణం**

(లక్షల హెక్టార్లలో)

| సంవత్సరం | కాలువలు | చెరువులు | బావులు | ఇతరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1960-61 | 13.30 | 11.60 | 3.30 | 1.00 | 29.10 |
| 1980-81 | 16.93 | 9.00 | 7.80 | 0.94 | 35.63 |
| 1989-90 | 18.90 | 10.30 | 12.80 | 1.62 | 42.85 |
| 2004-05 | 13.50 | 4.80 | 19.03 | 1.60 | 38.80 |
| 2005-06 | 15.72 | 6.62 | 19.90 | 1.72 | 43.93 |
| 2006-07 | 16.22 | 6.02 | 20.73 | 1.55 | 44.52 |

మూలం: ఆర్థిక గణాంక శాఖ, హైదరాబాద్

## మాదిరి ప్రశ్నలు

1. ఆంధ్రప్రదేశ్‌లో అనేక నీటిపారుదల ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండటానికి కారణం?
   ఎ) అంతర రాష్ట్ర సమస్యలు బి) పర్యావరణ అంశాలు
   సి) నక్సలైట్ సమస్యలు డి) ఎ, బి
2. రాష్ట్రంలో ఇటీవల 2009లో ఏ నదీ జలాల వివాదాల పరిష్కారానికి ప్రత్యేక ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది?
   ఎ) వంశధార ప్రాజెక్టు రెండో దశ
   బి) ఇందిరా సాగర్
   సి) రాజీవ్ సాగర్ ఎత్తిపోతల పథకం
   డి) ఏవీ కావు
3. కడెం ప్రాజెక్టు ఎక్కడ ఉంది?
   ఎ) అదిలాబాద్ బి) కరీంనగర్
   సి) నిజామాబాద్ డి) ఖమ్మం
4. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వల్ల లబ్ధిపొందే జిల్లాలు?
   ఎ) నల్గొండ బి) ఖమ్మం, కృష్ణా
   సి) గుంటూరు, ప్రకాశం డి) ఎ, బి, సి
5. రాష్ట్రంలో ప్రస్తుతం 2009లో అమలు చేస్తున్న ఇరిగేషన్ ప్రాజెక్టు దశ?
   ఎ) రెండోది బి) మూడోది
   సి) ఒకటోది డి) ఏదీ కాదు
6. రాష్ట్రంలో నీటి పారుదల, నదీ జలాలకు సంబంధించి ఏది సరైంది?
   ఎ) 1765 టీఎంసీల నదీ జలాలు ప్రాజెక్టులకు వినియోగమవుతున్నాయి
   బి) కృష్ణానది జలాలు (811 టీఎంసీలు) పూర్తిగా వినియోగమవుతున్నాయి
   సి) రాష్ట్రంలో మొత్తం నదీ వ్యవస్థ అందిస్తున్న జలాలు 2764 టీఎంసీలు
   డి) పైవన్నీ
7. 2007 నాటికి రాష్ట్రంలో నీటిపారుదల సౌకర్యమున్న భూమి సుమారు లక్షల హెక్టార్లలో?
   ఎ) 144 బి) 119 సి) 190 డి) 200
8. కింది వాటిని జతపర్చండి.

| | | |
|---|---|---|
| ఎ) శ్రీపాద సాగర్ ఎత్తిపోతల పథకం | 1. | దుమ్ముగూడెం |
| బి) రాజీవ్ సాగర్ ఎత్తిపోతల పథకం | 2. | ఎల్లంబల్లి బ్యారేజి |
| సి) వంశధార ప్రాజెక్టు రెండో దశ | 3. | నేరడి బ్యారేజి |

   ఎ) ఎ-2, బి-1, సి-3
   బి) ఎ-1, బి-2, సి-3
   సి) ఎ-3, బి-2, సి-1
   డి) ఎ-1, బి-2, సి-2

9. 10వ ప్రణాళికలో నీటిపారుదల రంగానికి కేటాయింపులు?
   ఎ) రూ. 30,000 కోట్లు బి) రూ. 25663 కోట్లు
   సి) రూ. 45,000 కోట్లు డి) రూ. లక్ష కోట్లు
10. మొత్తం అన్ని రకాల బావుల సాగునీరు వైశాల్యంలో? (గ్రూప్-2, 2008)
   ఎ) గొట్టపు బావుల నీటిపారుదల సుమారు సాధారణ బావుల కంటే రెండింతలు
   బి) రెండు రకాల బావులకూ దాదాపు సమాన వాటా ఉంది
   సి) గొట్టపు బావుల సాగు సాధారణ బావుల కంటే తక్కువ
   డి) అన్నీ సరైనవి కావు
11. ఇటీవల సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం సాగుబడి విస్తీర్ణంలో ట్యాంకుల (చెరువుల) వాటా సుమారు?
   ఎ) 10% బి) 15% సి) 20% డి) 25%

### సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | డి | 2 | ఎ | 3 | ఎ | 4 | డి | 5 | బి |
| 6 | డి | 7 | ఎ | 8 | ఎ | 9 | బి | 10 | సి |
| 11 | ఎ | | | | | | | | |

# జలయజ్ఞం.. లక్ష్యం.. సస్యశ్యామలం

రాష్ట్రంలో ప్రధాన, ఇతర నదుల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిగా వినియోగించేందుకు ప్రభుత్వం 2004లో ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే చేపట్టిన నీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయడం, వీటి కోసం కావాల్సిన నిధులను సమీకరించడం జలయజ్ఞం ధ్యేయం. మొదట్లో మొత్తం 66 (41 మేజర్+25 మీడియం) ప్రాజెక్టులతో పాటు ఇతర మైనర్ ప్రాజెక్టులు జలయజ్ఞంలో భాగంగా ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం వ్యవసాయయోగ్య భూమి 409 లక్షల ఎకరాలు ఉండగా, దీనిలో 309.33 లక్షల ఎకరాల్లో పంటలు పండిస్తున్నారు. 2007-08 నాటికి 157.12 లక్షల ఎకరాల (62.85 లక్షల హెక్టార్లు)కు రాష్ట్రంలో ఇరిగేషన్ సౌకర్యం ఉంది. జలయజ్ఞం కింద కోటి ఎకరాలకు నీరందించడం ప్రభుత్వ లక్ష్యం. ప్రస్తుతం 2009 జూన్ నాటికి జలయజ్ఞం 1.76 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో 86 ప్రాజెక్టులకు (44 మేజర్ + 30 మీడియం + 4 ఫ్లడ్ బ్యాంక్స్ (Flood Banks)+8 ఆధునికీకరణ) పెంచారు. దీనితో రాష్ట్రంలో 109.96 లక్షల ఎకరాలకు అదనంగా ఇరిగేషన్ వసతి కల్పించినట్లయింది. 2004-2008 సంవత్సరాల మధ్య జలయజ్ఞం కింద 12 ప్రాజెక్టులు పూర్తికావడం, మరో 19 ప్రాజెక్టులకు కొంతవరకు నీటి విడుదలకు అవకాశం లభించింది.

పట్టిక 1 పరిశీలిస్తే రాష్ట్రంలో 993 టీఎంసీల జలాలు నిరుపయోగంగా సముద్రం పాలవుతు న్నాయి. జలయజ్ఞం ద్వారా మొత్తం అందుబాటులో ఉన్న నీటిని వినియోగంలోకి తీసుకురావడం సాధ్యమవుతుంది. జలయజ్ఞం ద్వారా 21.75 లక్షల ఎకరాలకు ఇప్పటికే ఉన్న ఇరిగేషన్ సౌకర్యాలను స్థిరీకరించడానికి అవకాశం కలుగుతుంది.

గోదావరికి ఉపనది అయిన ప్రాణహిత నుంచి 160 టీఎంసీల నీటిని మళ్లించడానికి ప్రాణహిత చేవెళ్ల మెగా ప్రాజెక్టును చేపట్టారు. దీనివల్ల 12.20 లక్షల ఎకరాల భూమికి నీటి సౌకర్యంతో పాటు ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు మంచినీరు లభిస్తుంది. ఆరు లక్షల ఎకరాలకుపైగా అప్ ల్యాండ్ ప్రాంతాల్లో ఇరిగేషన్ సౌకర్యాల నిమిత్తం ప్రభుత్వం మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను సిద్ధం చేసింది. (ఎ.పి. ఎకనామిక్ సర్వే-2008-09). అవి...

### డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు

రూ. 38,500 కోట్లు ఖర్చు చేసి గోదావరి ఉపనది ప్రాణహిత నుంచి 160 టీఎంసీల జలాలను మళ్లించి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో 16.40 లక్షల ఎకరాలకు ఫ్రెష్ ఆయకట్టును, తాగునీటి సౌకర్యం కల్పించడం.

### మహాత్మా జ్యోతీరావ్ పూలే దుమ్ముగూడెం నాగార్జునసాగర్ టేల్ పాండ్

వరదల కాలంలో 165 టీఎంసీల జలాలను గోదావరి నది దుమ్ముగూడెం ఆయకట్టు నుంచి నాగార్జునసాగర్ టేల్ పాండ్‌లోకి మళ్లించడానికి రూ. 19,521.42 కోట్ల వ్యయంతో ప్రభుత్వం చేపట్టింది.

### చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం

రూ. 1701 కోట్ల వ్యయంతో పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల ఎగువ ప్రాంతాల్లో రెండు లక్షల ఎకరాలకు నీటిని అందించే పథకం ఇది.

### బాబు జగజ్జీవన్ రాం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు

రూ. 7214 కోట్లతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎనిమిది లక్షల ఎకరాలకు ఫ్రెష్ ఆయకట్టుకు ఈ పథకం ఉద్దేశించారు.

### పి.వి. నరసింహారావు కాంతనపల్లి సుజల స్రవంతి (ఒకటో దశ)

రూ. 10,409 కోట్లతో గోదావరి నదిపై బ్యారేజీ నిర్మించి, 50 టీఎంసీల నీటిని కాకతీయ కెనాల్‌లోకి పంపి 7.5 లక్షల ఎకరాలకు వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో నీటివసతి కల్పించడం.

జలయజ్ఞం కింద తలపెట్టిన ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావడానికి ప్రపంచ బ్యాంకు, నాబార్డు, కేంద్ర ప్రభుత్వ ఎ.ఐ.బి.పి. నిధులను ఉపయోగిస్తున్నారు. ఈ నిధులు సమీకరించడానికి ఎ.పి. వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.

### ఏఐబీపీ, పీఎంఆర్‌పీ సహాయ నిధులు

ఆంధ్రప్రదేశ్‌లో ఏఐబీపీ (యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రాం), పీఎంఆర్‌పీ (ప్రైమ్ మినిస్టర్ రిలీఫ్ ప్యాకేజి) స్కీమ్‌ల కింద ఇరిగేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందుతున్నాయి. ఏఐబీపీ నిధుల కింద 1996-97 నుంచి 33 ఇరిగేషన్ ప్రాజెక్టులకు (ఇందులో 12 మేజరు, 10 మీడియం ప్రాజెక్టులు ఉన్నాయి) పనులు చేపట్టారు. వీటిలో 15 ప్రాజెక్టులకు పీఎంఆర్‌పీ నిధులు అందుతున్నాయి. 2008-09 వరకు ఏఐబీపీ నిధుల సాయంతో 4.86 లక్షల హెక్టార్లకు ఇరిగేషన్ సామర్థ్యం సమకూర్చగా, 2009-10లో అదనంగా 6.31 లక్షల హెక్టార్లకు ఇరిగేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరచాలని తలపెట్టారు. ఏఐబీపీ కింద మొదటిసారిగా 2008-09లో కేంద్ర ప్రభుత్వం రూ. 226 కోట్ల విలువున్న 67 మైనర్ ఇరిగేషన్ స్కీమ్‌లను గిరిజన, కరువు ప్రాంతాల్లో 69,249 ఎకరాల ఆయకట్టును కల్పించాలని నిర్ణయించింది.

### నీటి వినియోగదారుల సంఘాలు

నీటి యాజమాన్యం రైతులకే అప్పగించే సంస్థాగత మైన సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో 10,748 నీటి సంఘాలు ఉన్నాయి. (ఎ.పి. ఎకనామిక్ సర్వే 2008-09). ప్రపంచ బ్యాంకు సూచనల మేరకు ఏర్పడిన ఈ సంఘాలకు 2006 నుంచి ఎన్నికలు జరిపి అధ్యక్షులను ఎంపిక చేస్తున్నారు. నీటి పన్ను వసూళ్లు, నీటి నిర్వహణ బాధ్యతలను రైతులకే అప్పజెప్పడం ఒక వినూత్న ప్రక్రియగా భావిస్తారు. నీటి వినియోగదారుల సంఘం చట్టం దేశంలో మొదటి సారిగా మన రాష్ట్రంలోనే ఏర్పాటైంది.

ఎ.పి.సి.బి.టి.ఎం.పి. (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ బేస్డ్ ట్యాంక్ మేనేజ్‌మెంట్ పథకం) కింద 600 కోట్ల రూపాయలతో 2100

చెరువులను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు మొట్టమొదటిసారిగా ప్రాజెక్టు కమిటీలు ఏర్పాటు చేసి 23 మేజరు, 60 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ, నీటి యాజమాన్య బాధ్యతలను చేపడుతున్నారు. (ఎ.పి. ఎకనామిక్ సర్వే, 2008- 09)

ఎ.పి.సి.బి.టి.ఎం.పి. కింద కేంద్ర ప్రభుత్వ, ప్రపంచ బ్యాంకుల నిధులతో మూడువేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను 21 జిల్లాల్లో రూ. 1044 కోట్లతో రాబోయే ఐదు సంవత్సరాల్లో పునరుద్ధరించాలని ప్రభుత్వం సంకల్పించింది.

2009-10 బడ్జెట్‌లో జలయజ్ఞం కోసం రూ. 17,750 కోట్లు కేటాయించారు. తోటపల్లి, గండి కోట, పులిచింతల, ఎల్లంపల్లి, పోలవరం ప్రాజెక్టులను అత్యంత ముఖ్యమైనవిగా ప్రభుత్వం భావిస్తోంది.

### జలయజ్ఞం పథకాలు.. ప్రాంతాల వారీగా

**పథకం పేరు - లబ్ధి పొందే జిల్లాలు**

#### రాయలసీమ

- తెలుగుగంగ ప్రాజెక్టు - కర్నూలు, కడప, చిత్తూరు
- గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం - కర్నూలు
- గాలేరు-నగరి సుజల స్రవంతి - కడప, చిత్తూరు, నెల్లూరు
- పి.ఎ.బి.ఆర్ రెండో దశ - అనంతపురం
- హంద్రీనీవా, సుజల స్రవంతి - అనంతపురం, కడప
- చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ - కడప
- పులివెందుల బ్రాంచి కాలువ ఆధునికీకరణ -కడప, అనంతపురం
- మైలవరం కాలువ ఆధునికీ కరణ - కడప
- వెనిగల్లు - కడప

#### తెలంగాణా

- గుండ్లవాగు, మోరుగుంట వాగు, కిన్నెరసాని ప్రాజెక్టు, దుమ్ముగూడెం ఎత్తిపోతల (మొదటి, రెండో దశలు) - ఖమ్మం
- కోయిలసాగర్ ఎత్తిపోతల పథకం, జవహర్, నెట్టంపాడు, రాజీవ్, మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకాలు - మహబూబ్ నగర్
- కొమరం భీమ్, పెద్దవాగు, నీలవోయి, రావివాగు, సుద్దవాగు ప్రాజెక్టులు - ఆదిలా బాద్
- గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాలు, లెండి పథకం - నిజామాబాద్
- ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, శ్రీశైలం ఎడమగట్టు కేంద్రం - నల్గొండ
- చొక్కారావు ప్రాజెక్టు మొదటి, రెండో దశలు - వరంగల్, కరీంనగర్, మెదక్, నల్గొండ
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (రెండో దశ) - వరంగల్, ఖమ్మం, నల్గొండ
- శ్రీపాద ఎత్తిపోతల పథకం - కరీంనగర్

#### కోస్తాంధ్రా

- వంశధార రెండో దశ - శ్రీకాకుళం
- జంఝావతి, తోటపల్లి బ్యారేజి, తారకరామ తీర్థ సాగరం, పెద్దగెడ్డ - విజయనగరం
- పెద్దేరు రిజర్వాయర్ - విశాఖ జిల్లా
- పుష్కరం, వెంకట నగరం ఎత్తిపోతల పథకాలు, సూరంపాలెం, మద్దిగెడ్డ భూపతిపాలెం, ముసురుపల్లి పథకాలు - తూర్పు గోదావరి
- తాటిపూడి ఎత్తిపోతల పథకం, ఎర్రకాలువ, కొవ్వాడ కాల్వ - పశ్చిమగోదావరి జిల్లా
- స్వర్ణముఖి - నెల్లూరు
- పులిచింతల ప్రాజెక్టు - కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి
- గుండ్లకమ్మ, వెలుగొండ, రాయతీర్థ బ్యాలన్సింగ్ - ప్రకాశం
- ఇందిరాసాగర్ ప్రాజెక్టు (పోలవరం) - తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు, కృష్ణా, విశాఖపట్నం.

## మాదిరి ప్రశ్నలు

1. జలయజ్ఞం కింద సుమారు ఎన్ని ఎకరాలకు నీటి సదుపాయం కల్పించాలని లక్ష్యం పెట్టుకున్నారు?
   ఎ) కోటి బి) యాభై వేలు
   సి) ముప్పై వేలు డి) తొంభై ఐదు
2. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యభూమి సుమారు?
   ఎ) 300 లక్షల హెక్టార్లు
   బి) 409 లక్షల ఎకరాలు
   సి) 300 లక్షల ఎకరాలు
   డి) 490 హెక్టార్లు
3. జలయజ్ఞంకు సంబంధించి 2009 జూన్ నాటికి ఎ.పి. ఆర్థిక సర్వే ప్రకారం కింది వాటిలో సరైంది?
   ఎ) రూ. 1.76 లక్షల కోట్ల వ్యయం పెంచారు
   బి) 86 నీటి ప్రాజెక్టులు చేపడతారు
   సి) 21.75 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ స్థిరీకరణ
   డి) పైవన్నీ
4. బాబూ జగజ్జీవన్‌రాం సుజల స్రవంతి ఏ ప్రాంతానికి ఉద్దేశించారు?
   ఎ) ఉత్తరాంధ్ర జిల్లాలు బి) రాయలసీమ
   సి) దక్షిణ కోస్తా డి) ఏదీ కాదు
5. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు అందిస్తున్న పథకాలు?
   ఎ) ఎ.ఐ.బి.పి. బి) ప్రధానమంత్రి రిలీఫ్ ప్యాకేజి
   సి) ఎ, బి డి) ఏదీ కాదు
6. నీటి పన్ను వసూళ్లు, నీటి నిర్వహణకు బాధ్యతలను రైతులే వహించే వ్యవస్థను ఏమంటారు?
   ఎ) నీటి వినియోగదారుల సంఘాలు బి) రైతు సంఘాలు
   సి) రైతుమిత్ర సంఘాలు డి) పైవన్నీ
7. గాలేరు-నగరి సుజల స్రవంతి ఇరిగేషన్ పథకం ఏ జిల్లాలకు సం

బంధించింది?

ఎ) అనంతపురం, చిత్తూరు బి) కడప, చిత్తూరు, నెల్లూరు

సి) కర్నూలు, అనంతపురం

డి) ఆదిలాబాద్, నిజామాబాద్

### సమాధానాలు

1) ఎ 2) బి 3) డి 4) ఎ 5) సి 6) ఎ 7) బి

**పట్టిక 2 – డెల్టా సిస్టమ్‌ల ఆధునికీకరణకు ప్రభుత్వం తలపెట్టిన ఖర్చు**

(రూ. కోట్లలో) (2009 నాటికి)

| పేరు | ఖర్చు |
|---|---|
| గోదావరి డెల్టా | 3,361.00 |
| కృష్ణా డెల్టా | 4,573.00 |
| పెన్నార్ డెల్టా | 772.90 |
| నాగార్జునసాగర్ ప్రాజెక్టు | 4,444.41 |
| టిబిపిహెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి | 785.12 |
| నిజాంసాగర్ ప్రాజెక్టు | 549.60 |
| ఏలేరు డెల్టా సిస్టం | 138.00 |
| నాగావళి సిస్టం | 139.59 |

**పట్టిక 1 - నదుల వారీగా నీటి లభ్యత, నీటి వినియోగం (టీఎంసీల్లో)**

| | గోదావరి | కృష్ణా | పెన్నా | ఇతరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| నీటి లభ్యత | 1480 | 811 | 98 | 357 | 2746 |
| నీటి వినియోగం | 720 | 811 | 98 | 124 | 1753 |

# వ్యవసాయాభివృద్ధి పథకాలు

## ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగానికి అందుతున్న వివిధ సహాయక ఆర్థిక పథకాలు

వ్యవసాయ ప్రాధాన్యం దిశగా, రైతు సంక్షేమమే ధ్యేయంగా.. మన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ విధానం కొనసాగుతోంది. ప్రస్తుతం నెల కొన్న కరువు పరిస్థితుల్లో రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి వ్యూహాత్మకంగా అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోంది. వ్యవసాయ రంగానికి గత ఐదేళ్లుగా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం వల్ల రాష్ట్ర స్థూలఉత్పత్తి తొమ్మిది శాతానికి పైగా సాధ్యమైంది. 2004లో కేవలం తొమ్మిది వేలకోట్ల మేర ఉన్న వ్యవసాయ రుణాలు 2009 నాటికి 25 వేల కోట్లకు పెరిగాయి. 2009 ఆగస్టు నాటికి ఖరీఫ్ సీజన్‌లో అందాల్సిన రూ.14,100 కోట్ల రుణాల్లో రూ.ఏడు వేల కోట్లకు పైగా జూలై 2009 నాటికి అందించారు.

రైతుకు పరపతితో పాటు వ్యవసాయ సంబంధమైన ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలు, పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోంది.

### ముఖ్యమైన సహాయక పథకాలు:

**పంటల బీమా (Crop Insurance):**

జాతీయ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ స్కీం(NAIS)ను 2000లో ప్రారంభించారు. వరదలు, కరువు, చీడపురుగులు.. వంటి వాటి వల్ల పంటలకు నష్టం వాటిల్లినప్పుడు రైతుకు నష్ట పరిహారం చెల్లించడం, మొదటి సీజన్‌లో పంటపోతే.. తదుపరి సీజన్‌లో పంట రుణాలు పొందడానికి అర్హత కల్పించడం, ఉన్నత సాంకేతిక విజ్ఞాన పద్ధతులు వ్యవసాయంలో ఉపయోగించేవిధంగా రైతులను ప్రోత్సహించడం, ప్రకృతి ఉపద్రవాలు సంభవించే కాలంలో వ్యవసాయ ఆదాయాలను స్థిరీకరించడం.. మొదలైన ధ్యేయాలతో పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు.

### పంటల బీమా పథకంలోని ముఖ్యమైన అంశాలు:

- ఈ పథకం 20 రకాల పంటలు - ధాన్యం, జావర్, మెయిజ్, జొన్నలు, కందులు, మినుములు, చెరకు, పత్తి మొదలైన వాటికి వర్తిస్తుంది.
- పంట రుణాలు తీసుకొన్నవారు విధిగా పంటల బీమా పథకాన్ని తీసుకోవాలి. అయితే పంట రుణాలు తీసుకోని రైతులు (Non-Loanee Farmers) స్వచ్ఛందంగా ఈ పథకంలో చేరవచ్చు.
- 2008 ఖరీఫ్ సీజన్ నుంచి రాష్ట్రంలోని 22 జిల్లాల్లో గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు.
- ఆంధ్రప్రదేశ్‌లో పంటల బీమా కింద కోస్తా జిల్లాలో వరి; రాయలసీమలో వేరు శెనగ; తెలంగాణలో జొన్నలు, వరి, ఆదిలాబాద్‌లో సోయాబీన్ పంటలకు వర్తింపజేస్తున్నారు.

### రైతుమిత్ర గ్రూపులకు క్రెడిట్ లింకేజీలు:

చిన్న, సన్న రైతులు, కౌలు రైతులు సభ్యులుగా, ఒక్కో సంఘంలో 15 మంది సభ్యులతో రాష్ట్రంలో 2008 నాటికి 2.38 లక్షల రైతుమిత్ర గ్రూపులు (RMGs) ఏర్పడ్డాయి. స్వయం సహాయక బృందాల మాదిరిగానే ఆర్ఎంజీలు కూడా బ్యాంకుల నుంచి రుణాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి అండగా ఉన్నాయి.

రైతుమిత్ర గ్రూపులకు ఉన్నత సాంకేతిక పనిముట్ల కొనుగోలుకు, వర్మి కంపోస్టు యూనిట్లు(వానపాముల పెంపకం) ఏర్పాటు చేసుకోవడానికి, మార్కెటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడానికి ఒక యూనిట్ కాస్ట్ లక్ష రూపాయల వరకు పరపతి లభిస్తుంది. ఈ లక్ష రూపాయల్లో ఆర్ఎంజీ గ్రూపు సభ్యుల నుంచి రూ.25 వేలు, నాబార్డ్ ఫైనాన్స్ రూ.50 వేలు సబ్సిడీ (యూనిట్ కాస్ట్‌లో 25 శాతం) సమకూరుస్తుంది. 2007-08లో 22.75 లక్షలు, 2008-09లో 18.75 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని టెక్నలాజికల్ అప్‌గ్రెడేషన్ కింద ఆర్ఎంజీలకు అందజేశారు. పొలంబడి, ఫార్మ్ మెకనైజేషన్, ఆర్గానిక్ ఫార్మింగ్, సీడ్ విలేజ్ ప్రోగ్రాం, సబ్సిడీలపై గ్రీన్ మాన్యూర్, జిప్సంల సరఫరా మొదలైనవి ఆర్ఎంజీల ద్వారా అమలు చేస్తున్నారు.

### పావలా వడ్డీ పథకం:

చెల్లించగలిగే వడ్డీరేట్లను మాత్రమే నిర్ణయించి పంట రుణాలను ప్రాధాన్యం పరంగా అందించడానికి పావలావడ్డీ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బ్యాంకులు, ప్రాథమిక సహకార సంఘాలు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ద్వారా ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. బ్యాంకుల నుంచి పొందిన రుణాలపై మూడు శాతం కంటే ఎక్కువ చెల్లించే వడ్డీని రైతులకు ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. ముందు తీసుకొన్న రుణాలు సకాలంలో చెల్లించిన రైతులు మాత్రమే ఈ పథకం కింద లబ్ధిదారులుగా ఉంటారు. 2008-09లో ఈ పథకం కింద రూ.310 కోట్లు కేటాయించారు. రూ.77.50 కోట్లు ప్రభుత్వం జారీచేసింది (ఎ.పి. ఎకనామిక్ సర్వే 2008-09).

### రుణ మాఫీ పథకం:

2008 ఫిబ్రవరి నాటికి చిన్న, సన్న రైతులు చెల్లించని రుణాలను పూర్తిగా, ఇతర కేటగిరీల్లో ఒకేసారి చెల్లింపు (One time settlement) పద్ధతి కింద 25 శాతం డెట్ రిలీఫ్ ప్రకటించారు. 1056 మండలాల్లో

**ఆర్‌ఎంజీ గ్రూపులకు పరపతి సౌకర్యాలు**

| సంవత్సరం | ఆర్థిక సహాయం అందుకున్న ఆర్ఎమ్‌జీల సంఖ్య | ఇచ్చిన రుణాల విలువ రూ.కోట్లలో | ఆర్.ఎం.జీ గ్రూపుల కౌలుదార్ల సంఖ్య |
|---|---|---|---|
| 2004-05 | 4527 | 29.14 | 7235 |
| 2005-06 | 14361 | 157.66 | 49587 |
| 2006-07 | 12559 | 162.00 | 27233 |
| 2007-08 | 16622 | 248.26 | 35702 |
| 2008-09 | 8428 | 175.45 | 8238 |

మూలం: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ

రుణ విముక్తి మేళాలు నిర్వహించి రూ. 11,353 కోట్లు రుణ మాఫీ ప్రకటించారు. దీని ద్వారా రాష్ట్రంలో 63.4 లక్షల మంది రాష్ట్ర రైతులు లబ్ధి పొందారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు ప్రోత్సాహక చర్య ద్వారా 2008 జూన్ నెలాఖరుకు 32 లక్షల మంది రైతులు తాము తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించారు. అందువల్ల వీరు రుణమాఫీ కింద లబ్ధి పొందలేకపోయారు. అలాంటి రైతులకు రూ.ఐదు వేల వరకు వారి లోన్ అకౌంట్‌కు తిరిగి ప్రభుత్వం చెల్లించింది. ఈ విధంగా పదహారు వందల కోట్ల రూపాయలు 32 లక్షల మందికి ప్రోత్సాహక చర్యగా అందించారు.

### ప్రధానమంత్రి ప్రత్యేక ప్యాకేజీ స్కీం:

రాష్ట్రంలో 16 జిల్లాల్లో ఆర్థికంగా బాగా కుంగిపోయిన రైతులను (Distressed farmer) ఆదుకోవడానికి 2006-07 నుంచి మూడేళ్ల వరకు ప్రధానమంత్రి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా రూ.తొమ్మిది వేల ఆరువందల యాభై కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## మాదిరి ప్రశ్నలు

1. **జాతీయ వ్యవసాయ పంటల బీమా పథకం ఎప్పుడు ప్రారంభించారు?**
   ఎ) 2000 బి) 1999 సి) 1980 డి) 2003
2. **కిందివాటిలో పంటల బీమా పథకం ధ్యేయాల్లో లేనిదేది?**
   ఎ) పంట రుణాలు మంజూరు చేయడం
   బి) కరువులు, వరదలు వచ్చినప్పుడు పంటలకు నష్ట పరిహారం ఇవ్వడం
   సి) రాబోయే సీజన్‌లో పంట రుణాలు పొందడానికి అర్హత కల్పించడం
   డి) కరువు ఉపద్రవాల సమయంలో రైతుల ఆదాయాలను స్థిరీకరించడం
3. **పంటల బీమా లెక్కించడానికి దేన్ని యూనిట్‌గా తీసుకొంటారు?**
   ఎ) గ్రామం బి) మండలం
   సి) రాష్ట్రం డి) ఏదీ కాదు
4. **పంటల బీమా పథకంలో ఎన్ని పంటలు చేర్చారు?**
   ఎ) 20 బి) 25 సి) 12 డి) 15
5. **ఏ జిల్లాలో సోయాబీన్ పంటకు బీమా కల్పిస్తున్నారు?**
   ఎ) నిజామాబాద్ బి) గుంటూరు
   సి) ఆదిలాబాద్ డి) నల్గొండ
6. **రైతుమిత్ర బృందాల ద్వారా వ్యవసాయదారులకు పరపతి అందించే పైలట్ ప్రాజెక్టును ఎప్పుడు ప్రారంభించారు?**
   ఎ) 1999-2000 బి) 2007-08
   సి) 2006-07 డి) 2004-05
7. **2008 నాటికి రాష్ట్రంలో ఉన్న రైతుమిత్ర గ్రూపులు ఎన్ని?**
   ఎ) 2.38 లక్షలు బి) 3 లక్షలు
   సి) 1.5 లక్షలు డి) ఏదీ కాదు
8. **రైతుమిత్ర గ్రూపుల ద్వారా అమలవుతున్న కార్యక్రమం?**
   ఎ) పొలంబడి బి) ఫార్మ్‌మెకనైజేషన్
   సి) సీడ్ విలేజ్ ప్రోగ్రాం డి) పైవన్నీ
9. **పావలా వడ్డీ పథకానికి సంబంధించి వీటిలో సరైంది?**
   ఎ) బ్యాంకుల నుంచి తెచ్చుకొన్న రుణాలపై మూడు శాతం కంటే ఎక్కువ చెల్లించే వడ్డీని రైతులకు ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది
   బి) తీసుకొన్న రుణాలు సకాలంలో చెల్లించినవారే ఈ పథకంలో లబ్ధిదారులు
   సి) ఎ, బి డి) ఏదీ కాదు
10. **2008లో రుణమాఫీ పథకాల ద్వారా రాష్ట్రంలో సుమారు ఎన్ని లక్షల మంది రైతులు లబ్ధి పొందారు?**
   ఎ) 60 బి) 32 సి) 40 డి) 45
11. **ప్రధానమంత్రి ప్రత్యేక ప్యాకేజీ పథక లక్ష్యం?**
   ఎ) ఆర్థికంగా కుంగిపోయిన రైతులను ఆదుకోవడం
   బి) పంటల బీమా కింద ఆర్థిక సహాయం అందించడం
   సి) రాష్ట్రంలో 16 జిల్లాల్లో పథకం అమలు
   డి) ఎ, సి
12. **రాష్ట్ర ప్రభుత్వం ఇతర వ్యవసాయ కార్యక్రమాల కింద ప్రకటించిన సబ్సిడీలు?**
   ఎ) పంటమార్పిడి పథకం
   బి) వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ
   సి) ఎరువుల సబ్సిడీ డి) ఎ, బి

**13. వస్తు, సేవల అసలు ఉత్పత్తి వ్యయం కంటే తక్కువ వసూలు చేసి ఆ తేడాను ప్రభుత్వమే భరిస్తే దాన్ని ఏమంటారు?**

ఎ) రుణ సహాయం బి) గ్రాంట్లు

సి) సబ్సిడీలు డి) ప్రత్యేక పథకాలు

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఎ | 2 | ఎ | 3 | ఎ | 4 | ఎ | 5 | సి |
| 6 | డి | 7 | ఎ | 8 | డి | 9 | సి | 10 | బి |
| 11 | డి | 12 | డి | 13 | సి | | | | |

# ఆంధ్రప్రదేశ్‌లో భూగరిష్ట పరిమితి చట్టాలు

**ఆం**ధ్రప్రదేశ్‌లో క్రమేణా చిన్న, సన్నకారు రైతులు (Marginal & Small Farmers) అనేక కారణాల వల్ల తమ భూమిని కోల్పోతూ నిరుపేదలుగా మారుతున్నారు. భూమిపై ఆధారపడి జీవించేవారి సంఖ్యకు అనుగుణంగా సాగు భూమి పెరగడం లేదు. ఆర్థిక వ్యవస్థలో ద్వితీయ (పరిశ్ర మలు), తృతీయ (సేవలు) రంగాలు విస్తరిస్తున్నప్ప టికీ ఆర్థిక వనరుగా వ్యవసాయ భూమి ప్రాముఖ్యం మాత్రం తగ్గ లేదు. ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక వనరుల లేమి, అందుబాటులోని లేని రుణ సదుపాయాలు, రుణాల ఊబి (Debt Trap) నుంచి బయటకు రాలేని స్థితి మొదలైన కారణాల వల్ల రైతులు తమ భూము లను కోల్పోయే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. భూమిని గ్రామీ ణ సమాజంలో ఎంతో విలువగా చూస్తారు. ప్రతి వ్యక్తికీ కావాల్సినంత భూమి పంపిణీ చేసి ఉంటే భూపోరాటాలకు, వర్గ సంఘర్షణలకు తావు ఉండదు. 62 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే భూయాజమాన్యం, సేద్యా నికి సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కారమవ్వాలి. అందు కోసం ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేస్తోంది. అవి:

### రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టం 1971

1. పట్టాదారు పాసు పుస్తకంలో కౌలుదారుని పేరు నమోదు చేయ డం, దీని ఆధారంగా బ్యాంకులు రుణాలివ్వడం లాంటి విషయా లు ఈ చట్టంలో పొందుపరిచారు.
2. భూగరిష్ట పరిమితి చట్టాన్ని మొదట 1961, జూన్‌లో అమలు చేశారు. ఈ చట్టం ప్రకారం ఒక కుటుంబం పల్లం భూమి అయితే 180 నుంచి 360 ఎకరాలు, మెట్టభూమి (Dry-land) అయితే 1080 నుంచి 2160 ఎకరాలు ఉంచుకోవచ్చని నిర్ణయించారు. మత సంబంధమైన ఛారిటబుల్ ట్రస్టుల కింద ఉన్న భూమి, తోట లు, చెరుకు తోటలున్న భూముల విషయంలో అధిక సీలింగ్ పరిమితులను విధించారు. బహుమతుల రూపంలో, పార్టిషన్స్ (వేర్వేరు కాపు రాలు) పేరుతో ఎంతో భూమి ధనిక భూస్వాముల చేతుల్లో ఉండిపోయింది. భూస్వామి లీజు కోసం ఇచ్చిన ల్యాండ్ సీలింగ్ ఈ చట్టం పరిధిలోకి రాదు. ఈ చట్టం వచ్చిన కొత్తలో కనీ సం 30 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వం చేతికి పునఃపంపిణీ నిమిత్తం అందుతుందని ఆశించారు. కానీ 1961-71ల మధ్య ఆంధ్రా ప్రాంతంలో 4300 ఎకరాలు, తెలంగాణ ప్రాంతంలో సుమారు 30,000 ఎకరాలు మాత్రమే మిగులు భూమి (Sur plus Land)గా గుర్తించారు.

### ఆంధ్రప్రదేశ్ భూగరిష్ట పరిమితి చట్టం, 1973

సమసమాజ స్థాపన, పేదరిక నిర్మూలన లక్ష్యాలుగా ఇందిరాగాంధీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్న తరుణంలో భూసంస్కరణలు దేశంలో అనుకొన్న లక్ష్యాలు సాధించకపోవడం ప్రభుత్వానికి మింగుడుపడని అంశంగా తయారైంది. దాంతో రాష్ట్రంలో భూసంస్కరణల లక్ష్యాలు సాధించడానికి భూగరిష్ట పరిమితి చట్టాన్ని 1973లో ప్రభుత్వం తీసుకొచ్చింది. చట్టాల చరిత్రలో భూగరిష్ట పరిమితి చట్టం ఒక మైలు రాయి.

### ఈ చట్టంలోని ముఖ్యాంశాలు

- ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (భూకమతాల పరి మితి) చట్టం, 1973గా వ్యవహరిస్తారు.
- 1974లో రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి, 34వ సవరణ ద్వారా దీనిని న్యాయ సమీక్ష పరిధి నుంచి మినహాయించారు.
- జనవరి 1, 1975 నుంచి అమలులోకి వచ్చింది.
- ఒక కుటుంబానికి ఉండదగ్గ గరిష్ట పరిమితిని స్టాండర్డ్ హోల్డింగ్ అంటారు. ఒక కుటుంబ యూనిట్ అంటే భర్త, భార్య, మైనర్ పిల్లలు, అవివాహిత కుమార్తెలు ఉండొచ్చు. ఒక కుటుంబ యూని ట్‌లో ఐదుగురి కంటే ఎక్కువ మంది సభ్యులు ఉండరాదు.
- ఐదుగురు కంటే ఎక్కువ మంది ఉంటే సెక్షన్ (4) ప్రకారం ఒక్కో సభ్యుడికి స్టాండర్డ్ హోల్డింగ్‌లో 5వ వంతు భూమి అదనంగా ఉండొచ్చు. కుటుంబం మొత్తానికి రెండు స్టాండర్డ్ హోల్డింగ్‌ల కంటే ఎక్కువ భూమి గరిష్టంగా ఉండరాదు.
- ఒక కుటుంబానికి గరిష్టంగా స్టాండర్డ్ హోల్డింగ్ యూనిట్ ప్రకారం 10 నుంచి 54 ఎకరాల మధ్య ఉండొచ్చని చట్టం తెలు పుతోంది. నీటి వసతి ఉండి రెండు పంటలు పండితే 10 నుంచి 18 ఎకరాలు, ఒక పంట మాత్రమే పండితే 15- 27 ఎకరాలు, పూర్తిగా మెట్ట భూములైతే 35-54 ఎకరాలు ఉండొచ్చు. మెట్ట, మాగాణి భూములను తిరిగి కేటగిరీలుగా విభజించారు. (పట్టిక 1)

మిగులు భూమిని భూస్వామి నుంచి స్వాధీనం చేసుకున్న తర్వా త ఎకరాకు రూ.5000 నుంచి రూ. ఒక లక్ష వరకు ఆ భూమి మీద చెల్లించిన రెవెన్యూ ఆధారంగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.

భూగరిష్ట పరిమితి చట్టం వచ్చిన తర్వాత 2004 వరకు రాష్ట్ర ప్రభు త్వం స్వాధీనం చేసుకొన్న భూమి, దాని పంపిణీ వివరాలు కింది విధంగా ఉన్నాయి.

| | లక్షల్లో |
|---|---|
| 1. మిగులుభూమిగా ప్రభుత్వం ప్రకటించింది | 7.99 ఎకరాలు |
| 2. ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది | 6.42 ఎకరాలు |
| 3. పంపిణీ చేసింది | 5.82 ఎకరాలు |

4. మిగులు భూమిగా ప్రకటించి, పంపిణీ కానిది   2.08 ఎకరాలు

## పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టం – 1976

గ్రామీణ ప్రాంతాల్లో భూగరిష్ఠ పరిమితి చట్టం, 1973 ఫలితాలు చూసిన తర్వాత, పట్టణ ప్రాంతాల్లో భూయాజమాన్య కేంద్రీకరణను నివారించడానికి రాజ్యాంగంలోని క్లాజు 252 (1) ప్రకారం పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టాన్ని 1976లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.

ఈ చట్టంలోని ప్రధాన అంశాలు:

- అర్బన్ ప్రాంతానికి ఆనుకొని ఉన్న శివారు ప్రాంతాల్లో ఉన్నది (Aglomerated Area) వ్యవసాయ భూమిగా నిర్ధారిస్తే ఆ భూమిని ఈ చట్టపరిధిలోకి రాకుండా మినహాయించారు.
- పట్టణాల్లో జనాభాను బట్టి సీలింగ్ పరిమితులను నాలుగు కేటగిరీలుగా విభజించారు.
- 'ఎ' క్లాసు పట్టణాల్లో 500 చ.మీ., 'బి' కేటగిరీలో 1000 చ.మీ.ల వరకు, 'సి' కేటగిరీలో 1500 చ.మీ.ల వరకు, 'డి' కేటగిరీలో 2000 చ.మీ. వరకు ప్రతి వ్యక్తికీ భూమి ఉండొచ్చు.
- సీలింగ్ పరిమితిని కుటుంబం ఆధారంగా కాకుండా, వ్యక్తి ఆధారంగా నిర్ధారిస్తారు.
- ఒకే వ్యక్తికి విభిన్న కేటగిరీలకు చెందిన పట్టణాల్లో భూమి ఉండొచ్చు.

మన రాష్ట్రంలో ఈ చట్టం అమల్లో ఎటువంటి పురోగతీ సాధించలేదు.రాజ్యాంగ సూత్రాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు కోరిన మీదటే ఈ చట్టం చేసినందున తిరిగి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు మేరకే రద్దవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ రాష్ట్రంలో ఈ చట్టాన్ని ఉపసంహరిస్తూ తీర్మానించింది. ఈ చట్టం ఉపసంహరణ వల్ల హైదరాబాద్, విజయవాడ, వైజాగ్ ఇతర ప్రధాన నగరాల్లో 28,752 ఎకరాలకు న్యాయ సంబంధమైన వివాదాల నుంచి విముక్తి లభించింది. దాంతో ఈ భూమిని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడానికి మార్గం సుగమం అయింది.

## మాదిరి ప్రశ్నలు

**1. ఆంధ్రప్రదేశ్‌లో చట్టం ప్రకారం ఒక కుటుంబానికి ఉండాల్సిన గరిష్ఠ భూపరిమితి?**

(గ్రూప్ –2, 2008)

ఎ) అత్యుత్తమ భూమి 54 ఎకరాలు

బి) 'ఎ' శ్రేణి భూమి 54 హెక్టార్లు

సి) 'కె' శ్రేణి భూమి 54 ఎకరాలు

డి) 'కె' శ్రేణి భూమి 54 హెక్టార్లు

**2. 1894 భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వానికి ఏ భూమిని తీసుకొనే అర్హత కలదు?**

(గ్రూప్ – 2, 2008)

ఎ) కార్పొరేట్ రంగం నుంచి భూమి తీసుకోవడం

బి) సంపన్న కుటుంబాల నుంచి భూసేకరణ

సి) ప్రైవేటు ఉద్దేశానికి ఎవరినుంచైనా భూసేకరణ

డి) ప్రజల ఉపయోగానికి ఎవరి నుంచైనా భూసేకరణ

**సమాధానాలు – 1) సి 2) డి**

పట్టిక 1 – ఎ.పి. ల్యాండు సీలింగు చట్టం – 1973

| క్రమ సంఖ్య | ల్యాండు కేటగిరి | నీటి వసతితో ఒక పంట పండితే (ఎకరాల్లో) | నీటి వసతితో రెండు పంటలు పండితే (ఎకరాలలో) |
|---|---|---|---|
| | మాగాణి భూమి | | |
| 1. | A | 15 | 10 |
| 2. | B | 18 | 12 |
| 3. | C | 20 | 13.5 |
| 4. | D | 22.5 | 15 |
| 5. | E | 25 | 15.5 |
| 6. | F | 27 | 18 |
| | మెట్ట భూమి | | |
| 7. | G | 35 | – |
| 8. | H | 40 | – |
| 9. | I | 45 | – |
| 10. | J | 50 | – |
| 11. | K | 54 | – |

# ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విత్త వనరులు

వ్యవసాయరంగం అభివృద్ధికి విత్త వనరులు ఎంతో ప్రాముఖ్యతను కలిగిఉన్నాయి. సకాలంలో అవసరమైనంత మేరకు వ్యవసాయదారులకు విత్తవనరులు అందించాలి. వడ్డీ వ్యాపారస్తుల కబంధహస్తాల నుంచి విముక్తి కలిగించడానికి ప్రభుత్వపరంగా సంస్థాగతమైన పరపతి సహాయాన్ని రైతులకు అందిస్తున్నారు. రైతులకు ఎంత మేరకు రుణాలివ్వాలి అనే విషయంలో స్వల్పకాల రుణాలు(కాల పరిమితి ఏడాది నుంచి ఏడాదిన్నర వరకు ఉండేవి), మధ్యకాలిక రుణాలు (కాల పరిమితి 2 నుంచి 5 ఏళ్లలోపు చెల్లించవలసినవి), దీర్ఘకాలిక రుణాలు (కాల పరిమితి 15 నుంచి 20 ఏళ్లలోపు చెల్లించవలసినవి) అనే 3 రకాలైన పరపతి సౌకర్యాలు ప్రభుత్వ బ్యాంకులు, సహకార వ్యవస్థల ద్వారా సమకూర్చుతున్నారు.

మన రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 5819 బ్యాంకు శాఖలలో గ్రామీణ బ్రాంచీలు 2829 వరకు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7 శాతం వడ్డీకే పంట రుణాలను రైతాంగానికి అందిస్తుంది.

మూడు అంచెల సహకార వ్యవస్థ ద్వారా స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మధ్యకాలిక రుణాలు ఇవ్వ డానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు, రాష్ట్ర స్థాయిలో స్టేట్ కోపరేటివ్ బ్యాంకు ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆప్కాబ్ ఆధ్వర్యంలో 22 జిల్లా సహకార బ్యాంకులు 2940, ప్రాథమిక సహకార సంఘాలు ద్వారా స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను రైతాంగానికి అందిస్తున్నారు. 2007-08 నాటికి రూ. 4000 కోట్లను వ్యవసాయరంగానికి అందజేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. 2007-08లో అదనంగా 3 లక్షల మంది వ్యవసాయదారులకు రుణ పరపతి సహాయాన్ని కల్పించాలని నిర్ణయించారు. 40 లక్షలకు పైగా కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేసి రూ. 195 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. ఏకగ వాక్ష పరపతి పంపిణీ విధానం ద్వారా వ్యవసాయదారులకు పరపతులు ఒకే చోట కల్పించడానికి ఏర్పాటు చేశారు. ఈ సింగిల్ విండో విధానాన్ని స్టేట్ కోపరేటివ్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ అని వ్యవహరిస్తున్నారు.

పై పట్టికను గమనిస్తే మొత్తం వ్యవసాయ పరపతుల్లో వాణిజ్య బ్యాంకుల వాటా 63.60 శాతం, రీజినల్ రూరల్ బ్యాంకుల వాటా 16.8 శాతం, సహకార సంఘాల వాటా సగటున 19.7 శాతంగా ఉన్నాయి. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యులకు 41.02 లక్షల కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేశారు. చిన్న నీటిపారుదలకు, సాంకేతిక బిందుసేద్యాలకు, డైరీ ఉత్పత్తులకు రైతులు పరపతులు పొందుతున్నారు. ప్రొఫెసర్ వైద్యనాథన్ సిఫార్సుల మేరకు ప్రైమరీ అగ్రికల్చరల్ కమిటీల సంఖ్యను 4465 నుంచి 2940కు కుదించారు.

జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నాబార్డ్) 1982లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి రుణాలిచ్చే అన్ని రకాల సంస్థలకు రీఫైనాన్స్ సౌకర్యాన్ని సహకార బ్యాంకులు, ఆర్ఆర్‌బీలకు అందిస్తుంది. అదేవిధంగా రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) రాష్ట్ర సహకార బ్యాంకులకు బ్యాంకురేటు కన్నా రెండు శాతం తక్కువగా రుణాలనిస్తుంది. స్టేట్ బ్యాంక్ 5000 పైగా గ్రామాలను దత్తత తీసుకొని గ్రామదత్తత పథకం పేరుతో గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయదార్లకు రుణ సహాయాన్ని అందిస్తుంది. ఆంధ్రా బ్యాంకు దేశంలోనే మొట్టమొదటిసారిగా పంట రుణాలను వ్యవసాయదారులకు ఏటీఎం కార్డుల ద్వారా అందుకునే అవకాశం కలిగించింది. ఈ బ్యాంకు మరొక వినూత్న ప్రయోగం 'పట్టాభి అగ్రికార్డు'. దీని ద్వారా వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం వ్యవసాయ భూమి ఆధారంగా పంటలకు రుణ సౌకర్యం కలిగిస్తున్నారు. అసోసియేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అంచనాల ప్రకారం మన రాష్ట్రం ఆర్థిక గణాంక విభాగం అంచనాల ప్రకారం ఏటా వ్యవసాయరంగానికి ఇచ్చే రుణాలు రూ. 80 వేల కోట్లకు పైగా ఉంటున్నట్లు తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 1998-2006ల మధ్య వ్యవసాయ రంగానికి బ్యాంకులు అందజేసిన రుణాలు 200 శాతానికి పైగా పెరిగాయని అంచనా.

**2007-08లో ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పరపతులు అందిస్తున్న సంస్థలు (కోట్ల రూపాయల్లో)**

| పరపతి అందించే సంస్థలు | క్రాప్ లోన్స్ | అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ | మొత్తం |
|---|---|---|---|
| కో-ఆపరేటివ్ సొసైటీలు | 3405 | 1054 | 4459 |
| ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు | 2901 | 896 | 3797 |
| వాణిజ్య బ్యాంకులు | 10994 | 3400 | 14394 |
| **మొత్తం** | **17300** | **5350** | **22650** |

### ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ పరపతి కోసం సహకార రంగంలో ఏర్పాటు చేసిన బ్యాంకు?
   - ఎ) ఏపీ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు
   - బి) రాష్ట్ర మార్ట్‌గేజ్ బ్యాంకు
   - సి) నాబార్డ్
   - డి) రాష్ట్ర అగ్రికల్చర్ బ్యాంకు
2. గ్రామ స్థాయిలో ఉండే సహకార బ్యాంకులను ఏమని అంటారు?
   - ఎ) ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీలు (PACs)
   - బి) రీజినల్ రూరల్ బ్యాంకులు
   - సి) ప్రైమరీ రూరల్ బ్యాంకులు
   - డి) ఏదీ కాదు

3. ప్రభుత్వమే రైతులకు నేరుగా వ్యవసాయ పర పతి సౌకర్యాలను కల్పించడంలో ముఖ్యోద్దేశం?

ఎ) వ్యవసాయరంగాన్ని ప్రాధాన్యతా రంగం గా గుర్తించడం వల్ల

బి) వడ్డీ వ్యాపారస్తుల నుంచి రైతులకు విముక్తి సాధించడం

సి) ఎ, బి　　　డి) ఏదీకాదు

4. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గ్రామీణ బ్యాంకు బ్రాంచీలు?

ఎ) 5819　　బి) 2829　　సి) 2500　　డి) 1900

5. మూడంచెల సహకార పరపతి వ్యవస్థలో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బ్యాంకు?

ఎ) జిల్లా కేంద్ర సహకార బ్యాంకు

బి) ప్రైమరీ బ్యాంకు

సి) భూమి తనఖా బ్యాంకు　　డి) ఏదీ కాదు

6. రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన కిసాన్ క్రెడిట్ కార్డుల సంఖ్య?

ఎ) 30 లక్షలు　　బి) 40 లక్షలు పైగా

సి) 50 లక్షలు　　డి) 60 లక్షలు పైగా

7. వ్యవసాయ పరపతులు అందించడంలో వివిధ బ్యాంకులు ర్యాంకుల వారీగా ఈ విధంగా ఉన్నాయి?

ఎ) వాణిజ్య బ్యాంకులు, ఆర్ఆర్‌బీలు, సహకార సంఘాలు

బి) ఆర్ఆర్‌బీలు, వాణిజ్య బ్యాంకులు, సహకార సంఘాలు

సి) సహకార సంఘాలు, ఆర్ఆర్‌బీలు, వాణిజ్య బ్యాంకులు

డి) వాణిజ్య బ్యాంకులు, సహకార సంఘాలు, ఆర్ఆర్‌బీలు

8. నాబార్డ్ ప్రత్యేకత?

ఎ) ఇది జాతీయ స్థాయిలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి తోడ్పడే అపెక్స్ బ్యాంకు

బి) వ్యవసాయ పరపతినిచ్చే బ్యాంకులకు రీ ఫైనాన్స్ చేయడం

సి) ఎ, బి　　డి) ఆర్‌బీఐకు రుణాలనిస్తుంది

9. 'పట్టాభి అగ్రికార్డు' ప్రత్యేకం?

ఎ) వ్యవసాయ పంటలకు రుణ సౌకర్యం

బి) రైతులకు వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం

సి) ఇది ఆంధ్రా బ్యాంకు కార్డు

డి) పైవన్నీ

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | A | C | B | A | B | A | C | D |

RAMAKRISHNA

# ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పంటలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభా ఎక్కువ శాతం వ్యవసాయం పైనే ఆధారపడి ఉంది. రాష్ట్రంలో సారవంతమైన భూములు, నీటి వసతులు వివిధ రకాల పంటలకు దోహదపడుతున్నాయి. రాష్ట్ర భూ వైశాల్యంలో 49 శాతం భూమి.. వివిధ పంటల కింద సాగులో ఉంది. రాష్ట్రంలో రెండు రకాల పంటలు పండిస్తున్నారు. అవి: 1) ఖరీఫ్ పంటలు (నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షాల వల్ల పండే పంటలు) 2) రబీ పంటలు (ఈశాన్య రుతుపవనాల వల్ల పండే పంటలు).

రాష్ట్రంలో 2006-07లో కాయ చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఖరీఫ్,రబీ సీజన్లలో 72.74 లక్షల హెక్టార్లలో 162.29 లక్షల టన్నుల ఉత్పత్తులు సాధించాయి. మొత్తం ఆహార ధాన్యాలు, ఆహార పంటలు, ఆహారేతర పంటలు వీటన్నింటినీ కలుపుకుంటే 128.11 లక్షల హెక్టార్లలో 162.29 లక్షల టన్నుల ఉత్పత్తులు 2006-07 నాటికి రాష్ట్రంలో సాధించారు.

## ఆహార పంటలు

**వరి:** రాష్ట్రంలో మొత్తం 39.8 లక్షల హెక్టార్లలో వరి పండిస్తున్నారు. వరిసాగు కింద 30 శాతం భూమి ఉంది. వరి దిగుబడులు, ఉత్పత్తులు, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల కన్నా కోస్తా ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి. వరిపంటలో 75 శాతం పంట ఖరీఫ్ కాలంలో పండుతుంది. విస్తీర్ణపరంగా ప.గోదావరి, తూ.గోదావరి, కృష్ణా జిల్లాలు; ఉత్పత్తి పరంగా చూస్తే ప.గోదావరి, తూ.గోదావరి, కరీంనగర్; అధిక దిగుబడులపరంగా చూస్తే ప.గోదావరి, నెల్లూరు, తూ.గోదావరి మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఆర్థిక, గణాంక శాఖ 2007 వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వరి విస్తీర్ణంలో దేశంలో 2003-04లో అయిదో స్థానం, ఉత్పత్తిలో నాలుగో స్థానం, దిగుబడిలో రెండో స్థానంలో ఉంది. పంజాబ్ మొదటి స్థానంలో ఉంది.

**జొన్న:** అల్ప వర్షపాతం, నీటిపారుదల తక్కు వగా ఉన్న జిల్లాల్లో జొన్న సాగు చేస్తున్నారు. వరి తర్వాత రాష్ట్రంలో పండించే పంటల్లో జొన్నది రెండో స్థానం. దేశంలో జొన్న పండించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ది నాలుగో స్థానం. సాగువిస్తీర్ణం పరంగా మహబూబ్‌నగర్, ఉత్పత్తి పరంగా కర్నూలు, దిగుబడి పరంగా గుంటూరు జిల్లాలు 2006- 07 నాటికి ప్రథమ స్థానాల్లో ఉన్నాయి.

**సజ్జ:** ఇది వర్షాధార పంట. మనరాష్ట్రం సజ్జ పంటలో దేశంలో ఎనిమిదో స్థానంలో ఉంది. సజ్జ ఎక్కువగా విశాఖపట్నం, ప్రకాశం, కర్నూలు, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో పండుతుంది. 2006-07 నాటికి విస్తీర్ణంలో కర్నూలు, ఉత్పత్తిలో ప్రకాశం, దిగుబడిలో నెల్లూరు ప్రథమ స్థానంలో ఉన్నాయి.

**రాగులు:** మనదేశంలో రాగులు పండే విస్తీర్ణంలో మనరాష్ట్రం మూడోస్థానంలో ఉంది. ఈ పంట ఖరీఫ్, రబీ సీజన్లలో కూడా పండుతుంది. జిల్లాల వారీగా విస్తీర్ణం, ఉత్పత్తుల్లో విశాఖపట్నం, దిగుబడుల్లో ప్రకాశం ముందున్నాయి.

**మొక్కజొన్న:** ఇది ఖరీఫ్ పంట. నీటిపారుదల వసతులుంటే ఇది విస్తారంగా పండుతుంది. 2006-07 నాటికి విస్తీర్ణం, ఉత్పత్తుల్లో కరీంనగర్, దిగుబడుల్లో తూ.గోదావరి జిల్లాలు ప్రథమ స్థానంలో ఉన్నాయి.

**చిరుధాన్యాలు:** దేశంలో చిరుధాన్యాల సాగువిస్తీర్ణంలో.. ఆంధ్రప్రదేశ్ వాటా 17 శాతం. ఇక్కడ వరిగలు, గోదాలు పండుతున్నాయి.

**పప్పుధాన్యాలు:** దీనిలో ప్రధానమైనవి కందులు. వీటిని కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగాను, కొన్ని ప్రాంతాల్లో మిశ్రమ పంటగాను పండిస్తారు. ఖరీఫ్ సీజన్ ఆరంభం (జూన్, ఆగస్టు)లో విత్తనాలు నాటితే రబీ సీజన్ చివరి నాటికి పంట చేతికందుతుంది. మనరాష్ట్రంలో 2006-07లో 4.01 లక్షల హెక్టా ర్ల సాగులో 1.61 లక్షల టన్నుల ఉత్పత్తిని, 400 కిలోలు/ హెక్టారుకు దిగుబడిని సాధిస్తున్నాం. ఈ పంట అన్ని జిల్లాల్లోనూ పండుతుంది. ఉత్పత్తి, దిగుబడుల పరంగా రంగారెడ్డి, విస్తీర్ణంలో మహబూబ్‌నగర్ జిల్లాలు 2006-07 నాటికి ప్రథమ స్థానంలో ఉన్నాయి.

పెసలు, మినుములు కోస్తా జిల్లాల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఉలవలు, శనగలు కూడా రాష్ట్రంలో పండిస్తున్నారు.

**నూనెగింజలు:** వేరుశనగ, నువ్వులు, సన్‌ఫ్లవర్, ఆముదాలు మొదలైన నూనెగింజలు రాష్ట్రంలో పండిస్తున్నారు. దేశంలో వేరశనగ విస్తీర్ణంలో 22 శాతంతో మనరాష్ట్రం రెండో స్థానంలో ఉంది. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ ఈ పంట పండుతుంది. సాగువిస్తీర్ణంలో అనంతపురం, ఉత్పత్తి దృష్ట్యా కర్నూలు, దిగుబడిలో ప్రకాశం మొదటి స్థానాల్లో ఉన్నాయి. నువ్వులు పంటలో మనరాష్ట్రం దేశంలో అయిదో స్థానంలో ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో దీనిని పండిస్తారు.

**ఇతర పంటలు:** తక్కువ విస్తీర్ణమే అయినప్పటికీ చెరకు కూడా మన రాష్ట్రంలో సాగు చేస్తున్నారు. కోస్తా ప్రాంతంలో విశాఖపట్టణం, రాయలసీమలో చిత్తూరు, తెలంగాణలో మెదక్ జిల్లాల్లో ఎక్కువగా చెరకు సాగు జరుగుతుంది. రాష్ట్రంలో పత్తిని రెండు ప్రధాన సీజన్లు (ఖరీఫ్, రబీ)లో పండిస్తున్నారు. దేశం మొత్తం పత్తి సాగులో 7.2 శాతం, ఉత్పత్తిలో 9.8 శాతం రాష్ట్రంలో జరుగుతుంది. పొగాకు పండే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 47 శాతానికి పైగా ఉత్పత్తులతో దేశంలో ప్రథమ స్థానంలో ఉంది. మనదేశంలో లభించే వర్జీనియా పొగాకులో 95 శాతం మన రాష్ట్రంలోనే పండుతుంది. దేశంలో మిరపకాయలు లేదా మిర్చి కింద సాగయ్యే భూమిలో 25 శాతం మనరాష్ట్రంలోనే

ఉంది. ఇవేకాకుండా పసుపు, రకరకాల పండ్లు, ఉల్లిగడ్డలు రాష్ట్రంలో పండిస్తున్నారు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. రాష్ట్రంలో సీజన్ల వారీగా ప్రధాన పంటలు?
   ఎ) ఖరీఫ్ పంటలు  బి) రబీ పంటలు
   సి) మెట్ట పంటలు  డి) ఎ, బి
2. రాష్ట్రంలో ఆహార పంటల్లో ఎక్కువ శాతం ఏ పంట నుంచి వస్తుంది?
   ఎ) వరి  బి) గోధుమ
   సి) జొన్నలు  డి) సజ్జలు
3. వరి పంట విస్తీర్ణంలో రాష్ట్రానిది దేశంలో ఎన్నో స్థానం?
   ఎ) 7  బి) 5  సి) 8  డి) 1
4. వరిపంట ఎక్కువగా ఈ సీజన్లలో ఉంటుంది?
   ఎ) 75 శాతం ఖరీఫ్‌లో  బి) ఖరీఫ్, రబీలు కలిపి 75 శాతం
   సి) రబీ సీజన్‌లో 60 శాతం  డి) ఏదీ కాదు
5. రాష్ట్రంలో వరి విస్తీర్ణం (2006-07 సంవత్సర అంతానికి) లక్షల హెక్టార్లలో?
   ఎ) 50  బి) 39.78  సి) 26.4  డి) 14
6. అత్యధిక వరి ఉత్పత్తులు సాధించిన జిల్లా?
   ఎ) తూ.గోదావరి  బి) ప.గోదావరి
   సి) గుంటూరు  డి) కర్నూలు
7. రాయలసీమ, తెలంగాణలలో అత్యధిక వరి ఉత్పత్తులు సాధించిన జిల్లాలు
   ఎ) కర్నూలు, కరీంనగర్  బి) అనంతపురం, నల్గొండ
   సి) కడప, నిజామాబాద్  డి) చిత్తూరు, ఖమ్మం
8. సాగులో ఉన్న రాష్ట్ర భూమి విస్తీర్ణంలో జొన్నలు పండిస్తున్న భూమి శాతం?
   ఎ) 18%  బి) 29%  సి) 22%  డి) 20%

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|---|
| | D | A | B | A | B | B | A | A |

# వ్యవసాయ రంగం - ముఖ్యాంశాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికవృద్ధికి వ్యవసాయమే జీవనరేఖ. వ్యవసాయ రంగ అభివృద్ధి కుంటుపడితే మొత్తంగా ఇతర రంగాల్లో దీని ప్రభావం ఉంటుంది. శ్రామిక శక్తికి, అధిక జనాభాకు జీవనోపాధి, ఆహార భద్రత కల్పించడానికి వ్యవసాయ రంగ అభివృద్ధి అవసరం. పంట మార్పిడి (crop diversification)ల ద్వారా వ్యవసాయాదాయాలను పెంపొందించి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, 11వ పంచవర్ష ప్రణాళికలో 4 శాతం వృద్ధిరేటును సాధించడం, ఈ రంగంలోని మిగులు కార్మికులకు వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ వ్యూహంగా ఉంది.

## నికర వ్యవసాయ విస్తీర్ణం

రాష్ట్ర భౌగోళిక వైశాల్యం 275.04 లక్షల హెక్టార్లు ఉండగా, దీనిలో 39.8 శాతం అంటే నికరంగా 109.6 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు వేస్తున్నారు. (ఏపీ ఎకనామిక్ సర్వే 2008-09). వ్యవసాయ పంటలు విస్తీర్ణం 2008-09నాటికి 109.60 లక్షల హెక్టార్లకు పెరిగింది.

## వర్షపాతం

2008-09లో వర్షపాతం సంతృప్తికరంగా ఉంది. ఖరీఫ్ సీజన్‌లో నైరుతి రుతుపవనాల ద్వారా 3 శాతం సాధారణ స్థాయి కంటే అధికంగా, రబీ సీజన్‌లో ఈశాన్య రుతుపవనాల ద్వారా వచ్చే వర్షపాతంలో 9.9 శాతం తక్కువగా వర్షపాతం నమోదైంది.

## ఆహారధాన్యాల ఉత్పత్తులు-భూమి విస్తీర్ణం

2007-08లో మొత్తం వ్యవసాయం కింద ఉన్న స్థూల భూమి విస్తీర్ణం 135.67 లక్షల హెక్టార్లు కాగా, 2008-09లో 137.95 లక్షల హెక్టార్లకు పెరిగింది.

- 2007-08లో నికర పంట భూమి (Net Sown Area) 108.43 లక్షల హెక్టార్ల నుంచి 2008-09లో 109.60 లక్షల హెక్టార్లకు అంటే 1.08 శాతం పెరిగింది.
- ఆహారధాన్యాల పంట భూమి విస్తీర్ణం కింద 2007-08లో 73.87 లక్షల హెక్టార్లు ఉండగా, 2008-09 నాటికి 74.30 లక్షల హెక్టార్లకు అంటే 0.58 శాతం పెరిగింది.
- **ఉత్పత్తులు:** రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రప్రథమంగా 2008-09లో 204.04 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి నమోదైంది. 2007-08లో వీటి విలువ 198.2 లక్షల టన్నులు.
- వరిపంట కింద 2007-08లో 133.24 లక్షల టన్నులు, 2008-09లో 142.07 లక్షల టన్నులకు (6.6 శాతం) పెరిగింది. సకాలంలో వర్షాలు, అనుకూల వాతావరణ పరిస్థితులు ఆహారధాన్యాల అధిక ఉత్పత్తి సాధించడానికి దోహదం చేశాయి.

## నూనె గింజల ఉత్పత్తుల్లో తిరోగమనం

2007-08లో 37.66 లక్షల టన్నుల నూనె గింజల ఉత్పత్తులు సాధిస్తే, 2008-09లో వీటి ఉత్పత్తులు యాభై శాతానికి పైగా 16.34 లక్షల టన్నులకు పడిపోయింది.

**క్రాపింగ్ ఇంటెన్సిటీ:** వ్యవసాయ రంగంలోని సమర్థత (Efficiency of Agriculture) రాష్ట్రంలోని మొత్తం స్థూల పంట విస్తీర్ణం (Cross cropped Area)లో నికరపంట విస్తీర్ణం (Net cropped Area) నిష్పత్తి ఆధారంగా తెలుస్తుంది.

## సీజన్ల వారీగా వివిధ పంటలు

**ఖరీఫ్, రబీ ఆహార పంటలు:** వీటిలో ప్రధానమైనవి: వరి, జావర్, బాజ్రా (సజ్జలు), మొక్కజొన్నలు, రాగి, పల్సెస్, మిల్లెట్స్ (జొన్న రకాలు), గోధుమలు. నూనె గింజల ఉత్పత్తుల్లో వేరుశెనగ, ఆముదం, నువ్వులు ప్రధానమైనవి.

ఖరీఫ్, రబీ మొత్తం ఆహారధాన్యాల పంట భూమి విస్తీర్ణంలో 2008-09 నాటికి రాష్ట్రంలో 59.8 శాతం వరిసాగైంది. నూనెగింజలను 68.2 శాతంతో అత్యధిక విస్తీర్ణంలో సాగు చేశారు. నూనెగింజల సాగు విస్తీర్ణం 2004- 05లో 29.22 లక్షల హెక్టార్లలో ఉంటే 2006-07 నాటికి 22.52 లక్షల హెక్టార్లకు తగ్గింది. ప్రభుత్వ ప్రత్యేక కృషి వల్ల ఈ సాగు విస్తీర్ణం తిరిగి 2008-09లో 25.85 లక్షల హెక్టార్లకు పెరిగింది.

## ఎంపిక చేసిన పంటల్లో హెక్టారుకు ఉత్పాదకత

2008-09లో వరి 3247, జావర్ 1509, బాజ్రా 983, మొక్కజొన్న (మెయిజ్) 4913, వేరుశెనగ 1934 కేజీలు హెక్టారుకు ఉత్పాదకత కలిగి ఉన్నాయి. ఖరీఫ్ సీజన్లో కంటే రబీ సీజన్లో ఎక్కువగా పంట దిగుబడి లేదా ఉత్పాదకత కలిగి ఉన్న పంటలు: వరి, జావర్, వేరు శెనగ మొదలైనవి.

## రైతు చైతన్య యాత్రలు, రైతు సదస్సులు

కొత్త వ్యవసాయ విధానాలు, పద్ధతుల గురించి రైతుల్లో అవగాహన పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 13-05-08 నుంచి 3-6-08 వరకు రైతు చైతన్య సదస్సులు నిర్వహించింది. 55 వేలగ్రామాల్లో 50 లక్షల మంది రైతులు ఈ సదస్సులో శిక్షణ పొందారు.

## ఆదర్శ రైతుల ఎంపిక

గ్రామాల వారీగా ఆదర్శ రైతులను ఎంపిక చేసి వ్యవసాయ పరిశోధన-విస్తరణా కార్యక్రమాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూరించడానికి వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి సిబ్బందిలో ఆదర్శ రైతులను మమేకం చేసి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పొలంబడి, సీడ్ విలేజ్ ప్రోగ్రాం, పంటల బీమా, రాష్ట్రీయ కృషి వికాస యోజన, పశు క్రాంతి,

జీవక్రాంతి, సెరికల్చర్, హార్టికల్చర్, మార్కెటింగ్, రుణ సదుపాయాల విషయాల్లో ఆదర్శ రైతులు తగిన శిక్షణ పొంది కృషి చేస్తున్నారు.

రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణా కార్యక్రమాలు నిర్వహించడానికి 49,068 ఆదర్శ రైతులను రెండు దశల్లో ఎంపికచేశారు. ప్రతీ 200 నుంచి 250 వ్యవసాయ కమతాలకు ఒక ఆదర్శ రైతును నియమించారు. వ్యవసాయ పనిముట్లు, టెక్నాలజీ, సబ్సిడీ విషయాల్లో ఆదర్శ రైతులు ఇతర రైతులకు అవగాహన కల్పిస్తారు.

## మాదిరి ప్రశ్నలు

1. **రాష్ట్రంలో సాధారణ వర్షపాతం (ఖరీఫ్)తో పోలిస్తే, 2008-09లో ఏ ప్రాంతంలో అతి తక్కువ వర్షపాతం నమోదైంది?**
   ఎ) తెలంగాణా బి) రాయలసీమ
   సి) కోస్తా డి) దక్షిణ కోస్తా
2. **2008-09 నాటికి రాష్ట్ర భౌగోళిక వైశాల్యంలో నికరంగా ఎన్ని లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు పండిస్తున్నారు?**
   ఎ) 108.43 బి) 109.60
   సి) 120 డి) ఏదీ కాదు
3. **11వ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్ర వ్యవసాయాభివృద్ధి లక్ష్య రేటు శాతం?**
   ఎ) 6 బి) 3 సి) 2 డి) 4
4. **2008లో ముగిసిన ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదైన జిల్లా?**
   ఎ) ఖమ్మం బి) పశ్చిమగోదావరి
   సి) కృష్ణ డి) హైదరాబాద్
5. **ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయ రంగానికి సంబంధించి కింది వాటిలో సరైంది.**
   ఎ) 74.3 లక్షల హెక్టార్లలో 204 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి సాధించాం
   బి) వ్యవసాయ భూమి విస్తీర్ణం తగ్గినప్పటికీ ఆహారధాన్యాల ఉత్పత్తిలో అభివృద్ధి సాధించాం
   సి)ఎ, బి
   డి) ఏదీ కాదు
6. **ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు అత్యధికంగా ఎన్ని లక్షల టన్నుల వరి ఉత్పత్తిని సాధించాం?**
   ఎ) 133.24 బి) 142.07
   సి) 150 డి) 110
7. **2007-08లో ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన ఆహారధాన్యాల ఉత్పత్తి సుమారు ఎన్ని లక్షల టన్నులు?**
   ఎ) 198 బి) 200
   సి) 150 డి) ఏదీ కాదు
8. **ఆంధ్రప్రదేశ్‌లో 2008-09లో వ్యవసాయ పంటలకు సంబంధించి సరైంది?**
   ఎ) ఆయిల్ సీడ్స్ ఉత్పత్తులు 2008-09లో తరుగుదల
   బి) మొత్తం మీద సకాలంలో వర్షాలు, అనుకూల వాతావరణ పరిస్థితులు
   సి) ఇరిగేషన్ కింద రాష్ట్రంలో నికర వ్యవసాయ భూమి (Net Irrigated Area) పెరిగింది
   డి) పైవన్నీ
9. **రాష్ట్రంలో మొత్తం నూనెగింజల ఉత్పత్తుల్లో అధిక శాతం విస్తీర్ణం కలిగిన పంట?**
   ఎ) వేరుశెనగ బి) నువ్వులు
   సి) ఆముదం డి) సన్‌ఫ్లవర్
10. **మొత్తం నూనెగింజలను పండించే భూమిలో రాష్ట్రంలో వేరుశెనగ పంట కింద భూమి శాతం?**
    ఎ) 68 బి) 70 సి) 50 డి) 40
11. **నూనె గింజల పంట విస్తీర్ణం 2007-08 నాటికి ఎన్ని లక్షల హెక్టార్లు?**
    ఎ) 26.76 బి) 25.87 సి) 29.18 డి) 25.51
12. **రాష్ట్రంలో హెక్టారుకు వ్యవసాయ ఉత్పాదకతలో సరైంది?**
    ఎ) వరిపంట ఉత్పాదకత ఖరీఫ్‌లో ఎక్కువ
    బి) రబీలో వరిపంట ఉత్పాదకత ఎక్కువ
    సి) వేరుశెనగ ఉత్పాదకత రబీలో అధికం
    డి) బి, సి
13. **రాష్ట్రంలో ఆదర్శ రైతుల వ్యవస్థ ఉద్దేశం?**
    ఎ) వ్యవసాయ పరిశోధన-విస్తరణా అంశాల మధ్య ఖాళీని పూరించడం
    బి) రెండు దశల్లో 50,000 మందికి శిక్షణ ఇవ్వడం
    సి) రుణాలు జారీ చేయడం
    డి) ఎ, బి
14. **2008 నాటికి రాష్ట్రంలో ఆదర్శ రైతుల సంఖ్య సుమారు?**
    ఎ) 49,000 బి) 40,000
    సి) 70,000 డి) 10,000

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | బి | 3 | డి | 4 | ఎ | 5 | సి |
| 6 | బి | 7 | ఎ | 8 | డి | 9 | ఎ | 10 | ఎ |
| 11 | ఎ | 12 | డి | 13 | డి | 14 | ఎ | | |

**పట్టిక 1 - ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాల వారీగా సీజన్ లలో వర్షపాతం నమోదు (2008-09లో) (మిల్లీమీటర్లలో)**

| వర్షపాతం | ఖరీఫ్ సీజన్ | | | | రబీ సీజన్ | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | కోస్తా ఆంధ్ర | రాయల సీమ | తెలం గాణా | ఎ.పి. | కోస్తా ఆంధ్ర | రాయల సీమ | తెలం గాణా | ఎ.పి. |
| సాధారణ వర్షపాతం | 620 | 407 | 715 | 624 | 324 | 238 | 129 | 224 |
| 2008-09లో నమోదైన వర్షపాతం | 667 | 369 | 755 | 641 | 228 | 270 | 39 | 159 |

**మూలం:** ఏపీ ఎకనామిక్ సర్వే - 2008-09.
రాష్ట్రంలో 2008-09లో సాధారణ స్థాయి కంటే తక్కువ శాతం ఖరీఫ్ సీజన్‌లో నమోదు కాగా, రబీ సీజన్‌లో తెలంగాణాలో నమోదైంది.

**పట్టిక 2 - 2008-09లో ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలు-విస్తీర్ణం (శాతాల్లో)**

| పంట పేరు | వరి | జొవర్ | బాజ్రా | మెయిజ్ | రాగులు | ఇతర జొన్న పంటలు (గోధుమలతో సహా) | పప్పు ధాన్యాలు | వేరు శనగ | ఆముదం | నువ్వులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మొత్తం పంట భూమిలో విస్తీర్ణత శాతం | 58.9 | 3.8 | 0.8 | 11.4 | 0.7 | 0.6 | 23.8 | 68.2 | 6.14 | 3.05 |

మూలం: ఎ.పి. ఎకనామిక్ సర్వే (2008-09).

## ఆంధ్రప్రదేశ్‌లో పంటల విధానం

### వరి పంట:

పంట విస్తీర్ణం రీత్యా దేశంలో ఆంధ్రప్రదేశ్‌ది ఐదో స్థానం. ఉత్పత్తిలో ద్వితీయ స్థానం. రాష్ట్రంలో పండించే పంటల్లో వరిదే ప్రథమస్థానం. మొత్తం సాగు భూమిలో 30 శాతం వరి పంటకే వినియోగిస్తున్నారు.

**1. ఆంధ్రప్రదేశ్‌లో వరికి సంబంధించి సరైంది?**

ఎ) రైతులు ఖరీఫ్‌లోనే అధికంగా పండిస్తున్నారు

బి) రబీలో ఉత్పాదకత (per hectare yielding) ఎక్కువ

సి) మిగతా పంటల కంటే ఇటీవల విస్తీర్ణం తగ్గుతోంది

డి) ఎ, బి

**2. వరి పంట విస్తీర్ణం, ఉత్పత్తుల్లో మొదటి రెండు స్థానాల్లో ఉన్న జిల్లాలు?**

ఎ) పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి

బి) కృష్ణా, కరీంనగర్

సి) కడప, కర్నూలు

డి) గుంటూరు, కృష్ణా

**3. వరి విస్తీర్ణంలో, ఉత్పత్తుల్లో అత్యల్పంగా ఉన్న జిల్లాలు?**

ఎ) రంగారెడ్డి, అనంతపురం

బి) కడప, చిత్తూరు

సి) రంగారెడ్డి, కర్నూలు        డి) అనంతపురం, కడప

**4. రాయలసీమలో విస్తీర్ణం, ఉత్పత్తుల్లో మొదటి స్థానంలో ఉన్న జిల్లాలు?**

ఎ) చిత్తూరు, కడప        బి) కడప, చిత్తూరు

సి) కర్నూలు        డి) కర్నూలు, కడప

**5. తెలంగాణాలో విస్తీర్ణం, ఉత్పత్తుల్లో మొదటి, రెండు స్థానాల్లో జిల్లాలు?**

ఎ) కరీంనగర్        బి) నల్గొండ, కరీంనగర్

సి) వరంగల్, నిజామాబాద్

డి) కరీంనగర్, వరంగల్

**6. వరి దిగుబడి అత్యధికంగా ఉండే జిల్లా?**

ఎ) పశ్చిమగోదావరి        బి) నెల్లూరు

సి) తూర్పుగోదావరి        డి) నల్గొండ

**7. రాష్ట్రంలో వరి దిగుబడి తక్కువగా ఉన్న జిల్లా?**

ఎ) విశాఖ        బి) విజయనగరం

సి) ఆదిలాబాద్        డి) మెదక్

**8. వరి ఉత్పత్తి, దిగుబడిలో దేశంలో పంజాబ్ తర్వాత ఆంధ్రప్రదేశ్ స్థానం?**

ఎ) 2        బి) 3        సి) 1        డి) 4

### జొన్నలు:

భారతదేశంలో మొత్తం జొన్న విస్తీర్ణంలో 16.5 శాతం ఆంధ్రప్రదేశ్ ఆక్రమిస్తోంది. ఉత్పత్తి రీత్యా 4వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో వరి తర్వాత జొన్న ముఖ్యమైన పంట. ఈ పంటను ఖరీఫ్, రబీ రెండు కాలాల్లో పండిస్తున్నారు. ప్రకాశం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, ఆదిలాబాద్, కర్నూలు జిల్లాల్లో ఎక్కువగా పండుతోంది.

**9. భారతదేశం మొత్తం పంట విస్తీర్ణంలో, దిగుబడిలో ఆంధ్రప్రదేశ్ స్థానం?**

ఎ) 2, 3        బి) 5, 2        సి) 4, 2        డి) 2, 3

**10. జొన్న పంటలో దేశంలో ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణతా శాతం?**

ఎ) 10        బి) 12సి) 16    డి) 20

**11. రాష్ట్రంలో పండించే పంటల్లో వరి తర్వాత 2వ స్థానం దేనిది?**

ఎ) గోధుమ        బి) చెరకు

సి) జొన్న        డి) నూనె గింజలు

**12. జొన్న పంటలు ఆంధ్రప్రదేశ్ స్థానం?**

ఎ) 2        బి) 4        సి) 6        డి) 3

**13. రాష్ట్ర సాగు భూమిలో జొన్న పంట విస్తీర్ణతా శాతం?**

ఎ) 16–8        బి) 20        సి) 25    డి) 10–15

**14. ఏ జిల్లాలో జొన్న సాగు విస్తీర్ణం ఎక్కువ?**

ఎ) మహబూబ్‌నగర్        బి) ఆదిలాబాద్

సి) కర్నూలు        డి) మెదక్

**15. రాష్ట్రంలో జొన్నలు ఎక్కువగా పండే జిల్లా?**

ఎ) కర్నూలు        బి) ఆదిలాబాద్

సి) మహబూబ్‌నగర్        డి) రంగారెడ్డి

**16. జొన్నల ఉత్పత్తులు–విస్తీర్ణం దిగుబడుల పరంగా దేశంలో రాష్ట్రం స్థానం?**

ఎ) 2        బి) 1        సి) 3        డి) 2

### సజ్జలు:

జొన్న తర్వాత ముఖ్యమైన పంట సజ్జలు. ఇది వర్షాధార పంట. ఎక్కువ భాగం ఖరీఫ్ కాలంలో పండు తుంది.

**17. సజ్జల పంటలో విస్తీర్ణంలో, ఉత్పత్తుల్లో, దిగుబడుల్లో రాష్ట్రంలో ప్రథమస్థానాల్లో ఉన్న జిల్లాలు వరుసగా?**

ఎ) కర్నూలు, ప్రకాశం, నెల్లూరు

బి) నిజామాబాద్, కర్నూలు, కడప

సి) మహబూబ్‌నగర్, విశాఖపట్నం, ప్రకాశం

డి) బి, సి

### రాగులు:

రాగులు ప్రధానంగా విశాఖపట్నం, విజయనగరం, చిత్తూరు, మహ

బూబ్‌నగర్ జిల్లాల్లో పండుతాయి. 2008-09లో 50 వేల హెక్టార్లలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి పండించారు.

**18.రాగుల పంటలో దేశంలో ఆంధ్రప్రదేశ్‌స్థానం?**

ఎ) మూడో బి) రెండో

సి) ఒకటో డి) ఏదీ కాదు

## మొక్కజొన్నలు:

విస్తీర్ణంలో, ఉత్పత్తిలో మన రాష్ట్రం 6వ స్థానంలో ఉంది. మొక్కజొన్న లు మన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పండుతాయి. ముఖ్యంగా ఇది ఖరీఫ్ పంట. రబీలో కూడా నీటి వసతి ఉన్న చోట్ల పండుతుంది.

**19.ఇటీవల కాలంలో మొక్కజొన్నల పంట విస్తీర్ణం, ఉత్పత్తుల్లో మొదటి స్థానాల్లో ఉన్న జిల్లా?**

ఎ) కరీంనగర్ బి) మహబూబ్‌నగర్, గుంటూరు

సి) మెదక్, వరంగల్ డి) ఏదీ కాదు

**20.మొక్కజొన్నల దిగుబడుల్లో ప్రథమ స్థానంలో ఉన్న జిల్లా?**

ఎ) తూర్పుగోదావరి బి) గుంటూరు

సి) కృష్ణా డి) పశ్చిమగోదావరి

# పప్పుధాన్యాలు

## కందులు:

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఈ పంట పండుతుంది. మిశ్రమ పంటగా కూడా కొన్ని జిల్లాల్లో వేస్తారు. రాష్ట్రంలో ఎక్కువగా తెలంగాణా జిల్లాల్లో (ఆదిలా బాద్, నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి) పప్పుధాన్యాలను పండిస్తున్నారు.

**21.కంది పంట విస్తీర్ణంలో ప్రథమ స్థానంలో ఉన్న జిల్లా?**

ఎ) మహబూబ్‌నగర్ బి) రంగారెడ్డి

సి) ఆదిలాబాద్ డి) గుంటూరు

**22.కంది పంటలో ఉత్పత్తి, దిగుబడులపరంగా ప్రథమ స్థానంలో ఉన్న జిల్లా?**

ఎ) రంగారెడ్డి బి) గుంటూరు

సి) ఆదిలాబాద్ డి) కృష్ణా

## పెసలు:

ఇది రెండు కాలాల్లో (రబీ, ఖరీఫ్) పండే పంట. ఆంధ్ర ప్రాంతంలో కృష్ణా, గుంటూరు, తెలంగాణాలో రంగారెడ్డి, మెదక్, నల్గొండ, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్‌తోపాటు, రాయలసీమలోని కర్నూలు జిల్లాలో పండుతాయి.

**23.పెసలు పంట విస్తీర్ణంలో, దిగుబడుల్లో ప్రథమ స్థానాల్లో ఉన్న జిల్లాలు?**

ఎ) తూర్పుగోదావరి, వరంగల్ బి) మెదక్, ఖమ్మం

సి) నల్గొండ, మహబూబ్‌నగర్ డి) గుంటూరు, కృష్ణా

## మినుములు:

ఎక్కువగా మిశ్రమ పంటగా వేస్తారు. కోస్తాంధ్రాలో ఎక్కువగా పండుతుంది. శ్రీకాకుళం, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పండుతుంది.

**24.రాష్ట్రంలో మినుముల పంట అత్యధిక సాగు, ఉత్పత్తి అవుతున్న జిల్లాలు?**

ఎ) ఆదిలాబాద్, కృష్ణా బి) కృష్ణా, గుంటూరు

సి) విశాఖ, గుంటూరు డి) ఏదీ కాదు

## శనగలు:

ఇది ముఖ్యంగా రబీ పంట. ఎక్కువగా కర్నూలు, గుంటూరు, రంగారెడ్డి, నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పండుతుంది.

**25.రాష్ట్రంలో శనగ పంటలో అత్యధిక సాగు, ఉత్పత్తి జిల్లాలు?**

ఎ) కర్నూలు, ప్రకాశం బి) ప్రకాశం, కడప

సి) అనంతపూర్, కడప డి) ఏదీ కాదు

# వాణిజ్య పంటలు

## వేరుశనగ:

మొత్తం నూనెగింజల ఉత్పత్తిలో 80 శాతం వేరుశెన గే ఉంది. దేశంలో గుజరాత్ తర్వాత ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం. ఇది వర్షాధార (ఖరీఫ్) పంట. రబీలో మాత్రం నీటిపారుదల వసతులు ఉన్న భూముల్లో వరి తర్వాత రెండో పంటగా పండుతుంది. తెలంగాణా జిల్లాలైన కరీంనగర్, మహబూబ్‌నగర్, రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 70 శాతానికి పైగా భూముల్లో ఈ పంటను వేస్తున్నారు. 2008-09లో 17.65 లక్షల హెక్టార్లలో 9.6 లక్షల టన్నుల ఉత్పత్తులు సాధించారు. మొత్తం నూనె గింజల ఉత్పత్తుల్లో 50 శాతం పైగా వేరుశనగ పంట నుంచి వచ్చినవే.

**26.వేరుశనగలో ఎక్కువ సాగు, అధిక ఉత్పత్తులు సాధించిన జిల్లాలు?**

ఎ) కర్నూలు, నెల్లూరు బి) అనంతపురం, కర్నూలు

సి) చిత్తూరు, కృష్ణా డి) కర్నూలు, ప్రకాశం

## నువ్వులు:

ఈ పంటలో రాష్ట్రానిది ఐదో స్థానం. నువ్వుల పంట కోస్తాంధ్ర ప్రాంతంలో ఎక్కువగా పండుతుంది. విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విజయనగరం, వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్‌ల్లో కూడా పండుతుంది. 2008-09లో 79 వేల హెక్టార్లలో 19 వేల టన్నుల నువ్వులు పండించారు.

**27.నువ్వులు సాగు విస్తీర్ణంలో, ఉత్పత్తిలో ప్రథమ స్థానాల్లో ఉన్న జిల్లా?**

ఎ) ప్రకాశం బి) విజయనగరం

సి) కర్నూలు డి) కరీంనగర్

### ఆముదాలు:

ఆముదాల పంటలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌దే ప్రథమ స్థానం. పంట విస్తీర్ణంలో 70 శాతం, ఉత్పత్తిలో 52 శాతం. ఇది వర్షాధార పంట. దీన్ని విడిగా, మిశ్రమ పంటగా పండిస్తున్నారు. నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నెల్లూరు జిల్లాల్లో అధికంగా పండుతుంది. 2008-09లో 1.59 లక్షల హెక్టార్లలో 81 వేల టన్నుల ఆముదాల గింజలు ఉత్పత్తి అయ్యాయి.

**28. ఆముదాలు అధికంగా పండుతున్న జిల్లాలు?**

ఎ) నల్గొండ బి) మహబూబ్‌నగర్

సి) రంగారెడ్డి డి) అన్నీ

## ఇతర పంటలు

### పొగాకు:

వ్యాపార పంటల్లో ముఖ్యమైంది. ఉత్పత్తిలో దేశంలో ఆంధ్రప్రదేశ్‌ది ప్రథమస్థానం. వర్జీనియా పొగాకు 95 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే పండుతుంది. మన రాష్ట్రంలో పొగాకు పంటను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి వర్జీనియా, నికోటినియా, నాస్టాక్. ముఖ్యంగా గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, ఖమ్మంలో పండుతుంది. 1947లో కేంద్ర పొగాకు పరిశోధనా కేంద్రాన్ని రాజమండ్రిలో స్థాపించారు.

### మిరప:

ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం. మిరప వర్షాకాల పంట. నీటి వనరుల సహాయంతో అన్ని జిల్లాల్లో పండుతుంది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, వరంగల్, ఖమ్మం, కరీంనగర్‌ల్లో దీన్ని పండిస్తున్నారు.

### పసుపు:

ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, కడప, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్‌ల్లో దీని సాగు ఎక్కువ. ఇది సారవంతమైన భూముల్లో మాత్రమే ఎక్కువగా పండుతుంది.

### ఉల్లి:

గుంటూరు, కర్నూలు, అనంతపురం, కడప, రంగా రెడ్డి జిల్లాల్లో ఎక్కువగా పండుతుంది. మన రాష్ట్రం నుంచి మధ్యాసియా, దూరప్రాచ్య దేశాలకు ఎగుమతి అవుతుంది.

### సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | డి | 2 | ఎ | 3 | ఎ | 4 | సి | 5 | ఎ |
| 6 | ఎ | 7 | ఎ | 8 | ఎ | 9 | బి | 10 | సి |
| 11 | సి | 12 | బి | 13 | ఎ | 14 | ఎ | 15 | ఎ |
| 16 | ఎ | 17 | ఎ | 18 | ఎ | 19 | ఎ | 20 | ఎ |
| 21 | ఎ | 22 | ఎ | 23 | ఎ | 24 | బి | 25 | ఎ |
| 26 | బి | 27 | ఎ | 28 | డి | | | | |

# ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు.. లక్ష్యాలు

స్వాతంత్ర్యానంతరం భూ సంస్కరణలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అనేక చర్యలు తీసుకుంది. తక్కువమంది చేతిలో ఎక్కువ సాగుభూమి కేంద్రీకరణ, కౌలు మోసాల నేపథ్యంలో భూ సంస్కరణల అమలు భూమి లేనివారిలో ఆశలు చిగురింపచేసింది. వ్యవసాయ రంగంలో నెలకొన్న అసమతౌల్యాన్ని తొలగించి భూమి ఉత్పాదకతను పెంచడం, తద్వారా అధిక ఆహారధాన్యాల ఉత్పత్తి సాధించడం లక్ష్యాలుగా భూ సంస్కరణలు కొనసాగాయి. 1893–94 నుంచి 1945–46 మధ్య భారత సగటు తలసరి వ్యవసాయ ఉత్పత్తుల సూచీ 100 నుంచి 80కు పడిపోయింది. బ్రిటిష్ వలసవాదం వల్ల ఆహార ఉత్పత్తులు తగ్గిపోయి వ్యవసాయరంగంలో ధనిక రైతులు, చిన్న రైతులు, భూమి లేని వ్యవసాయ కూలీలుగా ఏర్పడి వర్గ సంఘర్షణకు దారితీసింది. ఈ పరిస్థితులు పశ్చిమబెంగాల్‌లోని నక్సల్‌బరీ ప్రాంతంలో నక్సలైట్ ఉద్యమానికి పునాది వేశాయి. దేశంలో అనేక రైతాంగ ఉద్యమాలకు, భూ పోరాటాలకు భూమి లేని నిరుపేదలు సిద్ధమయ్యారు.

### ఎక్కువ శాతం ప్రాథమిక రంగంపైనే

ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ శాతం జనాభా ప్రాథమిక రంగంపైనే ఆధారపడి ఉంది. బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో ఏర్పాటైన జమిందారీ పద్ధతులు తర్వాత వచ్చిన ఇనాందారులు, దేశ్‌ముఖ్‌లు, భూములను తమ గుప్పిట్లో పెట్టుకొని వ్యవసాయదారులను పీడించేవారు. ఎస్సీ, ఎస్టీల్లో ఇప్పటికీ 80 శాతానికి పైగా భూమి లేని వ్యవసాయ కూలీలుగానే మగ్గుతున్నారు. ఉచిత భూ పంపిణీతో వివిధ సామాజిక వర్గాల్లో పేదరికాన్ని రూపుమాపాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది.

### అభివృద్ధిలో తారతమ్యాలు

1956లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడ్డాక వివిధ ప్రాంతాల మధ్య అభివృద్ధిలో తలెత్తిన తారతమ్యాలు వ్యవసాయ రంగంలో కూడా పొడచూపాయి. తరచూ కరువుకు గురయ్యే దక్షిణ తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలు 40 శాతం సాగు భూమి (sown area) కలిగి ఉన్నాయి. వ్యవసాయక సంబంధాలు, ల్యాండు హోల్డింగ్‌లు (భూకమతాల సైజులు) మొదలైనవి వ్యవసాయ రంగం పనితీరును తెలియజేస్తాయి. అమల్లో అనేక పరిమితులు ఎదురైనప్పటికీ మన వ్యవసాయ రంగంలో భూ సంస్కరణలు నిర్మాణాత్మక మార్పులు సాధించాయనే చెప్పొచ్చు.

### భూ సంస్కరణల్లోని అంశాలు

ప్రభుత్వానికి, రైతుకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు ఏర్పాటు చేసి మధ్య దళారీల తొలగింపు, కౌలు సంస్కరణలు ప్రవేశపెట్టి భూమిపై యాజమాన్య హక్కులు కూడా సంక్రమింపజేసేలా చర్యలు, ఒక వ్యక్తికి/కుటుంబానికి ఎంత భూమి ఉండాలో పరిమితులను నిర్ణయించడం, సహకార వ్యవసాయం, వ్యవసాయ రంగంలో స్త్రీల భాగస్వామ్యం, అధునాతన వ్యవసాయ పద్ధతులు ప్రోత్సహించడం మొదలైనవి. సమాజంలో ఎక్కువ శాతమున్న పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా వారికి సమాజంలో గౌరవప్రదమైన స్థితిని కల్పించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

హరిత విప్లవం వ్యవసాయరంగ అభివృద్ధికి దోహదపడినప్పటికీ, భూమి లేని పేదవారికి పెద్దగా ఉపయోగపడలేదు. హరిత విప్లవం ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఎక్కువ శాతం ధనిక రైతులకే మేలు చేకూర్చడంతో ధనిక, పేద రైతుల మధ్య వ్యత్యాసాలు మరింతగా పెరిగాయి.

### కౌలుదార్లను గుర్తించాలి

అనర్హులు పొందిన డి–ఫారం పట్టాలను రద్దుచేసి కౌలుదార్లను గుర్తించి వారికి రుణ అర్హత కార్డులను జారీచేయాల్సిన అవసరముంది. భూస్వాముల వద్ద ఏళ్ల తరబడి సాగు చేస్తున్నప్పటికీ కౌలుదార్లుగా సరైన ధ్రువీకరణ లభించడం లేదు. దీనికోసం గ్రామసభలు నిర్వహించి, నిజమైన కౌలుదార్లను గుర్తించాల్సి ఉంది. ఉదాహరణకు తెలంగాణ ప్రాంతంలో చాలామంది కౌలుదార్లకు 'రక్షిత కౌలుదార్లు' సర్టిఫికేట్లు లేవు.

### ఫలితాల సాధనలో వైఫల్యం

భూ గరిష్ఠ పరిమితి విధించి భూ సంస్కరణలు ముందుకు తీసుకెళ్లాలని 1961లో మొదటి దఫా తెచ్చిన చట్టం ఫలితాలు సాధించడంలో పూర్తిగా విఫలమైంది. 1973లో జాతీయ స్థాయిలో నిబంధనలకు అనుగుణంగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ (సీలింగ్ ఆన్ అగ్రికల్చర్ హోల్డింగ్) చట్టం, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల మిగులు భూమి ఉందని అంచనా వేసినప్పటికీ, కేవలం 7.9 లక్షల ఎకరాలు మాత్రమే నిర్ధారించి ప్రకటించారు. 6.47 లక్షల ఎకరాలు మాత్రమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోగలిగింది. దీనిలో 5.82 లక్షల ఎకరాలు 4.79 లక్షల మంది లబ్దిదారులకు 2004 నాటికి పంపిణీ చేయగలిగింది. మొత్తం రాష్ట్రంలోని సాగుభూమిలో ఈ విధంగా పంపిణీ చేసింది కేవలం నాలుగు శాతం మాత్రమే.

### పారదర్శక వ్యవస్థ అవసరం

రాష్ట్రంలో భూములకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలిపేం

దుకు పారదర్శకతతో కూడిన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. గిరి జన భూములను అనుభవిస్తున్న గిరిజనేతరులను గుర్తించాలి. ఆ భూములను గిరిజనులకే అప్పగించడంతో పాటు దీనికి సంబంధించిన పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

### ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యాలు

రాష్ట్రంలో వ్యవసాయదారుల కంటే వ్యవసాయ కూలీల సంఖ్య పెరుగుతోంది. వ్యవసాయం అంతంతమాత్రంగా సాగు చేస్తున్న చిన్న, సన్నకారు రైతులు అప్పుల ఊబిలో పడిఉన్న భూములను కూడా అమ్ముకుని భూమి లేని నిరుపేదలుగా మారిపోయే పరిస్థితులున్నాయి. చిన్న రైతులు తమ భూమిని కోల్పోకుండా లేదా తాకట్టు పెట్టే అవసరం రాకుండా ఆదాయ మార్గాలను పెంచాలి. దీనికోసం వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులు ఉపయోగించే సంస్కరణలు తీసుకురావాలి. రైతులకు కావాల్సిన శిక్షణ ఇప్పించి వారిలో వ్యవసాయ శక్తిని కాపాడాలి. భూముల బినామీ బదిలీల వ్యవహారాలను నిశితంగా పరిశీలించి వాటిని నిషేధించాలి.

## మాదిరి ప్రశ్నలు

**1. భూ సంస్కరణలంటే?**
   - ఎ) ఎస్టేట్లు, జమిందారీ వ్యవస్థల రద్దు
   - బి) రైతులకు, ప్రభుత్వానికి మధ్యవర్తులు లేని వ్యవస్థను ఏర్పాటు చేయడం
   - సి) భూమి లేని పేదలకు భూ పంపిణీ
   - డి) పైవన్నీ

**2. 78వ రాజ్యాంగ సవరణ చట్టం ముఖ్యోద్దేశం?**
   - ఎ)మరిన్ని అంశాలను భూ సంస్కరణలకు సంబంధించి 9వ షెడ్యూల్‌లో చేర్చడం
   - బి) బినామీ వ్యవహారాల రద్దు
   - సి) భూ సంస్కరణల్లో భారతదేశాన్ని అగ్ర స్థానంలో ఉంచడం
   - డి) పైవన్నీ

**3. భూ సంస్కరణల్లో కీలకమైన అంశం?**
   - ఎ)నిజమైన సాగుదార్లు (కౌలుదార్లను) గుర్తించి భూ యాజమాన్య హక్కులను కల్పించడం
   - బి) భూదానోద్యమం
   - సి) సహకార రంగ అభివృద్ధి
   - డి) ఏదీ కాదు

**4. ఏ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ గరిష్ట పరిమితుల (వ్యవసాయ కమతాల) చట్టాన్ని సవరించారు?** (గ్రూప్-2, 2008)

ఎ) 1953 బి) 1963 సి) 1973 డి) 1983

**5. హింసాయుత సాయుధ పోరాటం ద్వారా కాకుండా, అహింసా మార్గం ద్వారా దున్నేవాడికే భూమి హక్కునివ్వాలని పిలుపునిచ్చింది?**

ఎ) అల్లూరి సీతారామరాజు బి) పొట్టి శ్రీరాములు
సి) వీరేశలింగం పంతులు డి) వినోబాభావే

**సమాధానాలు:**

1) డి 2) ఎ 3) ఎ 4) సి 5) డి

# భూసంస్కరణల చట్టాలు.. లక్ష్యాలు

ప్రాచీన కాలం నుంచి నేటివరకు భూమి అనే అంశం ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. సంఘంలో ఒక వ్యక్తి స్థాయిని నిర్ణయించేది. 'భూ' అంశం. చరిత్రలో అనేక యుద్ధాలకు, సంఘర్షణలకు, అసమానతలకు భూమి ప్రధాన కారణంగా ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వమే భూసంస్కరణలకు మన దేశంలో అనేక విధాలా ప్రయత్నించినప్పటికీ ఫలితాలు శూన్యం. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కూడా ప్రభుత్వం విధానపరంగా భూసంస్కరణలు ప్రవేశపెట్టినప్పటికీ అనేక రాజకీయ, వర్గ ఒత్తిడుల కారణంగా ఆశించిన జోరు అందుకోలేదు. భూసంస్కరణలు వ్యవసాయ సంబంధాలను ప్రభావితం చేస్తాయి. గ్రామీణ ప్రాంతం పునర్నిర్మాణానికి, వ్యవసాయరంగ అభివృద్ధికి భూసంస్కరణలు తోడ్పడతాయనేది జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా ఉంది. భూమి లేని పేదలకు భూపంపిణీ ద్వారా పేదరిక నిర్మూలన ఒక వ్యూహాత్మక అంశంగా ప్రభుత్వం భావిస్తోంది. ఆచరణలో అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూసంస్కరణల అమలుకు కృషి చేస్తోంది.

### ప్రభుత్వ వివిధ చట్టాలు – వాటి లక్ష్యాలు

**I) ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రాప్రాంతం) ఎస్టేట్ల (రద్దు, రైత్వారీగా మార్పు) చట్టం, 1948:**

దీన్నే మద్రాస్ ఎస్టేట్ల (రద్దు, రైత్వారీగా మార్పు) చట్టం, 1948 అని అంటారు. మధ్య దళారీల తొలగింపులో స్వాతంత్ర్యం తర్వాత వచ్చిన మొట్టమొదటి చట్టం. అన్నిరకాల దళారీలను ఈ చట్టం తొలగించి రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ భూమినంతటినీ రైత్వారీ పద్ధతి కిందకు తీసుకువచ్చింది. 1948లో ఆంధ్రాప్రాంతం మద్రాస్ రాష్ట్రంలో భాగంగా ఉండడంతో ఈ చట్టాన్ని మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది.

### చట్టంలోని ప్రధాన అంశాలు:

1) జమీందారీ ఎస్టేట్లు పూర్తిగా రద్దై వీటిలో ఉన్న భూములు, నదులు, కాలువలతో పాటు, అన్ని రకాలు ఆస్తులు ప్రభుత్వ పరమవుతాయి.
2) ఎస్టేట్లలోని భూములను సాగుచేస్తున్న రైతులకు రైత్వారీపట్టా ఇస్తారు.
3) జమీందార్లకు 12 1/2 రెట్ల నుంచి 25 రెట్ల వరకు గత ఏడాది వచ్చిన ఆదాయం ప్రాతిపదికగా నిర్ణయించి నష్టపరిహారం చెల్లిస్తారు.
4) ఈ చట్టం కింద భూములపై గరిష్ట పరిమితిని విధించలేదు.
5) ఈ చట్టం ప్రకారం రైత్వారీపట్టా పొందిన ప్రతీ వ్యక్తి ప్రభుత్వానికి భూమి పన్ను చెల్లించాలి. జమీందారి రద్దు చట్టం వల్ల జమీందారుకు గల భూమి వికేంద్రీకరణలో అంత మార్పు రాలేదు. ఈ చట్టం భూమి లేని పేదలకు భూమిని పంచడానికి కాకుండా కేవలం మధ్యదళారీ వ్యవస్థను రూపుమా పేందుకే ఉద్దేశించింది.

**II) ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రా ఏరియా) ఇనాంలు (రద్దు, రైత్వారీగా మార్చటం) చట్టం, 1956:**

ప్రభుత్వానికి లేదా ప్రభువుకు సేవలందించినందుకు గుర్తింపుగా బహుమతి (ఇనాం) రూపంలో వ్యక్తులకు ఇచ్చేవారు. ఈ వ్యక్తులనే ఇనాందారులు అంటారు. ఇనాందారులు తమ వద్ద వందల ఎకరాల సంఖ్యలో ఉన్న భూములను రైతులకు ఎటువంటి హక్కులు కల్పించకుండా కౌలుకిచ్చేవారు.

### చట్టం ప్రధాన అంశాలు:

1. ఇనాందార్లు తమ వద్ద ఉన్న భూములపై గల ప్రత్యేక హక్కులు పూర్తిగా రద్దయ్యాయి.
2. ఇనాందార్ల, భూములను కౌలుకు సాగు చేస్తున్న రైతులకు ఆ భూమిపై సర్వహక్కులు దాఖలా అయ్యాయి.
3. ఇనాందారుని వ్యక్తిగత భూమి కౌలుదారుడి స్వాధీనంలో ఉంటే ఆ భూమిలో 2/3 వంతు భూమికి సంబంధించి కౌలుదారుడికి, 1/3వ భాగం భూమి యజమానికి హక్కు ఉంటుంది.
4. ఇనాందారుడు కూడా రైత్వారీ పద్ధతిలో తన వ్యక్తి గత భూమిపై ప్రభుత్వానికి భూమి శిస్తు చెల్లించాలి.
5. 60 రోజుల లోపు కౌలు చెల్లించని సందర్భంలో కౌలుదారులను భూమి నుంచి తొలగించొచ్చు.

**III) ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రా ఏరియా) కౌలుదారీ చట్టం, 1956:**

కౌలుదార్లు పూర్తిగా భూకామందుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి, పంట నష్టం జరిగిన సందర్భాల్లో వెట్టిచాకిరి కూడా చేసి కౌలు చెల్లించేవారు. కౌలుదారుడు, యజమాని మధ్య కౌలు 2:3 నిష్పత్తిలో ఉండేది. ఈ పరిస్థితుల్లో నిరుపేదలైన కౌలుదార్లకు చట్టపరంగా రక్షణ కల్పించాలని ప్రభుత్వం భావించింది.

### చట్టంలోని ముఖ్య అంశాలు:

- ఎంతగరిష్ట వార్షిక కౌలును కౌలుదారుని వద్ద నుంచి పొందవచ్చు అనే అంశంపై పరిమితులు విధించారు. వర్షాధారం, నీటివసతి

ఉంటే 30 శాతం. నీటి పారుదల లేని ప్రాంతాల్లో అయితే గరిష్ఠంగా 25 శాతం వరకు కౌలుదారు నుంచి పొందొచ్చు.

- వ్యవసాయ ఖర్చులను కౌలుదారుడు, మిగతా అన్ని పన్నులను భూయజమాని చెల్లించాలి.
- పండిన పంటను బట్టి లేదా పంటతో నిమిత్తం లేకుండా కొంత నిర్దిష్ట పంటను చెల్లించాలి లాంటి విషయాలపై స్పష్టమైన అవగాహన ఉండాలి.
- కౌలుదార్లకు వంశపారంపర్య కౌలుహక్కులు కూడా సంక్రమిస్తాయి.
- భూకామందు కౌలు భూమిని అమ్మదలచినపుడు, ఆ భూమిని మొదట కొనుగోలు చేసే అవకాశం కౌలుదారునికే ఇవ్వాల్సి ఉంటుంది.
- భూమి యజమాని తానే స్వయంగా వ్యవసాయం చేసుకుంటానని తెలియజేస్తే కౌలుదారుడు ఆ భూమిని యజమానికి స్వాధీనం చేయాల్సి ఉంటుంది.

## మాదిరి ప్రశ్నలు

**1. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రాప్రాంతం) ఎస్టేట్ల (రద్దు, రైత్వారీగా మార్పు) చట్టం, 1948 ప్రత్యేకత?**

ఎ) ఇది స్వాతంత్ర్యం తర్వాత మధ్యదళారీల తొలగింపునకు తీసుకొచ్చిన మొదటి చట్టం.

బి) రైత్వారీ పట్టా పొందిన ప్రతీ వ్యక్తి ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి.

సి) ఈ చట్టం ప్రకారం భూములపై గరిష్ఠ పరిమితి విధించాలి.

డి) ఎ, బి.

**2. ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణల అమలుకు స్ఫూర్తి?**

ఎ) రైతాంగ ఉద్యమాలు బి) నక్సలైటు ఉద్యమం

సి) ఎ, బి

డి) భూ గరిష్ఠ పరిమితి చట్టం, 1973.

**3. ఇనాంలు అంటే?**

ఎ) జమిందారుల ఆధీనంలోని భూములు

బి) ప్రభుత్వ ఆధీనంలోని భూకమతాలు

సి) ఆంధ్రాప్రాంతంలో పల్లకీలను మోసేవారికి ఇచ్చే బహుమతులు

డి) భూ గరిష్ఠపరిమితి కిందకు రాని భూములు

**4. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రా ఏరియా) ఇనాంల రద్దైన చట్టం 1956 ప్రకారం కిందివాటిలో ఏది సరైంది?**

ఎ) ఇనాందారుడు కూడా రైత్వారి పద్ధతిలో తన వ్యక్తిగత భూమిపై ప్రభుత్వానికి భూమిశిస్తు చెల్లించాలి.

బి) ఇనాందార్ల భూములను కౌలుకు సాగుచేస్తున్న రైతులకు ఆ భూమిపై సర్వహక్కులు దాఖలా అవుతాయి

సి) ఎ, బి డి) ఏదీ కాదు

**5. కౌలుదారునికి వంశపారంపర్య హక్కులను కలుగజేసిన చట్టం?**

ఎ) ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రాఏరియా) కౌలుదారీ చట్టం, 1956

బి) ల్యాండ్ సీలింగ్ చట్టం, 1973

సి) ఎస్టేట్ల రద్దు చట్టం డి) బి, సి.

**సమాధానాలు:**

1) డి 2) సి 3) సి 4) సి 5) ఎ

# భూసంస్కరణలు - తెలంగాణ ప్రాంత చట్టాలు

**తెలంగాణ ప్రాంతంలో భూస్వాముల దోపిడీ విధానాలకు కళ్లెం వేయడానికి ప్రభుత్వం అనేక చట్టాలను రూపొందించింది. ఈ చట్టాలు నిరుపేద రైతులు, కౌలుదార్లలో కొంతమేరకు అభద్రతా భావాన్ని తొలగించాయి. రక్షిత కౌలుదర్ల చట్టం తెలంగాణ ప్రాంతంలో అనాదిగా కొనసాగుతున్న వెట్టిచాకిరిని నిర్మూలిం చింది. తెలంగాణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ముఖ్య చట్టాలు...**

### 1. హైదరాబాద్ జాగీర్ల రద్దు రెగ్యులేషన్ చట్టం, 1938 ఫసలీ (1949):

తెలంగాణ ప్రాంతంలో కౌలుదార్లను దోపిడీ నుంచి రక్షణ కల్పించడానికి మేజర్ జనరల్ చౌదరి (హైదరాబాద్ సైనిక చర్య అనంతరం నియమితులైన తాత్కాలిక అధికారి) 'హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీని' ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సలహా మేరకు 1949 ఆగస్టు 15న హైదరాబాద్ జాగీర్ల రద్దు రెగ్యులేషన్ చట్టం, 1938 ఫసలీని ప్రభుత్వం ప్రకటించింది. ఈ చట్టం ప్రకారం జాగీర్దార్ల భూమిని స్వాధీనం చేసుకొని రైత్వారీ భూములుగా మార్చి, రైతులకు యాజమాన్య హక్కులు కలుగజేశారు. తొలగించిన జాగీర్దారీలకు భృతి చెల్లించారు. రైతులకు యాజమాన్య హక్కులు కల్పించారు.

### 2. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ) ఏరియా ఇనాంల రద్దు చట్టం- 1955:

తెలంగాణ ప్రాంతంలో జాగీర్దార్ల వ్యవస్థ రద్దయినప్పటికీ, ఇనాందారీ వ్యవస్థ కొనసాగింది. ఇనాం రద్దయినందువల్ల ఇనాందారుడు ఉంచుకొనే భూమిపై పరిమితి విధించారు. ఇనాందారుడు కుటుంబ అవసరాలకు కనిష్టంగా ఉంచుకొనే భూమిని కుటుంబ యూనిట్‌గా వ్యవహరిస్తారు. ఫ్యామిలీ హోల్డింగ్ కంటే 4 1/2 రెట్లు భూమిని మాత్రమే ఉంచుకొని మిగతాది ప్రభుత్వానికి సమర్పించాలి. ఇనాందారుడు కూడా సాధారణ రైతు మాదిరిగా ప్రభుత్వానికి భూమిశిస్తు చెల్లించాలి. కౌలుదారులకు పూర్తి రక్షణ, రైత్వారీ పట్టాలు లభించాయి.

### 3. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) కౌలు, వ్యవసాయ భూముల చట్టం, 1950:

ఈ చట్టం ఆంధ్రా ప్రాంత కౌలు చట్టం కంటే మరింత ప్రయోజనకారిగా భావిస్తారు.

**దీనిలోని ముఖ్య అంశాలు:**

- కౌలు ఒప్పందం, నిర్ధారిత కౌలు లిఖిత పూర్వకంగా ఉండి 30 రోజుల్లో ఆ ఒప్పంద ప్రతిని తహశీల్దారుకు పంపాలి.
- కౌలుదారుడు కౌలును మాత్రమే చెల్లించాలి. మిగతా పన్నులను భూయజమానే చెల్లించుకోవాలి.
- భూమిశిస్తు రద్దయితే కౌలు కూడా పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు.
- కౌలుదారుడు తనకు తానే సేద్యం నుంచి తప్పుకోవాలనుకుంటే.. ఆ విషయాన్ని 30 రోజుల ముందు భూయజమానికి, తహశీల్దారుకు తెలియజేయాలి.
- కౌలు భూమిని కౌలుదారుడు ఏదైనా సొసైటీలో తనఖా పెట్టి రుణం పొందే అవకాశం ఉంటుంది.
- కౌలు భూమిలో ఉన్న వృక్షసంపద ఆదాయంలో 2/3వ వంతు కౌలుదారునికే చెందాలి. ఒక వేళ కౌలుదారుడు భూమిలో మొక్కలు పెంచితే.. ఆ కలప అతనికే పూర్తిగా చెందుతుంది.

### రక్షిత కౌలుదార్లు:

తెలంగాణ ఏరియా చట్టం అమలులోకి వస్తుందని ముందుగానే పసిగట్టిన ఇనాందార్లు, అప్పటివరకు తమ భూములను కౌలు చేస్తున్న వారిని తొలగించారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం 1952లో 'ప్రివెన్షన్ ఆఫ్ ఎవిక్షన్'' అనే ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఇందులో 'రక్షిత కౌలుదార్లు' అనే అంశం కీలకమైంది. దీని ప్రకారం 1950కు ముందు ఆరేళ్ల వరకు లేదా 1948 జనవరికి ఆరేళ్లు వరుసగా ఒక వ్యక్తి భూమిని సాగుచేసినా, లేదా 1943-1953 మధ్యకాలంలో నిరాటంకంగా ఆరేళ్లు ఏదైనా భూమిని ఒక వ్యక్తి కౌలుకు చేసినా.. ఆ రైతును 'రక్షిత కౌలుదారుడు' అంటారు. ఈ విధంగా కౌలుదారుల హక్కులను రక్షించే ప్రయత్నం చేశారు.

గరిష్టంగా ఒక కుటుంబానికి ఉండాల్సిన భూమి అంశాలను ఈ చట్టం నిర్ధారిస్తుంది. ఒక కుటుంబానికి ఎంత భూమి ఉండాలో నిర్ధారించిన తర్వాత, దానికి మూడు రెట్లు భూమిని ఇనాందారుడు ఉంచుకోవచ్చు. కౌలుదారుడు తాను సాగుచేస్తున్న భూమి తనకే అమ్మాలని భూయజమానిని కోరే హక్కు కలిగి ఉన్నాడు. భూయజమానే స్వయంగా భూమిని కౌలుదారునకు విక్రయించాలనుకొంటున్నాని లిఖితపూర్వకంగా తెలియజేస్తే.. కౌలుదారుడు తన సమ్మతిని ఆరు నెలల లోపు తెలియజేయాలి. లేకపోతే కౌలుదారుడు రక్షిత కౌలుదారునిగా హక్కులు కోల్పోతాడు. ఈ చట్టం తెలంగాణలో అనాదిగా కొనసాగుతున్న వెట్టిచాకిరీ విధానానికి కళ్లెం వేసింది. గతంలో కౌలుదారు నుంచి ఆశించిన రీతిలో కౌలు లభించనప్పుడు భూస్వాములు కౌలుదారునితో వెట్టిచాకి రి చేయించుకొనేవారు.

పై చట్టాల వల్ల అనేక లక్షల ఎకరాల భూమిని కౌలుదార్లకు, భూమి లేని వ్యవసాయదారులకు పంపిణీ అయింది. ముఖ్యంగా వికటాట్టహాసం చేసిన భూకామందుల వెట్టిచాకిరి చేష్టలను ఈ చట్టాలు నిర్మూలించగలిగాయి.

## మాదిరి ప్రశ్నలు

**1. హైదరాబాద్ రాష్ట్రంలో దళారీ వ్యవస్థ రద్దుకు తెచ్చిన మొదటి చట్టం?**

ఎ) హైదరాబాద్ కౌలు రద్దు చట్టం

బి) హైదరాబాద్ జాగీర్లరద్దు రెగ్యులేషన్ చట్టం, 1947

సి) ఆంధ్రప్రదేశ్ జాగీర్ల రద్దు చట్టం, 1948

డి) ఏదీ కాదు

**2. హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ ముఖ్యోద్దేశం?**

ఎ) రైతుల, కౌలుదార్ల దయనీయ స్థితిని అధ్యయనం చేసి భూసంస్కరణలకు సూచనలు, సలహాలు ఇవ్వడం

బి) జాగీర్దారుల దోపిడీ విధానాలు అంతంచేయడం

సి) ఎ, బి డి) ఏదీ కాదు

**3. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ఏరియా) ఇనాంల రద్దు చట్టం–1955 ప్రకారం?**

ఎ) ఇనాం భూములన్నీ సర్కారు భూములుగా నిర్ణయించారు

బి) తెలంగాణ ప్రాంతంలో అన్నిరకాల ఇనాంలు రద్దు అయ్యాయి.

సి) ఫ్యామిలీ హోల్డింగ్ కంటే 4 1/2 రెట్ల భూమిని మాత్రమే ఇనాందారుడు ఉంచుకోవచ్చు

డి) పైవన్నీ

**4. కబీబ్–ఎ–ఖాదిమ్ (khadim) అంటే?**

ఎ) కౌలుదారుడు బి) ఇనాందార్లు

సి) జాగీర్‌దార్లు డి) బి, సి

**5. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఏరియా కౌలు, వ్యవసాయ భూముల చట్టం – 1950 ప్రకారం?**

ఎ) కౌలుదారుడు కేవలం కౌలు మాత్రమే భూయజమానికి చెల్లించాలి

బి) పన్నులన్నీ భూమి యజమానే చెల్లించాలి

సి) భూమిశిస్తు రద్దయినపుడు, కౌలు కూడా రద్దవుతుంది.

డి) పైవన్నీ

**6. రక్షిత కౌలుదార్లు అంటే?**

ఎ) 1950కు ఆరేళ్ల ముందు నుంచి లేదా 1948కి పూర్వం ఆరేళ్ల కాలం భూమిని నిరాటంకంగా కౌలు చేసి ఉన్నట్లయితే వారి కౌలును తప్పించడం సాధ్యంకాదు.

బి) 20 ఏళ్ల నుంచి కౌలు చేస్తున్నవారు

సి) ల్యాండు సీలింగు చట్టం నుంచి మినహాయించినవారు

డి) ఎ మాత్రమే

### సమాధానాలు

1) బి 2) సి 3) డి 4) ఎ 5) డి 6) డి

# ఆంధ్రప్రదేశ్‌లో భూగరిష్ఠ పరిమితి చట్టాలు

ఆంధ్రప్రదేశ్‌లో క్రమేణా చిన్న, సన్నకారు రైతులు (Marginal & Small Farmers) అనేక కారణాల వల్ల తమ భూమిని కోల్పోతూ నిరుపేదలుగా మారుతున్నారు. భూమిపై ఆధారపడి జీవించేవారి సంఖ్యకు అనుగుణంగా సాగుభూమి పెరగడం లేదు. ఆర్థిక వ్యవస్థలో ద్వితీయ (పరిశ్రమలు), తృతీయ (సేవలు) రంగాలు విస్తరిస్తున్నప్పటికీ ఆర్థిక వనరుగా వ్యవసాయ భూమి ప్రాముఖ్యం మాత్రం తగ్గలేదు. ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక వనరుల లేమి, అందుబాటులోని లేని రుణసదుపాయాలు, రుణాల ఊబి (Debt Trap) నుంచి బయటకు రాలేని స్థితి మొదలైన కారణాల వల్ల రైతులు తమ భూములను కోల్పోయే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. భూమిని గ్రామీణ సమాజంలో ఎంతో విలువగా చూస్తారు. ప్రతి వ్యక్తికీ కావాల్సినంత భూమి పంపిణీ చేసి ఉంటే భూపోరాటాలకు, వర్గసంఘర్షణలకు తావు ఉండదు. 62 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే భూయాజమాన్యం, సేద్యానికి సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కారమవ్వాలి. అందుకోసం ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేస్తోంది. అవి:

## రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టం 1971

1. పట్టాదారు పాసు పుస్తకంలో కౌలుదారుని పేరు నమోదు చేయడం, దీని ఆధారంగా బ్యాంకులు రుణాలివ్వడం లాంటి విషయాలు ఈ చట్టంలో పొందుపరిచారు.
2. భూగరిష్ఠ పరిమితి చట్టాన్ని మొదట 1961, జూన్‌లో అమలు చేశారు. ఈ చట్టం ప్రకారం ఒక కుటుంబం పల్లం భూమి అయితే 180 నుంచి 360 ఎకరాలు, మెట్టభూమి (Dry-land) అయితే 1080 నుంచి 2160 ఎకరాలు ఉంచుకోవచ్చని నిర్ణయించారు. మత సంబంధమైన ఛారిటబుల్ ట్రస్టుల కింద ఉన్న భూమి, తోటలు, చెరుకు తోటలున్న భూముల విషయంలో అధిక సీలింగ్ పరిమితులను విధించారు. బహుమతుల రూపంలో, పార్టిషన్స్ (వేర్వేరు కాపురాలు) పేరుతో ఎంతో భూమి ధనిక భూస్వాముల చేతుల్లో ఉండిపోయింది. భూస్వామి లీజు కోసం ఇచ్చిన ల్యాండ్ సీలింగ్ ఈ చట్టం పరిధిలోకి రాదు. ఈ చట్టం వచ్చిన కొత్తలో కనీసం 30 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వం చేతికి పునఃపంపిణీ నిమిత్తం అందుతుందని ఆశించారు. కానీ 1961–71ల మధ్య ఆంధ్రా ప్రాంతంలో 4300 ఎకరాలు, తెలంగాణ ప్రాంతంలో సుమారు 30,000 ఎకరాలు మాత్రమే మిగులు భూమి (Surplus Land)గా గుర్తించారు.

## ఆంధ్రప్రదేశ్ భూగరిష్ఠ పరిమితి చట్టం, 1973

సమసమాజ స్థాపన, పేదరిక నిర్మూలన లక్ష్యాలుగా ఇందిరాగాంధీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్న తరుణంలో భూసంస్కరణలు దేశంలో అనుకొన్న లక్ష్యాలు సాధించకపోవడం ప్రభుత్వానికి మింగుడుపడని అంశంగా తయారైంది. దాంతో రాష్ట్రంలో భూసంస్కరణల లక్ష్యాలు సాధించడానికి భూగరిష్ఠ పరిమితి చట్టాన్ని 1973లో ప్రభుత్వం తీసుకొచ్చింది. చట్టాల చరిత్రలో భూగరిష్ఠ పరిమితి చట్టం ఒక మైలురాయి.

పట్టిక 1 – ఎ.పి. ల్యాండు సీలింగు చట్టం – 1973

| క్రమ సంఖ్య | ల్యాండు కేటగిరి | నీటి వసతితో ఒక పంట పండితే (ఎకరాల్లో) | నీటి వసతితో రెండు పంటలు పండితే (ఎకరాలలో) |
|---|---|---|---|
| మాగాణి భూమి | | | |
| 1. | A | 15 | 10 |
| 2. | B | 18 | 12 |
| 3. | C | 20 | 13.5 |
| 4. | D | 22.5 | 15 |
| 5. | E | 25 | 15.5 |
| 6. | F | 27 | 18 |
| మెట్ట భూమి | | | |
| 7. | G | 35 | – |
| 8. | H | 40 | – |
| 9. | I | 45 | – |
| 10. | J | 50 | – |
| 11. | K | 54 | – |

## ఈ చట్టంలోని ముఖ్యాంశాలు

- ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (భూకమతాల పరిమితి) చట్టం, 1973గా వ్యవహరిస్తారు.
- 1974లో రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి, 34వ సవరణ ద్వారా దీనిని న్యాయసమీక్ష పరిధి నుంచి మినహాయించారు.
- జనవరి 1, 1975 నుంచి అమలులోకి వచ్చింది.
- ఒక కుటుంబానికి ఉండదగ్గ గరిష్ఠ పరిమితిని స్టాండర్డ్ హోల్డింగ్ అంటారు. ఒక కుటుంబ యూనిట్ అంటే భర్త, భార్య, మైనర్ పిల్లలు, అవివాహిత కుమార్తెలు ఉండొచ్చు. ఒక కుటుంబ యూనిట్‌లో ఐదుగురి కంటే ఎక్కువ మంది సభ్యులు ఉండరాదు.
- ఐదుగురు కంటే ఎక్కువ మంది ఉంటే సెక్షన్ (4) ప్రకారం ఒక్కో సభ్యుడికి స్టాండర్డ్ హోల్డింగ్‌లో 5వ వంతు భూమి అదనంగా ఉండొచ్చు. కుటుంబం మొత్తానికి రెండు స్టాండర్డ్ హోల్డింగ్‌ల కంటే ఎక్కువ భూమి గరిష్ఠంగా ఉండరాదు.
- ఒక కుటుంబానికి గరిష్ఠంగా స్టాండర్డ్ హోల్డింగ్ యూనిట్ ప్రకారం 10 నుంచి 54 ఎకరాల మధ్య ఉండొచ్చని చట్టం తెలుపుతోంది.

నీటి వసతి ఉండి రెండు పంటలు పండితే 10 నుంచి 18 ఎకరాలు, ఒక పంట మాత్రమే పండితే 15- 27 ఎకరాలు, పూర్తిగా మెట్ట భూములైతే 35-54 ఎకరాలు ఉండొచ్చు. మెట్ట, మాగాణి భూము లను తిరిగి కేటగిరీలుగా విభజించారు. (పట్టిక 1)

మిగులు భూమిని భూస్వామి నుంచి స్వాధీనం చేసుకున్న తర్వాత ఎకరాకు రూ.5000 నుంచి రూ. ఒక లక్ష వరకు ఆ భూమి మీద చెల్లించిన రెవెన్యూ ఆధారంగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.

భూగరిష్ట పరిమితి చట్టం వచ్చిన తర్వాత 2004 వరకు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న భూమి, దాని పంపిణీ వివరాలు కింది విధంగా ఉన్నాయి.

| | లక్షల్లో |
|---|---|
| 1. మిగులుభూమిగా ప్రభుత్వం ప్రకటించింది | 7.99 ఎకరాలు |
| 2. ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది | 6.42 ఎకరాలు |
| 3. పంపిణీ చేసింది | 5.82 ఎకరాలు |
| 4. మిగులు భూమిగా ప్రకటించి, పంపిణీ కానిది | 2.08 ఎకరాలు |

## పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం – 1976

గ్రామీణ ప్రాంతాల్లో భూగరిష్ట పరిమితి చట్టం, 1973 ఫలితాలు చూసిన తర్వాత, పట్టణ ప్రాంతాల్లో భూయాజమాన్య కేంద్రీకరణను నివారించడానికి రాజ్యాంగంలోని క్లాజు 252 (1) ప్రకారం పట్టణ భూగరిష్ట పరిమితి చట్టాన్ని 1976లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ చట్టంలోని ప్రధాన అంశాలు:

- అర్బన్ ప్రాంతానికి ఆనుకొని ఉన్న శివారు ప్రాంతాల్లో ఉన్నది (Aglomerated Area) వ్యవసాయ భూమిగా నిర్ధారిస్తే ఆ భూమిని ఈ చట్టపరిధిలోకి రాకుండా మినహాయించారు.
- పట్టణాల్లో జనాభాను బట్టి సీలింగ్ పరిమితులను నాలుగు కేటగిరీలుగా విభజించారు.
- 'ఎ' క్లాసు పట్టణాల్లో 500 చ.మీ., 'బి' కేటగిరీలో 1000 చ.మీ.ల వరకు, 'సి' కేటగిరీలో 1500 చ.మీ.ల వరకు, 'డి' కేటగిరీలో 2000 చ.మీ. వరకు ప్రతి వ్యక్తికీ భూమి ఉండొచ్చు.
- సీలింగ్ పరిమితిని కుటుంబం ఆధారంగా కాకుండా, వ్యక్తి ఆధారంగా నిర్ధారిస్తారు.
- ఒకే వ్యక్తికి విభిన్న కేటగిరీలకు చెందిన పట్టణాల్లో భూమి ఉండొచ్చు.

మన రాష్ట్రంలో ఈ చట్టం అమల్లో ఎటువంటి పురోగతీ సాధించలేదు. రాజ్యాంగ సూత్రాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు కోరిన మీదటే ఈ చట్టం చేసినందున తిరిగి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు మేరకే రద్దవుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ రాష్ట్రంలో ఈ చట్టాన్ని ఉపసంహరిస్తూ తీర్మానించింది. ఈ చట్టం ఉపసంహరణ వల్ల హైదరాబాద్, విజయవాడ, వైజాగ్ ఇతర ప్రధాన నగరాల్లో 28,752 ఎకరాలకు న్యాయసంబంధమైన వివాదాల నుంచి విముక్తి లభించింది. దాంతో ఈ భూమిని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడానికి మార్గం సుగమం అయింది.

## మాదిరి ప్రశ్నలు

**1. ఆంధ్రప్రదేశ్‌లో చట్టం ప్రకారం ఒక కుటుంబానికి ఉండాల్సిన గరిష్ట భూపరిమితి?**

(గ్రూప్ -2, 2008)

ఎ) అత్యుత్తమ భూమి 54 ఎకరాలు
బి) 'ఎ' శ్రేణి భూమి 54 హెక్టార్లు
సి) 'కె' శ్రేణి భూమి 54 ఎకరాలు
డి) 'కె' శ్రేణి భూమి 54 హెక్టార్లు

**2. 1894 భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వానికి ఏ భూమిని తీసుకొనే అర్హత కలదు?**

(గ్రూప్ - 2, 2008)

ఎ) కార్పొరేట్ రంగం నుంచి భూమి తీసుకోవడం
బి) సంపన్న కుటుంబాల నుంచి భూసేకరణ
సి) ప్రైవేటు ఉద్దేశానికి ఎవరినుంచైనా భూసేకరణ
డి) ప్రజల ఉపయోగానికి ఎవరి నుంచైనా భూసేకరణ

సమాధానాలు - 1) సి 2) డి

# భూసంస్కరణలు-అమలులో సమస్యలు

**భూ సంస్కరణలనగానే... భూకమతాల సైజు నిర్ణయించి, పరిమితి చట్టాలను అమలు చేయాలనే భావన మొదటి నుంచీ ఉంది. సేద్యంపై ఆధారపడిన ప్రజలందరికీ భూమిని అందుబాటులోకి తెచ్చి, వారిని సొంత పొలం ఉన్న రైతులుగా చేయడమే... భూ సంస్కరణల ప్రధాన లక్ష్యం.**

భారతదేశంలో భూమి సమస్యకు పరిష్కారం.. భూ సంస్కరణలే అని 62 ఏళ్ల క్రితమే గుర్తించారు. వ్యవసాయం చేసే పెద్ద రైతుకు 25 ఎకరాలకు మించి పొలంపై యాజమాన్య హక్కు లేకుండా గరిష్ఠ పరిమితి విధించాలని... 1946లో కమ్యూనిస్టుల ఆధిపత్యంలోని ఆలిండియా కిసాన్ సభ డిమాండ్ చేసింది. స్వాతంత్ర్యం వచ్చాక భూ సంస్కరణలు అవసరమనే విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ... ఆమేరకు చర్యలు చేపట్టింది. కాంగ్రెస్ ఆర్థిక కార్యక్రమాలను రూపొందించడానికి భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన ఏఐసీసీ ఓ కమిటీని నియమించింది. భూకమతం గరిష్ఠ పరిమాణాన్ని నిర్ణయించాక..ప్రభుత్వం రైతుల నుంచి స్వాధీనం చేసుకునే మిగులు భూమిని గ్రామ సహకార సంస్థలకు అప్పగించాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.

### భూసంస్కరణలు అంటే:

మొత్తం మీద దేశంలో భూ సంస్కరణలనగానే... భూకమతాల సైజు నిర్ణయించి, పరిమితి చట్టాలను అమలు చేయాలనే భావన మొదటి నుంచీ ఉంది. సేద్యంపై ఆధారపడిన ప్రజలందరికీ భూమిని అందుబాటులోకి తెచ్చి, వారిని సొంత పొలం ఉన్న రైతులుగా చేయడమే... భూ సంస్కరణల ప్రధాన లక్ష్యం. మొదటి నుంచీ ఈ విషయంలో సమాజంలో గాని, రాజకీయ పార్టీల మధ్య గాని ఏకాభిప్రాయం లేదు. సాగుచేసే రైతు సొంత భూమికి పరిమితి విధించి, దాన్ని మిగులు భూమి పేరిట లాక్కోవడం అక్రమమని వాదించేవారు ఉన్నారు. పారిశ్రామిక వేత్తలపై లేని గరిష్ఠ పరిమితి, రైతుపైనే విధించడం అన్యాయమని వారంటారు.

### కొమరప్ప కమిటీ:

ప్రముఖ గాంధేయవాది జె.సి.కొమరప్ప నేతృత్వంలో... నియమించిన కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల కమిటీ తన నివేదికను 1949, జూలైలో సమర్పించింది. గిట్టుబాటుగా ఉండే భూకమతానికి మూడు రెట్లకు మించిన కమతాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. రైతుకు సబబైన రీతిలో జీవన ప్రమాణాన్ని అందించడమేగాక, సాధారణ రైతు కుటుంబం మొత్తానికి పూర్తి ఉపాధి, జోడెడ్లకు తగినంత పని కల్పించే పొలం పరిమాణాన్నే... గిట్టుబాటయ్యే భూకమతంగా నిర్వచించారు. దేశంలో వ్యవసాయంపై ఆధారపడి జీవించిన లక్షల మంది ప్రజల్లో.. చాలా కొద్దిమందికి మాత్రమే సొంత భూములు ఉన్నాయనేది చారిత్రక వాస్తవం.

భూమి కోసం భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నడిచాయి. ఒక వ్యక్తి కలిగి ఉండే భూ పరిమాణానికి గరిష్ఠ పరిమితి ఉండాలని తొలి పంచవర్ష ప్రణాళికలో పేర్కొన్నారు. కొమరప్ప కమిటీ సూచించిన గరిష్ఠ పరిమితి సరైందేనని అందరూ అంగీకరించారు. అయితే, వివిధ రాష్ట్రాల్లోని వ్యవసాయం తీరుతెన్నులు, సమకాలీన సమస్యల ఆధారంగా... రైతుకు గరిష్ఠంగా కచ్చితంగా ఎంత భూమి ఉండాలనే విషయాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయించాలని మొదటి ప్రణాళికలో స్పష్టం చేశారు. భూకమతం గరిష్ఠ పరిమితిని నిర్ణయించడానికి అవసరమైన వివరాలను సేకరించాలని కూడా సూచించారు.

## సుదీర్ఘజాప్యం:

భూ గరిష్ట పరిమితి చట్టాలు చేసిన రాష్ట్రాల్లో భూ పరిమితుల అమలును 1960 ఆఖరు నాటికి పూర్తి చేయాలని... 1957లో సమావేశమైన జాతీయ అభివృద్ధి మండలి(ఎన్డీసీ) స్థాయీ సంఘం కోరింది. మిగతా రాష్ట్రాలూ 1958-59 కల్లా ఈ చట్టాలు చేయాలని పేర్కొంది. భూ సంస్కరణలు అమలు చేయాల్సిన పలు రాష్ట్రాలు ఈ విషయంలో శ్రద్ధ చూపించలేదు. 1961 నాటికి మాత్రమే భూపరిమితుల చట్టాలు చేసే ప్రక్రియను పూర్తి చేశాయి. సుదీర్ఘ జాప్యం, చట్టాల్లోని లొసుగుల కారణంగా... భూ పరిమితుల ప్రభావం నామమాత్రంగానే కనిపించింది. సొంత పొలం లేని రైతులకు పంచడానికి అత్యల్ప పరిమాణంలోనే మిగులు భూమి అందుబాటులోకి వచ్చింది. అత్యధిక రాష్ట్రాల్లో ఈ చట్టాల్లోని లొసుగులే భూసంస్కరణల అమలుకు అడ్డంకులయ్యాయి. దేశంలో 70 శాతం కమతాలు ఐదు ఎకరాలలోపే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో అనేక రాష్ట్రాల్లో గరిష్ట పరిమితులను అనూహ్యంగా, చాలా ఎక్కువగా నిర్ణయించడం కూడా చట్టం అమలుకు దోహదం చేయలేదు. భూసారం, సాగునీటి సౌకర్యాలు, ఇతర అంశాల ఆధారంగా ఒక్కో రాష్ట్రంలో ఆయా ప్రాంతాలను బట్టి ఒక్కో విధంగా గరిష్ట పరిమితులు నిర్ణయిచారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాల్లోని భూమి నాణ్యత ఆధారంగా... పరిమితులను 27 నుంచి 312 ఎకరాల వరకూ నిర్ణయించారు. కమతాన్ని నిర్ణయించడానికి రైతు కుటుంబం అంటే ఐదుగురు సభ్యులు ఒకే ఇంట్లో ఉండే సంసారం. ఆరో సభ్యుడిని అదనపు వ్యక్తిగా పరిగణించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ 'అదనపు' సభ్యుడికి ఆయా ప్రాంతాలను బట్టి 6 నుంచి 72 ఎకరాలు కలిగి ఉండే వెసులుబాటు కల్పించారు.

## మినహాయింపులు:

కొన్ని రకాల భూములను భూ పరిమితి నుంచి మినహాయించాలని రెండో పంచవర్ష ప్రణాళికలో సిఫారసు చేయడంతో... అత్యధిక రాష్ట్రాల్లో ఎన్నో మినహాయింపులు కల్పించారు. తేయాకు, కాఫీ, రబ్బరు తోటలు, పాడి పరిశ్రమ కోసం కేటాయించిన భూములకు పరిమితులు వర్తింపచేయకూడదని సూచించారు. ఈ చట్టానికి సంబంధించి తమిళనాడులో 27 రకాల మినహాయింపుల లభించాయి. మొత్తానికి ఇన్ని లోపాలతో.. ఇంత ఆలస్యంగా చట్టాలు చేసి, అమలు చేయడం అసలు లక్ష్యాన్ని దెబ్బతీసింది. బడా భూస్వాములు, ధనిక రైతులు తమ మిగులు భూములను అమ్ముకోవడానికి... బంధువులు, స్నేహితులు, తమ వద్ద పనిచేసేవారి పేరు మీద భూమిని బదిలీ చేసుకోవడానికి తగినంత సమయం లభించింది. 1961 నాటికల్లా అత్యధిక రాష్ట్రాలు భూపరిమితి చట్టాలు చేసినప్పటికీ... బీహార్, కర్ణాటక, కేరళ, ఒరిస్సా, రాజస్థాన్ వంటి పెద్ద రాష్ట్రాలు 1970 చివరి నాటికి ఒక్క ఎకరం కూడా మిగులు భూమి ఉన్నట్టు ప్రకటించలేదు. ప్రధాని పదవి చేపట్టిన మూడేళ్లకు వామపక్ష పంథాలో పయనించడం ప్రారంభించిన ఇందిరాగాంధీ... 1970, సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేసి.. భూ సంస్కరణల అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. భూపరిమితులను తగ్గించాలనే ప్రతిపాదన ఈ సమావేశంలోనే చర్చించారు. 1971 ఆగస్టులో కేంద్ర భూసంస్కరణల కమిటీ కూడా ఈ విషయమై కొన్ని సూచనలు చేసింది. 1971 లోక్‌సభ, 1972 అసెంబ్లీ ఎన్నికల్లో విజయాలు సాధించిన కాంగ్రెస్... భూసంస్కరణలను కట్టుదిట్టంగా అమలు చేసి, పలు రాష్ట్రాల్లో తలెత్తిన నక్సల్ సమస్యను అదుపులోకి తేవాలని నిర్ణయించింది. భూ సంస్కరణల కమిటీ గరిష్ట పరిమితుల చట్టాల సవరణకు కొన్ని ప్రతిపాదనలు చేసింది. ఎప్పుడూ సాగునీటి సౌకర్యం ఉండే రెండు పంటలు పండే భూములకు గరిష్ట పరిమితిని 10 నుంచి 18 ఎకరాలలోపు నిర్ణయించాలనీ... ఒక పంట పండే భూములకు 27 ఎకరాలు పరిమితిగా చట్టాలు సవరించాలని ప్రతిపాదించింది. ఈ మార్గదర్శక సూత్రాల ప్రకారం... కొన్ని ఈశాన్య రాష్ట్రాలు, గోవా మినహా, అత్యధిక రాష్ట్రాలు సవరించిన భూపరిమితి చట్టాలు చేసి అమలుకు యత్నించాయి. ఈసారి ఎక్కువ భూములున్న రైతులు కోర్టుల ద్వారా చట్టం అమలును అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా భూగరిష్ట పరిమితి చట్టాలను తమ విషయంలో అమలు చేయడం అక్రమమంటూ... లక్షలాది కేసులు కోర్టుల్లో దాఖలయ్యాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఐదు లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అప్పట్లో అంచనా వేశారు. భూ సంస్కరణల అమలును అడ్డుకుంటున్న లిటిగేషన్ నుంచి బయటపడటానికి భారత ప్రభుత్వం 1974, ఆగస్టులో 34వ రాజ్యాంగ సవరణ చేసింది. ఈ సవరణ ఫలితంగా అంతకుముందు సవరించిన భూ పరిమితి చట్టాలను రాజ్యాంగం 9వ షెడ్యూలులో చేర్చింది. ఇలా చేస్తే రాజ్యాంగ నిబంధనల కింద ఏ చటాన్నీ కోర్టులో సవాల్ చేసే వీలుండదు. 1985 మార్చి నాటికి దేశంలో 72 లక్షల ఎకరాలను మిగులు భూమిగా ప్రకటించారు. అందులో 43 లక్షల ఎకరాలను, 33 లక్షల మంది భూమిలేని రైతులకు పంపిణీ చేశారు. ఈ లబ్ధిదారుల్లో 55 శాతం మంది ఎస్సీ, ఎస్టీలే. వారికి మిగులు భూమిలో 43.6 శాతం దక్కింది. భూ పరిమితి చట్టాలను ఆలస్యంగా, లొసుగులతో అమలు చేయడం వల్ల ప్రభుత్వాలు అనుకున్న ఫలితాలను సాధించలేకపోయాయి. అయితే, జనాభా పెరుగుదల ఎక్కువ కావడం, ఆస్తుల పంపిణీ కారణంగా కమతాలు చిన్నవి కావడంతో... భూ గరిష్ట పరిమితి చట్టాల అమలు ద్వారా రాబట్టడానికి మిగులు భూములేవీ లేకుండా పోయాయి. కొద్ది ప్రాంతాలను మినహాయిస్తే... అత్యధిక చోట్ల పెద్ద భూ కమతాలు లేకుండా పోయాయి!!

# ల్యాండ్ అసైన్‌మెంట్ అంటే...

భూసంస్కరణల లక్ష్యాలు విస్తృతమైనవి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు, మురికి వాడల్లో నివసించే వారికి నివేశన స్థలలాను పంపిణీ చేయడానికి 'అసైన్‌మెంట్ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇందుకోసం తెచ్చిన చట్టం వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

### ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల (బదలాయింపు నిషేధ) చట్టం, 1977:

పేద ప్రజలకు ప్రభుత్వం భూములను పంపిణీ చేయడాన్ని 'ల్యాండ్ అసైన్‌మెంట్' అంటారు. అసైన్డ్ భూములను అమ్మడం, వేరొకరికి బదలాయించడం ఈ చట్టం ప్రకారం నిషేదించారు.

**ఈ చట్టంలోని మరికొన్ని ముఖ్యాంశాలు:**

- అసైన్డ్ భూమి పొందిన లబ్దిదారుడు ఆ భూమిని వేరొకరికి లీజుకివ్వడం, తనఖా పెట్టడం లాంటివి చేయకూడదు.
- అసైన్డ్ ల్యాండ్ సంబంధిత కుటుంబానికి వారసత్వంగా కొనసాగుతుంది.
- ఈ చట్టంలోని నిబంధనలకు వ్యతిరేకంగా భూములు వేరొకరికి లీజుకిచ్చినా, బదిలీ చేసినా, వీటిని రద్దు చేసి ప్రభుత్వం ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవచ్చు. ఆ విధంగా స్వాధీనమైన భూమిని వేరొక లబ్దిదారుడికి కేటాయించే అధికారం ప్రభుత్వానికి ఉంది.
- ఈ చట్టానికి 2006లో తెచ్చిన సవరణల ప్రకారం జిల్లా కలెక్టర్ అసైన్డ్ భూమి వివరాలను ఆయా జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీసర్ల వద్ద అందుబాటులో ఉంచాలి. ఈ సవరణల ప్రకారం అసైన్డ్ భూములను ఎవరైనా కొన్నా లేదా దానిపై హక్కులు పొందినా రూ. 2000 జరీమానా, 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. అయితే ఈ సవరణ చట్టం ప్రకారం స్థానిక సంస్థలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు, సహకార సంస్థలకు అసైన్డ్ భూములను తనఖా పెట్టినా, లీజుకిచ్చినా అది చట్ట సమ్మతమే అవుతుంది.
- ఈ చట్టం కింద భూమి పొందిన అనేక మంది రైతులు ఆ భూములను ఇతరులకు విక్రయించారు. సాంకేతికంగా ఆలోచిస్తే, ఇలాంటి విక్రయాన్ని చట్టం అనుమతించదు. అయితే ఆ భూమి మరొక పేద రైతు వద్దకే చేరింది కాబట్టి, ఈ చట్టం లక్ష్యానికి వ్యతిరేకం కాదనే భావనతో ఇటువంటి వ్యవహారాలకు మినహాయింపు ఇచ్చారు. అటువంటి బదలాయింపులకు చట్టసమ్మతి ఉంది.
- ఈ చట్టానికి తెచ్చిన మరో సవరణ 8/2007 ప్రకారం రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు, స్పెషల్ ఎకనామిక్ జోన్లకు అవసరమైన భూమిని పారిశ్రామికవేత్తలకు కేటాయించే అధికారం ప్రభుత్వానికి ఆపాదించారు. అయితే ఈ చర్య వల్ల అర్హులైన పేదలందరికీ భూములు, ఇళ్ల స్థలాల కేటాయింపులు తగ్గకుండా భూములను అందచేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

### ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ ఆక్యుపేషన్ (ప్రివెన్షన్) చట్టం – 1982

అర్బన్ పారిశ్రామిక భూములను, ప్రభుత్వ భూములను, పేద ప్రజల భూములను చట్ట వ్యతిరేకంగా ఆక్రమించుకోవడం ఇటీవల కాలంలో ఎక్కువగా కనిపిస్తోంది. ఈ ధోరణి వల్ల సమాజ, శాంతి భద్రత సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించేందుకు ఆంధ్రప్రదేశ్ భూఆక్రమణ (నిరోధక)చట్టంను జూన్29, 1982న తీసుకొచ్చారు.

**ఈ చట్టం ప్రత్యేకతలు:**

- అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టం సెక్షన్లు 2, 11లో తెలిపిన అర్బన్ మున్సిపల్ పరిధిలోని ఖాళీ స్థలాలు, కమర్షియల్ భూములు, ఇతర నోటిఫైడ్ భూములకు ఈ చట్టం వర్తిస్తుంది.
- చట్టసమ్మతి లేకుండా భూములను ఆక్రమించుకోవడం శిక్షార్హమైన నేరంగా పరగణిస్తారు.
- పరోక్షంగా ఇతరులను ప్రోత్సహించి భూములను ఆక్రమించుకోవడం, ఆ భూములను అమ్మజూపడం ఈ చట్టం నిషేధిస్తుంది.
- భూకబ్జా కేసులను విచారించడానికి ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు

### భూసేకరణ చట్టం–1894:

ప్రజోపయోగాల నిమిత్తం అది ఎటువంటి భూమైనా ఎవరి వద్ద ఉన్నా స్వాధీనం చేసుకునే హక్కును ప్రభుత్వానికి ఈ చట్టం కల్పిస్తుంది. బ్రిటిష్ పరిపాలనలో 1894లో అమల్లోకి తీసుకొచ్చిన ఈ చట్టం నేటికీ కొనసాగుతోంది. తన పరిపాలనావసరాలకు తగిన నిబంధనలతో కావలసిన భూమిని సేకరించుకునే గుత్తాధికారాన్ని ప్రభుత్వానికి ఈ చట్టం కల్పిస్తుంది. గ్రామాలు, పట్టణ ప్రాంతాలు అనేక విధాలుగా విస్తరించి, ప్రజావసరాలు పెరగడంతో పాటు అనేక సమస్యలు కూడా తలెత్తాయి. రోజురోజుకూ పెరుగుతున్న జనాభా, ప్రత్యేకంగా పట్టణ ప్రాంతాల్లో ఏర్పడిన ఒత్తిడి వల్ల రహదారులు, డ్రైనేజి సమస్యలు మొదలైనవి ఉత్పన్నమయ్యాయి. ధనికులు ఉన్న భూమిని కాజేయగా, గృహవసతి లేని పేదలకు భూములను సేకరించి పంపిణీ చేయడానికి భూసేకరణ చట్టం– 1894 ఎంతో దూరదష్టితో చేసిన చట్టంగా భావించవచ్చు.

గ్రామాలు, పట్టణాల క్రమబద్ధమైన అభివృద్ధి, ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు అవసరమైన భూసేకరణ, నిరుపేదలకు భూపంపిణీ కార్యక్రమం, విద్య, గృహనిర్మాణ, ఆరోగ్య సంబంధమైన కార్యక్రమా

లకు, పెద్ద పెద్ద ఇరిగేషన్ నిర్మాణాలు మొదలైన అనేక ప్రజా బాహుళ్య కార్యక్రమాలకు భూసేకరణ ప్రభుత్వం చేసే ఒక నిరంతర ప్రక్రియ.

**భూసేకరణ విధానం:**

ఫలానా భూమి ప్రజోపయోగం కోసం అవసరమని భావించినప్పుడు ముందుగా ప్రకటన వెలువడుతుంది. ప్రకటన తేదీ నుంచి 30 రోజుల లోపల ఎవరికైనా అభ్యంతరాలుంటే కలెక్టరుకు తెలపాలి. ప్రాథమిక పరిశీలన అనంతరం ప్రభుత్వం డిక్లరేషన్ జారీచేసిన తర్వాత భూమి స్వాధీన ప్రక్రియ మొదలవుతుంది.

**భూసేకరణకు చెల్లించవలసిన నష్టపరిహారం:**

జిల్లా కలెక్టర్ అవార్డు ద్వారా భూస్వామికి తగిన నష్టపరిహారం చెల్లించి భూసేకరణకు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకోవాలి. భూమిపై హక్కులున్న యజమాని లేదా వారసులకు నష్టపరిహారాన్ని చెల్లించాలి. హక్కుల విషయంలో వివాదాలుంటే నష్టపరిహార మొత్తాన్ని కోర్టులో డిపాజిట్‌గా ఉంచాలి. ప్రభుత్వం ఫలానా భూమిని సేకరించుకోవాలి అని నిర్ణయించినప్పుడు అది తప్పనిసరిగా అమలు కావాల్సిందే. అయితే ప్రభుత్వం చెల్లిస్తోన్న నష్టపరిహారం తక్కువగా ఉందని భావించినప్పుడు బాధితులు సివిల్ న్యాయస్థానంలో ఎక్కువ నష్టపరిహారం కోరుతూ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు. ఈ చట్టం భూసేకరణ కోసం ప్రభుత్వానికి విశేష అధికారాలు కల్పించింది. అనేక భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి కావలసిన భూసేకరణ ఈ చట్టం ద్వారా ప్రభుత్వానికి సాధ్యపడుతుంది. స్పెషల్ ఎకనామిక్ జోన్లకు సంబంధించి ఈ భూసేకరణ కొంత వివాదాస్పదంగా ఉంది. భూసేకరణ వల్ల పూర్తిగా భూమి కోల్పోయే నిర్వాసితులకు సరైన పునరావాస విషయాల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.

## మాదిరి ప్రశ్నలు

**1. అసైన్డ్ భూముల బదలాయింపు నిషేధ చట్టం ఏ సంవత్సరం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో అమల్లో ఉంది?**

ఎ) 1977 బి) 1973 సి) 1980 డి) 1991

**2. పేద ప్రజలకు ప్రభుత్వం భూములను పంపిణీ చేయడానికి సంబంధించి కిందివాటిలో సరైంది?**

ఎ) ఇది ల్యాండ్ అసైన్‌మెంట్ ప్రక్రియ

బి) భూసంస్కరణల్లో ఒక భాగం

సి) అసైన్డ్ భూములను అమ్మడం నిషిద్ధం

డి) పైవన్నీ

**3. అసైన్డ్ భూములకు సంబంధించి..**

ఎ) లబ్ధిదారుడు వేరొకరికి భూమిని అమ్మవచ్చు

బి) వేరొక వ్యక్తి అసైన్డ్ భూమి కొంటే అది శిక్షార్హం

సి) పారిశ్రామిక అవసరాలకు, సెజ్‌లకు కేటాయించవచ్చు.

డి) బి, సి

**4. 1894 భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వానికి కింది భూమిని తీసుకొనే అర్హత ఉంది?**

(గ్రూప్ – 2, 2008)

ఎ) కార్పొరేట్ రంగం నుంచి భూమి తీసుకోవడం

బి) సంపన్న కుటుంబాల నుంచి భూసేకరణ

సి) ప్రైవేటు ఉద్దేశానికి ఎవరి నుంచైనా భూసేకరణ

డి) ప్రజల ఉపయోగానికి ఎవరి నుంచైనా భూసేకరణ

**5. భూసేకరణ చట్టంకు సంబంధించి కింది వాటిలో సరికానిది?**

ఎ) ఈ చట్టం బ్రిటిష్ కాలం నుంచి అమల్లో ఉంది.

బి) ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించి భూమిని స్వాధీనం చేసుకుంటుంది.

సి) సేకరణ భూమికి సంబంధించిన ప్రకటన అవసరం లేదు.

డి) నష్టపరిహారం విషయంలో న్యాయస్థానాల జోక్యం లేదు.

**సమాధానాలు**

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| ఎ | డి | డి | డి | డి |

# ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణల అమలు...

ఆంధ్రప్రదేశ్ జనాభా ఎక్కువ శాతం వ్యవసాయ రంగం మీదే ఆధార పడి ఉన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో ఏర్పాటైన జమిందారీ పద్ధతులు, తర్వాత వచ్చిన ఇనాందారులు, దేశ్‌ముఖ్‌లు వ్యవసాయ భూములను తన గుప్పిట్లో పెట్టుకొని వ్యవసాయదారులను పీడించే వారు. బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల్లో ఇప్పటికీ 80 శాతం మందిపైగా భూమి లేని వ్యవసాయ కూలీలుగానే మగ్గుతున్నారు. దీంతో వివిధ సామాజిక వర్గాలకు ఉచిత భూపంపిణీ ద్వారా పేదరికాన్ని రూపు మాపాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది.

భూ సంస్కరణలలో అనేక అంశాలున్నాయి. ప్రభుత్వానికి, రైతులకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు ఏర్పాటు చేసి.. దళారీల తొలగింపు, కౌలు సంస్కరణలు ప్రవేశపెట్టి భూమిపై యాజమాన్య హక్కులు కూడా సంక్రమింపజేసేలా చర్యలు, ఒక వ్యక్తికి లేదా కుటుంబానికి ఎంత భూమి ఉండాలో సీలింగు పరిమితులను నిర్ణయించడం, పెద్ద కమతాలలో వ్యవసాయం చేసే విధానాలు అంటే సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటివి ఉన్నాయి. భూ సంస్కరణలు అమలు చేసి సమాజంలో అధికశాతం ఉన్న పేద వర్గాలకు జీవన ప్రమాణాలను పెంపొందింపజేసి, వారికి సమాజంలో గౌరవప్రదమైన స్థితిని కల్పించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

హరితవిప్లవం వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడినప్పటికీ, భూమిలేని పేదవారికి పెద్దగా ఉపయోగపడలేదు. హరితవిప్లవం ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఎక్కువ భూమి తక్కువ శాతమున్న ధనిక రైతులకే ఉపయోగపడటంతో ధనిక-పేద రైతుల మధ్య వ్యత్యాసాలు ఇంకా పెరిగాయి. భూ సంస్కరణల ఫలితంగా భూమి అందరికి లభిస్తే హరితవిప్లవ ప్రభావంతో అసమానతలు సమసిపోతాయి.

అనర్హులు పొందిన 'డి-ఫారం' పట్టాలు రద్దు చేయడంతోపాటు, కౌలుదార్లను గుర్తించి, వారికి రుణ అర్హత కార్డులను జారీ చేయవలసిన అవసరముంది. భూస్వాముల దగ్గర ఏళ్ల తరబడి సాగుచేస్తున్నప్పటికి కౌలుదార్లుగా సరైన ధ్రువీకరణలు లభించడంలేదు. గ్రామ సభలు నిర్వహించి నిజమైన కౌలుదార్లను గుర్తించాలి. ఉదాహరణకు తెలంగాణ ప్రాంతంలో చాలా మంది కౌలుదార్లకు 'రక్షిత కౌలుదారు' సర్టిఫికెట్లు లేవు. భూ గరిష్ట పరిమితి చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన ల్యాండ్ సీలింగ్ ట్రిబ్యునల్‌లలో అనేక కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. వేలాది ఎకరాలు న్యాయ సంబంధమైన చిక్కుల్లో ఉండటం వల్ల భూ పంపిణీలో జాప్యం జరుగుతోంది. భూ గరిష్ట పరిమితి కేసులను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలి.

రాష్ట్రంలో భూములకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పారదర్శకంగా ఉండేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. గిరిజన భూముల వివాదాలు అనేకం ఉన్నాయి. వాటిని అనుభవిస్తున్న గిరిజనేతరులను గుర్తించి ఆ భూములను గిరిజనులకే అప్పగించేందుకు పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

### భూ సంస్కరణల అమలుకు ఉన్న చట్టాలు:

1. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రా ఏరియా) ఎస్టేట్ల చట్టం (రద్దు, రైత్వారీగా మార్పు) 1948;
2. ఎ.పి. (ఆంధ్రా ఏరియా) ఇనాముల (రద్దు, రైత్వారీగా మార్పటం) చట్టం, 1956;
3. ఎ.పి. (ఆంధ్రా ఏరియా) కౌలుదారీ చట్టం, 1956
4. ఎ.పి. (తెలంగాణ ఏరియా) ఇనాముల రద్దు చట్టం, 1955
5. ఎ.పి. (తెలంగాణ ఏరియా) కౌలు, వ్యవసాయ భూముల చట్టం 1950
6. ల్యాండ్ సీలింగ్ చట్టం 1973...

రాష్ట్రంలో వ్యవసాయదారుల కన్నా వ్యవసాయ కూలీల సంఖ్యే పెరుగుతుంది. అంతంత మాత్రంగా సాగు చేస్తున్న చిన్న, సన్నకారు రైతులు అప్పుల ఊబిలో పడిఉన్న భూములను కూడ అమ్ముకొని భూమి లేని నిరుపేదలుగా మారిపోయే పరిస్థితులున్నాయి. అందువల్ల ఒక పక్క చిన్న రైతులు తమ భూమి ఆస్తిని కోల్పోకుండా లేదా దానిని తాకట్టు పెట్టే అవసరం లేకుండా ఆదాయ మార్గాలను పెంచాలి. దీనికోసం వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులు ఉపయోగించేలా సంస్కరణలు తీసుకురావడం, అవసరమైన శిక్షణ ఇప్పించి రైతుల్లోని వ్యవసాయాసక్తిని కాపాడటం, భూముల బినామీ బదిలీల వ్యవహారాలను నిశితంగా పరిశీలించి వాటిని నిషేధించడం తక్షణ కర్తవ్యాలు.

### ప్రాక్టీస్ ప్రశ్నలు

1. భూదాన ఉద్యమం ఏ సంవత్సరంలో ఎక్కడ ప్రారంభమైంది?
   - ఎ) ఏప్రిల్, 1951 తెలంగాణ ప్రాంతం
   - బి) మార్చి, 1950 రాయలసీమ
   - సి) జనవరి 22, ఆంధ్రా ప్రాంతం
   - డి) ఏదీ కాదు
2. 'హింసాయుత సాయుధ పోరాటం ద్వారా కాకుండా, అహింసా మార్గం ద్వారా దున్నేవా డికే భూమి హక్కునివ్వాలన్నది?
   - ఎ) వీరేశలింగం పంతులు

బి) అల్లూరి సీతారామరాజు

సి) పొట్టి శ్రీరాములు     డి) వినోబాభావే

3. ఆంధ్రా ప్రాంతంలో రైత్వారీ విధానాన్ని ప్రవేశ పెట్టిన బ్రిటిష్ అధికారి?

ఎ) థామస్ మన్రో     బి) కారన్‌వాలిస్

సి) విలియంబెంటిక్     డి) ఏదీ కాదు

4. ఇనాంలు అంటే?

ఎ) ఆంధ్రప్రాంతంలో పల్లకీలను మోసేవారికి ఇచ్చే బహుమతులు

బి) భూకమతాలు ప్రభుత్వ ఆధీనంలోనివి

సి) జమిందారుల ఆధీనంలోని భూములు

డి) భూ గరిష్ఠ పరిమితి కిందికి రాని భూములు

5. భూ సంస్కరణలంటే?

ఎ) ఎస్టేట్లు, జమిందారీ వ్యవస్థల రద్దు

బి) రైతులకు, ప్రభుత్వానికి మధ్యవర్తులు లేని వ్యవస్థను ఏర్పాటు చేయడం

సి) భూమి లేని పేదలకు భూ పంపిణీ

డి) పైవన్నీ

6. ఆంధ్రరాష్ట్రంలో దళారీ వ్యవస్థ రద్దుకు తెచ్చిన కౌలు సంస్కరణల చట్టాలలో మొదటి చట్టం?

ఎ) ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రా ఏరి యా) ఎస్టేట్ల (రద్దు, రైత్వారీగా మార్పు) చట్టం, 1948

బి) భూ సేకరణ చట్టం – 1894

సి) ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ఏరి యా) ఇనాముల చట్టం

డి) బి, సి

7. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రా ఏరి యా) ఎస్టేట్ల (రద్దు, రైత్వారీగా మార్పు) చట్టం 1948 ప్రకారం?

ఎ) జమిందారు రైతుగానే పరిగణించి ప్రభుత్వానికి భూమిశిస్తు చెల్లించాలి

బి) జమిందారీ విధానం రద్దు అయిన జమిందా రుకు ఉన్న భూమి మాత్రం వికేంద్రీకరణ కాలేదు

సి) ఈ భూమిని ప్రభుత్వం కూడ స్వాధీనం చేసుకోలేదు. కేవలం జమిందార్ల అధికారాలు మాత్రమే తగ్గాయి

డి) పైవన్నీ

8. 78వ రాజ్యాంగ సవరణ చట్టం ముఖ్యోద్దేశం?

ఎ) భూ సంస్కరణలకు సంబంధించి మరిన్ని అంశాలను 9వ షెడ్యూల్‌లోకి చేర్చడం

బి) బినామీ వ్యవహారాల రద్దు

సి) భూ సంస్కరణల్లో భారతదేశాన్ని అగ్రస్థా నంలో ఉంచడం

డి) పైవన్నీ

9. ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల చట్టం, 1977 లక్ష్యం?

ఎ) అర్బన్ ప్రాంతాలలో భూముల పంపిణీ

బి) ఎక్కువ భూములున్న వారి వద్ద నుంచి భూ స్వాధీనం

సి) భూమి లేని పేదలకు వ్యవసాయ భూములను, ఇళ్ల స్థలాలను ఉచితంగా ఇవ్వడం

డి) ఏవీ కావు

10. వ్యవసాయదారులలో 5 ఎకరాల కంటే తక్కువ భూమి కలిగి ఉన్నవారు, ఆంధ్రప్రదేశ్‌లో 60–65 శాతం వరకూ ఉన్నారు. ఈ వ్యత్యాసం దేనిని సూచిస్తుంది?

ఎ) భూ వికేంద్రీకరణ

బి) అసమానతలు లేని సమాజం

సి) భూ సంస్కరణలు వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత

డి) భూ కేంద్రీకరణ,సి

11. వ్యవసాయరంగంలో భూ సంస్కరణల ఆవశ్యకత ఎందుకు?

ఎ) కౌలుదారులకు జరుగుతున్న దోపిడీలు అరికట్టడం

బి) ఆధునిక పద్ధతులు ఉపయోగించి ఉత్పాద కత పెంచడం

సి) రైతులకు సామాజిక న్యాయాన్ని కల్పించి సంస్థాగత లోపాలను సవరించడం

డి) పైవన్నీ

12. భూ సంస్కరణల్లో అత్యంత కీలకమైన అంశం?

ఎ) నిజమైన సాగుదార్ల (కౌలుదార్ల)ను గుర్తించి భూ యజమాన్య హక్కులను కల్పించడం

బి) భూదానోద్యమం

సి) సహకార రంగ అభివృద్ధి     డి) ఏదీ కాదు

13. 1928లో ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాన్ని ఏర్పాటు చేసింది?

ఎ) పెండేకంటి వెంకట సుబ్బయ్య

బి) ఆచార్య రంగా     సి) రంప పితూరి

డి) పి. సుందరయ్య

14. తెలంగాణాలో 1907లో 12 సంవత్సరాలుగా (వ్యవసాయం) సాగు చేస్తున్న వారికి శాశ్వత కౌలుదార్లుగా గుర్తించిన చట్టం?

ఎ) మల్ఘుజారీ ల్యాండ్ రెవెన్యూ చట్టం

బి) కౌలుదార్ల రక్షిత చట్టం

సి) జాగీర్దారుల చట్టం     డి) బి,సి

15. మన రాష్ట్రంలో భూ గరిష్ఠ పరిమితి చట్టం అమలులోకి ఎప్పుడు వచ్చింది?

ఎ) 1970     బి) 1961     సి) 1972     డి) 1973

16. ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణల అమలుకు స్ఫూర్తి ?

ఎ) రైతాంగ ఉద్యమాలు

బి) నక్సలైటు ఉద్యమం

సి) ఎ, బి     డి) ల్యాండ్ సీలింగు చట్టం

**జవాబులు**

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | D | A | A | D | A | D | A | C | A | D | A | B | A | D | C |

# భారతదేశంలో ప్రభుత్వ రుణాలు... సేకరణ

కేంద్ర ప్రభుత్వ రుణం 1990-91లో రూ.3,14,558 కోట్ల నుంచి 2007-08లో రూ. 27,44,442 కోట్లకు పెరిగింది. ఆర్థిక కార్యకలాపాల్లో ప్రభుత్వం తన పాత్ర తగ్గించుకొన్నప్పటికీ ఇటీవల కాలంలో ప్రభుత్వ వ్యయంలో గణనీయమైన పెరుగుదల సంభవించింది. పెరుగుతున్న వ్యయానికి సరిపోయేవిధంగా పన్నుల ద్వారా రాబడి పెంచుకోవడానికి పరిమితులు ఉన్నాయి. ప్రజల సామర్థ్యానికి తగ్గట్లుగా వాస్తవ పన్ను చేరినట్లయితే, అదనపు వనరుల సమీకరణకు పన్నులపై ఆధారపడటం సమంజసం కాదు. వనరుల సమీకరణకు వివిధ రుణ సేకరణ మార్గాలు అవలంబించడం ప్రభుత్వానికి పెద్ద కష్టం కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం రుణం 2007-08 నాటికి రూ. 38,49,116 కోట్లకు పెరిగింది.

కేంద్ర ప్రభుత్వ రుణాలను 3 కేటగిరీలుగా విభజించవచ్చు.

1. అంతర్గత రుణం
2. బహిర్గత రుణం
3. ఇతర రుణాలు

### అంతర్గత రుణం:

ఈ రుణంలో 1) ప్రస్తుత మార్కెట్ రుణాలు 2) బాండ్లు 3) ట్రెజరీ బిల్లులు 4) ప్రత్యేక ఫ్లోటింగ్, ఇతర రుణాలు 5) రిజర్వ్ బ్యాంకుకు జారీ చేసే ప్రత్యేక సెక్యూరిటీలు 6) వేస్ అండ్ మీన్స్ రుణాలు 7) చిన్న మొత్తాల పొదుపు 8) ప్రావిడెంట్ ఫండ్ 9) రిజర్వ్ నిధి, డిపాజిట్లు కలిసి ఉంటాయి.

### మార్కెట్ రుణాలు:

ఈ రుణాలను బహిరంగ మార్కెట్లో సెక్యూరిటీల అమ్మకం ద్వారా కేంద్ర ప్రభుత్వం సమీకరిస్తుంది. వీటి కాలపరిమితి 12 నెలలు లేదా అంతకు మించి ఉంటుంది. మార్కెట్ రుణాలు, బాండ్ల ద్వారా కేంద్ర ప్రభుత్వం 1990-91లో రూ.1,39,407 కోట్లు సమీకరించగా 2007-08 బడ్జెట్‌లో వీటి విలువ రూ.15,63,482 కోట్లకు పెరిగింది.

### ట్రెజరీ బిల్లులు:

రెవెన్యూ, వ్యయం మధ్య ఖాళీ భర్తీచేయడానికి ప్రభుత్వానికి స్వల్పకాల నిధులుగా ట్రెజరీ బిల్లులు ఉపయోగపడతాయి. వీటి మెచ్యూరిటీ కాలం 91 లేదా 182 లేదా 364 రోజులు. ట్రెజరీ బిల్లులను రిజర్వ్ బ్యాంక్, రాష్ట్ర ప్రభుత్వాలు, వాణిజ్య బ్యాంకులకు ప్రభుత్వం జారీ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ట్రెజరీ బిల్లుల ద్వారా 1990-91లో రూ. 8031 కోట్లు సేకరించగా 2007-08లో ఈ మొత్తం రూ. 96,284 కోట్లకు పెరిగింది.

### వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌లు:

భారత ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు నుంచి స్వల్పకాల వ్యయ అవసరాల నిమిత్తం వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు పొందుతుంది. 1990-91లో రిజర్వ్ బ్యాంకు నుంచి పొందిన మొత్తం ఈ రూపేణా రూ. 14,597 కోట్లు కాగా 2007-08లో రూ. 1,20,485 కోట్లకు పెరిగింది.

### చిన్న మొత్తాల పొదుపు:

ఇటీవల కాలంలో చిన్నమొత్తాల పొదుపులో గణనీయమైన పెరుగుదల సంభవించింది. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య ఆదాయాల పెరుగుదలతో పాటు ప్రభుత్వం అనేక ప్రోత్సాహక పథకాలు ప్రవేశపెట్టడం వల్ల చిన్న మొత్తాల పొదుపు పెరుగుదల సాధ్యమైంది. కేంద్ర ప్రభుత్వం చిన్న మొత్తాల పొదుపును తన వ్యయ అవసరాల కోసం సమీకరిస్తుంది. 1970-71లో ఈ రూపేణా సేకరించిన రుణం రూ. 2,209 కోట్లు కాగా 2007-08 బడ్జెట్‌లో ఈ మొత్తం రూ. 5,33,739 కోట్లకు పెరిగింది.

### ప్రావిడెంట్ ఫండ్:

ప్రావిడెంట్ ఫండ్‌ను రెండు కేటగిరీలుగా విభజించవచ్చు. అవి 1) రాష్ట్ర ప్రావిడెంట్ ఫండ్ 2) పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్

1950-51లో స్టేట్ ప్రావిడెంట్ ఫండ్‌ను రూ.95 కోట్ల మొత్తంతో ప్రారంభించారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం 1968 ప్రకారం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌ను సామాన్య ప్రజల లబ్ధి కోసం ప్రారంభించారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లోని డిపాజిట్లు 15 ఏళ్ల తర్వాత తిరిగి చెల్లిస్తారు. ఈ డిపాజిట్ మొత్తం నుంచి రుణాలు తీసుకోవడానికి అనుమతిస్తారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వద్దనున్న Outstanding 1990-91లో రూ.11,670 కోట్లు కాగా 2007-08లో రూ.76,262 కోట్లకు పెరిగింది.

### రిజర్వ్ నిధులు, డిపాజిట్లు:

వీటిని రెండు కేటగిరీలుగా విభజించవచ్చు.

1) వడ్డీతో కూడుకొన్నవి, 2) వడ్డీ లేనివి

వీటిలో రైల్వే డిపార్ట్‌మెంట్‌లో రిజర్వ్ నిధులు, పోస్ట్ అండ్ టెలికమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్‌లోని రిజర్వ్ నిధులు, లోకల్ ఫండ్, డిపార్ట్‌మెంటల్, జ్యుడీషియల్, సివిల్ డిపాజిట్లు కలిసి ఉంటాయి.

**విదేశీ రుణం:** అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థికాభివృద్ధి తొలిదశలో విదేశీ సహాయం అవసరం అవుతుంది. ఆర్థికాభివృద్ధిలో భాగం

**పట్టిక: 1 రాష్ట్ర ప్రభుత్వాల రుణ స్థితి**

(కేంద్ర ప్రభుత్వం నుంచి పొందిన అడ్వాన్స్‌లు మినహా)

| | మార్చి చివరి నాటికి out standing మొత్తం 1990-91 | 2000-01 | 2005-06 | 2007-08 బడ్జెట్ అంచనా (రూ.లు కోట్లలో) |
|---|---|---|---|---|
| ఎ) మార్కెట్ రుణాలు, బాండ్లు | 15712 | 86829 | 250639 | 291332 |
| బి) ఆర్‌బిఐ వద్ద నుంచి వేస్, మీన్స్ అడ్వాన్సులు | 1050 | 6559 | -743 | -603 |
| సి) ప్రావిడెంట్ ఫండ్ | 16861 | 93629 | 142349 | 165632 |
| డి) బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి రుణాలు | 2513 | 29213 | 68127 | 81334 |
| ఇ) ఎన్ఎస్ఎస్ఎఫ్‌కు జారీ చేసే ప్రత్యేక సెక్యూరిటీలు | - | 59022 | 310158 | 422503 |
| ఎఫ్) రిజర్వ్ నిధులు, డిపాజిట్లు | 18498 | 82910 | 132102 | 144476 |
| మొత్తం | **54634** | **358162** | **902632** | **1104674** |

ఆధారం: Public Finance statistics, ministry of finance p.100

గా వివిధ ఉత్పాదక రంగాలపై హెచ్చుస్థాయిలో పెట్టుబడులు, మూలధన పరికరాలు, యంత్రాల కొనుగోలు కోసం, చెల్లింపుల శేషంలోని లోటును తొలగించుకోవడానికి విదేశీ సహాయం అవసరం. కేంద్ర ప్రభుత్వ విదేశీ రుణం 1990-91లో రూ.31,525 కోట్ల నుంచి 2007-08లో రూ. 1,11,245 కోట్లకు పెరిగింది.

## రాష్ట్ర ప్రభుత్వాల రుణసేకరణ:

పెరుగుతున్న వ్యయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్ర ప్రభుత్వం మాదిరే రుణాలు సమీకరించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాల రుణ మార్గాలను 4 కేటగిరీలుగా విభజించవచ్చు. అవి 1. అంతర్గత రుణం 2. కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు, అడ్వాన్సులు 3. ప్రావిడెంట్ ఫండ్ 4. జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధికి ప్రత్యేక సెక్యూరిటీలు జారీ చేయడం.

రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం రుణంలో పెరుగుదల ఎక్కువగా ఉన్నట్లు పట్టిక-1 ద్వారా తెలుస్తోంది. 1971లో రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం రుణం రూ. 8749 కోట్లు కాగా 2007-08లో ఈ మొత్తం రూ. 11,04,674 కోట్లకు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ రుణ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం నుంచి పొందిన రుణాలు, అడ్వాన్సులు ఎక్కువగా ఉంటాయి. 1971లో రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం రుణంలో కేంద్ర ప్రభుత్వం నుంచి పొందిన రుణాలు, అడ్వాన్స్‌ల వాటా 73 శాతం కాగా 2007-08 బడ్జెట్‌లో సుమారు 40 శాతం వరకు ఉంది.

## ప్రభుత్వ రుణ సేకరణ - ప్రయోజనాలు

1. ఎటువంటి ప్రతిఫలం ఇవ్వలేని మూలధన వ్యయం నిరుపయోగంగా ఉంటుంది. పన్నుల సేకరణ ద్వారా ఇలాంటి వ్యయం కోసం పన్నురేట్లను పెంచాల్సి ఉంటుంది. తరచుగా వనరుల సమీకరణలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. అధిక పన్నురేట్లు ఆర్థికాభివృద్ధికి ప్రతికూలంగా పరిణమించవచ్చు. కాబట్టి ఇతర రుణమార్గాల ద్వారా రుణసేకరణ శ్రేయస్కరం.

2. తిరోగమన ఆర్థిక వ్యవస్థలో, సార్థక డిమాండ్ లోపించినపుడు ప్రభుత్వం లోటు బడ్జెట్ విధానం ద్వారా సమష్టి డిమాండ్ పెంపునకు ప్రయత్నిస్తోంది. తమ బడ్జెట్‌లో లోటును భర్తీ చేసుకోవడానికి ప్రభుత్వాలు తరచుగా వివిధ మార్గాల్లో రుణసేకరణకు ప్రయత్నిస్తాయి. స్థూల ఆర్థిక స్థిరీకరణ సాధన దిశగా ప్రభుత్వ రుణసేకరణ సత్ఫలితాలనిస్తుంది.

3. యుద్ధాలు అత్యవసర వ్యయాలను ప్రభుత్వం రుణాల సేకరణ ద్వారానే తీర్చుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఆర్థిక, రాజకీయ, నైతిక విలువల దృష్ట్యా ఇది సమంజసం. స్వాతంత్ర్యానంతరం మన దేశంలో యుద్ధ వ్యయం రుణ-జీడీపీ నిష్పత్తిలో కొద్ది పాత్రనే కలిగి ఉంది.

4. రాబడి నుంచే ప్రభుత్వం రక్షణ, లా అండ్ ఆర్డర్, సాధారణ పరిపాలనపై వ్యయం చేయాల్సి ఉంటుంది. మానవాభివృద్ధి కోసం చేసే వ్యయం ఆర్థిక వ్యవస్థపై అనుకూల ప్రభావాన్ని చూపిస్తుంది కాబట్టి వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వం రుణాలను సేకరించాలి. విద్య, ఆరోగ్య రంగాలపై వ్యయం చేయడం వల్ల మానవ వనరుల నాణ్యత పెరిగి ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.

## చైనా అంతర్గత రుణ సమస్య:

నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ 'బడ్జెటరీ వర్క్ కమిటీ' గణాంకాల ప్రకారం 2004 చివరి నాటికి చైనా జాతీయ రుణం 2.96 ట్రిలియన్ యువాన్ (370 బిలియన్‌ల అమెరికా డాలర్లు)కు చేరుకుంది. ఈ మొత్తంలో స్వదేశీ రుణం 2.88ట్రిలియన్ యువాన్. చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం మొత్తం రుణం 2005లో 3.26 ట్రిలియన్ యువాన్‌లకు పెరిగింది. జాతీయకోశ విధానం, ద్రవ్యవిధానం అమలులో ఏర్పడే అగాధాన్ని భర్తీ చేయడానికి రుణాన్ని చైనా సాధనంగా ఉపయోగించుకుంటోంది.

1990వ దశకం మధ్య వరకు చైనా ప్రభుత్వ ఆధీనంలోని బ్యాంకులు ప్రభుత్వ ఆర్థిక విధానాలకు అవసరమైన నిధులు కేటాయించేవి.

ఆర్థిక రంగంలో 1955లో చైనా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టింది. ఈ సంస్కరణలు ప్రభుత్వ బాండ్ల స్వదేశీ మార్కెట్ అభివృద్ధికి ఎంతో చేయూతనిచ్చాయి. బాండ్ మార్కెట్‌ను రెండు కేటగిరీలుగా విభజించవచ్చు. అవి 1. ప్రభుత్వ బాండ్లు 2. కార్పొరేట్ బాండ్లు. ఏప్రిల్ 28, 2003న కేంద్ర బ్యాంకుపై పర్యవేక్షణ కోసం చైనా బ్యాంకింగ్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసింది, చైనా కేంద్ర బ్యాంకు స్థూల ఆర్థిక వ్యవస్థ, కరెన్సీ విధానంపై దృష్టి నిలిపేలా, బ్యాంకుపై పర్యవేక్షణ సమర్థంగా ఉండేలా చూడటానికి రెగ్యులేటరీ కమిషన్ లాంటి సంస్కరణలను చైనా ప్రవేశపెట్టింది. బ్యాంకులపై పర్యవేక్షణ, అసెట్ యాజమాన్య కంపెనీలు, ట్రస్ట్, పెట్టుబడి కంపెనీలు అదే విధంగా డిపాజిట్లు వసూలు చేసే ఫైనాన్స్ సంస్థలపై నియంత్రణను ఈ కమిషన్ చేపడుతుంది.

వాణిజ్య బ్యాంకులతో పాటు ప్రత్యేకంగా దీర్ఘకాల అభివృద్ధి, పరపతి బ్యాంకు, ఎగుమతి దిగుమతి బ్యాంక్, వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులను చైనా ఏర్పాటు చేసింది. కొంత మూలధనాన్ని బాండ్లు, స్టాక్ ఇష్యూల ద్వారా సేకరించడానికి చైనా చిన్న బ్యాంకులను అనుమతించింది.

చైనా రుణంలో ఎక్కువ భాగం స్థానికంగా భౌతిక అవస్థాపన సౌకర్యాలపై వెచ్చించింది. గత రెండు దశాబ్దాలుగా సంస్కరణల యుగంలో సాంఘిక అవస్థాపన నిర్లక్ష్యానికి గురైంది. అధికారికంగా చైనా ప్రభుత్వ మొత్తం ద్రవ్యలోటు జీడీపీలో 55 శాతంగా ఉంది. ప్రపంచబ్యాంకు అంచనా ప్రకారం చైనా ప్రభుత్వ మొత్తం రుణం జీడీపీలో 100 శాతానికి చేరుకుంది.

RAMAKRISHNA

# ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ సబ్సిడీలు

దేశ జనాభాలో అతితక్కువ ఆదాయంతో దారిద్ర్యరేఖకు దిగువన నేటికీ 27.5 శాతం ప్రజలు నివసిస్తున్నారు. వీరిలో వ్యవసాయ రంగం మీద ఆధారపడినవారే ఎక్కువగా ఉండటం గమనార్హం. వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం చిన్న, సన్నకారు రైతులకు ఎటూ సరిపోని పరిస్థితి. దీనికి తోడు వ్యవసాయ ఉత్పత్తులకు అవసరమైన ఉత్పత్తి కారకాలు-ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, విద్యుత్ మొదలైనవాటి ధరలు పెరగడంతో ఉత్పత్తి ఖర్చులు పెరుగుతూ వస్తున్నాయి. తక్కువ ధరలకు ఆయా వస్తువులను వ్యవసాయ దారులకు అందించి, ఆ తేడా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. దీనినే సబ్సిడీ విధానమంటారు. ఏటా ప్రభుత్వం 25 వేల కోట్ల రూపాయలు సబ్సిడీలపై ఖర్చు చేస్తుందని అంచనా. అయితే సబ్సిడీల వల్ల ధనిక రైతులే లబ్ధి పొందుతున్నారనే వాదన కూడా ఉంది.

వ్యవసాయ విద్యుత్ వినియోగంపై పూర్తి సబ్సిడీ ప్రకటించిన ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం దేశంలోనే ఒక వినూత్న పరిణామం. రూ. 1259 కోట్ల రూపాయల రైతుల విద్యుత్ బకాయిలను ప్రభుత్వం మాఫీ చేసింది. నెలకు 15 యూనిట్లకు మించకుండా విద్యుత్‌ను వాడుకుంటున్న 14 లక్షల మంది పేద వినియోగదారులకు నెలకు 10 రూపాయల సబ్సిడీని సమకూర్చుతోంది. వ్యవసాయానికి 7 గంటలు విద్యుత్ సరఫరా, గ్రామీణ ప్రాంతాల్లో నర్సరీలకు ఉచిత విద్యుత్ అందించడం, ఎత్తిపోతల పథకాల ద్వారా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా మొదలగువాటికి అవసరమైన బడ్జెట్ కేటాయింపులు జరిగాయి.

ఎరువుల సబ్సిడీల ద్వారా రాష్ట్రప్రభుత్వం రైతులకు ఎంతో ఆర్థిక ఉపశమనం కల్పిస్తోంది. దేశం మొత్తం ఎరువుల సబ్సిడీలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ వాటా 1990-91లో 13 శాతం ఉండగా 2002-03 నాటికి 10.3 శాతంగా ఉంది. ప్రాంతాల వారీగా చూస్తే మధ్య కోస్తా ఆంధ్రరైతులు 1990-91లో 28.5 శాతం, 2002-03లో 25.23 శాతంతో మిగతా ప్రాంతాల వారికంటే ఎక్కు వ ఎరువుల సబ్సిడీలను పొందారు.

2007-08లో రాష్ట్ర వ్యవసాయ శాఖ విత్తనాల సబ్సిడీకి రూ. 93.9 కోట్లు కేటాయించింది. రైతులకు అవసరమైన విత్తనాల్లో 75 శాతం ప్రభుత్వపరంగా సరఫరా చేయాలని నిర్ణయించారు. పంటమార్పిడి పథకం కింద 50 శాతం సబ్సిడీపై సరఫరా చేసేందుకు రూ.30 కోట్లు కేటాయించారు. రైతులకు సుమారు 2 లక్షల ఆధునిక వ్యవసాయ యంత్రసామగ్రిని సబ్సిడీపై సరఫరా చేసేందుకు రూ. 65.5 కోట్లు కేటాయించారు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. దేశంలో వ్యవసాయరంగ సబ్సిడీల భారం ప్రస్తుతం ఎన్ని కోట్ల రూపాయలకు చేరిందని ఇటీవల ప్రధానమంత్రి అన్నారు?
   ఎ) రూ.లక్షకోట్లు బి) రూ.75 వేల కోట్లు
   సి) రూ.60 వేల కోట్లు డి) రూ.2 లక్షల కోట్లు
2. వస్తు, సేవల అసలు ఉత్పత్తి వ్యయం కన్నా తక్కువ వసూలు చేసి ఆ తేడాను ప్రభుత్వమే భరిస్తే దానిని ఏమంటారు?
   ఎ) రుణసహాయం బి) గ్రాంట్లు
   సి) సబ్సిడీలు డి) ప్రత్యేక పథకాలు
3. ప్రభుత్వం మాఫీ చేసిన రైతుల విద్యుత్ బకాయిలు..?
   ఎ) రూ.1259 కోట్లు బి) రూ.1000 కోట్లు
   సి) రూ. 800 కోట్లు డి) ఏదీ కాదు
4. కింది ఎత్తిపోతల పథకాల్లో వేటి కింద వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం 2007-08లో నిర్ణయించింది?
   ఎ) ఆలీసాగర్ బి) తాడిపుడి
   సి) గోదావరి డి) అన్నీ
5. రాష్ట్రంలో విద్యుత్ సబ్సిడీ అదనపు ఆర్థిక భారం ప్రభుత్వంపై ఎక్కువ కావడానికి కారణం?
   ఎ) విద్యుత్ చార్జీలను పెంచరాదన్న ప్రభుత్వ నిర్ణయం
   బి) విద్యుత్ ఉత్పత్తులు తక్కువ కావడం వల్ల
   సి) విద్యుత్ వినియోగం ఎక్కువ కావడం వల్ల
   డి) ఏవీ కావు
6. ఎరువుల సబ్సిడీలో అతితక్కువ వాటాశాతం ఉన్న ప్రాంతం?
   ఎ) రాయలసీమ బి) ఉత్తర కోస్తా
   సి) దక్షిణ కోస్తా డి) దక్షిణ తెలంగాణ
7. సాగునీటి సబ్సిడీలు అత్యధికంగా పొందుతున్న ప్రాంతం?
   ఎ) మధ్య కోస్తాఆంధ్ర బి) కోస్తాఆంధ్ర
   సి) ఉత్తర తెలంగాణ డి) మధ్య తెలంగాణా
8. రాష్ట్రప్రభుత్వం ఇతర వ్యవసాయ కార్యక్రమాల కింద ప్రకటించిన సబ్సిడీలు?
   ఎ) పంటమార్పిడి పథకం
   బి) వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ
   సి) ఎ, బి డి) ఏదీ కాదు
9. రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ సబ్సిడీ పొందుతున్న ప్రాంతం?
   ఎ) దక్షిణ తెలంగాణ బి) మధ్య తెలంగాణ
   సి) ఉత్తర తెలంగాణ డి) దక్షిణ కోస్తాఆంధ్ర

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | C | A | D | A | B | A | C | A |

# ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పరపతులు... సబ్సిడీలు

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వ్యవసాయ రంగంలో అభివృద్ధి నిరంతరం జరగాలి. అధిక వ్యవసాయ రాబడులు సాధిస్తేనే ఈ రంగంపై జీవించే వారి ప్రమాణాలు వృద్ధి చెందడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థతోపాటు మిగతా రంగాలైన పరిశ్రమలు, సేవల ఉత్పత్తులు కూడా పెరుగుతాయి.

మన దేశంలో ఇప్పటికీ 80 శాతం వ్యవసాయదారులు బ్యాంకింగ్ ప్రయోజనాలు పొందలేకపోతున్నారని సాక్షాత్తు ప్రధానమంత్రే అన్నారు. రైతులు ఇంకా వడ్డీ వ్యాపారస్తులపైనే ఆధారపడుతున్నారు. మన రాష్ట్రంలో బ్యాంకింగ్ పరిసరాలకు రాని రైతులు 12 లక్షల మంది ఉన్నట్లు అంచనా.

### వ్యవసాయాభివృద్ధి-విత్త వనరులు

వ్యవసాయ రంగం అభివృద్ధిలో విత్త వనరుల ప్రాముఖ్యం చాలా ఉంది. వడ్డీ వ్యాపారస్తుల నుంచి విముక్తి లభించడానికి సంస్థాగతమైన పరపతి సహాయాన్ని రైతులకు ప్రభుత్వం అందిస్తోంది. స్వల్పకాలిక రుణాలు ( 2 నుంచి 5 ఏళ్ల లోపు చెల్లించాల్సినవి), దీర్ఘకాలిక రుణాలు (15 నుంచి 20 ఏళ్ల లోపు చెల్లించాల్సినవి) అనే రెండు రకాలైన పరపతి సౌకర్యాలు ప్రభుత్వ బ్యాంకులు, సహకార వ్యవస్థల ద్వారా రైతులకు సమకూరుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 5819 బ్యాంకు శాఖల్లో 2829 శాఖల వరకు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. రైతాంగానికి 7 శాతం వడ్డీకే పంట రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది.

### సహకార రుణాలు:

మూడంచెల సహకార వ్యవస్థ ద్వారా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా స్థాయిలో సెంట్రల్ కోపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర స్థాయిలో స్టేట్ కోపరేటివ్ బ్యాంకు(ఆప్కాబ్)లను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆప్కాబ్ ఆధ్వర్యంలో 22 జిల్లా సహకార బ్యాంకులు, 2940 ప్రాథమిక సహకార సంఘాల ద్వారా స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను రైతాంగానికి అందిస్తున్నారు. 2007-08లో అదనంగా 3 లక్షల మంది వ్యవసాయదారులకు రుణ పరపతి సహాయాన్ని కల్పించాలని నిర్ణయించారు. 40 లక్షలకు పైగా కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేసి రూ. 195 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. ఏక గవాక్ష పరపతి పంపిణీ విధానం ద్వారా వ్యవసాయదారులకు పరపతులు ఒకేచోట కల్పించడానికి ఏర్పాటు చేశారు.

2008-09లో ఆంధ్రప్రదేశ్ క్రాప్ లోన్ల కింద రూ. 16,469 కోట్లు, వ్యవసాయ టర్మ్ లోన్ల కింద రూ. 2869 కోట్లు అందించారు. ఆప్కాబ్ ద్వారా 2008-09లో దీర్ఘకాలిక రుణాలు రూ. 355.41 కోట్లు మంజూరు చేయగా, ఇందులో రూ. 96.7 కోట్లు మైనర్ ఇరిగేషన్, ఫార్మ్ మెకనైజేషన్, డైరీ, హార్టికల్చర్, ఫిషరీలకు అందజేశారు. స్వయం సహాయక బృందాలకు రూ.74.7 కోట్లు, రైతుమిత్ర గ్రూపులకు (RMGs) రూ.7.01 కోట్లు మంజూరు చేశారు. ఖరీఫ్ రుణాల కింద రూ.1827 కోట్లు ప్రాథమిక సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల రుణాలను 2008-09 లో అందజేశారు. (ఎ.పి. ఎకనామిక్ సర్వే, 2008-09).

పై పట్టికను గమనిస్తే 2007-08 నాటికి మొత్తం వ్యవసాయ పరపతుల్లో వాణిజ్య బ్యాంకుల వాటా 63.6 శాతం, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల వాటా 16.8 శాతం, సహకార సంఘాల వాటా సగటున 19.7 శాతంగా ఉన్నాయి. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యులకు 41.02 లక్షల కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేశారు. చిన్న నీటిపారుదలకు, సాంకేతిక బిందు సేద్యాలకు, డైరీ ఉత్పత్తులకు రైతులు పరపతులు పొందుతున్నారు. ప్రొఫెసర్ వైద్యనాథన్ సిఫార్సుల మేరకు ప్రైమరీ అగ్రికల్చరల్ కమిటీల సంఖ్యను 4465 నుంచి 2940కు కుదించారు.

రైతులను ఆదుకోవడంలో బ్యాంకులు తమ బాధ్యత మరువకూడదు. బడుగు రైతులకు పంట పండించే ప్రతీ దశలోను రుణం అవసరం ఉంటుంది. నాట్లు వేయడానికి ముందు ఉత్పాదక వ్యయాలు, పంటలు చేతికొచ్చిన తర్వాత నిల్వ చేయడం, మార్కెట్ తరలింపు దశల్లో రైతుకు ఆర్థిక సహాయం ఎంతో అవసరం. రుణ పంపిణీ విధానాన్ని మరింత సరళతరం చేయాల్సిన అవసరం ఉంది. కౌలుదార్లకు రుణాలు లభించకపోవడం, ఇతర బ్యాంకుల్లో రుణాలు లేవనే ధ్రువపత్రం తెచ్చుకోవడం వంటి సమస్యలను రైతులు నిత్యం ఎదుర్కొంటున్నారు. రైతులకు అందజేస్తున్న రుణాలు సరిపోవడం లేదనే అభిప్రాయం కూడా ఉంది. 2009-10లో రూ.55,500 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

2007-08లో రుణ పంపిణీ లక్ష్యం రూ.26, 838 కోట్లుగా ఉన్నప్పటికీ ఇందులో సగం మాత్రమే బ్యాంకులు అందించగలిగాయి. ప్రస్తుతం 2009 -10 వ్యవసాయ రుణాల లక్ష్యమైన రూ.55,500 కోట్లు వితరణ బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ లెవెల్ బ్యాంకర్ల సమావేశం ఏర్పాటుచేసింది.

**వ్యవసాయ పరపతులు (రూపాయలు కోట్లలో)**

| సంవత్సరం | వాణిజ్య బ్యాంకులు | రీజనల్ రూరల్ బ్యాంకులు | సహకార బ్యాంకులు | మొత్తం |
|---|---|---|---|---|
| 1999-00 | 2733 | 518 | 1847 | 5158 |
| 2001-02 | 3918 | 1099 | 2268 | 7285 |
| 2003-04 | 5041 | 1168 | 2810 | 9019 |
| 2005-06 | 10037 | 2817 | 3126 | 15980 |
| 2007-08 | 14394 | 3797 | 4459 | 22650 |
| 2008-09 | 12342 | 3298 | 3298 | 19338 |

మూలం: ఎ.పి. ఎకనామిక్ సర్వే, 2008-09

## వ్యవసాయ సబ్సిడీలు:

దేశ జనాభాలో అతి తక్కువ ఆదాయాలతో దారిద్ర్యరేఖకు దిగువన నేటికీ 27.5 శాతం ప్రజలు నివసిస్తున్నారు. వీరిలో వ్యవసాయరంగం మీద ఆధారపడ్డ వారే ఎక్కువగా ఉండటం గమనార్హం. వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం చిన్న, సన్నకారు రైతులకు ఎటూ సరిపోని పరిస్థితి. దీనికి తోడు వ్యవసాయ ఉత్పత్తులకు అవసరమైన ఉత్పత్తి కారకాలు-ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, విద్యుత్ మొదలైనవాటి ధరలు పెరగడంతో ఉత్పత్తి, ఖర్చులు పెరుగుతూ వస్తున్నాయి. తక్కువ ధరలకు ఆయా వస్తువులను వ్యవసాయదారులకు అందించి, ఆ తేడా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. దీన్నే సబ్సిడీ విధానమంటారు. ఏటా ప్రభుత్వం 25 వేల కోట్ల రూపాయలు సబ్సిడీలపై ఖర్చు చేస్తున్నట్లు అంచనా. సబ్సిడీల వల్ల ధనిక రైతు మాత్రమే లబ్ధి పొందుతున్నారనే వాదన కూడా ఉంది.

## విద్యుత్ సబ్సిడీ

వ్యవసాయ విద్యుత్ వినియోగంపై పూర్తి సబ్సిడీ ప్రకటించి, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం దేశంలోనే ఒక వినూత్న పరిణామం. రూ.1259 కోట్ల రైతుల విద్యుత్ బకాయిలను ప్రభుత్వం రద్దు చేసింది. నెలకు 15 యూనిట్లకు మించకుండా విద్యుత్‌ను వాడుకుంటున్న 14 లక్షల మంది పేద వినియోగదారులకు నెలకు 10 రూపాయల సబ్సిడీని సమకూర్చుతుంది. వ్యవసాయానికి 7 గంటలు రొటేషన్ పద్ధతిన, గ్రామీణ ప్రాంతాల్లో నర్సరీలకు ఉచితంగా సమకూర్చడం, ఎత్తిపోతల పథకాల ద్వారా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరాకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించారు.

## ఎరువుల సబ్సిడీ

ఎరువుల సబ్సిడీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎంతో ఆర్థిక ఉపశమనం కలిగిస్తోంది. 60 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఖరీఫ్, రబీ సీజన్లలో ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల వినియోగం జరుగుతుంది. (ఎ.పి. ఆర్థిక సర్వే 2008-09). దేశం మొత్తం ఎరువుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం. 2007-08లో విత్తనాల సబ్సిడీలకు రూ.93.8 కోట్లు కేటాయించారు. రైతులకు అవసరమైన విత్తనాల్లో 75 శాతం ప్రభుత్వ పరంగా సరఫరా చేయాలని నిర్ణయించారు. 2008-09లో రూ.11. 134 లక్షల విలువైన సబ్సిడీతో 5.95 లక్షల క్వింటాళ్ల విత్తనాలను ప్రభుత్వం పంపిణీ చేసింది.

## మాదిరి ప్రశ్నలు

1. NABARD నేరుగా వీటికి అప్పు ఇస్తుంది? (2008 గ్రూప్-2)
   ఎ) చిన్న రైతులకు  బి) గ్రామ చేతిపని వారికి
   సి) చిన్న వ్యాపారులకు  డి) పై వాటిలో దేనికి కాదు
2. రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ పరపతి కోసం సహకార రంగంలో ఏర్పాటు చేసిన బ్యాంకు?
   ఎ) ఏపీ కోపరేటివ్ బ్యాంకు  బి) రాష్ట్ర మార్ట్‌గేజ్ బ్యాంకు
   సి) నాబార్డ్  డి) రాష్ట్ర వ్యవసాయ బ్యాంకు
3. గ్రామ స్థాయిలో ఉండే సహకార బ్యాంకులను ఏమంటారు?
   ఎ) ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీలు
   బి) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
   సి) ప్రైమరీ రూరల్ బ్యాంకులు
   డి) ఏదీ కాదు
4. ప్రభుత్వమే రైతులకు నేరుగా వ్యవసాయ పరపతి సౌకర్యాలను కల్పించడంలో ముఖ్యోద్దేశం?
   ఎ) వ్యవసాయ రంగాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించడం వల్ల
   బి) వడ్డీ వ్యాపారస్తుల నుంచి రైతులకు విముక్తి సాధించడం
   సి) ఎ, బి  డి) ఏదీ కాదు
5. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గ్రామీణ బ్యాంకుల శాఖలు?
   ఎ) 5819  బి) 2829
   సి) 2500  డి) 1900
6. మూడంచెల సహకార పరపతి వ్యవస్థలో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బ్యాంకు?
   ఎ) జిల్లా కోపరేటివ్ కేంద్ర బ్యాంకు
   బి) ప్రైమరీ బ్యాంకు
   సి) భూమి తనఖా బ్యాంకు
   డి) ఏదీ కాదు
7. వ్యవసాయ రుణాలు అందించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ స్థానం?
   ఎ) ప్రథమ  బి) ద్వితీయ
   సి) తృతీయ  డి) చివరి
8. నాబార్డ్ ప్రత్యేకత?
   ఎ) ఇది జాతీయ స్థాయిలో వ్యవసాయ, గ్రామీణాభివద్ధికి తోడ్పడే అపెక్స్ బ్యాంకు
   బి) వ్యవసాయ పరపతినిచ్చే బ్యాంకులకు రీఫైనాన్స్ చేయడం
   సి) ఎ, బి  డి) ఆర్‌బీఐకి రుణాలిస్తుంది
9. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు రుణ సహాయం అందిస్తున్న సంస్థ/సంస్థలు?
   ఎ) వాణిజ్య బ్యాంకులు
   బి) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
   సి) ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులు
   డి) అన్నీ

**Answers**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | డి | 2 | ఎ | 3 | ఎ | 4 | సి | 5 | బి |
| 6 | ఎ | 7 | ఎ | 8 | సి | 9 | డి | | |

# ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాల వృద్ధి, స్వరూపం

సహకార రంగానికి సంబంధించి బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగ సంస్కరణలలో భాగంగా 'సహకారం' అంశాలను 1919లో ప్రావిన్స్‌లకు బదిలీ చేశారు. దీంతో 1932లో హైదరాబాద్, మద్రాస్, బొంబాయి, బీహార్, ఒరిస్సా (ప్రావిన్స్) రాష్ట్రాల్లో సహకార సంఘాల చట్టాలు రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల నిబంధనల చట్టం 1964 అమలులోకి వచ్చిన తర్వాత ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు వేర్వేరుగా ఉన్న సహకార సంఘాల చట్టాలను రద్దు చేశారు. 2001లో 1964 సహకార చట్టానికి 42 సవరణలు చేశారు. ఈ సవరణల పర్యవసానం రాష్ట్రమంతటికీ రిజిస్ట్రార్ నియామకం, సంఘాల రిజిస్ట్రేషన్ సులభతరం చేయడం మొదలైన అంశాలున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో సహకార రంగ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఎందరో మహానుభావుల కృషి ఉంది. వీరిలో మద్రాస్ ప్రొవెన్షియల్ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షుడిగా 1926లో పని చేసిన రామదాసు పంతులు, 'సహకార' పత్రిక, కృష్ణాజిల్లా కోఆపరేటివ్ బ్యాంకును స్థాపించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, హైదరాబాద్ కేంద్ర కో-ఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడిగా పని చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ, వావిలాల గోపాలకృష్ణయ్య, పెండేకంటి వెంకటసుబ్బయ్య తదితర నాయకులు ఎందరో ఉన్నారు.

రాష్ట్రంలో వివిధ వాణిజ్య బ్యాంకులు, రీజనల్, రూరల్ బ్యాంకులతో పాటు సహకార బ్యాంకులు వ్యవసాయ రంగానికి పరపతి అందిస్తున్నాయి. 2007-08 నాటికి రూ. 4459 కోట్లు సహకార సంఘాల ద్వారా పరపతి వ్యవసాయ రంగానికి అందించారు.

కొన్ని ప్రత్యేక లక్ష్యాల సాధనకు, ఆయా రంగాల్లో ఉత్పత్తిదారులకు ఆర్థిక, ఆర్థికేతర విషయాల్లో సహకారం అందించేందుకు ప్రత్యేక సహకార సంస్థలను నెలకొల్పారు. ఉదాహరణకు ఎ.పి. కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ (1955), గిరిజన సహకార పరపతి సంస్థ (1956), భారత వ్యవసాయదారుల ఎరువుల సహకార సంఘం లిమిటెడ్ (IFFCO 1967), గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ-సిరిసిల్ల, 1970. ఎ.పి. చేనేత పారిశ్రామికుల సహకార సంఘం (APCO, 1976), సహకార స్పిన్నింగు మిల్లులు, చక్కెర కర్మాగారాలు మొదలైన అనేక సంస్థలు ఏర్పడ్డాయి.

అయితే ఆంధ్రప్రదేశ్‌లో సహకార వ్యవస్థ అనేక సమస్యలు ఎదుర్కొంటుంది. మౌలిక సదుపా యాల కొరత, నిధుల దుర్వినియోగం, వసూలు కాని బాకీలు, రాజ్యాంగ బద్ధత లేని సహకార సూత్రాలు, రాజకీయాలకు అతీతంగా సహకార రంగ కార్యక్రమాల నిర్వహణలో విఫలమవ్వడం మొదలైనవి ఉన్నాయి.

**మోడల్ ప్రశ్నలను పరిశీలించండి.**

1.సహకార చట్టం మొదట భారతదేశంలో ఎప్పు డు ఏర్పడింది?

ఎ) 1925 బి) 1917 సి) 1904 డి) 1901

2.సహకార చట్టం ప్రధాన ఉద్దేశం?

ఎ) పరిశ్రమలకు సకాలంలో రుణాలందించడం
బి) వడ్డీ వ్యాపారస్తుల ప్రాబల్యం తగ్గించి రైతుల ను ఆదుకోవడం
సి) విత్తనాలు సరఫరా చేయడం
డి) ఏవీ కావు

3.సహకార పరపతి వికేంద్రీకరణ ఎన్ని అంచెల విధానంగా ఉంది?

ఎ) 3 బి) 4 సి) 6 డి) 2

4.కింది సహకార పరపతి అంచెల క్రమంలో ఏది సరైంది?

ఎ) ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకు
బి) రాష్ట్ర స్థాయిలో కోపరేటివ్ సహకార బ్యాంకులు, జిల్లా స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులు
సి) వాణిజ్య బ్యాంకులు, ప్రాథమిక సహకార బ్యాంకులు, జిల్లా సహకార బ్యాంకులు
డి) పైవేవీ కావు

5.ఎక్కువ సంఖ్యలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు మూతపడటానికి కారణం?

ఎ) బాకీల వసూళ్లు ప్రతిబంధకంగా మారడం
బి) రాజకీయ జోక్యం అధికం కావడం
సి) రాష్ట్ర సహకార బ్యాంకు సహకరించకపోవడం
డి) వాణిజ్య బ్యాంకుల పోటీని తట్టుకోలేకపోవడం

6. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు?

ఎ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి, రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘానికి అనుసం ధానకర్తగా వ్యవహరిస్తుంది
బి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి, వాణిజ్య బ్యాంకులకు వారధిగా పని చేస్తుంది
సి) ఆర్.బి.ఐ. నుంచి రుణాలు పొందుతుంది
డి) ఏవీ కావు

7.రాష్ట్ర సహకార బ్యాంకు?

ఎ) డి.సి.సి.బి.లకు నిధులందిస్తుంది
బి) నాబార్డ్ ద్వారా 50 నుంచి 90 శాతం వరకు నిధులు సమకూర్చుకుంటుంది
సి) ఆర్.బి.ఐ. నుంచి నేరుగా రుణ సౌకర్యం పొందగలదు
డి) పైవన్నీ

8.సహకార, వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు లను మొదట్లో ఇలా పిలిచేవారు?

ఎ) భూ తనఖా బ్యాంకులు

బి) భూమి అభివృద్ధి బ్యాంకులు
సి) వాణిజ్య బ్యాంకులు డి) ఎ, బి

9.వ్యవసాయ పరపతికి సంబంధించి లీడ్ బ్యాంక్ విధానం ద్వారా ప్రాంతీయ దృక్పథం (Area Approach) ఏర్పాటు చేయాలని సూచించిన కమిటీ?
ఎ) నారీమన్ కమిటీ బి) గాడ్గిల్ కమిటీ
సి) ఆర్.బి.ఐ. కమిటీ డి) ఏదీ కాదు

10.1968లో ఎవరి ఆధ్వర్యంలో ప్రజల్లో బ్యాంకింగ్ అలవాట్లను పెంపొందించడానికి, మారుమూల గ్రామాల్లో పరపతి సౌకర్యాలు అందించడానికి అధ్యయన కమిటీ ఏర్పాటు చేశారు?
ఎ) డి.ఆర్. గాడ్గిల్ బి) మహలనోబిస్
సి) పి.సి. అలెగ్జాండర్ డి) కరంజియా

11.'గ్రామీణ పరపతి విస్తరణ జరిగే విధంగా సహ కార ఉద్యమం తప్పనిసరిగా జరగాలి, ఒకవేళ సహకార రంగం విఫలమైతే గ్రామీణ భారతదే శం అనే గొప్ప ఆశ కూడా విఫలమవు తుంది' అని చెప్పినదెవరు?
ఎ) ఎడ్వర్డ్ లా కమిటీ బి) మక్లాగాన్ కమిటీ
సి) రాయల్ కమిషన్ డి) గాడ్గిల్ కమిషన్

12.ఆంధ్రప్రదేశ్ సహకార సంఘా ల నిబంధనల చట్టం, 1964 అమల్లోకి రాకముందు ఉన్న చట్టాలు?
ఎ) 1932 మద్రాస్ కో-ఆపరేటివ్ సొసైటీ చట్టం
బి) 1952 హైదరాబాద్ కో-ఆపరేటివ్ సొసైటీ చట్టం
సి) ఎ, బి డి) ఏదీ కాదు

13.1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ నియంత్రణను తగ్గించి సహకార సంఘాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని సిఫార్సు చేసిన కమిటీ?
ఎ) చౌదరీ బ్రహ్మప్రకాష్ కమిటీ బి) వి.ఎల్. మెహతా కమిటీ
సి) వెంకటప్పయ్య కమిటీ డి) శివరామన్ కమిటీ

14.ఆంధ్రప్రదేశ్‌లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థ 1918 డిసెంబర్ 2న ప్రారంభమైందని ఎలా చెప్పొచ్చు?
ఎ) విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు 1918లో స్థాపించడం
బి) సహకార చట్టాలు అమలు మొదలు కావడం
సి) స్టేట్ కోపరేటివ్ యూనియన్ల స్థాపన
డి) ఏవీ కావు

15.ఆప్కాబ్ ఆధ్వర్యంలో పని చేస్తున్న జిల్లా సహకార బ్యాంకుల సంఖ్య?
ఎ) 22 బి) 32 సి) 20 డి) 17

16.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రాథమిక సహకార సంఘాల సంఖ్య?
ఎ) 2940 బి) 2500 సి) 4465 డి) 4000

17.సకాలంలో రుణాలను తిరిగి చెల్లించిన రైతులకు సహకార శాఖ ప్రకటించిన వడ్డీ రాయితీ శాతం?
ఎ) 7% బి) 3% సి) 6% డి) 5%

18.2007-08 సంవత్సరానికి వ్యవసాయ రంగానికి సహకార రుణాలందించే లక్ష్యం?
ఎ) రూ. 4000 కోట్లు బి) రూ. 3000 కోట్లు
సి) రూ. 6000 కోట్లు డి) రూ. 2000 కోట్లు

19.వైద్యనాథన్ సిఫార్సులు కింది వాటికి సంబంధించినవి?
ఎ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ
బి) ప్రాథమిక సంఘాలకు అధిక నిధులు సమకూర్చడం
సి) కిసాన్ క్రెడిట్ కార్డుల పంపిణీ
డి) ఏవీ కావు

20.మొత్తం వ్యవసాయ రంగానికి అందుతున్న పరపతుల్లో సహకార సంఘాల వాటా?
ఎ) 23% బి) 22% సి) 19.68% డి) 26%

21.వ్యవసాయ రంగానికి అత్యధిక పరపతులు అందిస్తున్న బ్యాంకులు ర్యాంకుల వారీగా?
ఎ) వాణిజ్య బ్యాంకులు, సహకార, ఆర్.ఆర్.బిలు
బి) ఆర్.ఆర్.బి.లు వాణిజ్య బ్యాంకులు, సహకా ర బ్యాంకులు
సి) సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ఆర్.ఆర్.బి లు
డి) భూమి తనఖా బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ఆర్.ఆర్.బి లు

22.'సహకార' పత్రికను స్థాపించినదెవరు?
ఎ) ఎ.కె. విశ్వనాథరెడ్డి
బి) వావిలాల గోపాలకృష్ణయ్య
సి) బి. పట్టాభి సీతారామయ్య
డి) కొండా లక్ష్మణ్ బాపూజీ

**జవాబులు**

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| C | B | A | A | A | A | D | B | A | A | C |
| **12** | **13** | **14** | **15** | **16** | **17** | **18** | **19** | **20** | **21** | **22** |
| C | A | A | A | A | C | A | A | C | A | C |

# ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల రకాలు

రాష్ట్ర ఆర్థిక, సాంఘీకాభివృద్ధిలో గత అయిదు దశాబ్దాలుగా చిన్న, మధ్య, భారీతరహా పరిశ్రమలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. 2006లో కేంద్రం ప్రవేశపెట్టిన 'సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం' ఆయా పరిశ్రమలను కిందివిధంగా నిర్వచించింది.

## సూక్ష్మ పరిశ్రమలు

ఉత్పత్తి రంగంలో పెట్టుబడి గరిష్టంగా రూ.25 లక్షలకు మించకుండా, సేవారంగంలో పరికరాలపై పెట్టుబడి రూ.10 లక్షల లోపు ఉండే పరిశ్రమలను సూక్ష్మ పరిశ్రమలు అంటారు.

**కుటీర పరిశ్రమలు:** వేతన కూలీలు లేకుండా, నామమాత్ర పెట్టుబడితో మెషిన్ల సహాయం లేకుండా, కుటుంబ సభ్యుల సహకారంతో నడిచే పరిశ్రమలు

**గ్రామీణ పరిశ్రమలు:** పదివేల లోపు జనాభా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఖాదీ పరిశ్రమల బోర్డు అందించే ఆర్థిక, సాంకేతిక సహాయంతో సగటున ఒక్కో కార్మికుడికి రూ.15,000 స్థిర మూలధనంతో నడిచే పరిశ్రమలు.

## చిన్న తరహా పరిశ్రమలు

యంత్రాలపై పెట్టుబడి రూ.25 లక్షల నుంచి రూ. 5 కోట్ల మధ్య ఉండి, సేవారంగంలో పరికరాలపై పెట్టుబడి రూ.10 లక్షల నుంచి రూ.2 కోట్ల మధ్య ఉండే పరిశ్రమలను చిన్నతరహా పరిశ్రమలు అంటారు.

## మధ్య తరహా పరిశ్రమలు:

ఉత్పత్తి రంగంలో యంత్రాలపై పెట్టుబడి రూ. 5 కోట్ల నుంచి రూ. 10 కోట్ల మధ్య ఉండి, సేవారంగంలో పరికరాలపై పెట్టుబడి రూ.2 కోట్ల నుంచి రూ. కోట్ల మధ్య ఉండే పరిశ్రమలు.

## భారీ పరిశ్రమలు

ఈ పరిశ్రమల్లో పెట్టుబడులు చాలా అధికంగా ఉంటాయి. ఉత్పత్తి రంగంలో యంత్రాలపై పెట్టుబడి రూ.10 కోట్లకు మించి, సేవారంగంలో పరికరాలపై పెట్టుబడి రూ. 5 కోట్లకు పైగా ఉండే పరిశ్రమలను భారీ పరిశ్రమలుగా పేర్కొనవచ్చు. మన రాష్ట్రంలోని దాదాపు అన్ని భారీ పరిశ్రమలను ఎపిఐఐసి సహకారంతోనే స్థాపించారు.

## మెగా ప్రాజెక్టులు

పెట్టుబడులు రూ.100 కోట్లకు మించి ఉండే ప్రాజెక్టులను మెగా ప్రాజెక్టులుగా పేర్కొంటారు. ఉత్పత్తిరంగంలో యంత్రాలపై, సేవారంగంలో పరికరాలపై పెట్టే పెట్టుబడి ఆధారంగా వీటిని వర్గీకరిస్తారు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

1. కుటుంబ సభ్యుల సహకారంతో యంత్ర సామాగ్రి అవసరం లేకుండా నిర్వహణ సాగే పరిశ్రమలను ఏమని పిలుస్తారు?
   ఎ) కుటీర పరిశ్రమలు బి) ఖాదీ పరిశ్రమలు
   సి) మధ్య తరహా పరిశ్రమలు డి) ఏదీకాదు
2. గ్రామీణ పరిశ్రమలంటే ?
   ఎ) చిన్న తరహా కుటీర పరిశ్రమలు
   బి) పదివేలు జనాభా ఉన్న గ్రామాల్లో ఒక్కొక్క కార్మికుడికి సగటును రూ॥ 15000 పెట్టుబడి సమకూర్చే పరిశ్రమలు
   సి) 'ఎ' ఒక్కటి మాత్రమే డి) ఎ, బి
3. గ్రామ పరిశ్రమలను నిర్వహించే ప్రభుత్వ సంస్థ పేరు?
   ఎ) ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్ బి) ఖాదీబోర్డు
   సి) జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ డి) బి, సి
4. చిన్నతరహా కుటీర పరిశ్రమల ప్రత్యేకత?
   ఎ) ఎక్కువ మూలధన సాంద్రత కలిగి ఉంటాయి
   బి) ఎక్కువగా మూలధనం, సాంకేతిక జ్ఞానం అవసరం ఉండదు
   సి) ప్రత్యేక లైసెన్సింగు అవసరం డి) బి, సి
5. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పరిశ్రమలను నిర్వచించే చట్టం?
   ఎ) సూక్ష్మ, చిన్న తరహా, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం, 2006
   బి) పారిశ్రామిక అభివృద్ధి నియంత్రణ చట్టం
   సి) ఎ, బి, డి) ఏదీ కాదు
6. ఉత్పత్తి రంగంలో యంత్రాలపై పెట్టుబడి కనిష్టంగా 25 లక్షలుంటే ఆ పరిశ్రమను ఏమని పిలుస్తారు?
   ఎ) చిన్న తరహా పరిశ్రమలు బి) మధ్య తరహా పరిశ్రమలు
   సి) పెద్ద తరహా పరిశ్రమలు డి) ఏదీ కాదు
7. మధ్యతరహా పరిశ్రమల్లో గరిష్ట పెట్టుబడి
   ఎ) రూ.10 కోట్లు బి) రూ.5 కోట్లు
   సి) రూ.15 కోట్లు డి) రూ. 20 కోట్లు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|---|
| | A | B | A | B | A | A | A |

# రాష్ట్రంలో పరిశ్రమలు - కర్మాగారాలు

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిలో మధ్యతరహా, భారీ పరిశ్రమలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడేనాటికి (1956) రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలు మాత్రమే ఉన్నాయి. అవి 1) హిందూస్థాన్ షిప్‌యార్డ్ (విశాఖపట్నం) 2) నిజాం షుగర్ ఫ్యాక్టరీ ( బోదన్, నిజామాబాద్ జిల్లా). రాష్ట్ర పారిశ్రామిక ఉత్పత్తుల్లో మధ్య, భారీ పరిశ్రమల రంగం వాటా 50 శాతం ఉండగా రాష్ట్రం మొత్తం ఎగుమతుల్లో 35 శాతంగా ఉన్నాయి.

2007 సెప్టెంబర్ నాటికి మధ్య, భారీ పరిశ్రమల సంఖ్య 3472 యూనిట్లుండగా, రూ. 50123 కోట్ల పెట్టుబడితో 8.62 లక్షల మందికి ఉద్యోగిత కల్పిస్తున్నాయి. దేశంలో మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళ నాడుల తర్వాత సంఖ్యాపరంగా ఆంధ్రప్రదేశ్ 5వ స్థానంలో ఉంది. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో మధ్య, భారీ పరిశ్రమల వాటా 30 శాతం కన్నా మించుతుందని గణాంకాల అంచనా.

1948లో ప్రవేశపెట్టిన ఆంధ్రరాష్ట్ర ఫ్యాక్టరీ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టంగా మా ర్చారు. ఫ్యాక్టరీల చట్టం ప్రకారం కర్మాగారం అంటే... అది వస్తువులు ఉత్పత్తి చేసే రంగంలో ఉండాలి. విద్యుత్ ద్వారా వస్తు ఉత్పత్తి జరిగితే దానిలో పనిచేసే కార్మికుల సంఖ్య కనీసం పదికి మించి ఉండాలి. విద్యుదేతర మార్గాల ద్వారా ఉత్పత్తులు జరిగితే, కార్మికుల సంఖ్య 20కి మించి ఉండాలి. అయితే ఫ్యాక్టరీల చట్టం ప్రకారం చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమ అనే వర్గీకరణ లేదు. మన రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఫ్యాక్టరీలు ఉన్న జిల్లాలు మొదటి 3 స్థానాల్లో గుంటూరు (2003), రంగారెడ్డి (1957), తూర్పుగోదావరి (970)లు ఉండగా ఆఖరి స్థానంలో అదిలాబాద్ (206) ఉంది.

ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చట్టం ప్రకారం రాష్ట్రంలోని ఫ్యాక్టరీలను 25 రకాలుగా వర్గీకరించారు. వీటిలో సంఖ్యాపరంగా మొదటి అయిదు స్థానాల్లో.. ఆహార ఉత్పత్తులు, మద్యం (6402), ఖనిజ ఆధారిత పరిశ్రమలు (2514), కెమికల్ ఇండస్ట్రీస్ (859), ఆగ్రో బేస్డ్ పరిశ్ర మలు (815), రబ్బరు, ప్లాస్టిక్ పరిశ్రమలు (668) ఉన్నాయి. కేంద్ర పారిశ్రామిక గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 2000- 2005 సంవత్సరాల మధ్య వేగంగా అభివృద్ధి చెందిన పరిశ్రమ విద్యుత్ పరిశ్రమ. 2007- 08 సంవత్సరంలో రాష్ట్రంలో అధిక వృద్ధి నమోదు చేసుకున్న పరిశ్రమల్లో సాఫ్ట్‌వేర్ తర్వాత స్థానాన్ని విద్యుత్ రంగం ఆక్రమించింది.

### సాఫ్ట్‌వేర్ రంగంలో రారాజు హైటెక్ సిటీ

దీనిని హైదరాబాద్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ సిటీ అంటారు. ఏపీఐఐసీ, లార్సెన్ అండ్ టూబ్రో (L&T) ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో దీనిని నిర్మించారు. ఇది రాష్ట్రంలో చేపట్టిన మొట్టమొదటి మెగా ప్రాజెక్టు. హైటెక్ సిటీ మొదటి దశ సైబర్ టవర్స్, రెండో దశలో సైబర్ గేట్‌వే, మూడో దశలో సైబర్ పెరల్‌ని నిర్మించారు. 2004లో రాష్ట్ర ప్రభుత్వం 6 నగరాలు (విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ, వరంగల్, నెల్లూరు ప్రాంతాల్లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ పార్కులను (II-టైర్ సిటీలు) ఏర్పాటు చేసింది.

### ఫార్మా పరిశ్రమ

రాష్ట్రంలో రసాయన మందులు, టానిక్‌లు తయారు చేయడానికి అనేక ఫ్యాక్టరీలు వెలిశాయి. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. దేశంలో 30 శాతానికి పైగా బల్క్ మందుల ఉత్పత్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే తయారవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి ప్రైవేట్ ఫార్మా కంపెనీ డా॥రెడ్డీస్ ల్యాబ్. ఈ కంపెనీ దేశంలోనే మొదటిసారిగా ఎయిడ్స్ వ్యాధికి వ్యాక్సిన్‌ని ఉత్పత్తి చేసింది. 2007లో పోలియో చుక్కల ఉత్పత్తికి బయోలాజికల్-ఇ-లిమిటెడ్ అనే కంపెనీకి అనుమతి ఇచ్చారు. 2006లో దేశంలోనే మొట్టమొదటి 'ఫార్మాసిటీ'ని 2200 ఎకరాల విస్తీర్ణంలో విశాఖ పట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నెల కొల్పింది. ఈ ఫార్మా సిటీని ఏపీఐఐసీ, రామ్‌కే ఫార్మాసిటీ లిమిటెడ్ భాగస్వామ్యంతో ప్రారంభించారు.

### బయోటెక్నాలజీ పరిశ్రమ

అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 600 ఎకరాల విస్తీర్ణంలో బయోటెక్ పార్క్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో వందకు పైగా కంపెనీలకు సరిపడే అవస్థాపనా సౌకర్యాలను అభివృద్ధి పరిచారు. ఈ వ్యాలీలో మొట్టమొదటి నాలెడ్జ్ పార్క్ (ఐసీఐసీఐ సహాయంతో), బయోటెక్ పార్క్ అయిన షాపూర్జీ పల్లోంజీ బయోటెక్ పార్క్‌ను ఏర్పాటు చేశారు. 2007 నాటికి 14 పైగా అంతర్జాతీయ కంపెనీలు ఈ పార్క్‌లో తమ పనులు ప్రారంభించాయి. వీటిలో దేశంలోనే ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న శాంతా బయోటెక్, భారత్ బయోటెక్, బయోలాజికల్ ఇవాన్స్, డా॥రెడ్డీస్ బ యోలాజికల్ లిమిటెడ్, జీవీకే బయోసైన్సెస్ మొద లైనవి ఉన్నాయి. 2001లో రాష్ట్ర ప్రభుత్వం బయోటెక్ విధానాన్ని ప్రకటించింది.

### ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమ

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని 1971లో ప్రారంభించారు. ఇది దేశంలో

సముద్ర తీరాన ఏర్పాటు చేసిన ఏకైక ఉక్కు కర్మాగారం. జూలై 1992లో దీని నుంచి ఉత్పత్తి ప్రారంభమైంది. దక్షిణ భారతదేశంలో సమగ్ర ఉక్కు కర్మాగారాల్లో కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య ఉక్కు కర్మాగారం మొదటి స్థానంలో ఉండగా, విశాఖ ఉక్కు కర్మాగారం రెండో స్థానంలో ఉంది. 2003 నుంచి ఉత్పత్తి, సామర్థ్యంపరంగా దేశంలో మొదటి స్థానంలో టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ ఉండగా, తర్వాత స్థానంలో విశాఖ ఉక్కుకర్మాగారం ఉంది. 2006లో విశాఖ స్టీల్‌కు 'మినీరత్న' హోదాను కల్పించారు.

### ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. ఆంధ్రప్రదేశ్ మధ్య తరహా, భారీ పరిశ్రమలకు సంబంధించి సంఖ్యాపరంగా దేశంలో ఏ స్థానంలో ఉంది?
   ఎ) 5వ బి) 6వ సి) 3వ డి) 2వ
2. ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ చట్టం 1956 ప్రకారం ఏ సందర్భంలో కార్మికుల సంఖ్య 10కి మించి ఉండాలి?
   ఎ) విద్యుత్ ద్వారా ఉత్పత్తి చేసే పరిశ్రమల్లో
   బి) విద్యుదేతర పద్ధతుల ద్వారా ఉత్పత్తి చేసే పరిశ్రమలు
   సి) ఎ, బి డి) ఏదీ కాదు
3. అత్యధిక వృద్ధిరేటు నమోదు చేసుకున్న పరిశ్రమల్లో సాఫ్ట్‌వేర్ పరిశ్రమ తరువాతి స్థానం?
   ఎ) వ్యవసాయాధారిత పరిశ్రమలు బి) చిన్న పరిశ్రమలు
   సి) విద్యుత్ రంగం డి) ఎ, బి
4. ప్రస్తుత పరిశ్రమల ఉత్పత్తి సూచీ ఆధారిత సంవత్సరం?
   ఎ) 1993-94 బి) 1999-2000
   సి) 1991-92 డి) 1980-81
5. రాష్ట్రంలో అత్యధిక ఫ్యాక్టరీలు ఉన్న జిల్లా?
   ఎ) అదిలాబాద్ బి) కృష్ణా
   సి) గుంటూరు డి) కరీంనగర్
6. ఆంధ్రప్రదేశ్ అవతరించిన 1956 నాటికి రాష్ట్రంలో ఉన్న రెండు భారీ పరిశ్రమలు?
   ఎ) హిందూస్థాన్ షిప్‌యార్డ్ బి) నిజాం షుగర్ కంపెనీ
   సి) భద్రాచలం పేపర్ బోర్డ్స్ డి) ఎ, బి
7. ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చట్టం ప్రకారం రాష్ట్రంలోని ఫ్యాక్టరీలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?
   ఎ) 50 రకాలు బి) 25 రకాలు
   సి) 20 రకాలు డి) 15 రకాలు
8. రాష్ట్రంలో చేపట్టిన మొట్టమొదటి మెగా ప్రాజెక్టు?
   ఎ) హైటెక్ సిటీ
   బి) ఐసీఐసీఐ నాలెడ్జి పార్క్
   సి) భారత్ బయోటెక్ లిమిటెడ్
   డి) ఏదీ కాదు
9. దేశంలో ఉత్పత్తి అయ్యే బల్క్ డ్రగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ వాటా?
   ఎ) 1/3వ వంతు బి) 1/4వ వంతు
   సి) 1/5వ వంతు డి) 50 శాతం
10. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి ప్రైవేట్ ఫార్మా కంపెనీ?
    ఎ) డా. రాంరెడ్డి కంపెనీ బి) డాక్టర్ అంజిరెడ్డి ల్యాబ్స్
    సి) రిలయన్స్ ఫార్మా డి) ఎ, బి
11. దేశంలోనే మొదటిసారిగా ఎయిడ్స్ వ్యాధికి వ్యాక్సిన్ ఉత్పత్తి చేసిన సంస్థ?
    ఎ) డా. రెడ్డి ల్యాబ్స్ బి) భారత్ బయోటెక్ ల్యాబ్
    సి) సీసీఎంబీ డి) బి, సి
12. 'మెగా ప్రాజెక్టు'కు కావాల్సిన కనీస పెట్టుబడి వ్యయం?
    ఎ) రూ. 70 కోట్లు బి) రూ. 100 కోట్లు
    సి) రూ. 4 కోట్లు డి) రూ. 90 కోట్లు
13. అంతర్జాతీయ చర్మ పరిశ్రమల పార్క్‌ను ఏ జిల్లాలో నెలకొల్పనున్నారు?
    ఎ) నెల్లూరు బి) గుంటూరు
    సి) కడప డి) కర్నూలు
14. బొగ్గు గనులు ఎక్కువగా ఉన్న ప్రాంతం?
    ఎ) నెల్లూరు బి) కొత్తగూడెం
    సి) అదిలాబాద్ డి) కృష్ణా జిల్లా

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | A | C | B | C | D | B | A | A | B | A | B | A | C |

# ఆంధ్రప్రదేశ్‌లో చిన్న తరహా పరిశ్రమలు

## ఆంధ్రప్రదేశ్‌లో చిన్నతరహా పరిశ్రమలు-బలాలు, బలహీనతలు

చిన్నతరహా పరిశ్రమల రంగం రాష్ట్ర ఆర్థిక, సాంఘికాభివృద్ధిలో గత ఐదు దశాబ్దాలుగా ముఖ్యపాత్ర వహిస్తోంది. ఆర్థిక వ్యవస్థ నిరంతర అభివృద్ధి, తక్కువ పెట్టుబడితో త్వరితగతిన ఉత్పత్తులు సాధించడం, ఎక్కువ ఉద్యోగిత సాధించడానికి చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు ఎంతో దోహదం చేస్తున్నాయి. సూక్ష్మ, చిన్నతరహా, మధ్య తరహా పరిశ్రమలకు మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ చట్టం, 2006 (MSMED Act) ద్వారా పెట్టుబడుల పరిమితులు పెంచారు. ఉత్పత్తి రంగంలో యంత్రాలపై పెట్టుబడి కనిష్ఠంగా 25 లక్షల నుంచి గరిష్ఠంగా 5 కోట్ల రూపాయలకు మించకుండా, సేవారంగంలో పరిక రాలపై పెట్టుబడి కనిష్ఠంగా 10 లక్షల నుంచి గరిష్ఠంగా 2 కోట్ల రూపా యలకు మించకుండా ఉంటే దాన్ని చిన్నతరహా పరిశ్రమ అంటారు.

రూ. 5 లక్షల కంటే తక్కువ స్థిర మూలధనం ఉన్న చిన్నతరహా యూనిట్లు 95.3 శాతం ఉండగా, మొత్తం ఉద్యోగితలో 87.3 శాతం వీటి ద్వారానే జరుగుతోంది. ఇటీవల చిన్నతరహా పరిశ్రమల పెట్టుబ డుల పరిమితులు పెంచడం వల్ల కొన్ని పెద్ద పరిశ్రమలు కూడా చిన్న తరహా కేటగిరిలోకి చేరాయి.

చిన్నతరహా పరిశ్రమల యూనిట్ల సంఖ్యలో మనరాష్ట్రం దేశంలో మూడో స్థానంలో ఉంది. మొదటి రెండు స్థానాల్లో ఉత్తరప్రదేశ్, మహా రాష్ట్ర ఉన్నాయి. భారతదేశ ఎగుమతుల్లో చిన్నతరహా పరిశ్రమల వాటా 45 నుంచి 50 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్ ఎగుమతుల్లో ఈ పరిశ్రమల ఉత్పత్తుల వాటా 35-40 శాతాల మధ్య ఉంది. 2007-08లో రాష్ట్రం నుంచి అయిన ఎగుమతుల్లో రూ. 26,122 కోట్లతో సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు మొదటి స్థానంలో; మందులు, రసాయనాలు రూ.10,787 కోట్లతో రెండో స్థానంలో; మూడో స్థానంలో ఇంజినీరింగ్ వస్తువులు రూ. 7181 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులు రూ. 7148 కోట్లు ఉన్నాయి.

2007-08 సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో 1.45 లక్షల రిజిష్టర్డ్ చిన్న తరహా పరిశ్రమల యూనిట్లు ఉండగా వీటి ద్వారా 13.36 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. 1976-77 నుంచి 1986-87 వరకు మొత్తం స్థాపించిన చిన్నతరహా యూనిట్ల సంఖ్య 58,422. పెట్టుబడి రూ. 618.98 కోట్లు. వీటి ద్వారా 5.20 లక్షల మందికి ఉపాధి లభిం చింది. 1987-1997 మధ్యలో స్థాపించిన యూనిట్ల సంఖ్య 64,384కు పెరిగి పెట్టుబడి రూ.1327 కోట్లకు చేరింది. 5.23 లక్షల మందికి ఉపాధి దొరికింది. 1996-2006 సంవత్సరాల మధ్య యూనిట్ల సంఖ్య 24416 మాత్రమే అయినా పెట్టుబడులు రూ. 3811 కోట్లకు పెరిగి 3.15 లక్షల మందికి ఉద్యోగిత ఏర్పడింది. మార్చి 2009 నాటికి రాష్ట్రంలో 4703 మైక్రో, చిన్నతరహా, మధ్యతరహా యూనిట్లు రూ. 2605 కోట్ల పెట్టుబడితో 92,229 మందికి ఉద్యోగిత కల్పించాయి.

రాష్ట్రంలో రిజిష్టర్ చేసిన, చేయని యూనిట్లను పరిగణనలోకి తీసు కుంటే మొత్తం యూనిట్ల సంఖ్య మూడున్నర లక్షలు కాగా, వీటిలో 22 లక్షల మందికి ఉపాధి లభిస్తున్నట్లు అంచనా. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవ సాయ రంగం మినహాయిస్తే ఎక్కువ సంఖ్యలో ప్రజలకు ఉపాధి సమకూర్చేవి చిన్నతరహా పరిశ్రమలే. మన రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలు ఎక్కువగా (48%) తెలంగాణాలోనే కేంద్రీకృతం కాగా, తర్వాత స్థానాల్లో కోస్తా (40%), రాయలసీమ (12.5%) ఉన్నాయి. సంఖ్యాపరంగా పెట్టుబడులు, ఉపాధి కల్పనలో హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాలు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉన్నాయి.

### చిన్నతరహా పరిశ్రమలు ఉన్న రంగాలు:

ఫుడ్ ప్రొడక్ట్స్, బేవరేజస్, పొగాకు ఉత్పత్తులు, కాటన్ ఫ్యాబ్రిక్స్, ఉన్ని, సిల్కు వస్త్రాలు, జ్యూట్, కలప, కలప వస్తువులు, లెదర్, లెదర్ వస్తువులు, కెమికల్స్, మెటల్స్, మెషినరీ సామగ్రి మొదలైన అనేక ఇతర వస్తువులు ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలు అత్యధికంగా (23%) ఆగ్రో, ఆహార ప్రక్రియ (food processing) రంగంలో ఉన్నాయి.

### ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన (PMRY) స్కీం:

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడం, సాంప్ర దాయ గ్రామీణ చేతివృత్తుల వారిని సమీకరించి వారికి ఆర్థిక ప్రోత్సా హకాలు అందించి గ్రామీణ ప్రాంతాల్లోనే వారి ఉత్పత్తులను కొనసా గించేలా చూసి పట్టణ వలసలను నివారించడం పీఎంఆర్‌వై ప్రధాన ధ్యేయం. 1993 నుంచి ప్రారంభమైన PMRY పథకం 2.74 లక్షల సూక్ష్మ, చిన్నతరహా యూనిట్లు స్థాపించడానికి రూ. 1,54,558 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో 5.17 లక్షల యువతకు ఉపాధి కల్పిం చడానికి దోహదం చేసింది. మే 2008 వరకు కొనసాగిన ఈ పథకం ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం (PMEGP)గా రూపాంతరం చెందింది. పీఎంఈజీపీ పథకం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల చట్టం 1956 ద్వారా అమలవుతోంది. ఈ స్కీం కింద స్థాపించే యూనిట్లలో 15% ఎస్సీ, 7.5% ఎస్టీ, 27% ఓబీసీ, 5% మైనారిటీ, 30% మహిళా పారిశ్రామికవేత్తలకు కేటాయిస్తారు.

### పీఎంఈజీపీ నిబంధనలు:

- 18 సంవత్సరాలకు పైబడినవాళ్లే అర్హులు.
- సర్వీసు యూనిట్లయితే రూ. 5 లక్షల వరకు లేదా రూ.10 లక్షలకు పైగా ఉత్పత్తి యూనిట్ల స్థాపనకు లబ్ధిదారులు కనీసం ఎనిమిదో తరగతిలో ఉత్తీర్ణులు కావాలి.

- ప్రాజెక్టు/యూనిట్ మొత్తం పెట్టుబడి ఖర్చు రూ. 25 లక్షలు (ఉత్పత్తి యూనిట్ అయితే), రూ. 10 లక్షలు (సర్వీసు యూనిట్ అయితే) పరిమితికి మించరాదు.
- ఇతర పథకాల్లో లబ్ధి పొందని స్వయం సహాయక గ్రూప్ (SHGs)లు కూడా అర్హులే.
- యూనిట్ విలువ రూ. 5 లక్షలకు మించకుండా ఉంటే లబ్ధిదారుడు ఎటువంటి హామీ చూపనక్కరలేదు.
- సాధారణ వడ్డీరేట్లు వర్తిస్తాయి.

### చిన్నతరహా యూనిట్ల పునరుద్ధరణ:

ఖాయిలా పడ్డ చిన్నతరహా యూనిట్ల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏపీ చిన్నతరహా పరిశ్రమల పునరుద్ధరణ పథకం (APSSIRS) 2006లో ప్రవేశపెట్టింది. దీని కోసం ఏపీ స్మాల్ స్కేల్ సిక్ ఇండస్ట్రీస్ రివైవల్, రిహాబిలిటేషన్ నిధి ఏర్పాటు చేసింది. ఖాయిలా పడ్డ చిన్న పరిశ్రమల యూనిట్లకు 6 శాతం వడ్డీతో సబ్సిడీ 3 సంవత్సరాల వరకు ఇస్తారు. అదేవిధంగా కొనుగోళ్ల పన్ను (Purchase Tax), అమ్మకాల మీద పన్ను (Sales Tax) 3 సంవత్సరాల వరకు రద్దు చేస్తారు. జిల్లా పారిశ్రామిక కేంద్రాల ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు చేయూత, APIDC, పారిశ్రామిక అవస్థాపనాభివృద్ధి నిధి ద్వారా ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారు.

### బలాలు-బలహీనతలు:

భారీ పరిశ్రమల నుంచి గట్టి పోటీ ఎదుర్కొని, నేటికీ చిన్నతరహా పరిశ్రమలు తమ ఉనికిని కాపాడుకుంటూ వస్తున్నాయి. ఈ పరిశ్రమలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉద్యోగిత కల్పిస్తున్నాయి. ప్రాంతాల మధ్య సమతౌల్య అభివృద్ధి సాధించడం, ఎగుమతులు అధికం చేయడం, భారీ పరిశ్రమలకు కావాల్సిన పరికరాలు, ముడి సరకులు అందించడంలో చిన్నతరహా పరిశ్రమలదే అందెవేసిన చేయి. అయితే 2005 గణాంకం ప్రకారం అనేక చిన్నతరహా పరిశ్రమలు (27 శాతం) మన రాష్ట్రంలో ఖాయిలా పడ్డాయి.

రాష్ట్ర ప్రభుత్వం కోరిక మేరకు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా నిర్వహించిన సర్వే ప్రకారం... మౌలిక సదుపాయాల లేమి, పాత యంత్రాల వాడకం, అధిక పన్నులు, భారీ, కఠినమైన కార్మిక చట్టాలు, వర్కింగ్ క్యాపిటల్ సమస్య, అధిక వడ్డీకి రుణాలు, కార్మిక-యాజమాన్య సంబంధాల వివాదాలు మొదలైనవి ఈ పరిశ్రమలు చతికిలపడటానికి కారణాలుగా తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం 2004లో నిర్వహించిన సర్వే ప్రకారం.. ఆర్థిక కారణాలు (35 శాతం), యాజమాన్య-కార్మికుల వివాదాలు (14 శాతం), మార్కెటింగ్ సమస్యలు (12 శాతం) చిన్న పరిశ్రమలు మూతపడటానికి కారణాలుగా తెలుస్తోంది.

## మోడల్ ప్రశ్నలు

1. పారిశ్రామిక ఉత్పత్తుల్లో చిన్నతరహా కుటీర పరిశ్రమల నుంచి సమకూరుతున్న ఉత్పత్తుల శాతం?
   ఎ) 39.7 బి) 45 సి) 60 డి) 20
2. చిన్నతరహా పరిశ్రమలు ఎక్కువగా(44.3%) ఏ ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్నాయి?
   ఎ) అర్బన్ బి) గ్రామీణ
   సి) మెట్రోపాలిటన్ డి) ఎ, సి
3. మన రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమల రంగం అధికంగా ఉత్పత్తులు సాధిస్తున్న పరిశ్రమల క్యాటగిరీ?
   ఎ) రైస్‌మిల్స్ బి) పౌల్ట్రీ
   సి) డెయిరీ డి) ఏదీ కాదు
4. చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి కొన్ని వస్తువుల ఉత్పత్తిని రిజర్వేషన్ చేసే ప్రక్రియ మొట్టమొదట, రెండోసారి ఎప్పుడు చేశారు?
   ఎ) 1967, 1977 బి) 1957, 1980
   సి) 1967, 1969 డి) 1970, 1977
5. చిన్నతరహా పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచాలని సూచించిన కమిటీ?
   ఎ) గాడ్గిల్ బి) కార్వే
   సి) కె.ఎల్.రావ్ డి) విఠల్‌రావ్
6. సంఖ్యాపరంగా చూస్తే చిన్న తరహా పరిశ్రమల విషయంలో మన రాష్ట్రం దేశంలో ఎన్నో స్థానంలో ఉంది?
   ఎ) 6 బి) 3 సి) 8 డి) 1
7. చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఏ స్థానంలో ఉంది?
   ఎ) 6 బి) 7 సి) 3 డి) 2
8. రాష్ట్ర ఎగుమతుల్లో చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తుల వాటా ఎంత శాతం?
   ఎ) 50 బి) 35 నుంచి 40
   సి) 60 డి) 20
9. చిన్నతరహా పరిశ్రమల ద్వారా 2006 నాటికి ఉపాధి పొందుతున్న వారి సంఖ్య లక్షల్లో?
   ఎ) 13.36 బి) 10 సి) 20 డి) 15
10. ఆంధ్రప్రదేశ్‌లో చిన్నతరహా పరిశ్రమలు ప్రాధాన్యక్రమంలో ఎక్కువగా ఏ ప్రాంతంలో ఉన్నాయి?
    ఎ) తెలంగాణ, కోస్తా, రాయలసీమ
    బి) రాయలసీమ, కోస్తా, తెలంగాణ
    సి) కోస్తా, తెలంగాణ, రాయలసీమ
    డి) దక్షిణ తెలంగాణ, ఉత్తర కోస్తా, రాయలసీమ
11. చిన్నతరహా పరిశ్రమలు పెద్ద పరిశ్రమల పోటీని తట్టుకొని నేటికీ నిలదొక్కుకోవడానికి సరైన కారణం?
    ఎ) వ్యవస్థాపనలో సౌలభ్యం
    బి) తక్కువ మూలధనంతో ఎక్కువ ఉద్యోగిత కల్పించడం

సి) సరకుల రవాణాలో సౌలభ్యత

డి) పైవన్నీ

12. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ఖాయిలా పడడానికి కారణాలు అధ్యయనం చేసిన సంస్థ?

ఎ) అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి  బి) ఎన్.ఐ.ఆర్.డి

సి) నిసియత్ (NISIET)  డి) ఏదీ కాదు

13. పీఎంఈజీపీ (PMEGP) పథకం ఉద్దేశ్యం?

ఎ) పి.ఎం.ఆర్.వై. పథకం లక్ష్యాలను నెరవేర్చడం

బి) యూనిట్లకు ఆర్థిక సహాయంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక రిజర్వేషన్

సి) గ్రామీణ వలసలను నివారించడం

డి) పైవన్నీ

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఎ | 2 | బి | 3 | ఎ | 4 | ఎ | 5 | బి |
| 6 | బి | 7 | ఎ | 8 | బి | 9 | ఎ | 10 | ఎ |
| 11 | డి | 12 | ఎ | 13 | డి | | | | |

# హార్టికల్చర్, టెక్స్‌టైల్స్, చక్కెర, విద్యుత్ పరిశ్రమలు...

## హార్టికల్చర్ పరిశ్రమ

మనరాష్ట్రంలో ఉద్యానవన ఉత్పత్తులను పెంచేదిశగా 2004లో ప్రభుత్వం హార్టికల్చర్‌కు ప్రత్యేక పరిశ్రమ హోదాను కల్పించింది. కూరగాయలు, పండ్ల ఉత్పత్తులను పెంచి, ఎగుమతులను కూడా ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిరపకాయలు, బొప్పాయి, నిమ్మకాయలు, అరటి, సపోటా, ఉల్లిపాయలు మామిడి, పసుపు, పామాయిల్ ఉత్పత్తుల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో, టొమాటా ఉత్పత్తుల్లో రెండో స్థానంలో ఉంది. మామిడి గుజ్జును దుబాయ్, సింగపూర్, ఇంగ్లాండు, మలేషియా దేశాలకు ఎగుమతులు చేయడంలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగిలో పామాయిల్ విత్తనాల అభివృద్ధి కోసం మొట్టమొదటి కేంద్రాన్ని నెలకొల్పారు.

## టెక్స్‌టైల్ పరిశ్రమ

రాష్ట్రంలో పత్తిపంట ఉత్పత్తి విస్తారంగా పెరగడంతో అనేక వస్త్ర పరిశ్రమలు ఏర్పడ్డాయి. దేశంలో పత్తి ఉత్పత్తిలో రాష్ట్రానిది రెండో స్థానం. చిత్తూరు జిల్లాలో అధిక సంఖ్యలో కాటన్ మిల్స్ ఉన్నాయి. మనరాష్ట్రంలో 1915-18లో తూర్పు గోదావరి జిల్లా మండలపాక వద్ద మొదటి నూలు కర్మాగారాన్ని ప్రారంభించారు. మొట్టమొదటి అపెరల్ పార్క్‌ను విశాఖపట్నంలో ఏర్పాటుచేశారు (దేశం లో మొదటి అపెరల్ పార్క్‌ను తమిళనాడులోని తిరుపూర్‌లో స్థాపించారు). రాష్ట్రప్రభుత్వం 2005లో APIIC ద్వారా మూడు టెక్స్‌టైల్స్ పార్క్‌లను ప్రారంభించింది. రాష్ట్రప్రభుత్వం 2007లో మైలవరం(కడప), మంగళగిరి (గుంటూరు), నగరి(చిత్తూరు), చీరాల(ప్రకాశం), రాజాం(శ్రీకాకుళం) వద్ద టెక్స్‌టైల్ పార్క్‌లను ఆరంభించాలని నిర్ణయించింది.

## చక్కెర పరిశ్రమ

చెరకు ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉంది. దేశంలో మన రాష్ట్రం చెరకు ఉత్పత్తిలో ఐదో స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఉన్న 35 చక్కెర మిల్లులలో 23 కోస్తా ఆంధ్రాలో ఉన్నాయి. వీటికి సహకార రంగ పరిశ్రమలుగా గుర్తింపు ఉంది. రాష్ట్రంలో మొట్టమొదటి భారీ చక్కెర కర్మాగారం నిజాంషుగర్స్ 1934-37లో నిజామాబాద్ జిల్లా బోధన్‌లో నిర్మించారు. మొట్టమొదటి చెరకు మిల్లుని విశాఖ జిల్లా ఏటికొప్పాక వద్ద ప్రారంభించారు. ఆంధ్రా షుగర్ ఫ్యాక్టరీని 1952లో పశ్చిమగోదావరి జిల్లా తణుకు వద్ద ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో అతిపెద్ద చక్కెర కర్మాగారం కె.సి.పి.షుగర్ ఫ్యాక్టరీ (ఉయ్యూరు,కృష్ణా జిల్లా).

## విద్యుత్ పరిశ్రమ

రాష్ట్రంలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా థర్మల్, జల, పవన, వ్యర్థ పదార్థాలు, గ్యాస్ మొదలైన మూలాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. 1959లో ఏర్పాటు చేసిన రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డ్(APSEB)ను విద్యుత్ సంస్కర ణల్లో భాగంగా 1999లో ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్‌గా విభజించారు. డిస్కిమ్స్ విద్యుచ్ఛక్తి చట్టం-2003 ప్రకారం జూన్ 9, 2005 నుంచి వాణిజ్య పనులు ప్రారంభమై, ఏపీ సెంట్రల్, ఏపీ ఈస్ట్, ఏపీ నార్త్, ఏపీ సౌత్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌లు ఏర్పడ్డాయి. విద్యుత్ సామర్థ్యంలో మహారాష్ట్ర, గుజరాత్‌ల తర్వాత ఆంధ్ర ప్రదేశ్ మూడోస్థానంలో ఉంది. రాష్ట్రంలో విద్యుత్ వినియోగంలో మొదటి మూడు స్థానాల్లో వ్యవసాయం, గృహ అవసరాలు, పరిశ్రమల రంగాలు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో 2600 మెగావాట్ల సామర్థ్యంతో రామగుండం థర్మల్ పవర్ కేంద్రం, 1000 మెగావాట్ల సామర్థ్యంతో సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో అతిపెద్ద విద్యుత్ కేంద్రం రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వం 1000 మెగావాట్ల కంటే తక్కువ సామర్థ్యం ఉన్న రామగుండం(బి) థర్మల్ పవర్ స్టేషన్, కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం, నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్, శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌లను ఏర్పాటు చేసింది. ఇవికాక నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద రిలయన్స్ ఎనర్జీ 4000 మెగావాట్ల సామర్థ్యం ఉన్న అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 2007 నాటికి రాష్ట్రంలో 23 పవన విద్యుత్ కేంద్రాలకు అనుమతులు మంజూరు చేసింది. సెల్‌కో ఇంటర్నేషనల్ సంస్థ వ్యర్థపదార్థాల ఆధారంగా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి కర్మాగారం మహబూబ్‌నగర్ జిల్లాలో 2006-07 సంవత్సరంలో ప్రారంభించారు. గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్నాయి.

## ఖనిజాధారిత పరిశ్రమలు

ఆంధ్రప్రదేశ్ అనేక ఖనిజాలకు పుట్టినిల్లు. ఖనిజాలు అధికంగా లభించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం. గ్రానైట్, బారైట్స్, మైకా, సున్నపురాయి, బొగ్గు, బాక్సైట్ మొదలైన అనేక ఖనిజాలు రాష్ట్రంలో లభిస్తున్నాయి. వీటితోపాటు గ్యాస్ నిక్షేపాలు, సిలికా ఇసుక, యురేనియం, వజ్రాలు, ఇనుప ధాతువు మొదలైనవి కూడా లభిస్తున్నాయి. యురేనియం నిల్వలు కడప, కర్నూలు, మహబూబ్‌నగర్ నల్గొండలలో ఉన్నాయి. యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రెండో ప్లాంటును (మొదటిది జార్ఖండ్‌లో స్థాపించారు) కడప జిల్లాలో వేముల మండలం తుమ్మలపల్లి గ్రామం వద్ద నిర్మించాలని 2007 నవంబర్‌లో నిర్ణయించింది. మాంగనీసు నిక్షేపాలు ఎక్కువగా శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఉన్నాయి. వీటిని విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. దీనిని బ్యాటరీ తయారీ, ఇనుము ఉక్కు పరిశ్రమ, పెస్టిసైడ్స్ తయారీలో ఉపయోగిస్తారు. మైకా ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉంది. ఎలక్ట్రానిక్ వస్తువుల్లో మైకాను ఇన్సులేటర్‌గా ఉపయోగిస్తారు. ఆస్‌బెస్టాస్ ఉత్పత్తుల్లో మనరాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. సిరామిక్, గ్యాస్ ఉత్పత్తుల్లో ఉపయోగించే క్వార్ట్జ్ విజయనగరం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, అనంతపురం జిల్లాల్లో లభిస్తుంది.

### సిమెంట్ పరిశ్రమ

దేశంలో ఛత్తీస్‌ఘడ్ తర్వాత సిమెంట్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానంలో ఉంది. రాష్ట్రంలో 2007 ప్రారంభం నాటికి 14 భారీ సిమెంట్ కంపెనీలు, 29 చిన్నతరహా సిమెంట్ పరిశ్రమలున్నాయి.

### సహజ వాయువు, ముడి పెట్రోలు

కృష్ణా, గోదావరి బేసిన్‌లో రిలియన్స్ ఎనర్జీ ఇండస్ట్రీస్ దేశంలోనే అత్యధిక అంటే 9 (ట్రిలియన్ల క్యూబిక్ అడుగులు) సహజ వాయువు నిక్షేపాలను కనుగొన్నారు. వీటి పరిమాణం భారతదేశంలో మొత్తం సహజ వాయువుల ఉత్పత్తిలో 50 శాతం ఉంటుంది. మన రాష్ట్రంలో రవ్వ ప్రాంతం (తూర్పు గోదావరి జిల్లా) రెండు చమురు బావులున్నాయి. వీటినుంచి 'కేయిర్న్ ఎనర్జీ' అనే ప్రైవేటు సంస్థ ముడి చమురును ఉత్పత్తి చేస్తుంది.

### ప్రాక్టీస్ ప్రశ్నలు...

1.ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ అధికంగా కింది విద్యుత్ కేంద్రాల ద్వారా సమకూరుతుంది?

ఎ) థర్మల్ బి) హైడ్రో
సి) పవన విధానం డి) ఏదీ కాదు

2.దక్షిణ భారతదేశంలో బొగ్గుని ఉత్పత్తి చేస్తున్న ఏకైక రాష్ట్రం?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కేరళ డి) ఏవీ కావు

3.ఆంధ్రప్రదేశ్‌కు అత్యధికంగా విద్యుత్‌ను సరఫరా చేసే కేంద్ర ప్రభుత్వ విద్యుత్ కర్మాగారం?

ఎ) సింగూరు బి) సింహాద్రి
సి) ఎగువ సీలేరు డి) రామగుండం

4.ఆంధ్రప్రదేశ్‌లో పవన విద్యుత్ కేంద్రాలు స్థాపించిన ప్రాంతాలు?

ఎ) రామగిరి (అనంతపురం జిల్లా) బి) తిరుమల
సి) కొండవల్లి డి) అన్నీ

5.పవన విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించిన దేశం?

ఎ) అమెరికా బి) రష్యా
సి) డెన్మార్క్ డి) నేపాల్

6.బలిమెల జలవిద్యుత్ కేంద్రం ఏ రాష్ట్ర సహకారంతో సంయుక్తంగా నిర్మిస్తున్నారు?

ఎ) మహారాష్ట్ర బి) కర్ణాటక
సి) ఒరిస్సా డి) ఏదీ కాదు

7.ఉద్యానవన ఉత్పత్తులకు ప్రత్యేక పరిశ్రమ హోదా ఎప్పుడు లభించింది?

ఎ) 2004 బి) 2007 సి) 2005 డి) 2003

8.టొమాటో ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ స్థానం?

ఎ) 4 బి) 5 సి) 2 డి) 1

9.ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి అపెరల్ పార్క్‌ను ఎక్కడ ఏర్పాటు చేశారు?

ఎ) గుంటూరు బి) వైజాగ్
సి) నెల్లూరు డి) కాకినాడ

10.ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతంలో కాటన్ మిల్స్ ఎక్కువగా ఉన్నాయి?

ఎ) కోస్తా బి) రాయలసీమ
సి) దక్షిణ తెలంగాణ డి) బి, ఎ

11. పత్తి ఉత్పత్తిలో దేశంలో ఆంధ్రప్రదేశ్ స్థానం?

ఎ) 2 బి) 1 సి) 3 డి) 4

12. కేంద్ర పొగాకు పరిశోధనా కార్యాలయం ఉన్న పట్టణం?

ఎ) వైజాగ్ బి) రాజమండ్రి
సి) గుంటూరు డి) నెల్లూరు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | A | B | D | C | C | A | C | B | B | A | B |

# ఆంధ్రప్రదేశ్‌లో చిన్న తరహా పరిశ్రమలు

రాష్ట్ర ఆర్థిక, సాంఘీకాభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమల రంగం ప్రముఖపాత్ర పోషిస్తుంది. ఆర్థిక వ్యవస్థ నిరంతర అభివృద్ధికి, తక్కువ పెట్టుబడితో త్వరితగతిన ఉత్పత్తులు సాధించడానికి, ఎక్కువ ఉద్యోగితకు చిన్న పరిశ్రమలు ఎంతో దోహదం చేస్తాయి. రూ.5 లక్షల కన్నా తక్కువ స్థిర మూలధనం ఉన్న చిన్నతరహా యూనిట్లు 95.3 శాతం ఉన్నాయి. మొత్తం ఉద్యోగితలో 87.3 శాతం చిన్న పరిశ్రమల ద్వారా కల్పించినవే. ఇటీవల చిన్న తరహా పరిశ్రమల పెట్టుబడుల పరిమితులు పెంచడం వల్ల కొన్ని పెద్ద పరిశ్రమలు కూడా చిన్న తరహా క్యాటగిరీలోకే వచ్చాయి.

చిన్నతరహా పరిశ్రమల యూనిట్ల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్, దేశంలోనే మూడో స్థానంలో ఉంది. మొదటి రెండు స్థానాల్లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర ఉన్నాయి. భారతదేశ ఎగుమతుల్లో చిన్నతరహా పరిశ్రమల వాటా 45 నుంచి 50 శాతం మధ్య ఉంది. ఆంధ్రప్రదేశ్ ఎగుమతుల్లో ఈ పరిశ్రమల ఉత్పత్తుల వాటా 35-40 శాతాల మధ్య ఉంటుంది. 2007-08(సెప్టెంబర్) వరకు రాష్ట్రంలో 1,44,890 రిజిస్టర్డ్ చిన్నతరహా పరిశ్రమల యూనిట్లు ఉన్నాయి. వీటి ద్వారా 13,36,385 మంది ఉపాధి పొందుతున్నారు. 1976-77 నుంచి 1986-87 వరకు రాష్ట్రంలోని చిన్నతరహా పరిశ్రమల్లో రూ. 710.50 కోట్లు పెట్టుబడి పెట్టారు. తర్వాత దశాబ్దంలో (1987- 1997) రూ. 1626 కోట్ల నుంచి, 1998-2007 కాలంలో రూ. 3725 కోట్లకు పెట్టుబడులు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో (2005 నాటికి) చిన్నతరహా పరిశ్రమల్లో సగటున 8.9 మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. రాష్ట్రంలో రిజిష్టర్ చేసినవి, చేయనివి రెండూ పరిగణనలోకి తీసుకుంటే మొత్తం యూనిట్ల సంఖ్య మూడున్నర లక్షలు కాగా, వీటి ద్వారా 22 లక్షల మందికి ఉపాధి లభిస్తున్నట్లు అంచనా. మన రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలు ఎక్కువగా (48 శాతం) తెలంగాణలోనే కేంద్రీకృతం కాగా, తర్వాత స్థానాల్లో కోస్తా(40 శాతం), రాయలసీమ(12.5 శాతం) ఉన్నాయి. సంఖ్యాపరంగా పెట్టుబడులు, ఉపాధికల్పనలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయి.

### రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలు

ఫుడ్ ప్రొడక్ట్స్, బేవరేజస్, టొబాకో వస్తువులు, కాటన్ ఫ్యాబ్రిక్స్, ఉన్ని, సిల్క్ వస్త్రాలు, జనపనార, కలప, కలప వస్తువులు, లెదర్, లెదర్ వస్తువులు, కెమికల్స్, మెటల్స్, యంత్ర సామగ్రి వస్తువులు తయారుచేసే యూనిట్లున్నాయి. చిన్నతరహా పరి శ్రమలు అత్యధికంగా(23 శాతం) ఆగ్రో, ఆహార ప్రక్రియ (ఫుడ్ ప్రాసెసింగ్)రంగంలో ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి 2005, రాష్ట్ర పారిశ్రామిక తీర్మానం ద్వారా ఇప్పటికే అనేక ప్రోత్సాహక రాయితీలు ప్రకటించారు. జిల్లా పారిశ్రామిక కేంద్రాల ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చేయూత, ఏపీఐడీసీ, పారిశ్రామిక అవస్థాపనాభివృద్ధి నిధి ద్వారా ప్రత్యేక సౌకర్యాలు, చిన్నతరహా పరిశ్రమలు తీసుకున్న రుణాలపై వడ్డీ రేటులో 6 శాతం సబ్సిడీ, విద్యుత్ ఛార్జీలపై చెల్లించాల్సిన అపరాధ రుసుం మినహాయింపు తదితర చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏపీ ఖాయిలా పడ్డ చిన్నతరహా పరిశ్రమల పునరావాస, పునరుద్ధరణ సంస్థ ఏర్పాటు చేశారు.

### బలాలు - బలహీనతలు

భారీ పరిశ్రమల పోటీని తట్టుకొని, నేటికీ చిన్నతరహా పరిశ్రమలు తమ ఉనికిని కాపాడుకుంటూ వస్తున్నాయి. దీనికి కారణం ఈ పరిశ్రమలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉద్యోగిత కల్పించడం. ప్రాంతాల మధ్య సమతౌల్య అభివృద్ధి సాధించడంలోనూ, ఎగుమతులను పెంచడంలోనూ, భారీ పరిశ్రమలకు కావలసిన పరికరాలను, ముడి సరుకులను అందించడంలో చిన్నతరహా పరిశ్రమలదే ప్రముఖ పాత్ర.

అయితే 2005 గణాంకాల ప్రకారం అనేక చిన్నతరహా పరిశ్రమలు (27 శాతం) మన రాష్ట్రంలో ఖాయిలాపడ్డాయి. చిన్నతరహా పరిశ్రమలు ఖాయిలా పడటానికి దారితీసిన పరిస్థితులపై అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సర్వే చేసింది. **అవి:** మౌలిక సదుపాయాల లేమి, పాత యంత్రాల వాడకం, అధిక పన్నుల భారం, కఠినమైన కార్మిక చట్టాలు, వర్కింగ్ కేపిటల్ సమస్య, అధిక వడ్డీకి రుణాలు, కార్మిక-యాజమాన్య సంబంధాల వివాదాలు మొదలైనవి. కేంద్ర ప్రభుత్వం 2004లో నిర్వహించిన సర్వే ప్రకారం ఆర్థిక కారణాలు (35 శాతం), యాజమాన్య-కార్మికుల వివాదాలు (14 శాతం), మార్కెటింగ్ సమస్యలు (12 శాతం) చిన్న పరిశ్రమలు ఖాయిలా పడటానికి కారణాలుగా పేర్కొన్నారు.

### ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. పారిశ్రామిక ఉత్పత్తుల్లో కుటీర పరిశ్రమల నుంచి సమకూరుతున్న ఉత్పత్తుల శాతం?

ఎ) 39.7 శాతం బి) 45 శాతం
సి) 60 శాతం డి) 20 శాతం

2. చిన్నతరహా పరిశ్రమలు ఎక్కువగా (44.3 శా తం) ఏ ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్నాయి?

ఎ) అర్బన్ ప్రాంతాలు బి) గ్రామీణ ప్రాంతాలు

సి) మెట్రోపాలిటన్ ప్రాంతాలు డి) ఎ, సి

3. మన రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమల రంగంలో అధికంగా ఉత్పత్తులు సాధిస్తున్న రంగం?

ఎ) రైస్‌మిల్స్ బి) పౌల్ట్రీ

సి) డెయిరీ డి) ఏదీ కాదు

4. చిన్నతరహా పరిశ్రమల అభి వృద్ధికి కొన్ని వస్తువుల ఉత్ప త్తిని రిజర్వేషన్ చేసే ప్రక్రియను ఎప్పుడెప్పుడు చేశారు?

ఎ) 1967, 1977 బి) 1957, 1980

సి) 1967, 1969 డి) 1970, 1977

5. ఉపాధి అవకాశాలను చిన్నతరహా పరిశ్రమల ద్వారా పెంచాలని సూచించిన కమిటీ?

ఎ) గాడ్గిల్ కమిటీ బి) కార్వే కమిటీ

సి) కె.ఎల్. రావ్ కమిటీ డి) విఠల్ రావ్ కమిటీ

6. సంఖ్యా పరంగా చూస్తే చిన్నతరహా పరిశ్రమల విషయంలో మన రాష్ట్రం దేశంలో ఎన్నో స్థానంలో ఉంది?

ఎ) 6 బి) 3 సి) 8 డి) 1

7. చిన్న తరహా ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఏ స్థానంలో ఉంది?

ఎ) 6 బి) 7 సి) 3 డి) 2

8. రాష్ట్ర ఎగుమతుల్లో చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తుల వాటా?

ఎ) 50 శాతం బి) 35 – 40 శాతం

సి) 60 శాతం డి) 20 శాతం

9. చిన్నతరహా పరిశ్రమల ద్వారా 2006 నాటికి ఉపాధి పొందుతున్న వారి సంఖ్య?

ఎ) 13.36 లక్షలు బి) 10 లక్షలు

సి) 20 లక్షలు డి) 15 లక్షలు

10. రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల క్రమం?

ఎ) తెలంగాణ, కోస్తా, రాయలసీమ

బి) రాయలసీమ, కోస్తా, తెలంగాణ

సి) కోస్తా, తెలంగాణ, రాయలసీమ

డి) దక్షిణ తెలంగాణ, ఉత్తర కోస్తా, రాయ లసీమ

11. చిన్నతరహా పరిశ్రమలు పెద్ద పరిశ్రమల పోటీని తట్టుకొని నేటికి నిలబడటానికి కింది వాటిలో ఏది సరైన కారణం?

ఎ) వ్యవస్థాపనలో సౌలభ్యం

బి) తక్కువ మూలధనంతో ఎక్కువ ఉద్యోగిత కల్పించడం

సి) సరుకుల రవాణాలో సౌలభ్యత

డి) పైవన్నీ

12. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ఖాయిలా పడటానికి దారితీసిన కారణాలను అధ్యయనం చేసిన సంస్థ ?

ఎ) అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజ్ బి) ఎన్ఐఆర్‌డి

సి) నిసియత్ (NISIET) డి) ఏదీ కాదు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | B | A | A | B | B | A | B | A | A | D | A |

# ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమల వృద్ధి, స్వరూపం

రాష్ట్రంలో సమతుల్యమైన అభివృద్ధి సాధించడానికి, ఉద్యోగావకాశాలు పెంచడానికి, స్థూల ఉత్పత్తిని అధికం చేసి సమాజ అవసరాలను తీర్చడమే కాకుండా మిగులును సాధించి వెనకబాటుతనాన్ని పారదోలడానికి పారిశ్రామికీకరణను వేగవంతం చేయడం తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వం భావించింది. రాష్ట్రంలోని అనేక రకాలైన ఖనిజాలు, జలవనరులు, ప్రకృతి సంపద, విస్తారమైన సముద్ర తీరప్రాంతం, వ్యవసాయ ఉత్పత్తులు, యాజమాన్య విద్యకు సంబంధించిన విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు.. పరిశ్రమల స్థాపనకు, ప్రగతికి దోహదపడే సత్తా కలిగి ఉన్నాయి. పరిశ్రమలలో పనిచేసే మానవ వనరులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి సాంకేతిక సంస్థలు కూడా అందుబాటులో ఉన్నాయి.

మనది ప్రధానంగా వ్యవసాయిక రాష్ట్రం కావడంతో త్వరితగతిన పారిశ్రామికీకరణ కూడా సాధించాలని భావించారు. రాష్ట్రానికి సంబంధించిన పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికలను తయారు చేయడానికి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్ రీసెర్చ్ సంస్థ 1950లో టెక్నో ఎకనామిక్ సర్వే నిర్వహించింది. సహజవనరులను, వ్యవసాయాధారిత, ఖనిజాధారిత పరిశ్రమలను త్వరితగతిన అభివృద్ధి చేయాలని ఈ సంస్థ ప్రభుత్వానికి సూచించింది. పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, పలు అభివృద్ధి కార్పొరేషన్‌లతో పాటు అన్ని జిల్లాల్లో పారిశ్రామిక వాడలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## వివిధ సంస్థలు..

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి కోసం 1956లో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్(SFC), ఎ.పి. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (1962), ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (1969), లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(1973), ఎ.పి.ఎస్.ఐ.డి.సి.(1985), ఎ.పి. ఎస్.టి.సి, ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ(APSDC), ఎ.పి. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్(APTDC), ఎ.పి.జెన్‌కో (APZENCO), ఎ.పి. టెక్నాలజీ సర్వీసెస్ (APTS), ఎ.పి.ఐ.ఐ.సి, సింగరేణి కాలరీస్ వంటి అనేక సంస్థలు ఏర్పాటయ్యాయి.

మన రాష్ట్రంలో పరిశ్రమల శాఖను 1960లో ఏర్పాటు చేశారు. 1978లో జిల్లా పారిశ్రామికా కేంద్రాలను (DIC) అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేశారు. జిల్లా పారిశ్రామిక కేంద్రాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే అనేక పథకాలకు సమన్వయ ఏజెన్సీలుగా వ్యవహరిస్తున్నాయి.

పరిశ్రమల స్థాపనకు అనేక ప్రభుత్వ విభాగాల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరి. అయితే ఈ అనుమతులు పొందడాన్ని సులభతరం చేసి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి 2002లో ఏకగవాక్ష (Single window)పద్ధతిని ప్రవేశపెట్టారు. దీనివల్ల కాలయాపన, శ్రమ లేకుండా ఒకే కేంద్రం ద్వారా పరిశ్రమల స్థాపనకు అవకాశం లభించింది. ఈ పద్ధతి ద్వారా 2007 నాటికి 21,000 పైగా పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారు.

## గ్రోత్ సెంటర్లు

ఆంధ్రప్రదేశ్‌లో ఎ.పి.ఐ.ఐ.సి. ద్వారా ప్రతి కేంద్రానికి రూ.35 కోట్ల పెట్టుబడితో బొబ్బిలి(విజయనగరం), ఒంగోలు(ప్రకాశం), హిందూపురం(అనంతపురం), జడ్చర్ల(మహబూబ్‌నగర్)లలో నాలుగు గ్రోత్ సెంటర్లను ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలోని గ్రామీణ, వెనకబడిన ప్రాంతాల్లో చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన సదుపాయాలు కల్పించడానికి ఐ.ఐ.డి.సి (ఇంటిగ్రేటెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ సెంటర్స్)ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో APIIC ద్వారా నంద్యాల (కర్నూలు), తడ(నెల్లూరు), నగరి(చిత్తూరు), మడికొండ (వరంగల్)ల్లో ఐ.ఐ.డి.సి సెంటర్లను ఏర్పాటు చేశారు.

## విదేశీ పెట్టుబడులు

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు విదేశీ పెట్టుబడుల ప్రతిపాదనలు బాగానే వచ్చినప్పటికీ, ఉత్పత్తులు ప్రారంభించిన కంపెనీల సంఖ్య, పెట్టుబడిగా పెట్టిన విదేశీ ఈక్విటీ పరిమాణం నిరాశాజనకంగా ఉంది. ఉదాహరణకు 1992-2006ల మధ్య వచ్చిన మొత్తం ప్రతిపాదిత యూనిట్ల సంఖ్య 1053 కాగా, ఉత్పత్తులు ప్రారంభించిన కంపెనీ యూనిట్లు కేవలం 314గా ఉన్నాయి.

రాష్ట్ర ఆర్థిక వృద్ధిలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర వహిస్తుంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో పరిశ్రమల రంగం వాటా 1960-61లో 7.2 శాతం ఉండగా 1990-91లో 11.6 శాతానికి చేరింది. 2001 -02 నాటికి 19.98 శాతంగా ఉన్న ఈ వాటా 2007-08 నాటికి 20.4 శాతానికి పెరిగింది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల శాఖను ఎప్పుడు స్థాపించారు?

ఎ) 1960 బి) 1970 సి) 1975 డి) 1951

2. పారిశ్రామికీకరణ చేయడం తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వం భావించడానికి కారణం?

ఎ) రాష్ట్ర స్థూల ఉత్పత్తిని అధికం చేయడానికి

బి) రాష్ట్రంలో వెనుకబాటుతనాన్ని పారదోలడం

సి) ఎ, బి డి) ఏదీ కాదు

3.వ్యవసాయాధారిత, ఖనిజాధారిత పరిశ్రమలను త్వరితగతిన అభివృద్ధి చేయమని 1950లో సూచించింది?

ఎ) చిత్తరంజన్ కమిటీ  బి) లక్డావాలా కమిటీ

సి) NCAER సర్వే  డి) ఏదీకాదు

4.1960లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన పరిశ్రమల శాఖ లక్ష్యం?

ఎ) పారిశ్రామిక వాడల అభివృద్ధి

బి) కుటీర, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి

సి) పారిశ్రామిక, సహకార రంగాల అభివృద్ధి

డి) పైవన్నీ

5.రాష్ట్ర ప్రభుత్వం 1978లో ఏర్పాటు చేసిన జిల్లా పారిశ్రామికా కేంద్రాల ముఖ్యోద్దేశం?

ఎ) పరిశ్రమ వ్యవస్థాపకులకు అన్ని సౌకర్యాలను ఏక గవాక్ష పద్ధతిన సమకూర్చడం

బి) నోడల్ కేంద్రాలుగా వ్యవహరించడం

సి) PMRY (ప్రధానిమంత్రి రోజ్‌గార్ యోజన) అమలు చేయడం

డి) పైవన్నీ

6.రాష్ట్రంలో చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలకు స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయడానికి 1956, నవంబర్ 1న ఏర్పాటు చేసిన సంస్థ?

ఎ) ఎ.పి.ఐ.ఐ.సి  బి) ఎ.పి.ఎస్.ఐ.డి.సి

సి) ఎ.పి.ఎస్.ఎఫ్.సి  డి) ఏదీ కాదు

7.2007 మార్చి నాటికి 792 పరిశ్రమలకు రూ. 5488 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించి, 1,43,000 మందికి పరోక్షంగా ఉద్యోగిత కల్పించిన సంస్థ?

ఎ) ఎపీ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్

బి) ఎపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

సి) ఎపీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్

డి) ఎపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

8.ప్రస్తుతం (2007-08) రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో పరిశ్రమల రంగం వాటా?

ఎ) 19%  బి) 18%

సి) 23%  డి) 20.4%

9.ఆంధ్రప్రదేశ్‌లో APIIC ద్వారా గ్రోత్ సెంటర్లు (అభివృద్ధి కేంద్రాలు) ఏర్పాటు చేసిన ప్రదేశాలు?

ఎ) బొబ్బిలి  బి) హిందూపురం

సి) జడ్చర్ల, ఒంగోలు  డి) పైవన్నీ

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | C | C | D | D | C | A | D | D |

# ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక విధానం

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల అభివృద్ధికి మొట్టమొదటగా ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో పారిశ్రామిక తీర్మానాన్ని(1992-1997) ప్రతిపాదించింది. సంప్రదాయ పరిశ్రమలతో పాటు ఐటీరంగాన్ని కూడా అభివృద్ధిపరచాలని ఈ తీర్మానంలో నిర్ణయించారు. అయితే 1995లో బయోటెక్నాలజీ రంగానికి పెద్దపీట వేశారు. ఆగ్రో పరిశ్రమల్లో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించాలని పారిశ్రామిక విధానంలో తెలిపారు. రాష్ట్ర ఉత్పత్తుల్లో నాణ్యతాప్రమాణాలను పాటించడం, మౌలిక సదుపాయాలను మరింత పటిష్టం చేయడం, ఖాయిలాపడ్డ పరిశ్రమలకు కావాల్సిన నిధులు అందించి పునరుద్ధరించడం, ఆధునిక యంత్రాలు, పరిశ్రమలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం మొదలైన అంశాలు ఇందులో ఉన్నాయి. ఆధునిక యంత్రాలను కొనుగోలు చేసే పారిశ్రామికవేత్తలకు 8 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ క్వాలిటీ సర్టిఫికేట్లు పొందడానికి అయ్యే వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. విద్యుత్ వినియోగంలో ప్రతీ యూనిట్‌కు 75 పైసల రాయితీ ఇస్తోంది.

## నూతన పారిశ్రామిక విధానం

రాష్ట్ర ప్రభుత్వం 2005-10కి నూతన పారిశ్రామిక విధానం ప్రకటించింది. దీనిలోని ప్రధాన అంశాలు..

- అధిక ఉత్పత్తులను సాధించి రాష్ట్ర జీఎస్‌డీపీ(స్థూల ఉత్పత్తి)లో పారిశ్రామిక రంగం వాటాను ప్రస్తుతం ఉన్న 13 శాతం నుంచి 15 శాతానికి, దేశ ఎగుమతుల్లో ప్రస్తుతం ఉన్న వాటాను 4.4 నుంచి 15 శాతానికి పెంచాలని తీర్మానించారు.
- గ్రామీణ పరిశ్రమలైన సూక్ష్మ, కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడం.
- ఆర్థికాభివృద్ధిలో ప్రాంతీయ అసమానతలు తొలగించడం, మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ, క్లస్టర్ పద్ధతి ద్వారా ప్రపంచ పోటీని తట్టుకొనే విధంగా పారిశ్రామిక సముదాయాలను ఏర్పాటు చేయడం.
- పారిశ్రామిక ఖాయిలాలను నిరోధించడం, ప్రైవేటు భాగస్వామ్యంతో పరిశ్రమల అభివృద్ధి.
- పరిశ్రమల నీటి వినియోగ చార్జీలను మూడేళ్ల పాటు మార్చకపోవడం, పారిశ్రామిక యూనిట్లకు సమీపంలోనే ప్రత్యేక విద్యుత్ ఫీడర్లు ఏర్పాటు చేసి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం.
- పరిశ్రమలు ఏర్పాటైన మొదటి ఏడాది విద్యుత్‌పై యూనిట్‌కు 75 పైసలు రాయితీ, నీటి పన్ను మినహాయింపు, పరిశ్రమల కోసం కొనుగోలు చేసే భూమిపై చెల్లించిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు పూర్తిగా తిరిగి ఇవ్వడం.
- వ్యవసాయ భూములను పారిశ్రామిక భూములుగా మార్చుకోవడానికి ఇప్పటికే ఉన్న అనుమతులు కొనసాగింపు మొదలైనవి.

## మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేక దృష్టి

చిన్నతరహా పరిశ్రమలపై నిర్వహించిన మూడో ఆల్ ఇండియా జనాభా గణాంకాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం పారిశ్రామిక యూనిట్లలో 5.4 శాతం మహిళా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడుల్లో ఆర్థిక సహాయం 0.5 శాతం కూడా లేదు. మహిళా పారిశ్రామికవేత్తలు రూ.5 లక్షల గరిష్ట పరిమితికి మించకుండా పెట్టే స్థిర మూలధన పెట్టుబడులపై అదనంగా 5 శాతం సబ్సిడీ ఇస్తారు.

## సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి

దేశ, విదేశీ మార్కెట్లలో పెరుగుతున్న పోటీని ఎదుర్కొనేందుకు అభివృద్ధి చెందిన టెక్నాలజీని పరిశ్రమలకు అందించి నాణ్యమైన ప్రమాణాలు కలిగిన వస్తు ఉత్పత్తి సాధించడం తప్పనిసరి. ఇందు కోసం భారత పరిశ్రమల సమాఖ్య సహాయంతో ఏపీ టెక్నాలజీ డెవలప్‌మెంట్ అండ్ ప్రమోషన్‌ను ఏర్పాటు చేసి, స్థానిక పరిశ్రమలకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. టెక్నాలజీ అభివృద్ధికి సిడ్బీ (SIDBI) రుణ సహాయంతో పెట్టుబడుల సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తున్నారు.

## నాణ్యత ప్రమాణాల దిశగా...

అంతర్జాతీయ, జాతీయ ప్రమాణ సంస్థలైన BIS (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్), ISO వంటి సంస్థల నుంచి గుర్తింపు సర్టిఫికేట్లు సాధించడానికి అయ్యే ఖర్చులో (లక్ష రూపాయల గరిష్ట పరిమితికి లోబడి) 50 శాతం ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది.

## ఎగుమతుల ప్రోత్సాహక చర్యలు

APSFC ద్వారా ఎగుమతి ఆధార పరిశ్రమలకు వడ్డీలో రాయితీలు ఇవ్వడం.. ముడిసరుకుల కొనుగోలుపై అమ్మకం పన్ను రాయితీ.. అంతర్జాతీయ ట్రేడ్ ఫెయిర్‌లో పాల్గొనేందుకు గ్రౌండ్ రెంట్‌పై 30 శాతం గ్రాంటు ఇవ్వడం.. నాణ్యత ఆధారంగా ఎగుమతి రివార్డులు బహుకరించడం.. క్వాలిటీ సెల్స్ ఏర్పాటు చేసి నాణ్యతా విషయాల ప్రచారం.. వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది.

## పారిశ్రామిక క్లస్టర్లు

సారూప్యత గల పరిశ్రమలన్నీ ఒకే ప్రాంతంలో ఏర్పడటాన్ని క్లస్టర్ విధానం అంటారు. ఒకే సము దాయంలో పరిశ్రమలు ఉండటం వల్ల ఒక పరిశ్రమలో తయారయ్యే వస్తువులు ఇతర పరిశ్రమల ఉత్పత్తి అవసరాలను తీరుస్తాయి. దీనివల్ల రవాణ సౌలభ్యతతో పాటు మార్కెటింగ్, ఇతర ఉత్పత్తి ఖర్చులు అదా అవుతాయి. పారిశ్రామిక మౌలిక వసతుల అప్‌గ్రెడేషన్ పథకం కింద ఆరు ఇండస్ట్రియల్ క్లస్టర్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. ఇప్పటికే హైదరాబాద్‌లో రెండు ఫార్మా క్లస్టర్లు, విజయవాడలో ఆటో విడి భాగాల క్లస్టర్ల ఏర్పాటుకు కేంద్ర అనుమతులు రాగా హైదరాబాద్‌లో లెదర్ క్లస్టర్, రంగారెడ్డిలో ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరికరాలు, విడిభాగాలు, భీమవరంలో సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ క్లస్టర్‌ల ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## ప్రత్యేక ఆర్థిక మండళ్లు (SEZ)

SEZ చట్టం ఫిబ్రవరి 10, 2006 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చట్టానికి జూన్ 23, 2005న రాష్ట్రపతి ఆమోదం తెలిపారు.

**ఆర్థిక మండళ్లకు కావలసిన స్థలం:** 10 నుంచి 1000 హెక్టార్లు. మల్టీ ప్రొడక్ట్స్ వస్తు ఉత్పత్తి రంగమైతే 1000 కంటే ఎక్కువ హెక్టార్లు; సేవల రంగమైతే 100 హెక్టార్లు; ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రంగాలకు కనీసం పది హెక్టార్లు; బయోటెక్నాలజీ రంగాని చెందినవైతే 100 హెక్టార్లు; జెమ్, జ్యుయె లరీ రంగమైతే 10 హెక్టార్లుగా నిర్ణయించారు. APIIC సహకారంతో పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో SEZలను ఏర్పాటు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం డిసెంబర్ 2007 నాటికి 52 SEZలకు అనుమతి ఇచ్చింది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన మొదటి పారిశ్రామిక తీర్మానం ఏ కాలానికి సంబంధించింది?
   ఎ) 1992-97  బి) 2005-05
   సి) 2005-10  డి) 1991-95

2. రాష్ట్రంలో పరిశ్రమల వృద్ధి విధానానికి సంబంధించి కిందివాటిలో ఏ అంశం సరైంది?
   ఎ) ఖాయిలా పరిశ్రమల పునరుద్ధరణ
   బి) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడం
   సి) విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం
   డి) అన్నీ

3. రాష్ట్ర ప్రభుత్వం 2005-10 గాను ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానంలోని ప్రధాన అంశం?
   ఎ) క్లస్టర్ యూనిట్ల ఏర్పాటు
   బి) మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ
   సి) రాష్ట్ర ప్రభుత్వ రంగ కంపెనీల మూసివేత
   డి) ఎ, బి

4. కింది స్టేట్‌మెంట్లలో ఏది సరైంది?
   ఎ) మహిళా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడుల్లో అతి తక్కువ ఆర్థిక సహాయం లభిస్తుంది
   బి) స్థిర మూలధన పెట్టుబడులపై మహిళా పారిశ్రామికవేత్తలకు అదనంగా 5 శాతం పెట్టుబడి ఇస్తారు
   సి) ఎ, బి  డి) ఏదీ కాదు

5. పారిశ్రామిక క్లస్టర్లు అంటే?
   ఎ) పెద్ద కంపెనీలు  బి) చిన్నతరహా కంపెనీలు
   సి) సారూప్యత కలిగిన పరిశ్రమలన్నీ ఒకే సముదాయంలో ఏర్పాటు చేయడం
   డి) మధ్యతరహా పరిశ్రమలు

6. రాష్ట్రంలో ఎగుమతి ఆధార పరిశ్రమలకు వడ్డీలో రాయితీ ఇచ్చే సంస్థ?
   ఎ) ఏపీఎస్ఎఫ్‌సీ  బి) ఏపీఐఐసీ
   సి) ఏపీటీటీడీసి  డి) ఏదీ కాదు

7. మన రాష్ట్రంలో ప్రత్యేక ఆర్థిక మండళ్లు (SEZ) కల్పించే సదుపాయాలు?
   ఎ) పన్నుల్లో రాయితీలు  బి) మౌలిక వసతులు
   సి) సరళతరమైన విధానాలు  డి) అన్నీ

8. SEZ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
   ఎ) 1975  బి) 1990  సి) 2006  డి) 2005

9. రాష్ట్ర ప్రభుత్వం 2005-10గాను ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానంలో ఎగుమతుల వాటాను ఎంత శాతానికి పెంచాలని నిర్దేశించుకున్నారు?
   ఎ) 13  బి) 15  సి) 23  డి)11

10. కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 2007 నాటికి ఎన్ని SEZలకు అనుమతి ఇచ్చింది?
    ఎ) 34  బి) 53  సి)52  డి) 25

11. SEZ చట్టాన్ని రాష్ట్రపతి ఎప్పుడు ఆమోదించారు?
    ఎ) 1975  బి) 1990  సి) 2006  డి) 2005

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | D | D | C | C | A | D | C | B | C | D |

# ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పరపతులు... సబ్సిడీలు

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వ్యవసాయ రంగంలో అభివృద్ధి నిరంతరం జరగాలి. అధిక వ్యవసాయ రాబడులు సాధిస్తేనే ఈ రంగంపై జీవించే వారి ప్రమాణాలు వృద్ధి చెందడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థతోపాటు మిగతా రంగాలైన పరిశ్రమలు, సేవల ఉత్పత్తులు కూడా పెరుగుతాయి.

మనదేశంలో ఇప్పటికీ 80 శాతం వ్యవసాయ దారులు బ్యాంకింగ్ ప్రయోజనాలు పొందలేక పోతున్నారని స్వాక్షాత్తు ప్రధానమంత్రే అన్నారు. రైతులు ఇంకా వడ్డీ వ్యాపారస్తులపైనే ఆధారపడుతున్నారు. మన రాష్ట్రంలో బ్యాంకింగ్ పరిసరాలకు రాని రైతులు 12 లక్షల మంది ఉన్నట్లు అంచనా.

### వ్యవసాయాభివృద్ధి-విత్త వనరులు

వ్యవసాయ రంగం అభివృద్ధిలో విత్తవనరుల ప్రాముఖ్యం చాలా ఉంది. వడ్డీ వ్యాపారస్తుల నుంచి విముక్తి లభించడానికి సంస్థాగతమైన పరపతి సహాయాన్ని రైతులకు ప్రభుత్వం అందిస్తోంది. స్వల్పకాలిక రుణాలు ( 2 నుంచి 5 ఏళ్ల లోపు చెల్లించాల్సినవి), దీర్ఘకాలిక రుణాలు (15 నుంచి 20 ఏళ్ల లోపు చెల్లించాల్సినవి) అనే రెండు రకాలైన పరపతి సౌకర్యాలు ప్రభుత్వ బ్యాంకులు, సహకార వ్యవస్థల ద్వారా రైతులకు సమకూరుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 5819 బ్యాంకు శాఖల్లో 2829 శాఖల వరకు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. రైతాంగానికి 7 శాతం వడ్డీకే పంట రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది.

### సహకార రుణాలు:

మూడంచెల సహకార వ్యవస్థ ద్వారా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా స్థాయిలో సెంట్రల్ కోపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర స్థాయిలో స్టేట్ కోపరేటివ్ బ్యాంకు (ఆప్కాబ్)లను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆప్కాబ్ ఆధ్వర్యంలో 22 జిల్లా సహకార బ్యాంకులు, 2940 ప్రాథమిక సహకార సంఘాల ద్వారా స్వల్ప, దీర్ఘ కాలిక రుణాలను రైతాంగానికి అందిస్తున్నారు. 2007-08లో అదనంగా 3 లక్షల మంది వ్యవసాయదారులకు రుణ పరపతి సహాయాన్ని కల్పించాలని నిర్ణయించారు. 40 లక్షలకు పైగా కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేసి రూ. 195 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. ఏక గవాక్ష పరపతి పంపిణీ విధానం ద్వారా వ్యవసాయదారులకు పరపతులు ఒకేచోట కల్పించడానికి ఏర్పాటు చేశారు.

2008-09లో ఆంధ్రప్రదేశ్ క్రాప్ లోన్ల కింద రూ. 16,469 కోట్లు, వ్యవసాయ టర్మ్ లోన్ల కింద రూ. 2869 కోట్లు అందించారు. ఆప్కాబ్ ద్వారా 2008-09లో దీర్ఘకాలిక రుణాలు రూ. 355.41 కోట్లు మంజూరు చేయగా, ఇందులో రూ. 96.7 కోట్లు మైనర్ ఇరిగేషన్, ఫార్మ్ మెకనైజేషన్, డైరీ, హార్టికల్చర్, ఫిషరీలకు అందజేశారు. స్వయం సహాయక బృందాలకు రూ.74.7 కోట్లు, రైతుమిత్ర గ్రూపులకు (RMGs) రూ.7.01 కోట్లు మంజూరు చేశారు. ఖరీఫ్ రుణాల కింద రూ.1827 కోట్లు ప్రాథమిక సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల రుణాలను 2008-09లో అందజేశారు. (ఎ.పి. ఎకనామిక్ సర్వే, 2008-09).

పై పట్టికను గమనిస్తే 2007-08 నాటికి మొత్తం వ్యవసాయ పరపతుల్లో వాణిజ్య బ్యాంకుల వాటా 63.6 శాతం, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల వాటా 16.8 శాతం, సహకార సంఘాల వాటా సగటున 19.7 శాతంగా ఉన్నాయి. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యులకు 41.02 లక్షల కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేశారు. చిన్న నీటిపారుదలకు, సాంకేతిక బిందు సేద్యాలకు, డైరీ ఉత్పత్తులకు రైతులు పరపతులు పొందుతున్నారు. ప్రొఫెసర్ వైద్యనాథన్ సిఫార్సుల మేరకు ప్రైమరీ అగ్రికల్చరల్ కమిటీల సంఖ్యను 4465 నుంచి 2940 కు కుదించారు.

రైతులను ఆదుకోవడంలో బ్యాంకులు తమ బాధ్యత మరువకూడదు. బడుగు రైతులకు పంట పండించే ప్రతీ దశలోను రుణం అవసరం ఉంటుంది. నాట్లు వేయడానికి ముందు ఉత్పాదక వ్యయాలు, పంటలు చేతికొచ్చిన తర్వాత నిల్వ చేయడం, మార్కెట్ తరలింపు దశల్లో రైతుకు ఆర్థిక సహాయం ఎంతో అవసరం. రుణ పంపిణీ విధానాన్ని మరింత సరళతరం చేయాల్సిన అవసరం ఉంది. కౌలుదార్లకు రుణాలు లభించకపోవడం, ఇతర బ్యాంకుల్లో రుణాలు లేవనే ధ్రువ పత్రం తెచ్చుకోవడం వంటి సమస్యలను రైతులు నిత్యం ఎదుర్కొంటున్నారు. రైతులకు అందజేస్తున్న రుణాలు సరిపోవడం లేదనే అభిప్రాయం కూడా ఉంది. 2009-10లో రూ.55,500 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

2007-08లో రుణ పంపిణీ లక్ష్యం రూ.26,838 కోట్లుగా ఉన్నప్పటికీ ఇందులో సగం మాత్రమే బ్యాంకులు అందించగలిగాయి. ప్రస్తుతం 2009 -10 వ్యవసాయ రుణాల లక్ష్యమైన రూ.55,500 కోట్లు వితరణ బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ లెవెల్ బ్యాంకర్ల సమావేశం ఏర్పాటుచేసింది.

### వ్యవసాయ సబ్సిడీలు:

దేశ జనాభాలో అతి తక్కువ ఆదాయాలతో దారిద్ర్యరేఖకు దిగువన నేటికీ 27.5 శాతం ప్రజలు నివసిస్తున్నారు. వీరిలో వ్యవసాయరంగం మీద ఆధారపడ్డ వారే ఎక్కువగా ఉండటం గమనార్హం. వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం చిన్న, సన్నకారు రైతులకు ఎటూ సరిపోని పరిస్థితి. దీనికి తోడు వ్యవసాయ ఉత్పత్తులకు అవసరమైన ఉత్పత్తి కారకాలు-ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, విద్యుత్ మొదలైనవాటి ధరలు పెరగడంతో ఉత్పత్తి, ఖర్చులు పెరుగుతూ

వస్తున్నాయి. తక్కువ ధరలకు ఆయా వస్తువులను వ్యవసాయదారులకు అందించి, ఆ తేడా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. దీన్నే సబ్సిడీ విధానమంటారు. ఏటా ప్రభుత్వం 25 వేల కోట్ల రూపాయలు సబ్సిడీలపై ఖర్చు చేస్తున్నట్లు అంచనా. సబ్సిడీల వల్ల ధనిక రైతు మాత్ర మే లబ్ధి పొందుతున్నారనే వాదన కూడా ఉంది.

## విద్యుత్ సబ్సిడీ

వ్యవసాయ విద్యుత్ వినియోగంపై పూర్తి సబ్సిడీ ప్రకటించి, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం దేశంలోనే ఒక వినూత్న పరిణామం. రూ.1259 కోట్ల రైతుల విద్యుత్ బకాయిలను ప్రభుత్వం రద్దు చేసింది. నెలకు 15 యూనిట్లకు మించకుండా విద్యుత్‌ను వాడుకుంటున్న 14 లక్షల మంది పేద వినియోగదారులకు నెలకు 10 రూపాయల సబ్సిడీని సమకూర్చుతుంది. వ్యవసాయానికి 7 గంటలు రొటేషన్ పద్ధతిన, గ్రామీణ ప్రాంతాల్లో నర్సరీలకు ఉచితంగా సమకూర్చడం, ఎత్తిపోతల పథకాల ద్వారా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరాకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించారు.

## ఎరువుల సబ్సిడీ

ఎరువుల సబ్సిడీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎంతో ఆర్థిక ఉపశమనం కలిగిస్తోంది. 60 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఖరీఫ్, రబీ సీజన్లలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఎరువుల వినియోగం జరుగుతుంది. (ఎ.పి. ఆర్థిక సర్వే 2008-09). దేశం మొత్తం ఎరువుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం. 2007-08లో విత్తనాల సబ్సిడీలకు రూ.93.8 కోట్లు కేటాయించారు. రైతులకు అవసరమైన విత్తనాల్లో 75 శాతం ప్రభుత్వపరంగా సరఫరా చేయాలని నిర్ణయించారు. 2008- 09లో రూ.11. 134 లక్షల విలువైన సబ్సిడీతో 5.95 లక్షల క్వింటాళ్ల విత్తనాలను ప్రభుత్వం పంపిణీ చేసింది.

1. NABARD నేరుగా వీటికి అప్పు ఇస్తుంది? (2008 గ్రూప్-2)
   ఎ) చిన్న రైతులకు
   బి) గ్రామ చేతిపని వారికి
   సి) చిన్న వ్యాపారులకు
   డి) పై వాటిలో దేనికి కాదు
2. రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ పరపతి కోసం సహకార రంగంలో ఏర్పాటు చేసిన బ్యాంకు?
   ఎ) ఏపీ కోపరేటివ్ బ్యాంకు
   బి) రాష్ట్ర మార్ట్‌గేజ్ బ్యాంకు
   సి) నాబార్డ్
   డి) రాష్ట్ర వ్యవసాయ బ్యాంకు
3. గ్రామ స్థాయిలో ఉండే సహకార బ్యాంకులను ఏమంటారు?
   ఎ) ప్రైమరీ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీలు
   బి) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
   సి) ప్రైమరీ రూరల్ బ్యాంకులు

**వ్యవసాయ పరపతులు (రూపాయలు కోట్లలో)**

| సంవత్సరం | వాణిజ్య బ్యాంకులు | రీజనల్ రూరల్ బ్యాంకులు | సహకార బ్యాంకులు | మొత్తం |
|---|---|---|---|---|
| 1999-00 | 2733 | 518 | 1847 | 5158 |
| 2001-02 | 3918 | 1099 | 2268 | 7285 |
| 2003-04 | 5041 | 1168 | 2810 | 9019 |
| 2005-06 | 10037 | 2817 | 3126 | 15980 |
| 2007-08 | 14394 | 3797 | 4459 | 22650 |
| 2008-09 | 12342 | 3298 | 3298 | 19338 |

మూలం: ఎ.పి. ఎకనామిక్ సర్వే, 2008-09

   డి) ఏదీ కాదు
4. ప్రభుత్వమే రైతులకు నేరుగా వ్యవసాయ పరపతి సౌకర్యాలను కల్పించడంలో ముఖ్యోద్దేశం?
   ఎ) వ్యవసాయ రంగాన్ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించడం వల్ల
   బి) వడ్డీ వ్యాపారస్తుల నుంచి రైతులకు విముక్తి సాధించడం
   సి) ఎ, బి డి) ఏదీ కాదు
5. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గ్రామీణ బ్యాంకుల శాఖలు?
   ఎ) 5819 బి) 2829
   సి) 2500 డి) 1900
6. మూడంచెల సహకార పరపతి వ్యవస్థలో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బ్యాంకు?
   ఎ) జిల్లా కోపరేటివ్ కేంద్ర బ్యాంకు
   బి) ప్రైమరీ బ్యాంకు
   సి) భూమి తనఖా బ్యాంకు
   డి) ఏదీ కాదు
7. వ్యవసాయ రుణాలు అందించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ స్థానం?
   ఎ) ప్రథమ బి) ద్వితీయ
   సి) తృతీయ డి) చివరి
8. నాబార్డ్ ప్రత్యేకత?
   ఎ) ఇది జాతీయ స్థాయిలో వ్యవసాయ, గ్రామీణాభివద్ధికి తోడ్పడే అపెక్స్ బ్యాంకు
   బి) వ్యవసాయ పరపతినిచ్చే బ్యాంకులకు రీఫైనాన్స్ చేయడం
   సి) ఎ, బి
   డి) ఆర్‌బీఐకి రుణాలిస్తుంది
9. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు రుణ సహాయం అందిస్తున్న సంస్థ/సంస్థలు?
   ఎ) వాణిజ్య బ్యాంకులు
   సి) ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులు
   డి) అన్నీ

**Answers**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | డి | 2 | ఎ | 3 | ఎ | 4 | సి | 5 | బి |
| 6 | ఎ | 7 | ఎ | 8 | సి | 9 | డి | | |

# ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాలు - స్వరూపం

సమసమాజ స్థాపనకు సహకార సిద్ధాంతాలు, సూత్రాల ఆధారంగా కృషి చేయాలనే ఆలోచన సుమారు శతాబ్దకాలంగా వస్తోంది. వ్యవసాయరంగం ప్రబలంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో సహకార సిద్ధాంతాలు అమలు చేసే కార్యక్రమాలు 1915 నుంచే మొదలయ్యాయి. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 'సహకార వారం'గా పరిగణిస్తారు. 1904లో సహకార సంఘాల చట్టం వచ్చింది. సహకార రంగానికి సంబంధించి బ్రిటిష్ ప్రభుత్వం చేప ట్టిన రాజ్యాంగ సంస్కరణల్లో భాగంగా 'సహకారం' అంశాల అధికారాలను 1919లో ప్రావిన్స్‌లకు బదిలీ చేశారు. దీంతో 1932లో హైదరాబాద్, మద్రాసు, బొంబాయి, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలు/ ప్రావిన్స్‌ల్లో సహకార సంఘాల చట్టాలు రూపొందించారు. రాజకీయ జోక్యం, సామర్థ్యం లేని పాలన, ప్రభుత్వం మీద ఎక్కువగా ఆధారపడటం, వృత్తిపరమైన నైపుణ్యం లోపించడం లాంటి ఎన్నో అడ్డంకులు ఎదురైనప్పటికీ సహకార సంఘాలు నేటికీ మనుగడ కొనసాగిస్తున్నాయి.

తెలంగాణా ప్రాంతాలకు వేర్వేరుగా ఉన్న సహకార సంఘాల చట్టాలు రద్దు చేశారు. 2001లో 1964 రాష్ట్ర సహకార చట్టానికి 42 సవరణలు చేశారు. ఈ సవరణల పర్యవసానం రాష్ట్రమంతటికీ రిజిస్ట్రార్ నియామకం, సంఘాల రిజిస్ట్రేషన్ సులభతరం చేయడం మొదలైన అంశాలున్నాయి. మొట్టమొదటి కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ 1904లో వచ్చింది. 1912లో సహకార రంగంలోకి పరపతేతర (Noncredit) సంస్థలు కూడా తీసుకొచ్చే విధంగా సహకార చట్టాన్ని విస్తృతపరచి కోఆపరేటివ్ సొసైటీస్ చట్టం, 1912ను రూపొందించారు. 1947 వరకు దేశంలో కేవలం గ్రామీణ పరపతి అంశాలకే ఎక్కు వగా పరిమితమైన సహకార ఉద్యమం తర్వాత ఇతర రంగాలకూ విస్తరించింది. 1928లో రాయల్ కమిషన్ సహకార వ్యవసాయం ద్వారా భారీ వ్యవసాయం చేయాలని సూచించింది.

ఆంధ్రప్రదేశ్‌లో సహకార రంగ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఎందరో మహానుభావుల కృషి ఉంది. వీరిలో మద్రాసు ప్రొవిన్షియల్ కోఆపరేటివ్ యూనియన్‌కు 1926లో అధ్యక్షుడిగా పనిచేసి నరామదాసు పంతులు; 'సహకార' పత్రిక, కృష్ణా జిల్లా కోఆపరేటివ్ బ్యాంకును స్థాపించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య; హైదరాబాద్ కేంద్ర కో- ఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ, వావిలాల గోపాలకృష్ణయ్య, పెండేకంటి వెంకటసుబ్బయ్య.. లాంటి ఎందరో నాయకులున్నారు. కొన్ని ప్రత్యేక ధ్యేయాల సాధన, తయారీ రంగాల్లో ఉత్పత్తిదారులకు ఆర్థిక, ఆర్థికేతర విషయాల్లో సహకారం అందించేందుకు ప్రత్యేక సహకార సంస్థలు నెలకొల్పారు. అవి.. ఏపీ కోపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ (1955), గిరిజన సహకార పరపతి సంస్థ (1956), భారత వ్యవసాయదారుల ఎరువుల సహకార సంఘం లిమిటెడ్ (IFFCO),1967; గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ-సిరిసిల్ల, 1970; ఏపీ చేనేత పారిశ్రామికుల సహకార సంఘం (APCO), 1976; సహకార స్పిన్నింగ్ మిల్లులు, చక్కెర కర్మాగారాలు.. మొదలైనవి.

### ఐ.సి.డి.పి. ప్రాజెక్టు:

రాష్ట్రంలో 1989 నుంచి ఇంటిగ్రేటెడ్ కోపరేటివ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అమల్లో ఉంది. దీని కింద వ్యవసాయరంగానికి అవసరమైన గిడ్డంగులు, స్టోరేజి సదుపాయాలు, బ్యాంకింగ్ కౌంటర్లు మొదలైన వాటి ఏర్పాటుకు ఆర్థిక సహాయం లభిస్తుంది. 22 జిల్లాల్లో జిల్లా మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటీ (DCMS) ద్వారా వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర పొందే ఏర్పాటు చేశారు. డీసీఎంఎస్‌ల ద్వారా మార్క్‌ఫెడ్ సహకారంతో ఎరువులు, విత్తనాలు, ఇతర వినియోగ వస్తువులు, స్టేషనరీ పొందేలా చూస్తున్నారు.

### ఎ.పి. మార్క్‌ఫెడ్ (1957):

ప్రాథమిక సహకార సంఘాలు, డీసీఎంఎస్, మార్క్ ఫెడ్ ద్వారా వ్యవసాయ పనిముట్లు, పశుగ్రాసం, ఎరువులు, జిప్సం మొదలైనవాటిని అమ్మించే ఏర్పాట్లు చేశారు. రైతుల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు ఏపీ మార్క్‌ఫెడ్ సేకరిస్తుంది. 2008-09లో రూ. 1,116 కోట్ల టర్నోవర్ సాధించింది.

### ఎ.పి.స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ (APSCU):

కోఆపరేటివ్ విద్యలో శిక్షణ ఇచ్చే అత్యున్నత సంస్థ ఇది. ప్రాథమిక సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, ఇతర కోపరేటివ్ సంస్థల సభ్యులకు శిక్షణ ఇస్తుంది.

### ఎ.పి.స్టేట్ కోఆపరేటివ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (APSCRIC):

దీన్ని హైదరాబాద్‌లో 1981లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ బోర్‌వెల్ డ్రిల్లింగ్, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, చెక్ డ్యాంల నిర్మాణం మొదలైనవి చేపడుతుంది.

### రూరల్ ఎలక్ట్రిసిటీ సప్లై కోఆపరేటివ్ సొసైటీ:

కుప్పం, అనకాపల్లి, చీపురుపల్లి, సిరిసిల్ల (కరీంనగర్)ల్లో ఇవి ఉన్నాయి. డిస్కంల నుంచి విద్యుత్ కొనుగోలుచేసి 660 గ్రామాలకు వ్యవసాయ, గృహావసరాలకు సరఫరా చేసి చార్జీలు వసూలు చేస్తారు. ఈ సొసైటీల్లో 1,11,233 మెంబర్లు, 9.62 కోట్లు షేర్ క్యాపిటల్ ఉంది.

### నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NCDC):

ఇరిగేషన్ అభివృద్ధి, నీటి సంరక్షణ, వసతి, మౌలిక సదుపాయాలు రాష్ట్రాల్లో కల్పించే సంస్థలకు ఎన్‌సీడీసీ ఆర్థిక సహాయం అందిస్తుంది.

## కోఆపరేటివ్ ట్రిబ్యునల్స్:

రాష్ట్రంలో నాలుగు ట్రిబ్యునల్స్- వరంగల్, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంల్లో ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ సొసైటీల చట్టం, 1964 కింద నమోదైన కేసులపై అప్పిలేట్ న్యాయ పరిధిని కలిగి ఉన్నాయి.

## సహకార వ్యవస్థ బలోపేత చర్యలు:

ఆంధ్రప్రదేశ్‌లో సహకార వ్యవస్థ అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. మౌలిక సదుపాయాల కొరత, నిధుల దుర్వినియోగం, వసూలు కాని బాకీలు, రాజ్యాంగ బద్ధత లేని సహకార సూత్రాలు, రాజకీయాలకు అతీతంగా సహకార రంగ కార్యక్రమాల నిర్వహణలో విఫలమవ్వడం మొదలైనవిఉన్నాయి.

ప్రస్తుతం కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం 'కామన్ మినిమమ్ ప్రోగ్రాం' ద్వారా సహకార రంగాన్ని బలోపేతం చేయాలని తలపెట్టడం మంచి పరిణామంగా భావించొచ్చు. ఇందులో భాగంగా కింది అంశాల్లో సహకార వ్యవస్థ, రాజ్యాంగానికి సంబంధించిన అంశాలకు సవరణలు తేవాలనే ఆలోచనలో ఉంది. అవి..

1) సకాలంలో సహకార సంఘాలకు ఎన్నికలు, ఆడిట్ నిర్వహించడం
2) క్రమం తప్పకుండా వార్షిక జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించడం
3) మేనేజింగ్ కమిటీ మెంబర్ల పదవీ కాలపరిమితిని ఏకరీతిగా ఉండేలా చేయడం
4) సంఘ కార్యకలాపాలకు చెందిన సమాచారాన్ని పారదర్శకతతో అందించడం
5) సహకార సిద్ధాంతాలకు బద్ధులైన వారిని మెంబర్లుగా చేర్చి బాధ్యతాయుతమైన యాజమాన్య వ్యవస్థను ఏర్పాటుచేయడం

## బలోపేతానికి వ్యూహాలు:

1.సహకార వ్యవస్థ లబ్ధిదారులు ఆ సంఘ యాజమాన్య నిర్వహణను పూర్తిగా శాసించే స్థితిలో ఉండాలి, సహకార సూత్రాలను సభ్యులందరూ ముందుకు తీసుకెళ్లే సత్తా ఏర్పరచుకోవాలి.
2.సహకార సభ్యులు మంచి మార్కెటింగ్ వ్యూహాలు, నాణ్యమైన సేవలతో వినియోగదార్లను ఆకట్టుకోవాలి.
3.మార్కెట్ శక్తులు, ఇతర పోటీ వ్యవస్థలు, స్వయంశక్తితో ప్రభుత్వ సహాయాల అవసరం లేకుండా వ్యవహరించే సామర్థ్యాన్ని పెంపొందింపజేసుకోవాలి.
4.సహకార వ్యవస్థ ద్వారా లభించే స్వల్పకాలిక, దీర్ఘకాలిక పరపతులకు సంబంధించిన అంశాల్లో నాబార్డు, ఆర్‌బీఐ విధానాలను మరింత సరళీకరించడం.
5.నిజాయితీ, పారదర్శకత, బాధ్యతాయుతమైన ప్రవర్తన సహకార సంఘాల్లో కలిగించడం.

## మాదిరి ప్రశ్నలు

**1. భారతదేశంలో సహకార వారోత్సవాలు జరిపే కాలం?**
ఎ) నవంబర్ 14 నుంచి బి) డిసెంబర్ 2 నుంచి
సి) జూన్ చివరి వారం డి) ఏదీ కాదు

**2. 2001లో ఆంధ్రప్రదేశ్ సహకార చట్టానికి చేసిన సవరణలు?**
ఎ) 50 బి) 10 సి) 42 డి) 18

**3. రాష్ట్రంలో అమల్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు (సమీకృత సహకార అభివృద్ధి ప్రాజెక్టు) ధ్యేయాలు?**
ఎ) వ్యవసాయరంగంలో స్టోరేజి సదుపాయాలు ఏర్పాటుచేయడం
బి) ప్రత్యేక బ్యాంకింగ్ కౌంటర్ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం
సి) భూముల కొనుగోలు చేయడం
డి) ఎ, బి

**4. కింది వాటిలో ఒకటి ఏపీ మార్క్‌ఫెడ్ ధ్యేయం కానిది?**
ఎ) వ్యవసాయ పనిముట్లు, ఎరువులు కొనుగోలు చేయడం
బి) వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ
సి) వ్యవసాయ రుణాలివ్వడం
డి) ఏదీ కాదు

**5. 2001-02తో పోలిస్తే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాల సంఖ్య? (గ్రూప్-2,2008)**
ఎ) పెరిగింది బి) తగ్గింది
సి) దాదాపు స్థిరం డి) సగానికి తగ్గింది

**6. ఆంధ్రప్రదేశ్‌లో సహకార రంగాల వ్యవస్థీకరణ ఎన్ని అంచెల్లో ఉంది? (గ్రూప్-2, 2008)**
ఎ) 2 బి) 3 సి) 4 డి) ఏక

**7. పరస్పర సహాయ సహకార సంఘాల చట్టాన్ని (MACS Act) ఆంధ్రప్రదేశ్ ఆమోదించిన సంవత్సరం? (గ్రూప్-2, 2008)**
ఎ) 1995 బి) 1998 సి) 2005 డి) 2006

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఎ | 2 | సి | 3 | డి | 4 | సి | 5 | బి |
| 6 | బి | 7 | ఎ | | | | | | |

పేదరికమనే భావన బహుముఖమైంది. తక్కువ ఆదాయం, తక్కువ వినియోగం స్థాయిల బట్టి కాకుండా మిగతా సాంఘికాభివృద్ధి సూచి కలైన విద్య, ఆరోగ్యం, కనీసావసరాలు తీర్చుకొనే శక్తి మొదలైనవి ఆదాయేతర పేదరిక (Nonincome poverty) నిర్వచనం కిందకు వస్తాయి. దేశంలో ప్రజల జీవన ప్రమాణాల వృద్ధికి పేదరికం ప్రతిబంధకంగా ఉందని మొదటి ప్రణాళికా కాలంలోనే పాలకులు గ్రహించారు. అయితే వ్యయాల స్థాయి విధానం (Expenditure Approach) ప్రకారం ఆరో పంచవర్ష ప్రణాళిక నుంచి.. రూరల్ ప్రాంతంలో 2400, అర్బన్ ప్రాంతాల్లో 2100 క్యాలరీలు వినియో గించే కొనుగోలు శక్తి ఉన్నవాళ్లను పేదరిక స్థాయికి ఎగువన ఉన్న వారిగా నిర్వచించారు.

1947 నుంచి ప్లానింగ్ కమిషన్ నియమించిన పేదరిక అంచనాల నిపుణుల కమిటీ (Expert Group on Estimates of Poverty) దేశంలో పేదరిక స్థాయిలు, రాష్ట్ర సంబంధిత (State Specific) పేదరిక రేఖలను కూడా పరిశీలించి అంచనాలు చేస్తోంది. పేదరిక రేఖను ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో అగ్రికల్చర్ లేబర్ ప్రైస్ ఇండెక్స్ (CPIAL), అర్బన్ ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ వర్కర్స్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌ను ఉపయోగిస్తారు.

యూనిఫార్మ్, మిక్స్‌డ్ రీకాల్ పద్ధతిలో పేదరిక అంచనాలను ప్లానింగ్ కమిషన్ వేస్తుంది. యూనిఫార్మ్ రీకాల్ పద్ధతి ప్రకారం 30 రోజుల కాలంలో ప్రజలు వివిధ వస్తువులు (ఆహార, ఆహారేతర) విని యోగించే స్థాయిలు బట్టి మన దేశంలో పేదరిక స్థాయి 1993–94లో జనాభాలో 36 శాతం ఉండగా, 2004–05లో 27.5 శాతానికి తగ్గింది. మిక్స్‌డ్ రీకాల్ పద్ధతిలో యూనిఫాం రీకాల్ పద్ధతిన ప్రజలు గత 30 రోజుల్లో చేసిన ఖర్చు, గత 365 రోజుల్లో ప్రజలు తరచూ ఖర్చు పెట్టే 5 ఆహారేతర (Non-food) వినియోగ వస్తువులైన వస్త్రాలు, చెప్పులు, డ్యూరబుల్ వస్తువులు, విద్య, వైద్యంపై వెచ్చించే ఖర్చులను పరిగణ నలోకి తీసుకుంటారు. మిక్స్‌డ్ రీకాల్ పద్ధతి ప్రకారం భారత్‌లో పేదరిక స్థాయికి దిగువన ఉన్నవారు 1999–2000లో 26.1 శాతం ఉండగా, 2004–05 నాటికి 21.8 శాతానికి తగ్గింది.

పట్టిక 1లో చూపిన విధంగా యూనిఫార్మ్ రీకాల్ పీరియడ్‌లో ప్రజలు ఉపయోగించిన వినియోగ వస్తువుల సరళి బట్టి ఆంధ్రప్రదే శ్‌లో పేదరిక నిష్పత్తి గ్రామీణ ప్రాంతాల్లో 11.20 శాతం, పట్టణ ప్రాంతాల్లో 28 శాతం, రాష్ట్రం మొత్తానికి పేదరిక నిష్పత్తి 15.80 శాతంగా ఉంది. ఇదే 1993 –94లో 22.19 శాతంగా ఉంది. పేదరికం మిక్స్‌డ్ రీకాల్ పీరియడ్ (MRP) ప్రకారం 2004–05లో రాష్ట్రంలో గ్రామీణ పేదరికం 11.10 శాతంగా ఉండగా, పట్టణ పేదరికం 20.70 శాతం, మొత్తం రాష్ట్రంలో పేదరికం 11.10 శాతంగా ఉండగా ఇదే పేదరిక స్థాయి (MRP ప్రకారం) రాష్ట్ర స్థాయిలో 1993–94లో 15.77 శాతంగా ఉంది.

దేశం, రాష్ట్రంలో పేదరిక స్థాయికి దిగువన ఉన్న ప్రజల సంఖ్య గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తగ్గింది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతా ల్లో పేదరిక శాతం ఆల్ ఇండియా స్థాయి కంటే తక్కువగా ఉంది. దీనికి కారణం ప్రధానంగా సబ్సిడీపై బియ్యం సరఫరా. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో పేదరికం దేశ సగటు కంటే ఎక్కువగా ఉంది.

**ఆంధ్రప్రదేశ్‌లో లేబర్ ఫోర్స్, వర్క్ ఫోర్స్:** లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు (LFPR) అంటే ప్రతి వెయ్యి మందిలో ఎంత మంది లేబర్ ఫోర్స్‌గా ఉండగలరో నిర్ధారించడం. 1999–2000తో పోలిస్తే, 2004–05లో LFPR రాష్ట్రంలో అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఆల్ ఇండియా లెవల్ కంటే ఎక్కువ ఉంది. ప్రతి 1000 మంది లేబర్ ఫోర్స్‌లో ఎంత మంది (కనీసం 4 గంటలు లేదా రోజంతా గాని) ఏదైనా ఉత్పాదక పనిలో ఉంటారో దానిని వర్క్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు (WFPR) అంటారు. 2004–05 వరకు NSSO అంచనాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌లో రూరల్ LFPR ప్రతి వెయ్యి మందికి 492గా ఉండగా WFPR 439గా ఉంది. ఈ విలువలు 2004 –05 నాటికి జాతీయ స్థాయిలో.. పట్టణ ప్రాంతాల్లో LFP R–364, WFPR–334గా ఉన్నాయి. (పట్టిక–2) మొత్తం మీద జాతీయస్థాయి కంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో లేబర్ /వర్కర్ పార్టిసిపేషన్ రేట్లు హెచ్చుగా ఉండడం గమనార్హం. మహిళా లేబర్ /వర్కర్ పార్టిసిపేషన్ రేట్లు కూడా రాష్ట్ర స్థాయిలో ఎక్కువగా ఉన్నాయి.

**ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగిత:** రాష్ట్రంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిల రికార్డుల డేటా ప్రకారం 1966 మార్చి నాటికి వ్యవస్థీకృతరంగం (Organise Sector)లో 8900 సంస్థలు (పబ్లిక్ రంగంలో 3123, ప్రైవేట్ రంగంలో 5777) ఉండేవి. అవి 2008 మార్చినాటికి 21,749 సంస్థలు (పబ్లిక్ రంగంలో 13,789, ప్రైవేట్ రంగంలో 7960)గా వృద్ధి చెందాయి. 1966 మార్చి నాటికి 9.57 లక్షల మంది వ్యవస్థీకృత రంగంలో (పబ్లిక్ సెక్టార్‌లో 6.52 లక్షలు, ప్రైవేట్‌రంగంలో 3.01 లక్షల మంది) ఉండగా, ఆ సంఖ్య మార్చి 2008 నాటికి 20.9 లక్షలకు చేరింది. ప్రభుత్వ రంగంలో 13.65 లక్షలు, ప్రైవేట్ రంగంలో 7.25 లక్షల మంది పనిచేస్తున్నారు. మార్చి 2009 నాటికి 19.43 లక్షల మంది ఉద్యోగాల కోసం ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి రిజిష్టర్లలో నమోదు చేసుకున్నారు. 2008–09 సంవత్సరాల మధ్య వ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాలు అదనంగా 0.52 లక్షలకు పెరిగాయి. 2007–08 నాటికి 20.38 లక్షల మంది ఉద్యోగాల్లో ఉండగా, 2009 మార్చి నాటికి ఆ సంఖ్య 20.90 లక్షలకు చేరింది.

**ఉద్యోగాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వ నూతన చర్యలు:** ఉద్యోగార్థులు, ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు సేవలందించడానికి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లన్నింటినీ కంప్యూటర్ నెట్‌వర్క్ కిందకు తీసుకొచ్చిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. విదేశీ సంస్థలతో మన రాష్ట్రంలోని నిరుద్యోగులను అనుసంధానం చేసి ఉద్యోగాలు కల్పించే ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (OMCAP) మార్చి 2006లో ఏర్పాటు చేశారు. 2010 నాటికి రాజీవ్ ఉద్యోగశ్రీ సొసైటీ ద్వారా మిలియన్ ఉద్యోగాలు ప్రైవేట్ రంగంలో కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రాష్ట్రంలో స్పిన్నింగ్ మిల్లులు, టెక్స్‌టైల్స్ పరిశ్రమల్లో 2010 నాటికి 2 లక్షల మంది వర్కర్లను నియమించే అవకాశాలున్నాయి. అదే విధంగా సెక్యూరిటీ గార్డుల రిక్రూట్‌మెంట్ ప్రైవేట్ రం గంలో భారీగా జరగనుంది. రాజీవ్ ఉద్యోగశ్రీ ద్వారా వీటికి సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. 2009 మార్చి నాటికి 1,75, 467 మంది శిక్షణలో ఉండగా, ఇప్పటిదాకా 9,21,050 మందికి శిక్షణ ఇచ్చారు. వీరిలో 7.35 లక్షల మందికి వివిధ ఉద్యోగాలు లభించాయి.

**రాష్ట్రంలో నిరుద్యోగిత:** ప్రతీ 1000 మంది లేబర్ ఫోర్స్‌లో ఎంత మంది ఏ పనీ లేకుండా ఉన్నారో తెలిపే శాతమే నిరుద్యోగ రేటుగా భావిస్తారు. కరంట్ డైలీ స్టేటస్ (CDS) అంటే దైనందిన పద్ధతిలో ఒక వ్యక్తి, గత ఏడాదిలో అధిక భాగం (6 నెలలు కంటే ఎక్కువ) పనిచేస్తే ఆ వ్యక్తిని ఉద్యోగి అంటారు. అల్పభాగం పని చేస్తే లేదా ఏ మాత్రం పని చేయని వారిని నిరుద్యోగులుగా సాధారణ హోదా కింద పరిగణిస్తారు. CDS ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగిత రేటు ఆల్ ఇండియా స్థాయి కంటే ఎక్కువగా ఉంది. ఈ వ్యత్యాసం గ్రామీణ ప్రాంతాల్లో మరీ ఎక్కువ.

పట్టిక:1 ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక స్థాయి వివిధ పద్ధతుల్లో

| సం॥ | యూనిఫార్మ్ పీరియడ్ | | మిక్స్‌డ్ రీకాల్ పీరియడ్ | |
|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | గ్రామీణ | పట్టణ |
| 2004–05 | 11.20% | 28.0% | 11.10% | 20.70% |

పట్టిక:2 ఆంధ్రప్రదేశ్, ఇండియాలో పేదరిక రేఖకు దిగువన నివసిస్తున్న జనాభా (లక్షల్లో)

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | | | ఆల్ ఇండియా | | |
|---|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | కంబైన్డ్ | గ్రామీణ | పట్టణ | కంబైన్డ్ |
| 1973–74 | 178.21 | 47.48 | 225.69 | 2612.90 | 600.46 | 3213.36 |
| | (48.41) | (50.61) | (48.86) | (54.44) | (49.01) | (54.88) |
| 1993–94 | 79.49 | 74.47 | 153.96 | 2440.31 | 763.37 | 3203.68 |
| | (15.92) | (38.33) | (22.19) | (37.27) | (32.36) | (35.97) |
| 2004–05 | 64.70 | 61.4 | 126.10 | 2209.24 | 807.96 | 3017.20 |
| | (11.20) | (28.0) | (15.80) | (28.30) | (25.70) | (27.50) |

మూలం: ఎపి ఎకనామిక్ సర్వే, 2008–09

**నోట్ :** బ్రాకెట్లలో ఉన్న సంఖ్యలు మొత్తం (కంబైన్డ్)లో శాతాలు.

# వ్యవసాయ ఉత్పత్తుల స్వరూపం

గ్రూప్-1 మెయిన్స్ పేపరు-3, విభాగం-3 సిలబస్‌లో రెండో చాప్టర్, గ్రూప్-2 పేపర్-3లో రెండో విభాగం ఐదో చాప్టర్‌లో 'ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయరంగ ఉత్పత్తుల స్వరూపం' ప్రస్తావన ఉంది. ఈ పరీక్షలు రాసే అభ్యర్థులు వ్యవసాయరంగ ఉత్పత్తుల గురించి సమగ్ర సమాచారాన్ని అధ్యయనం చేయడం మంచిది.

వ్యవసాయరంగం అంటే వరి, గోధుమ, చెరకు మొదలైన పంటలే కాదు. అనేక ఇతర అనుబంధ రంగాలూ (Allied sectors) ఉన్నాయి. వ్యవసాయ రంగం, దాని ఉపరంగాలేమిటో పరిశీలిద్దాం.

## వ్యవసాయరంగ ప్రధాన పంటలు :

వ్యవసాయశాఖ గణాంకాల ప్రకారం 2002-03లో ఖరీఫ్, రబీ సీజన్ల లో పట్టిక-1లో పేర్కొన్న పంటల సాగు మొత్తం విస్తీర్ణం 3341 హెక్టార్లు ఉంటే 2006-07 నాటికి 5161 హెక్టార్లకు విస్తరించింది. వ్యవసాయరంగ ప్రధాన పంటలైన వరి, జావర్, బాజ్రా, జొన్న, మొక్కజొన్నలు, రాగులు, వేరుశెనగ, నూనెగింజలు మొదలైనవి సాగు చేస్తున్నారు.

## పశుసంవర్ధక ఉత్పత్తులు :

పశుసంవర్ధక అభివృద్ధి-ఉత్పత్తులు మన రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల్లో అంతర్భాగం. నిజానికి పచ్చని వ్యవసాయ మైదానాలే పశు సంపద అభివృద్ధికి దోహదం చేస్తాయి. బర్రెలు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు(పౌల్ట్రీ) మొదలైనవి మన రాష్ట్రంలోని పశుసంపద.

గ్రామీణ ప్రాంత ప్రజలకు పశు సంపద ఎంతో ఉపాధి కల్పిస్తోంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ప్రాధాన్యత సంతరించుకున్న పాలు, గుడ్లు, మాంసం మొదలైనవి ఈ పశుసంవర్ధక విభాగానికి చెందినవే.

## ముఖ్యాంశాలు :

- పశుసంవర్ధక ఉత్పత్తులు రాష్ట్రంలో 60 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి.
- తరచూ కరవుకు గురయ్యే ప్రాంతాల్లో జంతు సంబంధమైన ఉత్పాదక చర్యలు ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయి.
- రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు గొర్రెల పెంపకం మీద ఆధారపడి జీవిస్తున్నాయి
- 11వ పంచవర్ష ప్రణాళికాంతానికి వివిధ పంటల ద్వారా జీడీపీ (స్థూల జాతీయోత్పత్తి)కి వచ్చే ఆదాయంతో సమానంగా జంతు సంబంధ ఉత్పత్తులు ఉంటాయని అంచనా.

## చేపల పెంపకం

మన రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల విస్తరణ చేపల పెంపకానికి ఎంతో దోహదపడుతోంది. అనేక మందికి ఉపాధి కల్పనలో, రాష్ట్ర ఎగుమతుల అభివృద్ధిలో మత్స్యరంగం ఎంతో కృషిచేస్తోంది.

## ముఖ్యాంశాలు :

- బ్రాకిష్, ఫ్రెష్ వాటర్ రొయ్యల ఉత్పత్తిలో భారతదేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది.
- సముద్ర చేపల ఉత్పత్తుల్లో ఐదో స్థానం.
- అన్నిరకాల చేపల ఉత్పత్తుల్లో రెండో స్థానం కలిగి ఉంది.
- 2006-07లో 9.61 లక్షల టన్నుల చేపల ఉత్పత్తులను సాధించారు. 2,500 కోట్ల రూపాయల చేపలు ఎగుమతి అయ్యాయి. ఇది మొత్తం జాతీయ చేపల ఎగుమతిలో 40 శాతం.
- 2007 అక్టోబర్ నాటికి 4.5 లక్షల టన్నుల చేపలు, రొయ్యల ఉత్పత్తి సాధించారు. వీటి విలువ 7000 కోట్ల రూపాయలు.
- 2007లో నాగార్జునసాగర్ వద్ద 5 కోట్ల రూపాయల (ప్రపంచ బ్యాంకు నిధులు)తో 33,000 మంది జాలరులకు లబ్ధి చేకూర్చే విధంగా చేపల ఉత్పత్తికి చర్యలు తీసుకున్నారు. ఇదే ఏడాది రూ. 7.34 కోట్లతో 3,700 మందికి లబ్ధి చేకూర్చేవిధంగా కమ్యూనిటీ ట్యాంక్ మేనేజ్‌మెంట్ కింద చేపల ఉత్పత్తిని పెంచే చర్యలు తీసుకున్నారు.

పట్టిక 2ను పరిశీలిస్తే చెరువుల ద్వారా, సముద్రం ద్వారా 2001-02 తర్వాత చేపల ఉత్పత్తులు గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది.

**పట్టిక-1 : అధిక దిగుబడి వంగడాల ద్వారా సాగు విస్తీర్ణం - రాష్ట్ర ఉత్పత్తుల స్వరూపం (వేల హెక్టార్లలో)**

| పంటపేరు | సంవత్సరం 2002-03 | | | సంవత్సరం 2006-07 | | |
|---|---|---|---|---|---|---|
| | ఖరీఫ్ | రబీ | మొత్తం | ఖరీఫ్ | రబీ | మొత్తం |
| ధాన్యం | 1737 | 665 | 2402 | 2641 | 1337 | 3978 |
| గోధుమ | 0 | 7 | 7 | 0 | 18 | 18 |
| జావర్ | 152 | 348 | 500 | 149 | 238 | 387 |
| బాజ్రా | 33 | 0 | 33 | 49 | 12 | 61 |
| మేజ్ | 296 | 103 | 399 | 535 | 190 | 725 |
| మొత్తం | 2218 | 1123 | 3341 | 3374 | 1787 | 5161 |

మూలం : వ్యవసాయశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

**పట్టిక-2 : రాష్ట్రంలో చేపలు, రొయ్యల ఉత్పత్తుల వివరాలు (టన్నులలో)**

| సంవత్సరం | ఇన్‌ల్యాండ్ చెరువుల ద్వారా | మెరైన్ సముద్రపు చేపలు | మొత్తం |
|---|---|---|---|
| 1961 | 82,640 | 1,51,318 | 2,33,958 |
| 1971 | 88,320 | 1,30,435 | 2,18,755 |
| 1981 | 1,24,191 | 1,20,538 | 2,44,729 |
| 1991 | 1,36,245 | 1,15,689 | 2,51,934 |
| 2001-02 | 4,71,000 | 2,42,000 | 7,13,000 |
| 2006-07 | 6,72,357 | 2,18,836 | 8,91,193 |

మూలం : మత్స్యశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

## ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యానవన ఉత్పత్తులు

రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ఉద్యానవన పంటల వాటా 2008-09 నాటికి 5.03 శాతంగా ఉంది. ఉద్యానవన పంటల సాగు ద్వారా భూమి ఉత్పాదకత పెరగడమే కాకుండా ఉపాధి అవకాశాలూ మెరుగవు తాయి. పండ్ల తోటల సాగు విస్తీర్ణంలో మన రాష్ట్రానిది మొదటిస్థానం. కాగా ఉత్పత్తిలో రెండోస్థానం. పండ్ల ఉత్పత్తుల ప్రాధాన్యాన్ని రైతులకు తెలియజేసి సాగు విస్తరించడానికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అధిక ఉత్పత్తులను సాధించడానికి రాష్ట్ర ఉద్యానవన కమిషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

1982 నాటికి 3.70 లక్షల హెక్టార్ల భూమి ఉద్యానవన సాగులో ఉండేది. అది 2008-09 నాటికి 19.89 లక్షల హెక్టార్లకు, ఉత్పత్తులు 204.6 లక్షల మెట్రిక్ టన్నులకు చేరాయి.

### జీడితోటలు:

రాష్ట్రంలో కాసులు కురిపించే పంటగా జీడిసాగుకు పేరుంది. 2007 నాటికి 624 హెక్టార్లు, 2008-09లో 693.9 హెక్టార్లు అదనంగా సాగు లోకి తెచ్చారు. 5891 హెక్టార్లలో ఈ తోటలను తిరిగి పునరుద్ధరించే కార్యక్రమాన్ని చేపట్టారు.

### కొబ్బరితోటలు:

తినుబండారాల తయారీలో కొబ్బరి అవసరం. అందుకే ఈ పంట కు మంచి డిమాండ్ ఉంది. 2007-2008లో అదనంగా 1595 హెక్టార్ల ను సాగులోకి తేవాలని నిర్ణయించారు. 2007 అక్టోబర్ నాటికి 1023 హెకార్లు సాగైంది. మన రాష్ట్రంలో కొబ్బరి తోటల సాగులో జీవవైవి ద్యాలను అనుసరిస్తున్నారు.

### కూరగాయలు:

ఆరోగ్యానికి అవసరమైన పోషక విలువలు కూరగాయల ద్వారా లభిస్తాయి. ప్రతి వ్యక్తికీ సగటున రోజుకు 280 గ్రాముల కూరగా యలు అవసరం. కాగా మన రాష్ట్రంలో తలసరి లభ్యత ఇంతకంటే తక్కువగా ఉంది. కూరగాయల ఉత్పాద కతను పెంచడానికి ప్రభు త్వం హైబ్రిడ్ విత్తనాలను పంపిణీ చేస్తోంది. కూరగాయల సాగులో రైతులకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. 2007 నాటికి 18,312 హెక్టార్లకు సరిపడే హైబ్రిడ్ విత్తనాలను పంపిణీ చేశారు. 2008-09లో 1.01 లక్షల హెక్టార్లకు హైబ్రిడ్ విత్తనాలు పంపిణీ చేశా రు. 1.35 లక్షల మందికి మినీ వెజిటబుల్ కిట్స్‌ను కూడా అంద జేశారు.

### సుగంధద్రవ్యాలు:

మనదేశంలో సుగంధ ద్రవ్యాల సాగు విస్తీర్ణం పెరుగుతోంది. వీటికి అవసరమైన సాంకేతిక పరి జ్ఞానాన్ని అందించే ప్రయత్నం చేసు న్నారు. అక్టోబర్ 2007 నాటికి 569 హెక్టార్ల పంట సాగుకు అవసర మయ్యే కొత్త రకం యంత్రాలను ఉపయోగించారు. 2008-09లో 641.73 హెక్టార్లలో అదనంగా సాగు చేశారు.

### పూలతోటల పెంపకం(ఫ్లోరీకల్చర్):

జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పూలకు డిమాండ్ పెరిగింది. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు కూడా అధికమయ్యాయి. పూల తోటల పెంపకం నేడు పరిశ్రమగా మారింది. అంతూరియం, గార్బ లా, కార్నేషన్స్ లాంటి రకాలను గ్రీన్ హౌస్ ఫార్మింగ్ విధానం ద్వారా సాగు చేస్తున్నారు. వీటి ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం లభి స్తోంది. పట్టణ ప్రాంతాల్లో కాలుష్యం ప్రభావం నుంచి ఉపశమనం కోసం, అలంకరణకు, ఆహ్లాదానికి పూలు తప్పనిసరి. దాంతో అన్ని ప్రాంతాల్లో పూల తోటలు సాగు చేస్తున్నారు. 2008-09లో 2143 హెక్టార్లలో విడిపూల సాగు చేపట్టారు.

### పుట్టగొడుగుల పెంపకం:

వీటిలో ప్రొటీన్లు, మాంసకృత్తులు అధికంగా ఉంటాయి. పుట్ట గొడుగుల పెంపకానికి కావాల్సిన విత్తనాలను రైతులకందించి ప్రభు త్వం ప్రోత్సహిస్తోంది. మన రాష్ట్రంలో ఆరు చోట్ల పుట్టగొడుగుల పరి శోధనా కేంద్రాలున్నాయి. 2008-09లో 4181 కిలోల స్పాన్ మెటీరి యల్‌ను తయారు చేయడంతో పాటు 370 మందికి శిక్షణ ఇచ్చారు.

### ఆయిల్ పాం ఉత్పత్తుల అభివృద్ధి:

పాం ఆయిల్ ఉత్పత్తి, సాగు విస్తీర్ణంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. 4.10 లక్షల హెక్టార్ల భూమి పాం ఆయిల్ సాగుకు అనువైందిగా గుర్తించారు. 2008-09 నాటికి 77,328 హెక్టా ర్లను ఆయిల్ పాం సాగు కిందకు తీసుకొచ్చారు. పెదవేగి (పశ్చిమ గోదావరి జిల్లా) వద్ద ఉన్న ఆయిల్ పాం నేషనల్ రిసెర్చ్ సెంటర్ వద్ద విత్తనాలను తయారు చేస్తున్నారు.

### రాష్ట్ర హార్టికల్చర్ మిషన్

దీని ద్వారా 2008-09లో రూ.156.20 కోట్ల ఖర్చుతో ఐపిఎం, ఐఎన్ఎం ఆర్గానిక్ వ్యవసాయం, ఫార్మ్ మెకనైజేషన్ మొదలైనవి చేప డుతున్నారు. ఏపీ మైక్రో ఇరిగేషన్, డ్రిప్, స్ప్రింక్లర్ లాంటి నీటిని పొదుపు చేసే పద్ధతుల ద్వారా హార్టికల్చర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. 2008-09లో లక్ష్యం 1.5 లక్షల హెక్టార్లు కాగా, 1.31 లక్షల హెక్టార ్లను డ్రిప్/స్ప్రింక్లర్ ఇరిగేషన్ కిందకు తీసుకొచ్చారు.

రాష్ట్రంలో పండ్ల తోటలు విస్తీర్ణం, ఉత్పత్తిలో ఆధిక్యతను కలిగి ఉన్నాయి(పట్టిక-1). మన రాష్ట్రం నుంచి 2008-09లో 2.38 లక్షల మెట్రిక్ టన్నుల హార్టికల్చర్ ఉత్పత్తులు, 942 కోట్ల రూపాయల

| పట్టిక-1: హార్టికల్చర్ పంటలు, ఉత్పత్తి-విస్తీర్ణం 2008-09(అంచనాలు) | | |
|---|---|---|
| **పంట కేటగిరీ** | **విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో)** | **ఉత్పత్తులు (లక్షల మెట్రిక్ టన్నుల్లో)** |
| పండ్ల ఉత్పత్తులు | 9.36 | 131.65 |
| ప్లాంటేషన్ ఉత్పత్తులు | 3.86 | 6.76 |
| వెజిటబుల్స్,ట్యూబర్ ఉత్పత్తులు | 3.24 | 52.67 |
| సుగంధ ద్రవ్యాలు | 3.03 | 11.51 |
| పూల ఉత్పత్తులు | 0.19 | 1.25 |
| మెడిసిన్, ఆరోమెటిక్ ప్లాంట్స్ | 0.20 | 0.77 |

మూలం: హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ఉద్యానవన ఉత్పత్తులు: రాష్ట్ర ర్యాంకులు**

| ఉత్పత్తి రకం | ర్యాంకు |
|---|---|
| సుగంధద్రవ్యాలు | 1 |
| పండ్ల ఉత్పత్తులు | 2 |
| నిమ్మజాతి, బొప్పాయి, ఆయిల్ పాం, మామిడి | 1 |
| పూల ఉత్పత్తులు | 3 |

విలువైన ఎగుమతులు సాధించాం. ఎగుమతుల్లో అత్యధిక విలువ సాధించిన హార్టికల్చర్ ఉత్పత్తుల్లో ర్యాంకుల వారీగా పండ్ల ఉత్పత్తుల్లో చిల్లీస్(మిర్చి) రూ.289 కోట్లతో ప్రథమస్థానంలో ఉండగా, తరువాత స్థానాల్లో మామిడి(రూ.47.9కోట్లు), దానిమ్మ (రూ.37.5కోట్లు) ఉన్నాయి. మామిడి కౌలాలంపూర్, హాంకాంగ్, దుబాయ్, జర్మనీ మొదలైన దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. మిర్చి మలేసియా, అమెరికా, శ్రీలంక దేశాలకు ఎగుమతి అవుతోంది. దానిమ్మ కోల్ కతాకు, ద్రాక్షపండ్లు యూరప్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. సింగపూర్, హాంకాంగ్ దేశాలకు రూ.425 కోట్ల విలువైన ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. తర్వాత స్థానం అరబ్ దేశాలది. ఇక్కడకు పంపే ఉత్పత్తుల విలువ రూ.30కోట్లు.

## మాదిరి ప్రశ్నలు

1. రాష్ట్ర హార్టికల్చర్ మిషన్ ముఖ్య ఉద్దేశం?
   ఎ) సాగు విస్తరణ
   బి) ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అధిక ఉత్పత్తులు సాధించడం
   సి) ఇతర వ్యవసాయ ఉత్పత్తులు తగ్గించి, ఉద్యానవన ఉత్పత్తులు పెంచడం
   డి) ఎ,బి
2. రాష్ట్రంలో హార్టికల్చర్ సాగు విస్తీర్ణం 2008-09 నాటికి ఎన్ని లక్షల హెక్టార్లు?
   ఎ) 19.9 బి) 30 సి) 25 డి) 10
3. ప్రస్తుతం రాష్ట్రంలో హార్టికల్చర్ ఉత్పత్తులు 2008-09 నాటికి ఎన్ని లక్షల మెట్రిక్ టన్నులు?
   ఎ) 200 బి) 150 సి) 100 డి) 50
4. రాష్ట్రంలో కాసులు కురిపించే పంటగా దేనికి పేరు?
   ఎ) మామిడి బి) జీడి
   సి) కందులు డి) వరి
5. సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో దేశంలో ఆంధ్రప్రదేశ్ స్థానం?
   ఎ) 2 బి) 3 సి) 4 డి) 1
6. పాం ఆయిల్ ఉత్పత్తుల్లో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సరైంది?
   ఎ) ఉత్పత్తులు, విస్తీర్ణం, ఉత్పాదకతలో ప్రథమ స్థానం
   బి) ఉత్పత్తిల్లో ప్రథమ స్థానం
   సి) విస్తీర్ణంలో ద్వితీయ స్థానం
   డి) ఉత్పాదకతలో ప్రథమ స్థానం
7) ఆంధ్రప్రదేశ్ నుంచి 2008-09లో హార్టికల్చర్ ఎగుమతుల విలువ?
   ఎ) రూ.942 కోట్లు బి) రూ.800 కోట్లు
   సి) రూ.500 కోట్లు డి) రూ.1200 కోట్లు
8) మన రాష్ట్రం నుంచి ద్రాక్ష పండ్లు ఏ దేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి?
   ఎ) యూరప్ బి) ఆసియా
   సి) ఉత్తర, దక్షిణ డి) ఏవీ కావు

### సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | డి | 2 | ఎ | 3 | ఎ | | |
| 5 | డి | 6 | ఎ | 7 | ఎ | 8 | ఎ |

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం – పశు సంవర్థక, పట్టు పరిశ్రమ ఉత్పత్తులు

**వ్య**వసాయమంటే వరి, గోధుమ, చెరకు వంటి పంటలే కాకుండా ఇతర అనుబంధ రంగాలు కూడా ఉన్నాయి. వాటిలో పశు సంవర్థక ఉత్పత్తులైన పాలు, గుడ్లు, మాంసం, పందుల పెంపకం, పట్టు పరి శ్రమ మొదలైనవి ముఖ్యమైనవి.

వాస్తవానికి పచ్చని వ్యవసాయ మైదానాలే పశు సంపద అభి వృద్ధికి దోహదం చేస్తాయి. బర్రెలు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు (పౌల్ట్రీ) వంటివి మన రాష్ట్రంలోని ప్రధాన పశు సంపద. గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధిలో ఈ రంగం కీలకం. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో ప్రాధాన్యం సంతరించుకొన్న పాలు, గుడ్లు, మాంసం పశు సంవర్థక విభాగానికి చెందినవే.

### ఆర్థిక ప్రాధాన్యం:

పశు సంవర్థక ఉత్పత్తుల ద్వారా రాష్ట్రంలో 60 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. తరచూ కరవుకుగురయ్యే ప్రాంతాల్లో జంతు సంబంధ ఉత్పాదక చర్యలు ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయి. ఐదు లక్షల కుటుంబాలు గొర్రెల పెంపకంపైనే ఆధారపడి జీవిస్తున్నా యంటే ఉపాధి కల్పనలో ఈ రంగ ప్రాధాన్యం అర్థం చేసుకోవచ్చు.

### ప్రత్యేక ఆర్థిక పథకాలు:

1. పశువులకు బీమా సౌకర్యం (Livestock Insurance Scheme) కింద 50 శాతం సబ్సిడీ.
2. పశువులకు ఫుట్, మౌత్ డిసీజ్ నివారణకు సామూహిక వ్యాక్సి నేషన్. 2008–09లో అన్ని రకాల రైతుల వద్ద ఉన్న గొర్రెలకు డీ వార్మింగ్ సదుపాయం కల్పించి గొర్రెపిల్లల మరణాల రేటును తగ్గించడం, 2.17 లక్షల గొర్రెలకు బీమా సదుపాయం కల్పిం చడం.
3. రైతు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న 16 జిల్లాల్లో ప్రధానమంత్రి ప్రత్యేక ప్యాకేజీ కింద 2006–2008 మధ్య 247 కోట్ల రూపా యలతో 36.461 పాలిచ్చే పశువులను అందిచారు.
4. మేలురకం గొర్రెపిల్లల యూనిట్లను చిన్న రైతులకు అందించి, వారి ఆర్థిక ఉన్నతికి తోడ్పడటానికి 2007–08లో జీవ క్రాంతి పథ కాన్ని ప్రారంభించారు.
5. గోపాలమిత్ర పథకం ద్వారా 11.80 లక్షల ఆర్టిఫిషియల్ ఇన్ సెమినేషన్స్ నిర్వహించి, 3.39 లక్షల క్రాస్ బ్రీడ్ దూడలు ఉత్పత్తి చేశారు.

### చేపల పెంపకం:

రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల విస్తరణ చేపల పెంపకాభివృద్ధిలో దోహదపడుతోంది. ఉపాధి కల్పన, ఎగుమతుల వృద్ధికి మత్స్యరంగం కృషి చేస్తోంది.

#### ముఖ్యాంశాలు:

- బ్రాకిష్, ఫ్రెష్ వాటర్ రొయ్యల ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో ఉంది.
- సముద్ర చేపల్లో రాష్ట్రానిది ఐదో స్థానం.
- అన్ని రకాల చేపల ఉత్పత్తుల్లో రెండో స్థానం.
- రాష్ట్రంలో 2007–08లో 10.56 లక్షల టన్నులున్న ఉత్పత్తులు 2008–09 నాటికి 12.56 లక్షల టన్నులకు పెరిగాయి.
- జాతీయ సముద్ర చేపల ఎగుమతుల్లో రాష్ట్ర వాటా 40 శాతం.
- 2008–09లో 1511 మత్స్య మిత్రా గ్రూపులకు పావలా వడ్డీ పథకం ద్వారా ఒక్కో సభ్యుడికి (గ్రూపులో 5 మంది సభ్యులు ఉం టారు) రూ. ఐదువేల చొప్పున 920 గ్రూపులకు రూ.2.43 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.

### పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తులు:

ఆంధ్రప్రదేశ్‌లో పౌల్ట్రీ ఫార్మింగ్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. బ్రాయిలర్, గుడ్ల ఉత్పత్తిలో మన రాష్ట్రం(సంవత్సర ఉత్పత్తి 1925 కోట్ల గుడ్లు) దేశంలోనే ప్రథమస్థానంలో ఉంది. చిన్న, సన్నకారు రైతులు పెరట్లోనే పౌల్ట్రీ ఉత్పత్తులను చేపట్టేలా చర్యలు తీసుకొంటు న్నారు. దీనిలో భాగంగా వనరాజు/ గ్రామప్రియ రకాల కోళ్లను ప్రత్యే క ఉత్పత్తి కేంద్రం ద్వారా రైతులకు అందుబాటులో ఉంచు తున్నారు.

### పశుగ్రాసం:

రాష్ట్రంలో 8.83 లక్షల ఎకరాల్లో పశుగ్రాసం అభివృద్ధికి చర్యలు చేపడు తున్నారు. 2008–09లో 113.38 లక్షల ఫాడర్ స్లిప్స్ రైతులకు సరఫరా చేశారు. రెడ్డిపల్లి దగ్గర ఫాడర్ సీడ్ మల్టిప్లికేషన్ ఫార్మ్‌ను ఏర్పాటు చేశారు.

### పందుల పెంపకం:

గ్రామ ప్రాంతంలో ఆదాయాభివృద్ధికి, మాంస వినియోగానికి పందు ల పెంపకం దోహదపడుతోంది. రాష్ట్రంలో ఐటీడీఏ, ఐఆర్‌డీపీ సంస్థ లు పందుల పెంపకంలో కృషి చేస్తున్నాయి. పందుల్లో కొవ్వు శాతం అభివృద్ధికి, వాటి బరువు పెంచడానికి కృష్ణపురం (వైజాగ్) వద్ద ఒక పిగ్గరీ డెవలప్‌మెంట్ సముదాయాన్ని ఏర్పాటు చేశారు.

### పట్టు పరిశ్రమ:

రాష్ట్ర వ్యవసాయ రంగంలో మరో ముఖ్య అంతర్భాగం పట్టు పరిశ్రమ. 1975లో 300 టన్నులు మాత్రమే ఉత్పత్తి సామర్థ్యం ఉన్న పట్టు పరిశ్రమ 1981 నాటికి ఏడువేల మెట్రిక్ టన్నులు, 2008-09 నాటికి 40,157 మెట్రిక్ టన్నుల కకూన్స్‌ను ఉత్పత్తి చేయగలిగింది.

పట్టు పరిశ్రమకు కావాల్సిన మౌలిక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పరిశ్రమలో 60 శాతం మహిళలే పని చేస్తున్నారు. 2008-09లో రాష్ట్ర ప్రభుత్వం సిల్క్ ఉత్పత్తులకు చెందిన అనేక పథకాలపై రూ.254.5 కోట్లు ఖర్చుచేసింది. సిల్క్ ఉత్పత్తిలో రాష్ట్రానిది రెండో స్థానం. కరువు ప్రాంతాలైన రాయలసీమలో మల్బరీ పంట ఎక్కువగా కేంద్రీకృతమైంది.

### సిల్క్ ఉత్పత్తుల రకాలు:

**ఇవి రెండు రకాలు:**

1. మల్బరీ పంట ఆధారంగా పండించే పట్టు పురుగులు
2. నాన్ మల్బరీ.. అంటే 'ఎరి', 'టస్సార్'లు. గిరిజన ప్రాంతాల్లో వీటిని పండిస్తున్నారు. టస్సార్ సిల్క్‌వార్మ్స్‌ను అటవీ ప్రాంతాల్లో సాగు చేస్తున్నారు. థాయ్‌లాండ్ నుంచి తెచ్చిన సిల్క్ వార్మ్స్ (పట్టుపురుగు) సీడ్స్ ద్వారా 3ఎ గ్రేడ్ ముడి సిల్క్‌ను కోస్తా ప్రాంతాల్లో తయారుచేస్తున్నారు.

### టస్సార్ కల్చర్:

ఈ పట్టుపురుగులను ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం అటవీ ప్రాంతాల్లో లభించే వుడ్ ప్లాంట్స్ మీద ఉత్పత్తి చేస్తున్నారు. 2008-09లో ఉత్తర తెలంగాణాలో రికార్డ్ స్థాయిలో 166.67 లక్షల టస్సార్ కకూన్ల ఉత్పత్తులను సెరికల్చర్ శాఖ సాధించింది. మూడు వేల గిరిజన కుటుంబాలు టస్సార్ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నాయి.

### ఎరికల్చర్:

ఇది కాస్టర్ ప్లాంట్స్‌పై మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, తూర్పుగోదావరి జిల్లాల్లో సాగవుతోంది. 1995లో స్వర్ణాంధ్ర, హేమావతి, కల్పతరువు అనే మూడు కకూన్ రేసులను హిందూపూర్‌లోని సెరికల్చర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రూపొందించింది. ఎరికల్చర్ ఇప్పుడు కర్నూలు, అనంతపురం జిల్లాలకు కూడా విస్తరించింది.

ఇవికాక పర్యావరణానికి హాని కలిగించని సెరి రిచ్, సెరిశుభ్ర వంటి చీడను ప్రతిఘటించే రకాలను కూడా సాగు చేస్తున్నారు. వీటి వల్ల ఒక్కో రైతుకు ఐదు నుంచి పది కేజీల పట్టుపురుగుల ఉత్పత్తి పెరిగింది. బై వోల్టేన్ హైబ్రీడ్ ద్వారా అంతర్జాతీయ స్థాయి సిల్క్‌ను ఉత్పత్తి చేస్తున్నారు.

## మాదిరి ప్రశ్నలు

**1. ఏ రంగం అభివృద్ధికి జీవక్రాంతి పథకం అమలు చేస్తున్నారు?**

ఎ) పశుసంవర్ధక బి) మత్స్య
సి) హార్టికల్చర్ డి) ఏదీ కాదు

**2. రాష్ట్రీయ క్రిషీ యోజన (పశు సంవర్ధక రంగం)కు సంబంధించి 11వ ప్రణాళిక లక్ష్య వృద్ధిరేటు శాతం?**

ఎ) 15 బి) 9 సి) 4 డి) 10

**3. ముర్రా, దియోనీ రకాలు వేటికి సంబంధించినవి?**

ఎ) ఎరువుల్లో కొత్త రకాలు
బి) అధిక దిగుబడి వంగడాలు
సి) పశుసంవర్ధక హైబ్రిడ్ రకాలు
డి) ఏదీ కాదు

**4. పశు సంవర్ధక ఉత్పత్తుల ద్వారా రాష్ట్రంలో సుమారు ఎన్ని లక్షల మందికి ఉపాధి లభిస్తోంది?**

ఎ) 30 బి) 60 సి) 20 డి) 5

**5. ప్రధాన మంత్రి ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించి వీటిలో సరైంది?**

ఎ) రైతుల ఆత్మహత్యలు జరుగుతున్న జిల్లాల్లో అమలు చేస్తున్న పథకం
బి) అన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నారు
సి) ఉత్తర కోస్తా, దక్షిణ తెలంగాణాల్లో మాత్రమే అమలు చేస్తున్నారు
డి) ఏదీ కాదు

**6. రాష్ట్రంలో ఆర్టిఫీషియల్ ఇన్ సెమినేషన్‌ను నిర్వహిస్తున్న గ్రూపులు?**

ఎ) రైతుమిత్ర బి) గోపాలమిత్ర
సి) ఆదర్శ రైతులు డి) బి, సి

**7. అన్ని రకాల చేపల ఉత్పత్తిలో దేశంలో ఆంధ్రప్రదేశ్ స్థానం?**

ఎ) ఒకటి బి) రెండు సి) మూడు డి) ఐదు

**8. సముద్ర చేపల ఉత్పత్తుల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ స్థానం?**

ఎ) ఐదు బి) రెండు
సి) ఒకటి డి) నాలుగు

**9. బ్రాయిలర్ గుడ్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం?**

ఎ) ఒకటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

**10. రాష్ట్రంలో ఏడాదికి సుమారు ఎన్ని కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి?**

ఎ) 1925 బి) 2000
సి) 1000 డి) 500

**11. మల్బరీ, సెరీ కల్చర్ కింద 2008- 09లో రాష్ట్రం ఎన్ని మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధించింది?**

ఎ) 40,157 బి) 30 వేలు
సి) 50 వేలు డి) 20 వేలు

**12. టస్సార్ కల్చర్ పట్టు పురుగులను ఉత్పత్తి చేస్తున్న జిల్లాలు?**

ఎ) ఆదిలాబాద్, కరీంనగర్ బి) వరంగల్
సి) ఖమ్మం డి) అన్నీ

**13. ఎరి కల్చర్ సాగుచేసే జిల్లాలు?**

ఎ) మహబూబ్‌నగర్, నల్గొండ బి) రంగారెడ్డి
సి) తూర్పుగోదావరి డి) అన్నీ

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఎ | 2 | బి | 3 | సి | 4 | బి | 5 | ఎ |
| 6 | బి | 7 | బి | 8 | ఎ | 9 | ఎ | 10 | ఎ |
| 11 | ఎ | 12 | డి | 13 | డి | | | | |

# ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థ

## ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థ

భారత ప్రజా పంపిణీ వ్యవస్థ (Public Distri bution System - PDS) ప్రపంచంలోనే అతి పెద్ద నెట్‌వర్క్‌తో కోట్లాది ప్రజలకు ఆహారభద్రత కల్పిస్తోంది. గత 60 ఏళ్లలో 4.6 లక్షల రేషన్ దుకాణాలతో 195.9 మిలియన్ రేషన్‌కార్డుల ద్వారా 177.8 మిలియన్ కుటుంబాలకు (మొత్తం 981.3 మిలియన్ల జనాభాకు) పీడీఎస్ వ్యవస్థ సేవలందిస్తోంది. ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాల వారిగా సర్వే చేసి అందించే పేదరిక స్థాయి నివేదికల ఆధారంగా పీడీఎస్‌ను అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఎనిమిదో దశకం నుంచే పసుపు, ఆకుపచ్చ రేషన్‌కార్డుల ద్వారా తక్కువ ఆదాయ వర్గాలకు పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది.

**పీడీఎస్ ధ్యేయాలు:**

బియ్యం, కిరోసిన్, చక్కెర, గోధుమలు వంటి నిత్యావసర వస్తువులను ప్రభు త్వ రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం, రూరల్/ అర్బన్ ప్రాంతాల్లో కడు బీదవారిని గుర్తించి, వారికి ఆహారభద్రత కల్పించడం. 1996 నుంచి ప్రభుత్వం లక్షిత ప్రజా పంపిణీ విధానాన్ని (Targetted PDS) అమలు చేస్తోంది.

ధరలు పెరుగుతున్నప్పుడు కనీస ఆహార దినుసుల సరఫరాలు వారికి అందుబాటులో ఉండాలనేదే ఆలోచన. నిజంగా పేదలకు మాత్రమే.. అంటే భూమి లేని వ్యవసాయ కూలీలు, చిన్న, సన్నకారు రైతులు, గ్రామీణ చేతి వృత్తు లవారైన కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, రిక్షాకార్మికులు, పోర్టర్లు (Porters) మొద లైన వారిని మాత్రమే పీడీఎస్ పరిధిలో ఉంచి, ఏపీఎల్(APL) జనాభాను పరిధి నుంచి తప్పించడం.

**ప్రభుత్వ యంత్రాంగం:**

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల కార్పొరేషన్‌లు పీడీఎస్ అమలును పర్యవేక్షిస్తున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థకు అవ సరమైన బియ్యం, ఇతర ఆహార ధాన్యాలను ఫుడ్ కార్పొరేషన్ వ్యవస్థ ద్వారా సేకరించి, తక్కువ ధరలకు సబ్సిడీపై రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తారు. చౌక ధరల దుకాణాల డీలర్ల వద్దకు సరుకును రవాణా చేయడం, నిల్వ, నిర్వహణ బాధ్యతలు భారత పౌర సరఫరాల శాఖదే. దేశంలో ఉన్న మిగులు ఆహారధాన్యాలను నియంత్రించడం ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలు. దీన్ని ప్రజా పంపిణీ వ్యవస్థతో మిళితం చేసి, ప్రభుత్వం తన సామాజిక ధ్యేయాలను నెరవేర్చుకొంటోంది.

ప్రజాపంపిణీ కోసం ప్రభుత్వం ఆహార సేక రణ విధానం (Food Procurement Policy) ఇతరత్రా ఆహారధాన్యాల ధరల్లో స్థిరత్వం సాధించడానికి దోహదం చేయాలి కానీ, కేవలం సబ్సిడీలపై ఆహారధాన్యాలను సరఫరా చేయడానికి కాదు. పీడీఎస్ ద్వారా కొంత పరిమితి మేరకే ప్రభుత్వం ప్రజల ఆహార అవసరాలను తీర్చగలదు. తక్కువ నిర్వహణ ఖర్చులతో వికేంద్రీ కరించిన వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు మరింత లబ్ధి చేకూరే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థను సమాయత్తం చేయాలి. స్మార్ట్‌కార్డులు, ఫుడ్ క్రెడిట్‌కార్డుల ద్వారా పునర్వ్యవస్థీకరించాలి.

**పీడీఎస్ ద్వారా ఇతర పథకాలు..**

**అంత్యోదయ అన్నయోజన పథకం (ఏఏవై):** చిన్న/సన్నకారు రైతులు, గ్రామీణ చేతివృత్తులు, దినసరి వేతనం, విక్రయం మీద ఆధార పడినవారు, పూర్తి అంగవైకల్యురు, కుటుంబంలో ఎవరి సాయం లేని 60 ఏళ్ల పైబడిన వారి కోసం ఈ పథకాన్ని 2001 ఏప్రిల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. 2009 మార్చి నాటికి 14.53 లక్షల ఏఏవై కార్డులు పంపిణీ చేశారు.

**అన్నపూర్ణ పథకం:**

నేషనల్ ఓల్డ్ ఏజ్ పెన్షన్ పథకానికి అర్హులై, పెన్షన్ సౌకర్యాన్ని పొందని, అర్హులైన సీనియర్ సిటిజన్లు ఈ పథకం ద్వారా పది కిలోల బియ్యాన్ని ఉచితంగా పొందొచ్చు. మార్చి, 2009 నాటికి 56,436 అన్నపూర్ణ కార్డుదారులు రాష్ట్రంలో ఉన్నారు.

**జన కిరోసిన్ పరియోజన (జేకేపీ):**

దీపం పథకం కిందకు రాని బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువన నివసించే) జనాభాకు నెలకు 10 లీటర్ల కిరోసిన్‌ను రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తోంది. మార్చి 1, 2009లో ఈ పథకం కింద 55,380 కిలోలీటర్ల కిరోసిన్‌ను విడుదల చేసింది.

**బోగస్ కార్డుల ఏరివేత:**

బోగస్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం అనేక ప్రయో గాలు చేసింది. దీని కోసం 1998-99లో ఫుడ్ కూపన్ పద్ధతిలో బియ్యం, కిరోసిన్, గోధుమల పంపిణీ పద్ధతి ప్రవేశపెట్టారు. రేషన్ కార్డులతో పాటు కూపన్లు స్వయంగా లబ్ధి దారులే షాపులో చూపించి వస్తువులు పొందాలి.

**ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార వస్తువుల జారీ ధరలు, వివిధ కేటగిరీలు**

| కేటగిరి | సరుకు పరిమాణం | ధర(ఒక కిలో/లీటర ) |
|---|---|---|
| **బియ్యం** | | |
| 1. తెలుపు రంగు కార్డులు | నెలకు 25 కిలోలు మించకుండా ప్రతీ కుటుంబానికి సభ్యునికి 4 కిలోలు | రూ.2 |
| 2. పింక్ కార్డు దారులు (ఎ.పి.ఎల్ జనాభా) | నెలకు 10 కిలోలు | రూ. 9 |
| 3. అంత్యోదయ అన్నయోజన (ఏఏవై) | నెలకు 35 కిలోలు | రూ. 3 |
| 4. అన్నపూర్ణ లబ్ధిదారులకు | నెలకు 10 కిలోలు | ఉచితం |
| **గోధుమలు** | | |
| అన్ని రకాల కార్డుల వారికి | నెలకు 10 కిలోలు | రూ. 7 |
| **పంచదార** | | |
| తెలుపు రంగు కార్డు వారికి, ఏఏవై వారికి | నెలకు ఒక కిలో | రూ. 13.50 |
| **కిరోసిన్** | | |
| దీపం పథకం, ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ లేని తెల్లకార్డుల వారికి, ఏఏవై లబ్ధిదారులకు | నెలకు 10 లీటర్లు | రూ. 9.75 |
| అన్నపూర్ణ పథకం లబ్ధిదారులు | నెలకు 3 లీటర్లు | రూ. 9.75 |
| **ఉప్పు (అయోడైజ్డ్)** | | |
| (అన్ని రకాల కార్డుల వారికి) | నెలకు 1 ప్యాకెట్ | రూ. 4.00 |
| **వంటనూనె** | | |
| పాం ఆయిల్ అన్ని కార్గుల వారికి | నెలకు 1 లీటరు ప్యాకెట్ | రూ. 46.50 |

ఐరీస్ (IRIS) బయోమెట్రిక్ టెక్నాలజీ రేషన్ కార్డులు కంప్యూటరీకరణ ద్వారా అన్ని మున్సిపాలిటీ పరిధిల్లో లేమినేటెడ్ కార్డులను విడుదల చేశారు.

**రేషన్ దుకాణాల సంఖ్య:**

మార్చి 2009 నాటికి 42,637 రేషన్ షాపు లున్నాయి. వీటిలో 6,879 పట్టణ, 35,758 గ్రామ ప్రాంతాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో సగటున ఒక రేషన్ షాపునకు 535 కార్డులున్నాయి. ప్రతీ రేషన్ షాపు రెండు వేల మందికి సేవలందిస్తోంది. దేశం మొత్తం లో ఒక రేషన్ షాపునకు 1965 మంది సగటు ప్రమా ణంగా ఉంది.

గ్రామ ప్రాంతాల్లో ఒక రేషన్ షాపుకు 400 నుంచి 450 బీపీఎల్, 50 పింక్ కార్డులు, పట్టణ ప్రాంతాల్లో 500 నుంచి 550 బీపీఎల్, 250 పింకు కార్డులున్నాయి. కార్పొరేషన్ స్థాయిలో ఒక రేషన్ షాపునకు 600 నుంచి 650 బీపీఎల్, 250 పింక్ కార్డులున్నాయి.

**సబ్సిడీ బియ్యం పథకం:**

తెల్లకార్డుల వారికి రెండు రూపాయలకే సబ్సిడీ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. మార్చి 2009 నాటికి రాష్ట్రంలో 175.55 లక్షల తెలుపు, 14.53 లక్షల ఏఏవై, 56,436 అన్నపూర్ణ, 39.18 లక్షల పింక్ కార్డులు న్నాయి. మొత్తంగా 229.83 లక్షల ఐరీస్ కార్డులు పంపిణీలో ఉన్నాయి.

**రేషన్ కార్డులు పొందడానికి అర్హత:**

గ్రామ ప్రాంతాల్లో 20 నుంచి 60 వేలు, పట్టణ ప్రాంతాల్లో 24 నుంచి 75 వేలుగా బీపీఎల్ కుటుంబాల ఆదాయ పరిమితులను 2008-09లో ప్రభుత్వం నిర్ణయించింది.

## మాదిరి ప్రశ్నలు

1. **2005-06 మొత్తం జారీచేసిన కార్డుల్లో తెల్లకార్డుల వాటా సుమారు? (2008, గ్రూపు - 2 పరీక్ష)**
   ఎ) సగం బి) 60 శాతానికి సమీపం
   సి) 75 శాతానికి సమీపం డి) మూడో భాగం
2. **2008లో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రారంభానికి ముందు తెల్లకార్డు వారికి కిలో బియ్యాన్ని ఎంతకు అమ్మేవారు? (2008, గ్రూపు-2)**
   ఎ) రూ. 4 బి) రూ. 4.25
   సి) రూ. 3.25 డి) రూ. 5.25
3. **అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) పథకం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?**
   ఎ) ఏప్రిల్ 2001 బి) ఏప్రిల్ 2000
   సి) జనవరి 1999 డి) ఫిబ్రవరి 1998
4. **ఏఏవై పథకం లబ్ధిదారులు?**
   ఎ) భూమి లేని వ్యవసాయ కూలీలు
   బి) గ్రామీణ చేతివృత్తుల వారు
   సి) శాశ్వత అంగవైకల్యురు
   డి) పైవన్నీ
5. **అన్నపూర్ణ పథకం లబ్ధిదారులు?**
   ఎ) నిరాశ్రయులు
   బి) ఎలాంటి ఆదాయ వనరులు లేనివారు
   సి) జాతీయ వృద్ధాప్య పింఛన్ పొందని వారు
   డి) పైవన్నీ
6. **ప్రతి నెల పది కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేసే పథకం?**
   ఎ) ఏఏవై బి) అన్నపూర్ణ
   సి) దీపం డి) ఏదీ కాదు
7. **ప్రయోగాత్మక గోధుమ పిండి పంపిణీ పథకానికి సంబంధించి వీటిలో సరైంది?**
   ఎ) నవంబర్ 2005 నుంచి ప్రారంభం
   బి) మొదట రంగారెడ్డి, వరంగల్, హైదరాబాద్ జిల్లాల్లో ప్రవేశపెట్టారు
   సి) పది రూపాయలకు కిలో ప్యాకెట్‌ను సెప్టెంబర్ 2006 నుంచి అమలు చేశారు
   డి) పైవన్నీ
8. **రాష్ట్రంలో మార్చి 2009 నాటికి సుమారు ఎన్ని లక్షల ఐరీస్ కార్డులు జారీ చేశారు?**
   ఎ) 229 బి) 150 సి) 400 డి) 120
9. **రేషన్ కార్డులు పొందడానికి గ్రామీణ ప్రాంతాలవారి వార్షిక ఆదాయ పరిమితిని రూ. 20 వేల నుంచి ఎంతకు ఎన్ని వేలకు పెంచారు?**
   ఎ) 50 బి) 60 సి) 75 డి) 24

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1 సి | 2 డి | 3 ఎ | 4 డి | 5 డి |
| 6 బి | 7 డి | 8 ఎ | 9 బి | |

# ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ ఫర్మేషన్‌టెక్నాలజీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని (ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ) ప్రధాన 'అభివృద్ధి ఇంజను' (Growth Engine)గా గుర్తించింది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, జీవన ప్రమాణాల (Quality of life) వృద్ధికి, పౌరులకు సుపరిపాలన (Good governance) అందించేందుకు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ దోహదం చేస్తుంది. రాష్ట్రాన్ని నాలెడ్జి సొసైటీగా తీర్చిదిద్ది సమాచార విజ్ఞానాన్ని ప్రజలకు, ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గ్రామీణ ప్రజానీకానికి అందించడం ప్రధాన లక్ష్యాలు. సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ విషయాలలో ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా ఉండాలనేది ప్రభుత్వ ఆకాంక్ష. ప్రభుత్వం ఇప్పటికే అనేక ఇ-గవర్నెన్స్(E-governance) ప్రారంభ చర్యల ద్వారా సమర్థవంతమైన, పారదర్శకతతో కూడిన జవాబుదారీ సేవలను, సమాచారాన్ని ఒకే కౌంటరు ద్వారా పొందే విధానాన్ని అమలు చేస్తోంది. ఐ.టి./ఐ.టి. ఆధారిత ఎడ్యుకేషనల్ సేవల ద్వారా ప్రభుత్వం సహాయం చేస్తోంది. ఇన్‌ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (2005-2010 ఐ.సి.టి-3) విధానం ప్రకారం 2009 నాటికి జాతీయ ఐ.టి. మార్కెట్‌లో 30 శాతం రాష్ట్ర వాటా సాధించాలనేది లక్ష్యం.

అంతర్జాతీయ ప్రమాణాలతో ఘనత వహించిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఇంటర్నే షనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ వంటి సంస్థల్లో 16,000కు పైగా ఐ.టి. నిపుణులు శిక్షణ పొంది సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు పొందారు. ఫ్యాబ్ డిజైనింగ్, టెలికం, రీసెర్చి, డెవలప్‌మెంట్, యానిమేషన్, కంప్యూటర్ గేమ్స్, మొదలైన అంశాలలో సాఫ్ట్‌వేర్ రంగం సేవలం దిస్తోంది. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు నోకియా, డిలోయిట్టి (Deloitte), గూగుల్, మైక్రోసాఫ్ట్, విప్రో, సత్యం మొదలైన కంప్యూటర్ సంస్థలు తమ శాఖలను హైదరాబాద్‌లో విస్తరిస్తున్నాయి. 1992లో కేవలం 15 యూనిట్లతో మొదలైన ఐ.టి. పరిశ్రమ 2007-08 నాటికి 1584 యూనిట్లకు చేరుకుంది. 2007-08లో 176 కొత్త యూనిట్లు. 40 విదేశీ కంపెనీలు మన రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (STPI)లో రిజిష్టర్ చేసుకున్నాయి.

### పట్టిక
### ఆంధ్రప్రదేశ్‌లో ఐ.టి. పరిశ్రమ ప్రగతి

| సం॥రం | కంపెనీల సంఖ్య | ఎగుమతులు (కోట్లలో) | ఉపాధి (సంఖ్య) | పెట్టుబడులు (కోట్లలో) |
|---|---|---|---|---|
| 1992-93 | 15 | 4.2 | - | - |
| 1996-97 | 88 | 134 | 4,500 | - |
| 1999-00 | 977 | 1059 | 25,500 | 1423 |
| 2003-04 | 1055 | 5025 | 85,945 | 3533 |
| 2005-06 | 1234 | 12,521 | 1,51,789 | 6101 |
| 2006-07 | 1408 | 18,582 | 1,87,450 | 8,001 |
| 2007-08 | 1584 | 26,122 | 2,39,000 | NA |

మూలం : ఎ.పి. టెక్నాలజీ సర్వీసెస్ రికార్డులు

### ఎగుమతుల్లో ఐ.టి. రంగం రారాజు

పై పట్టికను పరిశీలిస్తే సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో గత 11 ఏళ్లలో (1996-97 - 2007-08) గణనీయమైన అభివృద్ధిని మన రాష్ట్రం సాధించింది. 1996-97లో కేవలం రూ. 134 కోట్లుగా ఉన్న ఐ.టి. ఎగుమతులు ప్రస్తుతం వేల కోట్ల రూపాయలకు చేరాయి. జాతీయ స్థాయిలో 2004-05లో వీటి ఎగుమతుల వృద్ధిరేటు 34 శాతం, 2005-06లో 36 శాతం, 2006-07లో 32 శాతం ఉంటే అదే సమయంలో ఏపీలో ఎగుమతుల వృద్ధిరేటు 64.5, 51, 48.4 శాతాలుగా ఉంది. 2006-07లో దేశంలో ఐ.టి. ఎగుమతుల్లో మన రాష్ట్రం 4వ స్థానంలో ఉంది. మొత్తం (1997-2007) ఐ.టి. రంగంలో లభించిన ఉద్యోగాల్లో 1,53,055 ఉద్యోగాలు గత నాలుగేళ్లలో లభించినవే. 2007-07 వరకు ఐ.టి. రంగంలో వినియోగించిన రూ. 8001 కోట్ల పెట్టుబడుల్లో, 50 శాతానికి పైగా అంటే రూ. 4468 కోట్లు 2004-2006ల మధ్య జరిగినవే. 2010 నాటికి ఐ.టి. రంగం ద్వారా మరో 2 లక్షల మందికి ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. జవహర్ నాలెడ్జి సెంటర్ల (JKCs) ద్వారా ఏడాదికి 20 వేలమందికి ఉద్యోగాలు కల్పించాలని భావి స్తున్నారు.

2006-07లో రాష్ట్రం నుంచి మొత్తం ఎగుమతులు రూ. 35,672 కోట్లు. వీటిలో 52 శాతానికి పైగా సాఫ్ట్‌వేర్ ఎగుమతులే ఉన్నాయి. జాతీయ ఖజానాకు (National Exchequer) లభించే రెవెన్యూలో 13.9 శాతం 2006-07లో ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌వేర్ రంగం అందించింది.

### ఐ.టి. మౌలిక సదుపాయాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఐ.టి. రంగం అభివృద్ధి కోసం అనేక మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే హైటెక్ సిటి I, II, III దశలు ; విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, తిరుపతిలలో మినీ

సాఫ్ట్‌వేర్ పార్కులు, శంషాబాద్‌లో నిర్మాణంలో ఉన్న హార్డ్‌వేర్ పార్కులో పరిశోధన అభివృద్ధి (R & D) కోసం నానో టెక్నాలజీ పార్క్, మెగా ఫాబ్స్ (Mega Fabs) సెమీ కండక్టర్ల తయారీ చేపడుతున్నారు.

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఐదు ఐ.టి. టౌనుషిప్ నిర్మాణాలు పూర్తి కానున్నాయి. మరో 10 జిల్లాల్లో ఐ.టి. హబ్బులు (I.T. Hubs) కడప, అనంతపూర్, హిందూపూర్, నెల్లూరు, మహబూబ్‌నగర్, కరీంనగర్‌లలో ఐ.టి. టెక్నాలజీని అభివృద్ధిపరచి రాష్ట్రంలో నలుమూలలకు ఐ.టి. నాలెడ్జి అందించేందుకు కృషి చేస్తున్నారు.

## మానవ వనరుల అభివృద్ధి

ఈ కార్యక్రమం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ గవర్నెన్స్ (IEG) ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో నిర్వహిస్తున్నారు. సరైన నైపుణ్యాలను బోధించి చివరి సంవత్సరం ఇంజినీరింగు చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చడం; ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, వ్యక్తిత్వ, కమ్యూనికేషన్ నైపుణ్యాలను విద్యార్థులకు అందించి పరిశ్రమలకు కావలసిన నిపుణులను జేకేసీ తీర్చిదిద్దుతోంది. జేకేసీల ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు 70 ప్రభుత్వ శాఖల్లో అనేక ఐ.టి. సేవలు అందిస్తున్నారు. టీంవర్క్, టైం మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ విషయంలో ప్రాక్టికల్ నాలెడ్జిని జేకేసీల ద్వారా విద్యార్థులు పొందుతున్నారు. 2007-08లో 295 ఇంజినీరింగ్ కాలేజీల నుంచి 22,915 మంది విద్యార్థులు జేకేసీలో నమోదు చేసుకుని నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటున్నారు.

## ఈ-సేవ

పౌరులు కాలయాపన లేకుండా ఈ-సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లోనే బిల్లులు చెల్లిస్తున్నారు. వివిధ సర్టిఫికెట్ల జారీ, పర్మిట్లు, లైసెన్సులు, ఎ.పి. ట్రాన్స్‌కో, జి.హెచ్.ఎం.సి, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, కమర్షియల్ టాక్సులు, వాటర్ వర్క్స్, వాల్యూయేషన్ సర్టిఫికెట్లు, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లు, రైల్వే రిజర్వేషన్లు, ట్రాన్స్‌పోర్ట్ ఆథారిటీ సేవలు మొదలైనవాటిని ఈ-సేవపరిధిలో చేర్చారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో ఈ-సేవలు అందించడానికి ఐ.టి. శాఖ ఆధ్వర్యంలో 2008లో 2,300 రాజీవ్ సిటిజన్ సెంటర్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అక్టోబరు 2007 నాటికి జిల్లాల్లో 745 లక్షల వ్యవహారాలు (రూ.5539.82 కోట్లు విలువ కలిగినవి), హైదరాబాద్‌లో 738 లక్షల వ్యవహారాలు (రూ. 15156.77 కోట్లు విలువ కలిగినవి) ఈ-సేవల ద్వారా నిర్వహించారు.

**'పరిష్కారం' కాల్ సెంటర్:** ప్రజలు తమ సమస్యలను ఆయా ప్రభుత్వ శాఖలకు తెలిపి పరిష్కారం పొందేందుకు బి.ఎస్.ఎన్.ఎల్. టోల్‌ఫ్రీ డయల్ నంబరు '1100' ఏర్పాటు చేసింది. ఆన్‌లైన్ ద్వారా నమోదైన మొత్తం ఫిర్యాదుల్లో (2004-2007ల మధ్య) 92.96 శాతం (అంటే 1.04 లక్షలు) పరిష్కారమయ్యాయి.

## రాజీవ్ ఇంటర్‌నెట్ విలేజ్

2005 ఆగస్టులో దీనిని ప్రారంభించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేసే ప్రయత్నంలో భాగంగా ఈ-గవర్నమెంట్ పద్ధతులను గ్రామీణులకు చేరవేసి వారిని చైతన్యవంతం చేయడం, ప్రభుత్వ సేవలను గ్రామీణులకు మరింత దగ్గరకు చేర్చడం ఈ పథకం ముఖ్య లక్ష్యాలు. దీనిలో భాగాలు:

ఎ) **రూరల్ కియాస్క్‌లు:** వీటి ద్వారా సులభంగా గ్రామాలకు సమాచార సర్వీసులను అందిస్తున్నారు.

బి) **రూరల్ నెట్‌వర్క్:** ఎక్కువ శక్తి ఉన్న బ్యాండ్‌విడ్త్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు కనెక్టివిటీ కల్పిస్తున్నారు. బెల్ (BEL), టైమ్స్ (TIMES) సంస్థల ద్వారా 572 కియాస్క్‌లు స్థాపిస్తే ప్రస్తుతం 225 పని చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల 4687 కామన్ సర్వీసు సెంటర్లు స్థాపించి పౌరులకు తమ ఇంటిముంగిటే సేవలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించినందువల్ల అదనంగా రాజీవ్ కియాస్క్‌లను మన రాష్ట్రంలో చేపట్టలేదు.

## ఆంధ్రప్రదేశ్ ఆన్‌లైన్

ఒకే గవాక్షి (Single Window) ద్వారా వివిధ పౌరసేవలు (Civic Services) ఆన్‌లైన్ విధానం కింద అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ కంపెనీ (TCS) భాగస్వామ్యంతో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పోర్టల్‌తో సేవలందిస్తున్నారు.

## మరిన్ని ప్రభుత్వ చర్యలు

రాష్ట్ర ఐ.టి. విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎ.పి. ఇన్వెస్ట్ సంస్థ ద్వారా ఐ.టి. రంగంలోకి పెట్టుబడులు ఆహ్వానించడం, ఐ.టి. విధానం ద్వారా అమలవుతున్న ప్రాజెక్టుల పని తీరును అధ్యయనం చేయడం. అలాగే రాష్ట్రంలో అమలవుతున్న ఐటి విధానాల అభివృద్ధి, అధ్యయనం, సమీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ప్రమోషన్ కమిటీ(ITPC)ని నియమించింది. ఐ.టి. పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్న స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్(SMES)కు తక్కువ ధరకు విద్యుత్, ఉద్యోగాల సంఖ్యను బట్టి భూమి విలువలో ఉద్యోగానికి రూ. 20,000 సబ్సిడీ కల్పించే జోనింగ్ నిబంధనల నుంచి మినహాయింపు, భూమి కొనుగోళ్లలో 50 శాతం స్టాంపు డ్యూటీ తగ్గింపు, మొదలైన రాయితీలను ప్రభుత్వం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐ.టి. పరిశ్రమ అభివృద్ధికి విస్తారమైన అవకాశాలున్నాయి. ఈ పరిశ్రమ పట్టణ ప్రాంతాల్లోనే కాక గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించాలి. సామాజిక రంగానికి చెందిన విద్య, వైద్యం, పేదరికం సమస్యలను అధిగమిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఐ.టి. రంగం వేగంగా వృద్ధి చెందుతుంది.

# వ్యవసాయ మద్దతు ధరల విధానం

## వ్యవసాయ ఉత్పత్తుల ధరల విధానం – మద్దతు, సేకరణ

వ్యవసాయరంగ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడంలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వమే నేరుగా జోక్యం చేసుకొని కొన్ని రకాల ఉత్పత్తులకు కనీస ధరలు నిర్ణయించే విధానాన్ని అమలు చేస్తోంది.

### లక్ష్యాలు:

- వ్యవసాయ ఉత్పత్తులకు తగిన ధరలు లభించేలా చేసి, వ్యవసాయ రంగంలో పెట్టుబడులు, ఉత్పత్తులను ప్రోత్సాహించడం. అదే సమయంలో వినియోగదారులకు వ్యవసాయ ఉత్పత్తులు సహేతుకమైన ధరలకు లభ్యమయ్యేలా చూడడం.
- మద్దతు ధరను నిర్ణయించడానికి ముందు ఆయా రకాల వ్యవసాయ ఉత్పత్తులను ఇంకా ఎంత అధికం చేయాలో నిర్ధారించడం
- ఎగుమతి అవసరాలు దృష్టిలో ఉంచుకొని ధరలు నిర్ణయించడం
- పంట వేయడానికి ముందే మద్దతు ధరలు ప్రకటించడం
- ప్రభుత్వ ధరల విధానాన్ని అమలు చేయడానికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం

1986 నవంబరులో భారత ప్రభుత్వం నూతన వ్యవసాయధరల విధానాన్ని ప్రకటించింది. పప్పుదినుసులు, చెరకు, ఇతర ఆహార ధాన్యాల ఉత్పత్తులను అధికం చేయడానికి మద్దతు ధరల విధానాన్ని మెరుగుపరచాలని నిర్ణయించారు. నాటి సహకార ప్రణాళిక కమిటీ అధ్యక్షుడు ఆర్‌జి. సరియా, వ్యవసాయదారుల ఉపసంఘం అధ్యక్షుడు వి.టి.కృష్ణమాచారి 1947లో వ్యవసాయ ఉత్పత్తులకు సముచిత ధరలు లభించే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకొని కనిష్ట ధరలు నిర్ణయించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు రుతుసంబంధమైన, చక్రీయ అస్థిరత్వాలను దృష్టిలో పెట్టుకొని ఇతర వినియోగ వస్తువుల్లా ధరల నిర్ణయాన్ని మార్కెట్ గిరాకీ – సరఫరా విషయాలకు వదిలేయకూడదని కూడా సలహా ఇచ్చారు.

### ప్రభుత్వ నియంత్రణలో ధరలు ముఖ్యంగా 3 రకాలు:

1. కనీస మద్దతు ధర (Minimum Support Price) 2. సేకరణ ధర (Procurement Price) 3. జారీ ధర (Issue Price)

**1) కనీస మద్దతు ధర:** మార్కెట్‌లో ఆహారధాన్యాలు ఆర్థికమాంద్యం లేదా అధికోత్పత్తుల వల్ల రైతులకు సరైన ధరలు లభించని స్థితిలో ప్రభుత్వం మార్కెట్ ధరల ప్రకారం లేదా అంతకంటే ఎక్కువ ధర చెల్లించి రైతుకు కనీస లాభం సమకూర్చడానికి దోహదపడే ప్రక్రియనే కనీస మద్దతు ధరల విధానం అంటారు. వ్యవసాయదారులు ఎంతో వ్యయప్రయాసలతో పండించిన ఉత్పత్తుల అమ్మకాల్లో నష్టపోరాదనేది ప్రభుత్వ అభిమతం. ఆంధ్రప్రదేశ్‌లోని స్త్రీ స్వయం సహాయక గ్రూపులు, రైతుమిత్రా గ్రూపుల ద్వారా గ్రామ స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశాన్ని రాష్ట్రప్రభుత్వం కల్పించింది. ఏడు రకాలైన కాయధాన్యాలు.. వరి, జొన్న, గోధుమ, సజ్జలు, మొక్కజొన్నలు, బార్లీ, రాగి అలాగే కొన్ని పప్పుధాన్యాలు, నూనెగింజలు, చెరకు, పత్తి, జనుము, పొగాకు పంటలకు కనీస ధరలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది.

CACP (కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్ – ప్రైస్): వ్యవసాయ ఉత్పత్తులకు ప్రతి సంవత్సరం ప్రకటించే కనీస మద్దతు ధర కోసం CACP వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రకటిస్తుంది. అవి: 1) ఉత్పాదన వ్యయం 2) ఉత్పత్తి కారకాల ధరల్లో మార్పులు 3) డిమాండు సప్లై పరిస్థితి 4) మార్కెట్ ధరల్లో హెచ్చు తగ్గులు 5) అంతర్జాతీయ మార్కెట్లలో ధరల పరిస్థితి మొదలైనవి. సి.ఎ.సి.పి నిర్ణయించిన ధరను చట్టబద్ధమైన ధర అంటారు. ఈ కమిషన్ చేసిన ప్రతిపాదనలను అనుసరించి ప్రభుత్వం వివిధ పంటలకు ధరలు నిర్ణయిస్తుంది.

**2) పంట సేకరణ ధర:** రైతుల వద్ద నుంచి వ్యవసాయ ఉత్పత్తులను ఎఫ్.సి.ఐ. సేకరిస్తుంది. ఈ ప్రక్రియ నేరుగా కాకుండా రైసు మిల్లర్ల ద్వారా సమీకరిస్తుంది. రైసు మిల్లర్లు గ్రామాలకు వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను చెల్లించి స్టాకులను తరలిస్తారు. సమీకరణ, తరలింపుల ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియకు మిల్లర్లకు అయ్యే అదనపు ఖర్చులను ప్రభుత్వమే భరించి కనీస మద్దతు ధరతో సహా చెల్లిస్తుంది. దీన్నే ప్రొక్యూర్‌మెంట్ ధర అంటారు.

**3) జారీ ధర:** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల డిమాండును బట్టి ఆహార ధాన్యాలు అమ్మే ధరను జారీ ధర అంటారు. జారీధర కంటే తక్కువ ధరకు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార ధాన్యాలను ప్రజలకందించవచ్చు.

**రాష్ట్ర ప్రభుత్వ సలహాధర:** కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధరను రైతులకు చెల్లించి ఆదుకుంటే దాన్ని సలహాధర (State Advice Price) అంటారు. చెరుకు రైతులను ఆదుకోవడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ విధానం అనుసరిస్తోంది.

2008–09 నాటికి CACP 24 ముఖ్య పంటలకు కనీస మద్దతు ధరల కోసం సిఫారసు చేసింది.

2007–08 ఎం.ఎస్.పి.తో పోలిస్తే 2008–09లో ధాన్యానికి మద్దతు ధర రూ.205, జావర్, బాజ్రాలు రూ.240, మేజ్ రూ.220, రాగులు రూ.315 క్వింటాల్‌కు పెంచారు. 2009 ఆగస్టులో కేంద్ర క్యాబినెట్ ఎకనమిక్ వ్యవహారాల కమిటీ ధాన్యం ఎం.ఎస్.పి. రూ.1000, పప్పుదినుసుల్లో అర్హార్ రూ.2300, అదే విధంగా మూంగ్ వెరైటీ రూ.2750కు పెంచింది.

ఆంధ్రప్రదేశ్‌లో మద్దతు ధరల కింద 2007–08లో 5.57 లక్షల మెట్రిక్ టన్నులు, 2008–09లో (2009 జూన్ నాటికి) 11.26 లక్షల

మెట్రిక్ టన్నుల ధాన్యం; మేజ్‌కు సంబంధించి 2007-08లో 0.61, 2008-09లో 1.77 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారు.

### మద్దతు ధరల స్కీం (Price Support Scheme), ప్రొక్యూర్‌మెంట్ అమలుచేస్తున్న ప్రముఖ సంస్థలు:

**గోధుమలు, ధాన్యం:** డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, కాటన్ – నాఫెడ్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.

**ఆయిల్ సీడ్స్, పల్సెస్ సేకరణ కోసం:** డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్.

మార్కెట్ ఇంటర్‌వెంషన్ (MIS) స్కీంను ఆయా రాష్ట్ర ప్రభుత్వాల కోరిక మేరకు ఎక్కువగా నిల్వ ఉంచడానికి అవకాశం లేని, మద్దతు ధరల కిందకు రాని వ్యవసాయ ఉత్పత్తులు కూడా డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా అమలు చేస్తున్నారు.

ఎం.ఎస్.పి కంటే ధరలు పడిపోయినప్పుడు, ప్రైస్ సపోర్టు స్కీం (PSS) కింద ఆయిల్ సీడ్స్, పల్సెస్, కాటన్ ఉత్పత్తుల సేకరణ నాఫెడ్ పర్యవేక్షిస్తుంది. మార్కెట్ నియంత్రణా విధానం కింద నిత్యావసర వస్తువుల ధరలు విపరీత స్థాయిలో పెరిగినప్పుడు ప్రభుత్వ శాఖలైన సివిల్ సప్లైస్ కార్పొరేషన్, గిరిజన్ కార్పొరేషన్, రైతుబజార్, నాఫెడ్ వ్యవస్థల ద్వారా నిర్ణీత ధరలకు ప్రజలకు ఆయా వస్తువులను అందించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. ఈ విధమైన ప్రక్రియ ద్వారా ఆహార సంబంధిత ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నారు.

### స్వామినాథన్ కమిషన్ సిఫారసులు:

రైతుల ఆర్థిక శ్రేయస్సును కాంక్షిస్తూ ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ కేంద్రప్రభుత్వానికి 2006లో సమర్పించిన నివేదికలో పేర్కొన్న అంశాలు..

- కొన్ని రకాల పంటలైన వరి, మొక్కజొన్న, సజ్జ, రాగి మొదలైన వాటికయ్యే ఉత్పత్తి ఖర్చు కన్నా కనీస మద్దతు ధర తక్కువగా ఉంటోంది.
- ఆయిల్ సీడ్స్ ఉత్పత్తుల్లో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నప్పటికీ, వేరుశనగ ఉత్పత్తులు బాగా తగ్గిపోతూ ఉండడం ఆందోళన కలిగిస్తున్న సమస్య. దీని కోసం ఈ పంటలకు ఎక్కువ మద్దతు ధరలు ప్రకటించాలని కమిషన్ సూచించింది.
- కనీస మద్దతు ధరను పంట సాగుకు ముందే ప్రకటించడం.
- చిన్న, సన్నకారు రైతుల్లో వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కువగా కొనసాగించే ఆసక్తిని కాపాడే విధంగా ప్రోత్సాహక చర్యలు చేపట్టడం.
- రైతుల ఆత్మహత్యలను నిరోధించే దిశలో వారికి కావాల్సిన మార్కెట్ సదుపాయాలు, రుణ సదుపాయం, సాంకేతిక పరిజ్ఞానం, పునరావాసం మొదలైనవి మూడు దశల్లో సమకూర్చడం.
- రుణాలు, దళారీలు వసూలు చేసే అధిక వడ్డీలపై ప్రత్యేక దృష్టి పెట్టడం.
- రైతులకు ఆరోగ్య భీమా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టపరచడం, మహిళా రైతులకు ప్రోత్సాహం.
- రైతులకు రాష్ట్ర స్థాయి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు
- గ్రామ పంచాయతీలను 'జలస్వరాజ్'లుగా అభివృద్ధి చేసి, నీటి పంపిణీలో అసమానతలు నివారించడం.
- ప్రభుత్వ జోక్యాన్ని అధికం చేసి ఇప్పటికే ఏర్పాటు చేసిన రైతుబజార్లు, మార్కెట్ యార్డ్ వ్యవస్థను పటిష్టపరచడం.
- రైతులు ఉపయోగించే విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల ధరలు, నాణ్యత విషయంలో పర్యవేక్షణ.
- ప్రజాపంపిణీ వ్యవస్థలో పంపిణీకి ఇతర ఆహార పంటలైన రాగి, సజ్జ, జొన్న మొదలైన వాటిని చేర్చడం.
- పంట మార్పిడి ప్రయోగాలు ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల్లో జరిపి వాటి ఫలితాలు చూసిన తర్వాత మాత్రమే చిన్న కారు రైతుల భూముల్లో అమలు చేయడం.
- ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి వ్యవసాయ ఉత్పత్తుల ధరల్లో వచ్చే మార్పుల నుంచి రైతులను రక్షించడం లాంటి అనేక అంశాలున్నాయి.

## మాదిరి ప్రశ్నలు

**1. రైతు సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో అతి ముఖ్యమైంది?**

ఎ) రైతులకు ఉచిత విత్తనాల పంపిణీ

బి) ఎం.ఎస్.స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు సంక్షేమ కమిషన్ ఏర్పాటు

సి) వ్యవసాయ ధరల విధానం

డి) ఎ, సి

**2. 1947లో వి.టి.కృష్ణమాచారి వ్యవసాయ ధరల సబ్ కమిటీ కింది వాటిలో దేన్ని సూచించింది?**

ఎ) వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలని సూచన చేయడం

బి) సబ్సిడీలు ప్రకటించడం

సి) తక్కువ ధరలకు ఎరువులు సరఫరా చేయడం

డి) ఎ, బి

**3. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించేది?**

ఎ) నాఫెడ్ బి) మార్క్‌ఫెడ్

సి) వ్యవసాయ ధరల కమిషన్ డి) ఎఫ్.సి.ఐ.

**4. 2009-10లో పెంచిన ధాన్యం మద్దతు ధర (రూపాయల్లో)?**

ఎ) 850 బి) 920 సి) 1000 డి) 1200

**5. వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించిన కమిటీ?**

ఎ) ఎల్.కె.ఝా కమిటీ– 1965 బి) గుప్తా కమిటీ –1970

సి) అహ్లూవాలియా కమిటీ– 1980

డి) సర్కారియా కమిటీ –1967

**6. రైతులు పంట వేయడానికి ముందే రాబడి హామీని కల్పిస్తూ ప్రకటించే ధర?**

ఎ) జారీ ధర బి) సేకరణ ధర

సి) సలహా ధర డి) కనీస మద్దతు ధర

**7. మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా ఉత్పత్తులు కొనుగోలు చేసి సేకరించే ప్రక్రియ చేపట్టిన మొదటి రాష్ట్రం?**

ఎ) ఒరిస్సా బి) కర్ణాటక

సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

**8. మద్దతు ధరను ప్రస్తుతం ఎన్ని పంటలకు ప్రభుత్వం అమలు చేస్తోంది?**

ఎ) 20 బి) 15 సి) 24 డి) 30

**సమాధానాలు**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | ఎ | 3 | సి | 4 | సి |
| 5 | ఎ | 6 | డి | 7 | సి | 8 | సి |

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు

గ్రూప్ II, ఎస్.ఐ తదితర పోటీ పరీక్షల్లో ప్రభుత్వ పథకాలపై ప్రశ్నలు వస్తాయి. ఆయా పథకాలకు సంబంధించిన లక్ష్యాలు, వైఫల్యాలను అభ్యర్థులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ఈ నేపథ్యంలో రాసిన దిగువ వ్యాసం గ్రూప్ I వ్యాసరూప పరీక్షకు కూడా ఉపయుక్తంగా ఉంటుంది.

## ఇందిరప్రభ

భూమిలేని పేదలకు భూపంపిణీ చేయాలనే లక్ష్యంగా ఈ పథకం అమలవుతోంది. అయితే ఈ పథకానికి ప్రేరణ నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రూపొందించిన 20 సూత్రాల ఆర్థిక పథకం. గాంధీజీ విజన్ అయిన 'గ్రామ స్వరాజ్'లో కూడా భూమిలేని పేదలకు భూపంపిణీ చేయాలని పేర్కొంది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం భూపంపిణీ లోని అసమానతలు తొలగించటానికి కృషిచేస్తోంది. ఇప్పటికే ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటోంది. వాటిని భూమిలేని వారికోసం పంపిణీ చేయడానికి కృషి చేస్తోంది. శతాబ్దాలుగా ప్రభుత్వ భూమిని సేద్యం చేసుకుంటున్న పేదప్రజలకు, ఎస్టీలకు ఆ భూమిపై యాజమాన్య హక్కులు కల్పించి పట్టాలు మంజూరు చేసింది. ఇందుకోసం లబ్ధిదారుడు ఏమాత్రం భూమి విలువను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇతర పథకాలలో భూమి విలువను చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఈ పథకం కింద 1,55,217 ఎకరాల భూమిని 1,12,290 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## రాజీవ్ పల్లెబాట

రాష్ట్ర నాయకుడికి గ్రామప్రజలకు మధ్య జరిగే సంభాషణే (Dialogue) రాజీవ్ పల్లెబాట. ముఖ్యమంత్రి నేరుగా జిల్లా పర్యటనలు చేసి, ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించే వేదిక ఇది. ప్రభుత్వ పనితీరు, విధానాలపై ఒకరకంగా నేరుగా 'ఫీడ్‌బ్యాక్'(Feedback) తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులు వాటిని పరిష్కరించి ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదికను పంపించాలి. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి, ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడటానికి రాజీవ్ పల్లెబాటను ఒక వెలుగుబాటగా అభివర్ణించవచ్చు. ఈ కార్యక్రమాన్ని జూన్ 13, 2004లో రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో ప్రారంభించారు. మొదటి దఫా పూర్తయ్యింది. రెండో దఫాలో ఇప్పటికే 10 జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ దఫా అందిన మొత్తం పిటిషన్ల సంఖ్య 54,527. వీటిలో 96.66 శాతం ప్రజా విజ్ఞప్తులకు ప్రభుత్వం స్పందించింది. మిగతా ఫిర్యాదుల విషయంలో పరిష్కారం కోసం త్వరితగతిన ప్రభుత్వం కృషిచేస్తోంది 2007-08లో ముఖ్యమంత్రి వాగ్దానాల అమలుకు ప్రభుత్వం రూ.100 కోట్లు సమకూర్చింది.

ప్రజాసమస్యలు పరిష్కారమవుతున్న తీరును ఎప్పటికప్పుడు తెలుసుకోవటానికి వెబ్ ఆధారిత పిటిషన్ల మానిటరింగ్ సిస్టం ప్రవేశపెట్టారు.

## ప్రజాపథం

అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్యత అంశాలను గుర్తించి ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల వారీగా అధికార బృందంతో ఆయా గ్రామపంచాయతీ వార్డులలో పర్యటించి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమమే ప్రజాపథం. షెడ్యూలు కులాలు/తెగలపై ప్రత్యేక దృష్టి, సంక్షేమ హాస్టళ్ల సందర్శన, తాగునీరు, వ్యవసాయానికి కనీసం ఏడుగంటల విద్యుత్ సరఫరా, గ్రామీణ ఉపాధిహామీ పథకం, ఇందిర క్రాంతి పథకం (డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ పథకం) మొదలైనవి ప్రజాపథంలో ముఖ్యమైన అంశాలు. ఇప్పటికే మూడు దశలలో 2007 నాటికి 27,794 గ్రామ పంచాయతీలలో ప్రజాపథం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ప్రజాపథం-2007 ముఖ్యమైన మైలు.

## ఆదర్శ గ్రామాలు

రాష్ట్రంలో గ్రామాలు వివిధ అభివృద్ధి దశలలో ఉన్నాయి. అభివృద్ధి చెందిన ప్రాంతాలలో గ్రామాలు ముందంజలో ఉంటే, వెనుకబడిన ప్రాంతాలలో ఇంకా అభివృద్ధికి నోచుకోలేదు. ప్రణాళికా బద్ధమైన జోక్యం(Planned Intervention)తో కొన్ని గ్రామాలను మోడల్ గ్రామాలుగా ఎంపికచేసి, వీటి అభివృద్ధి మిగతా వెనుకబడిన గ్రామాలకు ప్రేరణ కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఎంపిక చేసిన ఆదర్శ గ్రామాలకు 2007 నాటికి మౌలిక సదుపాయాలు సమకూర్చడానికి రూ. 2325 లక్షలు కేటాయించారు. ఈ కార్యక్రమాన్ని కడపలోని 87 గ్రామాలలో ఒక పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసారు.

## రాజీవ్ నగరబాట

ఈ పథకం కింద మున్సిపాలిటీలకు లభించిన నికర నిధుల్లో 40 శాతం మౌలిక సౌకర్యాలైన తాగునీటి వసతి, మురికివాడలలో డ్రైనేజీ సదుపాయాల కోసం వినియోగించాలి. పట్టణ మురికి వాడలలో కుళాయి కనెక్షన్ కోసం చెల్లించాల్సిన రూ. 7000ను రూ. 1200కు తగ్గించారు. ఈ మొత్తాన్ని 12 సమాన వాయిదాల్లో నెలకు వంద రూపాయల చొప్పున చెల్లించవచ్చు.

రాజీవ్ నగరబాట జనవరి 9, 2005లో ప్రారంభించారు. పేదలు నివసిస్తున్న పట్టణ ప్రాంతాలలో తాగునీరు, డ్రైనేజి, రోడ్డు వసతి, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి రేషను కార్డుల జారీ, గృహ వసతి, దేవాలయాలు, మసీదులు, చర్చి ప్రదేశాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా యువతకు ఉద్యోగావకాశాలను పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలు. 2007 నాటికి ముఖ్యమంత్రి రాజీవ్ నగరబాట కింద 21 జిల్లాల్లో 68 పట్టణ స్థానిక సంస్థలను సందర్శించి రూ. 1,80,021 లక్షల విలువైన 498 హామీలను నెరవేర్చారు.

## రాజీవ్ గృహకల్ప

పట్టణ ప్రాంతాలలో ఆర్థికంగా వెనుకబడిన పేదవర్గాల వారికి గృహావసరాలను తీర్చడం ఈ పథకం లక్ష్యం. పట్టణ ప్రాంతాలలో జోరందుకున్న పారిశ్రామికీకరణ వల్ల భూముల ధరలు విపరీతంగా పెరగడంతో పేదవర్గాలు చిన్న గృహం ఉండటం గగనకుసుమమైపోయింది. సొంత ఇంటి కలను నిజం చేసుకొనేందుకు బలహీన వర్గాల వారికి 40 లక్షల ఇళ్ళు రాబోయే ఐదేళ్లలో నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యం. 2004-05లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 6.5 లక్షల గృహ నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేసింది. ఒక్క హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే లక్ష గృహాలను రాజీవ్ గృహకల్ప కింద నిర్మించనున్నారు.

ఈ పథకం కింద గృహ ఆస్తి ఇంటిఇల్లాలి పేరు మీద ఉంటుంది. నెలసరి ఆదాయం రూ. 2000 - రూ. 3000 ఉన్న భర్త లేదా తండ్రి దరఖాస్తుకు కోఅప్లికెంట్‌గా ఉంటారు. గృహానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ఖర్చులుండవు. రాజీవ్ గృహకల్ప పథకం కింద గ్రూప్ హౌసింగు చేపట్టి అపార్ట్‌మెంట్ రూపంలో గానీ, ఇండిపెండెంట్ గృహాలను గానీ ప్రభుత్వం నిర్మిస్తోంది. 10 శాతం మార్జిన్ మనీతో రూ. 75,000 గృహనిర్మాణ ఖర్చుగా నిర్ణయించారు. మిగతా రూ. 67,500 అప్పుగా 8 శాతం వడ్డీకి ప్రభుత్వమే సమకూరుస్తుంది. దీనిని 20 ఏళ్లలో సమాన వాయిదాల్లో లబ్ధిదారుడు చెల్లించాలి. 250 గజాల పరిధిలో నిర్మితమయ్యే ఈ గృహాలకు ప్రభుత్వం రూ. 25,000 సబ్సిడీ కూడా ప్రకటించింది. ఈ రాజీవ్ గృహ సముదాయ ప్రాంతాలకు అన్ని పౌర సదుపాయాలు (Civil amenteex) తాగునీరు, డ్రైనేజి, విద్యుత్, రోడ్లు ప్రభుత్వం కల్పిస్తోంది.

## రాజీవ్ యువశక్తి

సమాజంలోని యువతకు ప్రోత్సాహం, సహాయ సహకారాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని గాంధీజీ అనేవారు. దేశంలోని 35 శాతం యువత తమ సామర్థ్యాలను వినియోగించుకొని తమ కాళ్ళమీద స్వశక్తితో నిలబడే ప్రోత్సాహక పథకమే ''రాజీవ్ యువశక్తి''.

చిన్న వ్యాపారాలు, గ్రామీణ పరిశ్రమలను యువత స్థాపించుకొని స్వయం ఉపాధి పొందేందుకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. ఏదైనా వృత్తివిద్యా కోర్సులు చదివిన వారికి ప్రాధాన్యత ఉంటుంది. 50,000 మంది యువతకు శిక్షణ ఇచ్చి, తద్వారా వేతన, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ కోసం శిక్షణ ఇచ్చి 4000 మందికి ఉద్యోగాలు కల్పించారు. ఇందుకోసం 'మార్పు' (Change) పథకం కింద 30,000 మందిని ఆర్మీ రిక్రూట్‌మెంట్ కోసం, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం 15,000 మందికి రూ. 14.5 కోట్లు వెచ్చించి శిక్షణ ఇచ్చారు. అంతేకాకుండా ఒక్కొక్క జిల్లాకు రూ. 10 లక్షల చొప్పున 23 జిల్లాలకు రూ. 2.3 కోట్లు కేటాయించారు.

## ఇందిరక్రాంతి పథకం

4.5 లక్షల స్వయం సహాయక మహిళా గ్రూపులకు చెందిన 60 లక్షల మంది లబ్ధిదారులకు పావలా వడ్డీ పథకాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ పథకం కింద ద్వారా గ్రూపులకు అందించే రివాల్వింగ్ ఫండ్ మొత్తాన్ని రూ. 450 కోట్లకు పెంచడానికి ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోంది.

### ఇందిరక్రాంతి పథకం ప్రగతి

| | 2006-07 (Upto Sep' 2007) | 2007-08 |
|---|---|---|
| స్వయం సహాయక బృందాలు (లక్షల్లో) | 6.88 | 6.99 |
| స్వయం సహాయక బృంధాలు అన్నిం టిలో సభ్యుల సంఖ్య (లక్షల్లో) | 86.24 | 87.53 |
| గ్రామస్థాయి సంఘాలు | 31148 | 33700 |
| మండల సమాఖ్యలు | 1045 | 1083 |
| ఆదాయాన్ని పొందుతున్న లబ్దిదారుల సంఖ్య (లక్షల్లో) | 20.10 | 20.48 |
| భూమి కొనుగోళ్ళు (ఎకరాల్లో) | 4213 | 4231 |
| భూమి కొనుగోళ్ళలో లబ్దిదారుల కుటుంబాల సంఖ్య | 4504 | 4504 |

మూలం : AP Economic Survey 2007&08

# జలయజ్ఞం.. లక్ష్యం.. సస్యశ్యామలం

రాష్ట్రంలో ప్రధాన, ఇతర నదుల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిగా వినియోగించేందుకు ప్రభుత్వం 2004లో ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే చేపట్టిన నీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయడం, వీటి కోసం కావాల్సిన నిధులను సమీకరించడం జలయజ్ఞం ధ్యేయం. మొదట్లో మొత్తం 66 (41 మేజర్+25 మీడియం) ప్రాజెక్టులతో పాటు ఇతర మైనర్ ప్రాజెక్టులు జలయజ్ఞంలో భాగంగా ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం వ్యవసాయయోగ్య భూమి 409 లక్షల ఎకరాలు ఉండగా, దీనిలో 309.33 లక్షల ఎకరాల్లో పంటలు పండిస్తున్నారు. 2007-08 నాటికి 157.12 లక్షల ఎకరాల (62.85 లక్షల హెక్టార్లు)కు రాష్ట్రంలో ఇరిగేషన్ సౌకర్యం ఉంది. జలయజ్ఞం కింద కోటి ఎకరాలకు నీరందించడం ప్రభుత్వ లక్ష్యం. ప్రస్తుతం 2009 జూన్ నాటికి జలయజ్ఞం 1.76 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో 86 ప్రాజెక్టులకు (44 మేజర్ + 30 మీడియం + 4 ఫ్లడ్ బ్యాంక్స్ (Flood Banks)+8 ఆధునీకీకరణ) పెంచారు. దీనితో రాష్ట్రంలో 109.96 లక్షల ఎకరాలకు అదనంగా ఇరిగేషన్ వసతి కల్పించినట్లయింది. 2004-2008 సంవత్సరాల మధ్య జలయజ్ఞం కింద 12 ప్రాజెక్టులు పూర్తికావడం, మరో 19 ప్రాజెక్టులకు కొంతవరకు నీటి విడుదలకు అవకాశం లభించింది.

పట్టిక 1 పరిశీలిస్తే రాష్ట్రంలో 993 టీఎంసీల జలాలు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నాయి. జలయజ్ఞం ద్వారా మొత్తం అందుబాటులో ఉన్న నీటిని వినియోగంలోకి తీసుకురావడం సాధ్యమవుతుంది. జలయజ్ఞం ద్వారా 21.75 లక్షల ఎకరాలకు ఇప్పటికే ఉన్న ఇరిగేషన్ సౌకర్యాలను స్థిరీకరించడానికి అవకాశం కలుగుతుంది.

గోదావరికి ఉపనది అయిన ప్రాణహిత నుంచి 160 టీఎంసీల నీటిని మళ్లించడానికి ప్రాణహిత చేవెళ్ల మెగా ప్రాజెక్టును చేపట్టారు. దీనివల్ల 12.20 లక్షల ఎకరాల భూమికి నీటి సౌకర్యంతో పాటు ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు మంచినీరు లభిస్తుంది. ఆరు లక్షల ఎకరాలకు పైగా అప్ ల్యాండ్ ప్రాంతాల్లో ఇరిగేషన్ సౌకర్యాల నిమిత్తం ప్రభుత్వం మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను సిద్ధం చేసింది.
(ఎ.పి. ఎకనామిక్ సర్వే-2008-09)
అవి...

### డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు

రూ. 38,500 కోట్లు ఖర్చు చేసి గోదావరి ఉపనది ప్రాణహిత నుంచి 160 టీఎంసీల జలాలను మళ్లించి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో 16.40 లక్షల ఎకరాలకు ఫ్రెష్ ఆయకట్టును, తాగునీటి సౌకర్యం కల్పించడం.

### మహాత్మా జ్యోతీరావ్ పూలే దుమ్ముగూడెం నాగార్జునసాగర్ టేల్ పాండ్

వరదల కాలంలో 165 టీఎంసీల జలాలను గోదావరి నది దుమ్ముగూడెం ఆయకట్టు నుంచి నాగార్జునసాగర్ టేల్ పాండ్‌లోకి మళ్లించడానికి రూ. 19,521.42 కోట్ల వ్యయంతో ప్రభుత్వం చేపట్టింది.

### చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం

రూ. 1701 కోట్ల వ్యయంతో పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల ఎగువ ప్రాంతాల్లో రెండు లక్షల ఎకరాలకు నీటిని అందించే పథకం ఇది.

### బాబు జగజ్జీవన్ రాం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు

రూ. 7214 కోట్లతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎనిమిది లక్షల ఎకరాలకు ఫ్రెష్ ఆయకట్టుకు ఈ పథకం ఉద్దేశించారు.

### పి.వి. నరసింహారావు కాంతనపల్లి సుజల స్రవంతి (ఒకటో దశ)

రూ. 10,409 కోట్లతో గోదావరి నదిపై బ్యారేజీ నిర్మించి, 50 టీఎంసీల నీటిని కాకతీయ కెనాల్‌లోకి పంపి 7.5 లక్షల ఎకరాలకు వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో నీటివసతి కల్పించడం.

జలయజ్ఞం కింద తలపెట్టిన ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావడానికి ప్రపంచ బ్యాంకు, నాబార్డు, కేంద్ర ప్రభుత్వ ఎ.ఐ.బి.పి. నిధులను ఉపయోగిస్తున్నారు. ఈ నిధులు సమీకరించడానికి ఎ.పి. వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.

### ఏఐబీపీ, పీఎంఆర్‌పీ సహాయ నిధులు

ఆంధ్రప్రదేశ్‌లో ఏఐబీపీ (యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రాం), పీఎంఆర్‌పీ (ప్రైమ్ మినిస్టర్ రిలీఫ్ ప్యాకేజి) స్కీమ్‌ల కింద ఇరిగేషన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందుతున్నాయి. ఏఐబీపీ నిధుల కింద 1996-97 నుంచి 33 ఇరిగేషన్ ప్రాజెక్టులకు (ఇందులో 12 మేజరు, 10 మీడియం ప్రాజెక్టులు ఉన్నాయి) పనులు చేపట్టారు. వీటిలో 15 ప్రాజెక్టులకు పీఎంఆర్‌పీ నిధులు అందుతున్నాయి. 2008-09 వరకు ఏఐబీపీ నిధుల సాయంతో 4.86 లక్షల హెక్టార్లకు ఇరిగేషన్ సామర్థ్యం సమకూర్చగా, 2009-10లో అదనంగా 6.31 లక్షల హెక్టార్లకు ఇరిగేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరచాలని తలపెట్టారు. ఏఐబీపీ కింద మొదటిసారిగా 2008-09లో కేంద్ర ప్రభుత్వం రూ. 226 కోట్ల విలువున్న 67 మైనర్ ఇరిగేషన్ స్కీమ్‌లను గిరిజన, కరువు ప్రాంతాల్లో 69,249 ఎకరాల ఆయకట్టును కల్పించాలని నిర్ణయించింది.

పట్టిక 2 – డెల్టా సిస్టమ్‌ల ఆధునికీకరణకు ప్రభుత్వం తలపెట్టిన ఖర్చు

(రూ. కోట్లలో) (2009 నాటికి)

| పేరు | ఖర్చు |
|---|---|
| గోదావరి డెల్టా | 3,361.00 |
| కృష్ణా డెల్టా | 4,573.00 |
| పెన్నార్ డెల్టా | 772.90 |
| నాగార్జునసాగర్ ప్రాజెక్టు | 4,444.41 |
| టిబిపిహెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి | 785.12 |
| నిజాంసాగర్ ప్రాజెక్టు | 549.60 |
| ఏలేరు డెల్టా సిస్టం | 138.00 |
| నాగావళి సిస్టం | 139.59 |

**మూలం:** ఎ.పి. ఎకనామిక్ సర్వే, 2008–09

## నీటి వినియోగదారుల సంఘాలు

నీటి యాజమాన్యం రైతులకే అప్పగించే సంస్థాగతమైన సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో 10,748 నీటి సంఘాలు ఉన్నాయి. (ఎ.పి. ఎకనామిక్ సర్వే 2008–09). ప్రపంచ బ్యాంకు సూచనల మేరకు ఏర్పడిన ఈ సంఘాలకు 2006 నుంచి ఎన్నికలు జరిపి అధ్యక్షులను ఎంపిక చేస్తున్నారు. నీటి పన్ను వసూళ్లు, నీటి నిర్వహణ బాధ్యతలను రైతులకే అప్పజెప్పడం ఒక వినూత్న ప్రక్రియగా భావిస్తారు. నీటి వినియోగదారుల సంఘం చట్టం దేశంలో మొదటిసారిగా మన రాష్ట్రంలోనే ఏర్పాటైంది.

ఎ.పి.సి.బి.టి.ఎం.పి. (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ బేస్డ్ ట్యాంక్ మేనేజ్‌మెంట్ పథకం) కింద 600 కోట్ల రూపాయలతో 2100 చెరువులను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు మొట్టమొదటిసారిగా ప్రాజెక్టు కమిటీలు ఏర్పాటు చేసి 23 మేజరు, 60 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ, నీటి యాజమాన్య బాధ్యతలను చేపడుతున్నారు. (ఎ.పి. ఎకనామిక్ సర్వే, 2008– 09)

ఎ.పి.సి.బి.టి.ఎం.పి. కింద కేంద్ర ప్రభుత్వ, ప్రపంచ బ్యాంకుల నిధులతో మూడువేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను 21 జిల్లాల్లో రూ. 1044 కోట్లతో రాబోయే ఐదు సంవత్సరాల్లో పునరుద్ధరించాలని ప్రభుత్వం సంకల్పించింది.

2009–10 బడ్జెట్‌లో జలయజ్ఞం కోసం రూ. 17,750 కోట్లు కేటాయించారు. తోటపల్లి, గండి కోట, పులిచింతల, ఎల్లంపల్లి, పోలవరం ప్రాజెక్టులను అత్యంత ముఖ్యమైనవిగా ప్రభుత్వం భావిస్తోంది.

## జలయజ్ఞం పథకాలు.. ప్రాంతాల వారీగా

**పథకం పేరు – లబ్ధి పొందే జిల్లాలు**

### రాయలసీమ

- తెలుగు గంగ ప్రాజెక్టు – కర్నూలు, కడప, చిత్తూరు
- గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం – కర్నూలు
- గాలేరు–నగరి సుజల స్రవంతి – కడప, చిత్తూరు, నెల్లూరు
- పి.ఎ.బి.ఆర్ రెండో దశ – అనంతపురం
- హంద్రీనీవా, సుజల స్రవంతి – అనంతపురం, కడప

పట్టిక 1 - నదుల వారీగా నీటి లభ్యత, నీటి వినియోగం (టీఎంసీల్లో)

| | గోదావరి | కృష్ణా | పెన్నా | ఇతరాలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| నీటి లభ్యత | 1480 | 811 | 98 | 357 | 2746 |
| నీటి వినియోగం | 720 | 811 | 98 | 124 | 1753 |

- చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ – కడప
- పులివెందుల బ్రాంచి కాలువ ఆధునికీకరణ – కడప, అనంతపురం
- మైలవరం కాలువ ఆధునికీకరణ – కడప
- వెనిగల్లు – కడప

### తెలంగాణా

- గుండ్లవాగు, మోరుగుంట వాగు, కిన్నెరసాని ప్రాజెక్టు, దుమ్ము గూడెం ఎత్తిపోతల (మొదటి, రెండో దశలు) – ఖమ్మం
- కోయిలసాగర్ ఎత్తిపోతల పథకం, జవహర్, నెట్టంపాడు, రాజీవ్, మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకాలు – మహబూబ్‌నగర్
- కొమరం భీమ్, పెద్దవాగు, నీలవోయి, రావివాగు, సుద్దవాగు ప్రాజెక్టులు – ఆదిలాబాద్
- గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాలు, లెండి పథకం – నిజామాబాద్
- ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, శ్రీశైలం ఎడమగట్టు కేంద్రం – నల్గొండ
- చొక్కారావు ప్రాజెక్టు మొదటి, రెండో దశలు – వరంగల్, కరీంనగర్, మెదక్, నల్గొండ
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (రెండో దశ) – వరంగల్, ఖమ్మం, నల్గొండ
- శ్రీపాద ఎత్తిపోతల పథకం – కరీంనగర్

### కోస్తాంధ్రా

- వంశధార రెండో దశ – శ్రీకాకుళం
- జంఝావతి, తోటపల్లి బ్యారేజి, తారకరామ తీర్థ సాగరం, పెద్దగెడ్డ – విజయనగరం
- పెద్దేరు రిజర్వాయర్ – విశాఖ జిల్లా
- పుష్కరం, వెంకట నగరం ఎత్తిపోతల పథకాలు, సూరంపాలెం, మద్దిగెడ్డ భూపతిపాలెం, ముసురుమిల్లి పథకాలు – తూర్పుగోదావరి
- తాటిపూడి ఎత్తిపోతల పథకం, ఎర్రకాలువ, కొవ్వాడ కాల్వ – పశ్చిమగోదావరి జిల్లా
- స్వర్ణముఖి – నెల్లూరు
- పులిచింతల ప్రాజెక్టు – కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి
- గుండ్లకమ్మ, వెలిగొండ, రాయతీర్థ బ్యాలన్సింగ్ – ప్రకాశం
- ఇందిరాసాగర్ ప్రాజెక్టు (పోలవరం) – తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు, కృష్ణా, విశాఖపట్నం.

## మాదిరి ప్రశ్నలు

**1. జలయజ్ఞం కింద సుమారు ఎన్ని ఎకరాలకు నీటి సదుపాయం కల్పించాలని లక్ష్యం పెట్టుకున్నారు?**

ఎ) కోటి　　బి) యాభై వేలు

సి) ముప్పై వేలు　　డి) తొంభై ఐదు

**2. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యభూమి సుమారు?**

ఎ) 300 లక్షల హెక్టార్లు　　బి) 409 లక్షల ఎకరాలు

సి) 300 లక్షల ఎకరాలు　　డి) 490 హెక్టార్లు

**3. జలయజ్ఞంకు సంబంధించి 2009 జూన్ నాటికి ఎ.పి. ఆర్థిక సర్వే ప్రకారం కింది వాటిలో సరైంది?**

ఎ) రూ. 1.76 లక్షల కోట్ల వ్యయం పెంచారు

బి) 86 నీటి ప్రాజెక్టులు చేపడతారు

సి) 21.75 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ స్థిరీకరణ

డి) పైవన్నీ

**4. బాబూ జగజ్జీవన్‌రాం సుజల స్రవంతి ఏ ప్రాంతానికి ఉద్దేశించారు?**

ఎ) ఉత్తరాంధ్ర జిల్లాలు　　బి) రాయలసీమ

సి) దక్షిణ కోస్తా　　డి) ఏదీ కాదు

**5. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు అందిస్తున్న పథకాలు?**

ఎ) ఎ.ఐ.బి.పి.　　బి) ప్రధానమంత్రి రిలీఫ్ ప్యాకేజి

సి) ఎ, బి　　డి) ఏదీ కాదు

**6. నీటి పన్ను వసూళ్లు, నీటి నిర్వహణకు బాధ్యతలను రైతులే వహించే వ్యవస్థను ఏమంటారు?**

ఎ) నీటి వినియోగదారుల సంఘాలు

బి) రైతు సంఘాలు

సి) రైతుమిత్ర సంఘాలు　　డి) పైవన్నీ

**7. గాలేరు-నగరి సుజల స్రవంతి ఇరిగేషన్ పథకం ఏ జిల్లాలకు సంబంధించింది?**

ఎ) అనంతపురం, చిత్తూరు

బి) కడప, చిత్తూరు, నెల్లూరు

సి) కర్నూలు, అనంతపురం

డి) ఆదిలాబాద్, నిజామాబాద్

### సమాధానాలు

1) ఎ 2) బి 3) డి 4) ఎ 5) సి 6) ఎ 7) బి

# జలయజ్ఞం.. వ్యవసాయానికి సోపానం

రాష్ట్రంలో ప్రవహిస్తున్న గోదావరి, ఇతర నదుల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిగా వినియోగించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకొం టుంది. అందుకోసం 2004లో ప్రణాళికలను సిద్ధం చేసింది. ఇప్పటికే చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడం, కొత్తగా చేపట్టిన ప్రాజెక్టులను 'రికార్డ్' సమయంలో పూర్తిచేయడం, వీటి కోసం కావలసిన నిధులను సమీకరించడం జలయజ్ఞం ధ్యేయాలు. దీనికోసం రూ.1,00,454 కోట్లు వ్యయాన్ని ప్రతిపాదించారు. మొత్తం 66(41 మేజర్ + 25 మీడియం), ఇతర మైనర్ ప్రాజెక్టులు జలయజ్ఞంలో భాగంగా ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ యోగ్య భూమి 409 లక్షల ఎకరాలు. పంట భూములు 309.33 లక్షల ఎకరాలయితే, 30.11.07 నాటికి రాష్ట్రంలో 140 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం ఉంది.

రాష్ట్రంలో 993 టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయి. జలయజ్ఞం ద్వారా మొత్తం అందుబాటులో ఉన్న నీటిని వినియోగం లోకి తీసుకురావడం సాధ్యమవుతుంది.

జలయజ్ఞం కింద తలపెట్టిన ప్రాజెక్టులు త్వరగా పూర్తికావడానికి ప్రపంచబ్యాంకు, నాబార్డ్, కేంద్ర ప్రభుత్వ ఎ.ఐ.బి.పి నిధులను ఉపయోగిస్తున్నారు. ఈ నిధులను సమీకరించడానికి ఎ.పి. వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.

## జలయజ్ఞం కింద తలపెట్టిన ప్రాజెక్టులు

1. బి.ఆర్.ఆర్. వంశధార స్టేజ్ II-ఒకటి, రెండు దశలు, 2. తోటపల్లి బ్యారేజ్, 3. పుష్కరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (LIS), 4. తాడిపూడి LIS, 5. ఇందిరాసాగర్ (పోలవరం ప్రాజెక్టు), 6. చాగల్‌నాడు LIS, 7. వెంకటనగరం LIC, 8. కె.ఎల్.రావ్ సాగర్ -పులిచింతల ప్రాజెక్టు, 9. కందుల ఓబులరెడ్డి-గుండ్లకమ్మ ప్రాజెక్టు, 10. వెలిగొండ ప్రాజెక్టు, 11. రామతీర్థం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, 12. సోమశిల ప్రాజెక్టు, 13. సోమశిల-స్వర్ణముఖి లింకు కెనాల్, 14. తెలుగు-గంగ ప్రాజెక్టు, 15. గాలేరు నగరి సుజల స్రవంతి, 16. హంద్రీ-నీవా సుజల స్రవంతి, 17. గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (LIS), 18.గురు రాఘవేంద్ర LIS, 19. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్, 20. యాడికి కెనాల్, 21.చిత్రావతి రైట్ మెయిన్ కెనాల్ (లింగాల కాలువ), 21. మైలవరం కాలువ ఆధునికీకరణ, 22. పులివెందుల బ్రాంచి కెనాల్ ఆధునికీకరణ, 23. మహాత్మాగాంధీ-కల్వకుర్తి LIS, 24. రాజీవ్-భీమ LIC, 25. జవహర్-నెట్టంపాడు LIS, 26. కోయిల్ సాగర్ LIS, 27. అలీసాగర్ LIS, 28. గుత్పా LIS, 29. శ్రీపాద సాగర్ ఎల్లంపల్లి LIS, 30.రాజీవ్ సాగర్-దుమ్ముగూడెం LIS, 31. ఇందిరాసాగర్-దుమ్ముగూడెం LIS, 32. సింగూరు కెనాల్స్, 33. ప్రాణహిత-చేవెళ్ల LIS, 34. కాళేశ్వరం LIS మొదలైనవి.

## మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు

మహేంద్రతనయ, తారకరామ తీర్థసాగరం, పెద్దగడ్డ రిజర్వాయర్, వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు జంఝావతి రిజర్వాయర్, పెద్దేరు రిజర్వాయర్, సూరంపాలెం రిజర్వాయర్, కొవ్వాడ కాల్వ, ఎర్ర కాల్వ, స్వర్ణముఖి బ్యారేజ్, వెలిగల్లు, కిన్నెరసాని, లెండి ప్రాజెక్టు తదితరాలు ఉన్నాయి.

ఈ జలయజ్ఞం వల్ల 100 లక్షల ఎకరాలను కొత్తగా ఆయకట్టు కిందకు తీసుకురావడానికి, 21.32 లక్షల ఎకరాలకు ఇప్పటికే ఉన్న ఇరిగేషన్ సౌకర్యాలను స్థిరీకరించడానికి అవకాశం కలుగుతుంది. గోదావరికి ఉపనది అయిన ప్రాణహిత నుంచి 160 టీఎంసీల నీటిని మళ్లించడానికి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టారు. దీనివల్ల 12.20 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం, అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు మంచినీటి లభ్యత లభించనుంది.

6.37 లక్షల ఎకరాలకు రూ.15,000 కోట్ల వ్యయంతో అదనంగా నీటిపారుదల కల్పించే దిశగా గురురాఘవేంద్ర (GLIS) (3వ దశ), ఇచ్చంపల్లి, దుమ్ముగూడెం టెయిల్ పాండ్ ప్రాజెక్టు, చివరి దశల నిర్మాణంలో ఉన్న మహాత్మాగాంధీ LIS, గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులు కూడా పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆంధ్రప్రదేశ్ నీటి రంగం అభివృద్ధి ప్రాజెక్టు కింద ప్రపంచ బ్యాంకు నిధులు రూ.4444 కోట్లతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆధునికీకరణ పనులు చేపట్టారు. దీనివల్ల నీరు వృథాకాకుండా నివారించి 4.03 లక్షల ఎకరాలకు అదనంగా నీటివసతి కల్పిస్తారు. అయిదు సంవత్సరాల్లో ఈ పనులు పూర్తవుతాయి. AIBP (Accelerated Irrigati-on Benefit Programme) కింద కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల సహాయంతో రూ.లు 6.0 కోట్లు విలువ కలిగిన ఆధునికీకరణ పనులు 15 మధ్యతరహా ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో చేపట్టారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాల వల్ల నిర్వాసితులయ్యే కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించి త్వరితగతిన పునరావాసం కల్పించేందుకు పునర్‌నిర్మాణ, పునరావాస పాలసీని 2005లో ప్రారంభించింది. ఇరిగేషన్ శాఖ నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో భాగంగా సూక్ష్మ, బిందుసేద్యాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.

## మైనర్ ఇరిగేషన్ రంగం

చెరువులు, సరస్సులు, ఎత్తిపోతల పథకాలు, బావులు (బోర్‌వెల్స్) చిన్నతరహా నీటిపారుదలకు ఉదాహరణలు. ఇప్పుడున్న భారీ నీటి ప్రాజెక్టులు రావడానికి ముందు, నాటి రాజుల కాలంలో చిన్నతరహా నీటి సేద్యాలే ఉండేవి. ఆంధ్రప్రదేశ్ అవతరణ నాటికి చెరువుల కింద సేద్యం చేస్తున్న భూమి 10.6 లక్షల హెక్టార్లు, బావుల కింద 2.84 లక్షల హెక్టార్లుండగా, మొత్తం భారీ ప్రాజెక్టుల కింద 12.92 లక్షల హెక్టార్లు మాత్రమే సేద్యం జరిగేది. ఆ విధంగా చూస్తే మైనర్ ప్రాజెక్టుల కింద ఎంత భూమి ఉందో, మేజర్ ప్రాజెక్టుల కింద అంతే ఉంది.

వ్యవసాయం చేసే ప్రాంతం ప్రకారం 10,000 హెక్టార్ల కంటే ఎక్కువ సేద్యానికి నీటి వసతి ఉంటే మేజరు స్కీం అని, 2000 నుంచి 10,000 హెక్టార్లు ఉంటే మీడియం ఇరిగేషన్ స్కీం అని, 2000 హెక్టార్ల వరకు నీటి వసతి లభిస్తే మైనర్ ఇరిగేషన్ అని విభజించారు.

జలయజ్ఞంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్టు (APERP) ద్వారా 4948 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు రూ. 226 కోట్లతో వాటికి మొదటి స్థాయి సామర్థ్యాన్ని కల్పించి, 3.16 లక్షల ఎకరాలకు నీటి వసతిని పునరుద్ధరించారు. ఎ.పి. కమ్యూనిటీ బేస్ట్ ట్యాంకు మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు కింద కేంద్రప్రభుత్వం, ప్రపంచ బ్యాంకుల నిధులతో రాబోయే 5 ఏళ్లలో 21 జిల్లాల్లో 3000 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను, రూ.1044 కోట్లతో పునరుద్ధరించాలని ప్రభుత్వం సంకల్పించింది.

## నీటి వినియోగదారుల సంఘాలు

## (Water Users Associations) (WAUs)

నీటి యాజమాన్యం రైతులకే అప్పగించే సంస్థాగత మైన సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో 10,292 నీటి సంఘాలు (మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి 8181, మేజర్ ఇరిగేషన్‌లో 1700, మీడియం ప్రాజెక్టుల్లో 411) ఉన్నాయి. ప్రపంచబ్యాంకు సూచన మేరకు ఏర్పాటైన ఈ WUA సంఘాలకు 2006లో ఎన్నికలు జరిపి అధ్యక్షులను ఎంపిక చేశారు. WUAలకు 2006లో ప్రపంచబ్యాంకు 14.10 కోట్ల డాలర్లు మంజూరు చేసింది. నీటి పన్ను వసూళ్లు, నీటి నిర్వహణ బాధ్యతలను రైతులకే అప్పజెప్పడం ఒక వినూత్న ప్రక్రియగా భావిస్తారు. నీటి వినియోగదారుల సంఘం చట్టం దేశంలో మొదటిసారిగా మన రాష్ట్రంలోనే ఏర్పాటయింది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1.కింది వాటిలో జలయజ్ఞం లక్ష్యాలు ఏవి?

ఎ) ఇప్పటికే చేపట్టిన నీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం

బి) కొత్తగా చేపట్టిన ప్రాజెక్టులను రికార్డ్ టైంలో పూర్తి చేయడం

సి) బి మాత్రమే   డి) ఎ, బి

2.జలయజ్ఞం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వ్యయం?

ఎ) రూ. 1,00,454 కోట్లు   బి) రూ. 90,000 కోట్లు

సి) రూ. 45,000 కోట్లు   డి) రూ. 75,000 కోట్లు

3.జలయజ్ఞంలో తలపెట్టిన ప్రాజెక్టుల సంఖ్య?

ఎ) 41 మేజర్+25 మీడియం   బి) 40 మేజర్+30 మీడియం

సి) 25 మేజర్+20 మీడియం   డి) 29 మేజర్+30 మీడియం

4.రాష్ట్రంలో మొత్తం వ్యవసాయయోగ్య భూమి?

ఎ) 409 లక్షల ఎకరాలు   బి) 500 లక్షల ఎకరాలు

సి) 290 లక్షల ఎకరాలు   డి) ఏదీ కాదు

5.జలయజ్ఞం కింద తలపెట్టిన ప్రాజెక్టులకు వాడు తున్న నిధులు కింది వాటికి సంబంధించినవి?

ఎ) ప్రపంచబ్యాంకు   బి) నాబార్డ్

సి) కేంద్ర ప్రభుత్వం ఎ.ఐ.బి.పి   డి) ప్రైవేట్ని

6.జలయజ్ఞం కింద తలపెట్టిన ప్రాజెక్టుల కోసం నిధులు సమీకరించడానికి ఏర్పాటు చేసిన కార్పొరేషన్?

ఎ) ఎ.పి.ఐ.ఐ.సి

బి) ఎ.పి. రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

సి) ఐ.సి.ఐ.సి.ఐ   డి) ఏదీ కాదు

7.జలయజ్ఞం కింద ఎన్ని ఎకరాలను కొత్తగా ఆయకట్టు పరిధిలోకి తీసుకొస్తున్నారు?

ఎ) వంద లక్షలు   బి) 50 వేలు

సి) 75 వేలు   డి) 80 వేలు

8.జలయజ్ఞం కింద చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల మెగా ప్రాజెక్టు ముఖ్యోద్దేశం?

ఎ) ప్రాణహిత నుంచి 160 టీఎంసీలను మళ్లించి అదిలాబాద్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు మంచినీటి లభ్యత

బి) 12.20 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం

సి) ఎ ఒక్కటి మాత్రమే   డి) ఎ, బి

9.ఎవరి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ నీటి వినియోగదారుల సంఘాలు ఏర్పడ్డాయి?

ఎ) ప్రపంచ బ్యాంకు   బి) కేంద్ర ప్రభుత్వం

సి) ప్రణాళికా సంఘం   డి) బి, సి

10. ఏ పథకం కింద నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి?

ఎ) ఎ.పి. నీటిరంగం అభివృద్ధి పథకం

బి) గ్రామీణ ఉపాధి హామీ పథకం

సి) ఐ.ఆర్.డి.పి. పథకం   డి) ఏదీ కాదు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | D | A | A | A | D | A | A | D | A | A |

# ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక రంగం

ప్రపంచంలో పెట్రోలియం తర్వాత టూరిజాన్ని అతిపెద్ద పరిశ్రమగా భావిస్తారు. టూరిజాన్ని అభివృద్ధికి దోహదపడే 'ఇంజిన్'గా (Growth Engine)గా అభివర్ణిస్తారు. ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగితను కల్పించడంలో, పేదరికాన్ని పారదోలడంలో టూరిజం గణనీయమైన పాత్ర వహిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడానికి, వెనకబడిన ప్రదేశాల్లో ఉన్న చేతివృత్తులవారు తయారుచేసే వస్తువులకు గిరాకీ కల్పించింది. వారి ఆర్థిక వికాసానికి పర్యటక పరిశ్రమ దోహదం చేస్తుందనడంలో సందేహం లేదు. 2005 నాటికే 7 ట్రిలియన్ డాలర్ల విలువైన పరిశ్రమగా ప్రపంచఖ్యాతి ఆర్జించింది. మొత్తం ప్రపంచ వర్క్‌ఫోర్సులో 10.7 శాతం, ప్రతి 9 ఉద్యోగాల్లో ఒకటి టూరిజం పరిశ్రమ ద్వారా సాధ్యమైంది. ప్రపంచవ్యాప్తంగా 212 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తూ, 3.4 ట్రిలియన్ల విలువైన స్థూల ఉత్పత్తితో పాటు ప్రభుత్వాలకు 655 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని కూడా ఈ పరిశ్రమ ఆర్జించి పెట్టింది. 1995-2000 సంవత్సరాల మధ్య ప్రతి 2.5 సెకన్లకు ఒక కొత్త ఉద్యోగాన్ని సృష్టించింది. ఈ అవకాశాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టూరిజం ప్రణాళికలు సిద్ధం చేసుకొంటోంది. ఆంధ్రప్రదేశ్ చారిత్రక, సాంస్కృతిక, జీవనశైలి, ప్రకృతి రమణీయ దృశ్యాలు రాష్ట్ర టూరిజం విధానానికి ప్రధాన భూమికలు.

### ఏపీ టూరిజం విధానాలు.. ధ్యేయాలు

1. అభివృద్ధికి పనికివచ్చే ప్రధాన ఇంజన్‌గా టూరిజాన్ని గుర్తించి, పేదరిక నిర్మూలనకు, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం
2. ఆంధ్రప్రదేశ్‌ను పర్యటకం ద్వారా 'భారత గమ్యస్థానం'గా తీర్చిదిద్దాలని, దీనికోసం ఇంతవరకు టూరిజం పరంగా అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి అభివృద్ధిపరచడం. కోస్తా తీరంలో బీచ్ టూరిజం అభివృద్ధి
3. పర్యటక రంగం అభివృద్ధిలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచడం, ప్రభుత్వం కేవలం అనుసంధానకర్తగా వ్యవహరించడం. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం సాధించడం.
4. స్నేహపూర్వక పర్యాటక విధానం ద్వారా టూరిస్టులకు సేవలందించి, ఆకర్షణీయమైన వ్యాపార లాభసాటి ప్రదేశంగా ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపు తీసుకురావడం.
5. దేశీయ పర్యటకులను ఎక్కువగా ఆకర్షించేవిధంగా స్థానిక ప్రదేశాలను అభివృద్ధి చేసి, తద్వారా విదేశీ పర్యటకులు ఆశించే అన్ని స్థాయి సదుపాయాలను ముందే సిద్ధం చేసుకోవడం, యాత్రాస్థలాల టూరిజాన్ని మరింత పటిష్టపరచటం మొదలైన అంశాలున్నాయి.

**వ్యూహాలు :** ఆంధ్రప్రదేశ్ టూరిజం సంపద అపరిమితం (Andhra Pradesh Unlimited) అని, వైవిధ్యభరితమైన అనుభవాన్ని మన రాష్ట్ర టూరిజం అందించగలదని, ప్రపంచానికి తెలపాలి. భారత టూరిజంలో గోల్డెన్ ట్రయాంగిల్ (Golden Triangle)గా భావిస్తున్న ఆగ్రా, జైపూర్, ఢిల్లీ ప్రదేశాలతో హైదరాబాద్‌ను చేర్చి టూరిజం మార్కెట్‌ను విస్తరించటం, స్థానిక ప్రజలను భాగస్వాములుగా చేసి పర్యటకులకు పేమెంట్ పద్ధలో వసతి, గైడు సౌకర్యాల ఏర్పాటు చేయడం మొదలైనవి రాష్ట్ర టూరిజం వ్యూహంలో భాగంగా ఉన్నాయి.

దేశంలో వివిధ ప్రాంతాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే స్వదేశీ పర్యటకుల సంఖ్య కోట్లలో ఉంటే, విదేశీ సందర్శకుల సంఖ్య ఇంకా లక్షల్లోనే ఉంది. 1993తో పోలిస్తే దేశీయ పర్యటకుల సంఖ్య 2006 నాటికి 5 రెట్లు పెరిగి 11.2 కోట్లకు చేరింది. అయితే విదేశీ పర్యటకుల సంఖ్య 1993లో 47 వేల నుంచి 2002 నాటికి 2 లక్షలు, 2004లో 5 లక్షలు, 2006 నాటికి 6.7 లక్షలకు చేరింది. విదేశీ పర్యటకులు ఎక్కువగా సందర్శిస్తేనే రాష్ట్రానికి ఎక్కువ ఆదాయం సమకూరుతుంది.

వర్తకం, హోటళ్లు, రెస్టారెంట్ల నుంచి రాష్ట్రానికి 1982-83లో రూ.1504 కోట్ల నుంచి 2006-07 నాటికి రూ. 35,600 కోట్లకు ఆదాయం పెరిగి రాష్ట్ర స్థూలఉత్పత్తిలో 14 శాతంగా ఉంది. దీనిని గొప్ప పరిణామంగా పేర్కొనవచ్చు.

### ఆంధ్రప్రదేశ్‌లో టూరిస్టుల ఆగమనం

## సమాయత్తమైన ప్రభుత్వ యంత్రాంగం :

రాష్ట్రంలో పర్యటక పరిశ్రమ అభివృద్ధికి, పర్యటక విధానాన్ని అమలు చేసేందుకు.. రాష్ట్ర సచివాలయంలోని టూరిజం శాఖ ముఖ్య కార్య దర్శి హోదా కలిగిన అధికారి నేతృత్వంలో పరిపాలన నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 1976 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అభివృద్ధి సంస్థ(APTTDC)ను స్థాపించారు. రాష్ట్రంలో ఏర్పాటుచేసిన సుమారు 100 పర్యటక కేంద్రాలలో సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఆకర్షణీయమైన ధరల విధానం ద్వారా అభివృద్ధి చేస్తుంది. ఈ అభివృద్ధి సంస్థ ద్వారా 2002-03లో 24.5 లక్షల పర్యటకులకు సేవలందించి ఆర్జించిన ఆదాయం రూ. 30.76 కోట్లు. 2006-07 నాటికి 53.54 లక్షల సందర్శకులకు సేవలందించడం ద్వారా రూ. 89.5 కోట్లు ఆర్జించింది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

1.కిందివాటిలో 'అభివృద్ధి ఇంజన్'గా దేనిని గుర్తించారు?

ఎ) వ్యవసాయ రంగం బి) టూరిజం

సి) రక్షణ రంగం డి) సెరికల్చర్ రంగం

2.ఆంధ్రప్రదేశ్ పర్యటక పరిశ్రమను కింది విధంగా అభివృద్ధి చేయదలిచారు?

ఎ) ఆంధ్రప్రదేశ్‌ను గమ్యస్థానంగా అభివృద్ధి పరచడం

బి) టూరిజం అభివృద్ధిలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచడం

సి) ఎక్కువ ఉద్యోగితను కల్పించి, పేదరికాన్ని అరికట్టడం

డి) అన్నీ

3.భారతదేశ గోల్డెన్ ట్రయాంగిల్ (Golden Triangle)లో ఆంధ్రప్రదేశ్‌ను కూడా కలపాలని భావించారు. గోల్డెన్ ట్రయాంగిల్ అంటే?

ఎ) ఢిల్లీ, ఆగ్రా, జైపూర్

బి) చెన్నై, హైదరాబాద్, కోల్‌కత్తా

సి) కాన్పూర్, అహ్మదాబాద్, ఔరంగాబాద్

డి) ఏదీకాదు

4.విదేశీ పర్యటకులను ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యూహం?

ఎ) స్వదేశీ యాత్రికులకు ఆకర్షించే విధంగా స్థానిక ప్రదేశాల్లో సౌకర్యాలను అభివృద్ధి చెందించి, విదేశీ పర్యటకులు ఆశించే అన్ని స్థాయి సదుపాయాలను ముందే సిద్ధం చేయడం

బి) విమాన సర్వీసులను పెంచడం

సి) ఎ మాత్రమే డి) ఎ, బి

5.టూరిజాన్ని పరిశ్రమగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన సంవత్సరం?

ఎ) 1976 బి) 1986 సి) 1996 డి) 2006

6.రాష్ట్రంలో టూరిజం శాఖను నిర్వహించే మంత్రిత్వ శాఖ పేరు?

ఎ) డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చర్ అండ్ టూరిజం

బి) డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ అండ్ టూరిజం

సి) టూరిజం, కల్చర్, స్పోర్ట్స్ యూత్ సర్వీసులు

డి) ఎ, బి

7.ప్రత్యేక టూరిజం ప్రాంతాల (Special Tourism Areas)లో పర్యటక పరిశ్రమ నెలకొల్పిన వారికి ప్రభుత్వం ప్రకటించిన రాయితీలు ఏవి?

ఎ) మొదటి 5 సంవత్సరాలు సేల్స్‌పై ట్యాక్స్ మినహాయింపు

బి) వెనకబడిన జిల్లాలైన శ్రీకాకుళం, ఆదిలాబాదు, అనంతపూర్ జిల్లాల్లో టూరిజం పెట్టుబడులపై 20 శాతం సబ్సిడీ మంజూరు

సి) విద్యుత్ వినియోగం బిల్లులపై 25 శాతం రిబేటు

డి) పైవన్నీ

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|---|
| | B | D | A | A | B | C | D |

# ఆంధ్రప్రదేశ్ లో పర్యటక రంగం

## APTTDC మార్కెటింగ్ వ్యూహాలు

సంప్రదాయబద్ధమైన టూరిజం సర్వీసులే కాకుండా, నవీన పద్ధతుల్లో పర్యాటకులను ఆకర్షించటానికి APTTDC ఎకో(ECO) టూరిజం, బీచ్ టూరిజం, క్రూయిజ్(Cruise) టూరిజం సర్వీసులను కూడా ప్రవేశపెట్టింది. సౌండ్, లైట్ షోలు, బోటు విహారాలు, హోటళ్ళ, కేటరింగ్‌ల ఏర్పాట్లతో ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించేందుకు APTTDC సంస్థ చర్యలు తీసుకొంటుంది.

## ప్యాకేజీ టూర్లు

రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ (APTTDC), ప్రముఖ దేవాలయాలు, హిల్ స్టేషన్లు, బీచ్ రిసార్టులు, హెరిటేజ్ సైట్లు మొదలైన వాటిని కలుపుతూ ఆకర్షణీయమైన ధరలతో అధునాతన సౌకర్యాలతో కూడిన 120 బస్సుల ద్వారా ప్యాకేజీ టూర్లు నిర్వహిస్తోంది. చెన్నై, బెంగుళూరు, షిరిడీ, తిరుపతి, సేలం, గోవా వంటి ప్రాంతాలకు ఈ ప్యాకేటీ టూర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్యాకేజీ టూర్ల ద్వారా 2006-07లో రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ 8.93 లక్షల పర్యటకులకు సేవలందించి, రూ. 47.23 కోట్లు ఆర్జించింది.

## హరిత హోటల్ చైన్లు

టూరిస్టులు కోరుకొనే ఆహ్లాదకర వాతావరణం, శుభ్రత సమకూరే విధంగా ప్రముఖ పర్యటక కేంద్రాల్లో స్విమ్మింగ్ పూల్ సౌకర్యం ఉన్న ఏసీ, నాన్ ఏసీ హరిత హోటళ్లను APTTDC ఏర్పాటుచేసింది. పర్యటకులకు ఆయుర్వేద వైద్య సదుపాయం అందించటానికి కేరళలోని శాంతిగిరి ఆయుర్వేదిక్ క్లినిక్‌తో ఒప్పందాన్ని కూడా కుదుర్చుకొంది.

హైవే ప్రయాణీకుల సౌకర్యార్థం రహదారుల వెంబడి ఉన్నత ప్రమాణాలతో కూడిన సౌకర్యాలను సమకూర్చుతోంది.

ఏపీటీటీడీసీ వాటర్ ఫ్లీట్ టూరిజం ద్వారా నదులు, సరస్సులలో బోటు ప్రయాణాలు, పారా సెయిలింగ్, జాయ్ డ్రైవ్ (Joy Drive) సదుపాయాలను ఏర్పాటు చేసింది. గోల్కొండ(హైదరాబాద్), చంద్రగిరి(తిరుపతి) కోటల వద్ద సౌండ్, లైటింగ్ షోలు ఏర్పాటు చేసింది.

## టూరిస్ట్ సర్క్యూట్‌లపై ప్రత్యేక దృష్టి

సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ద్వారా నాగార్జున సాగర్‌ను, అమరావతి, కృష్ణా లోయ(Krishna Vally) కిందిభాగం ప్రాంతాలను బుద్ధుడు సర్క్యూట్‌లుగా, కడప-కర్నూలు, అరకు-వైజాగ్ టూరిజం సర్క్యూట్ల ఏర్పాటు పనులు ఏపీటీటీడీసీ చేపట్టింది.

పర్యావరణ సహిత పర్యటక పరిశ్రమ (ECO Tourism) ఇటీవల ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నో ప్రకృతి రమణీయతలతో కూడిన పర్వతశ్రేణులు, తూర్పు కనుమలు, పొడవైన సముద్రతీర ప్రాంతాలు, పచ్చని దట్టమైన అడవులు ఆంధ్రప్రదేశ్ పర్యటక రంగానికి ఆభరణాలు. టూరిజం ప్రాంతాల అభివృద్ధికి సమకూరుతున్న మౌలిక సదుపాయాలు స్వాభావికంగా ప్రకృతి పరిసరాల్లో ఇమిడే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ అమలుచేస్తున్న సామాజిక అటవీ నిర్వహణ (Community Forest Management) కార్యక్రమంతో అనుసంధానం చేసి అడవిలో నడక (Jungle walks), విశ్రాంతి (Retreats) స్థలాలు, అరణ్య జంతువులు, పక్షుల సందర్శన, ట్రెక్కింగ్ వంటివి నిర్వహిస్తున్నారు.

## అవకాశాలు-సమస్యలు

సుసంపన్నవంతమైన మన సాంస్కృతిక సంపద, ప్రకృతి అందాలు, చేతివృత్తుల తయారీలు, గిరిజన సంప్రదాయాలు, కూచిపూడి నాట్యాలు ఆంధ్రప్రదేశ్ టూరిజాన్ని అభివృద్ధి డ్రైవరు (Driver of Develo-pment)గా నిలిపే అవకాశాలు పుష్కలం. అయితే మొదటి నుంచి ఈ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు తక్కువగా ఉండటంతో టూరిజం మార్కెట్‌ను ఎంతో కోల్పోయామనే చెప్పాలి. టూరిజం అంటే అర్బన్ ప్రాంతాలకు సంబంధించిన అంశమనే భావన ప్రతిబంధకంగా ఉంటూ వచ్చింది. మార్కెటింగ్ వ్యూహంలో పర్యటక పరిశ్రమ... ప్రజలు, చరిత్ర, సాంస్కృతిక వైభవ అనుభవాల చుట్టూ అల్లుకొని ఉన్న పరిశ్రమ అన్న గుర్తింపు చాలా ఆలస్యంగా వచ్చింది. అయితే ఢిల్లీ, ఇతర మెట్రోపాలిటన్ నగరాలకు దీటుగా విశాఖపట్నం, హైదరాబాద్‌లలో వెలసిన అయిదు నక్షత్రాల హోటళ్లు.. ప్రస్తుతం టూరిజం పరిశ్రమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న విశేష ప్రాధాన్యత వల్ల.. ఇప్పటికే ఉన్న టూరిజం హోటళ్లు ఉన్నత ప్రమాణాలతో కూడిన సౌకర్యాలను అందిస్తూ అధిక సంఖ్యలో పర్యటకులను ఆకర్షిస్తుండటం.. తదితర చర్యల వల్ల భవిష్యత్తులో టూరిజం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు లబ్ధి చేకూరే అవకాశముంది.

ఏపీటీటీడీసీలో 50 శాతం పెట్టుబడులను ఉపసంహరించి (డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ) ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా టూరిస్టు సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. టూరిజానికి సంబంధించి కొత్త మార్కెట్లను అన్వేషించడం, ఇప్పటికే మన రాష్ట్రం చేజార్చుకున్న మార్కెట్లను తిరిగి పొందటం, టూరిజం సదుపాయాల స్థాయిని (Upgradation) పెంచటం, టూరిజం పరిశ్రమలో పెట్టుబడులకు ఆసక్తి చూపే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం కల్పించటం వంటి మొదలైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

1. రాష్ట్రంలో టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధికి ఏర్పాటైన సంస్థ?
   ఎ) రాష్ట్ర టూరిజం అభివృద్ధి బోర్డు
   బి) టూరిజం ప్రమోషన్ కౌన్సిల్
   సి) ఏపీటీటీడీసీ    డి) అన్నీ

2. కింది వాటిని జతపరచండి?
   ఎ) అమరావతి బుద్ధిస్ట్ సర్క్యూట్    1. కడప టూరిజం అభివృద్ధి
   బి) అరకు సర్క్యూట్    2. గుంటూరు
   సి) కర్నూలు సర్క్యూట్    3. విశాఖపట్నం
   ఎ) ఎ-2, బి-3, సి-1
   బి) ఎ-3, బి-2, సి-1
   సి) సి-3, బి-1, ఎ-2
   డి) ఏదీకాదు

3. 2006లో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన విదేశీ పర్యటకుల సంఖ్య?
   ఎ) 6.7 లక్షలు    బి) 5 లక్షలు
   సి) 6 మిలియన్లు    డి) 2 లక్షలు

4. 2006లో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన దేశీయ పర్యాటకుల సంఖ్య ఎంత?
   ఎ) 11-20 కోట్లు    బి) 8 లక్షలు
   సి) 9 లక్షలు    డి) 20 లక్షలు

5. 2006-07లో హోటళ్లు, రెస్టారెంట్ల ద్వారా రాష్ట్రానికి వచ్చిన ఆదాయం ఎంత?
   ఎ) రూ. 300 కోట్లు    బి) రూ. 35,600 కోట్లు
   సి) రూ. 600 కోట్లు    డి) రూ. 5000 కోట్లు

6. రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి ఎవరు?
   ఎ) ఆనం రామ నారాయణ రెడ్డి    బి) ఆర్. చంద్రశేఖర్
   సి) జె. గీతారెడ్డి    డి) రెడ్యా నాయక్

7. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో పర్యటక సేవారంగం వాటా?
   ఎ) 30 శాతం    బి) 14 శాతం
   సి) 16 శాతం    డి) 12 శాతం

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|---|
| | A | A | A | A | B | A | B |

RAMAKRISHNA

# రవాణా వ్యవస్థ

## ఆంధ్రప్రదేశ్‌లో రవాణా సేవారంగం

## ఎయిర్‌పోర్టులు, నౌకా రవాణా, రహదారులు

### విమానాశ్రయాలు

రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్నే గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు అంటారు. మార్చి 23, 2008న ప్రారంభమైంది. దీని నిర్మాణంలో జి.ఎం.ఆర్.గ్రూప్ (63%), మలేసియా ఎయిర్‌పోర్ట్సు హోల్డింగ్ బర్హాద్ కంపెనీ (11%), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (13 శాతం), ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (13%) భాగస్వామ్యం ఉంది. భవిష్యత్తులో మరింత పెరిగే విమాన ప్రయాణికుల ట్రాఫిక్‌ను తట్టు కొనే సామర్థ్యం ఈ ఎయిర్‌పోర్ట్‌కు ఉంది. దేశంలో అన్ని ప్రధాన నగరా లకు రెండు గంటల్లో; మిడిల్ ఈస్ట్, సౌత్ ఈస్ట్ ఆసియాలోని ప్రధాన నగరాలకు 4 గంటల్లో చేరవేర్చే స్థాయిలో వ్యూహాత్మకంగా ఈ ఎయిర్ పోర్టు లింక్ అయి ఉంది. బేగంపేట, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, పుట్టపర్తిల్లో కూడా విమానాశ్రయాలు ఉన్నా యి. 2008-09లో హైదరాబాద్ ఎయిర్ ట్రాఫిక్ 6.2 మిలియన్ మార్క్ దాటింది. ఇదే సంవత్సరంలో డొమస్టిక్ ఎయిర్ ట్రాఫిక్ 16 శాతం తగ్గగా, అంతర్జాతీయ ఎయిర్‌ట్రాఫిక్ 9 శాతం వృద్ధి చెందింది. మన దేశం నుంచి విదేశాలకు వెళ్ళే ఎయిర్ ట్రాఫిక్ ...మిడిల్ ఈస్ట్ సెక్టార్ 62%, ఉత్తర అమెరికా 200%, యూరప్ (12%), ఆసియా 12%గా ఉంది. మన రాష్ట్రానికి ఆస్ట్రేలియా ముఖ్యమైన లాభసాటి మార్కెట్. దేశస్థాయిలో 7 శాతం ఎయిర్ ట్రాఫిక్ హైదరాబాద్ నుంచే ఆస్ట్రేలియాకు వెళ్తోంది. మొత్తం ఎయిర్‌ట్రాఫిక్‌లో 10 శాతం హైదరా బాద్ నుంచి ఉత్తర అమెరికాతో ఉంది.

### ఓడరేవులు

ఆంధ్రప్రదేశ్‌లో 974 కి.మీ.ల సముద్ర తీర ప్రాంతం ఉంది. ఒక ప్రధాన సహజ ఓడరేవు, 13 చిన్న ఓడరేవులు రాష్ట్రంలో ఉన్నాయి. ఇటీవల గణాంకాల ప్రకారం భారత వర్తకం సముద్ర మార్గాల ద్వారా చైనా, ఆసియా దేశాలకు తూర్పు తీరం నుంచే అధికంగా ఉంది. మన రాష్ట్ర తీర ప్రాంత రేవులు వస్తు రవాణాకు మాత్రమే పరిమితం కాకుండా టూరిజం, స్పోర్ట్స్, షిప్పింగ్ మరమ్మతులు, కొన్ని ప్రత్యేక పరిశ్రమలకు సంబంధించిన పోర్టులుగా ఉన్నాయి. రాష్ట్రంలో మధ్య తరహా ఓడరేవులు కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం (నెల్లూరు), నిజాంపట్నం (గుంటూరు), భావనపాడు (శ్రీకాకుళం), భీముని పట్నం (విశాఖపట్నం)లో ఉన్నాయి. చిన్నరేవులు ప్రకాశం, నర్సా పురం, కళింగ పట్టణంలో ఉన్నాయి.

**కాకినాడ లంగరు ఓడరేవు (Anchorage Port):** ఇది 17 కి.మీ.ల పొడవుతో హోప్ ఐలెండు (Hope Island)గా ప్రసిద్ధి గాంచింది. రోజుకు 150 నుంచి 200 సముద్ర ఓడలు లంగరు వేస్తుంటాయి. సుమారు 3000 మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. 2008-09లో 22 లక్షల టన్నుల కార్గోను నిర్వ హించి 17 కోట్ల రూపాయలు ఆర్జించింది. ఈ రేవు వైజాగు సరుకు రవాణాలో పాలుపంచుకుం టుంది.

**కాకినాడ డీప్ వాటర్ పోర్ట్:** కాకినాడ లోతైన తీర ప్రాంతంలో ప్రత్యేకం గా కార్గోని నిర్వహించడానికి కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ (KSPL)ను ఏర్పాటు చేశారు. దీనిద్వారా 2008-09లో రూ. 178 కోట్లు ఆదాయం ఆర్జించగా 78 లక్షల టన్నుల కార్గో నిర్వహించారు.

**రావా (Rawa) పోర్ట్:** తూర్పుగోదావరి జిల్లా రావాబేసిన్ పెట్రోలి యం ఆయిల్‌ను సమీకరించే రవాణా కార్యక్రమాన్ని రావాపోర్ట్ ప్రత్యే కంగా నిర్వహిస్తోంది. 2008-09లో 21.80 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ రవాణా ఇక్కడ నుంచి జరిగింది.

**గంగవరం పోర్టు:** దీన్ని విశాఖపట్నం పోర్టుకు శాటిలైట్ పోర్టుగా వ్యవ హరిస్తారు. ఈ పోర్టు నిర్వహణకు గంగవరం పోర్టు లిమిటెడ్ అనే ప్రత్యేక కంపెనీ ఏర్పాటు చేశారు. అన్ని రకాల వాతావరణాల్లోనూ ఉపయోగపడే అతి లోతైన పర్యావరణ మిత్రరేవుగా పేరొందింది. 2009 ఏప్రిల్ నుంచి గంగవరం రేవులో వాణిజ్య కార్యక్రమాలు ప్రారం భమయ్యాయి. 29 బెర్తుల ద్వారా సంవత్సరానికి 12 మిలియన్ టన్ను ల కార్గోను నిర్వహించే సామర్థ్యాన్ని 2009 నాటికి సాధించే విధంగా మాస్టర్‌ప్లాన్ రూపొందించారు.

**మచిలీపట్నం రేవు:** ఇది కృష్ణా జిల్లాలో ఉంది. ఈ పోర్టు ఒకటో దశ (Phase1) నిర్మాణానికి రూ.1580 కోట్లతో సంవత్సరానికి 12 మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని సాధించే దిశగా అభివృద్ధి కార్యక్రమా లు నిర్వహిస్తున్నారు. 2010 నుంచి ఈ పోర్టు ఆపరేషన్స్ ప్రారంభ మవుతాయని భావిస్తున్నారు. విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రానికి అవసరమైన బొగ్గు ఉత్పత్తులను చేరవేయడం, ఆహారధాన్యాలు, ఎరువులు, ముడిసరుకుల రవాణాలో ఈ పోర్టు ఉపయోగపడు తోంది.

**కృష్ణపట్నం రేవు:** ఇది నెల్లూరు జిల్లాలో ఉన్న మొదటి గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్. 1997లో ప్రైవేటీకరణ చేశారు. హాస్పేట్, బళ్లారి ప్రాంతం నుంచి ఐరన్ ఓర్‌ను ఈ రేవు ద్వారా ఎగుమతులు చేస్తున్నారు. 2008 జూలై లో ఈ పోర్టు వాణిజ్య కార్యక్రమాలు మొదలెట్టింది. 2009 మార్చి నాటికి ఈ పోర్టు ద్వారా 8 మిలియన్ టన్నుల కార్గో నిర్వహించారు. ఈ రేవు రెండో దశ అభివృద్ధికి రూ. 6వేల కోట్ల రూపాయలతో ప్రణా ళిక సిద్ధం చేశారు.

**వాన్‌పిక్ (VANPIC) ప్రాజెక్టు:** ఓడరేవు, నిజాంపట్నం పోర్ట్‌బేస్ట్ ఇండస్ట్రీస్ ప్రాజెక్టును రూ. 16,800 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. బల్క్‌కార్గో, లిక్విడ్ కార్గో, షిప్ బిల్డింగు పరిశ్రమ, కంటైనర్ టెర్మినల్ అవసరాలను ఈ జంట పోర్టులు తీరుస్తాయి.

### రహదారులు

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి రవాణా వ్యవస్థకు అత్యంత కీలకమైంది. ఒక క్రమపద్ధతిలో రోడ్లను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మార్గం సుగమం అవుతుంది. 80 శాతం వస్తువుల, ప్రయాణికుల ట్రాఫిక్ రోడ్ల మార్గాల ద్వారానే కొనసాగుతుంది. సామాజిక పరిపూర్ణత, ఐక్యత (Social Integrity) శ్రేయస్సుకు రోడ్ల వ్యవస్థ ఎంతో దోహదకారిగా ఉంటుంది. ఏప్రిల్ 1, 1965 నాటికి రాష్ట్రంలో మొత్తం రహదారుల పొడవు 21,510 కి.మీ. మార్చి 31, 2009 నాటికి 69,051 కి.మీలకు పెరిగింది. ఇందులో నేషనల్ హైవే 4648 కి.మీ., రాష్ట్ర హైవే 10,519 కి.మీ., మేజర్ జిల్లా రోడ్లు 32,170 కి.మీ., రూరల్ రోడ్లు 21,714 కి.మీ. ఒక చదరపు కిలోమీటర్‌కు రోడ్ల సాంద్రత 0.23 కి.మీ.గా, ప్రతి 1000 మందికి రోడ్ల సాంద్రత 0.86 కి.మీ.గా ఉంది.

2009 మార్చి నాటికి రాష్ట్రంలో 4648 కి.మీ.ల పొడవున 17 జాతీయ రహదారులున్నాయి. వీటిలో 4 లైన్ల రహదారులు 1229 కి.మీ., రెండు లైన్ల రహదారులు 3013 కి.మీ., 130 కి.మీ. సింగిల్ లైను రహదారులున్నాయి. లక్ష జనాభాకు 5.81 కి.మీ., ప్రతి 1000 చ.కి.మీలకు 16.88 కి.మీ.పొడవున జాతీయ రహదారుల సాంద్రత (Density of Roads) ఉంది. ఇదే సాంద్రత జాతీయ స్థాయిలో 6.40 కి.మీ., 19.95 కి.మీ.గా ఉంది.

**గోల్డెన్ క్వాడ్రీలేటరల్:** రాష్ట్రంలో హైవే నంబర్లు 5, 7, 9 మార్గాల్లో 4 లైన్ల రోడ్లు 1838 కి.మీ. మేరకు నిర్మాణాలు చేపట్టారు. అదే విధంగా 'నార్త్ – సౌత్ కారిడార్' (North South Corridor) కింద 762 కి.మీ. నిర్మాణం కొనసాగుతోంది.

**ఎ.పి.ఆర్.డి.సి (APRDC):** ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1998 నుంచి రాష్ట్రంలో రహదారుల పోషణ (Maintenence), అభివృద్ధి లక్ష్యాలుగా పని చేస్తోంది. రహదారుల విస్తరణ, వెడల్పు కింద 1734 కి.మీ. మేర పనులు పూర్తి చేశారు.

**ఎ.పి.రోడ్ సెక్టార్ ప్రాజెక్టు:** ఇది భారత ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సహాయంతో చేపట్టిన ప్రాజెక్టు. దీని విలువ రూ. 8072 కోట్లు. రోడ్ల నాణ్యత పెంచి రవాణా ఖర్చులు తగ్గించడం ప్రధాన ధ్యేయంగా ఉంది. దీనిలో భాగంగా పబ్లిక్ – ప్రైవేటు భాగస్వామ్యం కింద 830 కి.మీ. రహదారులను నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ కింద రోడ్లు 1,29,434 కి.మీ. రాష్ట్రంలో 2009 మార్చి నాటికి నిర్వహణలో ఉంది.

**రాష్ట్రంలో కమ్యూనికేషన్ వ్యవస్థ:** 2009 మార్చి నాటికి 16,149 పోస్టాఫీసులు రాష్ట్రంలో ఉన్నాయి. 329.52 లక్షల టెలిఫోన్ కనెక్షన్లు రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రంలో అత్యధిక పోస్టాఫీసులు (946) అనంతపురం జిల్లాలో ఉన్నాయి.

### రైల్వేలు

రాష్ట్రంలో విస్తారమైన రైల్వే వ్యవస్థ లక్షలాది మందికి రవాణా సేవలు అందిస్తోంది. సికింద్రాబాద్ దక్షిణ భారత రైల్వేకేంద్ర కార్యాలయంగా పని చేస్తోంది. ఈ కేంద్రంలో 6 డివిజన్లు ఉన్నాయి. అవి: 1) సికింద్రాబాద్ 2) విజయవాడ 3)గుంతకల్లు 4) హైదరాబాద్ 5) గుంటూరు 6) నాందేడ్. ఈ ఆరు డివిజన్ల మొత్తం విస్తీర్ణం 5749 కి.మీ.

## మాదిరి ప్రశ్నలు

**1. గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంగా ఏ విమానాశ్రయాన్ని పిలుస్తారు?**

ఎ) తిరుపతి బి) విజయవాడ

సి) పుట్టపర్తి డి) ఏదీ కాదు

**2. హైదరాబాద్ ఎయిర్ ట్రాఫిక్‌కు సంబంధించి కింది వాటిలో సరైంది?**

ఎ) 2008–09లో 6 మిలియన్ల మార్కు అధిగమించింది.

బి) దేశస్థాయిలో 7 శాతం ఎయిర్ ట్రాఫిక్ హైదరాబాద్ నుంచే ఆస్ట్రేలియాకు వెళ్తోంది.

సి) మొత్తం ఎయిర్ ట్రాఫిక్‌లో 10 శాతం హైదరాబాద్ నుంచి ఉత్తర అమెరికాతో ఉంది

డి) పైవన్నీ

**3. రావా ఓడరేవు ప్రత్యేకత?**

ఎ) లోతైన ఓడరేవు

బి) పెట్రోలియం ఆయిల్‌ను సమీకరించి రవాణా చేసే ప్రత్యేకత

సి) తూర్పు గోదావరి జిల్లాలో ఉంది

డి) బి, సి

**4. వాన్‌పిక్ (Vanpic) ప్రాజెక్టుగా దేనికి పేరు?**

ఎ) నిజాంపట్నం, ఓడరేవు పోర్టు

బి) గంగవరం పోర్టు సి) గంగవరం

డి) ఏదీ కాదు

**సమాధానాలు**

| 1 | డి | 2 | డి | 3 | డి | 4 | ఎ |
|---|---|---|---|---|---|---|---|

## ఆంధ్రప్రదేశ్‌లో రవాణా వ్యవస్థ

ఆంధ్రప్రదేశ్‌లో సేవారంగంలో రవాణా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోంది. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల్లో రవాణాకు అత్యంత ప్రాముఖ్యం ఉంది. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను ప్రధానంగా స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తోంది. దీనికి ప్రభుత్వ పర్యవేక్షణ ఉంటుంది. గమ్యస్థానాలకు వస్తువులు, ప్రయాణికులను చేర్చడం; వ్యాపార వాణిజ్యాలు సజావుగా కొనసాగించడం ద్వారా రాష్ట్ర రవాణా వ్యవస్థ పనితీరు వ్యక్తమవు తుంది.

రాష్ట్ర రవాణా వ్యవస్థ ద్వారా డ్రైవింగ్ లైసెన్సులను జారీ చేయడం, వాహనాల రిజిస్ట్రేషన్లు, పర్మిట్లు, పన్నుల వసూళ్ల ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూరుతోంది. రాష్ట్రంలో సిటిజన్ స్నేహ పూర్వక ట్రాన్స్‌పోర్ట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. పౌరుడు కోరిన విధంగా డ్రైవింగ్ టెస్ట్ తేదీ, సమయాన్ని నిర్ధారించడం, ప్రత్యేక వాహన నెంబరు అలాట్‌మెంట్‌కు కంప్యూటరైజ్డ్ రిజర్వేషన్ నంబరు ఇచ్చి పారదర్శకత పాటించడం, డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ ద్వారా వాహనాల డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్లు తెలుసుకోవడం లాంటి వెసులుబాట్లు కల్పించారు. రాష్ట్రంలో 475 వాహన కాలుష్య పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి కాలుష్య నివారణకు రవాణాశాఖ తోడ్పడుతోంది. వాహనాల కాలుష్యాన్ని నివారించడానికి విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం నగరాల్లో 15 సంవత్సరాలు పైబడిన వాహనాలను ప్రభుత్వం నిషేధించింది. ఆటో రిక్షాలకు గ్యాస్ ఆధారిత ఎల్.పి.జి. కనెక్షన్లకు అను మతులిచ్చింది. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రజల్లో, ప్రయాణికుల పట్ల డ్రైవర్ల ప్రవర్తన, రోడ్ సేఫ్టీ మొదలైన విషయాల్లో 'సఫార్' (SAFAR) ప్రోగ్రాం కింద రవాణాశాఖ అవగాహన కల్పిస్తోంది. 2008 -09లో 4.34 లక్షల మంది డ్రైవర్లు, 2.21 లక్షల మంది విద్యార్థులకు సఫార్ ప్రోగ్రాం ద్వారా సేఫ్టీ విషయాల్లో ప్రభావితం చేశారు.

### రాష్ట్రంలో రిజిష్టర్డ్ మోటారు వాహనాల సంఖ్య కేటగిరీల వారీ

#### ఏపీఎస్ఆర్‌టీసీ సేవలు:

రాష్ట్రంలో మొట్టమొదట ప్రభుత్వపరంగా నిజాం రైల్వేస్‌లో జూన్ 1932లో 27 బస్సులు, 166 మంది సిబ్బందితో వివిధ రైల్వే స్టేషన్లను కలు పుతూ ఒక విభాగం ప్రారంభమైంది. తర్వాత హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం నవంబరు 1951లో వేరుగా రోడ్ రవాణా రంగాన్ని నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత జనవరి 1958 నుంచి ఆర్.టి.సి. కార్పొరేషన్ 16 డిపోలు, 609 బస్సులు, 5081 మంది సిబ్బందితో అవతరించింది. రాష్ట్రాభివృద్ధిలో ట్రాన్స్‌పోర్ట్ సేవల అవసరం రోజురోజుకూ పెరుగుతోంది. 2009 మార్చి నాటికి 22 రీజియన్లు, 202 డిపోలతో మొత్తం 20,704 బస్సులు, 1.13 లక్షల సిబ్బందితో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ దేశంలోనే అతి పెద్ద రవాణా సంస్థగా వెలసింది. 1999 అక్టోబర్‌లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్, 2000లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌లో ఏపీఎస్ఆర్‌టీసీ స్థానం పొందింది. ఏర్పరచుకున్న మొత్తం కెపాసిటీలో 2008-09 నాటికి 99.52 శాతం ఫ్లీట్ యుటిలైజేషన్‌ను కార్పొరేషన్ సాధించింది. 2008-09 నాటికి కార్పొరేషన్ బస్సులు రోజుకు 756 లక్షల కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తూ 1.40 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. ఇంధన సామర్థ్యం లీటరుకు 5.25 కి.మీ.లుగా ఉంది. గ్రామీణ ప్రాంతాల ప్రయాణికులకు కొత్తగా డిజైన్ చేసిన 'పల్లె వెలుగు' కోచ్‌ల ద్వారా సేవలందిస్తున్నారు. రూరల్/అర్బన్ ప్రాంతాల్లో ఎక్కువ ఇంధన సమర్థత, బస్సు టైర్లను సమర్థంగా వినియోగించడంలో ఆర్‌టీసీ జాతీయ అవార్డును సాధించింది. 2007-08లో ఈ ప్రమాదాల రేటు ఒక కి.మీ.కు 0.12గా ఉండగా, 2008-09 నాటికి 0.11గా ఉంది. 2008-09 నాటికి ఏపీఎస్ఆర్‌టీసీ ఒక కి.మీ.కు సగటున 10,001 ప్యాసింజర్లను చేరవేసింది. 510 కోట్ల ప్రయాణికులకు మొత్తం 267 కోట్ల కి.మీ. ఆపరేట్ చేస్తూ కార్పొరేషన్ సేవలందించింది. ఒక బస్సు ద్వారా ఆరు మందికి ఉద్యోగం లభిస్తోంది. 2008 -09లో ఆర్టీసీ 5040 కోట్ల రూపాయలు ఆర్జించింది. డయల్ అప్ నెట్‌వర్క్ ద్వారా 202 డిపోలను కంప్యూటరీ కరించి ఆన్‌లైన్ సేవలందిస్తోంది.

## మాదిరి ప్రశ్నలు

**1. వాహనాల కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వ ఏర్పాట్లలో కిందివాటిలో సరైంది?**

ఎ) 15 ఏళ్లకు మించిన వాహనాల నిషేధం

బి) గ్యాస్ ఆధారిత ఎల్‌పీజీ కనెక్షన్లు ఇవ్వడం

సి) ఎ, బి　　డి) ఏదీ కాదు

**2. సఫార్ కార్యక్రమం దేనికోసం?**

ఎ) రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించడం

బి) డ్రైవర్లు, విద్యార్థులకు, రోడ్డు భద్రత విషయాల్లో శిక్షణ ఇవ్వడం

సి) ప్రతి గ్రామంలోనూ శుద్ధి కార్యక్రమాలు చేపట్టడం

డి) ఎ, బి

**3. రాష్ట్రంలో 2008-09లో మోటారు వాహనాల పన్నుల రాబడి సుమారు రూ.కోట్లలో?**

ఎ) 1846　　బి) 1500

సి) 2000　　డి) 1000

**4. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న వాహనాలు?**

ఎ) ద్విచక్ర　　బి) నాలుగు చక్రాల

సి) మోటార్ క్యాబ్స్　　డి) ఆర్‌టీసీ స్టేజ్ క్యారేజీలు

| సంవత్సరం | పన్నురాబడి (కోట్ల రూ॥ల్లో) |
|---|---|
| 2001-02 | 950.92 |
| 2002-03 | 918.69 |
| 2003-04 | 1095.85 |
| 2004-05 | 1096.49 |
| 2005-06 | 1354.19 |
| 2006-07 | 1372.00 |
| 2007-08 | 1591.61 |
| 2008-09 | 1846.52 |
| మూలం: రవాణా శాఖ | |

5. రాష్ట్రంలో ఉన్న మొత్తం రిజిష్టర్డ్ వాహనాల సంఖ్య (2008-09 నాటికి)
   ఎ) 75 లక్షలు   బి) 72 లక్షలకు పైగా
   సి) 60 లక్షలు   డి) 90 లక్షలు
6. కింద పేర్కొన్న ఏ అంశంలో ఏపీయస్ఆర్టీసీ గిన్నిస్ రికార్డులో చేరింది?
   ఎ) ప్రభుత్వరంగంలో దేశంలో అతిపెద్ద రవాణా సంస్థగా ఆవిర్భావం
   బి) ఎక్కువ నష్టాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ
   సి) ఇందన సమర్థత
   డి) తక్కువ ప్రమాదాల రేటు
7. ఇటీవల రాష్ట్ర ఆర్టీసీకి వచ్చిన జాతీయ అవార్డుకు కారణం?
   ఎ) ఇంధన, టైర్ల ఉపయోగించడంలో సామర్థ్యం
   బి) ఎక్కువ లాభాలు
   సి) గ్రామప్రాంతాలకు రవాణా సౌకర్యాలు
   డి) అన్నీ
8. ప్రస్తుత ఆర్టీసీ బస్సుల సంఖ్య?
   ఎ) 20,704   బి) 19,000
   సి) 15,000   డి) 22,000
9. 2008-09లో ఆర్టీసీ చేరవేసిన ప్రయాణికుల సంఖ్య కోట్లలో?
   ఎ) 350   బి) 510   సి) 400   డి) 200
10. 2008-09 నాటికి ఏపీఎస్ఆర్టీసీ ఆర్జించిన ఆదాయం రూ. కోట్లలో?
   ఎ) 5040   బి) 6000
   సి) 2000   డి) 7000

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సి | 2 | డి | 3 | ఎ | 4 | ఎ | 5 | బి |
| 6 | ఎ | 7 | ఎ | 8 | ఎ | 9 | బి | 10 | ఎ |

# ఆంధ్రప్రదేశ్. తలసరి అభివృద్ధి వ్యయం

**వివిధ రాష్ట్రాల బడ్జెట్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) చేసిన అధ్యయనంలో రాష్ట్ర హోదా పొందిన కేంద్రపాలిత ప్రాంతాలు మినహా మిగతా రాష్ట్రాలన్నింటిలో తలసరి అభివృద్ధి వ్యయంలో ఆంధ్రప్రదేశ్‌ముందంజలో ఉంది. 2004-05 తర్వాత ఈ వ్యయం మరింత పెరిగింది. 2004-08 మధ్య కాలంలో దేశ జీడీపీ వృద్ధి కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వ్యయ విషయంలో ఇదే ఒరవడిని కొనసాగించితే భవిష్యత్‌లో రాష్ట్రం బలమైన ఆర్థిక శక్తిగా రూపుదిద్దుకోగలదు.**

ఇటీవల కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో మమేకమైన భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. విదేశీ పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి సంబంధించి అనుకూల వాతావరణం ఏర్పడినప్పటికీ ఆర్థిక వ్యవస్థ నిర్వహణ, వృద్ధికి సంబంధించి స్థిరత్వం సాధించడంలో మాత్రం కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. దీంతో పాటు గతేడాది సాధించిన జీడీపీ వృద్ధి రేటు 9 శాతాన్ని నిలుబెట్టుకోవడం ప్రస్తుతం ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలు. 2004-08 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ స్థూల దేశీ యోత్పత్తి వృద్ధి రేటు 10 శాతం ఉండగా అది 2008-09లో 5.53 శాతం మాత్రమే నమోదు కావడం ఆందోళన కలిగించే పరిణామం. ఈ నేపథ్యంలో 2009-10 బడ్జెట్‌లో ప్రభుత్వం వ్యవసాయం, నీటిపారుదల రంగానికి పెద్ద పీట వేసింది. ఇతర రాష్ట్రాల కంటే భిన్నంగా రాష్ట్రంలో పారిశ్రామికీకరణను వేగవంతం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రాధాన్యమిచ్చింది. దీనికి తోడు అధిక వృద్ధి సాధించడానికి, పెట్టుబడులకు మధ్య ప్రత్యక్ష సంబంధం ఉన్న నేపథ్యంలో.. అధిక పెట్టుబడుల ఆకర్షణకు ప్రాధాన్యమివ్వాలి. ముఖ్యంగా కీలక రంగాలైన నీటిపారుదల, గృహ నిర్మాణంతోపాటు, మౌలిక ప్రాజెక్టులైన పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలకు సంబంధించి పెట్టుబడుల ఆకర్షణకు ప్రాధాన్య మివ్వాలి.

## వ్యవసాయం, నీటిపారుదల రంగం:

రాష్ట్రంలో మొత్తం శ్రామికశక్తిలో 62 శాతం మంది వ్యవసాయం దాని అనుబంధ రంగాలపై ఆధారపడ్డారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీతో పాటు అనేక ప్రోత్సాహకాలు ఈ రంగం అభివృద్ధికి ఇతోధికంగా దోహదం చేశాయి. 2004-09 మధ్య కాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో వార్షిక వృద్ధిరేటు రాష్ట్రంలో 8.98 శాతం



కాగా, జాతీయ స్థాయి వృద్ధి రేటు 1.9 శాతం మాత్రమే. జాతీయ స్థాయిలో వ్యవసాయ రంగ వృద్ధి రేటు లక్ష్యం 4 శాతం కాగా 2004 -09 మధ్య కాలంలో రాష్ట్రం..6.4 శాతం వృద్ధి నమోదు చేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ రంగంలో ఈ కాలాన్ని 'స్వర్ణయుగం'గా భావించవచ్చు. రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యత గల ఉత్పాదకాలు, సకాలంలో పరపతి సౌకర్యం కల్పించేందుకు దోహదపడే రైతు సహకార సంఘాలను ప్రతి జిల్లాకు రెండు గ్రామాల్లో ఈ ఏడాది ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞం కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు 81 ప్రాజెక్టులను రూ. 1.76 లక్షల కోట్లతో చేపట్టింది. వీటి ద్వారా 100.38 లక్షల ఎకరాల భూమికి అదనంగా సాగునీరు అందడంతో పాటు 21.75 లక్షల ఎకరాల భూమికి నీటి సౌకర్యం విషయంలో స్థిరీకరణ సాధించవచ్చు. 'కృష్ణా వాటర్ వివాదాల ట్రిబ్యునల్' ఆంక్షలు తొలగిస్తే మహ బూబ్‌నగర్, నల్గొండ, ప్రకాశం, నెల్లూరు,రాయలసీమ జిల్లాల్లో కృష్ణానది కింద అదనంగా 24.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు లభిస్తుంది. ఈ విధమైన సమగ్రమైన నీటిపారుదల విధానం ద్వారా వ్యవసాయ రంగంలో నీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవడంతో పాటు తాగునీటి అవసరం కూడా తీరుతుంది.

వ్యవసాయికంగా వెనుకబడిన ప్రాంతాలకు నీటిపారుదల సౌకర్యాలు విస్తరించడం ద్వారా ప్రాంతీయ సమతౌల్య అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ పనుల్లేని సమయంలో వ్యవసాయ కూలీలకు గ్రామీణ పబ్లిక్ వర్క్స్‌లో ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణం పెంచేందుకు ప్రయత్నించాలి.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని రాష్ట్రాల బడ్జెట్‌లను పరిశీలించినపుడు పట్టికలో పేర్కొన్న 17 రాష్ట్రాల విషయంలో తలసరి అభివృద్ధి వ్యయానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. రాష్ట్ర హోదా పొందిన కేంద్రపాలిత ప్రాంతాలు గోవా, సిక్కిం, పుదుచ్చేరిలు అభివృద్ధి వ్యయంలో ఆంధ్రప్రదేశ్ కంటే ముందుండటానికి.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రాంట్లు, ఇతర రుణ సౌకర్యాలే కారణం.

1998-99తో పోల్చినపుడు 2004-05 తర్వాత కాలంలో రాష్ట్రంలో

RAMAKRISHNA

| వివిధ రాష్ట్రాల తలసరి అభివద్ధి వ్యయం (రెవెన్యూ ఖాతా) రూ.లలో. | | | | | |
|---|---|---|---|---|---|
| రాష్ట్రాలు | 98-99 | 03-04 | 06-07 | 07-08 | 08-09 |
| ఆంధ్రప్రదేశ్ | 1507 | 2322 | 3197 | 4439 | 6002 |
| అస్సాం | 1097 | 2344 | 2441 | 3725 | 3820 |
| బీహార్ | 619 | 784 | 1302 | 1540 | 1905 |
| ఢిల్లీ | 1589 | 2269 | 2699 | 3635 | 4200 |
| గుజరాత్ | 2290 | 2675 | 3071 | 3437 | 3961 |
| హర్యానా | 2192 | 2899 | 4834 | 5309 | 5386 |
| జమ్ము కాశ్మీర్ | 3151 | 4370 | 5019 | 5256 | 5530 |
| కర్ణాటక | 1567 | 2610 | 3783 | 4331 | 5013 |
| కేరళ | 1775 | 2808 | 2722 | 3418 | 3837 |
| మధ్యప్రదేశ్ | 1167 | 1514 | 1845 | 2238 | 2667 |
| మహారాష్ట్ర | 1663 | 2774 | 3361 | 3852 | 3928 |
| ఒరిస్సా | 1144 | 1511 | 2035 | 2706 | 3047 |
| పంజాబ్ | 1697 | 2887 | 3011 | 4222 | 4126 |
| రాజస్థాన్ | 1344 | 1887 | 2314 | 2931 | 2993 |
| తమిళనాడు | 1771 | 2374 | 3174 | 3746 | 4285 |
| ఉత్తరప్రదేశ్ | 835 | 1145 | 1542 | 2001 | 2166 |
| పశ్చిమబెంగాల్ | 1057 | 1466 | 1839 | 2273 | 2485 |
| అన్ని రాష్ట్రాలు | 1358 | 2018 | 2586 | 3181 | 3565 |

(**ఆధారం:** కేంద్ర గణాంక సంస్థ, రాష్ట్రాల బడ్జెట్ - ఆర్‌బీఐ పరిశీలన)

తలసరి అభివృద్ధి వ్యయం రాష్ట్రంలో గణనీయంగా పెరిగింది.

### అభివృద్ధేతర వ్యయం -రెవెన్యూ ఖాతా:

2008-09లో సిక్కింలో తలసరి అభివృద్ధేతర వ్యయం ఎక్కువ. బీహార్‌లో తక్కువ. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ కంటే అరుణాచల్ ప్రదేశ్, గోవా, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, కేరళ, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, పంజాబ్, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్, మణి పూర్, పుదుచ్చేరిలు ముందున్నాయి. అభివృద్ధి వ్యయాన్ని పెంచు కుంటూ అభివృద్ధేతర వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా మన రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి భవిష్యత్‌లో మరింత వేగం కాగలదు.

### ఆంధ్రప్రదేశ్-ప్రస్తుత స్థితి:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక-ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. చేనేత కార్మికుల ఆత్మహత్యలు పెరిగిన దరిమిలా వారికి అనేక ప్రోత్సాహకాలను ప్రకటించింది. రాజీవ్ ఆరోగ్య శ్రీ, గ్రామీణ ఉపాధి హామీ పథకం, రెండు రూపాయ లకు కిలో బియ్యం, పెన్షన్లు, వెనుకబడిన వర్గాలకు గృహ నిర్మాణం, ఇందిరప్రభ, స్వయం సహాయక బృందాలు, ముస్లింలకు రిజర్వేషన్లు, ఆమ్ ఆద్మీ బీమా యోజన, అభయహస్తం లాంటి పథకాలు సాంఘిక, ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి. ఉన్నత విద్యా వ్యాప్తి కోసం అనేక యూనివర్సిటీలను స్థాపించారు. 'ఆరోగ్యశ్రీ' పథకం రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యప్రమాణాలు మెరుగుపడటానికి దోహదం చేసింది. ప్రతిరోజూ ఈ పథకం ద్వారా సగటున 1100 సర్జరీలు జరుగు తుండగా వీటికి అయ్యే ఖర్చు రోజుకు రూ.3.5 కోట్లు. పారిశ్రామికీకరణను ప్రోత్స హించడానికి 'పారిశ్రామిక-పెట్టుబడుల ప్రోత్సాహక విధానం 2005 -10' కింద కొత్త పరిశ్రమలకు అనేక ప్రోత్సాహకాలు, రాయితీలి చ్చారు. ప్రస్తుత ఆర్థిక సంక్షోభ నేపథ్యంలో.. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయాలి.

### 2009-10 బడ్జెట్- వివిధ రంగాలకు కేటాయింపులు:

2009-10 బడ్జెట్‌లో కేటాయింపులను పరిశీలిస్తే సాంఘిక, సంక్షేమ రంగానికి ప్రాధాన్యత ఇచ్చినట్లుగా భావించవచ్చు. నీటిపారుదల రంగానికి రూ. 17,800 కోట్లు, విద్యుత్ సబ్సిడీకి రూ. 6040 కోట్లు, వ్యవసాయం,అనుబంధ రంగాలకు రూ.2612 కోట్లు కేటాయించారు. సంక్షేమ రంగానికి రూ. 5532 కోట్లు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం రూ.312 కోట్లు, గృహ రంగానికి రూ.1800 కోట్లు కేటాయించారు. జిల్లా సెలక్షన్ కమిటీల ద్వారా 50,000 మంది టీచర్లను నియ మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రాథమిక, పాఠశాల విద్యకు రూ. 8413 కోట్లు, ఉన్నత, సాంకేతిక విద్యకు రూ. 2737 కోట్లు కేటాయించారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌కు రూ. 260 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ. 3821 కోట్లు కేటాయించారు. ఏపీ రాష్ట్ర హైవేస్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 8072 కోట్లుగా నిర్ణయించి రూ. 200 కోట్లు కేటాయించారు.

### ముఖ్యాంశాలు:

- రాష్ట్రంలోని మొత్తం శ్రామిక శక్తిలో 62 శాతం మందికి వ్యవసాయం, అనుబంధ రంగాలే ఆధారం.
- 2004-09 మధ్య కాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో రాష్ట్ర వృద్ధి రేటు 8.98 శాతం.
- 2008-09 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కంటే అరుణా చల్‌ప్రదేశ్, గోవా, హిమా చల్‌ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, కేరళ, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, పంజాబ్, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్, మణిపూర్, పాండిచ్చేరిల అభివృద్ధేతర వ్యయం ఎక్కువ.
- ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్రంలో రోజుకు సగటున 1100 శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు.
- రూ. 8072 కోట్లు అంచనాతో తలపెట్టిన ఆంధ్రప్రదేశ్ హైవేస్ అభివృద్ధి ప్రాజెక్టుకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 200 కోట్లు కేటాయించారు.

# MODEL PAPER

## GRK ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం

1. ప్రియదర్శిని – జూరాల ప్రాజెక్టు ఈ జిల్లాకు చెందినది?
   1. గుంటూరు  2. మహబూబ్‌నగర్
   3. తూర్పుగోదావరి  4. కర్నూలు
2. క్రింది వానిలో సరియైనది ఏది?
   A హైదరాబాద్ రాష్ట్రంలో జాగీర్ల రద్దు చట్టం తెచ్చిన సంవత్సరం 1949
   B. హైదరాబాద్ రాష్ట్రంలో ఇనాం భూములు రద్దు చట్టం 1955
   1. A మాత్రమే  2. B మాత్రమే
   3. A & B  4. A కాదు B కాదు
3. 1937లో బరుచా అధ్యక్షతన నియమించబడ్డ కమిటీ ఈ అంశాలను పరిశీలించుటకు ఉద్దేశించబడినది?
   1. మధ్యవర్తుల తొలగింపు  2. కౌలుదారీ విధానము
   3. కమతాల గరిష్ట పరిమితి  4. పైవన్నీయు
4. రాష్ట్రంలో ఎక్కువ రకం అడవులు ఏ రకానికి చెంది ఉన్నవి?
   1. రిజర్వుడ్ అడవులు
   2. రక్షిత అడవులు
   3. వర్గీకరించబడని అడవులు
   4. సతతహరిత అడవులు
5. ఆంధ్రాప్రాంతంలో జమిందారీ పద్ధతిని రద్దు చేస్తూ చట్టం చేయబడిన సంవత్సరం?
   1. 1947  2. 1948
   3. 1955  4. 1956
6. వేరుశెనగ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం?
   1. ఒకటి  2. రెండు
   3. మూడు  4. నాలుగు
7. హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం) కౌలు వ్యవసాయ భూముల చట్టాన్ని తీసుకువచ్చిన సంవత్సరం?
   1. 1948  2. 1950
   3. 1956  4. 1961
8. మొక్కజొన్న ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం?
   1. ఒకటి  2. రెండు
   3. మూడు  4. నాలుగు
9. ప్రజోపయోగపనులు, ప్రజా అవసరాల నిమిత్తం ప్రభుత్వం ఎవరి నుంచైనా భూమిని సేకరించవచ్చని తెలిపే చట్టం?
   1. 1984 భూసేకరణ చట్టం
   2. 1894 భూ సేకరణ చట్టం
   3. 1948 భూసేకరణ చట్టం
   4. 1956 భూసేకరణ చట్టం
10. ఆంధ్రప్రదేశ్ ఈ పంటల ఉత్పత్తిలో 2వ స్థానంలో గలదు
    1. వరి  2. పొద్దు తిరుగుడు పువ్వు
    3. జీడిపప్పు  4. పైవన్నీయు
11. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పట్టణ భూగరిష్ట పరిమితి చట్టాన్ని ఈ సంవత్సరంలో రూపొందించెను.
    1. 1975  2. 1976
    3. 1977  4. 1978
12. తెలంగాణ ప్రాంతంలో "జాగిర్ధారీ రద్దు చట్టం" చేయబడ్డ సంవత్సరం?
    1. 1948  2. 1949
    3. 1950  4. 1956
13. నల్గొండ జిల్లా పోచంపల్లితో సంబంధం ఉన్నది.
    1. కమతాల గరిష్ట పరిమితి చట్టం మొదటగా అమలు పర్చుట
    2. భూదానోద్యమం ప్రారంభం
    3. మధ్య వర్తులను మొదటగా తొలగించుట
    4. రైత్వారీ విధానాన్ని మొదటగా అమలుపరుచుట
14. 2007లో ప్రారంభించబడిన 'జాతీయ ఆహార భద్రతా మిషన్' రాష్ట్రంలో ఏ రెండు పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు ఉద్దేశించబడినది?
    1. వరి, చెఱకు
    2. వరి, గోధుమ
    3. వరి, పప్పుధాన్యాలు
    4. పప్పు ధాన్యాలు, గోధుమ
15. ఉపాంత కమతము అనగా (Marginal Holding)
    1. 2.5 ఎకరాలు కంటే తక్కువ గల కమతం
    2. 3 ఎకరాలు కంటే తక్కువ గల కమతం
    3. 5 ఎకరాలు కంటే తక్కువ గల కమతం
    4. 1.5 ఎకరాలు కంటే తక్కువ గల కమతం

16. 2008-09 సంవత్సరానికి రాష్ట్రంలో సగటు వరి ఉత్పాదకత?
   1. 2500 kg/h  2. 3000 kg/h
   3. 3200 kg/h  4. 3,500 kg/h

17. In Andhra Pradesh Forest area as a proportion of geographical area in 2009-10 (approximately)
   1. 21%  2. 23%
   3. 24%  4. 25%

18. ప్రణాళికలో వ్యవసాయ రంగంలో ఎంతశాతం వృద్ధిరేటును సాధించాలని రాష్ట్రీయ కృషి వికాస యోజన' లక్ష్యంగా పెట్టుకుంది?
   1. 3 శాతం  2. 4 శాతం
   3. 5 శాతం  4. 6 శాతం

19. 2009-10 సంవత్సరానికి రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి?
   1. 198 లక్షల టన్నులు  2. 204 లక్షల టన్నులు
   3. 156 లక్షల టన్నులు  4. 189 లక్షల టన్నులు

20. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'పొలంబడి' కార్యక్రమం ముఖ్య ఉద్దేశం?
   1. అధిక ఎరువుల వినియోగం
   2. మూలధన సాంద్రత పెంచడం
   3. సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించడం
   4. నీటి సౌకర్యాలు విస్తృత పరచడం

21. ఆహార ధాన్యాలలో భాగం కానిది?
   1. పప్పు ధాన్యాలు  2. Ground Nuts
   3. Maize  4. Millets

22. హైదరాబాద్ రాష్ట్రంలో ఉండిన హిందూ రాజులు పాలించే సంస్థానాలలో పెద్ద సంస్థానం/సంస్థానాలుగా పేరొందిన/పేరొందినవి.
   1. గద్వాల్  2. వనపర్తి, భట్టిప్రోలు
   3. అమరచింత, పాల్వంచ  4. పైవన్నీ

23. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధిక వర్షపాతం దీని నుండి లభిస్తుంది?
   1. South - West Monsoon
   2. South - East Monsoon
   3. North - East Monsoon
   4. North - West Monsoon

24. ఆంధ్ర ప్రాంతంలో ఉండిన భూస్వామ్య పద్ధతి.
   1. జమిందారీ పద్ధతి  2. ఇనాందారీ పద్ధతి
   3. రైత్వారీ పద్ధతి  4. పైవన్నీ

25. రాష్ట్రానికి వచ్చే పన్ను రాబడి మార్గాలు అవి అందించే వాటాను బట్టి అవరోహణ క్రమంలో వరుసగా
   1. రాష్ట్ర ఎక్సైజ్ సుంకం - అమ్మకం పన్ను - స్టాంపులు & రిజిస్ట్రేషన్లు - మోటారు వాహనాలపై పన్ను
   2. అమ్మకం పన్ను- రాష్ట్ర ఎక్సైజ్ సుంకం- స్టాంపులు & రిజిస్ట్రేషన్లు - మోటారు వాహనాలపై పన్ను
   3. అమ్మకం పన్ను - రాష్ట్ర ఎక్సైజ్ సుంకం - మోటారు వాహనాలపై పన్ను - స్టాంపులు & రిజిస్ట్రేషన్లు
   4. రాష్ట్ర ఎక్సైజ్ సుంకం - అమ్మకం పన్ను- మోటారు వాహనాలపై పన్ను - స్టాంపులు & రిజిస్ట్రేషన్లు

26. 'మొఘసా' అని పిలువబడే ఇనాం భూమి క్రింది ప్రాంతంలో ఉండేది?
   1. హైదరాబాద్ రాష్ట్రం  2. గద్వాల సంస్థానం
   3. ఆంధ్ర ప్రాంతం  4. వనపర్తి సంస్థానం

27. What is the Andhra Pradesh debt outstanding as a percentage of GSDP in 2009-10.
   1. 21%  2. 23%
   3. 25%  4. 27%

28. హైదరాబాద్ రాష్ట్రంలో 'షక్మీదారులు' అనగా?
   1. పెద్దరైతు
   2. శాశ్వత కౌలుదారు
   3. ఏ హక్కులూ లేని కౌలుదారు
   4. చిన్న రైతు

29. 2009-10లో మొత్తం జారీ చేసిన కార్డులలో తెల్లకార్డుల వాటా సుమారు
   1. 1/2వంతు  2. 2/3వ వంతు
   3. 4/5వ వంతు  4. 3/5వ వంతు

30. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూసంస్కరణలు రావడానికి దోహద పడిన అంశాలు?
   1. అఖిల భారత కాంగ్రెస్
   2. రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానాలు
   3. రైతాంగ ఉద్యమాలు
   4. పైవన్నీ

31. Weather Based crop insurence scheme ని రాష్ట్రంలో మొదటి సారిగా పైలట్ పథకం కింద ఈ జిల్లాలో ప్రవేశపెట్టెను?
1. కృష్ణా 2. పశ్చిమ గోదావరి
3. గుంటూరు 4. నెల్లూరు

32. ఎవరి నివేదిక ఆధారంగా ఆంధ్ర ప్రాంతంలో మధ్యవర్తుల తొలగింపు కోసం 1938 సంవత్సరంలో మద్రాసు రాష్ట్రం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టబడింది.
1. ప్రకాశం కమిటీ 2. ఎన్.జి. రంగా కమిటీ
3. నీలం సంజీవరెడ్డి కమిటీ 4. సీతారామయ్య కమిటీ

33. దేశంలో మల్బరి (Mulbery) ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం.
1. 1వ స్థానం 2. 2వ స్థానం
3. 3వ స్థానం 4. 4వ స్థానం

34. హైదరాబాద్ (తెలంగాణా) కౌలు వ్యవసాయ భూముల చట్టం, 1950 ఎన్ని సంవత్సరాలు వరుసగా కౌలు చేస్తున్న వారిని శాశ్వత కౌలుదార్లుగా గుర్తించింది.
1. 3 2. 5
3. 6 4. 10

35. క్రింది వాటిని జత పరచుము.

| | |
|---|---|
| A సోమశిల ప్రాజెక్టు | 1. కృష్ణా |
| B. పులిచింతల ప్రాజెక్టు | 2. గోదావరి |
| C. ఇచ్ఛంపల్లి ప్రాజెక్టు | 3. పెన్నా |
| D. సింగూరు ప్రాజెక్టు | 4. మంజీర |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| 1) | 2 | 3 | 1 | 4 |
| 2) | 3 | 1 | 2 | 4 |
| 3) | 3 | 1 | 4 | 2 |
| 4) | 3 | 2 | 4 | 1 |

36. ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ట పరిమితి చట్టం ఎప్పుడు రాష్ట్రపతి ఆమోదం పొందింది?
1. 1971 2. 1972
3. 1973 4. 1974

37. 1961 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల గరిష్ట పరిమితి చట్టం ప్రకారం రాష్ట్రంలో మాగాణి, మెట్టుభూములను ఎన్ని రకాలుగా విభజించెను.
1. 5,3 2. 6,4
3. 6,5 4. 5,2

38. ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ట పరిమితి చట్టం ఎప్పుడు అమలులోకి వచ్చింది?
1. 1972 2. 1973
3. 1974 4. 1975

39. రాష్ట్రంలో కమతాల సగటు పరిమాణంనకు సంబందించి తప్పుగా చెప్పబడినది?
1. 2005-06 నాటికి రాష్ట్ర కమతాల సగటు పరిమాణం 1.20 హెక్టార్లు
2. భారత సగటు కమత పరిమాణం కంటే రాష్ట్ర సగటు కమత పరిమాణం తక్కువగా ఉంది
3. రాష్ట్ర సగటు కమత పరిమాణం కంటే షెడ్యూల్డ్ తెగల (ST) సగటు కమత పరిమాణం ఎక్కువ
4. రాష్ట్ర సగటు కమత పరిమాణం కంటే షెడ్యూల్డ్ కులాల (SC) సగటు కమత పరిమాణం ఎక్కువ

40. మిగులు భూమి పంపిణీ చేసిన ప్రయోజకులతో షెడ్యూల్డ్ కులాలు/తెగలు ఎంత శాతం ఉండాలి?
1. 22% 2. 50%
3. 65% 4. 85%

41. రాష్ట్రంలో నీటిపారుదల మార్గాలకు సంబంధించి సరైనది.
A ఉపరితల జల మార్గాలు ద్వారా నీటిపారుదల తగ్గుచున్నది
B. భూగర్భ జల మార్గాల ద్వారా లభ్యమయ్యే నికర నీటి నీటిపారుదల సగం కంటే ఎక్కువగా ఉంది.
1. A మాత్రమే 2. B మాత్రమే
3. A & B 4. A లేదా B

42. పెద్ద రైతు అనగా?
1. 5 హెక్టార్లుకు పైగా భూకమతం కలిగిన రైతు
2. 10 హెక్టార్లుకు పైగా భూకమతం గల రైతు
3. 25 ఎకరాలు పైగా భూకమతం గల రైతు
4. 2 మరియు 3

43. రాష్ట్ర స్థూల సేద్య భూమిలో ఆహార పంటల విస్తీర్ణం?
1. పెరుగుతూ వస్తుంది
2. తగ్గుతూ వస్తుంది
3. మార్పులేదు
4. తగ్గి, తరువాత పెరుగుతుంది

44. మొత్తం భూకమతాలలో ఉపాంత కమతాలు 1956 సంవత్సరంలో 38.58 శాతం ఉన్నాయి. 2005-06 సంవత్సరం నాటికి అవి ఎంతకు చేరాయి.
1. 15% 2. 52.8%
3. 74.17% 4. 61.5%

45. 2009–10 సంవత్సరానికి రాష్ట్రంలో నికర సేద్య భూమి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో ఎంత శాతాన్ని కల్గివుంది.
1. 37 శాతం సుమారు 2. 40 శాతం సుమారు
3. 50 శాతం సుమారు 4. 60 శాతం సుమారు

46. చిన్న రైతుల సంఖ్య 1956 సంవత్సరంలో 7.75 లక్షలు అయితే 2005–06 సంవత్సరంలో ఈ సంఖ్య?
1. 15.5 లక్షలు 2. 26.39 లక్షలు
3. 39.26 లక్షలు 4. 50.26 లక్షలు

47. ఆహార పంటల విస్తీర్ణంలో వరి పంట విస్తీర్ణశాతం (సుమారు)
1. 1/3వ వంతు 2. 3/5వ వంతు
3. 2/3వ వంతు 4. 4/5వ వంతు

48. 1956 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో సగటు భూకమతం పరిమాణం ఎంత (హెక్టార్లలో)
1. 0.44 2. 1.20
3. 2.43 4. 1.25

49. పొద్దు తిరుగుడు విస్తీర్ణం ఉత్పత్తిలో రాష్ట్రంలో మొదటి స్థానంలో గల జిల్లా?
1. కరీంనగర్ 2. మహబూబ్‌నగర్
3. కర్నూలు 4. చిత్తూరు

50. ఆంధ్రప్రదేశ్ అడవుల విస్తీర్ణం?
1. 63,814 చ.కి.మీలు 2. 23,841 చ.కి.మీ.
3. 84,638 చ.కి.మీ 4. 36,814 చ.కి.మీ

51. Cropping Intensity means
1. The Ratio of Gross Cropped area to Net Cropped area
2. The Ratio of Gross Irrigated area to Net Irrigated area
3. The Ratio of food crops area to Non - food crops area
4. All the above

52. ఆంధ్ర ప్రదేశ్‌లో అటవీ శాఖచే కాఫీ (అరబిక్) చెట్ల పెంపకం ఈ ప్రాంతంలో ఎక్కువగా చేపట్టారు?
1. విశాఖపట్నం, తూర్పు గోదావరి
2. వరంగల్లు, అదిలాబాద్
3. శ్రీకాకుళం, విజయనగరం
4. నిజామాబాద్, మెదక్

53. రాష్ట్రంలో జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని ఇప్పటి నుంచి అమలు పరుస్తున్నారు?
1. 1999 ఖరీఫ్ సీజన్ 2. 2000 ఖరీఫ్ సీజన్
3. 2001 రబీ సీజన్ 4. 2002 రబీ సీజన్

54. తెలంగాణా ప్రాంతంలో 'బీడి ఆకుల వ్యాపారం' ను జాతీయం చేసిన సంవత్సరం?
1. 1956 2. 1971
3. 1991 4. 2006

55. 58 కోట్లతో రూపొందించబడ్డ State Pulses Development Mission ఈ పథకం కింద రూపొందించబడింది.
1. National Food Security Mission
2. రాష్ట్రీయ కృషి వికాస యోజన
3. జాతీయ వ్యవసాయ బీమా పథకం
4. Agricultural Technology Management Agency

56. 'మహావీర్ హరిన వనస్థలి' ఎక్కడ కలదు.
1. హైదరాబాదు 2. విశాఖపట్నం
3. తిరుపతి 4. కడప

57. కింది వాటిలో తప్పుగా గుర్తించిన జత ఏది?
1. ప్రభుత్వ ప్రత్యక్ష పరిపాలన కింద ఉండే గ్రామాలు – ఖల్సా
2. నిజాం సొంత ఖర్చుల కోసం నిర్దేశించిన భూమి – సర్ఫెఖాస్
3. హైదరాబాద్ రాష్ట్రంలో రక్షణ, భూమిని సాగు చేసుకునే హక్కున్న వారు – షక్మిదార్లు
4. ఉత్పత్తితో సంబంధం లేకుండా స్థిర మొత్తంలో వసూలు చేసే కౌలు – బెతాయి

58. జమీందారీ వ్యవస్థను ఆంధ్ర (కోస్తాంధ్రా)లో ఎప్పుడు ప్రవేశ పెట్టారు?
1. 1802 2. 1806
3. 1798 4. 1794

59. As per Law, the maximum land that can be retained by a household in Andhra Pradesh is
1. 54 Acres of 'K' grade land
2. 10 Acres of 'A' grade best land
3. 54 hectares of 'K' grade land
4. 1 and 2

60. రైతువారీ విధానమును ఎవరు ప్రవేశపెట్టారు?
1. కారనివాలిక్ 2. థామస్ మన్రో
3. విలియం బెంటింక్ 4. పైవారందరు

61. 1973 కమతాల గరిష్ట పరిమితి చట్టంలో గల మినహాయింపు?

1. మతధర్మ వక్ఫ్ ఆధీనంలో వున్న భూములు
2. తేయాకు, కాఫీ, కోకో, రబ్బరు వంటి తోట పంటలకు చెందిన భూములు
3. గ్రామసభకు వశమైన భూములు
4. పైవన్నియు

62. భూదాన ఉద్యమంను ''వినోభా భావే'' ఎప్పుడు ప్రారంభించారు?

1. 1938 2. 1940
3. 1950 4. 1951

63. క్రింది వానిని జత చేయండి.

| | | |
|---|---|---|
| A. | అసైన్డ్ భూముల చట్టం | 1. 2006 |
| B. | భూ ఆక్రమణనిరోధక చట్టం | 2. 1982 |
| C. | రాష్ట్రంలో పట్టణ భూగరిష్ట పరిమితి రద్దు | 3. 1977 |
| D. | భూ భారతి | 4. 2007 |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| 1) | 3 | 2 | 1 | 4 |
| 2) | 3 | 2 | 4 | 1 |
| 3) | 2 | 3 | 4 | 1 |
| 4) | 4 | 2 | 3 | 1 |

64. ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం ఎంత?

1. 453 మి.మి 2. 940 మి.మి.
3. 80 మి.మి. 4. 670 మి.మి

65. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులలో లేనిదేది?

1. ప్రభుత్వ అసైన్డ్ భూములు ప్రతిపాదన గ్రామసభ ఆమోదించాలి
2. ఉపాంత, చిన్న రైతులకు ఉచితంగా పాస్‌బుక్‌లు అందించాలి
3. ప్రతీ పేదవ్యక్తికి కనీసం 2 ఎకరాలు భూమిని కేటాయించాలి
4. కౌలుదార్లకు అర్హత కార్డులను మంజూరుచేసి సంఘటిత ఋణాలు అందజేయాలి

66. ఆంధ్రప్రదేశ్‌లో అడవులు అధికంగా గల జిల్లా ఏది?

1. ఖమ్మం 2. అదిలాబాద్
3. విశాఖ 4. కృష్ణా

67. రాష్ట్రంలో వ్యవసాయ కమతాల స్వరూపానికి సంబందించి సరికానిది ఏది?

1. ఒక హెక్టారులోపు ఉన్న ఉపాంత కమతాల సంఖ్య 2005-06 నాటికి 62% గా వుంది
2. ఒకటి నుండి రెండు హెక్టార్లు మధ్య ఉన్న చిన్న కమతాల సంఖ్య మొత్తం కమతాల్లో 21.9% గా వుంది.
3. 4 నుంచి 10 హెక్టార్లు మధ్య ఉన్న మధ్యతరగతి కమతాలు, 19 హెక్టార్ల పైనున్న పెద్దతరహా కమతాల సంఖ్య రోజురోజుకి తగ్గుతూ వస్తుంది.
4. ఉపాంత కమతాల సంఖ్య పెరుగుతూ, చిన్న కమతాల సంఖ్య తగ్గుతుంది

68. రూసాగడ్డి ఏ జిల్లాలో అధికంగా లభిస్తుంది?

1. నిజామాబాద్ 2. ఆదిలాబాద్
3. కరీంనగర్ 4. ఖమ్మం

69. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగు భూమికి సంబంధించి సరైంది ఏది?

1. మొత్తం మీద పరిశీలిస్తే రాష్ట్రంలో నికర సాగుభూమి తగ్గింది
2. ఏడాదికి ఒకసారికి మించి సాగుచేస్తున్న భూమి రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగింది
3. మొత్తం సాగు విస్తీర్ణం పెరిగింది
4. అన్నీ సరైనవే

70. 2009-10 సం॥లో రాష్ట్రంలో నికర సాగునేల?

1. 108.6 ల.హె. 2. 109ల. హె.
3. 100.85ల హె. 4. 111.5ల. హె.

71. పసుపు ఉత్పత్తిలో ఇండియాలో మొదటి స్థానంలోగల రాష్ట్రం ఏది?

1. మహారాష్ట్ర 2. గుజరాత్
3. ఆంధ్రప్రదేశ్ 4. మధ్యప్రదేశ్

72. Net irrigated area కు వివిధ మార్గాల ద్వారా లభించిన నీటి వనరులు ఆరోహణ క్రమంలో వరుసగా (Ascending order)

1. ఇతర మార్గాలు – చెరువులు – కాలువలు – బావులు
2. చెరువులు – కాలువలు – ఇతర మార్గాలు – బావులు
3. ఇతర మార్గాలు – కాలువలు – చెరువులు – బావులు
4. బావులు – కాలువలు – చెరువులు – ఇతర మార్గాలు

73. SRI వ్యవసాయ విధానం దీనిని ప్రోత్సహించేందుకు అన్ని జిల్లాలలో పెద్ద మొత్తంలో అమలు చేస్తున్నారు?
1. Save irrigation water and energy
2. Increase the productivity
3. 1 and 2
4. Promote Rural Credit

74. Which is wrong statement.
1. Govt. of Andhra Pradesh have introduced "Jeevakranthi" Pathakam 2007-08
2. Andhra Pradesh Rank 2nd in total value of Fish and prawn production
3. Forests are looked as green capital
4. Andhra Pradesh Forest Development Corporation established was 1979

75. మొక్కజొన్న పంటకు సంబంధించి సరియైనది?
1. ఉత్తర తెలంగాణా ప్రాంతం ప్రసిద్ధి
2. కోస్తా ఆంధ్రాలో గుంటూరు ప్రసిద్ధి
3. 2008-09తో పోలిస్తే 2009-10లో విస్తీర్ణం, ఉత్పత్తి తగ్గింది
4. పైవన్నీయూ

76. నూనె గింజల ఉత్పత్తిలో వేరుశెనగ వాటా సుమారు.
1. 65% పైగా 2. 50%పైగా
3. 25% పైగా 4. 90% పైగా

77. నూనెగింజల విస్తీర్ణంలో ప్రథమ స్థానం.
1. పశ్చిమ గోదావరి 2. చిత్తూరు
3. అనంతపురం 4. కర్నూల్

78. వేరుశెనగ పంటకు సంబందించి సరికానిది?
1. అనంతపురం జిల్లాలో ఏక పంట (Mono Crop) గా పండిస్తున్నారు.
2. 2009-10లో విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకత తగ్గింది
3. 2009-10లో ఉత్పత్తిలో మహబూబ్‌నగర్ ప్రథమ స్థానం
4. 2009-10లో విస్తీర్ణంలో మహబూబ్‌నగర్ ప్రథమ స్థానం

79. వరి పంటకు సంబంధించి సరియైనది.
A విస్తీర్ణం, ఉత్పత్తి ఖరీఫ్‌లో అధికం
B. 2009-10లో రాష్ట్ర సేద్య విస్తీర్ణంలో 27%
C. ఆహార పంటల విస్తీర్ణంలో 1/2 వంతు
D. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 69%
1. A, B & C 2. B, C & D
3. A, C & D 4. A, B, C & D

80. ఒక వ్యక్తికి శాశ్వతముగా బండనేలను ఇస్తే ఉధ్యాన వనముగా మారుస్తాడని, మంచి తోటను కౌలుకి ఇస్తే ఎడారిగా మార్చుతాడని పేర్కొన్నది.
1. ఆర్థర్ యంగ్ 2. గాడ్గిల్
3. ఆర్థర్ లూయిస్ 4. డాక్టర్ మాన్

## KEY

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) 2 | 11) 2 | 21) 2 | 31) 3 | 41) 3 | 51) 1 | 61) 4 | 71) 3 |
| 2) 3 | 12) 2 | 22) 4 | 32) 1 | 42) 4 | 52) 1 | 62) 4 | 72) 1 |
| 3) 2 | 13) 2 | 23) 1 | 33) 2 | 43) 2 | 53) 2 | 63) 2 | 73) 3 |
| 4) 1 | 14) 3 | 24) 4 | 34) 3 | 44) 4 | 54) 2 | 64) 2 | 74) 4 |
| 5) 2 | 15) 1 | 25) 2 | 35) 2 | 45) 1 | 55) 2 | 65) 3 | 75) 4 |
| 6) 2 | 16) 3 | 26) 3 | 36) 3 | 46) 2 | 56) 1 | 66) 1 | 76) 1 |
| 7) 2 | 17) 2 | 27) 2 | 37) 1 | 47) 2 | 57) 4 | 67) 4 | 77) 3 |
| 8) 1 | 18) 2 | 28) 2 | 38) 4 | 48) 3 | 58) 1 | 68) 1 | 78) 4 |
| 9) 2 | 19) 3 | 29) 3 | 39) 4 | 49) 3 | 59) 4 | 69) 4 | 79) 4 |
| 10) 4 | 20) 3 | 30) 4 | 40) 2 | 50) 1 | 60) 2 | 70) 3 | 80) 1 |